

త్రిలింగ శబ్దానుశాసనము

- డా॥ అంబడిపూడి నాగభూషణం

శ్రీమదథర్వణాకవిప్రణీతమ్

త్రిలిఙ్గశబ్దానుశాసనమ్

ఆదర్శవ్యాఖ్యాపరిష్కృతమ్



డాక్టర్

అంబడిపూడి నాగభూషణం

ప్రథమముద్రణ- తెలుగువిశ్వవిద్యాలయ
రూ. 5 వేల
ఆర్థికసహాయముతో
ఏప్రియల్ : 1992

ప్రతులకు :

సోల్ డిస్ట్రిబ్యూటర్స్
ది చిత్రపోలు పబ్లిషర్స్ & డిస్ట్రిబ్యూటర్స్
డోర్‌నంబర్ 11-30-8. రామిరెడ్డిపేట,
నరసరావుపేట : 522601

శ్రీ లక్ష్మీగణపతి ప్రింటర్స్
2/4 అరండల్ పేట, గుంటూరు-2



కృతజ్ఞతలు

జననీజనకు లాదిలక్ష్మీప్రసాద్‌లకు సాష్టాంగప్రణతులు.

లక్షణాక్షరభిక్ష వెనిచిన పూజ్యగురువర్యులు,
శ్రీ బేతవోలు రామబ్రహ్మంగారికిఁ బాదాభివందనములు.

ముద్రింపఁ గోరిననాయభ్యర్థనము నేకారణమున నేఁ దిరస్కరించినను
నీబృహద్గ్రంథముద్రణము నిమిత్తమై రూ. 5000.ల సహాయము
ప్రకటించి నన్నిందుఁ బూన్చిన, తె.వి.వి.కి—

ఈవ్యాసంగమునఁ బ్రోత్సహించినమాకళాశాల కరస్పాండెంట్
శ్రీ బేతనభట్ల శ్యామసుందర్‌గారికి-మఱియు మేనేజిమెంటువారికి,

తగురీతి సహకరించిన ప్రిన్సిపాల్ శ్రీ వై. అనంతరామయ్యగారికి,

వాదోడుపడినగురువులు, గురుతుల్యులు
నగుమాకళాశాలాధ్యాపకులకు,—

చేదోడయినమాకళాశాలగ్రంథాలయమునకు,—

తోడై తిరిగినవిద్యార్థులకు,

మఱియు మిత్రుఁడు కేశంసెట్టి సుబ్బారావుకు,

ఇట్టిగ్రంథము ముద్రింప ముందుకు వచ్చి తగువిధముగ ముగించిన
శ్రీలక్ష్మీగణపతిప్రెస్సువారికి,

కృతజ్ఞతలు.

అక్షరములకూర్పున నేర్పున, కనుక్షణ మేర్పడినక్రొంగ్రొత్త
మార్పులభారమున నోర్పయలంకారమై గ్రంథ మీ
రూపందుటకు మూల మయిన
మిత్రుఁడు శ్రీ మాదాను బాలశౌరి,
కైశ్వర్యాదిక మాసర్వేశ్వరుఁ డిచ్చుఁ గాత.

[xxvi పుటలతరువాత మిగిలినభాగము]

రావణవచనానుసారముగ నైన అయ్య, అక్క-ఇత్యాదు లవ్యయము లనుట విచార్యము.

సానునాసికవర్ణస్య పూర్వస్య స్యాత్త్వమ్ వా॥ స్వరనియమము విచార్యము.

కర్తృకర్మాదికం సర్వం పాణినీయవదుచ్యతే అని తెలుఁగు కారక మెల్లనొక్క-మాటలో సంగ్రహింపఁబడె. షష్ఠ్యాశ్చతుర్థీ (సప్తమ్యాశ్చైవ) షష్ఠ్యాశ్చ ద్వితీయా స్యాన్నపుంసకే ఇత్యాదుల భేదము గోచరించు.

షష్ఠీసమాసో బలవాన్ద్వేధి యని తెలుఁగులో షష్ఠీసమాస ప్రాచుర్యమును జెప్పు టెంతయు నుచితము. ద్వంద్వబహువ్రీహులు నామమాత్రముగఁ బ్రస్తుతములు.

ధాతువుల (నిదంతములుగ నిర్దేశించి) హలంతములుగా నిరూపించి- శుచు, శుట ఇత్యాదిగా ఉత్వము ప్రత్యయాద్యవయవముగఁ జెప్పఁబడె. సంస్కృతమున లౌకిక భాషలో లేని లోట్లకారము తెలుఁగున విశేషముగ నున్నతద్ధర్మార్థమునఁ జెప్పఁబడె. లిఙర్థములలోఁ బ్రసభము (వచ్చిన'వచ్చుఁగాక') విశేషము.

వచ్చేవాఁడు, వచ్చుతా యనురీతిగఁ గృత్తులు గొలఁదిగా నిరూపింపఁబడె.

ఇఁక నెల్లయంశములు విపులముగా గ్రంథమునఁ గందము-

త్రిలింగశబ్దానుశాసనవిషయసూచిక

గ్రంథభాగము

అనుబంధభాగము

—పరిష్కరణముఁగూర్చి—

ఆం.వ్యా.వి.లో నీ త్రి.శ.గూర్చి, లభ్య మగువానిలో మొదటి తెలుఁగువ్యాకరణముగాఁ దెలిసి, యీ ప్రయత్నమునకుఁ బూనిక. ఇందుకుఁ గారకులైన శ్రీ అమరేశం రాజేశ్వరశర్మగారికి—

మద్రాస్ మాన్యుస్క్రిప్ట్స లైబ్రరీలో D1245 సంఖ్యతో నున్న దీని ప్రతికి నకలు వ్రాసికొనుట కనుమతించి సహకరించిన యధికారులు, మఱియు శ్రీ తీర్థం శ్రీధరశర్మగారికి—

దీనికి మ ఱొక ప్రతి కాకినాడ ఆంధ్రసాహిత్యపరిషత్తులో (17/20) నుంట దెలిపి దానినకలు తాము సంపాదించికొన్న దిచ్చిన శ్రీ చిర్రావూరి శివరామకృష్ణగారికి—

ముద్రణమునాఁటికి మఱల నవసర మగుట నీగ్రంథము ఫోటోస్టాట్ కాపీలు తీయించి పంపినమిత్రులు శ్రీ D.P.S. మహాదేవుఁడు (మణి), గుళ్ళపల్లి శ్రీనివాసులకు—

నీగ్రంథ మీాతీరున వెలుఁగుఁ జూచుటలోఁ గలపాత్రను కృతజ్ఞతలతోఁ బ్రశంసింపఁదగు.

'త్రిలింగశబ్దానుశాసన' మనుపేరితో శ్రీ రవ్వా శ్రీహరిగారు పరిష్కరించి ప్రకటించిన(సంజ్ఞాదితద్భవాంత)గ్రంథభాగ మిది కాదు. అది సారస్వతత్రిలింగశబ్దానుశాసనము. భూషణవ్యాఖ్యతోఁ బరిష్కృత మైనసా.త్రి.శ. A.P.O.M.L&R.I.వారిచేఁ ద్వరలో ముద్రింపఁ బడఁగల దని యాశ. ప్రస్తుతగ్రంథపరిష్కరణములో, నర్థవివరణములో మిక్కిలియుపకరించిన సా.త్రి.శ., ఆం.కౌ.లకుఁ గర్త యగు

మంత లక్ష్మీనృసింహకవికి నమస్కృతు లర్పించుచు, నాసూత్ర (అవసర మైనచోట్ల) వివరణముల నధఃసూచికలో నుంచఁబడె. ఈసందర్భమున (వ్రాఁతప్రతి A.P.O M.L&R.I లో నుంటు) శ్రీ రవ్వా శ్రీహరిగారు పరిష్కరించినప్రతితో సరిచూడఁబడె. వారికిఁ గృతజ్ఞతలు.

త్రి.శ., ఉం., సా.త్రి.శ., అం.కౌ., (వై.చం.) లోకసర్గములకుఁ జెందినగ్రంథములను మిక్కిలిసన్నిహితములనఁ దోఁచెడు, నిందును త్రి.శ., సా.త్రి.శ.లు, - ఉం., అం.కౌ. (వై.చం.) లు, మఱలఁ బ్రత్యేకముగాఁ బరిస్పరసన్నిహితము లైనవి గాననవు. అది సూచించుటకు నాయా లక్షణములు నధఃసూచికలఁ నుంచఁబడె.

పాతపరిష్కరణములో పాఠాంతరమును కనకాశము గల దని తోఁచినచోట నధఃసూచికలఁ బరిశీలింపఁబడె.

కాండవిభాగమును, నామకరణమును నభిప్రాయము క్రమముగా మార్పును బొందుట. గ్రంథమున నుద్ధరింపఁబడిన కాండసూత్రసంఖ్యాదుల నించుకభేదము గోచరింపనగు. గమనింపఁదగు.

సాహసాదిజాతములైన ప్రమాదములు గొన్ని పరవృత్త్యవలోకమున గుర్తింపఁబడె. ఇతరములునుండు, నిదాని ంచియథార్థము గమనింప—

ఆదర్శవ్యాఖ్యలోఁ బరిష్కృత మగు త్రిలింగశబ్దానుశాసన మథర్వణుని, నాతనిఁ బ్రమాణముగ నుపాశ్చన పరిశోధనమున కొతింపకయే నుపకరించినఁ గృతి చరితార్థము.

ప్రవేశిక

జయతి ప్రసిద్ధం లోకే సర్వాలక్షణాలక్షితమ్ ।
శాబ్దం త్రిలిఙ్గశబ్దానా మథర్వణకవేః కృతిః ॥

శ్రీచతుష్షష్టికలాధుర్యాథర్వణాచార్యవిరచితే
త్రిలిఙ్గశబ్దానుశాసనే దశమః కాణ్డః

ఈగ్రంథాద్యంతవచనములఁబట్టి యిది త్రిలిఙ్గశబ్దానుశాసనమ్. కర్త యథర్వణకవి.

—అథర్వణకవి :

కాండాంతగద్యలలోనె యాచార్యశబ్దము. గ్రంథమున నథర్వణకవియె.

ఇతనివృత్తాంత మస్పష్టము. తెలుగువారిపేరు సంస్కృతమున నుంట యొకవిశేషము. శ్రీనాథాదులు కొన్ని. అరుదు. అందుక కందుకూరివా రీతనిపేరు నాలన యని యూహించిరి. అహోబలుఁడు తనపే రిట్లు మార్చుకొని యుండు ననుటకు వేర్వేఱు విధములుగఁ జెప్పుకొనుట యన్న దొకయాధారముగఁ జెప్పనగు. కాని యిట నట్టిదియు లేదు. సంస్కృతీకరణముచే, గొప్పతనము నపేక్షించె ననుటయు నొప్పదు. నన్నయకుఁ బూర్వమునుండి తెలుఁగులపేర్లు సంస్కృతమున నుంట గలదు. సోమశర్మ- దామోదరశర్మ మొ॥ (ఆం.భా.వి.102) అథర్వణుఁ డట్టిది కావచ్చు. ఈగ్రంథములందుఁ బ్రస్తుతము లపుకణ్వబృహస్పత్యాదు లగునామము లెల్ల నిట్టివె.

హేమచన్ద్రాదిమునిభిః(1-6) అని యథర్వణుఁడు. అథర్వణశబ్దము నొకమునినామమె యగుట విశేషము. కాని యేరు నథర్వణ

ముని యంట గానరాదు. ఇతఁడు జైనుఁడు గా దని ఆం.వ్యా.వి. (1పుట.214)

గోదావరిప్రాంతమువాఁడా ?

త్రి.శ.లో నట నటఁ గేవలము జనవ్యవహారమునఁ గన్పించు పదములను సాధించుట గలదు. అట్టిదే-'శత్రా స్యాద్భావ ఏవ' యని భావార్థమునఁ జెప్పిన శత్రా యనుకృత్తు. వచ్చు+తా- వస్తా- యను రీతిగా నిది భావార్థమున నుండుట గోదావరిమండలమువ్యవహారము ననే వినవచ్చు. ఇప్పుడే గదా వెళతా. (వెళ్ళుట=వెళ్ళినది,) ఎప్పుడు వాఁడు వస్తా (వచ్చుతా= వచ్చుట) నో॥ ఇది మఱియొకప్రాంతమున వినఁబడదు. అథర్వణమతమున భావార్థమున శత్రా కల దను (45వపుట అథసూచిక) నృసింహకవివచనమిట్టివ్యవహారము వింత యని తెలుపు. ఇట్టి విధానము మఱొకగ్రంథమునఁ గానరాదు కూడ.

కాఁగా నీరూపములను ప్రస్తావించుటనుబట్టి యథర్వణకవి గోదావరీమండలవాసి యగునా ? (నన్నయవలెఁ?)

ఆంధ్రభాషోత్పత్తికథాప్రసంగమున గోదావరీతీరప్రశస్తి గలదు గాని యది పురాణాంతర్గత మని పరిశోధకులు. దానిని దీనితోఁ బోల్చుట కవకాశము పరిశీలింపవలెఁ.

కేవలమీయంశమునుబట్టి నిర్ణయించుట సాహసము గావచ్చు.

ఇతనికాల మేది? కృతులఁబట్టి చెప్పవలెఁ.

కృతులు :

భారతము, ఛందస్సు, వికృతివివేకము, త్రిలింగశబ్దానుశాసనము నథర్వణాచార్యుని పేర నున్నవి. ఈనాల్గింటికిఁ గర్త యొక్కఁడు గా దని చెప్పవలెఁ. ఇందు మొదటిమూఁడుగ్రంథము లలభ్యములు. చివరిదాన నథర్వణుని వృత్తాంతము లేదు.

భారతము :

గ్రంథ మలభ్య మైన లాక్షణికోద్ధరణముచే నిది యథర్వణాచార్యకృత మనవలె. విరాటపర్వమునుండి భారతము రచించుట నన్నయకుఁ దరువాతఁ దిక్కనకుఁ బూర్వముననో సమకాలముననో యుండు నని, కాన నీతఁడు క్రీ॥శ॥1250 ప్రాంతమువాఁ డని యొక **మతము.** (కవిత.68).

అథర్వణుఁ డాదిపర్వమునుండి భారతము వ్రాసె. (ఆం.వ్యా.వి. I 311. కాని ఆం.వ్యా.వి.59పుటలో భిన్నాభిప్రాయము దోఁచు.?) సా.త్రి.శ.లో స్థలాంతరమున అథర్వణభారతే- ద్రౌపదీవివాహే సఖీం ప్రత్యర్జునవాక్యమ్- అతనికి చెలికి నచ్చినరాతోడవులు. ద్రౌపదీ వివాహము నన్నయభారతమందును నాదిపర్వమునన. తిక్కనకుఁ దర్వాత నుండి మఱల వ్రాయఁ దలఁచిన మొదటినుండి వ్రాయు ననె కవిత. అథర్వణుఁడు మొదటినుండి వ్రాసె. (అయినఁ దిక్కనకుఁ జాలకాలము తర్వాత నుండవలె ననుట విచార్యము.)

బాధకములు లభ్య మగునందనుక త్రి.శ.కర్తయే యీసమగ్ర భారతకర్త యనుకొననవు.

ఛందస్సు :

లాక్షణికులు ప్రస్తావించుటచేతనె యథర్వణుఁ డిది వ్రాసె నని తెలియవలె. క్రీ.శ.1450ప్రాంతమున నున్న గౌరన్న లక్షణదీపికలో నథర్వణచ్ఛందము ప్రస్తావింపఁబడె. (సమగ్ర.342) కాఁబట్టి ఆఛందోగ్రంథకర్తయె యీత్రి.శ.కర్త యైన నితఁడు క్రీ॥శ॥ 1450పూర్వ**ముండె** ననవచ్చు.

అథర్వణచ్ఛందములోని దని చూపఁబడు 'మగణమ్ము గదియ'-ననునెంకనాదిత్యప్రస్తావన గలపద్య మీయంశమునకు నిర్ణాయకము గాదు.

వికృతివివేకము :

ఇది యొక తెలుఁగువ్యాకరణముగాఁ గవిశి.లోనె లభ్యము.ఇది యథర్వణకృతము గా దని యహోబలుఁడే వ్రాసె నని కందుకూరి ప్రభృతులు. ఇది సరి కా దని ఆం.వ్యా.వి. నిరూపించినను 'ఆంధ్ర శబ్దచింతామణిపుట్టుపూర్వోత్తరాలు పరిశోధించిన సం.ప్ర. అహోబలుఁడె వ్రాసె ననుట సరికాదు. గుంటూరులో జరిగిన 'ఆంధ్ర ప్రదేశ్ ఓరియంటల్ కాన్ఫరెన్స్'లో నీయంశ మొకవ్యాసమున స్థూలముగాఁ దిరస్కృతము. విస్తరముగఁ 'త్రిలింగలక్షణము'న గమనింపఁగలను.

అథర్వణు లనేకులు :

ఏ మైనఁ బీఠికాదులు లేనియీగ్రంథ మథర్వణునిగూర్చి యేమియుఁ జెప్పదు. అయ్యు వి.వి.కర్త (అథర్వణాచార్యుఁడు) త్రి.శ.కర్త (అథర్వణకవి?) గా దని ఆం.వ్యా.వి. (200)నిరూపించె. వి.వి. చింతామణి యనంతరరచనము. త్రి శ. తత్పూర్వము. దీనితో నథర్వణు లనేకు లైరి? త్రి.శ.కర్తయు, వి.వి.కర్తయు. అథర్వణ కవియు నథర్వణాచార్యుఁడును? ఒకఛందోగ్రంథము, ఒకవ్యాకరణము, ఒకకావ్యము నొకఁడు వ్రాసియుండునా? అతఁ డథర్వణకవి గావచ్చునా ?

త్రిలింగశబ్దానుశాసనము : కర్తృత్వము :

అథర్వణుఁడు లాక్షణికుఁడే కా దని కవిత.

ను మ్మెచ్చితో హాల్యథర్వణాచార్యమతే. యనుసూ.వివరణమున నప్పకవి యథర్వణకవి యనుటవలన నథర్వణుఁడు కవియు కాని లాక్షణికుఁడు కా డఁట. కవులు లాక్షణికు లగుట యరు దగు నేమొ కాని యసంభవమా? మొదటిసారిగాఁ దెలుఁగునకు లక్షణముఁ జెప్పినది నన్న కేతన కవియ కదా.

ఇంకను, త్రి.శ. ఆరంభముననే శాబ్దం త్రిలిఙ్గశబ్దానా మథర్వణకవేః కృతిః అని తత్కర్త యథర్వణకవి యనియే చెప్పఁబడె. దీనిం బట్టియె యథర్వణకవి లాక్షణికుఁ డగుట స్పష్టము. (పైఁగాఁ గవి యని యప్పకవి వివరించినను సూ.లో నథర్వణాచార్యుఁ డనఁబడె.) బార్హస్పత్యం రావణీయం కాణ్వ మాథర్వణం విదన్ అని నృసింహకవి యథర్వణవ్యాకరణమును బలుసార్లు పేర్కొనె, నందుండి లక్షణము లుద్ధరించె.

ఆంధ్రలక్షణగ్రంథాలలో నప్పకవి యథర్వణచ్ఛందమునె కాని వ్యాకరణమును బేర్కొనమియు నొకహేతువు గాఁజాలదు. అందుఁ బ్రస్తావింపఁబడని ఛందోవ్యాకరణములు లేవా ?

తెలుఁగు త్రిలింగశబ్దభవ మనునభిప్రాయము 14శతాబ్దిపిదప నేర్పడెఁ గాన 13శతాబ్దిలోనియథర్వణుఁడు త్రిలింగ- అనుట కుదరదు. కవిత-82.

13శతాబ్దివాఁ డనుకవిత.నిర్ణయము నిరాధార మగుట స్పష్టము ఇంకను 14శతాబ్దిపిదప నీయభిప్రాయ మేర్పడిన నీవ్యాకరణము నథర్వణుఁడు నప్పటివా రనవలె. త్రిలింగభాషోత్పత్తికథ స్కాంద పురాణమునుండి యుద్ధృతమైన దను,(3-కాం.) నన్నయనాఁటికె త్రిలింగశబ్దము ప్రసిద్ధ మని ఆం.భా.వి.(22).

అథర్వణచ్ఛందమును బేర్కొన్నయప్పకవి యీగ్రంథము చూడలేదా? అం దథర్వణుఁడు తన యితరగ్రంథములను బేర్కొనలేదా? అప్పకవి పేర్కొన్నశబ్దానుశాసనీయము త్రి.శ.యే యని 56 పుటలోను గా దని 105పుటలోను ఆం.వ్యా.వి.లోఁ దోఁచెడి? (త్రి.శ. లోను జెప్పలేదు) లేక ఛందఃకర్తయు, వ్యాకర్తయు భిన్నవ్యక్తులా? లేక ఛందస్సు వ్రాసినపిదప త్రి.శ. వ్రాసెనా? భారతప్రసక్తి యటఁ గలదా? సందేహములె.

శబ్దబ్రహ్మ :

శబ్దబ్రహ్మేతి విఖ్యాతః -(1-2) అని నన్నుఁగూర్చి యథర్వణుఁడ యిందుఁ జేర్కొనె. వాగనుశాసనుండు 'సృజియింప' నన్నట్లు. త్రి.శ.కర్త యగునథర్వణకవి శబ్దబ్రహ్మ. లాక్షణికుఁడ నని తత్కర్తయ చెప్పుచుండఁ గా దను టెట్లు? ఏల?

త్రిశ.కర్త యథర్వణుఁడే. ఆం.వ్యా.వి. I 206.

కాని యిందులోఁ గూడ నథర్వణునికాలాదుల గుర్తింప నాదరువు గానరాదు.

త్రి.శ. ఆధునికమా ?

త్రి.శ.గూర్చి డిస్క్రిప్టివ్, కేటలాగు (5సంపుటం- మద్రాసు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీ) వివరణములో "నీగ్రంథ మందలిలక్షణములఁబట్టి చూడఁగ నిది పదునైదవశతాబ్దికిఁ బూర్వపుది గా దని తోఁచు" నని చెప్పఁబడె. దీనిమూలమున దీని నథర్వణుఁడు వ్రాయలే దనె, కవిత.(3-82). అథర్వణుఁడు 1250 ప్రాంతమువాఁ డనుట కాధారము లేమి నందునలన 15శతాబ్దినాఁటి యీగ్రంథమునకుఁ గర్త యథర్వణుఁడు గా దనరాదు. త్రి.శ. 15 శతాబ్దిప్రాంతరచనయే యైన నానాఁటివాఁ డనవలెఁ గాని యథర్వణుఁడే వ్రాయలే దను టెట్లు? గ్రంథమునఁ దత్కర్త యథర్వణుఁడుగాఁ జెప్పఁబడఁ దిరస్కరించు టేల?

ఇంతకు నిది 15శతాబ్దికిఁ బూర్వపుది గా దని నిర్ణయించునట్టి లక్షణము లేవో యటఁ జేర్కొనఁబడలేదు.

అన్యదేశ్యములా ?

అన్యదేశ్యము లనకున్నను 'అన్యదేశగతం గ్రామ్య' మ్మను టలో గ్రామ్యములపేర నన్యదేశ్యములను త్రి.శ. ప్రస్తావించె.అన్యే

చ తత్సమే గ్రామ్య-యనుచోటి గ్రామ్య మన్య దేశ్యమును గావచ్చు. అయిన నన్య దేశ్యములఁ జేర్కొనుట నిది యాధునిక మనరాదు. క్రీ.పూ. రచింపఁబడ్డతొల్కాప్పియములోఁ దమిళమున నన్య దేశ్యములు చెప్పఁబడె. (ఆం.భా.వి.531) తెలుఁగున నన్య దేశ్యము లనఁ దమిళకన్నడాదులును. అవి నన్నయకుఁ బూర్వమె తెలుఁగునఁ జేరె. (ఆం.భా.వి.583) తురుష్క పదములె యన్య దేశ్యము లన్నను 11,12 శతాబ్దులనాఁటికె తెలుఁగుదేశమున నడుగిడినవారు 1300నాఁటికిఁ దెలుఁగునేల నాక్రమించిరి. కాన నన్య దేశ్యములఁ జేర్కొనుట నిది యాధునికము గానేరదు.

ప్రాచీనమా :

త్రి.శ.15శతాబ్దికిఁ దరువాతి దనునిర్ణయమున కాధారము లేదని నిరూపించిన ఆం.వ్యా.వి.(207) త్రి.శ. ప్రాచీన మనుచు నందుకుఁ గొన్నియాధారములను జేర్కొనుచున్నది.

1. ఆంధ్రభాషావిభాగము - తత్సమతద్భవదేశ్య గ్రామ్యములతో నచ్చ- వైదనవిధముగా నాంధ్రభాషను త్రి.శ. విభాగించుటనుబట్టి అట్లు చెప్పిన ఆం.భా.భూ.కు సమకాలముననో కొంచెముపిదపనో- క్రీ.శ.1350లో త్రి.శ. రచింపఁబడియుండును(203).

కాని అథర్వణుఁ డెక్కడ అచ్చం స్యా త్తత్సమం చేతి పరే- యని కొందఱమతముగాఁ జెప్పి 'తజ్జం హి వస్తుత' యని తనమతమునఁ దజ్జయే గాని యచ్చ వేఱు గా దనె.• ఇంక నైదవవిధమును ప్రస్తావించి తిరస్కరించుటనుబట్టి ఇది యా(కా.చూ.కను?)తరువాతి దని చెప్పుటకె యాధార మగు. (ఆం.వ్యా.వి.139.)

అయ్యు నచ్చ నట నటఁ బ్రస్తావించుటఁబట్టి యదియు నథర్వణుఁ డంగీకరించె నందను.అంతమాత్రమున నిది ప్రాచీన మగు

ఎట్లు? క్రీ॥శ॥1405 ప్రాంతమునాఁటి (ఆం.వ్యా.వి. I 229) కా.చూ. లోను నిట్లు చెప్పఁబడుట ఆం.వ్యా.వి. పేర్కొనె.

విభక్తులు–కొఱకు: కొఱకును విభక్తిగాఁ జెప్పకుంట. 'సుప్లునులచేత కొఱకువల్లక్వ్యంనుప్' (3-3)అనుబృహస్పతిలక్షణము నుద్ధరించినత్రి.శ. కొఱకును జెప్పినట్లు కదా. (ఆం.వ్యా.వి. I 209,171) ఒకవేళఁ జెప్పిన నది ప్రాచీనత కాధారము గాదు. అథర్వణునకుఁ బూర్వుఁడైనబృహస్పతి చెప్పె. అతఁడు ప్రాచీనుఁడే కదా.

కై-కూర్చి : ఇవి సవర్ణములుగాఁ జెప్పుట. కైకూర్చి తు సవర్ణకా యనులక్షణము బృహస్పతి చెప్పినదిగా ఆం.వ్యా.వి. చూపె. కాఁగా నీలక్షణము చెప్పినబృహస్పతి ప్రాచీనుఁ డనవు నేమొ కాని దాని నుద్ధరించినయథర్వణుఁడు ప్రాచీనుఁ డగుట కిది యెట్లాధార మగు? క్రీ.శ.1650 ప్రాంతపు నృసింహకవియు వారి లక్షణము లుద్ధరించె. ఇది బృహస్పతిలక్షణ మని ఆం.వ్యా.వి. చెప్పెఁ గాని ఛందోబద్ధమైనయిది యాథర్వణమె. అయిన దీనిచే నథర్వణుఁడు ప్రాచీనుఁ డను టెట్లు? ఇవి సవర్ణము లవుట ప్రాచీనాంధ్రముననె యుండి యాతరువాతఁ దొలఁగినదా? ఇట నుద్దేశార్థము సార్వకాలికము.

యొక్క: ఇది విగ్రహవాక్యమునన యుండుఁ గావ్యప్రయుక్తముగా దనుట (308) షష్ఠీసమాసవిగ్రహవాక్యే యొక్క. ప్రయోగానర్హం చ (3-4,5) యనునీలక్షణములు బృహస్పత్యుక్తములు. అథర్వణుఁ డామోదించి యుద్ధరించె. ఈలక్షణమును సార్వకాలికమె కాన నిది చెప్పుటఁబట్టి యెవ్వఁ డేని ప్రాచీనుఁ డనుట యొప్పదు.

పారుడి : పారుడి ప్రత్యయముగాఁ జెప్పుట. ఇది యుఁ బైనట్లు. దేశ్యే పారుడి రిష్యతే యన్నది హేమచంద్రవచనము. కాఁగా ఆంధ్రకౌముది(సా.త్రి.శ.)కారుఁడు దప్ప నెవ్వఁడు నిది చెప్పలే (ఆం.వ్యా.వి. 209) దనరాదు. ఇది తరువాతి? ఆంధ్రమునఁ గానరాదు. కాన నిది

చెప్పిన హేమచంద్రుఁడు ప్రాచీనుఁడు కావచ్చు. అథర్వణుఁడు, నృసింహాకవియు నుద్ధరించిరి. ఆ హేమచంద్రుఁడే తోఁ మత గూడఁ జెప్పె.

అయిన నిది యథర్వణుఁడు తనభారతమునఁ బ్రయోగించె. దానినిబట్టి భారతమును, దానిని రచించినయథర్వణుఁడు, నాతని త్రి.శ. ప్రాచీనము లనవచ్చు. (భారతమునఁ బాయసి ప్రయోగమును బట్టియే భారతకర్తయే త్రి.శ.కర్తయనుటచింత్యము. ఆం.వ్యా.వి.309).

పాయసి ప్రత్యయముచేతనే భారతము ప్రాచీన మని నిర్ణయింప నవునా ? ప్రాచీనప్రయుక్తమై పిదప నదృశ్యమైనదానిని నృసింహాకవి యేల చెప్పె ? భారతత్రి.శ.కర్త లొక్కఁడుగా రన్న నీవిచారమును లేదు. మొత్తముపైఁ బాయసి ప్రయోగమున భారత త్రి.శ.లసంబంధమును బరిశీలింపఁదగును. కాని దీనినిబట్టి యొకనిర్ణయమునకు వచ్చుట కష్టము.

రాహు-బాహు: ఈరూపములను సాధించు (310) పని ప్రౌఢ వ్యాకర్తయుఁ జేసె. నన్నయ ప్రయోగించిన వుండఁగా సాధించు టెప్పు డైన నొప్పు. (బాహు తిక్కనప్రయుక్త మన్న (బాహుప్పలించి?) దీన నథర్వణుఁడు తిక్కనకుఁ దర్వాతివాఁడే.) పైఁగా నిట రాహు, బాహు అనువ వుచ్చరించి సాధింపలేదు. ఉదన్తానాం వుస్నస సాన్య ద్వాం లోప శ్చ- షష్ఠ స్తథా యని వు,వుజ్లోపము సామాన్యముగాఁ జెప్పె. 'శంఖు- పష్ణు-'అనురీతిని గూడ సాధింపఁ బడె నని నా.త్రి.శ.వలనఁ జెప్పవలె.

ఇట్టియంశము లేవియు త్రి.శ.ప్రాచీనతను నిర్ణయింపఁజాలకున్నవి.

త్రి.శ.కాలము :

అథర్వణకవికాలమును గుర్తించుటకు త్రి.శ.ఒక్కటే యాధారము. (ఆం.వ్యా.వి.311)

కర్త్రాదిప్రస్తుతి :

త్రి.శ.లో వాల్మీకి, హేమచంద్రుండు మొ॥ వ్యాకర్తలు ప్రస్తావింపఁబడిరి. వీ రాంధ్రవ్యాకర్తలే కా రని యందుచే త్రి.శ. అథర్వణ కర్తృక మగుటనే కొందఱ అనుమానించిరి.

అం.వ్యా.వి. హేమచంద్రాదు లగు ప్రాకృతవ్యాకర్తల ననుసరించి యథర్వణునికాలము నూహింప యత్నించె. (216,212) వీ రాంధ్రవ్యాకర్త లగుట అం.వ్యా.వి.కూడఁ జెప్పఁడె (181,185, 185పుటలు) ఆంధ్రవ్యాకర్తలుగా వీరి పేర్లే క్రొత్త. వీరు ప్రాకృత వ్యాకర్తలు గారు. కాఁగా వీరి ప్రస్తుతినిబట్టి యథర్వణునికాలము గుర్తింపలేము.

ఆంధ్రము ప్రాకృతాహ్వయము మైన నాంధ్రవ్యాకర్తలను ప్రాకృతవ్యాకర్త లనవచ్చు నేమొ. కాని (యాంధ్రలక్షణము చేయని?) ప్రాకృతవ్యాకర్తల నాంధ్రలాక్షణికులుగాఁ జెప్పుట గుదురదు. కాన అం.వ్యా.వి. ఆంధ్రమునకుఁ ప్రాకృతాహ్వయము గల్గుట నిటఁ బ్రస్తావించుటలోఁ (206) బ్రయోజనము గనుగొనవలె.

వాల్మీకినా ప్రోక్తం ప్రాకృతాదా (3-1) యని త్రి.శ. చెప్పఁడె. వాల్మీకి 1088-1162 కాలమున నున్న హేమచంద్రునకుఁ దర్వాతివాఁ డనియు, నందుచే నథర్వణుఁడు క్రీ॥శ॥1250 ప్రాంతము వాఁ డనియు అం.వ్యా.వి. (213) కాని యీ వాల్మీకియునికియె వివాదగ్రస్తమైనపుడు (అం.వ్యా.వి 141) దానినిబట్టి యథర్వణునికాలము నిర్ణయింపఁబడునా? కుదురదని అం.వ్యా.వి. కూడఁ జెప్పఁడె (143) వాల్మీకివ్యాకరణము హేమచంద్రునకుఁ బిదప, నెప్పటిదో గుర్తించిన నీ త్రి.శ. దానికిఁ దరువాతి దవు. కాని 1250 ప్రాంత మని నిశ్చయింప వీలులేదు.

ఇంతకును నీ వాల్మీకి యాంధ్రమునకును లక్షణమును జెప్పిన (యాంధ్ర)లాక్షణికుఁడు. (చూ. పుట.143)

ఈవాల్మీకి ఆంధ్రవ్యాకర్త :

ఆంధ్రభాషోత్పత్తికథ రాసంబేయమునుండి నృసింహకవి పేర్కొన్న నథర్వణకవి వాల్మీకిగ్రంథమునుండి గ్రహించినట్లు తోఁచెడి. ఇంకను నీకథ ముగిసినపిదప -(3-11) య దాహ హేమచన్ద్రః (3-14) అను దానికిఁ బూర్వమున్న అత్ర త్రిలిఙ్గభాషాయాన్ అను మొ॥ ప్రసంగము త్రి.శ. బట్టి వాల్మీకిగ్రంథమందలిది కానలె. (నృసింహకవి, విష్ణు-ఇంద్రులు చెప్పినట్లు తెలిపె. చూ. 142పుట) మిగిలిన ప్రాకృతములకువలె నాంధ్ర ప్రాకృతమునకును వాల్మీకి లక్షణము చేసెనా? కాని వాల్మీకి చెప్పిన యాంధ్రభాషాలక్షణ (ప్రక్రియాదిసిద్ధరూపక) మొకటి కానరాదు. నృసింహకవి పేర్కొన్న విష్ణుప్రభృతులవిషయమునను నట్లు. ఏమైన వాల్మీకి యాంధ్రమునకును లక్షణము చేసె ననవలె. అయ్యె నతఁ డెప్పటి వాఁడు? కణ్వరాజులకును బూర్వుఁడా? తరువాతివాఁడా?

మొత్తముపై త్రి.శ.లో నిప్పూర్వాచార్యప్రస్తుతియు దీనికాలమునుగూర్చి నిర్ణయింపదు.

కిఞ్చాత్ర సూత్రే శాతవాహనాద్యాధునికనామ్నాం గ్రహణాచ్చ వాల్మీకిమహర్షే రన్య ఏవ పణ్డితప్రకాణ్డో వాల్మీకినామా కశ్చిత్ స్యాత్తని ప్రాకృతమణిదీపప్రస్తావన. (XXII పుట ORI మైసూరు) అట్టివాల్మీకమున నాంధ్రభాషోత్పత్తిగాథయు నాంధ్రభాషాలక్షణము నుండుటయు వింతగాదు. ఇట్లు వాల్మీకి యొకఁ డాంధ్రలాక్షణికుఁడును గలఁ డనఁదగు. ఇతఁడు ప్రాకృతలక్షణము (మూలసూత్రకృత్) చెప్పినవాఁడా? లేక యాంధ్రలక్షణము మాత్రమె చెప్పినవానిని ప్రాకృతవ్యాకర్తగాఁ దలఁచిరా యన్నది పరిశీలింపవలసినయంశము.

చింతామణికిఁ బూర్వము :

నృసింహకవి సా.త్రి.శ.లో నన్నంభట్టారకవ్యాకరణ మని ప్రస్తావించిన స్త్రీవాచా రైనాదేః (బాలసప్తత్యసూత్రము -అ.63) లాన్తా త్తు సరాశయోః (రావణసూత్రము-అ.83) అనులక్షణములు

లోనిదె. కాఁగా చిం. నృసింహకవికిఁ బూర్వపురచనమే. అయినను నృసింహకవి గ్రంథారంభమున సా.త్రి.శ., ఆం.కౌ.లు రెంట బార్హస్పత్యం రావణీయం కాణ్వ మాథర్వణం విదన్ (సా.త్రి.శ.) ఆథర్వణాని కాణ్వాని బార్హస్పత్యాని సంవిదన్ (ఆం.కౌ.) యని యథర్వణుని(త్రి.శ.)స్తుతించెను. కాని చిం. లేదా చిం.కర్త (అన్నం భట్టారకుఁ?)ను మాత్ర మట్లు పేర్కొనలేదు. కాని ఆం.కౌ.లక్షణము (సా.త్రి.శ.కు భిన్నముగా) చిం.మార్గములోఁ జాలవఱకు నడచినది. దీనింబట్టి చిం.కర్త నృసింహకవికి సన్నిహితపూర్వుఁ డగు నేమో. అథర్వణస్తుతిచేఁ గణ్వబృహస్పత్యాదుల(కుఁ భిడప)వలెఁ బ్రాచీనుఁ డని యుద్దేశము గావలె. ఏ మైన, త్రి.శ., చిం.ప్రస్తావించినతీరులోని భేదమునుబట్టియు చిం.కంటె, త్రి.శ. ప్రాచీనము. (నృసింహకవి అన్నం భట్టవ్యాకరణము, అథర్వణము ననియే కాని చిం., త్రి.శ. అని పేర్కొనినట్లు గానరాదు.)

చింతామణి 'నిజ' స్వరూపము :

అప్పకవీయచింతామణిలో 'ను మ్మోత్తో హ్యథర్వణాచార్య మతాత్, త్తనులక్షణము మున్నది. చిం. యాయథర్వణునకుఁ దర్వాతి రచనము (ఆం.వ్యా.వి.) గాఁగా చిం.కర్త యథర్వణుని పేర్కొనుటలో వింత లేదు. కాన నథర్వణాచార్యప్రస్తుతివలన అప్ప.చిం.ప్రామాణికము గా దని తిరస్కరింప రాదు. కాని ను మ్మొక్కడిది.(8.24)నుమ్ముకొ యగునా? హాలి? త్రి.శ. కొంతనష్టమా? వి.వి.లో లేదు గదా.

హేమచంద్రుఁ డనువాఁ డాంధ్రలక్షణమును జెప్పుట త్రి.శ.లో సుస్పష్టము. చిం.కర్త శార్ఙ్గస్పోర్వరావణవ్యాకరణము లెఱిఁగియుంట సా.త్రి.శ.బట్టి స్పష్టము. కాఁగా అప్ప.చిం.లో 'హేమోక్తేః పరుషాణాం గసడదవా స్స్యుః సదా ద్రుతాన్న్యే'యని హేమచంద్రుఁడు గసడదవలను జెప్పినట్లు పేర్కొనుటయునిట్టిది.

'ఇతశ్చ తద్వత్త్రివిక్రమము తేస' యనునప్పు. చిం.పాఠములోఁ ద్రివిక్రమప్రస్తుతి గలదు. త్రివిక్రముఁ డాంధ్రవ్యాకర్తగా నథర్వణాదులు పేర్కొనలేదు. ప్రకృతిమధ్యస్వరలోపమును జెప్పనిది ప్రాకృత లక్షణ మైనఁ గానచ్చును.

అప్ప.చిం.లో నథర్వణాదుల ప్రసక్తి వలన నన్నయకర్తృకత్వము గుదుర దని యెవ రేని (బాలసరస్వతికిఁ బూర్వము) మార్పుచేసిరా? బా.స.చిం. చూచితి నన్నయప్పకవి తనచిం.లపాఠభేదముల నేల పేర్కొనలేదో విచారింపవలె. ఏ మైన అప్ప.చిం.లో నథర్వణాదుల ప్రసక్తిలో నసౌచిత్యము లేదు. త్రి.శ. చిం. పూర్వగ్రంథము.

అథర్వణునికాలము :

త్రి.శ.లోఁ గానవచ్చునొక యాధారము కై యట ప్రశంస.(8.2) ఇతఁడు భాష్యవ్యాఖ్యాత యగు (మమ్మటుని సోదరుఁడైన) కైయటుఁ డైన (చూ.370పుట.అథసూచిక) నతఁడు క్రీ॥శ॥ 1170ప్రాంతము వాఁడు. అతనిఁ బ్రస్తావించిన త్రి.శ.కర్త యాతరువాతివాఁడు. నృసింహకవి సా.త్రి.శ., ఆం.కౌ.లలో నీ త్రి.శ.లక్షణము లుద్ధరించె. (చూ.పుటలు, 169,449) ఆనృసింహకవి 1650ప్రాంతమువాఁడు?. కాన నీయథర్వణకవి తత్పూర్వుఁడు. నృసింహకవికాలమున భేద మున్నను త్రి.శ. చిం.పూర్వరచన మగుటనుబట్టి చిం.ప్రథమ వ్యాఖ్యాత యగు బాలసరస్వతి కథర్వణుఁడు పూర్వుఁడు. బా.స. 15శతాబ్దిచతుర్థపాదమువాఁ డగుట (బాలసరస్వతికిఁ జింతామణి1610 లో లభ్య మయ్యె నని యప్పకవి.) నథర్వణుఁడు క్రీ॥శ॥1600పూర్వుఁ డగును. ఘండకర్త యథర్వణుఁ డితఁడ యైన 1450కిఁ బూర్వుఁ డగు. అథర్వణుఁడు 1200-(1450)1600నడిమివాఁ డని యిప్పటికిఁ దెలియు నవు. నిశ్చయించుటకుఁ దగునాధారము గనుగొనవలసియున్నది. ఇంక నీగ్రంథమునుగూర్చి—

ఇదే మొదటితెలుఁగువ్యాకరణము :

తెలుఁగునకుఁ గణ్వబృహస్పత్యాదులు లక్షణముఁ జెప్పినట్లు గ్రంథములు తెలుపుఁ గాని యవి నేఁ డలభ్యములు. పూర్వము పెక్కు వ్యాకరణములు తెలుఁగునకుఁ గల వని మాత్రము దీనఁ దెలియు నవు. ఇది చిం. పూర్వరచనము. కాఁగా లభ్య మగుచున్న వానిలో (సంస్కృతవ్యాకరణసంప్రదాయములో రచింపఁబడినవానిలో నేని) నిదే మొదటి తెలుఁగువ్యాకరణ మని చెప్పనవును. (అప్పుడు చిం. రెండవ దగు?)

లబ్ధగ్రంథ మసమగ్రమా ?

మద్రాసు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీలో (D.1245), కాకినాడ ఆంధ్రసాహిత్యపరిషత్తు(17/20)లోను నాకొక్క వ్రాఁతప్రతి దీనికి లభించె. ఈ రెండు ప్రతులలోను గ్రంథాంతమునఁ నంతకుముందువలె నాభాగము సమాప్త మగుటయె కాని గ్రంథమె ముగియుట చెప్పఁబడ లేదు. దీనినిబట్టి లభ్య మగు గ్రంథ మసమగ్రమా?

బాలానా మృజుబోధార్థం సజ్ఞిహాః కృత ఏవ హి అనుచివరి శ్లోకము ధాతువులపై నగు ప్రత్యయములను, ప్రక్రియను గూర్చి మాత్రము చెప్పు. ఇది గ్రంథపరిసమాపకమును గావచ్చు.

సంజ్ఞాసంధ్యాదులుగా నాయాయంశము లొకక్రమమునఁ దుదిని కృద్విషయము చెప్పఁబడె. ఈవిభాగము చాలవఱకు సంస్కృతవ్యాకరణము ననుసరించినదె. అట్లు పరిశీలింపఁగాఁ గృదంతములపిదపఁ జెప్పఁదగిన ప్రకరణము లేమి నంతటితో గ్రంథము ముగింపఁబడి యుండును. గద్యకర్త కాండాంతమునుమాత్రమె ప్రస్తావించినను, నథర్వణుఁ డింకను లక్షణము చెప్పె నది నష్టము మనుట కాధారము లేదు. కాన లభ్య మైన గ్రంథము సమగ్రమె.

నామము :

గ్రంథము పేరు త్రిలింగశబ్దానుశాసన మని తత్కర్త గ్రంథము నందు స్పష్టముగాఁ బేర్కొనలేదు. కాండాంతగద్యలవలననె యిట్లు తెలియవలె. శాబ్దం త్రిలిఙ్గశబ్దానామ్, (1-1) కరోమి శబ్దం త్రిలిఙ్గానామ్ (1-3) అనుచోటఁ బేర్కొనుటఁబట్టి యిది త్రిలింగశబ్దములకు శాబ్దము. శాబ్ద(శబ్ద)మనఁగా వ్యాకరణము. అనుశాసనము. త్రిలింగ శబ్దముల యనుశాసన మిది త్రిలింగశబ్దానుశాసనము, తెలుఁగు వ్యాకరణము.

స్వరూపము :

అథర్వణుఁ డాంధ్రలక్షణమును సంస్కృతమున ఛందోబద్ధము చేసె. ఇవి యనుష్టుప్పులు.

తత్సమం సంస్కృతసమప్రాతిపదికం హి సమ్మతమ్
పతఞ్జలి ర్వ్యాకృతార మితి భాష్యేష్వసిద్ధవాన్,
ఉక్తప్రత్యయవిష్టం యత్ప్రాతిపదికాత్ స సిద్ధితః - మొ॥

కొన్నిచోట్ల వ్రాతప్రతులలో 9 అక్షరాలు గలవు. అవి విషమ వృత్తములుగాఁ గూర్చెనో. లేక వ్రాయసగాండ్ర ప్రమాదమొ.

ఇందలి శ్లోకములు కాకినాడప్రతిలో 106. మ. ప్రతిలోఁ గూడ (104?) దాదాపింతె. ఇందు భాష్యములనుండి యుద్ధరణలు గలవు. అట్టిగద్యపద్యములతో నిది యీముద్రణమున 137 గద్యపద్యములతో (కొన్ని శ్లోకార్ధములు) 345 సూత్రములుగాఁ దేలినది. ఇందుఁ బూర్వోద్ధరణములు పోఁగా 80 పైఁగా శ్లోకము లాథర్వణములు. చింతామణి యంతటిదె. ఇంకనుద్ధృతములైన పూర్వలక్షణములతోఁ గూడ నిది సూత్రములలోఁ జిం.కంటె విస్తృతము.

విభాగము :

ప్రాచీనప్రతులనుబట్టి యిది కాండములుగా విభాగింపఁబడె. కాని మ.ప్రతిలో 10 కాండ లుండ, ఆం.సా.ప.లో తొమ్మిది కలవు.

అథర్వణకృతము గాదు:

గ్రంథకర్తయే విభాగములోఁ జెప్పిన నిట్టిభేదమున కవకాశము లేదు. విభాగింపకుండ లక్షణ మెల్ల నథర్వణుఁ డొకేవరుసలోఁ జెప్ప దానిని దరువాతివా రెవరో విషయమునుబట్టి విభాగించి యుండవచ్చు నని తోఁచెడిని.

అందుకుఁ గొన్ని యాధారములు గానవచ్చెడి. కాండలసంఖ్యాభేదము మొదటిది.

ఆం.సా.ప.ప్రతిలోఁ గాండారంభమున సంజ్ఞా(కాణ్డః,) సన్ధికాణ్డః అనురీతి అందలివిషయమునుబట్టి కాండకుఁ బేరులు గలవు. ఇవి మ.ప్రతిలో లేవు.

ఆం.సా.ప.ప్రతిలోనే సంజ్ఞాః, సన్ధికాణ్డః, సమాసాః, కారకప్రక్రియా- యనువిధముగాఁ గాండశబ్దములోను, లేకుండ, మఱియొక విధముగ నీపేర్లలో భేదము గలదు.

ఇంకను ఆం.సా.ప.ప్రతిలో సంజ్ఞాః ఇత్యాదిగా నుంచఁబడిన పేర్లాయా కాండలచివరిగద్యలలోఁ గానరావు. మ.ప్రతిలోవలెనె ప్రథమః కాణ్డః ఇత్యాదిగాఁ గాండసంఖ్యతో మాత్రము యున్నవి. (అథ సమాససన్ధిః అనునది కాండమధ్యమున నుంచఁబడె) కాన సంజ్ఞా యను మొ॥ కాండసంజ్ఞలు పిదపఁ గల్పింపఁబడియుండవలె.

అట్లయిన నిట్టికాండసంజ్ఞలు లేనిమ.ప్రతి విభాగము మొదట నేర్పడె ననవలె. అప్పుడిందుఁ గాండలు పది. మ.ప్రతిలోను అథ సమాసాధికారః, (ఇతి సమాససన్ధిః) అని యొక్కచోఁ గలదు. కాండ మధ్యమునఁ గారకవిషయము చెప్పఁబడినపిదప భేదము తెలుప నిది

చేర్పఁబడియుండునా? అయ్యు ఇతి సమాససన్ధిః అనుట విశేషము.

కాన నాయాకాండలఁ జెప్పఁబడినవిషయమునుబట్టి సంజ్ఞాది నామకరణము తర్వాత చేర్పడియుండును. ఆం.సా.ప.లోనె కన్పించు నీవిషయమునను భేదములు గన్పించు.

నాల్గవకాండ కాచ్ఛికకాండ మనుపే రుంచఁబడె. ఈవ్యాకరణమున అచ్ఛ యనియ ప్రయుక్తము గాన నాచ్ఛికశబ్దమె విశేషము. ఈసందర్భమునఁ 'దద్భవాదిపదానాం తు' అనురీతిగా దద్భవాదులుగ గ్రంథమునఁ జెప్పఁబడె. తత్సమతద్భవకాండల విభాగమును గ్రంథకర్తృవాక్యములకు భిన్నమగుచోట జరిగినట్లు తోఁచెడి. (పుట-235)

ఆఱవకాండ మొదట 'సమాసాః' అని పే రుంచఁబడినది. కాని యటఁ జెప్పఁబడిన వేకపదవిధులు. పయిఁగా అథైకపదే శాస్త్రమాసమాసవిధే రిదమ్- అను మొదటిలక్షణముఁబట్టి యది సమాసవిధి కా దని స్పష్టము. 'అసమాసవిధేః' అనుచోటిసమాసపదమును జూచి యది సమాసప్రకరణముగా భ్రమించుట కవకాశము గలదు. ఇందు సమాసవిషయక మగులక్షణ మొక్కటియు లేదు. అథ సమాసాధికారః అని సమాసవిషయారంభమున (7. కాండలో) రెండు ప్రతులలోను నున్నది. ఈరెంటికి సమము కారకలక్షణము గలదు. మఱి 6కాండారంభమున సమాసాః అను టెట్లు?

ఆం.సా.ప ప్రతిలోఁ గారకసమాసములు 7కాండ, తిజంతము 8కాండ యయ్యె. మ.ప్రతిలోఁ గారకమును, సమాసమునఁ గొంత, 7కాండము, సమాసమునఁ (సమాససంధి?)గొంతయుఁ, దిజంతమునఁ గొంతయు 8కాండ యై మఱికొంతతిజంతము 9కాండ యైనది. దీని వలనఁ జివరి దగుకృదంతము ఆం.సా.ప.లో 9కాండ కాఁగా, మ. ప్రతిలో 10కాండ యైనది. కాండలసంఖ్యలోఁ గూడ భేదమునకుఁ గారణ మగునీవిభాగము గ్రంథకర్తృకృతము గా దని సూచించు.

అయిన- అథైకపదస్య శాస్త్రమాసమాసవిధే రిద మ్మని చెప్ప నీయేకపదవిధికిని, సమాసవిధికిని నడుమఁ గారకప్రక్రియచే మూలగ్రంథముననే క్రమమున భేదము గల్గె ననిపించు(చూ.334పుట)

ఇంక నిట 'అథ సమాససన్ధిః' అని ఆం.సా.ప.ప్రతిలో నున్నను నచ్చటనే కాండాంతర(8) మారంభమైనప్పటికి మ.ప్రతిలో నిది లేదు. దీనికిఁ బిదప మ.ప్రతిలో నున్న 'ఇతి సమాససన్ధిః' అనునది కాండాంతమ వైనను ఆం.సా.ప.ప్రతిలో లేదు.

ఇంతకును 'సమాససంధి' యని పేర్కొనఁబడినయీభాగములోఁ జెప్పఁబడిన వెల్ల సంధికార్యములు గాదు. మొదటి దన్వయవిశేషమును జెప్పె. 'శాస్త్రమాసమాసవిధే రిద' మ్మనునథర్వణవచనము ననుసరించి మ.ప్రతిలో 'ఇతి సమాససన్ధి' అని యున్నచోట ఇతి సమాసవిధిః అని యుండవలెనా? అన్నిప్రకరణములకి ట్లేల లేదు? ఇటఁ గాండము ముగియకుంట భిన్నవిషయ (సమాస,తిఙ్) ముల కలయికవలనఁ బూర్వవిషయము ముగియుటను సూచింప నిట్లు చెప్పి యుండవలె. పూర్వ(7)కాండమునఁ గారకసమాసములు గలిసినచోట 'అథ సమాసాధికారః' అని పూర్వవిషయము ముగియుట కాక తరువాత నారంభింపఁబడువిషయమును బేర్కొనె. నిజమున కిదియు నొక భేదమె. మఱి ఆం.సా.ప.ప్రతిలో అథ సమాససన్ధిః అని నడుమ నెట్లు చేరినది. అథ సమాసాధికారః అని మొదలైనపూర్వవిషయముతో భేద మేమి? విచార్యము.

ఏతేషాం ప్రక్రియార్థం వై బార్హస్పత్యాది లిఖ్యతే యని యంతటితో నాకాండ ముగించి బార్హత్యాదిసూ.లు ప్రత్యేక కాండగాఁ జూపిన మ.ప్రతివిభాగము విచార్యమె. ఆం.సా.ప.లోని విభాగమునఁ బరిణతి గోచరించు నయ్యుఁ గారకసమాసములను బ్రత్యేకకాండలు చేయు టొప్పు.

మొత్తముపైఁ బ్రథమాదికాండలు లేదా సంజ్ఞాదికాండలుగాఁ జేయఁబడినవిభాగ మథర్వణకృతము గా దేమొ యని యీ తడఁబాట్లవలన గ్రహింపవచ్చు.

కాండాంతగద్యలును :

అట్టియెడల నాయాకాండలకుఁ జివర నున్నగద్యలు సైత మథర్వణకృతము లగు టెట్లు? గ్రంథారంభమునఁ దత్కర్త యథర్వణకవిగాఁ జెప్పుకొనఁ గాండాంతగద్యలలో నథర్వణాచార్యుఁడుగఁ జెప్పఁబడుటలోని భేదము సైతము విస్మరింపరానిదె. నృసింహకవి యీగద్యయందలి 'చతుష్షష్టికలాధుర్యాథర్వణాచార్య' శబ్దమును జేర్కొనుట మూలమున నీగద్య నృసింహకవికిఁ బూర్వమె గ్రంథాంతమున నేని నేర్పడియుండె ననుట నిశ్చయము.

అయిన గ్రంథాంతమున నథర్వణకవి గ్రంథపరిసమాప్తిని దెల్పుగద్య యుండ నద్దానిని విస్తరించి కాండలుగా విభజించి ప్రతి కాండకుఁ జివరఁ గూర్పఁబడినదా? లేక గ్రంథాంతమునను నసలు గద్య లేకుండఁగనె యిది యేవ రేని గూర్చిరా? (ఇందువలననే గ్రంథాంతమున గ్రంథపరిసమాప్తి తెలుపఁబడలేదా?) అట్టిచో నథర్వణకవి యథర్వణాచార్యుఁడుగా మారెనా? లేక యథర్వణకవియు యథర్వణాచార్యుఁడా? ఆధారము లభింపఁగల దేమొ. వెదుకవలె.

లభించినగ్రంథమును స్థూలముగాఁ జూతము.

లక్షణము సమగ్రమా ?

•దిఙ్మాత్రేణ ప్రదర్శనమ్. ఇత్యాది దిఙ్మాత్రం జ్ఞేయమ్, ద్రష్టవ్యా ఏవ మున్నతాః- ఇత్యాది వచనము లీవ్యాకరణము దిక్ప్రదర్శనాత్మక మని తెలుపు. అన్యశాస్త్రాత్తు గ్రాహస్యాం హ్యా ననుదీరితమ్, అనుక్తం సర్వశాస్త్రం తు రావణీయే విలోకయేత్ మొ॥

వచనములు పూర్వోక్తలక్షణమును గొంత యిటఁ జెప్పఁబడకుంటఁ దెలుపు.

ఇది యొకబాలవ్యాకరణము :

బాలానా మృజుబోధార్థం సఙ్గ్రిహః కృత ఏవ హి యను చివరిపద్యము కృతిజ్ఞులఁగూర్చి చెప్పఁపడినద దైన నీగ్రంథమునకె యుపసంహారవాక్యము నగు. ఈవ్యాకరణము బాలురకు సుబోధ మగుటకై సంగ్రహముగా జెప్పఁబడినది. ఇది బాలవ్యాకరణపీఠికలోఁ జిన్నయసూరివచనములను స్మరణకుఁ దెచ్చు. బాలురకోఱకగు నీయది బాలవ్యాకరణము. దీనికిఁ బిదప నాంధ్రలక్షణము దెలిసి కొనవలసిన దున్నది. ఇందుఁ జెప్పఁబడినది కొంతయ.

రచనావిధానము:

బార్హస్పత్యాని సూత్రాణి కాణ్వం వ్యాకరణం విదన్,
ఆన్ధ్రిసంస్కృతిమర్యాదాభిజ్ఞె స్సాధువిచారితాన్,
నానావిధప్రయోగాం శ్చ జ్ఞాత్వా,
కరోత్యాథర్వణన్ శబ్దన్-

బార్హత్యాదు లగు పూర్వాంధ్రవ్యాకరణములఁ బ్రయోగ ముల ననుసరించి సంస్కృత(వ్యాకరణ)మర్యాదతో నథర్వణుఁ డీ వ్యాకరణమును గూర్చె.

పూర్వలక్షణోద్ధరణము :

బృహస్పతిహేమచంద్రకణ్వపుష్పదంతాదిపూర్వాంధ్రవ్యాకర్తల లక్షణముల నథర్వణుఁడు తనగ్రంథములో నుద్ధరించె. చూ. అనుక్రమ ణిక. ఇట్టియుద్ధృతభాగము చాలఱకు(గద్య)సూత్రాత్మకము. (కణ్వ) రావణపుష్పదంతులలక్షణము ఛందోబద్ధ మైయున్నట్లు తోఁచు. (కాన నిందు ఛందోబద్ధ మైనభాగము దాదా పథర్వణోక్తమ యుననవు).

పూర్వానుసరణము :

నృసింహాకవి సా.త్రి.శ.లో 'ఐదన్తానా మిద న్తన' దితి రావణీయసూత్ర స్యాథర్వణాచార్యేణో క్తత్వా (65) త్తనెను. కణ్వాదుల వ్యాకరణములు మనకు లభ్యము గాలేదు. వానిని ప్రస్తావించిన యథర్వణాదు లవి చూచిరి. అట్లు చెప్పినపై నృసింహాకవివచనము విశ్వసింపఁదగు. దానినిబట్టి 'ఐదన్తానా మిద న్తవత్' అన్నది రావణ లక్షణము. కాని యిది రావణీయముగా నథర్వణుఁ డుద్ధరించినట్లు లేదు.

అవ్యయపాఠమును(4.34)బట్టి రావణవ్యాకరణము ఛందోబద్ధమె. కాన నిచటి 'నపుంసకే సుసో ము స్స్యా త్తనుసీశ్లోక మెల్ల రావణకృత మయి, దీనికి ముందు 'రావణః' అనుమాట (అంతకుఁ బూర్వము కణ్వః అనినట్లు) వ్రాఁతప్రతుల నష్టమా? (రావణ గ్రంథము దొరుకమి నిర్ణయింపరాదు.) అట్లు గానిచో రావణుని లక్షణము స్వీకరించి యథర్వణుఁడు తనమాటలుగాఁ జెప్పె ననవలె. విచార్యము.

ఏజో వక్రతమత్వం చ యత్రశుతి శ్చేతి రావణః, సాచ్కకారే తజో రిష్టః క్వాచిత్క మితి రావణః, మొద లైనలక్షణము లనుసరణము లనఁదగు. అను క్తం సర్వశాస్త్రం తు రావణీయే విలోకయే త్తని రావణవ్యాకరణమున కథర్వణుఁడు ప్రాముఖ్యము నిచ్చుటఁ బట్టి యది ప్రామాణికమును విస్తృతము నయియుండెడి దేమొ. బృహస్పతిసూత్రము లెక్కువ యుద్ధరించె.

స్వాతంత్ర్యము :

వక్ష్యామి సూత్రాణి ప్రయోగానుసరేణ వై యను మొ॥వచనములఁబట్టి యథర్వణుఁడు స్వతంత్రముగాఁ జెప్పినలక్షణమును

గలదు. దానివలననె ఆథర్వణికవేః కృతిః, కరోమ్యాథర్వణ మ్మని చెప్పు టొప్పు.

నృసింహకవి సా.త్రి.శ.,ఆం.కౌ.లలో చతుష్షష్టికలాధుర్యాథర్వణాచార్య స్తు యదాహ అశాస్త్రప్రయోగో గ్రామ్య ఇతి-యనె. ఇట నథర్వణుఁడును అస్మన్మతే తు అని యారంభించుట గమనింపవచ్చును. ఇట్లు శతృప్రత్యయమువిషయము (10.2.సూ.)

కాఁగా నథర్వణుఁ డారంభమునఁ జేర్కొనినట్లు,కవిప్రయోగములఁ బరిశోధించి స్వతంత్రముగాఁ గూడఁ ద్రిలింగశబ్దానుశాసనము చేసె. అది యిది యని నిరూపించు టితరతత్పూర్వగ్రంథములు దొరుకమిఁ గష్టము.

నానావిధప్రయోగలక్షణము :

ఇందు సాధింపఁబడినపదజాలము కొంత కావ్యప్రయోగములఁ గానరాదు. అట్టిది లోకప్రయోగము గావలెను. పుష్పదంతుఁడు కుండా ఇత్యాదులు విభక్తులుగాఁ జెప్పుట(3-56)మొ॥అంశములఁబట్టి యిట్టిస్థితియథర్వణునకుఁ బూర్వమును గలదు. పదాదియకారము, వువూవొవోలయంగీకారము మొ॥ దేశ్యశబ్దములయెడ లోకవ్యవహారమె ప్రమాణ మగుట నట్లు చెప్పఁబడియుండు. ఇట్లె సకారతాలవ్యతయు. సి(శి)గ, సె(శె)లవు- మొ॥(6.22) వేట్క-(వేడ్క-)(2-16) చై,చెయ్(చైః?) (6-13) నెయ్యము(6-20) నల్లంటికలువ(నల్లటికలువ) (8-12). వచ్చిని (9-63) వచ్చేవాఁడు (10-6) మొ॥ అల్లు, అల్లువు అనురీతి వానాఁట వ్యవహారమున నున్నవే మొ. ఇట్లె తత్సమములలోను విష్ణు,(3-24,25)నావి(3.66) మొ॥

సంస్కృతసంప్రదాయానుసరణము :

ఆద్ధ్రే(ద్ధ)సంస్కృతమర్యాదాభిజ్ఞై స్సాధు విచారితాన్, (శబ్దబ్రహ్మేతి విఖ్యాతే శ్చేభయో శ్శాస్త్రయో రపి) అని తెలుఁగున

సంస్కృతసంప్రదాయము నథర్వణుఁడు ప్రస్తుతించె. త్రి.శ. రచనమున సంస్కృతవ్యాకరణ (పాణినీయ)సంప్రదాయము ననుసరింపఁబడె. తత్సమతద్భవరూపమునఁ బడము లీభాషలోఁ బ్రవేశింప సంస్కృతముతోఁ దెలుఁగునకు మిక్కిలిసంబంధము గల్గుట వ్యాకరణరచనము నను సంస్కృతసంప్రదాయ మనుసరింపఁబడనవు. ఇమ్మార్గమున రచింపఁబడిన తెలుఁగువ్యాకరణములె ప్రామాణికములుగ నిల్చుటఁ బట్టి యది యుచితమ యననవు.

త్రి.శ.లో నట్టిలక్షణములు గొన్ని.

అన్యశాస్త్రాత్తు గ్రాహ్యం స్యా దనుదీరిత మ్మనుచో సా.త్రి.శ. బట్టి యట్టివి పాణినీయమునుండి గ్రహింపవలె. (పుట.74) కర్తృ కర్మాదికం సర్వంపాణినీయసమ మ్మత మ్మనునదియుట్టియభిప్రాయము స్పష్టముగఁ జెప్పు. విశేషణం విశేష్యేణ చ, తిఙ్శితౌ సార్వధాతుకమ్, ఇట్ స్యాత్ - వలాదా వార్ధధాతుకే మొ॥ పాణినిలక్షణము లను దలఁపించు. ఉపధాప్రమేడితాదిసంజ్ఞలు, ఝశ శ్ఛయ శ్ఛ- మొ॥చో ఝశాదిప్రత్యాహారములు మొద లగునవేకాంశములు సంస్కృతము నుండి స్వీకరింపఁబడినవె.

ప్రాణా స్సప్త స్వరూపేణ యని తెలుఁగున నచ్చు లేవు. అవి- అఇఉ(ణ్) ఏఓ(ఙ్)ఐఔ(చ్) అనుమాహేశ్వరలక్షణానుగుణ ములు. ఋౣలు దెలుఁగున లేమి (ఋౣక్)- పరిహరింపఁబడె. ఇట్లె హల్లులు. కాని వింశతిః ప్రాణినః అనుచో (స్పర్శా అన్తస్థోష్మాణ శ్చతురిత్రింశ ద్ధలః- వానిలో వర్గద్వితీయచతుర్థములు10, ఝఞశషలు 4=14పోఁగా- మిగిలినవి 20) హయవర(ట్)ఇత్యాదుల లేనిళకార మధికముగాఁ జేర్పఁబడియుండు.

తెలుఁగువ్యాకరణ మనుసరించినవివిధసంస్కృతసంప్రదాయ

ముల నితర గ్రంథముల ననుసరించి యుండు గుర్తింపదగు. సార్వధాతు కార్ధధాతుకాద్యంశము లిం దింకను విశేషము.

ప్రాకృతవ్యాకరణప్రభావము :

తెలుఁగును తత్సమతద్భవదేశ్య(గ్రామ్య)ములుగా విభజించుటలోఁ బ్రాకృతవ్యాకరణప్రభావము గల దని ఆం.వ్యా.వి. (242)

'ఏత ద్వాల్మీకినా ప్రోక్తం ప్రాకృతాదా చ వస్తుతః' (3-2) యనుచో త్రి.శ.లోఁ బ్రాకృతప్రసక్తి గలదు. త్రి.శ.లో నితత్సమాదులలక్షణము ప్రాకృతచంద్రికకు సన్నిహితముగఁ దోఁచు.

ప్రత్యయేన వికారం య త్తత్సమం తత్ - త్రి.శ.1.19
య త్కేవలం ప్రత్యయాంశే వికృతం తత్సమమ్. ప్రా.చం.6.శ్లో.
సమ స్తవికృతం తజ్జం సావర్ణ్యా త్సంస్కృతోద్భవమ్. త్రి.శ.1.20
ప్రకృతిప్రత్యయాంశాభ్యాం వికృతం తద్భవమ్. ప్రా.చం.5.
ఆన్ధ్రదేశోద్భవం పదం దేశ్యం, దేశ్యం త్వ శేషతః త్రి.శ.1+22,
దేశీ దేశవిశేషేణ ప్రయుక్తమ్(అపరిస్ఫుటమ్) ప్రా.చం.7.

సా.త్రి.శ.ప్రభృతులఁ దద్భవప్రక్రియలోఁ బ్రాకృతసూత్రము లుపయుక్తములు. (చూ.త్రి.శ.35పుట)

సంస్కృతసమభవములే తత్సమతద్భవములుగాఁ జెప్పుటలోఁ దెనుఁగును బ్రాకృతభేదమె యని ప్రాకృతానుగుణముగఁ జెప్పఁదలఁపు గావచ్చు. ఏ మైన సంజ్ఞాదులలో సా.త్రి.శ.ప్రభృతులఁ గానవచ్చునంతగాఁ బ్రాకృతవ్యాకరణప్రభావము త్రి.శ.లోఁ గానరాదనిపించెడిని.

లక్షణక్రమము :

త్రి.శ. కాండము లిత్యాదిగా నధర్వాణుఁడు విభజించె ననుట కష్టమ యయ్యు లక్షణము మాత్ర మొకక్రమమునఁ జెప్పఁబడుట

గమనింపనవు. ఆక్రమమును గుర్తించి విభజించుటలోఁ బ్రమాదములు గల్గినట్లు గుర్తించితిమి.) అవి సంజ్ఞా, సంధి, తత్సమ, తద్భవ దేశ్య, తద్ధిత, ఏకపద, కారక, సమాస, తిజంత, కృదంతములు. ఇది తత్ పూర్వసంస్కృతవ్యాకరణముల కనుగుణము గావచ్చు.సి.కౌ.లోఁ దద్ధితము సమాసములకుఁ బిదపఁ గూర్పఁబడె. 17శతాబ్దిలోనిభట్టోజీ యథర్వణునకుఁ దర్వాతివాఁ డనవచ్చు. ఇందుఁ దద్ధితములు ప్రాతిపదికముపైఁ జెప్పఁబడె. (6-3,4) పూర్వము తత్సమ, తద్భవాదివిషయమున విభక్త్యాదులవలె, నీతద్ధితములును ప్రకృతిపైనె యగునవి గావున నావరుసలోఁ దత్సమతద్భవదేశ్యములవెంటఁ దద్ధితములు చెప్పఁబడె. లుంఠ్లుండ్ల మొ॥ గూడఁ దద్ధితములుగాఁ జెప్పుట (4-16) గమనింపనవును.

పిదపఁ బ్రకృతియందగు వికారములను దెల్పు నేకపదవిధులు చెప్పఁబడె. ఇది తద్భవాదులలోఁ జెప్పఁదగిన దయ్యు నిట్లగుట విశేషము. బాలవ్యాకరణమున నిట్టివిషయ మాచ్ఛికపరిచ్ఛేదమునఁ గాక ప్రకీర్ణపరిచ్ఛేదమునఁ గూర్పఁబడుట స్మరింపనవు. (చూ.పుట334.)

(తత్సమ)సుబంతప్రక్రియయు నజంతములు, హలంతములు, అవి పుం,స్త్రీ,నపుంసకలింగములు, నవి యకారాంతము లికారాంతములిత్యాదిగను బ్రక్రియ యొక్క క్రమమున నిరూపింపఁబడె. 'నిత్యాజన్తాస్త్రిషు ధ్రువమ్ (4-2)క్లీబాదీనాం తు పూర్వవత్ (3-43)అనురీతిలక్షణము లీయంశమును నిరూపించు.

ఈక్రమము ప్రశంసనీయము. దీనివలనఁ గొద్దియో గొప్పయో భాషను సంబంధించినయంశము లెల్ల స్పృశింపఁబడుచున్నవి.

లక్షణసంగ్రహము :

ఈప్రకరణములఁ జెప్పఁబడినలక్షణములఁ గూర్చి గ్రంథమునఁ గనఁగలము. సంగ్రహముగాఁ గొన్ని-

చిం.లోఁ గలక్రియా, ద్రుతాదిసంజ్ఞ లిందుఁ గలవు. పరుషాది సంజ్ఞలిం దేర్పడలేదు. అట్టియెడ చయ్ ఇత్యాదిగ సంస్కృతప్రత్యాహారము లుపయుక్తములు. ఐఔలు వక్రతమములనఁబడె. (రావణుఁడు) ఏఓలను వక్రములుగ వ్యవహరింపలేదు. (గణనిర్బంధమువలననా?) సంకీర్ణములు (వైకల్పికద్రు.ప్ర.లు) ఏకదేశతద్భవములు, సచ్ఛాయా తద్భవములు, (శుద్ధాక్షర, శుద్ధాచ్ఛ-శుద్ధాభ?) మొ॥విశేషములు. తజ్జం హి వస్తుత యని యచ్ఛ తద్భవమ యనియు, ధాతువులలో దేశ్యాచ్ఛధాతువులు వేర్వేఱుగా నిరూపింపఁబడె. భేదము విచార్యము.

దీర్ఘాచ్చులకు, ఏఓప్రభృతులకు సంధి లేమి ప్రత్యేకముగఁ జెప్పఁబడె. గసడదవాదేశసందర్భమున జబలకు సవలు చెప్పుట విశేషము. అది సి(జి)ంక, రాముఁడు వ(బ)లవంతుఁడు. అనురీతివ్యవహారము కావ్యప్రయోగముల మృగ్యము.

విభక్తులలో అఱు, అఱుత, పొరుడి యనునవి నేఁడు గాన రావివి. ఉంచి కుండా మొ॥ జనవ్యవహారమంద. పై తోఁపుత విధానముచే హేమచంద్రునినాఁటికే? యివి విభక్తులుగా నుండె.

వతె,వరితె,కె,మె,పె,బిడ,అలు- అనురీతివి (స్త్రీత్వద్యోతక) తద్ధితములుగాఁ జెప్పఁబడె.

సర్వనామప్రకరణమున నా-నీ-తా-యనుశబ్దములఁగూర్చియ పేర్కొనఁబడె.

[మిగిలినభాగము విషయసూచికకు ముందటి పుటలో—]

త్రిలిఙ్గశబ్దానుశాసనమ్

ప్రథమః కాణ్డః

జయతి ప్రసిద్ధం లోకే సర్వలక్షణలక్షితమ్
[2] శాబ్దం త్రిలిఙ్గశబ్దానా మథర్వణకవేః కృతిః —1

అథర్వణకవేః = అథర్వణకవి యనువానియొక్క, కృతిః = రచనమును, లోకే = లోకమున, ప్రసిద్ధమ్ = ప్రసిద్ధమైనదియు, సర్వలక్షణలక్షితమ్ = సమస్త మగు(త్రిలింగశబ్దముల)లక్షణమును గలిగినదియు, నగు-ఈ, త్రిలిఙ్గశబ్దానామ్ = తెలుఁగుశబ్దములకుఁ జెందిన, శాబ్దమ్ = వ్యాకరణము, జయతి = వర్ధిల్లుచున్నది.

---

1. ఇట నైదవయక్షరము గురువు. ప్రథితమ్ కావచ్చునా? (చూ,3.శ్లో.).

2. శబ్దమ్ అని వ్రా.లలో శబ్ద మనియు. శాస్త్రే శబ్ద స్తు వాచకః శాస్త్ర మనఁగా వ్యాకరణముచే సాధువుగాఁ జెప్పఁబడినమాట. శబ్దశాస్త్ర సిద్ధ మగుమాట శబ్దము. ఇది శబ్దశాస్త్రమునుగూడ బోధింపవచ్చు. శబ్దజ్ఞాః = శబ్దశాస్త్రవేత్తారః అని(కవిశి.258)యు హలాయుధుడు పలికెను. శబ్ద మధీతే వేత్తి వా శాబ్దికః. ఇట్లు శబ్ద మనుశబ్దమును వ్యాకరణ మను నర్థము నీయవచ్చుఁ గాని యది పుంలింగము. అట్టియెడ నిట శబ్దః అని యుండవలె. అపుడు ప్రసిద్ధః, లక్షితః అని దానివిశేషణములును బుంలింగమునం దుండవలె. కావున "శాబ్ద"మ్మనునదె తత్కర్తృకృతము గానోపు నని యట్లు గ్రహింపఁబడె.

కరోమి శబ్దమ్ (3శ్లో) కరో మ్యాథర్వణమ్ శబ్దమ్ (5శ్లో)అనుచోఁ గూడ శాబ్ద మ్మనియె యుండవలెనా? (ఆం వ్యా.వి.217) ఇట ద్వితీయాంత మగుట పుంలింగశబ్ద శబ్దమును సమన్వయింపనవు. కావ నట వ్రా.ల కనుగుణముగనె స్వీకరింపఁబడె. సంస్కృతమున నపుంసక మగు "శబ్ద"శబ్ద మున్న నిటఁ గూడ వ్రా. పాఠము (శబ్దం త్రిలిఙ్గశబ్దానామ్) సరిపడు.

శుభార్థక మైన 'జయతి' యనుపదముతో నారంభింపఁబడుచు నీగ్రంథము మంగళాది యయ్యె.

ఈ గ్రంథమున శ్లోకము లనుష్టుప్పులు.

పఞ్చమం లఘు సర్వత్ర సప్తమం ద్విచతుర్థయోః
గురుషష్ఠం చ పాదానాం శేషే ష్వనియమో మతః.

అని శ్లోకములు. ఎనిమిదియక్షరములపాదము లన్నింట నైదవయక్షరము లఘువు. ఆఱవది గురువు. 2,4పాదముల నేడవది లఘువు. 1,3పాదముల నేడవది గురువు. ఇది అనుష్టుప్(వృత్త)సామాన్య లక్షణము.

ఈ మొదటిపద్యమున గ్రంథకర్త(తన్ను)తనగ్రంథమును బ్రస్తావించుచున్నాఁడు.

శబ్దస్యేదమ్ శాబ్దమ్. అనఁగా శబ్దమునకు సంబంధించినది. (వ్యాకరణము) వ్యాకరణశబ్దము నపుంసకము. దానికి విశేషణ మగుచు నిది నపుంసకము. త్రిలిఙ్గశబ్దానాం శాబ్ద మనఁగాఁ ద్రిలింగ శబ్దములకు వ్యాకరణము.త్రిలింగశబ్దానుశాసనము.ఇది యీగ్రంథము నామముగాఁ గాండాంత్యగద్యలఁ గూర్పఁబడినది.

అథర్వణకవియొక్క కృతి యిది. తెలుఁగు శబ్దములకు సంబంధించినవ్యాకరణము. తెలుఁగుశబ్దములకు సంబంధించి సమస్త మగు లక్షణము నన్ఁగా సంజ్ఞా, సంధి, సుబంత, తిజంత, సమాసాదిరూప మగులక్షణ మెల్ల నిందు లక్షిత మైయున్నది. అందుకే యట్లనఁగా (త్రిలింగశబ్ద)సర్వలక్షణలక్షిత మిత్యాదిగా నిది లోకమునఁ బ్రసిద్ధము. పలువురచేఁ గీర్తింపఁబడినది. (ఇట్టిగుర్తింపు కృతికిఁ బ్రధానము గాన నది మొట్టమొదటఁ జెప్పఁబడియుండు.)

'త్రిలిఙ్గశబ్దము' లనఁగాఁ దెలుఁగుశబ్దములు. సంస్కృతమున రచింపఁబడుటచేఁ 'దెలుఁ' గనునర్థమునఁ 'త్రిలిఙ్గ'శబ్దము ప్రయోగింపబడినట్లు తెలియనచ్చును.

ఈ త్రిలింగశబ్దానుశాసనము- 'అథర్వణకవేః కృతిః' అనుటలో గ్రంథకర్త యగుతన్నుఁ గూడఁ బ్రస్తావించిన ట్లయినది. ఇది 'సర్వలక్షణలక్షితమ్' ఆంధ్రభాషాలక్షణ మెల్ల ననఁగా నధికముగాఁ జెప్పఁబడినది.

సర్వలక్షణలక్షిత మగుట యథర్వణకవికృతి యగుట యను హేతువులచే నీ త్రిలింగశబ్దానుశాసనము 'లోకే ప్రథితః'. అనఁగా నీశ్లోకముఁ గూర్చునప్పటికే యిది లోకప్రసిద్ధ మైనది. ఇట్లనుటంబట్టి గ్రంథమును రచించినపిదప నద్దానిని విద్వాంసులకు వినిపించి వారి మన్ననలు పొందె ననియు నట్లీగ్రంథము లోకమునఁ బ్రసిద్ధ మైన దనియుఁ దెలియవచ్చును.

సామాన్యముగాఁ బీఠికవంటియిట్టిముందుమాటలు గ్రంథము రచించుట పూర్తి యైనపిదపనే వ్రాయఁబడును.

> '[1] శబ్దబ్రహ్మేతి [2] విఖ్యాతశ్చోభయో [3] (శ్శాస్త్రయో రపి
> అథర్వణకవి స్సోఽహం) చతుర్వేదవిదాం వరః —2

(యః=ఎవఁడు) ఉభయోః, శాస్త్రయోః అపి, చ=సంస్కృత ఆంధ్ర శబ్దశాస్త్రములు రెండింటివిషయమునను, శబ్దబ్రహ్మ ఇతి= శబ్దబ్రహ్మ యన్ని విఖ్యాతః = ప్రసిద్ధుఁడును, చతుర్వేదవిదామ్ = నాలుగువేదము లెఱిఁగినవారిలో, వరః= శ్రేష్ఠుఁడును నగునో, సః=ఆ, అథర్వణకవిః=అథర్వణకవి యనుపేరుగలవాఁడు, అహమ్= నేను.

---

1. శబ్దం బ్రహ్మేతి. వ్రా. [2]. విజ్ఞాతః ఆం. సా. ప. ప్రా. ఘంటమా ఆం. వా. ప
3. కుండలీకృతభాగ మూహింపఁబడినది. ఇట మూలము వ్రాఁతప్రతులలో నష్టము.

ఎవఁడు సంస్కృతాంధ్రవ్యాకరణములు రెండింటియందును బాండిత్యముచే 'శబ్దబ్రహ్మ' యనుపేరిటఁ బ్రసిద్ధుఁడో, నాల్గువేదములను దెలిసినవారిలో శ్రేష్ఠుఁడో ఆయథర్వణకవి- నేను.

ఈశ్లోకమున నథర్వణుఁడు తన్నుఁగూర్చి సంగ్రహముగాఁ జెప్పుకొనెను. పే రథర్వణుఁడు. 'శబ్దబ్రహ్మ' యని ప్రసిద్ధుఁడు. నాలుగువేదములందును బండితుఁడు. 'శబ్దబ్రహ్మ'యనునది బిరుదము గావచ్చును.

ఇందుఁ దనతల్లిదండ్రులనుగూర్చి గాని మఱి యేవిషయములను గాని విశేషముగాఁ జెప్పలేదు.

బ్రహ్మ శబ్దము వర్ధనము, వ్యాపనమును దెలుపును. శబ్దముల ననఁగా నాంధ్రశబ్దములను లక్షణబద్ధము చేసి కావ్యప్రయోగార్హతను సంపాదించిపెట్టుట మూలమున నాంధ్రభాషను విస్తరింపఁ జేసినకారణమున 'శబ్దబ్రహ్మ' యనుప్రసిద్ధి కలిగియుండవచ్చును. సంస్కృతవ్యాకరణమువిషయమునను 'శబ్దబ్రహ్మ'యని చెప్పఁబడుట విశేషమే యనవలయును.

కరోమి శబ్దం[1] శబ్దానాం త్రిలిఙ్గానాం సలక్షణమ్
బార్హస్పత్యాని [2] సూత్రాణి కాణ్వం వ్యాకరణం విదన్. —3

బార్హస్పత్యాని = బృహస్పతిచే నిర్మింపఁబడిన, సూత్రాణి= ఆంధ్రలక్షణములను, కాణ్వమ్=కణ్వునిచే రచింపఁబడిన, వ్యాకరణమ్=ఆంధ్రవ్యాకరణమును, విదన్ = తెలిసి త్రిలిఙ్గానామ్=త్రిలింగదేశమునకు సంబంధించిన వగు, శబ్దానామ్=శబ్దములకు, సలక్షణమ్=

---

1. ఇట నయిదవయక్షరము గురువు. తస్య చ పఞ్చమ లఘుత్వం వ్యభిచరతి. యియక్షమాణేనాహూత ఇతి మాఘః. (వాచ.)
2. సర్వాణి— (వా.

1-3-

శ్రేష్ఠ మగులక్షణములతోఁ గూడిన, శబ్దమ్= వ్యాకరణగ్రంథమును కరోమి=వ్రవ్రాతును.

(పూర్వశ్లోకమునఁ జెప్పినయథర్వణుఁడ నగు నేను)

బృహస్పతి చెప్పినలక్షణములను, కణ్వునివ్యాకరణమును దెలిసికొని తెలుఁగుభాషకు శ్రేష్ఠ మగులక్షణగ్రంథమును నిర్మింతును.

తన్నుఁగూర్చి ప్రస్తావించినపిదప నథర్వణుఁడు తనగ్రంథరచనావిధానమునుగూర్చి చెప్పుచున్నాఁడు.

తనకుఁ బూర్వ మున్నయాంధ్రలక్షణమును దెలిసికొనియే ప్రస్తుతలక్షణము చేయుచున్నాఁడు. ఇందువలన లక్షణము, బహుధాపరామృష్ట మయి సారముతోఁ బరిణతమై యీగ్రంథము ప్రామాణిక మగుచున్నది. అని వ్యాకర్తయు సూచించె ననవచ్చును.

దీనినిబట్టి యథర్వణునకుఁ బూర్వమె తెలుఁగుభాషకు బృహస్పతిలక్షణమును, కణ్వునివ్యాకరణమును గల వని తెలియవచ్చును. ఇందును నాయాగ్రంథములందు నుద్ధరింపఁబడినయీపూర్వలక్షణములనుబట్టి బృహస్పతి మఱియుఁ గణ్వునిగ్రంథములు తెలుఁగువ్యాకరణములే యని తెలియవచ్చును.

'కాణ్వం వ్యాకరణమ్' అన్నట్లుగా బార్హస్పత్యము వ్యాకరణముగాఁ గాక 'సూత్రాణి' యని చెప్పినను నయ్యదియు వ్యాకరణగ్రంథమే యని గ్రహింపఁ దగును.

అథర్వణుఁడు గ్రంథమునఁ దాను బృహస్పతికణ్వుల (ఇతరులయు) లక్షణముల నుద్ధరించుటచే వారిగ్రంథముల నిటఁ బ్రస్తావించుట యుక్తముగా నున్నది.

కాణ్వవ్యాకరణముకంటె బృహస్పతిసూత్రములను ముందుగాఁ బ్రస్తావించుటలో బృహస్పతివ్యాకరణమె వీనిలోఁ బూర్వగ్రంథ మననచ్చునా? కణ్వుఁ డాంధ్రవిష్ణుపుకాలమువాఁ డయిన బృహస్పతి యంతకుఁ బూర్వము వాఁ డగును.

మండ లక్ష్మీనృసింహకవి 'ఆథర్వణాని కాణ్వాని బార్హస్పత్యాని సౌవిదన్' అని యాంధ్రకౌముదిలోఁ జేర్కొనె. అథర్వణుఁడే పైని 'హేమచంద్రాది మునిభిః' అని ముందుగా హేమచంద్రుని చేర్కొనెను.

అథర్వణునియాగ్రంథమున బృహస్పతిలక్షణములె యధికముగ నుద్ధరింపఁబడినవి. అందుచే గౌరవముతో బృహస్పతిని ముందుగాఁ జేర్కొనియుండవచ్చు. కాణ్వవ్యాకరణము సంక్షిప్తముగాఁగా బృహస్పతిగ్రంథము విస్తృతమై పిదప నేర్పడిన దగునా?

ఎట్టినిర్ణయమునకు బలమైన యాధారము గానరాదు.

త్రిలింగశబ్దానుశాసనమునకుఁ బూర్వగ్రంథములె యయినను గణ్వబృహస్పత్యాదులవ్యాకరణములు నేఁ డలభ్యము లగుటచే సమగ్రముగా లభ్య మగు నాంధ్రవ్యాకరణగ్రంథములలో నీత్రిలింగ శబ్దానుశాసనమే మొదటి దగుచున్నది.

నానావిధప్రయోగాంశ్చ జ్ఞాత్వా వివిధపఙ్క్తికాః
ఆంధ్రే సంస్కృతమర్యాదాభిజ్ఞై స్సాధువిచారితాన్ —4

సంస్కృతమర్యాదా అభిజ్ఞైః = సంస్కృత భాషాలక్షణముల సంప్రదాయములను బాగుగాఁ దెలిసినవారిచే, ఆంధ్రే = తెలుఁగు భాషయందు, సాధు విచారితాన్ = దృఢముగాఁ బరిశీలించి (ప్రమాణీకరింపఁబడి)న, నానావిధప్రయోగాన్ = పలుతెఱఁగు లయిన కవుల

ప్రయోగములను, వివిధఫక్కికాః = బహువిధము లయిన గ్రంథములను, జ్ఞాత్వా = చక్కఁగాఁ దెలిసికొని.

తరువాతిశ్లోకములోని కన్వయము.

తనయీవ్యాకరణము రచనావిధానమునుగూర్చి చెప్పఁబూనిన యథర్వణుఁడు పూర్వశ్లోకమునఁ బూర్వాంధ్రలక్షణములనుగూర్చి ప్రస్తావించెను. ఇచట లక్ష్యములనుగూర్చి ప్రస్తావించుచున్నాఁడు.

సంస్కృతభాషాలక్షణసంప్రదాయములను దెలిసిన తద్జ్ఞులు చక్కఁగాఁ బరిశీలించిన- అట్లు పరిశీలించుటవలన నుచితానుచితములు నిర్ణయించిన, పలువిధము లయిన ప్రయోగములను, నట్లె పలుగ్రంథములను బరిశీలించి - యథర్వణుఁడు తనయీగ్రంథమును నిర్మించుచున్నాఁడు.

పూర్వలక్షణగ్రంథములతోపాటు లక్ష్యగ్రంథములను గూడఁ బరిశీలించి తద్జ్ఞానముచే నిర్మింపఁబడినది గావున నీవ్యాకరణము ప్రమాణ మగును. లక్ష్యములును సంస్కృతసంప్రదాయజ్ఞులచే విచారింపఁబడినవి. తెలుఁగున సంస్కృతమునుండి వచ్చినపదములనేకము లగుటనుబట్టి యీసంస్కృతసంప్రదాయ మెఱిఁగినవారు ర పరామర్శించినభాష యింకను ప్రామాణిక మగు నని చెప్పుట యథర్వణునితాత్పర్యముగా గ్రహింపవచ్చును.

సంస్కృతసంప్రదాయాభిజ్ఞత శాస్త్రసంబంధియు నని గ్రహింపవచ్చును. ఆంధ్రలక్షణములును సంస్కృతశబ్దశాస్త్రసంప్రదాయముల ననుసరించుట స్మరింపఁదగును.

ఇప్పద్యమున లక్ష్యములను బ్రస్తావించుచు నింతకు ముందు పద్యముననే బృహస్పతికణ్వాదిలక్షణములను బ్రస్తావించుటనుబట్టి యథర్వణుఁడు లక్ష్యలక్షణములలో లక్షణమునకు నధికప్రామాణ్యమును సూచించుచున్నట్లు తోఁచెడిని.

శాస్త్రస్య యద్విరుద్ధం స్యాత్ త్త్యాజ్యం నాత్ర సంశయః
అల్పజ్ఞానాం ప్రయోగేషు న విశ్వాసోఽత్ర శాస్త్రతః (3-13)

అని తరువాత నీయంశమునె యాథర్వణుఁడు స్పష్టముగాఁ జెప్పఁబోవుచున్నాఁడు.

'ఆంధ్రసంస్కృతమర్యాదాభిజ్ఞైః' అని యాంధ్రసంప్రదాయమును గూడఁ బ్రముఖముగాఁ బ్రత్యేకముగాఁ బేర్కొనిన నెట్లుండునో? అథర్వణుఁ డట్లే తలఁచె నేమొ విచారింపదగును.

కరో మ్యాథర్వణం శబ్దం సర్వలక్షణలక్షితమ్
జ్ఞాత్వా బహూని బహుషు బహుధా బహుభి ర్బహు[1] —5

బహుభిః=అనేకు లగులాక్షణికులచే, బహుధా=అనేకవిధములుగా, బహుషు=అనేకము లగు గ్రంథములయందు (నుక్తములైన), బహూని=అనేకము లగులక్షణములను, బహు=అధికముగా, ననఁగా విస్తృతముగా, జ్ఞాత్వా=తెలిసి, సర్వలక్షణలక్షితమ్ =ఆంధ్రభాషకు సంబంధించిన యెల్లలక్షణము కూర్పఁబడిన, ఆథర్వణమ్= అథర్వణ సంబంధి (స్వీయ) యగు, శబ్దమ్ = వ్యాకరణమును, కరోమి = నిర్మించుచున్నాఁడను.

అథర్వణుఁడు తనలక్షణగ్రంథరచనమునుగూర్చి పేర్కొనుచున్నాఁడు.

అథర్వణునకుఁ బూర్వమె తెలుఁగునఁ బెక్కురు లాక్షణికు లాంధ్రభాషాలక్షణమును బహుముఖముగాఁ బేర్కొనియున్నారు. కణ్వబృహస్పతులవ్యాకరణముల నింతకు ముం దథర్వణుఁ డిటఁ

---

1. ఇట నేడవయక్షరము లఘువు. ఇట్లు గురులఘువుల నియమమున కించుక భేద మట నట గోచరించు. 'అనుష్టుప్ చ ద్వివిధా, యథాకథఞ్చి దష్టాక్షర పాదికా జాతిః తత్ర జాతేః 256 భేదాః (వాచ.)

1-5 ఒక పాఠం ? ఇంసాభ

ప్రస్తావించెను. 'హేమచన్ద్రాదిమునిభిః కథితం చాంద్రలక్షణ' మ్మని పిదప హేమచంద్రాదులను బేర్కొనుచున్నాఁడు. వీరు చెప్పినసూత్రములు కొన్నింటి నథర్వణుఁడు దనవ్యాకరణమున నుద్ధరించెను. కాఁగా నథర్వణునకుఁ బూర్వ మాంధ్రమున లాక్షణికులు పెక్కురు గలరు. 'బహుభిః' అని వారిని బేర్కొనెను. వారు చేసిన లక్షణగ్రంథములు నేఁడు మనకు లభ్యములు గాకున్నను నవ్వాని నథర్వణుఁడు లెక్కించి యుండెను. ఆయంశమును వారు స్పష్టముగాఁ జెప్పకొనియే యుండెను. 'బహుషు' అనున దాయంశమును దెలుపు. ఆగ్రంథములలో నొకరికంటె నొకరు విశేషముగా నాంధ్రభాషా లక్షణమును నధికముగాఁ జెప్పియుండుట సహజము. వే ఱొకలక్షణ గ్రంథమును జెప్పఁబూనునపు డాపూర్వలక్షణము లన్నింటిని బరిశీలించుట యవసరము. 'బహూని' యని యాపూర్వము లగుబహు లక్షణముల, నాంతర్యములో విస్తరముగాఁ (బహు) దెలిసియె ప్రయోగానుసారముగా సంకను జెప్పవలసియుండుటఁ గ్రొత్తగా వ్యాకరణమును జెప్ప నారంభించె నథర్వణుఁడు.

బహుభిః, బహుషు, బహుధా, బహూని, బహు అనువానితోఁ ప్రత్యేకముగాఁ గూడ 'జ్ఞాత్వా' యనుదాని నన్వయింపవలెను.

'సర్వలక్షణలక్షితమ్' అనుటలోఁ దనయీవ్యాకరణమున నాంధ్రభాషాలక్షణము సమగ్రముగాఁ జెప్పఁబడిన దని వ్యాకర్త తలఁచియుండునా? 'దిఙ్మాత్రేణ' ఇత్యాదిగా నట నట నథర్వణుఁడే పేర్కొనెను. చివర 'బాలానా మృజుబోధార్థం సఙ్గ్రహః కృత ఏవ హి' యనియె. కాన నిట 'సర్వలక్షణ' మనఁగాఁ బూర్వలక్షణముల కంటె నధికముగాఁ జెప్పుదు ననుటయె గ్రంథకర్తయభిప్రాయము గావచ్చును.

1-5.

హేమచన్ద్రాదిమునిభిః కథితం చాంధ్రలక్షణమ్
అథ వక్ష్యామి సూత్రాణి ప్రయోగానుసరేణ వై. —6

అథ=ఇఁక, హేమచన్ద్రాదిమునిభిః=హేమచంద్రుఁడు మొదలగుమునులచేత, కథితమ్=చెప్పఁబడిన, ఆంధ్రలక్షణమ్ = ఆంధ్రభాషాలక్షణమును, ప్రయోగానుసరేణ వై=కవిప్రయోగముల ననుసరించి విశేషముగా ననఁగా స్వాతంత్ర్యముగా, సూత్రాణి చ=సూత్రములను, వక్ష్యామి=చెప్పెదను.

ఈశ్లోకముచే నథర్వణుఁడు పాఠకులబుద్ధిని లక్షణగ్రంథమునఁ బ్రవేశపెట్టుచున్నాఁడు.

ఇఁక లక్షణగ్రంథ మారంభింపఁబడుచున్నది. ఇందుఁ బూర్వులగు హేమచంద్రాదు లగులాక్షణికులు చెప్పియున్నయాంధ్రభాషాలక్షణములను, కవిప్రయోగానుసారముగా (స్వీయ) సూత్రములను జెప్పుచున్నాఁడు.

హేమచంద్రుఁడు ప్రాకృతలాక్షణికుఁడు ప్రసిద్ధుఁడే. ఆంధ్రమును ప్రాకృతాహ్వయమ యగుటచేఁ (కా.సూ. 9.8) ప్రాకృతలాక్షణికుఁ డగుహేమచంద్రుఁ డిటఁ బ్రస్తావింపఁబడె నని తలఁపరాదు. (ఆం.వ్యా.వి. I.212).

'హేమచంద్రాదిమునిభిః కథితమ్ ఆంధ్రలక్షణ' మ్మని హేమచంద్రాదు లాంధ్రలక్షణమును జెప్పినట్లుగా నథర్వణుఁ డిట స్పష్టముగాఁ జెప్పుచున్నాఁడు. పయిని నాలుగవకాండములో హేమచంద్రుఁడు చెప్పినయాంధ్రలక్షణముల నుద్ధరించెను. 'జీదనుస్వారస్య, రలయోగే ల్లుః' అను మొదలగునాలక్షణము లాంధ్రభాషకు మాత్రమె సంబంధించినవి. కావున నథర్వణునకుఁ బూర్వ మాంధ్రభాషకు లక్షణమును జెప్పిన హేమచంద్రుఁడు గలఁడు కాన నాంధ్ర

లాక్షణికుఁ డగు హేమచంద్రుఁడనె యిట నథర్వణుఁడు ప్రస్తావించె నన్నమాట.

పుష్పదంతుఁడు, రావణుఁడు మొద లగువారును గ్రంథమునఁ బ్రస్తావింపఁబడిరి. కాఁగా 'హేమచంద్రాది' యనుచోటి 'యాది' శబ్దముచే రావణపుష్పదంతాదులను గ్రహింపవలెను.

హేమచంద్రాదు లగునాపూర్వలాక్షణికులు చేసొన్న యాయాలక్షణములు ప్రయోగానుగుణములుగాఁ బ్రామాణికము లై యొప్పుటను స్వీకరింపఁదగియుండుటచే వానిని బెక్కింటిని సందర్భోచితముగా నథర్వణుఁ డీగ్రంథమున యథాతథముగా స్వీకరించెను.

'హేమచంద్రాదిమునిభిః కథితం వక్ష్యామి' యనుచో నాయా లక్షణములను దాను స్వీకరించి చెప్పుచున్నట్లుగా నథర్వణుని యభిప్రాయము గుర్తింపఁదగును. ఇం దుద్ధరింపఁబడినయాపూర్వ లాక్షణికులలక్షణములను గూడ నిది 'యాథర్వణము'. కావునఁ బూర్వలక్షణోద్ధరణసందర్భమునను నిట 'వక్ష్యామి' యనుటలో బాధ లేదు.

ఇట్లు ప్రామాణికములు నుత్తమములు నగుగ్రంథములు నిర్మింపఁగలుట వారు ఋషు లగుటచేతనె యని తెలియవచ్చును. అందుకె యథర్వణుఁడు వారిని 'హేమచన్ద్రాదిమునిభిః' అని మును లుగాఁ బేర్కొనె ననఁదగును.

కేవలము పూర్వులలక్షణము నుద్ధరించుట మాత్రమే కాదు. 'శకో మాథర్వణ' మ్మని స్వీయనామాంకితముగాఁ జెప్పునీగ్రంథ మున 'ప్రయోగానుసరేణ సూత్రాణి చ వక్ష్యామి' యని యయ్యది పూర్వులలక్షణముకంటె విశేషముగాఁ, గవిప్రయోగము లాధార ముగా, స్వతంత్రముగాఁ దాను నాంధ్రలక్షణమును జెప్పుచున్నాఁడు.

అథర్వణుఁడు తనలక్షణమును ఛందోబద్ధముగాఁ జెప్పెను. ఈసూత్రము లవియె.

అనగాఁ బూర్వలాక్షణికులు సంగ్రహింపనిది,కవిప్రయోగము లం దుండుటచేఁ దప్పక చెప్పవలసినది యగువిశేషలక్షణము గలదు. దాని నథర్వణుఁడు స్వయముగాఁ జెప్పుచున్నాఁడు. ఇట్లనుటచే నీయాథర్వణము పూర్వాంధ్రవ్యాకరణములకంటె విస్తృతముగా నాంధ్రభాషాలక్షణములను నిరూపించుచు నుత్తమగ్రంథ మగు టను సూచించును.

'ప్రయోగానుసరేణ' యనుచో స్వీయలక్షణమునకుఁ గవిప్రయోగములు ప్రమాణముగాఁ జెప్పఁబడె. వ్యాకరణము ప్రయోగశరణము గదా. 'నానావిధప్రయోగములు' తెలిసియుండుట నింతకు ముందె యథర్వణుఁడు ప్రస్తావించెను.

అపూర్వ మగువిశేషలక్షణములను మాత్రము చెప్పిన నిది పూర్వవ్యాకరణముల కనుబంధముగా మాత్రమే మిగిలిపోవు నని, తనగ్రంథము సమగ్రతకై పూర్వులలక్షణమును స్వీకరించెను. అయ్యు నట నటఁ బూర్వవ్యాకరణములను జూడు మని చెప్పుటయు లేక పోలేదు. ఇట్లు చెప్పుటలోఁ బూర్వలాక్షణికులపై గౌరవము నథర్వణునియందు వినయమును వ్యక్త మగుచున్న దనవచ్చును.

గణనిర్బంధ మనుట సాహస మగుఁ గాని యథర్వణుఁడీగ్రంథారంభపద్యములందుఁ దనగ్రంథనామము 'త్రిలింగశబ్దానుశాసన' మనుదాని నేలకో స్పష్టముగాఁ జేర్కొనలేదు. త్రిలిఙ్గానాం శబ్దానాం శబ్దమ్, త్రిలిఙ్గశబ్దానాం శబ్దః అనురీతిని 'త్రిలిఙ్గశబ్ద'ము గలదు. అయ్యును గాండాంతగద్యలనుబట్టి యీగ్రంథముపేరు 'త్రిలిఙ్గశబ్దానుశాసనమ్' అని తెలియనగును.

ఈ ప్రారంభశ్లోకముల నీరీతిని గాక, యటు నిటుగా శ్లోకార్థములను మార్చి యన్వయించిన - నర్థమున నించుక భేదము పొడఁగట్టును.

'కరోమి శబ్దం శబ్దానామ్' అనుశ్లోకార్థమును 'శబ్దబ్రహ్మేతి విఖ్యాతః' అను రెండవశ్లోకములోని కన్వయింపవచ్చును. 'బార్హస్పత్యాని' యను మొదలగు మూఁడవశ్లోకమున నుత్తరార్థమును నాల్గవ శ్లోకముతోఁ గలిపి 'కరో మ్యాథర్వణ' మ్మనునైదవశ్లోకము పూర్వార్థమును గూర్చి యన్వయింపవచ్చును.

అయిదవశ్లోకము నుత్తరార్థమును ఆఱవశ్లోకము పూర్వార్థము ను గలిపి-

'జ్ఞాత్వా బహూని బహుళు బహుధా బహుభి ర్బహు
హేమచన్ద్రాదిమునిభిః కథితం చాంధ్రలక్షణమ్.'

అనుచొప్పున బహుముఖములుగాఁ బరిశీలించి హేమచంద్రాదు లాంధ్రలక్షణమును జెప్పిరని యర్థ మగును.

ఇది సందర్భమున కంతగా సరిపడ కున్నట్లు తోఁచెడి. పరిశీలింపఁదగును.

ఇఁక లక్షణ మారంభింపఁబడుచున్నది.

'[1]రామాది ప్రాతిపదికం నామేతి చ నిగద్యతే
కనివిన్యాదయః సర్వే ధాతవశ్చ క్రియా స్త్వమీ —7

1. *రామాది ప్రాతిపదికం నామేతి చ నిగద్యతే.

రామాది ప్రాతిపదికమ్='రామ' మొదలగునట్టి ప్రాతిపదికము తెలుఁగున, నామ ఇతి చ=నామ మనియును, నిగద్యతే=చెప్పఁబడు చున్నది.

సంస్కృతము ననుసరించి ప్రాతిపదిక యని చెప్పఁబడు 'రామ' మొదలగు శబ్దములకుఁ దెలుఁగున నామ మనియును వ్యవహారము గలదు.

ఆదిశబ్దముచే సంస్కృతమున నేయేయవి ప్రాతిపదిక మను సంజ్ఞ గలవి యగునో యవి యెల్ల గ్రహింపఁబడి వానికి నామసంజ్ఞ సిద్ధించును.

"అర్థవ దధాతు రప్రత్యయః ప్రాతిపదికమ్" అనులక్షణము ననుసరించి డిత్థాదిశబ్దములును, కృత్తద్ధితసమాసాశ్చ యని రామమున్నగు కృదంతములు, భార్గవ మున్నగు తద్ధితాంతములు, రాజపురుష మొదలగు సమాసములును దెలుఁగున నామసంజ్ఞను బొందును. ఇట్లె ధ్వన్యాద్యనుకరణ శబ్దములు మొ॥

'చ'శబ్దముచే వీని కిటఁ జెప్పిన 'నామ' మను సంజ్ఞతోఁ పాటు, సంస్కృతానుసారముగాఁ బ్రాతిపదిక మనుసంజ్ఞయు నుండును.

ఇట్లు ప్రాతిపదికమునకు నామ మనుసంజ్ఞ సామాన్యముగా

---

1. ఆం.సా.ప.ప్రతిలో ఇది 'సంజ్ఞాకాండః' అని యున్నది.
*నామ ప్రాతిపదికమ్. సా.త్రి.శ.సం./- ఆం.కౌ.సం.39.
ప్రాతిపదికం హి నామ. చిం.1-28, ప్రాతిపదికం నామ· వై.చం.సం.20

నేర్పఱచుచుండఁగా నీలక్షణమున 'రామాది'యనుశబ్దము వివరణ ప్రాయము. అందుకే యితరవ్యాకరణములు 'నామప్రాతిపదిక'మిత్యాదిగ మాత్రమే చెప్పినవి.

"నిగద్యతే" యనుదానింబట్టి నామ మనుసంజ్ఞ యాథర్వణ కల్పితము కా దని స్పష్టము. సంస్కృతమునను నామసంజ్ఞ గలదు.

సంస్కృతము ననుసరించి వేనికిఁ బ్రాతిపదికసంజ్ఞ గలదో వానికిఁ దెలుఁగున నామ మనుసంజ్ఞ యున్నను దద్భవదేశ్యశబ్దముల యెడ నామసంజ్ఞ సిద్ధించుటను గుర్తింపవలయును.

మగ- మొద లగు నచ్చతెనుఁగుశబ్దములును,

(అలుఁగు)అలుక ము న్నగునాంధ్రకృత్ప్రత్యయాంతములును, పేదఱిక - ము న్నగునాంధ్రతద్ధితప్రత్యయాంతములును, పేదరాలు ము న్నగునాంధ్రమునఁ జేయఁబడినసమాసములును ప్రాతిపదికము, నామము ననుసంజ్ఞలను బొందవలసియే యున్నది. వీనికిఁ బ్రాతిపదికసంజ్ఞయును దెలుఁగున సంస్కృతసంప్రదాయానుగుణముగ సిద్ధించు నని గుర్తింపవలయును.

2. *కనివిన్యాదయ స్సర్వే ధాతవ శ్చ క్రియా స్త్వమీ

కని విని ఆదయః = కన్, విన్ మొద లగునట్టి, అమీ = ధాతవః సర్వే = ఈధాతువు లన్నియును, క్రియాః చ = క్రియలు నగును.

కను, విను మొద లగు ధాతువులకుఁ గ్రియ లనియును సంజ్ఞ. 'చ' శబ్దముచే వీనికిఁ గ్రియాసంజ్ఞతోఁ పాటు ధాతువు లనుసంజ్ఞయు నుండును.

---

*ధాతుః క్రియా - 'కని విన్యాది ధాతవః క్రియా సంజ్ఞా స్స్యుః'
సా.త్రి.శ.-సం 2. ఆం.కౌ.సం-41, వై.చం.సం-22
క్రియా ధాతుః చిం. 1-30

1.7.2

'కని విని'యని సూత్రమున నిర్దేశింపఁబడినశబ్దములు క్త్వార్థకము లయినయవ్యయపదము లని తెలియరాదు (సా.త్రి. శ. ఉదాహరణములలోఁ గూడఁ గని విని వచ్చి యని చూపుట జరిగినది.) ఇక్ స్తిపౌ ధాతునిర్దేశే' యని ధాతువు లింగంశముగా కని, విని, అని నిర్దేశింపఁబడిన వని గ్రహింపవలయును. కాఁగా కన్, విన్ అను మొదలగువానికే (ధాతువు మఱియు) క్రియ యని సంజ్ఞ గల్గును.

చూ. పు. 416.

'భూవాదయో ధాతవః' అన్నట్లుగాఁ దెలుగునఁ గని విన్యాదులు క్రియ లని చెప్పఁబడినవి.

'సర్వే' యనుటలో నాచ్ఛికము లగుకన్యాదులే కాక, సంస్కృతమునుండి తెలుఁగునఁ జేరువచ్యాదులును గ్రహింపఁబడియవ్వానికి నెల్లఁ గ్రియ(ధాతువు)యనుసంజ్ఞ తెలుఁగున నేర్పడుచున్నది. ఇట్లు ధాతువుల కన్నింటికిఁ గ్రియాసంజ్ఞ సిద్ధమగుచుండఁగా 'గని విన్యాదయ' యనుసూత్రమునందలిదళము వివరణప్రాయము. కావుననే చింతామణి ప్రభృతు లీదళమును బరిహరించి "క్రియా ధాతుః" అని మాత్రము చెప్పియుందురు.

డుఞాద్యాశ్చ ప్రత్యయా స్స్యుః సంజ్ఞా జ్ఞేయా బుధేశ్వరైః
అకారాదిస్వరాః ప్రాణాః కాదయః ప్రాణినో హలః —8

3. *డుఞాద్యాశ్చ ప్రత్యయా స్స్యుః సంజ్ఞా జ్ఞేయా బుధేశ్వరైః

డుఞ్ ఆద్యాః చ=డుఞ్ మొదలగునవి, ప్రత్యయాః స్యుః=ప్రత్యయము లగును.

---

* డుఞాదిప్రత్యయోవర్ణకః-డుఞ్ ల్వాదయః ప్రత్యయాః వర్ణకసంజ్ఞాః స్యుః సా.త్రి.శ.సం.3.
ప్రత్యయో వర్ణకః ఆం.కౌ.సం.40- వై.చం.సం.21.
ప్రత్యయ ఇహ వర్ణకః చిం.1-29.

ఞుజ్ మొద లగువానికిఁ బ్రత్యయము లని పేరు.

బుధేశ్వరైః = పండితులచే, సంజ్ఞాః = నామాది సంజ్ఞలు, జ్ఞేయాః = తెలియవలసినవి.

'ఞుజాద్యాశ్చ ప్రత్యయాః వర్ణకా జ్ఞేయా బుధేశ్వరైః' యని చెప్పియున్న నీప్రత్యయములకు వర్ణకసంజ్ఞ సిద్ధించియుండెడిది. 'ప్రత్యయో వర్ణకః' యన్నమాత్రాన నిష్టార్థసిద్ధి.

అయ్యును 'నామాదిప్రాతిపదికం నామ' యను పూర్వలక్షణ మునుబట్టి 'ఞుజాద్యా శ్చ ప్రత్యయా వర్ణకాః' అని చెప్పవచ్చు నని యూహింప వలనుపడుచున్నది.

4. *అకారాదిస్వరాః ప్రాణాః

అకార ఆది స్వరాః = అకారము మొద లగుస్వరములు, ప్రాణాః = ప్రాణములు.

అకారము మొద లగుస్వరములకుఁ బ్రాణము లని సంజ్ఞ. 'అచః స్వరాః' అనుటచే నచ్ ప్రత్యాహారసిద్ధము లగువర్ణములకు మాత్రమె స్వరము లను వ్యవహారము. కావున నచ్చులకే స్వరము లనియు నట్లె ప్రాణము లనియు సంజ్ఞ. అట్టియెడల 'స్వరాః ప్రాణాః' అన్న మాత్రముననే యిష్టార్థము సిద్ధింపఁగలదు. 'అకారాదిః' అను దళము వివరణప్రాయమె యననలయును. స్వరము లెల్లఁ బ్రాణములు గా వని తలఁచునపు డకారాది యని యకారాదు లగు కొన్నిస్వరములే ప్రాణము లనుచు 'నకారాది'శబ్ద మర్థవంత మగును. (ఋఌలు స్వరము లయ్యును బ్రాణములు గా వని యెంచె నేమో? కాని యందుకు లక్షణమున నాధారము మృగ్యము. ఇంక నీయది

* ఆదిః ప్రాణః-(అకారాదిస్వరసముదాయః ప్రాణసంజ్ఞ స్స్యాత్) సా.త్రి.శ.సం.4, ఆం.కౌ.సం.18.

ప్రాణా స్సమానతోఽచః చిం.1-31. అచ్ ప్రాణః. వై.చ.-సం.41.

"రామాదిప్రాతిపదికం నామ" యనుప్రాచీనసిద్ధాంతములో వివరణాత్మకముగాఁ జెప్పఁబడిన దనుట సక్రమముగాఁ దోఁచు.

"కాదయః" అనుతరువాతిలక్షణమునుబట్టి యిట 'అకారాది' యనఁగా అకారము మొదలుకొని కకారము పూర్వమువఱకు నున్న వర్ణము లనియుఁ జెప్పవచ్చు.

5. *కాదయః ప్రాణినో హలః

క ఆదయః=కకారము మొద లగునట్టి, హలః = హల్ప్రత్యాహారసిద్ధము లగువర్ణములు, ప్రాణినః=ప్రాణులు.

"హల్" అనుప్రత్యాహారముచే బోధింపఁబడునవి యయిన - కకారము మొద లగువర్ణములకుఁ దెలుఁగునఁ బ్రాణు లనియు సంజ్ఞ గలుగును. దీనికి సంస్కృతానుసారముగా హల్ సంజ్ఞతోపాటు తెలుఁగున విశేషముగాఁ బ్రాణి యనుసంజ్ఞయు నగును. "హయవరట్" ఇత్యాదిమాహేశ్వరసూత్రక్రమములో "హాదయః" అని యీలక్షణము చెప్పఁదగియున్నను, వర్ణాదిక మగువర్ణక్రమము ననుసరించి "కాదయః" అని చెప్పఁబడినది. ఆం.కౌ. 'హాదిః ప్రాణీ' యని హాదులుగనె చెప్పినది.

దంత్యచజలు మొద లగునాంధ్రవర్ణములకు హల్సంజ్ఞయు, దానితోఁ బ్రాణిసంజ్ఞయు సిద్ధమువచ్చు నన్న దనఁదగు.

ఈ ప్రాణిసంజ్ఞ ననుసరించి యుక్తి "ప్రాణములు నాఁగ స్వర సమూహ్యము [illegible] [illegible] ప్రాణు [illegible], బొల్లు హల్లు [illegible] [illegible] ప్రాణు [illegible]

---

*కాదయః ప్రాణినః - బా.వ్యా. సం. 5., హాదిః ప్రాణీ - ఆం.కౌ.సం.19.

హల స్వ్యస్వయానకః ప్రాణినః - ప.1-35 ప్రాణీ హల్ - వై.సం.సం.28.

8 · 5

వాని నెందు" (అప్ప.344) అని చెప్పెను. ఇట్లు వివరించినయప్ప కవి యచట యతికి ప్రాణియతి యని పేరుంచు టెంతయు నుచితము.

హల్పరిత్యాగాంగసిద్ధము లగుహావర్ణాదులయందలి యకారము ముచ్చారణార్థము గలుపబడిన దగుటచే నటం బొల్లులే హల్లు లవును. స్వరవిహీన మగు కేవలవ్యంజనమును ప్రాణి యనరా దనునప్పకవి యభిప్రాయ మనుకూలము గాదు. "కంచి ద్ధ్వనే త్సమాసే౽పి ప్రాణివన్మాత్రస్య సంక్రాంతిః" (కవిశి.569). ఇత్యాదిగా లాక్షణికులు ప్రాణిశబ్దము కేవలము వ్యంజన మనునర్థమునను ప్రయోగించి యున్నారు. 'ప్రాణా అస్య స్తీతి ప్రాణీ' అనుచోటప్పుడు ప్రాణిన్ శబ్ద మచ్చు గలదే యగును. ఇంక నీసంజ్ఞ కార్యకాలోపయోగిగా నట్లుచ్చరింపబడినది గాని వ్యర్థస్పర్శము గా దని చెప్పుకొను టొకమార్గము. అన్నకవిమాత్ర మభ్యుతు నీసంజ్ఞ నుపయోగింప కుండుట గమనింపనగు.

ఏ మైనను హల్లులకు ప్రాణి యనియు సంజ్ఞ-
ప్రాణులు-క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ-మొ॥

ప్రాణా స్సప్తస్వరూపేణ వింశతిః[1] ప్రాణినః పరే
అన్యే[2] చ తత్సమే గ్రామ్యే సర్వవర్ణా స్తు సప్తతి.[3] —9

6. ప్రాణా స్సప్త స్వరూపేణ

ప్రాణాః = ప్రాణములు, స్వరూపేణ = సహజమగుతమ రూపములతో, సప్త = ఏడు.

దీర్ఘప్లుతములు వేఱ(రూప)భేదములె కాన 'స్వరూపేణ' (సప్త) యని చెప్పబడె.

---

1. వింశతిః. ప్రా. 2. పంక్త్యా త్రి... 3. సప్తతి... [illegible]
సప్త ప్రాణాః = [illegible] సప్త ప్రాణాః స్యుః- సా.త్రి.శ.పరి.3.

1.9.6

స్వరూపమునుబట్టి యచ్చు లేదుగాఁ దెలుగునఁ బ్రసిద్ధి. "అకారాదిస్వరాః ప్రాణాః" అనుసూత్రము ననుసరించి ప్రాణము లనఁగా స్వరములు అచ్చులు. ఈసూత్ర మచ్చ తెనుఁగునందలియచ్చు లను జెప్పుచున్న దని గ్రహింపవలెను.

వర్ణముల నెల్లఁ బ్రాణములు, ప్రాణులు నని విభాగించి యందుఁ బ్రాణముల నిట్లు వివరించెను. అ-ఇ-ఉ-ఏ-ఓ-ఐ-ఔ- అను నేడురూపములతోఁ దెలుఁగున స్వరము లుండును. సంస్కృతము నం దచ్ప్రత్యాహారముచే గ్రహింపఁబడువానిలో ఋఌలు దప్ప మిగిలిన వివి. తెలుఁగునఁ బ్రాణము లివి యని లక్ష్యములఁబట్టి తెలియవలె.

మాహేశ్వరసూత్రములందువలె నిచ్చటను ననుస్వారము పరిగణింపఁబడలేదు. అనుస్వారో చ సమ్మతౌ (12.సూ.) యని పైని విశేషముగాఁ జెప్పఁబడుచున్నది.

7. *వింశతిః ప్రాణినః పరే+

పరే=ఇతరములు, ప్రాణినః=ప్రాణులు, వింశతిః=ఇరువది.

---

* వింశతిః ప్రాణినః- కగచజటడణతదనపబమయరలవసహాః ఇతి వింశతిః ప్రాణిన స్స్యుః సా.త్రి.శ. పరి.4.

\+ వ్రాఁతప్రతులలో "ప్రాణా స్సప్త స్వరూపేణ విశ్రుతిః ప్రాణినః పరే" యని యున్నది. 'పరే' యనిన నాప్రాణు లెన్నియో తెలియుట కాధారము లేదు. ప్రాణా స్సప్త యనుపూర్వలక్షణమునుబట్టి పిదపఁ బ్రాణులసంఖ్య చెప్పఁబడి యుండును. సన్నిహిత మగు సా.త్రి.శ.లో 'వింశతిః ప్రాణినః' అని యుంటనుబట్టి యిట వ్రాఁతప్రతులలో 'విశ్రుతిః' అనుదానిస్థానమున 'వింశతిః' అని యథర్వణుఁడు చెప్పియుండు నని లక్షణ మట్లు గ్రహింపఁ బడినది.

ఇతరము లనఁగాఁ జెప్పఁగా మిగిలినవి. "ప్రాణా స్పష్ట స్వరూ పేణ" యని యింతకు ముందు చెప్పినవానికంటె వే ఱయినవి. పయి సూత్రమువలె నివియు నచ్చ తెనుఁగువర్ణములే చెప్పుచున్నదని గుర్తింపఁదగు. ఆయినను దివర్ణము లేవియో లక్షణములఁబట్టి తెలియవలెను.

ప్రాకృతవైయాకరణులును వర్ణసిద్ధి లోకమునుండి గ్రాహ్య మని తలఁచి యుండవచ్చు. (సిద్ధిర్లోకాచ్చ సూత్రవివరణము) లేదా పూర్వవ్యాకరణములఁ జెప్పఁబడ నందుండి తెలియఁదగు నని తలఁ చెనో. ఏమైన కగ చజ టడణ తదన పబమ యరలవ సహళ అనునవి యిరువది హల్లులు. పెక్కింట నీయథర్వణుని త్రిలింగశబ్దానుశాసనము నకు వివరణరూప మనఁదగిన- మండలక్ష్మీనృసింహాకవి (సారస్వత) త్రిలింగశబ్దానుశాసనమునం దీయినవది యిట్లే నిరూపింపఁబడి యున్నవి. ఇట దంత్యచజలు పరిగణింపఁబడకుండుట గమనింపఁదగు.

8. *అన్యే చ తత్సమే గ్రామ్యే.

తత్సమే = సంస్కృతసమములందును, గ్రామ్యే చ = గ్రామ్యములందును, అన్యే = అచ్చ తెనుఁగున లేనియితరము లగు నన్ని వర్ణములును నున్న వని గ్రహింపఁదగును.

అథర్వణుఁ డిందుఁ బ్రాకృతభాషను ప్రస్తావింపలేదు. 'తత్స మం సంస్కృతసమప్రాతిపదికం స్యాత్' యని (3.కాం.1) తత్సమము సంస్కృతసమ మనియె చెప్పెను. అట్లే 'సమస్తవికృతంతజ్జం సావర్ణ్యాత్సం

---

* అన్యేచ-ఇతరే వర్ణా త త్సత్సమాన్యదేశ్యశబ్దయోగవశాత్ స్యుః
సా.త్రి.శ.పరి.5, ఆం.కౌ.సం.17
తేఽన్యే చానుప్రవిశ న్తి శబ్దయోగవశాత్ చిం.1-15.

స్కృతోద్భవమ్' అని తద్భవము సంస్కృతభవ మని చెప్పెను. కాఁగాఁ దెలుఁగునఁ బ్రాకృతమునుండి తత్సమతద్భవము లేర్పడుట నథర్వణుఁడు భావింపలేదనఁదగును. కాఁగాఁ బ్రాకృతసమము, ప్రాకృతభవములను గూడ నథర్వణుఁడు సంస్కృతభవములుగానే తలఁచె నని గుర్తింపఁదగును. కారము ఊకారశబ్దభవ మిత్యాదిగఁ జెప్పిన ప్రాథవ్యాకర్తృమత మిట్టిది యగు నని తోఁచెడిని. ప్రాకృతవ్యాకరణసంప్రదాయముల నెఱిఁగినను దెలుఁగుభాషపయిఁ బ్రాకృతప్రభావము నథర్వణుఁడు ప్రస్తావింపలేదు. మొత్తముపైఁ దత్సమ మనఁగా సంస్కృతసమము.

'అన్యదేశాగతం గ్రామ్యం కావ్యానర్హ మలక్షణమ్' అను వక్ష్యమాణలక్షణమునుబట్టి యన్యదేశ్యమును, లక్షణవిరుద్ధమును గ్రామ్యము.

తెనుఁగునఁ గలవాసికంటె వే ఱయినవర్ణములు సమస్తమును, దెనుఁగునందలిసంస్కృతసములలోను, గ్రామ్యములలోను నుండు నని యర్థము. కంఠము, మొ॥ 'అన్యే చ' యనుచోటి'చ'శబ్దముచేఁ దెలుఁగున నున్న వర్ణములు సయితము. తత్సమగ్రామ్యములం దుండుట సంగ్రహింపఁబడుచున్నది. దైవము మొ॥.

ఈసూత్రము రెండుప్రతులలోను 'దేశ్యే చ' యని ప్రారంభింపఁబడినది. ఆపాఠమునుబట్టి దేశ్యతత్సమగ్రామ్యములం దన్నివర్ణము లుండు నని చెప్పవలసియుండును. ఇటఁ దద్భవము ప్రస్తావింపఁబడకుండుటయు, దేశ్యాదులం దన్నివర్ణములు నుండు ననఁగా నన్నివర్ణము లన నెట్లర్థము చేసినను సముచితముగాఁ గుదురువడమియు 'నన్యే చ' యన్నదే సరియైనపాఠ మని గుర్తింపఁదగియున్నది. దీనితో సన్నిహితసంబంధము గల్గియున్న సా.త్రి.శ.లోని లక్షణముఁబట్టియు నీరీతిని నిర్ణయింపవచ్చును.

9. సర్వవర్ణాస్తు సప్తతి

సర్వవర్ణాః తు = మొత్తము తెనుఁగునందలియన్ని వర్ణములును గూడి, సప్తతి = డెబ్బది.

ప్రాణాస్సప్త, వింశతిః ప్రాణినః- అని యచ్చ తెనుఁగున సహజముగాఁ గల్గినవర్ణములును, 'అన్యే చ తత్సమే గ్రామ్యే' యనితత్సమ, గ్రామ్య(అన్యదేశ్య)ములతో మిగిలినవర్ణములు తెలుఁగునఁ గలియఁగా, మొత్తము తెలుఁగునఁ గల్గువర్ణముల నీసూత్రము పేర్కొనుచున్నది.

తత్సమాన్యదేశ్యయుతమగు తెలుఁగునకు వర్ణములు 'డెబ్బది' యనుట వింతగాఁ గానవచ్చును, ఆడెబ్బదివర్ణముల నిట్లూహింపవచ్చును.

1. 'అ-ఇ-ఉ-ఎ-ఒ' అనునైదచ్చు లొక్కొక్కటి హ్రస్వదీర్ఘ ప్లుతభేదములచే ముప్విధములు- (10.సూ.) $5 \times 3 = 15$
2. ఐఔలు దీర్ఘప్లుతభేదముచే (11.సూ.) $2 \times 2 = 4$
3. అనుస్వారములు రెండు (12.సూ) ——2
4. అచ్చ తెలుఁగున నున్నయీయచ్చులు మొత్తము ——21

తత్సమాన్యదేశ్యములనుండి తెలుఁగులోనికి వచ్చిన-(8.సూ.)

ఋకారము- హ్రస్వదీర్ఘప్లుతభేదముచే ముప్విధము. 3

ౡకారము హ్రస్వప్లుతములచే ద్వివిధము. 2

విసర్గ, జిహ్వామూలీయ, ఉపధ్మానీయములు 3

కాఁగా మొత్తము తెలుఁగున కచ్చులు (21+8)=29

హల్లులు: అచ్చ తెలుఁగున -

కగచజటడణతదనపబమయరలవసహళ యనునవి (7.సూ.) 20

దంత్యచజలును, (30.సూ) తాలవ్యసకారము(6కాం.24) ——3

లఘ్వలఘుభేదముచే ద్వివిధము లగుయరలవలలో నొక తీరు

నవి నాల్గు పైని బఠింపఁబడినవి. ఇతరములు —4

(6కాం.19.సూ.చేత నిట్లూహింపఁదగు. అథర్వణుఁ డిట స్పష్టముగాఁ జెప్పినజాడ లేదు.)

అచ్చతెలుఁగున హల్లులు మొత్తము 27

తత్సమాన్యదేశ్యములనుండి తెలుఁగులోనికిఁ జేరు(8.సూ.) నితరము లగుహల్లులు - ఖఛఠథఫ, ఘఝఢధభ జఞశష. —14

మొత్తము తెలుఁగునకు హల్లులు (37+14) 41.

అచ్చులు29, హల్లులు 41 కలిసి తెలుఁగునకు మొత్తము వర్ణములు డెబ్బది యగుచున్నవి.

సంస్కృతమందలివర్ణములు తెనుఁగునఁ బ్రస్తావింపఁబడిన భేదములై యిట గ్రహింపఁబడినవి. అచ్చులలో అనునాసికానునాసిక భేదము, హల్లులలో యమములు గున్నగునవి యిట సూచింపఁబడ కుండుటవలన గ్రహింపకుండుట యుచితము. ప్రస్తావింపఁబడినకారణమునఁ బ్లుతము (ఋకారలవిషయమునను) స్వీకరింపఁబడినది. అవి యెల్ల లెక్కించిన వర్ణసంఖ్య యింకను విస్తరించును.

'సప్తతి' యని వ్రాఁతప్రతులందుఁ గన్పించునది సరిగా సమన్వయింపమి 'సప్తతి' యైయుండు నని యూహ. అథర్వణుఁ డేమి చెప్పెనో?

ఐచం వినా స్వరాః పఞ్చ హ్రస్వదీర్ఘప్లుతై స్త్రిధా
ఐదౌతౌ హ్రస్వరహితా వనుస్వారౌ చ సమ్మతౌ —10

10. *ఐచం వినా స్వరాః పఞ్చ హ్రస్వదీర్ఘప్లుతై స్త్రిధా

* అణేఙౌ త్రివిధా-అజేజ్ ప్రత్యాహారౌ
హ్రస్వదీర్ఘప్లుతభేదై స్త్రివిధౌ స్తః- సా.త్రి.శ.పరి.6.

1.10-10

ఐచం = ఐ, ఔ, అనువర్ణములను, వినా = విడచి, స్వరాః = (మిగిలియున్న) యచ్చులు, హ్రస్వ దీర్ఘప్లుతైః = హ్రస్వము, దీర్ఘము, ప్లుతము ననుభేదముచే. త్రిధా = మూఁడువిధములు.

'ఐఔచ్' అనుమాహేశ్వరసూత్రమునుబట్టి 'ఐచ్' అను ప్రత్యాహారముచే 'ఐ, ఔ'- యను రెండువర్ణములు బోధింపఁబడును. 'ప్రాణాః సప్త స్వరూపేణ' యనుసూత్రము ననుసరించి -అఇఉఏఓ ఐఔ- యనుస్వరములలో 'ఐ, ఔ' యను రెండు విడచి మిగిలియున్న 'అఇఉఏఓ' యనునవియు నొక్కొక్కటి హ్రస్వము, దీర్ఘము, ప్లుతము ననుభేదముచే మూఁడువిధము లగును. ఇట్లివి యైదు మూఁడేసి చొప్పున మొత్తము 15విధము లయ్యె.

ఒకమాత్రకాలములో నుచ్చరింపఁబడునది హ్రస్వము, సెకనులో నైదవవంతుకాలము మాత్ర. (వ్యా.సం.స.33) రెండుమాత్రల కాలమున నుచ్చరింపఁబడునది దీర్ఘము. మూఁడుమాత్రలకాలమున నుచ్చరింపఁబడునది ప్లుతము. అ. ఆ. ఆ3. చివరిమూఁడంకె మూఁడు మాత్రలకాలపుటుచ్చారణమునకుఁ జిహ్నము.

చిం. ప్రభృతు లగు పెక్కాంధ్రవ్యాకరణములు ప్లుతమును బేర్కొనలేదు. సా.త్రి.శ.లోఁ బ్లుతమును బేర్కొన్న నృసింహకవి ఆం.కౌ.లో 'ద్వివిధో ఽజ్' (సం.30) అని హ్రస్వదీర్ఘములతో ద్వైవిధ్యమునే చెప్పె. వి.వి. ప్లుతమును స్వయముగాఁ బేర్కొనలేదు. కాని 'సంబోధనే ప్లుతం ప్రాహుః కేచి ద్దూరాదికే ఽభితః' యని సంబోధనమునఁ గేచిన్మతముగాఁ బ్రస్తావించె. లాక్షణికులు దాదాపెల్లరు విష్ణూ3 యనురీతి నుదంతసంస్కృతమహత్పుంలింగములకు సంబోధనమునఁ బ్లుతమును బేర్కొనిరి. ఇటఁ గూడ దీర్ఘమె యన్న నసర్థము వ్యగ్యము. మొత్తముపైఁ బ్లుతము తెలుఁగున మొదట నంగీకృత మైయుఁ గ్రమముగఁ దొలఁగింపఁబడుచుండె.

1.10.10

ఏఓలకు సంస్కృతమున హ్రస్వత లేదు. తెలుఁగునఁ గలపిని హ్రస్వస్థితి (ఎ,ఒ) (ప్లుతముతోపాటు) నీవిధి ('ఏఓ'లకు)సాధించును.

11. *ఐదౌతౌ హ్రస్వరహితౌ

ఐత్, ఔతౌ=ఐకారమును, ఔకారమును, హ్రస్వరహితౌ= హ్రస్వము లేనివి.

ఐకారమునకు, ఔకారమునకు, హ్రస్వరూపములు లేవు. ఇట్లనుటచేఁ బూర్వము పేర్కొన్న హ్రస్వదీర్ఘప్లుతములలో మిగిలియున్న దీర్ఘముఁ, బ్లుతము నను భేదము ఐ,ఔల కుండును. అనఁగా ఐ,ఔ,లు దీర్ఘప్లుత భేదముచే రెండువిధములు.

12. +అనుస్వారౌ చ సమ్మతౌ

అనుస్వారౌ చ=అనుస్వారములు (రెండు)ను, సమ్మతౌ = అంగీకరింపఁబడినవి.

'అనుస్వారౌ' యనునప్పటిద్వివచనముచే ననుస్వారములు రెండని యర్థ మగు నవి యరసున్న, నిండుసున్న.

'ప్రాణా స్సప్త స్వరూపేణ, అకారాదిస్వరాః ప్రాణా' యనుచో ననుస్వారము ప్రాణముగాఁ బరిగణింపఁబడలేదు. అట్లే 'వింశతిః ప్రాణినః పరే, కాదయః ప్రాణినో హల' యనుచో (ప్రత్యాహారసిద్ధము గామి) నీయది ప్రాణియుఁ గాదు. అచ్చ

---

* ఐచి న హ్రస్వః - ఐకారౌకారౌ హ్రస్వౌ న స్తః - సా.త్రి.శ.పరి.7.

+ బిన్దు ర్ద్వివిధః- సిద్ధసాధ్యసంజ్ఞాభ్యాం పూర్ణార్ధభేదాభ్యాం బిన్దు ర్ద్వివిధ స్స్యాత్. సా.త్రి.శ.పరి.8.

అనుస్వారశ్చ – ఆం.కౌ.సం.21.

సిద్ధ స్సాధ్య శ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః. చిం.1.17.

1.10.11,12

తెనుఁగునందలి యేయే వర్ణములు సంస్కృతమున నట్టి ప్రత్యాహార సిద్ధములో యాయవియ క్రమముగాఁ బ్రాణములుఁ బ్రాణులు నవు. ఇప్పటిమున 'నకారాదిః, కాదయ' యనుదళములు కొంతప్రయోజన వంతముల యగు. అనుస్వారమును సంస్కృతమున నచ్ప్రత్యాహారము గాని హల్ప్రత్యాహారము గాని బోధింపదు గదా. అయిన నీయవి ప్రాణ(అచ్) ప్రాణి (హల్) భిన్నములా? చిం.వ్యాఖ్యలో నహో బలునివివరణ మిట ననుసంధింపఁదగును. "యద్యప్యనుస్వారవిసర్గ జిహ్వామూలీయోపధ్మానీయయమానా మకారోపరి శర్షుచ పాఠస్యోప సంఖ్యానా మితి కాత్యాయనవ్యవహారా దనుస్వారవిసర్గయో ర్హల్త్వం చాప్యస్తి తథాపి వర్ణపరిగణనదశాయాం తయో రచ్త్వే నైవ ప్రామా ణికై ర్వ్యవహారః కృతః" (కవిశి.195) ఇట్లనుస్వారము (విసర్గ)లచ్చు లనఁగా బ్రాణములె.

ఇట ననుస్వారములు రెం డని మాత్రమె తెలుపఁబడెఁ గాని యవి యేవియో పేర్కొనలేదు. పూర్వాంధ్రవ్యాకరణోక్త మేమొ. 'అన్యశాస్త్రోక్తి గ్రాహ్యం స్యా దనుదీరితమ్' ఇంక నిట హ్రస్వ దీర్ఘప్లుతభేదమును జెప్పవట్టునఁ జెప్పినయాస్థలమున నదే భేదము నుద్దేశించెనా?

హ్రస్వదీర్ఘప్లుతములలో నివి యేరెండు ?

"పొసఁగ దీర్ఘాఖండపూర్ణంబు లనుపదం
బులు సంజ్ఞ లౌ గట్టిబొట్టులకును
హ్రస్వఖండార్ధంబు లనుశబ్దములు మూఁడు
నరసున్నలకుఁ బేరు లగుచు నుండు" (అప్ప.3-22)

నని యప్పకవి యరసున్న హ్రస్వబిందు వనియు, నిండుసున్న దీర్ఘ బిందు వనియుఁ జెప్పె. అథర్వణుఁ డిట్లే యనుస్వారము హ్రస్వ (అరసున్న) దీర్ఘ (నిండుసున్న) భేదముచే ద్వివిధ మని యెంచెనా?

1-10,12

'ద్విధోఽచ్' అని అం.కౌ. (సం.20) హ్రస్వదీర్ఘరూపమైన ద్వైవిధ్యమును జెప్పి యావెంట "అనుస్వారశ్చ" (సం.21) యనుటంబట్టి 'చ' శబ్దముచేఁ బూర్వలక్షణము ననుసరించి హ్రస్వదీర్ఘ భేదముచే ననుస్వారము ద్వివిధ మని చెప్పిన ట్లయినది. కాని వృత్తి 'సిద్ధసాధ్యభేదాభ్యాం ద్వివిధ' యనుట విశేషము.

దీర్ఘో ద్వివ్యఞ్జనపరో గురు ర్హ్రస్వః పరో లఘుః
రప్రత్యాహార ఏవ స్యా ల్లకారో యది సాధకః —11

13. *దీర్ఘో ద్వివ్యఞ్జనపరో గురు ర్హ్రస్వః

దీర్ఘః=దీర్ఘాక్షరమును, ద్వివ్యఞ్జనపరః=ద్విరుక్త (సంయుక్త) మగుహల్లు పరముగ నున్న, హ్రస్వః = హ్రస్వాక్షరమును, గురుః = గురువు.

ఇట ఛందశ్శాస్త్రమునకు సంబంధించినగురులఘువులనుగూర్చి చెప్పఁబడుచున్నది.

దీర్ఘాక్షరము గురువు. ఆ- కా- క్రా మొ॥ ద్వివ్యంజన మనఁగా ద్విరుక్త మగు హల్లు. ఇది యనేక (భిన్నాభిన్న) హల్సంయోగమున కుపలక్షణము. సంయుక్తాక్షరము పరముగ నున్నది, యనఁగా సంయుక్తమునకుఁ బూర్వమునం దున్నది యగు హ్రస్వము గురువు. లక్క- ఇందు 'ల' గురువు.ఇట్లే లగ్నము.లక్ష్మి మొ॥

ఇందు 'ద్వివ్యఞ్జన' యనునది ద్వంద్వముగాఁ జెప్పిన ద్వంద్వము చివరి 'పరః' అనునది యీద్వంద్వఘటకము లగు-ద్వి, వ్యఞ్జన యను పదములతోఁ బ్రత్యేకముగా నన్వయించును. ద్విపరః, వ్యఞ్జనపరః ద్వి యనునది ద్విత్వమునకు సంజ్ఞ. (అం.కౌ.సం.16) ద్విపర మనఁగా

---

* గవోద్యస్తవ్యఞ్జనపరపూర్వసబిన్దువిసర్జనీయహల్పరాః సా.త్రి.శ.పరి.16.

సంయుక్తాక్షరమునకుఁ బూర్వమందలిది. లక్ష. మొ॥ అట్లే 'వ్యఞ్జనపర' యనఁగా నచ్చు చేరని హల్లు (పొల్లు)నకుఁ బూర్వమున నున్నది. అదియు గురు వగును. 'వన్'. పొల్లు ప్రత్యేకాక్షరము గాదు గావునఁ బొల్లుతోఁ గూడఁ బూర్వాక్షరము గురు వగును.

కాని యథర్వణుఁడు 'ద్వి' యను (ద్విత్వ)సంజ్ఞ నుపయోగించినజాడ లేదు. అథర్వణునకుఁ బూర్వ మాంధ్రలాక్షణికులు దీనిఁ జెప్పిరా? పరిశీలింపవలె.

పూర్ణబిందు, విసర్గపరము లగునక్షరములు గురువు లగుట యింకను జెప్పవలసియే యుండె. ద్వి(సంయుక్త)పరమువలెఁ గాక వ్యంజనపర మా వ్యంజనముతోఁ గూడ గురు వగుట యనుభేదమును గలదు. పర మయినవ్యంజన మచ్చు చేరనిది గావలయుటయు విశేషముగాఁ జెప్పవలసినదె. కావునఁ గేవలవ్యంజనపూర్వము గురు వగుట యిటఁ జెప్పఁబడలే దనవా. 'ద్వివ్యఞ్జన'శబ్దము కర్మధారయముగా ద్విత్వ(సంయుక్త)మును మాత్రమె తెల్పుట యథర్వణాశయము గావచ్చు. ఇట్టియర్థమునకు సా.త్రి.శ. కూడఁ గొంతవఱ కాధారము గాఁగలదు. అట హల్పరము ప్రత్యేకముగాఁ బ్రస్తావింపఁబడె.

14. *పరో లఘుః

పరః = పూర్వోక్తముకంటె నితర మగునక్షరము,
లఘుః = లఘువు.

పూర్వము 'దీర్ఘో ద్వివ్యఞ్జనపరో గురు ర్హ్రస్వ' యనులక్షణము పేర్కొన్న(దీర్ఘము, సంయుక్తపూర్వహ్రస్వము) గురువుకంటె వే రయినయక్షరము లఘువు. హారి. మొ॥ ఇట్లె 'లక్ష' యనుచో 'క్ష' లఘువు.

---

* త్రా॰ పరో ఽన్యహ్రస్వః పరో వర్ణః లఘు స్స్యాత్ - సా.త్రి.శ.వర.17,

1.11.14

సా.ప్రి.శ.ననుబట్టి 'హ్రస్వః పరో లః' అను హ్రస్వశబ్దము నీసూత్రములోఁ జేర్పవలసినట్లు తోఁచు. కాని దీర్ఘః,- ద్వివ్యఞ్జనపరః హ్రస్వః- గురుః- అనునన్వయము మే లనిపించు. ద్వివ్యంజనపరమగు హ్రస్వము గురు వన్న నట్టిదీర్ఘము గురువు కాకుండఁ బోదు. 'దీర్ఘః' అనుదళముచే నది యెట్లును గురువె. 'వ్యఞ్జనపరాత్పరపూర్వ లఘువర్ణ' యనుసా.ప్రి.శ. వృత్తి సూత్రవిభాగము పయిరీతి నుండఁ దగు నని సూచింపఁగలదు.

15. రప్రత్యాహార ఏవ స్యా ల్లకారో యది సాధకః.

సాధకః యది = సాధించునది యనఁగా సాధింపవలసినది యగుచో, రప్రత్యాహారే ఏవ = 'ర'యనుప్రత్యాహారమునందే, లకారః = లకారమును, స్యాత్ = సిద్ధించును.

మాహేశ్వరసూత్రము.లలో 'హయవరట్, లణ్'- అనుచో లణ్ సూత్రమునందు లకారముపైని 'అ'కారము(లణ్ సూత్రే ఉకారశ్చ) గూడ నిత్తె. కావున హయవరట్ సూత్రములోనిరవర్ణమును లణ్ సూత్రములో ని త్తగు'అ'కారముతోఁ గూర్పఁగా నేర్పడిన'ర' యను ప్రత్యాహారము రేఫముతో పాటు లకారమును గూడఁ దెలుపును. (లణ్ సూత్ర స్థానవర్ణేన స హోచ్చార్యమాణో రేఫో రలయో స్సంజ్ఞా. సి.కౌ.౩.సూ.వృత్తి.)

ఈలక్షణమును జెప్ప నవసర మేమొ పరిశీలింపవలె. ఇది చెప్పకున్న నష్టమా? అవసర మైన సంస్కృతము ననుసరించియె సిద్ధించును గదా. అచ్,హల్ ఇత్యాదులవలె. జశ్,చయ్ మొదలగు వాని నథర్వణుఁ డిం దుపయోగించె.

'తత్సమం తద్భవం దేశ్యం గ్రామ్యం చేతి చతుర్విధమ్
అచ్ఛం స్యా త్పఋచ్ఛమం చేతి పరే తజ్ఞం హి వస్తుతః —12

1.11.15.

16. *తత్సమం తద్భవం దేశ్యం గ్రామ్యం చేతి చతుర్విధమ్

ఈ త్రిలింగభాషయందలిపదము, తత్సమమ్ = తత్సమము, తద్భవమ్=తద్భవము, దేశ్యమ్=దేశ్యము, గ్రామ్యమ్, చ=గ్రామ్యమును, ఇతి=అని, చతుర్విధమ్=నాలుగువిధములు.

తత్సమము. తద్భవము, దేశ్యము, గ్రామ్యము ననుభేదములచే నీత్రిలింగభాషాపదములు నాలుగువిధము లైయున్నవి. ఈవిభాగము ప్రాకృతసంప్రదాయానుగుణము.

తత్సమమునె తత్స, యనియుఁ, దద్భవమునె తజ్జ యనియు నిందు వ్యవహరించుట గమనింతుము.

17. + అచ్ఛం స్యాత్పఞ్చమం చేతి పరే

పరే=ఇతరలాక్షణికులు గొందఱు, అచ్ఛమ్ = అచ్ఛ మని, పఞ్చమం చ=అయిదవదియుఁ గలదు, ఇతి=అని యందురు.

కొందఱు లాక్షణికులమతమున 'అచ్ఛ' మనునైదవభేదమును దెలుఁగునఁ గలదు. అనఁగా వీరిమతమునఁ ద్రిలింగభాషాపదములు తత్సమము, తద్భవము, దేశ్యము, గ్రామ్యము, ననునాలుగుభేదములతోపాటు 'అచ్ఛ' మనునైదవవిధము నగును. ఇట్లు త్రిలింగభాష 5విధము లని పేర్కొనులక్షణము సా.త్రి.శ.లోఁ గలదు. ఆయభిప్రాయ మథర్వణునకుఁ బూర్వమె యున్నది. సా.త్రి.శ.లోని

---

* చతుర్విధైషా- ఏషా వికృతిభాషా తత్సమతద్భవదేశ్యగ్రామ్యభేదై శ్చతుర్విధా స్యాత్. ఆం.కౌ.పరి·57.

తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి. చిం.1.42.

+ పఞ్చవిధం త్రైలిఙ్గ్యమ్- త్రిలిఙ్గశాస్త్రం తత్సతజ్జదేశ్యగ్రామ్యాచ్ఛభేదైః పఞ్చవిధం స్యాత్. సా.త్రి.శ·సం.29.

(.|2.16)

యాలక్షణమె యథర్వణునకుఁ బూర్వకవులలో చెప్పిన దైనను గావచ్చును.

తద్భవాదిభిన్న మగునీయచ్చ మేది ? తన్నిరూపణ ముచిత ముగాఁ గుదురమి పైని గమనింపఁగలము.

'పరే' యని యిది కేచిన్మతముగాఁ జెప్పినయథర్వణుఁడు తన మతమును బైని ప్రస్తావించుచున్నాఁడు.

18. తజ్జం హి వస్తుతః

వస్తుతః = నిజమునకు నది (అచ్చము) తజ్జం, హి = తద్భవమే.

'అచ్ఛం స్యాత్ స్వచ్ఛమం చేతి పరే' యని కొంద 'అచ్చ' మని భావించిన తెలుఁగుపదము తద్భవమే. 'హి' యనునది ప్రసిద్ధిని దెలుపుచు 'నచ్చ' మనుభేదము లే దనియుఁ, దెలుఁగుపదము 'తత్సమం తద్భవం దేశ్యం గ్రామ్యం చేతి చతుర్విధ' మ్మనుటయే యథార్థ మనియు నిరూపించును.

నిజమునకుఁ దద్భవమె యచ్చ యనుటయుఁ జింత్యము. దేశ్య (గ్రామ్య) మేల కాదు? 26.సూ. ననుసరించి దేశ్యమే యచ్చ మన వలసినట్లు తోఁచు. ఇటుఁ 'దజ్జ' యనునది తత్సమేతరమున కుపలక్షణ మనఁదగునా? ఇంకను 36.సూ. ననుసరించి యచ్చ' మనునది యథర్వణునిమతముగను ప్రత్యేకముగాఁ బరిగణింపవలసిన దగునా' యనిపించు.

ఏమైనఁ దెలుఁగుపదము నాలుగువిధము లనునభిప్రాయమె ప్రామాణికమై చిం. • ప్రభృతుల స్వీకరింపఁబడె. సా.త్రి.శ.లో 'పఞ్చవిధ' మ్మన్ననృసింహకవియు ఆం.కౌ.లో. 'చతుర్విధైవ' యనుట గమనింపవచ్చు.

తత్సమం, తజ్జమ్, ఇత్యాదిగ నివి నపుంసకలింగములతో

।2·।8

నిర్దేశింపఁబడె. సా.త్రి.శ.లో "త్రిలిఙ్గశాస్త్ర"మ్మని వివరింపఁబడె. అథర్వణుఁడును శాస్త్రమునే యుద్దేశించి యిట్లు చెప్పియుండునా? శాస్త్రమును దత్సమాదిగా వింగడించు టేమి? భాష నుద్దేశించి చిం. "తజ్జా, సమా, చ దేశ్యా గ్రామ్యా" యనుకీతిని స్త్రీలింగముఁ జెప్పె. చిన్నయసూరియు "సంస్కృతసమేతం బగునయీ భాష యచ్ఛ యనంబడు" ననె.

కాఁగా నిటఁ గూడ శాస్త్రమును గాక (నపుంసక మగు) 'పదము' నుద్దేశించి (తద్విశేషణముగా) 'తత్సమమ్- అచ్ఛమ్' ఇత్యాదిగా నీశబ్దములు నపుంసకము లైన వనఁదగును. ఇవి త్రిలింగ భాషా 'పద' భేదములు.

ప్రత్యయేన వికారం య త్తత్సమం తదుదాహృతమ్
సమస్తవిక్రృతం తజ్జం సావర్ణ్యా త్సంస్కృతోద్భవమ్ —13

19. *ప్రత్యయేన వికారం య త్తత్సమం తదుదాహృతమ్.

యత్ =ఏ(సంస్కృత)పదము, ప్రత్యయేన= తెలుఁగువిభక్తిచే, వికారమ్=మార్పును బొందునో, తత్ =ఆపదము, తత్సమమ్ ఉదాహృతమ్=తత్సమముగాఁ జెప్పఁబడుచున్నది.

'సమస్తవిక్రృతం తజ్జం సావర్ణ్యా త్సంస్కృతోద్భవ' మ్మను తరువాతిలక్షణమును బట్టియు, 'తత్సమం సంస్కృతసమప్రాతిపదికం హి సమ్మత' (శ.కాం.1) మ్మను సూత్రమును బట్టియు నిచట యచ్ఛబ్దముచే సంస్కృతశబ్ద(పద)మును గ్రహింపవలెను. సా.త్రి.శ.వివరణమున 'వుజాదివర్ణకై ర్వికృతం య దాద్యనామ త త్తత్సంజ్ఞం స్యా (సం.30) త్తని యాద్యనామముగాఁ జెప్పుట గమనింపఁదగును.

---

* వర్ణకవికృతం తత్సమ్- సా.త్రి.శ.సం.30.
సంస్కృతంబుపైఁ బొనఁగుతెలుంగువిభక్తు లిడఁగఁ దత్సమంబు క.చిం.1.29.

తెలుఁగువిభక్తులు సంబంధించినవి కావునను గలిగిన సంస్కృత (సంబంధి)పదము తత్సమము.

'రాముఁడు' ఇచట డుజ్జు తెలుఁగువిభక్తి కాఁగా, ప్రత్యయము విభక్తినిమిత్తక మయినవి కావు. 'రామ' శబ్దము సంస్కృతము కాన "రాముఁడు" తత్సమము.

"తత్సమం సంస్కృతసమప్రాతిపదికం త్రిధా సమ్మతమ్" అన్న లక్షణమునుబట్టి సంస్కృతముతో సమమగు ప్రాతిపదికము గలది తత్సమ మనువ్యవహారము గలదు. "గుణవంతుఁ+కులు" అనుచోఁ "కర్మధారయంబునం దత్సమంబుల కాలుశబ్దంబు పరం బగునపు డత్వంబున కుత్వంబును బాగమంబు నగు" (సంధి.31) అనుచోఁ జిన్నయయు, సంస్కృతముతోఁ దుల్యమగు ప్రాతిపదికమును దత్సమ మనుట గమనింపవచ్చును. ఇది ప్రథమావిభక్త్యంతమైనపుడు ఆపదమును దత్సమ మనఁబడును.

"ప్రథమాయాః పరే తత్స్నే చయోస్సస్యుర్జశస్సదా" యను రీతిని దత్సమమును "తత్స్న" యనియు వ్యవహరించుట గలదు.

ప్రాకృతమునుండి తత్సమములు దెలుఁగున నేర్పడునని యీ వ్యాకర్తలు భావింపలేదు. తెలుఁగు ప్రాకృతమువంటిదే. కాని ప్రాకృతముతో సామ్యము సామాన్యముగా నుండి యుండవచ్చును.

20. *సమస్తవికృతం తద్జం సావర్ణ్యాత్సంస్కృతోద్భవమ్.

సావర్ణ్యాత్ = వర్ణములసామ్యముతో, సమస్తవికృతమ్ = మొత్తముగా వర్ణవికారములను బొందిన, సంస్కృతోద్భవమ్ = సంస్కృతమువలన నేర్పడినపదము, తద్జమ్ = తద్భవము.

---

* సమస్తవికృతం తద్జమ్-సావర్ణ్యప్రాకృతాదిమూలైర్విసమస్తం వికృతం యదాద్య నామ తత్తద్జసంజ్ఞం స్యాత్.సా.త్రి.శ.సం.31.

13-20

తద్భవమునకే తజ్జ యను పేరు. వర్ణములలోఁ బోలిక గలుగుచునే (శబ్దము) మొత్తము మార్పులను బొందినచో నట్టిసంస్కృత పదమునకుఁ దద్భవము, తజ్జ, యని సంజ్ఞ.

తెలుఁగువిభక్తి, యావిభక్తిసిద్ధ్యర్థక మగు(ప్రకృతి) వికారములు మాత్రమే(ఇట్టివి తత్సమములు)కాక సంస్కృతప్రాతిపదికము సహజముగనె మార్పులను బొంది తెలుఁగునఁ జేరుచో నట్టిశబ్దము తద్భవ మగును. ఇది సమస్తము వికృత మగును గావున మూల మగు సంస్కృతశబ్దమును యథేష్టముగాఁ జెప్పకొనుటకై "సావర్ణ్యము" ప్రస్తావింపఁబడె ననఁదగు.

ఈసావర్ణ్యమునుగూర్చి సా.త్రి.శ. ప్రాకృతసూత్రములచే మార్పును బొందినది యని చెప్పుచున్నది. కొంద ఱితరలాక్షణికులు నిట్లనిరి. "ప్రాకృతలక్షణమునఁ బై త్రికవనుగఁ దద్భవంబు"- (క.చిం.1-30).

దీనింబట్టి చూడ సంస్కృతశబ్దములు ప్రాకృతమున నాయావికృతు లంది యవియే తెలుఁగునఁ దద్భవము లగును. సంస్కృతము నుండి సరాసరిగా వచ్చునవి తత్సమములుగాఁ (ప్రాకృత వర్ణవికృతులతోఁ) ప్రాకృతముద్వారాన వచ్చు(సంస్కృత)శబ్దములు తద్భవములు. కాఁగాఁ ప్రాకృతసముద్భవములుగా గుర్తింపఁదగినవి యీ వ్యాకరణముచే తద్ (సంస్కృత)భవము లనియె చెప్పనగె. తెలుఁగునకుఁ ప్రాకృతమును మూల మన్న సా.త్రి.శ. తద్భవప్రక్రియలో సంస్కృతోద్భవములుగా మాత్రమె నిరూపించుటయుఁ ప్రాకృతలక్షణములతో నిరూపించుటయు గమనింపవచ్చును. ప్రాకృతలక్షణయుత మగుటయు ప్రాకృతమూల మగుట కానోపు.

1.13.20

జటాదయో ఽప్యేకదేశతజ్జాః దేశ్యం త్వశేషతః
+ ఆంధ్రదేశోద్భవమ్ పదమ్ దేశ్య మి త్యుచ్యతే బుధైః
అన్యదేశాగతం గ్రామ్యం కావ్యానర్హ మలక్షణమ్. —14

21. ***జటాదయో ఽప్యేకదేశతజ్జాః**

జటా ఆదయః = జటా- యను మొద లగునవి, ఏకదేశతజ్జాః అపి = ఏకదేశతద్భవములు సైతము (తెలుఁగునఁ) గలవు.

"సమస్తవికృతం తజ్జ" మ్మని పూర్వసూత్రము తద్భవములు సంపూర్ణముగా వికృతి గలిగిన వని చెప్పుచున్నది. సమస్తము గాకుండ శబ్దమునం దేకదేశ మనఁగా నొక(కొంత)భాగము మాత్రమే వికృత మైనతద్భవములును గలవు. అవి శేషము నీ సూత్రము చెప్పుచున్నది. అట్టియేకదేశతద్భవములు జటాదులు. అనఁగా జటా యనుసంస్కృతశబ్దమునుండి యేకదేశవికృతమైన జడ, మఱియు నితరములు.

"జట-జడ" యనుచో నిందు సంస్కృతశబ్దమునందలి టకారము తెలుఁగున డకారముగా మాఱినది. మిగిలినజకారము సంస్కృతముతోఁ సమానముగనె తెలుఁగున నిల్చియున్నది. అకారముతోఁ గూడినచజలు తెలుఁగున దంత్యములు. జడశబ్దములో జకార మత్వముతోఁ గూడియు నాంధ్రసంప్రదాయానుసారముగా దంత్యము గాక సంస్కృతానుగుణముగఁ దాలవ్యమె యయినది. సూరి సూ.లో "అక్కజాదిషు" అని సూత్రించి యాయాశబ్దములలో చజలు "దంత్య"స్వరసహితము లయ్యుఁ దాలవ్యములే యగుటను ప్రస్తా

+ ఇది అం.సా.ప.ప్రతిలో మాత్ర మున్నది. దేశ్యమును రెండుసార్లు నిరూపించెనా ? దీనివలన నీకాండ శ్లోకార్థముతో ముగియుచున్నది. పరిశీలనార్హము. శబ్దా°

* ఏకదేశతజ్జాః జటాదయః- సా.త్రి.శ.సం.32.

1.14.2

వించెను. అం దీ "జడ" శబ్దమును గూడఁ జూపెను. బాల.లో మాత్రము దీనిని దంత్యముగనె చూపె. ఏ మైన నిటఁ దాలవ్యో చ్చారణము ప్రచురముఁ. అథర్వణుఁడు దానినె యనుసరించె ననవలె.

ఇట్లు "జడ" శబ్దములో జటాటకార మేకదేశము మాత్రమె వికృత మై (జకార మవికృతముగా యథాసంస్కృతముగా నిల్చి) నది కావున నిది యేకదేశతద్భవము. "ఆది"(జటాదయః)శబ్దముచే నిట్టివ గ్రహింపవలె. ప్రౌఢ. ప్రస్తావించిన కఱకంఠుఁ డనురీతి వి శ్లేష దేశతద్భవము లనఁదగు నేమొ.

ఏ మైన నేకదేశతద్భవము లనువిభాగ మీవ్యాకరణముల విశేషము. చిం.ప్రభృతులు తద్భవములం దిట్టివిశేషవిభాగము చేయ లేదు. అవసరమా? ఆలోచింపఁదగును. ఇట్లే పైని జెప్పసచ్ఛాయా తద్భవములు.

22. *దేశ్యం త్వశేషతః

దేశ్యం తు=ఇంక దేశ్యమన్న, అశేషతః = మిగిలినత్రిలింగ భాషాపదములు సమస్తము.

తత్సమ, తద్భవములకంటె మిగిలిన తెలుఁగుపదము లన్నియు దేశ్యము లగును. "అన్యదేశాగతం గ్రామ్య" మ్మనుతరువాతిసూత్ర మునుబట్టి స్వదేశ మనఁగాఁ దిలింగదేశమునం దుద్భవ మయినభాష దేశ్య మగు. (తత్సమ,తద్భవశబ్దములవలె) దేశ్యశబ్దము వ్యుత్పత్తి ననుసరించియు నిట్ల యర్థము చెప్పవలె. ఈపదములకు సంస్కృతమున మూలము లేకుంట నీవానినిగూర్చి తెలియుట కీ(త్రిలింగ)దేశము నందలిజనులవాడుకయె ప్రమాణము. ఇట్లు (స్వ)దేశమునఁ బుట్టిన యీపదములు దేశ్యము లగు.

---

* దేశ్య మశేషతః- సా.త్రి.శ.నం.33.

1.14.2

+ ఆంధ్రదేశోద్భవం పదం[1] దేశ్యమిత్యుచ్యతే బుధైః

ఆంధ్రదేశోద్భవమ్ = ఆంధ్రదేశమునందుఁ బుట్టిన, పదమ్ = పదమ్ము, బుధైః = పండితులచేత, దేశ్యమ్ ఇతి = దేశ్య మని, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది.

దేశమునుండి పుట్టుట యనఁగా దత్తత్ప్రాంతజనులనుండి యనఁగా వారి నోటినుండి పుట్టినపదము దేశ్య మని శబ్దపండితులు చెప్పుదురు.

సా.త్రి.శ.లో "దేశ్య మత్ర శేషత" యనుసూత్రమువివరణమున "ఆంధ్ర, ద్రావిడ, కర్ణాట, మహారాష్ట్ర, ఘూర్జరాఖ్య ద్రావిడ పంచరాజ్యానాం యత్పదం తద్దేశ్యసంజ్ఞం స్యా"(సం.33) త్తని చెప్పఁబడె. మహారాష్ట్ర ఘూర్జర దేశములును ద్రావిడము లనుట గమనింపఁ దగు. తమిళాదిపదములు తెలుఁగున దేశ్యము లగు ననుట చింత్య మనక తీఱదు. ఆంధ్రదేశోద్భవ మ్మనులక్షణము ననుసరించి యాంధ్రేతరదేశోద్భవము దేశ్యము గాదు. ఇంక "అన్యదేశాగతం గ్రామ్యం" మ్మనుసూత్రముచే గ్రామ్య (మనఁగా అన్యదేశ్య) మగును. అది యుక్తము. ఈలక్షణము తమిళాదులు దేశ్యము లనునభిప్రాయమును నిరాకరించుటకై చెప్పఁబడియుఁ గావచ్చును. "దేశ్యం త్వశేషత" యనుచో నైన దేశ్య మాంధ్రదేశోద్భవ మని చెప్పుటయు సక్రమము. ప్రస్తుతలక్షణ మద్దానికి వివరణ మగు.

+ ఇది మద్రాసు వ్రాతప్రతిలో లేదు. దీనికి ప్రత్యేకసంఖ్య యీయఁబడలేదు. అథర్వణుఁడు చెప్పియుండునా? ఎట్లును నిర్ణయింప వలనుపడదు.

[1] ఇట "శబ్దం" అని వ్రాతప్రతిలో గలదు. ఇది ప్రథమాంతము. నపుంసకలింగముగా "శబ్ద" మున్నదా ? సా.త్రి.శ.సం.33.వృత్తినిబట్టి నపుంసక మగు'పద' మ్మని తత్కర్త చెప్పియుండు నని యభిప్రాయము. అయ్యు 'శబ్ద' మ్మనుపాఠముననె 'తూఁగు' గలదు.

14.22 +

సా.త్రి.శ.కర్త గారు ... "దేశ్యోద్భవా" (అన్య దేశోద్భవా దేశ్యా స్యాత్) అను (సం. ౨౨) సూత్రమునకు బదులు "ముఖ్య దేశోద్భవా దేశ్యా ఇతి కేచిత్" అనెను. ఈ కేచిత్పక్షమున నాంధ్ర దేశోద్భవ మను అర్థము సిద్ధించును ... "ఏ దేశము వారైనను వారు లకు నా దేశమునందు భాష దేశ్యము". (ఆం.వ్యా.1.౨౫).

23. *అన్యదేశాగతం గ్రామ్యమ్.

అన్యదేశాగతమ్ = ఇతర దేశమునుండి తెలుఁగులోనికి వచ్చి నట్టిపదము, గ్రామ్యమ్ = గ్రామ్యము.

ఆంధ్ర దేశ మాంధ్రులకు స్వదేశము. కావున నట నన్య మనఁగా నాంధ్రేతర మగు. త్రిలింగములకంటె వేఱైన దేశమునుండి వచ్చినది యనఁగా నితర దేశభాషలనుండి తెలుఁగులోనికి ప్రవేశించి నట్టిది. అన్యదేశోద్భవము దేశ్యము కాఁగా నన్యదేశాగత మగు నీయది యన్యదేశ్య మనవచ్చును. అన్యదేశమునకు గ్రామ్య మని యీ వ్యాకరణమున సంజ్ఞ. ఇట్టిలక్షణము పై కాంధ్ర వ్యాకరణము లకు భిన్నము.

ఇంతకు నన్యదేశ్య మేనిపదములో ... పదములను దేశ్యములుగాఁ జెప్పినసా.త్రి.శ. "దేశ్యో" మున్నగు ... పదములు, యూకం (you come) మొ॥ నాంగ్ల పదములు నన్యదేశ్యములుగాఁ జూపె, అవి యన్యదేశ్యములే. ఆధునికులుండు నాంగ్లము నుద్దేశింపకున్నను "హింద్" నన్య దేశముగాఁ దలంచినట్లు తెలుపలేదు.

ఇతర ప్రాంతభాషా శబ్దములతో ... కలిసియున్న తెలుఁగు పదములు తెలుఁగులో దేశ్యములై యుండును. "పెర,

---

* అన్యదేశాగతం గ్రామ్యమ్- ప్రామాణ్యాత్కేవలదేశేభ్య ఆగతం యత్పదం తద్గ్రామ్యసంజ్ఞం స్యాత్. దేశా- సా.త్రి.శ.సం.34.

ఎడరు మొ॥ అరవములోను, గట్టు, గూటము, ఐదు' మొ॥ కన్నడము
తోను సమానముగాఁ దెలుఁగున నున్నవి. ఈషద్భేదముతోఁ బెక్కులు.

ఇట్టివాని నుద్దేశించియే సా.త్రి.శ. ద్రావిడపంచకమునుండి వచ్చినది దేశ్య మని చెప్పిన నది యుచితమె. ఇట్లితరద్రావిడభాషలతో సన్నిహిత మగుసంబంధము గలిగిన తెలుఁగుపదములు దేశ్యములె యగుట ప్రసిద్ధమె. కాని తమిళాదులనుండి యథాతథముగాఁ దెలుఁగున వ్యవహరింపఁబడునాపదము లన్యదేశ్యములె యవును. ఇతర దేశములలోనికిఁ బోయిన నన్యదేశజాంధ్రములుగా నప్పకవి చెప్పఁగా (అప్ప.1.108) తెలుఁగులోనికి వచ్చిన వన్యదేశ్యము లనఁదగుగ్రామ్యములుగా నీవ్యాకరణము చెప్పు. భేదము స్పష్టమె.

24. *కావ్యానర్హమ్

(గ్రామ్యమ్=గ్రామ్యము,) కావ్య అనర్హమ్ = కావ్యములం దుపయోగించుటకుఁ దగినది గాదు.

"అన్యదేశాగతం గ్రామ్య" మ్మనుపూర్వసూత్రమునుబట్టి యన్యదేశ్యమునకు గ్రామ్య మని సంజ్ఞ. అట్టిగ్రామ్య మనఁగా నన్యదేశ్యము కావ్యములం దుపయోగించుటకుఁ దగదు. కావ్యానర్హ మనుటవలన గ్రామ్యము నిత్యవ్యవహారమునం దుపయోగించు కొనవచ్చుఁ గాని శాశ్వతప్రయోజనము గలకావ్యములందు మాత్రమె యుపయోగింపరా దని యర్థ మగు.

అన్యదేశ్యమును గ్రామ్యముగాఁ జెప్పుట యితరవ్యాకరణములు పెక్కింటఁ గానరాదు. కాని "అహేయ మన్యదేశీయం యత్ర దేవ ప్రయుజ్యతే" యన్నవి.వి.లక్షణ మన్యదేశ్యము సామాన్యముగాఁ బ్రయోగార్హము గా దనునర్థము తెలుపును.

---

* అవర్హం చ- సా.త్రి.శ.పతి.36., గ్రామ్యానర్హా- ఆం.కౌ.సం.64.

4 - 24

25. *అలక్షణమ్.

అలక్షణమ్ = లక్షణరహితమును. (గ్రామ్యమ్ = గ్రామ్యము)

లక్షణము లేనిపద మనఁగా లక్షణబద్ధము గానిపదము గూడ గ్రామ్యమె యగును. "అన్యదేశాగతం గ్రామ్య" మ్మనులక్షణము నుండి క్రమముగా గ్రామ్య మ్మనునది యన్వయించు. ఇట్లు లక్షణ విరహిత మయినశబ్దమునకు గ్రామ్య మనుసంజ్ఞ గలుగఁగా, "కావ్యానర్హ" మ్మనుపూర్వలక్షణము ననుసరించి యిది లక్షణవిరహిత మయిన (గ్రామ్య)పదము గావ్యమునందుఁ బ్రయోగించుట కర్హము గాదు.

ఇట్లిచట గ్రామ్యము రెండువిధము లైనది. అన్యదేశ్యమును, లక్షణవిరహితమును. 'అనియమార్గా గ్రామ్యం హి' యని చిం. అలక్షణమును గ్రామ్యముగాఁ జెప్పెఁ గాని యన్యదేశ్యములను బ్రస్తావింపనేలేదు. చిం.కిఁ దర్వాతిదై యైనను సా.త్రి.శ. ఈయుభయపూర్వలక్షణమునుబట్టి గావచ్చు నన్యదేశ్యము గ్రామ్య మనె.

అథర్వణుఁ డిచ్చట నిట్లు చెప్పినను బిదప 'అన్యస్మృతే తు అశాస్త్రప్రయోగం గ్రామ్య ఇతి' యని లక్షణ(శాస్త్ర)విరహితము మాత్రమె గ్రామ్యముగాఁ జెప్పెను. కావున 'అన్యదేశాగతం గ్రామ్యం కావ్యానర్హ మలక్షణ' మ్మనునది యెల్ల నొక్కసూత్రముగా నన్యదేశ్యమె యలక్షణమును గావ్యానర్హము నని గాని లేదా యలక్షణ మగునన్యదేశాగతము గ్రామ్య మై కావ్యప్రయోగమున కనర్హ మనియు(అహేయ మన్యదేశీయం యత్తదేన ప్రయుజ్యతే) నర్థము చేయుట యథర్వణునకు సమ్మతము గా దనవలసి యున్నది.

---

* అలక్షణం చ- లక్షణరహిత మాంధ్రపదం చ గ్రామ్యం స్యాత్.సా.త్రి.శ.పరి.35.

1.14

ముగ్ధాదయ స్తు[1] సచ్ఛాయా[2] తద్భవా స్స్యుః కృతౌ ఒవ్యయాః
తద్ధితా ధాతవో ఒవ్యచ్చా [3]స్సమానోచ్చారణాకృతీ. —15

26. *ముగ్ధాదయ స్తు సచ్ఛాయాతద్భవా స్స్యుః

ముగ్ధాదయః తు = ముగ్ధ మొదల గుశబ్దము లన్నచో నయ్యవి, సచ్ఛాయాతద్భవాః = సచ్ఛాయాతద్భవములు, స్యుః = అగును.

ముగ్ధా యనుసంస్కృతశబ్దమునుండి యేర్పడిన తెలుఁగుశబ్దము ముద్ద. 'ముగ్ధాదయు' యనఁగా ముగ్ధాదిశబ్దభవము లగు 'ముద్ద' మొదలగునవి. (సంస్కృతభవములై) తద్భవము లగునీశబ్దములు సచ్ఛాయాతద్భవములు. ఇంతకు మునుపు పేర్కొన్న యేకదేశతద్భవమువలె నీయదియుఁ దద్భవములలో నియవాంతరభేదముగా గుర్తింపఁదగును.

'సచ్ఛాయాతద్భవము' లన నెట్టివో సా.త్రి.శ.లోను వివరింపఁబడలేదు. 'స్పష్ట'మ్మనుటయే వివరణము. ఉదాహరణములనుబట్టియు నీపేరునుబట్టియు నూహింపవచ్చుఁ గొంతవఱకు. ముగ్ధ-ముద్ద, ఇచ్ఛ-ఇచ్చ యనుచో నీతద్భవములందుఁ గొంతభాగ మనఁగా నేకదేశము వికృత మైనది. (రెండవయక్షరము మార్పులను బొందినది గాని) మొదటియక్షరము మాత్రము మూలసంస్కృతశబ్దమునందువలెనె తద్భవరూపమునను నిల్చియున్నది. అయిన నివి యేకదేశతద్భవములె యగును గదా. కాని యిట వికృతము గాలే దని తలఁచినభాగము (అక్షరము) సంస్కృతీయమె యనరానిది. 'జడ' యనుచో జకారము యొక్క తాలవ్యత తెలుఁగున లేమి నది సంస్కృతీయమె యని నిశ్చయపఱచు. కాని యిట ముగ్ధ-ముద్ద- ఇచ్ఛ-ఇచ్చ- యనుచో

---

1. "తు" శబ్దము వ్రాఁతప్రతులఁ లేదు. అపు డీపాదమున నొకయక్షరము తగ్గు.
2. సచ్ఛాయాః. వ్రా. 3. సమానచరణే కృతౌ. వ్రా.

*ముగ్ధాది స్సచ్ఛాయాతజ్జః. సా.త్రి.శ.పరి.37.

15. 26

నవికృతము లనఁదగినయాద్యక్షరములు (ము-ఇ) తెలుఁగునను గలవు గదా. ఇది సంస్కృతీయమె యనుట యేల ? సంస్కృతాక్షరము తెలుఁగక్షరముగా వికృతమైన దనవచ్చు.అట్టియెడల నీయవి యనేక దేశవికృతములు గాక సమస్తవికృతములే యగు. అయినను నిందలి యాంభాగము సంస్కృతమునకు ఛాయవలె నున్నది. కావున సంస్కృతముతో సమానమై ఛాయవలె నున్నయిట్టితద్భవములను (నేక దేశ(సమస్త)తద్భవములకు భిన్నముగా) సచ్ఛాయాతద్భవము లని ప్రత్యేకముగా నిరూపించియుండవచ్చు. ఇది కేవలము యుక్తివిరహిత మనరాదు. ప్రయోజనము గలదా? అందుకే లాక్షణికులు పెక్కు రీయవాంతరభేదములను ప్రస్తావింపలే దని చెప్పవచ్చు.

'సచ్ఛాయాతద్భవము'లను వ్యాకర్త పైరీతిని భావించెనా యనునంశమును బరిశీలింపవలె. అట్టిచోఁ ప్రౌఢ. పేర్కొన్న ప్రాణ గొడ్డము, అంచయాన, అంచపద' మనురీతి నిట సచ్ఛాయాతద్భవము లనఁదగు నేమో.

తద్భవమును వివరించిన(20.సూ.)వెంట నేకదేశతద్భవములను జెప్పి(21.సూ.)నవాఁడీసచ్ఛాయాతద్భవముల నావెంటఁ జేర్కొనక, దేశ్యగ్రామ్యములను జెప్పి, తిరిగి యీతద్భవభేదమును బ్రస్తావించుట విశేషము. అథర్వణునియుద్దేశ మేమో.

27. *కృతోఽవ్యయాః, తద్ధితా ధాతవో ఽప్యభాష్యాః.

అపి=ఇంక, కృత్తు లనఁగాఁ గృత్ ప్రత్యయాంతములు, అవ్యయాః=అవ్యయములు, తద్ధితాః = తద్ధితము లనఁగాఁ దద్ధిత

+ అభాష్యాః కృత్తద్ధితావ్యయధాతవః- సా.త్రి.శ.సం.38.

ప్రత్యయాంతములు, ధాతవః=ధాతువులు, అచ్ఛాః = అచ్ఛ యను సంజ్ఞ గలిగినవి.

త్రిలింగభాషకు సంబంధించిన, కృదంతములు, తద్ధితాంతములు, ధాతువులు, నవ్యయములు నగుశబ్దములకు "అచ్ఛ" యని సంజ్ఞ. రామాదులు కృదంతములు. భార్గవాదులు తద్ధితాంతములు. అయ్యు నియ్యవి సంస్కృతమునుండి వచ్చిన వగుటచే "తత్సమం సంస్కృతసమప్రాతిపదికమ్, ప్రత్యయేన వికారం య త్తత్సమం త" త్తనులక్షణములనుబట్టి యిట్టివే తత్సమము లగును. అట్లే సర్వత్ర మొ॥ అవ్యయములు, పచ్- మొ॥ ధాతువులును సంస్కృతములో సంస్కృతసమములో యవును. తత్సమతద్భవదేశ్యగ్రామ్యములకు భిన్నముగా, లేదా "తజ్జం హి వస్తుత" యనుటంబట్టి తద్భవభేదముగాఁ గాని యచ్ఛ నిరూపింపఁబడుచున్న దనవలె. కావునఁ దత్సమము లగుకృదంతాదు లిచ్చట గ్రహింపఁబడవు. వచింపక, పచించుట, మొ॥.

ఇంతకు మునుపు "అచ్ఛం స్యా త్స్వచ్ఛమం చేతి పరే" యని యచ్ఛ మనుభేదము కేచిన్మతముగాను "తజ్జం హి వస్తుత" యని (18.సూ) యది నిజమునకుఁ దద్భవమే యనుట తనమతముగాను జెప్పెను. అందుకే "తత్సమం తద్భవం దేశ్యం గ్రామ్యం చేతి చతుర్విధ" మ్మను టొప్పె. మఱి యిట "నచ్ఛ" మనుదాని నిట్లు నిరూపించుటచే నిది యథర్వణునిమతమునను నొకభేదముగాఁ జెప్పవలెనా? కృత్తులు, తద్ధితములు, మొద లగునీయవి తద్భవము లగుట యెట్లు? తద్భవము (వికృతి, వైకృతము), అచ్ఛ యనునవి యభిన్నము లనఁదగునా? ఇవి దేశ్యము లనఁదగు నట్టియెడల "దేశ్య మిదియ యచ్ఛ తెనుఁగు నిదియ (క.చిం.1.౩౫) యను టుచితము.

అచ్చ తెనుఁ గనునైదవభేదమును బ్రస్తావించిన కేతనాదులు "తత్సమంబు దక్కఁ దక్కిననాల్గు నచ్చ తెనుఁగు లందు" (ఆం.భా.భూ.27) రనుట గమనింపనగు.

తత్సమములు లేని తెనుఁగుభాష అచ్చతెనుఁగు.

తత్సమతద్భవములు రెండును గాని తెనుఁగు దేశ్యము. వీని యన్నింట లక్షణవిరుద్ధము గ్రామ్యము. ఉదా. భ్రాతృఁడు- తత్సమ గ్రామ్యము. వస్తాడు- దేశ్యగ్రామ్యము. మొ॥.

అయిన నన్యదేశ్య మనునదియు గ్రామ్యముగా నిందుఁ జెప్పఁబడె. అది తత్సమతద్భవదేశ్యము లనువానిలో దేనిచేతను సంగ్రహింపఁబడదు. కావున దానిని (అన్యదేశ్యగ్రామ్యమును) దత్సమాదులకు భిన్నముగా నాలుగవదిగా నథర్వణుఁడు పరిగణించె నేమొ.

కాని- లక్షణహీనము గ్రామ్యం (1)
బిక్షితి మ్లేచ్ఛోక్తి (5) మెచ్చ రీరెండును నా
లాక్షణికులక్కృతిఁ జెల్లద (3)
శిక్షితపదకవిత నలరు చెలువము గాఁగన్- (1-37)

అనుక.చిం.లక్షణములో(1)అలక్షణం (26.సూ.)(2) అన్యాదేశాగతం గ్రామ్యమ్ (24.సూ) (3)కావ్యానర్హ (25.సూ) మ్మనునీలక్షణము నభిప్రాయము గోచరించును. ఇచ్చటిమ్లేచ్ఛోక్తియే యథర్వణుఁడు పేర్కొనెనా? ఏ మైన నన్యదేశ్యము (గ్రామ్యము) తత్సమాది భిన్నమె మైనను (లాక్షణిక)కావ్యానర్హ మైనపుడు ప్రత్యేకముగాఁ బరిగణింప నక్కఱ లే దని యుంచి కాఁబోలు క.చిం. "ధరణిఁ దత్సమంబు తద్భవం బట దేశ్య మనఁగఁ ద్రివిధ మయ్యెఁ దెనుఁ" (1-29) గనియె. ప్రయోగార్హము గాకున్నను దెలుఁగుపదములలో నిదియు నొకభేదము గావున నథర్వణుఁడు దీనిని జేర్చి తెలుఁగు

పదము నాలుగువిధములని యుండుట. చింతప్రభృతులును గ్రామ్యము

నొక భేదముగాఁ బరిగణించుట స్పష్టమె.

లాక్షణికు లిట్లు పరిష్కరించినను "నచ్చు" మనుపేరునుబట్టి (ప్రస్తుతలక్షణమునుబట్టియు) సంస్కృతముతోఁ దత్సమతద్భవరూపమగునట్టిసంబంధమును లేని దనఁగా దేశ్యమె యచ్చతెనుఁ గని చెప్పుట యుక్త మని తోఁచును. తద్భవమును దత్సమమువలె సంస్కృతవికృతమె (సమస్తవికృతమె యైనను) యైయుండఁగా దాని నచ్చతెనుఁ గను టుచితమా?

ఇంక నిట దేశ్యము నచ్చ యనువానినడుమ నీలాక్షణికు లుద్దేశించినభేదమునుగూర్చి పరిశీలింపవలె.

తాలవ్యాచి చజౌ స్యాతాం తాలవ్యౌ చ స్వభావతః
దన్త్యౌ త్విమౌ [2]యదా ప్రాసే శ్లేషే చిత్రే సమాకృతీ — 16

28. *సమానోచ్చారణాకృతీ[1] తాలవ్యాచి చజౌ స్యాతాం
తాలవ్యౌ చ స్వభావతః.

చజౌ = తెలుఁగునందలిచకారమును, జకారమును, సమాన ఉచ్చారణ ఆకృతీ = సమాన మైనయుచ్చారణమును, నాకారమును కలిగిన వగుచు, తాలవ్య అచి చ = తాలవ్య మగునచ్చు పర మైన దై,

---

* **అతాలవ్య ఇతి కిమ్- తాలవ్యా చ్చరణా త్తాలవ్య శ్చవర్గః. సా.త్రి.శ.18.**
సూత్రవృత్తి.

1. ఇట వ్రాఁతప్రతులలో "సమానచరణే కృతౌ" యని కలదు. అది సరిగా నన్వయింపకున్నది. కాఁగా నిట వర్ణసామ్యము ననుసరించి 'సమానోచ్చారణాకృతీ' యని యుంచఁబడినది. యథార్థమును దెలియుటకు యత్నింపవలెను.

2. యదా ప్రాయః-వ్రా.

(తాలవ్యాచ్చులతోఁ గూడి)నపుడు మాత్రము, స్వాభావతః = వాని స్వభావము ననుసరించి, తాలవ్యా = తాలవ్యములు, స్యాతామ్ = అగును.

'సమానోచ్చారణాకృతీ' యనునది విశేషణము 'చజౌ' యనుచోఁ, 'చ'కారముతోను, జకారముతోను ప్రత్యేకముగా నన్వయించును. (సమానోచ్చారణాకృతీ. (చః) చౌ, సమానోచ్చారణాకృతీ (జః) జౌ.) ఈద్వివచనముచే చకారమును, జకారము నొక్కొక్కటి రెం డేసివిధము లగుట తెలియును.

తాలుస్థానమునఁ బుట్టినది, తాలుప్రసహాయముచే నుచ్చరింపఁబడునది తాలవ్యము. తాలవ్యము లగునచ్చులు తాలవ్యాచ్చులు. 'ఇచుయశానాం తాలు, ఏదైతోః కంఠతాలు' అనులక్షణముల ననుసరించి యచ్చులలో 'ఇ, ఈ, ఎ, ఏ, ఐ', యనునవి తాలవ్యము లగును. (ఐకారముతోఁ గూడినచజ లచ్చియందు లే వని సూరి స్పష్టము చేసె.) నా.త్రి.శ.లో 'ఇచేతౌ తాలవ్యౌ' (సరి.13) యని చెప్పఁబడె. కాఁగా చజలు, ఇఈ,ఎఏ(ఐ) యనునచ్చులతోఁ గూడి నపుడు తాలవ్యము లగును.

'ఇచుయశానాం తాలు' అనునాద్యవచనముచే చవర్గము తాలవ్యము. 'స్వాభావతః' యనఁగా స్వభావము ననుసరించి సంస్కృతానుసారముగా, 'చజ' లెప్పుడును దాలవ్యములే. కాని తెలుఁగున మాత్రము 'తాలవ్యాచి చ తాలవ్యౌ' యనునీలక్షణముచేఁ దాలవ్యాజ్యోగమునమాత్రమే తాలవ్యము లగును. 'చ'శబ్దమున కవధారణార్థమును గలదు. (వాచ.)ఇచ్చటి'చ'శబ్దము నట్లు గ్రహింపవచ్చును.

ఇ-ఈ-ఎ-ఏ(ఐ)లతోఁ గూడిన 'చజ'లు తాలవ్యము లగును.

చిలుక-జేజె. మొ॥

రెండవవిధము లయినచజలలో నొకవిధ మిట నిరూపింపఁబడినది. అవి తాలవ్యచజలు. ఇంక రెండవభేదమును బైని జెప్పుచున్నాఁడు.

29. *దన్త్యౌ తు.

దన్త్యౌ=దంత్యములు, తు=ఇంక మిగిలినవి తుశబ్దము పూర్వోక్తమునకు భిన్న మగుదానిని దెలుపును. 'తాలవ్యౌచి చజౌ తాలవ్యౌ' యనునాపూర్వలక్షణమునుబట్టి యిటఁ దద్భిన్నము లనఁగాఁ దాలవ్యేతరాజ్యోగము గలచజలు బోధింపఁబడును. ఇ, ఈ, ఎ, ఏ, (ఐ)లు తాలవ్యాచ్చులు. కావున వానికంటె నితరము లగునచ్చులతోఁ గూడినపుడు చజలు దంత్యము లగును. సా.త్రి.శ. ఈస్వరములను 'అదుదోదైదాతో దన్త్యౌ' (పరి.12) అని పేర్కొన్నది. ఇం దైకారమును దంత్యముగాఁ జెప్పుట విచార్యము. భిన్నక్రమములోఁ దాలవ్యేతరస్వరములతోఁ గూడుటయే కాక యనుస్వరముతోఁ గూడకున్నను నయ్యది 'తాలవ్యాజ్యోగమునకు' భిన్నస్థితి గావున నీలక్షణము ననుసరించి దంత్యమె యగు ననవలెను. అట్టిస్థలములను గనుగొని పరిశీలింపవలె.

కాఁగా, తాలవ్యేతరస్వరములతో ననఁగా, అఆఉఊఒఓఔ యనువానితోఁ గూడినపుడు చజలు దంత్యము లగు నని ఫలితార్థము. చలి-జౌకు. మొ॥.

'తాలవ్యౌ చ స్వభావతః' అనుచోఁ బూర్వపద్యాంతమున 'చస్వభావతః' అనుచోటఁ 'దదభావతః' అని చెప్పిన 'తదభావత స్తు (చజౌ) దన్త్యౌ' యని యీయర్థ మింకను సులువుగా సిద్ధించెడి దనిపించెడిని. కాని వ్రాంతప్రతుల 'చ స్వభావత' యనియె కాన

* దన్త్యశ్చ రతాలవ్యే- సా.త్రి.శ పరి.18, చజౌ దన్త్యౌ- అం.కౌ.నం.31.

పఠిచ్చెను. “దన్త్యౌష్ఠ్యౌ వమా” యను “ఇమా శబ్దము” నిందు నన్వయింప నవకాశము గలదు. పరిశీలింపఁదగు.

దంత్యము లనునీభేదము తన్నామేతరశబ్దములందే.

ఇట్లు తాలవ్యములు, దంత్యములు ననుభేదముతో రెండు విధములు లగుట ననుసరించియే “సమానోచ్చారణాకృతీ” యని పూర్వ సూత్రోక్తమైన ద్వివచనము ప్రయుక్తము. తాలవ్యచజలకును దంత్య చజలకును లిపిలో భేదము లేదు. కావున నాకారము సమానమే. అయిన నుచ్చారణము సమానమా? ఒకటి దంత్యమును, నొకటి తాలవ్యము ననీ భేదము గలదు గదా. క-గ-మొదలగురీతిని మిగిలిన యీ రెండుహల్లులకును లేనివిధముగా “చ-చ”, “జ-జ” యనువాని వీనిలో “సమానోచ్చారణము”ను జెప్పియుండవలెను. సా.త్రి.శ. ఎ.బి.సి.సూత్రవివరణమున “తాలవ్యచవర్గః, సాంస్కృతికతాలవ్యాత్ప్రాక్ దన్త్యాభాస్యం ప్రాపస్తేషుచైతేషు “తుల్యోచ్చారణః” స్యాదితి జ్ఞాతవ్యః” అనఁగా దంత్యతాలవ్యచజలకుఁ దుల్యోచ్చారణమును జెప్పినట్లు గమనింపఁదగును.

“సమానోచ్చారణాకృతీ” యని యూహింపఁబడినయీపాఠము గాక ప్రాఁతప్రతులయందుఁ గానవచ్చు “సమానచరణే కృతౌ” యను నదే యథార్థమ్ముఁ నుద్దేశించిన, నది స్వతంత్రలక్షణమొ, పూర్వోత్తరలక్షణములలో దేనియందైన నన్వయించునో, లేక మఱియొకవిధముగాఁ జెప్పఁబడినదో, నిదానించి పరిశీలింపఁదగును.

30. *ఇమౌ యతౌ ప్రాసే శ్లేష చిత్రే సమాకృతీ.

ఇమౌ = ఇవి (దంత్యములును తాలవ్యములు నగుచజలు), యతౌ = యతియందును, ప్రాసే = ప్రాసమందును, శ్లేషే = శ్లేష యందును, చిత్రే = చిత్రకవితయందును, సమాకృతీ = సమ మైయుండును.

'ఇమౌ' యనునప్పటిద్వివచనముచే నింతకు ముందు పేర్కొనఁ బడినతాలవ్యములును, దంత్యములును (సగుచజలు) రెండు బోధింపఁ బడును. అచ్చతెలుఁగున నున్నయీదంత్యతాలవ్యము లగుచజలు

---

* సాంస్కృతికదన్త్యౌ చౌ ప్రయతిశ్లేషచిత్రేషు సమౌ. (-ఆంధ్రతాలవ్యచవర్గః సాంస్కృతి కతాలవ్యాంధ్రదన్త్యాభ్యాం (యతి) ప్రాసశ్లేషచిత్రేషు తుల్యాకృతిస్స్యాదితిజ్ఞాతవ్యః- సా.త్రి.శ.పరి.24.సూత్రవృత్తి.
ఏతయోఽథస్సావర్ణ్యమ్- దన్త్యతాలవ్యచవర్గయోర్మిథస్సావర్ణ్యంస్యాత్. అం. కౌ. సం.29, మిథ స్సవర్ణశ్చ-చిం.1.23.

1. వ్రాఁతప్రతులందు 'యతౌ ప్రాసే' యనుచోట 'యదా ప్రాయః' అని యున్నది. ఈపక్షమున 'దన్త్యౌ తు' అనుదానిం గూడ నిందుఁ గలిపి, 'యదా తు ఇమౌ దన్త్యౌ శ్లేషే చిత్రే సమాకృతీ' యనుచో సరిగా నన్వయింపదు. ఇంకను యతిప్రాసలయందు నీస్థితి చెప్పఁబడదు. (దంత్యచజలకుఁ దెలుఁగుతాలవ్యములతో యతి యుండదు. కాని ప్రాసచెల్లవచ్చును గదా.) 'యదా' యనున దట్లయుండి 'ప్రాయ'యనునది ప్రాసే యగునా? తరువాతిసంస్కృతతాలవ్యచజలతో యతి సిద్ధించు టెట్లు? 'యదా' యను దాని కన్వయ మెట్లు? ఈసందర్భమున సా.త్రి.శ.లోని సాంస్కృతికదన్త్యౌ (చౌ) ప్రయతిశ్లేషచిత్రేషు సమౌ- యనుసూత్రమును '-ప్రాసయతిశ్లేషచిత్రేషు తుల్యాకృతిస్త' యనువృత్తియును ప్రస్తుతసూత్రమున 'యతౌ ప్రాసే' యని యుండు ననుట కాధారము గాఁగలదు. సా.త్రి.శ.వృత్తిలోని 'తుల్యాకృతి'యే యిట 'సమాకృతి'. 'సాంస్కృతిక' యనునంశ మిటఁ దరువాతిసూత్రమునఁ జెప్పఁబడుచున్నది. సా.త్రి.శ.లోవివిశేష మాగ్రంథమున విస్తరముగాఁ జూడఁదగును.

యతిప్రాసశ్లేషచిత్రకవితలయందు సమము లైయుండును. అనఁగా దంత్యములుఁ దాలవ్యములు పరస్పరము మైత్రితోఁ గూర్పఁబడు నని గ్రహింపవలెను. సంస్కృతీయము లగుచజలతో నిట్టిసామ్యము పయిసూత్రమునఁ జెప్పఁబడుచున్నది. కావున నిట నచ్చతెనుఁగులోనిదంత్యతాలవ్యములమైత్రిని గుర్తింపవలెను. చిం.ప్రభృతులు చెప్పినసావర్ణ్యమునకు నిట్టిప్రయోజనమునె వ్యాఖ్యాతలు పేర్కొనుట గమనింపవచ్చును.

అయిన నచ్చతెలుఁగున దంత్యతాలవ్యములకు యతిమైత్రి కుదురు టెట్లు? తాలవ్యస్వరములకుఁ దాలవ్యేతరస్వరములతో మైత్రి లేమి వీనికి యతి గుదురదు. కాని "జటాదయో ఒప్యేకదేశతజ్జా" యనులక్షణముచే "జడ"యిత్యాదులలోఁ దద్భవములందుఁ దాలవ్య చజలు గలుగు నని యథర్వణాదులు తలఁచి రనుపక్షమున (అప్ప. 2-127)నీయతిమైత్రియుఁ గుదురును. "జడలు గట్టెను జుట్టు నిజమ్ము మునికి". ఇట్లె చాన, జాణ మొ॥చోఁ దాలవ్యత నేఁటికిని గలదు. అథర్వణునిమతమున నివి తాలవ్యములే యని యెంచిన చప్పన,జాఁగు మొ॥ వానిలోనిదంత్యములతో యతి చెల్లును గదా. ఇట్లే తాలవ్యమగు'ఐ'కారముతోఁ గూడినచజ లథర్వణునిమతమునఁ దాలవ్యములె యగును. ఐకారాంతము లగుచజ లచ్చతెనుఁగున లే వని వీరు చెప్పలేదు. ఇంకను సా.త్రి.శ. ననుసరించి యివి దంత్యము లనవలె. చైదము, చైవు? అట్టియెడ వీనికి అఆజోలతోఁ గూడి దంత్యము లగుచజలతో యతి చెల్లును గదా. ఏ మైన యతిమైత్రిఁ గూర్చి వీరియభిప్రాయ మేమొ యింకను బరిశీలింపవలసియున్నది.

ప్రాసయందు స్వరమైత్రి యక్కఱ లేదు గావున దంత్యతాలవ్యముల కచ్చతెనుఁగునను బ్రాస గుదురును. 'రాచనెలఁతలందు నే చెలియకు- (అప్ప.2.134).

ఇట్లే శ్లేషయందు దంత్యతాలవ్యములు గలియును. "ఒకానొకచో జకారం బుభయంబు నగు"(సం.౫)నని ప్రౌఢవ్యాకర్త జకారమునకె చెప్పినయంశ మిట చజలకు రెంటికిఁ జెప్పఁబడె. "తనరుచిట్టి కూనల ముద్దుఁగొనఁగఁ దగదె". తనరుచున్ + ఇట్టి-తనరు చిట్టి-యనుచో దంత్యము. తనరు- "చిట్టి" యనుచోఁ తాలవ్యము. అచ్చ తెలుఁగుననె దంత్యతాలవ్యములు శ్లేషయందుఁ గలిసినవి.

చిత్రకవితలోఁ గూడ ని ట్లచ్చ తెనుఁగున దంత్యతాలవ్యములు గలియును. అట్టిస్థితి పరిశీలింపఁదగును.

"సమానోచ్చారణాకృతీ" యనుపాఠముచొప్పున "సమాకృతి" చెప్పఁబడినది. శబ్దశాస్త్రమునకు సంబంధించి యుచ్చారణము, లేఖనచిహ్నములనుగూర్చి చెప్పినదది. కాఁగా నిది ఛందోవిషయమని "యతౌ ప్రాసే-" మున్నగునీలక్షణభాగము స్పష్టము చేయు. నిజమున కిచ్చటి"యాకృతి"శబ్ద మాకారమును గాక ధర్మమును దెలుపు నని తోఁచెడి.సమాన మైనధర్మమువలన యత్యాదులయందును మైత్రి ప్రయోజనముగా సిద్ధించు నని యభిప్రాయము. ఆలోచింపఁదగును. "సమాకృతీ"యనుస్థలము "సమానోచ్చారణాకృతీ" యను దానికి బాధకము గా దనిపించెడిని.

సంస్కృతాభ్యాం చజాభ్యాం చ యాతః కార్యాతిదేశతామ్
సమానోచ్చారణౌ శ్లేషే దన్త్యౌ సాంస్కృతికౌ చజౌ —17

81. *సంస్కృతాభ్యాం చజాభ్యాం చ యాతః కార్యాతిదేశతామ్

తెలుఁగునందలిదంత్యతాలవ్యము లగుచజలు, సంస్కృతా

---

* సాంస్కృతికదన్త్యౌ చౌ ప్రయతిశ్లేషచిత్రేషు సమౌ- ఆంధ్రదన్త్యచవర్గసాంస్కృతికచవర్గౌ ప్రాసయతిశ్లేషచిత్రేషు తుల్యాకృతీ స్తః- సా.త్రి.శ.పటి.24, చిం.1.,23,అం.కౌ.సం.29.

భ్యామ్=సంస్కృతము లగు, చజాభ్యాం చ=చజలతోఁ గూడ, కార్య అతిదేశతామ్=తెలుఁగున వానికిఁ గల్గునాయాకార్యములను బొందునవి, స్యాతామ్=అగును.

అచ్చతెనుఁగునందలిదంత్యతాలవ్యము లగుచజలకు "ఇమౌ యతౌ ప్రాసే శ్లేషే చిత్రే సమాకృతీ" యని పూర్వము సమాకృతి యనఁగా సవర్ణస్థితి చెప్పఁబడినది. ఆకార్యము సంస్కృతమందలి చజలతోఁ గూడఁ గల్గును. సంస్కృతమందలిచజలనఁగా దెలుఁగులోనికి వచ్చినసంస్కృతశబ్దములందలిచజ లనఁగా దత్సమ(సంస్కృతసమ)ములందలిచజ లని తాత్పర్యము. సంస్కృతమున "చజ"లు తాలవ్యములు మాత్రమె. తెలుఁగునందలిదంత్యతాలవ్యము లగు చజలు రెండును సంస్కృతమునకుఁ జెందిన- అనఁగా సంస్కృతీయము లగుతాలవ్యచజలతో యతి, ప్రాస, శ్లేష, చిత్రస్థలములలో సమాకృతి యనఁగా సవర్ణతను బొందును. తెలుఁగుచజలకుఁ బరస్పరము గలయీమైత్రి సంస్కృతీయచజలకుఁ గలుగఁజెప్పుచున్నది గావున నిది యతిదేశము.

తాలవ్యములకు సంస్కృతీయములె యైనను దాలవ్యములతో "సమాకృతి" విశేషముగా దని తెలుఁగునందలిదంత్యచజలకు (సంస్కృతీయము లగు) తాలవ్యచజలతో సవర్ణత దీనికిఁ బ్రయోజన మనఁదగును. దీని కుదాహరణములను సా.త్రి.శ.నుండి గమనింతము.

దంత్యచజలకు సంస్కృతతాలవ్యచజలతో యతియందు మైత్రికి-

యతౌ- పశ్చాత్త్రవిజయే- మల్లకవికృతే-

"చురుకున నాఁట నేసె నవచూతసుమాశుగపంక్తి నాయెదన్"

ఇట "చురు" కను-దో దేశ్యశబ్దమున నుత్సహిత మగుచకా

రము దంత్యము. 'నవచూత' యనుసంస్కృత(సమ)శబ్దమున 'చ'కారము తాలవ్యము. యతియం దివి గలిసినవి.

ప్రాసకు- ప్రాసే- జైమినిభారతే-

ముచుకుందవరదుఁ డెం తే
ని చులకన యొనర్చి పో యనెను నను వినవే
మి చెలియ వానికిఁ దగునె మ
తి చిన్నవాఁ డనుచు గోపి ప్రేలదె మనతోన్.

ఇందు రెండవపాదమున 'చులకన' యను-చోటి(ఉత్సహితమైన)దంత్యచకారమునకు మొదటిపాదమున 'ముచుకుంద' యను-చోటి తాలవ్యచకారముతోఁ బ్రాస. అట్లె 'చెలియ, చిన్న' యను 3, 4 పాదములందలియచ్చతెనుఁగుశబ్దములందలి తాలవ్యచకారముతోను బ్రాస గుర్తింపఁదగును.

శ్లేషయందు- శ్లేషే- గౌతమీపరిణయే-

"శ్రీలచే మించుచెన్నపురి విలసిల్లు".

ఇట మించుచున్+ఎన్న- మించు చెన్న నని సంధిపూర్వస్థితి ననుసరించి 'చెన్న'లో చకారము దంత్యము. మించు(నట్టి)'చెన్నపురి' యను-చో (మద్రాసు?) సంజ్ఞ యగుసంస్కృతీయశబ్దమున నదే చకారము తాలవ్యము.

ధర్మరాజీడితకర్మపరుఁడు (రాఘ.2-58) ధర్మరాజితమహోత్సవంబు (రాఘ.3.121) మొ॥.

చకారమున కిట్టిస్థితి గల్గినను నీగ్రంథము తెలియమి గావచ్చుఁ బ్రౌఢవ్యాకర్త జకారమున కొక్కదానికె యీస్థితిని చేర్కొనెను. (సం.5).

అప్పకవి- దంత్యతాలవ్యచజలను ధరణిఁ బ్రాయ
తఱిని శుద్ధాంధ్రలిపిని భేదంబు కలిమి
ద్వ్యర్థకృతులను దలకట్టు లనుచు నొకట
నిదియు నొకదాన నదియును నిడఁగ రాదు. (2-135)

అనె. "సమానోచ్చారణాకృతీ", (సమాకృతీ) యనునిట లిపిని భేదంబు లేమి చెప్పవలె. మైత్రి కవి(ప్రయోగ)సమ్మతము.

చిత్రకవితలో- చిత్రే- శేషభాగవతే-
బృందావనమున వేఁగుటఁ
జెందక వ్రేతలను గలయుచెన్న గదా గో
విందుఁ డని యొక్కచెలి యా
నందంబునఁ బలికె నొంచుసలి నేఁకుఁటతోన్.

ఇందు లక్ష్యస్థలమును, తత్సమన్వయమును విచారింపవలె.

తాలవ్యములకు విధించిన కార్యములు దంత్యముల కగుట సవర్ణతాప్రయోజనముగ నాధునికులు పేర్కొందురు. పరుషసరళ సంజ్ఞలు, "స(గసడదవ) బ(సరళము)లయాదేశము మొ॥ ప్రయోజనముల ప్రాంతప్రతులపాఠమునుగూర్చియు విచారించిన గ్రంథము విస్తరించును. యథార్థమును నిశ్చయింప నింకను బరిశీలింపఁదగును.

32. *సమానోచ్చారణా శ్లేషే దన్త్యా సాంస్కృతికా చజా.

దన్త్యా=దంత్యములును, సాంస్కృతికా = సంస్కృతమునకు సంబంధించినవియు (తాలవ్యములు)నగు, చజా= చజలు శ్లేషే=శ్లేషయందు, సమానోచ్చారణా=సమానమగునుచ్చారణము గల వగు.

చజలు దంత్యములు సంస్కృతమున లేవు గావున దంత్యము లన

---

* ఆంధ్రతాలవ్యచవర్గః సాంస్కృతికతాలవ్యాంధ్రదన్త్యాభ్యాం ప్రాస (యతి ?) శ్లేష చిత్రేషు తుల్యోచ్చారణ స్స్యా దితి జ్ఞాతవ్యః. సా. త్రి.శ.పరి.24 సూత్రవృత్తి.

నచ్చ తెనుఁగునందలివ యును. సంస్కృతమునఁ దాలవ్యములు మాత్రమె యగును గావున సాంస్కృతికము లనఁగాఁ దాలవ్యములె యగును. కాన స్థూలముగా (అచ్ఛ) దంత్యము లగుచజలును, (సాంస్కృతికము లగు) తాలవ్యచజలును శ్లేషయందు సమాన మైన యుచ్చారణము గల్గిన వగును.

దంత్యములయుచ్చారణమునఁ దాలుస్పర్శయుఁ గలదు గావున నవి దంత్యతాలవ్యోభయము లనఁదగినను (మిగిలినవి కేవలతాలవ్యములు గాఁగా) "గురుపాండవవ్యవహారము"న దంత్యము లనఁబడుచున్న వని (వ్యా.సం.సం.75) వఝలవారు చెప్పిరి. 'తాలవ్యత'యనున దీరెండింట (దంత్యతాలవ్యములు) సమానముగ నున్నయుచ్చారణ ధర్మమె, పూర్వము "సమానోచ్చారణాకృతీ" యను 28. సూత్రమునఁ జెప్పఁబడె. (దంత్యచజలలో దంత్యత విశేషమె గాని తాలవ్యతయుఁ గల దని తాత్పర్యము.) అది సామాన్యము. ఇటఁ జెప్పఁబడు నుచ్చారణసమానత శ్లేషయందుఁ బ్రత్యేకము. కాన దానితో దీనికి బాధ లేదు. సా.త్రి.శ.వృత్తిలోఁ బ్రాసాదులందును దుల్యోచ్చారణము చెప్పఁబడ నిట శ్లేషయందె చెప్పఁబడుట గమనింపఁదగును. సా.త్రి.శ.వివరణసిద్ధ మగునంశ మిటఁ బూర్వ సూత్రమునసె స్పష్టము.

అయిన నిటఁ జెప్పఁబడున దేది? దంత్యతాలవ్యోభయోచ్చారణ మగునా? అర్థవంతముగాఁ బద్యమును జదువవలసియుండఁగా రెండర్థములపద్యమున రెండర్థములు వచ్చునట్లు చదువుచో నిట్టి యుచ్చారణ మూహింపవలెను. కాని సూరనసూచన వేఱు. (రాఘ. 1.18) శ్లిష్టస్థలముల నెల్ల నిట్టిస్థితి యుండునా?

లక్షణకర్త యాంతర్యమును దెలియ నింకను బ్రయత్నింపవలెను.

ఓష్ఠ్యస్వరవకారస్య యకారస్య పదా త్పరే
లోప స్స్యా త్పద్యాదిగస్య వా స్యా త్త న్నో ద్రుతాఖ్యః—18

33. *ఓష్ఠ్యస్వరవకారస్య యకారస్య పదా త్పరే లోప స్స్యాత్.

పదాత్ =పదముకంటె, పరే = పరముగా నున్నపుడు, ఓష్ఠ్య స్వరవకారస్య = ఓష్ఠ్యము లగునచ్చులతోఁ గూడియున్న వకారము నకు, యకారస్య=యకారమునకును, లోపః స్యాత్ = లోపము వచ్చును.

ఉపూపధ్మానీయానా మోష్ఠౌ, ఓదౌతోః కణ్ఠోష్ఠమ్. ఉఊ ఒఓ(ఔ) యనునవి యోష్ఠ్యము లగునచ్చులు. ఈయచ్చులతోఁ గూడియున్న వకార (మోష్ఠ్యస్వరవకార)ము. వువూవొవో. 'యకారస్య' యని సామాన్యముగాఁ జెప్పుటచే నది యేయచ్చుతోఁ గూడిన దైనఁ గావచ్చును. వే అొకపదముకంటెఁ బరముగా నున్న వువూవొవోలయందలివకారము(హల్లు) నకును, యకారమునకును లోపము వచ్చును.

'అతఁడు+వుండె' ననుచో నతఁ డను(కర్తా)పదముకంటెఁ బర మయిన 'వుండె' నను మాట మొదటివకారమునకుఁ బ్రస్తుతలక్షణ ముచే లోపము రాఁగా 'నతఁడు+ఉండె' 'నిత్య ముతో ఽచి' యను లక్షణముచే సంధి జరిగి 'యతఁ డుండె'. ఇట్లే అది+వోడ-అది+ఓడ-అది యోడ మొ॥,

'కలిగెన్+యెమ్మె' యనుచోఁ గలిగె నను (ద్రుతప్రకృతిక) శబ్దముకంటెఁ బరముగ నున్న 'యెమ్మె'లోనియకార మీమాత్ర

---

* వస్యోష్ఠ్యస్య నామ్నో లుక్, యశ్చ సా.త్రి.శ.పరి.25,27.

ముచే లోపించి కలిగెన్ + ఎమ్మి. ప్రకృతము మీఁదియచ్చుతోఁ గూడి 'కలిగ నెమ్మి'.

'పదా త్వరే' యనుటచే వువూవొవోలును యకారమును వే ఱొకపదమునకుఁ బర మైనపుడే యీలోపము. నివురు, నేయి యను తీరుగాఁ బదమున నన్నాదిస్థలమున నున్నయీయవి వే ఱొకపదము నకుఁ (అవ్యవహిత)బర మగుట సంభవింపదు. కావున నన్నాదిగతము లగువువూవొవోనయకారముల కీలోపము లేదు. కప్పిననివురు,కమ్మని నేయి మొ॥.

కాఁగా నిట (గ్రహింపఁబడు)యకారమును వువూవొవోలును మాటకు మొదట నుండునవి యని తెలియవచ్చు. ఈకార్య మచ్చ తెనుఁగుశబ్దములందే యని లక్ష్యానుగుణముగా నూహింపనలెను. దీనినిబట్టి యీవ్యాకరణము దెలుఁగుపదములకు మొదట యకార మును, వువూవొవోలు నంగీకరించినట్లు స్పష్టము. తెలుఁగుపదము మొదటి ఉఊఒఓలు వకారము పూర్వమందుఁ గలిగి 'వువూవొవో' యని యుచ్చరింపఁబడుచున్నట్లే, ఇ,ఈ,ఎ,ఏలుమాత్రమె ముందు యకారముతో (యియీయెయే) నుచ్చరింపఁబడు. కావున 'ఓష్ఠ్య స్వరవకారస్య' యన్నట్లుగనె ("యకారస్య" యని సామాన్యముగాఁ గాక) 'తాలవ్యస్వరయకారస్య' యని చెప్పవచ్చును. కాని వువూ వొవోలకు, యకారమునకుఁ గొంతభేదము గలదు.

ఓష్ఠ్యేతరము లగుస్వరములతోఁ గూడినవకారము దెలుఁగు మాటమొదటఁ గలదు. వంకర, వాఁగు మొ॥ "ఓష్ఠ్యస్వర" యను టచే నిట్టియోష్ఠ్యేతర మగుస్వరముతోఁ గూడినపు డావకారమునకు లోపము గల్గదు. అది వంకర, పెద్దవాఁగు, ఏఁడి వీఁడు మొ॥.

కాని యట్లు తాలవ్యేతర మగుస్వరముతోఁ గూడినయకార

మచ్చ తెలుఁగుపదము మొదట లేదు. అతఁడు, ఐదు. మొ॥ అచ్చ తెలుఁగునఁ బదాదిని యకార ముండునది తాలవ్యస్వరము(ఇ ఈ ఎ ఏ) లకు ముందు మాత్రమె. కావునను "తాలవ్యస్వరయకారస్య" యని ప్రత్యేకముగాఁ జెప్ప నవసరము లేదు, అట్లు చెప్పుటవలన(నది వంకర యనుతీరుగా) నితరస్థలములందు యకారము లోపింపకుండుట యను ప్రయోజన ముండదు. కావుననే "యకారస్య" యని సూత్రమున సామాన్యముగాఁ జెప్పఁబడె.

ఈకార్య మాచ్ఛికములయందే యని గుర్తింపఁగా సంస్కృత సమశబ్దముల మొదటియకారమునకు వువూవోల, సీలోపము గల్గదు. అది వోఢవ్యము, వాఁడు యముఁడు. మొ॥

వోఢ మొద లగునవి దైనస్థలములఁ దప్పఁ సంస్కృత (సమ) ములందు బదాదిని వువూవోలు లేవని పెద్దలు పేర్కొనిరి. ఉదకము, ఊర్మిక ఓదనము మొ॥. తత్సమస్థలములయందును వుదకము, వూర్మిక, వోదన మనురీతిగా వువూవోలు వ్యవహారమున లేకపోలేదు. అయ్యు నట వకారమె లేదని సంస్కృతశబ్దశాస్త్రమునుబట్టి నిశ్చితము. ఇట్లె అయిష్టము మొ॥.

ఇట్లే యచ్చతెనుఁగునను బదాదిని యకారమును వువూవొవో లసలు లేవని తెలుఁగులాక్షణికులు చెప్పవచ్చును. అప్పకవిప్రభృతు లట్లు చెప్పిరి కూడ. జనవ్యవహారము మాత్రమె యాధార మగు దేశ్యముల నాశ్రయించి వీరు తెలుఁగుపదాదిని వువూవొవోయకారముల నంగీకరించియుండనవు.

మఱియుఁ 'బదా' త్తనుటచే నీయవి వే లొకపదమునకుఁ బరము గాక వాక్యాద్యారంభమున నుండినపు డీలోపము లేదు. యెవఁ డుండెను, వుండె నెవఁడు. ఇట్లు వువూవొవోయకారములు పదాదిని గొన్నియెడల నిలిచియు నుండుట వీరిమతము.

“వకారస్య”, యనుటచే నోష్ఠ్యస్వరముతోఁ గూడినయితర వ్యంజనమునకును, నట్లే “యకారస్య” యనుటచే నేయచ్ఛుతోఁ గూడినను నితర మగుహల్లునకును లోపము గల్గదు, అది కోవెల, ఇది కథ. మొ॥.

ఈలక్షణము చెప్పకున్న నష్టమా? (చూ.2కాం.32)

34. *పద్యాదిగస్య వా స్యా త్తత్.

తత్ =ఆకార్య(లోప)ము, పద్య ఆదిగస్య = పద్యమునందు మొదట నున్నదానికి, వా =వికల్పముగా, స్యాత్ =అగును.

తచ్ఛబ్దము పూర్వోక్తమును బరామర్శించును. “ఓష్ఠ్యస్వర వకారస్య యకారస్య పదా త్పరే లోప స్స్యా” త్తనుపూర్వసూత్రమునఁ జెప్పఁబడినవుపూవొవోలవకారమునకు,యకారమునకునగులోప మీతచ్ఛబ్దము బోధించును. ఆలక్షణము “పదా త్పరే” యనుటచేఁ బదాంతరమునకుఁ బరముగా లేనపు డీలోపము ప్రాప్తింపకుండఁగా నీసూత్రము పద్యము మొదట నున్న (యచ్చ తెనుఁగుపదాదియకారమునకును, వుపూవొవోలవకారమునకును) వికల్పముగా (లోపమును) విధించుచున్నది. అప్రాప్తవిభాష.

“ఉవిద మునియోగ మిట్టు లుండునే” (అను.2.324) ఇట “వువిద”లో వువర్ణవకార మీసూత్రముచే లోపింపఁగా “ఉవిద” యను-చో “ఉ”త్వమునకు, ఇట్టులు+(వు)ఉండు అను-చో ఉత్వమునకు స్వరయతి. వకారము లోపింపకున్న “వు-ఉ”లకు యతి చెల్లదు.

ఇట్లే ఒకఋషిచేతనాయుధసముత్కరము (విరా.2.121) ఉవిద, సోమరసం బన్న నోకిలించు (శృం.నై.4.32, 8-46) మొ.

---

* వపద్యాదేః క్వచిత్-పద్యాదే ర్విభాషా-సా.త్రి.శ.పరి.26.28.

'వా' యనుటచే నిలోపము రానిపక్షమున

"జైమినిరామాయణే, సీతాకల్యాణే -

'వువిద యొకర్తు మేనఁ దొడవుల్ -" (సా.త్రి.శ.సం.27.)

ఇచట "వువిద" యనుచోటివువర్ణమునకు "తొడవు" లనుచో వువర్ణముతో యతి. ఇట వకారము లోపించిన "ఉవిద-తొడవు" లనుచో "ఉ-వు"లకు యతి చెల్లదు.

యకారమువిషయమున నిట్టిప్రయోజనము గనరాదు. 'ఎవ్వని వాకిట నిభమదపంకంబు' (విరా.2.191) ఇట 'యెవ్వని'-యనుచోఁ బద్యాదిని యకారమును లోపింపఁజేయక యట్లే యుంచిన 'యె' వర్ణమునకు 'ఇభ'శబ్దమునందలి'ఇ'కారమునకు సరసయతి యగును. అచ్చులకు స్వరమైత్రి ననుసరించి యహలతో యతి గలదు గదా. యకారమును లోపింపఁజేసిన 'ఎవ్వని—ఇభ' యనుచో స్వరయతి యగును. కాఁగాఁ బద్యాదిని యకారము లోపించు నన్నను,లోపింప దన్నను బాధ లేదు. ఇట, సా.త్రి.శ. చూపిన యథర్వణుని 'యింక నొకసారి పల్కిన ఖలీ లని' యనుప్రయోగము చింత్యము. ఇట్లే 'ఎవ్వఁడు వచ్చెనో యిటకు' నన్నను 'యెవ్వఁడు వచ్చెనో యిటకు' నన్నను యతిలో భేదము లేదు. వే ఱొకప్రయోజనము మృగ్యము.

ఇట విధింపఁబడినది వకారయకారములలోపము. కావున లోప మయినప్రయోగమును లక్ష్యముగాఁ జూపవలసియుండెఁ. కాని పూర్వ సూత్రసిద్ధ మగులోపము లేని'వువిద-తొడవు' లనునదె విశేషముగా సా.త్రి.శ. చూపుటయె విశేషము.

పూర్వసూత్రమునఁ జెప్పఁబడినలోపము నిత్యము. "గో-వుల" గణియింప ధాతయు వోపఁడు" మొ॥చోట్లఁ బదమునకుఁ బర మైనచోఁ గూడ వకారము లోపింపలే దనవలె. ఇది లక్షణవిరుద్ధ

మని "గోవులఁగాచియుండఁ ధాతయు నోపఁ" డని గ్రహించిన 'ఉ-వు' (ఒ-నొ) యతిని జెప్పవలె. అట్టియతి నంగీకరించుపక్షమున నిట (యకారమువిషయమునవలెనె) వకారమువిషయమునను నీలక్షణము ప్రయోజనవంతము గామి నీసూత్రము చెప్ప నవసరము లే దనుట దోసఁగు గానేరదు. కాక పద్యమధ్యమునను గొం డొకచో నీలోపము లేకుండుట నీసూత్రమునందలి'వా'శబ్దముచేఁ జెప్పనగు నేమొ యాలోచింపవలె. లక్షణకర్త కీయభిప్రాయము గలదా ?

'ఉవిద-తోడవు' లనురీతిప్రయోగము లరుదు. ఆపక్షమునుబట్టి 'గో-వుల-నోపఁ' డనురీతివి సాధింపఁబడవు. ఈలక్షణము ప్రయోజన మింకను బరిశీలింపఁదగు.

ఈసూత్ర మసలు చెప్పవలెనా? (చూ.2.కాం.33).

√35. *నో ద్రుతాభిధః.

నః=నకారము, ద్రుతాభిధః=ద్రుత మనుపేరు గలది.

పొల్లయిన నకారమునకు ద్రుత మని సంజ్ఞ. హల్లు, ప్రాణి, యనుసంజ్ఞలతోఁపాటు నకారమునకు ద్రుత మనునది విశేషసంజ్ఞ. విధానము ననుసరించి నకారము పదమున నెచ్చట నున్నను (గకారాదులకు హలాదిసంజ్ఞలవలె) ద్రుతసంజ్ఞను బొందు.

విశేషములకు-చూ.ద్రు.

---

* నో ద్రుతమ్- సా.త్రి.శ.సం.9,
ద్రుతాఖ్యో నః-ఆం.కౌ.సం.43, చిం.1.33.
ద్రుతం నః-వై.చం.సం.32.

36. *ప్రథమా శేషషష్ఠీ చ మధ్యమ స్తిఙ్ యదా తదా
తూష్ణీం కి మేవ సన్తాప క్త్వా కిలాది స్తథా కళాః — 19

ప్రథమా = ప్రథమావిభక్తి యంతమందుఁ గలపదములును, శేషషష్ఠీ చ = శేషార్థమునం దగుషష్ఠీ(యొక్క)విభక్తి యంతమందుఁ గలిగినపదములును, మధ్యమః తిఙ్ = మధ్యమపురుషక్రియావిభక్తు లంతమందుఁ గలిగినపదములును, యదా = ఎప్పుడు, తదా = అప్పుడు, తథా = అట్లే, తూష్ణీమ్ = ఊరక మొ॥, కిమ్-ఏమి మొ॥, ఏవ = (ఏవార్థకము లగు) అ, ఎ మొ॥అవ్యయములును, సన్తాప = (సంతాపార్థకము లగు)అక్కట, అయ్యో మొ॥, క్త్వా = క్త్వార్థక మగు(శి) "ఇ" వర్ణాంతములును, కిల = అఁట, అట్టె మొ॥, ఆదిః = మఱియు మొదలగునవి, కళాః = కళలు.

యదా మొదలగునవి తత్తచ్ఛబ్దములయర్థమును దెలుపు తెలుఁగుశబ్దములను బోధించు.

ప్రథమాంతములు మొద లగునవి కళలు. అనఁగా వీనికిఁ గళ లనుసంజ్ఞ నీసూత్రము విధించుచున్నది.

ప్రథమాంతములు:- రాముఁడు, వనము, ధేనువు, రాములు, గోడ. శేషషష్ఠి:- రామునియొక్క. మధ్యమ స్తిఙ్ :- వచ్చితివి, వచ్చితిరి. క్త్వా:- వచ్చి. ఇంకను పైని జూచిన ఎప్పుడు మొ॥.

---

* కిఞ్చ త్ప్రథమా శేషషష్ఠీ కి మేవ సన్తాప తిఙ్మధ్య కిల క్త్వా తూష్ణీం కర్మప్రవచనీయః యదా త దేదానీం ప్రశంస నాద్య తాద్యాః కళాః. సా.త్రి.శ.సం.23.

కిఞ్చ త్ప్రథమా శేషషష్ఠీ కి మేవ సన్తాప తిఙ్మధ్య కిల తూష్ణీం యదా తదా క్త్వా ప్రశం సాద్య తాద్యాః కళాః-అం.కౌ.పరి.56.

తిఙ్మధ్యశేషషష్ఠీ సుప్కర్మప్రవచనీయజవిభక్తీః కిఞ్చత్ప్రశంసనాద్యుతసన్తాప చ యతాతదాకిమేవాంశ్చ క్త్వాకిలతూష్ణీ మాద్యా నభిదధతి కళాః-చిం.1.40.

సూత్రమునందలి "మధ్యమస్థిక్" అనునది గొన్నివ్యాకరణములు పేర్కొన్న "తిఙ్మధ్య" మనుసంజ్ఞను స్ఫురింపఁజేయు. ఈ సూత్రమున మిగిలినభాగమునను సా.త్రి.శ., చిం.లక్షణములసాన్నిహిత్యము స్పష్టము. "తిఙ్మధ్యనామకా స్స్యు ర్మధ్యమపురుషా శ్చ యే రమాన్తా శ్చ" (చిం.త్రి.37) మధ్యమపురుషతోపాటు ప్రథమోత్తమపురుషబహువచనక్రియలును గలిసి తిఙ్మధ్యము లగు. కాని యథర్వణుఁ డిట్లు పేర్కొన్నట్లు గానరాదు. పూర్వులు చెప్పిరా? పైయభిప్రాయము నథర్వణుఁ డుద్దేశింపనియెడల నిచటఁ "దిజ్" అనునది కేవలము క్రియావిభక్తి యని మాత్రమె తెలుపవలె. చింత్యము. ఇంకఁ బ్రథమోత్తమబహువచనముల "నాది"శబ్దముచే గ్రహింపవలె. వచ్చిరి, వచ్చితిమి. ఇట్లె భూతతద్ధర్మేతరార్థములందుఁ బ్రథమపురుషైకవచనములును. వచ్చుచున్నాఁడు.

ఇట్లె సుబంతములలో "కయి, పట్టి," మొ॥ ప్రత్యయము లంతమం దున్నవి. ఈవ్యాకరణ మింకను విశేషముగాఁ జెప్పిన ఉంచి, గుండా, మొ॥. రామునిగూర్చి, ద్వారముగుండా.. ఇట్లే యవ్యయములలో ఆహా, ఔర మొ॥. కావ్యములం దేశబ్దము కళగాఁ బ్రయుక్తమైన నది యెల్ల నీసూత్రమునందలిప్రథమాదులచే సంగ్రహింపఁబడనపు డిందలియాదిపదముచే గ్రహించి కళగా గుర్తింపవలె.

వీనికిఁ జివర ద్రుత ముండదు.

[1] (ద్వితీయాద్యుత్తమా శ్చాపి లతంగాంతా అ)కాదయ
స్పంశీర్ణా స్స్యుః పరే నాన్తా ద్రుతప్రకృతికా మతాః —20

---

1. కుండలీకృతభాగ మూహింపఁబడినది. వ్రాఁతప్రతుల నష్టము.

37. *ద్వితీయాద్యుత్తమా శ్చాపి †లడంగాంతా అకాదయ స్సంకీర్ణా స్స్మృతాః.

ద్వితీయాది, ఉత్తమాః=ద్వితీయ, మొదలగువిభక్తు లంతమందుఁ గలిగినవి, ఉత్తమపురుషక్రియలు, అపి చ = ఇంకను, లడంగాంతాః- లట్ ='లట్'అర్థమున వచ్చు'చు'ప్రత్యయాంతము లగునవియు, అంగ='అంగ' అనునదియు,అంత='అంత' అనునదియు, అక, ఆదయః='అక' ప్రత్యయాంతములు, మొదలగునవి, సంకీర్ణాః స్యుః=సంకీర్ణము లగును.

ఇంతకు ముందు సూత్రమునఁ జెప్పిన'కళ', తరువాతిసూత్రమునఁ జెప్పఁబోవు'ద్రుతప్రకృతికము' ననువానివలె నీ'సంకీర్ణ' మనునదియు సంజ్ఞయె. ఈసంజ్ఞ తిరిగ సా.త్రి.శ.లోఁ గానవచ్చు. మఱి యెవ్వరు చెప్పిరో. పెక్కుఁడు దీనిం జేకొనలేదు.

తెనుఁగునఁ గొన్నిశబ్దములకు సంకీర్ణము లని పేరు. అవి:-

"ప్రథమా, శేషషష్ఠీ" యనుపూర్వసూత్రముచేఁ బ్రథమాంతములు రెండు-ంతములు గళలు. కాఁగా ద్వితీయ మొదలు

---

* ద్వితీయాద్యుత్తమలడకాంగనంతాదయ స్సంకీర్ణాః. సా.త్రి.శ.(సం.24.)లోని యీ లక్షణమునుబట్టియె వ్రాఁతప్రతుల నష్ట మైనభాగము పైరీతి సూచింపఁబడె. వ్రాఁతప్రతిలో లభించు'కాదయః' అనుభాగమునుబట్టి, సా.త్రి.శ.లక్షణ మిందుఁ గొంత మాఱినది. ఇంక సా.త్రి.శ.లోఁ బఠింపఁబడినవానిలో అంత, అక యనునవి ద్రుతవిరహితములుగా నుండఁగా 'అంగన్' అనునది మాత్రము ద్రుతముతో నిర్దేశింపఁబడుట చింత్యము. ద్రుతముతో నిర్దేశించి సంకీర్ణ మనుట విరుద్ధమును. సా.త్రి.శ. ననుసరించిన 'లడకాంగనంతాదయ స్సంకీర్ణాః' అని యుండనగు.

అందుకికుచుకావా. వై.చం.సంధి.9,అప్ప.5.56.

కొని యితర(యొక్క-షష్ఠ్యాది)విభక్తు లంతమందుఁ గలవి యీ లక్షణముచే సంకీర్ణము లగును.

సంకీర్ణముయొక్క లక్షణ మేమి? ఇంతవఱకు మనము కళలను చెప్పలేదు. 'నాన్తాః ప్రథమాప్రకృతికాః' అనుతమ వారిలక్షణమునుబట్టి పూర్వోక్తము లగునేకళాసంకీర్ణములలక్షణ మూహింపవచ్చును. నాంతము గానిది యనఁగా నవి ప్రథమ మసలు లేనిది కళ. కాఁగాఁ గళా ప్రథమాప్రకృతికోభయలక్షణము గలది, యనఁగా ప్రథమాంత మగుట, నాంతమగుట యను రెండులక్షణములు గలది. స్థూలముగా వైకల్పికప్రథమాంతము సంకీర్ణము. నిత్యప్రథమాంతము ప్రథమాప్రకృతికము. (సంకీర్ణములను బేర్కొనని చిం.సూరి ప్ర.ప్ర లయెడ 'నిత్య' శబ్దము నుపయోగించుట గమనింపఁదగును.)

కాఁగా నిద్వితీయాద్యంతములు వికల్పముగా ప్రథమాంతములు. అనఁగా సంకీర్ణము లగును. నన్ను-నన్నున్; నాచేత- నాచేతన్, మొ॥.

ప్రథమఁ దక్కంగ నితరవిభక్తులందుఁ
దుదలఁ గొమ్ములు గలవిభక్తులకు షష్ఠిఁ
బలుకుకాఁగుడికిని వికల్పంబువలన
నిల ప్రథమాప్రకృతికత్వంబు గలుగుచుండు. (అప్ప.5.56)

అని యప్పకవి 'యనాదిషువిభక్తిష్వాతో వా' యను చిం. సూత్రము ననుసరించి చెప్పెను. ఈసంకీర్ణతాప్రయోజనము వైకల్పికసంధి యైనఁ బైయప్పకవివచనములనుబట్టి ద్వితీయాదు లనుదంతములు పూర్వసూత్రమునందలియాదిపదముచే గ్రహించి కళ లను కొని, యుదంతములు మాత్ర మిట గ్రహించి యివి సంకీర్ణము లను కొనవలె. సా.త్రి.శ.లో నృసింహాకవి యనుదంతములకును వైకల్పిక సంధియె యుదాహరించె.

'ఉత్తమక్రియ' యేకవచనాంతములు మాత్రమె యని గ్రహింపవలెను. బహువచనాంతములు పూర్వసూత్రము(ఆదిశబ్దము)చేఁ గళలుగా లక్ష్యానుగుణముగా గుర్తింపవలె. (దీనికి సంధి వికల్ప మని కొందఱు లాక్షణికులు నెంచిరి. ప్రయోగములకు; బా.శ.223.)

'లట్' అనుదానిచే వర్తమానా(శత్రు)ర్థకచుప్రత్యయము గ్రహింపఁబడును. (లట శ్శుచుః. (9.కాం.16) 'శుచు శ్చ' యనునది (9.కాం.31)శత్రర్థకమును జెప్పిన దగు.(దానికి సంధి వికల్ప మగుట ప్రసిద్ధమె.)

“అఁగాంగా” (9.కాం.32) యనుసూత్రము అఁగ, అంగ అనువానిని విధించుచున్నది. సంస్కృతమున సరసున్న లేమి “అఁగ” కూడ “అంగ” యని నిండుసున్నతో నిర్దేశింపఁబడియుండును. ఇదే బార్థస్వత్యసూత్రమున కెనరో “పదాత్పరతః సప్తమ్యర్థే అంగాంగాస్తః. కొట్టఁగా, కొట్టంగ, తిట్టితిని- కొట్టినందువలన తిట్టితి నిత్యర్థః (బా.35.) అని వివరణము సేసిరి. ఇదే తుమర్థ మని చెప్పనగును. తుమర్థమున “అఁగ, అంగ” అనునవి విధించుటలోని యుద్దేశమేమొ. “నుఙ్యంతం బగునగుధాతువు క్రియావిశేషణంబున కనుప్రయుక్తం బగు నుకికి విభాష నగు” (బాల.క్రియ.115) నని నుఙ్యంతముపైనూరి “కాను” విభాష ననుప్రయుక్తము చేసె.ఇట నిత్య మనవలె నేమొ. ఏమైన 'అంగ' అనుతుమర్థమున నగునది సంకీర్ణము.'అంగ' అనునది 'అఁగ' అనుదానికి నుపలక్షణము. చేయఁ గిక్కడ, చేయంగ నిక్కడ' నని సా.త్రి.శ. ఉదాహరణము. “చేయఁ గిక్కడ” ననురీతి సంధి రూపములు మృగ్యములు. ఈసంధి పెక్కు రంగీకరింపరు.

'అంత' యనుశబ్దము సంకీర్ణము. 5.కాం.11 సూత్రమున అంత అనునది తద్ధితప్రత్యయముగాఁ జెప్పఁబడినది. లట్ (చు) 'అంగ',

‘అక’ యనునితరములవలె నే ‘అంత’ యనునదియుఁ (తద్ధిత)ప్రత్యయము గాఁబోలు ననిపించెడిని. అయ్యును సా.త్రి.శ. అం తక్కడ, అంత నక్కడ ననియు చూపె. పరిమాణార్థక మగు‘అంత’ (యనుతద్ధితము గాని, సా.త్రి.శ. ఉదాహరించినరీతి స్వతంత్రపదము గాని) ద్రుతాంత మగుట కానరాదు.

సూత్రమున “లఁడగాంగా అకాదయ” యని (అరసున్న సంస్కృతమున లేమి నిండుసున్నయె రెండుచోట్ల) అంగతోపాటు “అఁగ” కూడఁ జెప్పఁబడియున్న “అంత” శబ్దప్రసక్తి యుండదు. కాని సా.త్రి.శ.నుబట్టి “అంత” యున్న దేమొ యనిపించు. లడం గాంగా అకాదయ” యన్న శత్రర్థకము, తుమర్థకము, వ్యతిరేకక్త్వార్థకము ననురీతిని ధాతువుపై నగుప్రత్యయములే చెప్పిన ట్లగును. “అంత” తద్ధిత మన్నను భిన్నమె కదా. విచార్యము.

అభావే ఽకః (9. కాం. [illegible]) అనులక్షణమున వ్యతిరేకక్త్వార్థము నందు “అక” యనుప్రత్యయము చెప్పఁబడె. ఇది యంతమందుఁ గలవి సంకీర్ణములు. చేయ కేమి, చేయక నేమి యని సా.త్రి.శ. ఇట్లె వై.చం.సంధి.9., తె.వ్యా.34. మొ॥

“అకాదయః” యనునప్పటియాదిశబ్దముచే సంకీర్ణము లింకను గల వవి ప్రయోగానుసారముగాఁ దెలియవలెను. అనఁగా వైకల్పిక సంధి గలుగు ద్రుతాంతములనె సంకీర్ణములుగాఁ దలఁచిన నిం దుచ్చరింపఁబడనియట్టివాని నీయాదిశబ్దముచే సంగ్రహించుకొనవలె. బాల. ననుసరించి యుఁకారాంతములు, అంను, ఇంను, ఎందు ననునవ్యయము లీయాదిశబ్దముచే సంకీర్ణములుగాఁ జెప్పవచ్చును.

సంకీర్ణములను నీవిభాగము ప్రయోజనవంతము గా దని

గుర్తించియె కాఁబోలు నృసింహకవి సా.త్రి.శ.లో సంకీర్ణములను జేర్పకునియు "అం.కౌ."లో విడిచిపుచ్చెను.

ఇచటఁ జేర్పకున్నవానిలో ద్వితీయాద్యంతములు, (కూర్చి కయిత్యాదులు కళలు దప్ప) నుత్తమపురుషైకవచనములు, శత్రర్థక చువర్ణము, తుమర్థము నన్నవి ద్రు.ప్ర.లే. అక ప్రత్యయాంతావ్య యంబు కళయు. అంతశబ్దమును. ఇంకను సంకీర్ణతకుఁ బ్రయోజనము సంధి వికల్పతయె యైన నాయంశమునె సూత్రించు టుచితము గాని సంకీర్ణతాభిధానము సరి గాదు. నన్ను గాచె, చూచుచు పోయె నను రీతి నుండవు. గదా. (చూ. సంధి. 7).

38. *పరే నాన్తా ద్రుతప్రకృతికా మతాః

పరే=ఇతరము లగు, నాన్తాః=నకార మంతమందుఁ గలిగిన శబ్దములు, ద్రుతప్రకృతికాః మతాః=ద్రుతప్రకృతికము లగును.

పరము లితరము లనఁగాఁ బూర్వోక్తభిన్నములు. "ప్రథమా శేషషష్ఠీ" యనుప్రపూర్వసూత్రము కళలను, "ద్వితీయాద్యుత్తమా" యనుపూర్వసూత్రము సంకీర్ణములను గ్రమముగా నిరూపించు చున్నవి. కాన నిటఁ బరము లనఁగాఁ బూర్వోక్తము లగుకళాసంకీర్ణ ములకంటె నితరములు. కళలును, సంకీర్ణములును గాని శబ్దములు నాంతము లై యుండును. అనఁగా నకార మంతమందుఁ గలవి. 'నో

---

* ద్రుతప్రకృతయో ఽన్యే - కళాసంకీర్ణేతరా శ్శబ్దాః ద్రుతప్రకృతికసంజ్ఞా స్స్యుః. సా.త్రి.శ.సం.26

ద్రుతినో నిత్యమ్- యే నిత్య మనుజీవితద్రుతా శ్శబ్దా స్తే ద్రుతప్రకృతికా ఇతి బోద్ధవ్యాః సా.త్రి.శ.సం.27.

ద్రుతప్రకృతయో ఽన్యే, ద్రుతినో నిత్యమ్. అం.కౌ.సం.54,55

అన్యే ద్రుతప్రకృతయో యే స్యు ర్న్యనుజీవిత ద్రుతా నిత్యమ్ చిం.1.41.

ద్రుతాభిధః' అనుసూత్రముచే నకారమునకు ద్రుత మని సంజ్ఞ. కాన నాంతము లనఁగా ద్రుతాంతములు. ద్రుత మంతమందుఁ గలిగి యుండు నీ (కళాసంకీర్ణేతర) శబ్దములకు ద్రుతప్రకృతికము లని సంజ్ఞ.

కళాసంకీర్ణములలోఁ జేరొ్క-నని- వచ్చెన్, వచ్చున్ వలెన్ ఎంతయున్ మొ॥ వాని కీసూత్రముచే ద్రుతప్రకృతికము లని సంజ్ఞ. వీనినే ద్రుతప్రకృతు లనియు వ్యవహరింతురు. "ద్రుతినా"మిత్యాది స్థలములలో 'ద్రుతి' యనియు నీగ్రంథమున వ్యవహరింపఁబడెను. (వై.చం. సద్రుతము లిట్టివె కావచ్చు.)

"పరే నాన్తాః" అనుటనుబట్టి పూర్వోక్తములు (కళలు, సంకీర్ణములు) నాంతములు గావు. ద్రు.ప్ర.లకుఁ జివర ద్రుత ముంట నిత్యము. లేకుండుట కళలకు నిత్యము. కాఁగాఁ జివర (నిత్యముగా) ద్రుతము లేకుండుట యనుకళాలక్షణమును, ద్రుతాంత మైయుండుట యనుద్రుతప్రకృతికలక్షణమును గూడి యివి సంకీర్ణము లైనవి. ఏలక్షణమును నిత్యము గామిఁ గళాద్రుతప్రకృతులకు భిన్నము లగుచున్నవి. కాఁగా సంకీర్ణములకుఁ జివర ద్రుతము వికల్పముగా నుండును. చివర ద్రుత మెప్పుడును లేనివి కళలు. ఎప్పుడు నుండు నవి ద్రు.ప్ర.లు. ఒకప్పు డుండి యొకప్పుడు లేనివి సంకీర్ణములు. కళాద్రు.ప్ర.సంకీర్ణములు క్రమముగా నద్రుతాంతములు, నిత్యద్రుతాంతములు, వైకల్పికద్రుతాంతములు.

"పరే" యనుటనుబట్టి 'కన్', (కన్ను)విన్(వినుము) ఇత్యాదులు నాంతములే యైనను బ్రథమామధ్యమత్వాదులచేఁ గళలే యగును గాని ద్రు.ప్ర.లు గావు- ఎల్ల నకారము ద్రుత మైనను నకారాంతము లెల్లద్రు.ప్ర.లు గా వని "పరే" యనుశబ్దముచే గ్రహింపఁదగు.

సంస్కృతాఙ్గం వినాన్యత్తు ప్రయోక్తవ్యం సదాదయో
యోగ్యా స్స్యు రన్యశాస్త్రే తు గ్రాహ్యం స్యా దనుదీరితమ్ .21

39. *సంస్కృతాఙ్గం వి నాన్య త్తు ప్రయో క్తవ్యమ్.

సంస్కృతాఙ్గమ్= సంస్కృతభాషావయవ మనఁగా సంస్కృత పదము, వినా=విడచి, అన్యత్, తు=ఇతరము మాత్రమె, ప్రయోక్తవ్యమ్=(తెలుఁగున) ప్రయోగింపవలయును.

ఇచట "అఙ్గ" మ్మనునది సామాన్యార్థమునందే ప్రయోగింపఁబడినట్లు తోఁచెడి. "యస్మాత్ప్రత్యయవిధి స్తదాదిప్రత్యయే ఽఙ్గమ్" అని (సి.కౌ. 199,1-4-13) అని సంస్కృతమున శాస్త్రీయ మగు "అంగ" సంజ్ఞార్థమున కిటఁ బ్రసక్తి గానరాదు. సంస్కృతాంగ మనునది సంస్కృతపదమాత్రమును దెలుపవలసియున్నది. "సదాదయో యోగ్యా స్స్యుః" అనుతరువాతిలక్షణము సదా-మొదలగుసంస్కృత శబ్దములు యథాతథముగాఁ దెలుఁగునఁ బ్రయోగింప ననుమతించుచున్నది. కాఁగా నీలక్షణము సంస్కృతపదము యథాతథముగాఁ దెలుఁగునఁ బ్రయోగింపరా దని చెప్పునది యగును.

సంస్కృతపదము(అంగము) దప్ప మిగిలినశబ్దములే (ఎల్ల) ప్రయోగింపవలె ననునీసూత్రార్థము సంస్కృతపదమును దెలుఁగులోఁ బ్రయోగింపఁగూడ దనునర్థమును వ్యక్తము చేయుచున్నది. సా.త్రి.శ.వలె "న సంస్కృతాఙ్గ" మ్మనురీతిని వక్తవ్యాంశమును సూటిగాఁ జెప్పిన బా గుండెడి దేమో.

ఏ మయినఁ దెలుఁగున ననఁగా దెలుఁగుకావ్యములందు సంస్కృతపదములు విడచి తత్సమతద్భవదేశ్యాత్మక మైన తెలుఁగును

---

* న సంస్కృతాఙ్గమ్-సంస్కృతాఙ్గం పదం న ప్రయోజ్యం స్యాత్.సా.త్రి.శ.సం.28.

1. గ్రా హ్య

ప్రయోగింపవలె. వీనినిబట్టి నాఁడు (శిష్ట) జనవ్యవహారమునఁ దెలుఁగు సంస్కృతమిశ్రిత మైయుండె నని యూహింప నవకాశము గల్గు. లోకవ్యవహారమున నున్నను (నన్య దేశ్యములవలె?) గావ్య ప్రయోగమునకు సంస్కృతపదము దెలుఁగునఁ దగదు.

కాఁగా వీనివలన సంస్కృతశబ్దమును దెలుఁగునఁ బ్రయోగించుచో విభక్త్యాదివికారములతోఁ దత్సమతద్భవముగానే తప్ప యథాతథముగాఁ బ్రయోగింపరాదు.

"అఙ్గ" మ్మనుపదముచే సంక నే దేని విశేషార్థమును వ్యాకర్త యుద్దేశించె నేమొ తెలియదు. కేవలము ప్రాతిపదికము నిది బోధింపదు- (ఆం.వ్యా.వి.I-220) కేవలప్రాతిపదికము తెలుఁగ యైనను ప్రయోగింపరాదు గదా. "న సంస్కృతాఙ్గ" మ్మనినసా.త్రి.శ.లో లక్ష్యము గానరాదు. "సంస్కృతాఙ్గం పద" మ్మనివివరణము. ఈ సూత్రము చెప్పవలసినచోట సా.త్రి.శ.లో "నాన్యయసు ప్రిజ్యాతుమునః" (పరి.33) అనుసూత్రము చెప్ప. ఆం.కౌ.లో పునరుక్తము గాకుండ "న సంస్కృతాఙ్గ" మ్మనులక్షణము లేదు. నాన్యయేత్యాదిలక్షణ మొక్కటి (సం.48) గలదు. ఇట్లె.చిం.1.33. సా.త్రి.శ.లోని రెండు లక్షణములు భిన్నగ్రంథములనుండి స్వీకరింపఁబడినవి గావచ్చును.

40.* సదాదయో యోగ్యాః స్యుః.

సదాదయః = "సదా" యనుమొద లగునవి, యోగ్యాః స్యుః=(ప్రయోగమునకు) తగిన వగును.

"సంస్కృతాఙ్గం వినాన్య త్తు ప్రయోక్తవ్య" మ్మనుపూర్వ సూత్రముచే సంస్కృతపదము తెలుఁగున యథాతథముగాఁ

---

* యోగ్యాః స్సదాదయః. సా. త్రి.శ.పరి.29.

ప్రయోగింప నవకాశము లేకపోఁగా నిలక్షణము 'సదా' యనుమ న్నగువానికి మాత్ర మవకాశము కల్పించుచున్నది. 'సదా' మొ॥ సంస్కృతపదములు యథాతథముగాఁ దెలుఁగునఁ గావ్యములందును బ్రయోగించుటకుఁ దగినవి యని యర్థము. అనఁగాఁ దత్సమతద్భవ వికారములు లేకయే వీనిని దెలుఁగునఁ బ్రయోగించుకొనవచ్చును. 'సదాదయ' యను చోటియాదిశబ్దముచేఁ గవిప్రయోగానుగుణముగా నాయై(సంస్కృత)పదములను గ్రహింపవలెను. 'సదా సర్వదా సర్వత్ర వినాదయః'అని సా.త్రి.శ.వివరణము. సదాదులు తఱచుగా నవ్యయము లగుట తోఁచెడి. అందుకే యిట 'సదా' యనునవ్యయ ముచ్చరింపఁబడియుండవచ్చు. సా.త్రి.శ.లో నుదాహరణ మిది.

శేషభాగవతే- పరీక్షిద్వాక్యమ్.

హరి 'సర్వత్ర' మెలంగుచున్ భువి సముద్యత్ఖడ్గధారన్ 'సదా'
సురవిద్వేషులఁ జంప నేటికి వెసన్ జోద్యంబు నా కయ్యెడున్
పరమానందరసైకకందకరుణాపాథోనిధీ! సంయమీ
శ్వర! కౌటిల్యమునున్ 'వినా' ఘనమనీష న్నీ వెఱింగింపవే.

ఇందు సర్వత్ర, సదా, వినా యనుమూఁడు సంస్కృతావ్యయములు ప్రయుక్తములు. ఇట్లితరములు కవిప్రయోగానుసారముగాఁ దెలియవచ్చు.

విసర్గలోపాదిక మగునను కరణసంధికార్యములు పైని జెప్పఁబడు. వానివలన ననుకరణమునందు సంస్కృతము తెలుఁగునఁ బ్రయోగార్హ మగుట తెలియవచ్చును. అనుకరణము లేకుండఁగనే సదాదుల (కవ్యయముల) కీసూత్ర మవకాశము గల్పించెడి.

41. *అన్యశాస్త్రాత్తు గ్రాహ్యం స్యాదనుదీరితమ్.

అనుదీరితమ్ తు = ఈ (తెలుఁగు) లక్షణగ్రంథములందుఁ జెప్పఁబడనిలక్షణ మన్న, అన్యశాస్త్రాత్ = ఇతర (సంస్కృత) శబ్దశాస్త్రముల నుండి, గ్రాహ్యమ్ = గ్రహింపఁదగినది, స్యాత్ = అగును.

ఈవ్యాకరణమునందుఁ జెప్పఁబడనిలక్షణ మితరవ్యాకరణముల నుండి తెలియఁదగును. ఆయితరవ్యాకరణము సంస్కృతమునకు సంబంధించినది (యందును ప్రధానముగాఁ పాణినీయము.) యని గ్రహింపఁదగును. ఇతరము లగు తెలుఁగు వ్యాకరణములనుండి గ్రహింపవలయునో 'అనుక్తం సర్వశాస్త్రం తు రావణీయే విలోకయేత్త' ని మొదలుగాఁ జెప్పుట గలదు. సా.త్రి.శ. మొ॥ నితరగ్రంథములం దాయితరశాస్త్రము సంస్కృతీయమె యని వివరింపఁబడుటయు గమనింపవచ్చును.

ఈగ్రంథమునందు (తెలియుటకు) నవసరమై తెలుపఁబడని లక్షణమును సంస్కృతవ్యాకరణములనుండి గ్రహించి యీలక్షణ మును సమగ్రముగాఁ దెలిసికొనవలయును.

ఉదాహరణమునకు నీగ్రంథమున మొదట 'రామాదిప్రాతిపదికం నామ' యని చెప్పఁబడె. రామాదులు ప్రాతిపదిక లనుచోఁ ప్రాతిపదిక మన నేమొ రామాదు లెట్లు ప్రాతిపదికలో యిందుఁ జెప్పఁబడలేదు. 'కృత్తద్ధితసమాసాశ్చ' యనునాద్యలక్షణమునుబట్టి 'రామ' కృదంతప్రాతిపదికముగాఁ దెలియవలె. ఇట్లె. ఐచ్, తిఙ్, మధ్యమ, మొదలుగా నిందుఁ బ్రయుక్త మైనప్రత్యాహారాదు లగు

---

* అనుక్త మన్యస్మాత్- (అస్మాభి ర్య దనుక్తం తత్సర్వ మపి పాణినీయాది వ్యాకరణేభ్యో యథాతథం గ్రాహ్యం స్యాత్.) సా.త్రి.శ.పరి.2, అం.కౌ.సం. 2.
అనుక్తం సంస్కృతవత్- — పాణినీయవ ద్వేదితవ్యమ్. వై.చం.సం.2.

సంజ్ఞలస్వరూపము సంస్కృతవ్యాకరణము నాశ్రయించియే తెలియవలెను.

ఇట్లు సంస్కృతసంప్రదాయములో రచింపఁబడినయీవ్యాకరణములం దాయాసంప్రదాయాదులస్వరూప మిటఁ జెప్పఁబడమి సంస్కృతవ్యాకరణము నాశ్రయించుట యవసర మగుటచే నిట్లు చెప్పుటుచితము.

ఇతి

శ్రీచతుష్షష్టి కలాధుర్యాథర్వణాచార్యవిరచితే

త్రిలిఙ్గశబ్దానుశాసనే

ప్రథమః కాణ్డః

ఇట్టిది

యఱువదినాలుగు కళల నేర్పరి యగు

శ్రీయథర్వణాచార్యునిచే రచింపఁబడిన

త్రిలింగశబ్దానుశాసనమునందుఁ బ్రథమకాండము.

ద్వితీయః కాణ్డః[1]

పరరూపం స్యాత్తు సన్ధి రాన్ధ్రే నిత్య ముతః పరమ్
శేషా ద్వికల్పం స్వేఽచి స్యా న్నిత్యం త ద్ధితే ష్వితామ్.-1

1. *పరరూపం స్యా త్తు సన్ధి రాన్ధ్రే

ఆన్ధ్రే=ఆంధ్రభాషయందు, సన్ధిః తు=సంధి యన్న, పరరూపమ్=పరరూపము, స్యాత్=అగును.

ఆంధ్రభాషయందు మాత్రము సంధి యనఁగాఁ బరరూపము. 'తు' శబ్దము భేదమును దెలుపును. సంధి యనునది సంస్కృతమునుండి గ్రహింపఁబడినసంజ్ఞ. సంధి- వర్ణద్వయజాతే వర్ణవికారభేదే. (వాచ.) సంధి యనుమాటకుఁ గూడిక, చేరిక యని యర్థము. సంహిత (పరస్సన్నికర్ష స్సంహితా- వర్ణానా మతిశయిత స్సన్నిధి స్సంహితా సంజ్ఞ స్స్యాత్- సి.కౌ.37) యందు రెండువర్ణములు గూడుచోఁ గలుగువర్ణవికారములను సంధులుగాఁ జెప్పనగును. సంహితయందు జరుగుకార్యములలో ప్రధాన మయినవి సంధులు. కూడిక, కూడుట యందుఁ గలుగుమార్పు(వర్ణవికారము), సంధి. ఈసంధులు సంస్కృతమునఁ బలువిధము లై యున్నవి. ఇచట సూత్రమున "తు"శబ్దముచే సంస్కృతమునకు భిన్నముగాఁ దెలుఁగున సంధి యనఁగాఁ బరరూపము మాత్రమే యని యర్థ మగును.

---

1. సన్ధిః-అని ఆం.సా.ప.ప్రతి. సంధి కాండః

* సన్ధిః పరరూపమ్- సా.త్రి.శ.సన్ధి.1., పరరూపం సన్ధిః- ఆం.కౌ.సన్ధి.1.
పూర్వస్య పరరూపత్వ మ త్రైవ నియతం భవేత్.(వి.వి.)

సన్ధిః

సంస్కృతమున గుణము, వృద్ధి మొదలగు నాదేశాదులు సంధిలోఁ గల్గుచున్నవి. తెలుఁగున మాత్రము "సంధి" యనఁ బరరూపమె. "తు"శబ్ద మవధారణార్థకముగా గ్రహించి (తెలుఁగున) పరరూపము మాత్రమె సంధి యని చెప్పఁదగును. "పూర్వస్య పరరూపత్వ మత్రైవ నియత" మ్మని వి.వి.లో "ఏవ; నియత" మ్మని చెప్పఁబడుట గమనింపఁదగును. కాఁగాఁ దెలుఁగున సంధియందుఁ బరరూపము మాత్రమె యగు ననియు గుణవృద్ధ్యాదు లగు నితర సంస్కృతసంధివికారములు తెలుఁగున లే వనియు స్పష్టము. (పూర్వరూపాదులు విశేషవిధులు. కాఁగా ప్రకృతకార్యాదు లీ"సంధి"చే గ్రహింపఁబడవు.)

ఈపరరూపమునుగూర్చి యిటఁ జెప్పఁబడలేదు. కాన దీని స్వరూపమును సంస్కృతమునుండియె తెలియవలె. (1 కాం.41.) సంస్కృతమున "ఏకః పూర్వపరయోః" అనునధికారమునఁ జెప్పఁబడుటచేఁ బరరూప మగు ననఁగా నది పూర్వపరములకు నేకాదేశ మగును. పూర్వశబ్దము తుదివర్ణము యొక్కయుఁ, బరశబ్దము మొదటి వర్ణముయొక్కయు, రెండింటిస్థానమునను బరవర్ణ మొక్కటే యాదేశముగా వచ్చును.

పరస్య రూప మివ రూపం యస్య యనువిగ్రహముచొప్పునఁ బరరూప మనఁగా బరముగా నున్నవర్ణమువంటివర్ణ మని యర్థము. పాణినీయమునం దచ్చు పర మైనసందర్భముల మాత్రమె పరరూపము చెప్పుట గానవచ్చు. (హల్విషయమునఁ బరసవర్ణము, పూర్వసవర్ణ మనురీతిని గలదు.) కానఁ దదనుగుణముగా నిట నథర్వణుఁడు ప్రస్తావించిన"పరరూపము" నచ్చు పర మగునపుడె యని గ్రహింపవచ్చు.

తెలుఁగునఁ బూర్వమున స్వరమును నిర్దేశించి దానికి సంధిని

విధించుట జరుగు. మనస్+ఈషా=మనీషా, పటత్+ఇతి=పటితి యను నంటికొలఁదిస్థలములఁ దప్ప సంస్కృతమునఁ బూర్వవర్ణము నచ్చె.

కాఁగా మొత్తముపై నీలక్షణము ననుసరించి పరరూప మనఁగా- (సంస్కృతానుసారముగను) బూర్వపరస్వరంబులకుఁ బర స్వరం బేకాదేశం బగుట-సంధి యని ఫలించుచున్నది.

ఉదాహరణమునకు రాముఁడు+అనఘుఁ డని యుండఁగా బూర్వస్వర మగు"ఉ"త్తునకును, బరస్వర మగు (అనఘుఁ డనుచోటి యాది) 'అ' కారమునకును, రెండింటిస్థానమునను బరస్వరము('అ') వంటి దగు"అ"త్వ మొక్కటి యాదేశ మై "రాముఁ డనఘు" డని యగును.

2. *నిత్య ముతః పరమ్.

ఉతః=హ్రస్వ మయిన"ఉ"కారమునకు (అచి=అచ్చు పరమగు చుండఁగా) పరమ్+పరరూపము, నిత్యమ్=నిత్యముగా నగును.

"శేషా ద్వికల్పం స్వేఽచి స్యా" త్తనుతరువాతిసూత్రము నుండి "యచి" యనుదళము నిం దపకర్షించుకొనవచ్చును. కాని యట్లు చేయకయుఁ "బరరూపం స్యా త్తు సన్ధి రాన్ధ్రే" యనుపూర్వసంధి లక్షణమునుబట్టియు నచ్చు పర మగునపు డనునర్థము సిద్ధింపఁగలదు. సా.త్రి.శ.నుబట్టి యిచ్చటనే 'నిత్య ముత స్స్వరే' యని చెప్పెనా? అట్లు చెప్పిన బాగుండెడి దనిపించు. వ్రాఁతప్రతులలో "పరమ్" అనియె యున్నది. పర మనఁగాఁ బరరూప మని (పూర్వలక్షణమును బట్టియు) యర్థ మగును. అనఁగా సంధి.

"ఉత్" అనుచో "ఉ"వర్ణముపై "త"కారము చేర్పఁబడినది.

---

* నిత్య ముకో ఽచి- సా.త్రి.శ.సన్ధి.2, అం.కౌ.సన్ధి.2.
సన్ధి ర్నాచో ఽచ్యనుతః- చిం.2.1., ఉతో ఽతద్ధర్మే వై.చం.సన్ధి.15

'తపర స్తత్కాలస్య' యనునాద్యపరిభాషచే నిది హ్రస్వ మగు 'ఉ' కారమును మాత్రమే తెలుపును.

హ్రస్వ మగు ఉకారమున కచ్చు పర మగునపుడు పరరూప మనఁగా సంధి నిత్యముగా వచ్చును.

రాముఁడు + అనఘుఁడు - రాముఁ డనఘుఁడు

కృష్ణుఁడు + ఔను - కృష్ణుఁ డౌను మొ॥

"నిత్య" మ్మనుటచే హ్రస్వోకారమునకుఁ బరరూపము గాకుండుట కవకాశము లేదు. "రాముఁడు యనఘుఁ" డనుతీరుగా (ప్రాణానాం యశ్చ-3.32) నుండదు.

"ఉతః" అనుచోటితపరకణముచే దీర్ఘ(ప్లుత)స్వరము(ఊ) నకుఁ బరరూపము (సంధి) లేదు. ఎట్లూ యనె.

"పరమ్" అనఁగాఁ బరరూప మచ్చు పర మగునపుడే. కాన హల్లు పర మగుచోఁ గల్గదు. రాముఁడు కరుణామయుఁడు. ఆద్య సంప్రదాయము (ఋతి సవర్ణే ఋ వా, ఌతి సవర్ణే ఌ వా- 3340, 3341. వా.) ననుసరించి ఋఌలు రలతుల్యము లగుట నవి పర మయి నపుడు పరరూపము గలుగదు. అతఁడు ఋషి, మొ॥

3. *శేషా ద్వికల్పం స్వేఽచి స్యాత్.

(ఉతః=హ్రస్వోకారముకంటె), శేషాత్=మిగిలినదానికంటె స్వే అచి=తన(అదే)యచ్చు పర మగుచుండఁగా, పరమ్ = పరరూపము, వికల్పమ్=వైకల్పికముగా, స్యాత్=అగును.

"శేష" మనఁగా (జెప్పఁగా) మిగిలినది. "నిత్య ముతః పర" మ్మనుపూర్వసూత్రమున "ఉతః" అని యుత్తు చెప్పఁబడినది. కావున నిచట శేషశబ్ద ముద్భిన్నమును దెలుపు. ఇంకను నాసూత్రమునందలి

---

* శేషాత్స్వే ఽచి విభాషా. సా.త్రి.శ.సన్ధి.3.

"ఉతః" అనుషష్ఠ్యంత మగుపదము నిం దనువర్తింపఁజేసికొని, పంచమిగాఁ బరిణమింపఁజేసికొని "ఉతః శేషాత్" త్తని యర్థము చేయనవు. ఉద్భిన్న మిది స్వర మె గ్రహింపఁబడు. "పర" మ్మనునదియుఁ బూర్వ సూత్రమునుండి యిం దనువర్తించు.

హ్రస్వ మగు "ఉ"కారముకంటె మిగిలినయచ్చుకంటె నదే యచ్చు పరముగా నున్నపుడు పరరూప మనఁగా సంధి (1.సూ.) వికల్పముగా వచ్చును.

వదినె+ఎక్కడ=వది నెక్కడ; గిన్నె+ఏది=గి న్నేది; మొ॥ అత్వేత్వములకు వే ఱయినయచ్చు పర మైనను బరరూపము గల్గుటనుబట్టి వానికి సంధి(పరరూపము) పైని బ్రత్యేకముగాఁ జెప్పఁబడుచున్నది.

"వది నెక్కడ," యనురీతిగా నదే యచ్చుపర మైనపుడు సంధి యగుట లోకవ్యవహారమునఁ బ్రసిద్ధము, ఒకారాంతాదులు నట్లె దీర్ఘములు వాని కదే యచ్చు పర మగుట యనుస్థితినిగూర్చి పరిశీలింపవలె.

"వికల్ప" మ్మనుటచేఁ బరరూపము రాకుండుటకు నవకాశము గలదు. ఆపక్షమున "ప్రాణానాం యశ్చ" (33.సూ.) యను సూత్రముచే యకారము చేరి "వదినె యెక్కడ, గిన్నె యేది" యను తీరుగా రూపము లగును.

"స్వేఽచి" యనుటచే నితరస్వరము పర మైనఁ బరరూపము రాదు. వదినె+అది- వదినె యది, గిన్నె యున్నది. మొ॥

పూర్వోత్తరసందర్భమునుబట్టి యీసూత్రమున కర్థ మిట్లు చెప్పవలసియుండఁగా నిట్టి ("శేషాత్స్వేఽచి విభాషా"యను) లక్షణమున "శేషా"త్తను దానికి సా.త్రి.శ.లో "తత్సమతద్భవశేషా

దికారా" త్తని యర్థము చేయఁబడె. "శేష"మనఁగఁ దత్సమతద్భవ శేష మనుట విశేషమె. "దేశ్యం త్వశేషత" యని చెప్పఁబడిన దేశ్యమె శేషమా ? దేశ్యమునకు "శేష" మనునది సంజ్ఞ గాదు. "వ్యాఖ్యానతో విశేషప్రతిపత్తిః" (తత్సమ)తద్భవేకారమునకు సంధి లే దనుట పరిశీలింపవలె.

ఇంకను శేషశబ్దముచే ఇకారమునె సా.త్రి.శ. వివరించె. "తద్ధితేష్వన్యయేతో నిత్య" మ్మనునాతరువాతి రెండవసూత్రమునుండి "ఇతః" అనునది తెచ్చుకొని పంచమిగా మార్చి యన్వయింప వీలు గల్గవచ్చును. ఇట నాయవకాశము మృగ్యము. "నిత్యం తత్తద్ధితే ష్వితా" మ్మనుతరువాతిసూత్రమునుండి "ఇతామ్" అనునది తెచ్చిన "శేషాత్ ఇతా" మ్మనువానికి విభక్తితోపాటు వచనభేదమును గలదు.

ఇంక నిట్టియుపస్కరప్రసంగము లేకుండ శేషశబ్దమునకుఁ "దత్సమతద్భవశేషా" త్తనుదానివలె "ఇకారా" త్తనునదియు విశేషముగాఁ జెప్పినయర్థమె యనవచ్చును. కాని "శేష"శబ్దమునకుఁ దత్సమతద్భవశేష మనునర్థమును జెప్పుటకైనఁ గొంత వీలు గలదేమొ కాని "యికార" మనుట కెట్లు?

అథర్వణునియభిప్రాయ మేమొ. విచార్యము.

సా.త్రి.శ. ననుసరించిన 'ఇం తిది, ఇంతి యిది' యనురీతివి (ఇట్లె, ఇంతి+ఈవల -ఇం తీవల మొ॥) దీనికి లక్ష్యము లగు. శౌరి యిచ్చు, జోగి యిక్కడ ననురీతివి ప్రత్యుదాహరణములు. "శౌరిచ్చు" మొ॥ ప్రయోగము లాధునికములు గలవు.

4. *నిత్యం తత్తద్ధితే ష్వితామ్.

తద్ధితేషు= తద్ధితప్రత్యయ(అంత)ములయందలి, ఇతామ్ = హ్రస్వ మయిన"ఇ"కారమునకు, అచి= అచ్చు పర మగుచుండఁగా, తత్ =పూర్వోక్త మగుపరరూపము, నిత్యమ్=నిత్యముగా నగును.

"శేషా ద్వికల్పం స్వేఽచి స్యా" త్తనుపూర్వసూత్రమునుండి "అచి" యనుదాని నిం దనువర్తింపఁ జేయనవు. అట్లు చేయకున్నను నాయర్థమునకు బాధ లేదు గాని "స్వేఽచి" యనుపూర్వప్రసంగ మునుబట్టి యదే యచ్చు పర మగునపు డని చెప్పవలసివచ్చు నని పించెడి. ఇతరస్వరము పర మైనను సంధి సమ్మతమె. సా.త్రి.శ.లోను "అమ్మ ణ్ణొక్కటె" యనురీతి నుదాహరించుట గమనింపవచ్చును. తద్ధితప్రత్యయ(అంత)ములయందలి హ్రస్వేకారమున కచ్చు పర మగు నపుడు పరరూపము నిత్యముగా వచ్చును.

కల్లరి+ఇతఁడు. ఇచటఁ "గల్ల"శబ్దముపై మతుబర్థమునం 'దరి' యనుతద్ధితప్రత్యయము వచ్చి (కల్ల+అరి) కల్లరి యని కాఁగా నిచటఁ దద్ధితప్రత్యయమునందలియిత్తున కచ్చు ('ఇ'తఁడు) పర మగు చుండఁగా ప్రస్తుతలక్షణముచే నిత్యముగాఁ బరరూప మయి "కల్ల రితఁడు'.

ఇట్లే అమ్మణ్ణి (అణ్ణి-తద్ధితము)+ఒక్కటె- అమ్మ ణ్ణొక్కటె; మొదలగునవి.

"నిత్య" మ్మనుటచేఁ బరరూపము (సంధి) రాకుంట కవకా శము లేదు. కానఁ "గల్లరి యితఁడు అమ్మణ్ణి యొక్కటె" యనురీతి వీలక్షణమునకు విరుద్ధము లై గ్రామ్యము లగును. ఇది చింత్యము.

---

* తద్ధితేఽజవ్యయేతో నిత్యమ్- సా.త్రి.శ.సంధి 5.

తద్ధితప్రత్యయేకారమునకు సంధి నిత్యమనుట వింతగఁ దోఁచును.
తద్ధితప్రత్యయములనిరూపణమె యిందు విలక్షణము. అట సంధి లక్ష్యములు విచారించి నిరూపింపఁదగును.

తిఙవ్యయేతాం సర్వేషాం వాఽత స్సఙ్కీర్ణశబ్దతః
ద్రుతప్రకృతిసఙ్కీర్ణా ద్బహులం సన్ధిలక్షణమ్ —2

5. *తిఙవ్యయేతాం సర్వేషామ్.

సర్వేషామ్= ఎల్లలాక్షణికులమతమునను, తిఙ్, అవ్యయ, ఇతామ్=తిఙంతములయొక్కయు, నవ్యయములయొక్కయు, హ్రస్వమగు'ఇ'కారములకు, అచి=అచ్చు పర మగుచుండఁగా, పరమ్ = పరరూపము, నిత్యమ్=నిత్యముగా నగును.

"నిత్య ముతః పర" మ్మనుప్రపూర్వసూత్రమునుండి "పర" మ్మనుదళమును, "శేషా ద్వికల్పం స్వేఽచి స్యా" త్తనుసూత్రము నుండి "అచి" యనునదియును, "నిత్యం తత్తద్ధితే ష్వితా" మ్మను సూత్రమునుండి "నిత్య" మ్మనునదియు నీలక్షణమున నను వర్తించును.

"తిఙ్" అనుసంస్కృత(పాణినీయ)ప్రత్యాహారముచేఁ గ్రియావిభక్తులు బోధింపఁబడు. క్రియావిభక్తులంతమందుఁ గలవి క్రియాపదములు. క్రియాపదములయొక్కయు, నవ్యయములయొక్కయు హ్రస్వేకారమున కచ్చు పర మగునపుడు లాక్షణికు లెల్లరమతము నను బరరూప మనఁగా సంధి నిత్యముగా వచ్చును.

---

* తద్ధితతిఙవ్యయేతో నిత్యమ్. సా.త్రి.శ.సన్ధి.5., నిత్య మనుత్తమపురుషక్రియా స్వితః. చిం.2.4., అనుత్తమేతో నిత్యమ్. అం.కౌ.సన్ధి.6., నిత్యం తిఙ్మధ్యవ్య. వై.చం సన్ధి.12.

“తిఙ్” అని సామాన్యముగాఁ జెప్పుటచేఁ గ్రియాపదము లెల్ల (బాల.సంధి.5) గ్రహింపఁబడిన నం దిదంతము లగునవి భూతతద్ధర్మా(ద్య)ర్థములందు మాత్రమె సంభవించును. అందు నుత్తమపురుషైకవచనాంతములు “ద్వితీయాద్యుత్తమాః” (1.37) అనుసూ.చే సంకీర్ణములు. భూతతద్ధర్మా(ద్య)ర్థకప్రథమపురుషైకవచనాంతములు ‘పరే నాన్త్యాః’ (1-38) అనుసూత్రముచే ద్రు.ప్ర.లు. ద్రు.ప్ర.సంకీర్ణముల సంధి పైని జెప్పఁబడుచున్నది. ఇంక మిగిలినవి భూతార్థకప్రథమ (బహువచన)మధ్యమక్రియలు, నుత్తమపురుషబహువచనక్రియలు. వీనియన్నింట నిత్తునకుఁ బరరూపము నిత్యము. సా.త్రి.శ., వై.చం. లిట్లు పేర్కొన్నవి.

చిం. “నిత్య మనుత్తమపురుషక్రియా స్వితి” యని యుత్తమపురుషక్రియకు మాత్ర మనిత్య మనెను కాని యప్పకవి-

పుడమి సూత్రోక్త ముత్తమపురుష మనుచుఁ
దత్పురుష మెల్లఁ గొనరాదు తద్బహూక్తి
మున్ను తిఙ్మధ్యములతోడ నెన్నకతన
నిత్యముగఁ బ్రాణసంధి దానికి ఘటిల్లు .(అప్ప.5.62)

(వింటి మీవార్త) వనె. ‘నిత్యం తిఙ్మధ్యస్య’ యనువై.చం. లక్షణము నిది స్మరింపఁజేయు. ఈయప్పకవి వివరణముచే నీచిం.లక్షణమును బ్రస్తుతసూత్రాభిప్రాయమునె చెప్పు. కాని చిం.కర్త యట్లు తలఁచియుండఁ డనిపించు. నృసింహకవి “వోత్తమస్య” యని చెప్పినట నుత్తమైకవచనములె లక్ష్యములఁ గానవచ్చును. పరిశీలింపఁదగు.

మొత్తముపైఁ గ్రియాపదేకారసంధివిషయమున నీలక్షణము లెల్ల నించుమించొకయభిప్రాయముతో నున్నట్లు తోఁచెడి. (చిం. వ్యాఖ్య లితరములు భిన్నముగాఁ జెప్పుట గమనింపనగు.) ఉత్తమపురుషయందు వికల్ప మని, పిదపఁ బ్రథమపురుషయందును వికల్ప

మని లాక్షణికులు లక్ష్యానుగుణముగఁ జెప్పిరి. ఏ మైన నీలక్షణముప్రకారము (కళ లగు) క్రియాపదముల నెల్ల నిత్తునకు సంధి నిత్యమె.

వచ్చిరి+ఎందు=వచ్చి రెందు,

వచ్చితిమి+అందురు=వచ్చితి మందురు.

అవ్యయములందలియిత్తునకును నిట్లే పరరూపము నిత్యము. మఱి+ఏమి- మ ఱేమి. ఏమంటిమి, మంచి దెక్కడ, ననుచో ఏమి, మంచిది యనున వవ్యయములుగా సా.త్రి.శ. చూపె. (4.కాం.59)

వీనిలో మధ్యమక్రియలందుఁ దప్ప నితరత్ర సంధి వికల్పము గానె ప్రయోగములఁ గానవు. అవ్యయముల నన్నింట సంధి గల దనుటయుఁ జింత్యమె.

ఇట "సర్వేషా" మ్మనుట ఛందోబద్ధ మగుటకుఁ గావచ్చును. ఇ ట్లనకున్నను "నిత్యం తత్తద్ధితే ష్వితా" మ్మనునది సర్వసమ్మతము గా దని యట సంధ్యభావమున కిచ్చటి "సర్వేషా" మ్మనుదళ మవకాశము గల్పింపఁగలదా ?

6. *వా౽తః

అతః=హ్రస్వ మయిన 'అ'కారమునకు, అచి=అచ్చు పర మగుచుండఁగా, పరమ్=పరరూపము, వా=వికల్పముగా నగును.

2.సూ.నుండి "పరమ్", 4సూ.నుండి "అచి" యనుపదము లిం దనువర్తించును. "అత్" అనుచోఁ దపరకరణమువలన హ్రస్వ మగు "అ"కారముమాత్రమె తెలుపఁబడును.

---

* వా౽తః- సా.త్రి.శ.సన్ధి.6., అం.కౌ.సన్ధి.3., చిం.2.3

హ్రస్వ మగు 'అ' కారమున కచ్చు పర మగునపుడు పరరూప మనఁగా సంధి వికల్పము.

"వింత+అయ్యె" నని యుండఁగాఁ బ్రస్తుతసూత్రముచేఁ బర రూప మయిన- 'వింతయ్యె'. 'వా' యనుటచే వికల్పము గావునఁ బరరూపము రానిపక్షమున 'ప్రాణానాం యశ్చ' (3-32) యనుసూ.చే యకారము చేరి 'వింత యయ్యె.'

ఇట్టిసూత్రమును వివరించుచో సా.త్రి.శ.లో "అతత్సతజ్ఞ స్యాస్త్రీపశువాచకస్య కేవలవికృతిసంభవస్యాకార స్యాచి పరే సన్ధి ర్వా స్యా" త్తని చెప్పఁబడె. ఇంతటియర్థ మెట్లు సిద్ధించును? ఉచి తమా? (చూ.సా.త్రి.శ.) నృసింహకవియె ఆం.కౌ.లో నట్టియర్థము చెప్పకపోఁగా గం గనునది, గంగ యనునది, (కాం తది, కాంత యది?) యనుతీరుగాఁ దత్సమాసులసంధి నుదాహరించుటయు గమనింప వచ్చును. ఏ మైన నచ్చ తెనుఁగు(దేశ్యము)నందే యీసంధి యని నిశ్చయించుట కాధారము లక్షణమున స్పష్టముగా లేదు. కత+ఎంత- కెంత, చిలు కెక్కడ మొ॥

ఏ మైన స్త్రీవాచకతత్సమాకారములకుఁ బ్రాచీనప్రయోగము లలో సంధి లేమి (బాల.సంధి.3) నీవ్యాకర్తలు ప్రస్తావింపకుండుటలో వింత లే దేమొ. కానిచో నీసూత్రమునందలి "వా" శబ్దమున కాయర్థ మును వ్యవస్థ చేసికొనవచ్చును. అట్లు లక్షణకర్త యుద్దేశించె నని మాత్రము దృఢముగాఁ జెప్పఁజాలము.

7. *సఙ్కీర్ణశబ్దతః

సఙ్కీర్ణశబ్దతః=సంకీర్ణము లగుశబ్దములకంటె, అచి=అచ్చు పర మగునపుడు, పరమ్=పరరూపము, వా=వికల్పముగా నగును.

---

*విభాషా సఙ్కీర్ణాత్-సా.త్రి.శ.సన్ధి.14.

పరమ్(2.సూ.), అచి(3.సూ.) వా(6.సూ.) యనునవి పూర్వము నుండి యిం దనువర్తించును. "ద్వితీయా మ్యుత్తమా శ్చాపి" (1-37) యనుసూ.చే ద్వితీయాద్యంతములు, ఉత్తమపురుషైకవచనములు, శత్రర్థకములు, తుమర్థక(అంగప్రత్యయాంతములు,) వ్యతిరేకక్త్వార్థకములు, మొ॥ సంకీర్ణములు. వీని కచ్చు పరమగా నున్నపుడు పరరూపము వికల్పముగా వచ్చును. "ద్రుతప్రకృతిసంకీర్ణా" త్తనుతర్వాతి లక్షణమునుబట్టి యిచట సంకీర్ణములు ద్రుతాంతములు గానివి (కళా సంకీర్ణములు) మాత్రమే గ్రహింపవలె నని తోఁచెడిని. (నిన్నున్) నిన్ను, (వినకన్) వినక. మొ॥

చివర ద్రుతము లేని(కళాసంకీర్ణము) 'వినక' యనువ్యతిరేక క్త్వార్థమున కచ్చు పర మగుచో (వినక+ఏమి). ప్రస్తుతలక్షణముచేఁ బరరూప మైన "విన కేమి." 'వా' యనుటచేఁ బరరూపము కానిచో ("ప్రాణానాం యశ్చ"సంధి.33) వినక యేమి.

సా.త్రిశ.లో నీసందర్భమున సంధి కానిచో "వినక నేమి" యను తీరుగా ద్రుతముతోఁ జూపుట గా నవచ్చును. వ్యతిరేకక్త్వార్థకముపై సంధ్యభావమున యకారము ప్రసిద్ధమె. కాని యితరస్థలముల నెట్లు ? "నాచేత యేమి, హరికి యిచ్చె, వచ్చితి యనెను, చూచుచు యుండె, కలుగంగ యీక", యనుమొద లగురీతి నుండ దని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. వై.చం.లో రామునికి యభివాదన (సంధి.10) మను రూపము చూపఁబడె. చింత్యము. అప్పకవిప్రభృతులును సంధ్యభావదశను (అప్ప.5.55.) ద్రుతముతోన చూపిరి.

సంకీర్ణము కళవలె ద్రుతరహిత మైనదశలోఁ బరరూపము నిత్యముగా వచ్చుటయు, ద్రు.ప్ర.వలె ద్రుతాంత మైనపుడు పరరూపమసలు రాకుండుటయుఁ జెప్పవలసినది.

ఇంకను "నాచే తేమి" యనురీతిగా నాద్యుయెడల సంధి యైన రూపములును గావ్యములందు మృగ్యములే. నాచే తేమి, నాచేత యేమి, యనురీతివాని నీసూత్రము సాధించు ననక తప్పదు. జన వ్యవహారమునందునుండి యీలక్షణము పేర్కొనఁబడియుండవచ్చు.

నిన్న+ఎత్తెఁగె ననుచో నిన్న యెత్తెఁగె నని యుండునా? పక్ష మున "నిత్య ముత్తః పర" మ్మని సంధియై తిరిగి ని న్నెత్తెఁగె నని యగునా.

అస లీలక్షణ మవసరమా? ద్రుతాంతములు గానపుడు సంకీర్ణ ములకుఁ బూర్వలక్షణముచే సంధియు, ద్రుతాంత మైనపుడు "ద్రుతినాం చ" యనువక్ష్యమాణ9సూ.చే సంధ్యభావమును సిద్ధించు. "సంకీర్ణ"కల్పన మేల?

సంకీర్ణతకు హలవసానపరకతలోఁ బ్రయోజనము లేదు. నస్య స్యా ద్వా-(25.సూ.) అని సరళస్థిరములతోపాటు పరుషపరకత యందు నిట ద్రుతలోపము విహితము.

అవసానద్రుతలోపము నిల్లె కాఁగా ద్వితీయాద్యంతాదు (సంకీర్ణము)లను ద్రు.ప్ర.లలోఁ జేర్చినను నొకపక్షమున ద్రుతము (ఉండుట) లేకుండుట యనుస్థితి సాధ్యమె.

ఇఁక సంకీర్ణతకుఁ బ్రయోజన మచ్ఛరకతయందె. దానికి ఫలము సంధియె. ("ద్రుతినాం చ" యని ద్రు.ప్ర.లకు సంధి నిషే ధింపఁబడెఁ గదా.) కాఁగా సంకీర్ణములుగాఁ జెప్పినవానిని గూడ ద్రు.ప్ర. లుగనె చెప్పి యథాప్రయోగముగ వీనికి వైకల్పికసంధిని జెప్పిన బా గుండెడిది. నృసింహకవియు ఆం.కౌ.లో నట్లే చేయుటయు, చిం.ప్రభృతులు సంకీర్ణములను బేర్కొనకుంటయు నుచితము.

8. ద్రుతప్రకృతిసఙ్కీర్ణా ద్బహులం సన్ధిలక్షణమ్.

ద్రుతప్రకృతిసఙ్కీర్ణాత్ = ద్రుతప్రకృతు లగుసంకీర్ణశబ్దముల కంటె, (అచి=అచ్చు పర మగుచుండఁగా,) సన్ధిలక్షణమ్=సంధిగుఱుతగుపరరూపము, బహులమ్=బహుళముగా నగును.

'ద్రుతప్రకృతిసంకీర్ణము' లనునది కర్మధారయము. ద్రు.ప్ర. లైనసంకీర్ణములు ద్రు.ప్ర. సంకీర్ణములు. సంకీర్ణము లగుశబ్దములు వికల్పముగా ద్రుతాంతము లగును. ద్రుతాంత మగు (ఇది ద్రు.ప్ర. లక్షణము గాన) సంకీర్ణము ద్రు.ప్ర.సంకీర్ణ మని లక్షణకర్త యుద్దేశము గానోపును. అట్టియెడల ద్రుతాంతము గానపు డది కళా లక్షణము గానఁ గళాద్రు.ప్ర. యగు ననవలె. సంకీర్ణత యిదియె. 'ఏకత్ర మిలితయోః పరస్పరవిజాతీయయోః' శబ్దస్తో.

ద్రుతాంత మగుసంకీర్ణశబ్దముల కచ్చు పర మగునపుడు పర రూపము బహుళముగా నగును. "సఙ్కీర్ణశబ్దత" యనుపూర్వ సూ.చే. సంకీర్ణములకుఁ బరరూపము సామాన్యముగా వికల్పముగాఁ బ్రాప్తించుచుండఁగా నందు ద్రుతాంతస్థితిలోనిసంకీర్ణశబ్దముల కీసూత్రము సంధిని బహుళము చేయుచున్నది. దీనివలనఁ బూర్వ సూత్రముచే నగువైకల్పికరూపము ద్రుతాంతము గానిస్థితిలోని(కళా) సంకీర్ణశబ్దమునకుఁ బరిమిత మగు.

'నన్నున్' అనునది ద్రు.ప్ర.సంకీర్ణము. 'నన్నున్+ఏలుము' అనుచో నీసూత్రముచేఁ బరరూప మైన నన్నేలుము. పరరూపము గానిపక్షమున 'నన్ను నేలుము'. పరరూప మగుచోఁ బూర్వపరస్వర ములకు నడుమ నన్నద్రుతముతోఁ గూడ నగును. ఇట్లు వినకన్ + ఏమి - విన కేమి. వినక నేమి, మొ॥.

ఈలక్షణము చేయుటలో నథర్వణునాంతర్యము చింత్యము.

ఇట సాధింపఁబడు- "న న్నేలుము, విన కేమి" యనురీతిని ద్రుతప్రకృతిసంకీర్ణమునుండి సంధి యైనరూపములు 'సఙ్కీర్ణశబ్దత' యను పూర్వసూత్రముచేఁ గళాసంకీర్ణమునుండి సాధింపఁబడుచు నేయున్నవి. భేదము- 'నాచేత యేమి' యనురీతి వాసూత్రమునకును, 'నాచేత నేమి' యనురీతి యీసూత్రమునకును ఫలము లగునవలె. అయిన 'నన్ను యేలు 'మని యుండునా?' నాచేత యేమి' యనురీతివాని సా.త్రి.శ. కూడఁ జూపలేదు. ప్రస్తుతసూత్రము చెప్పుకున్న 'నాచేత నేమి'యను రీతిని గూడఁ బూర్వలక్షణముచే సిద్ధింపఁగలవు. అది కళాద్రుతప్రకృతికోభయసంకీర్ణములకు సంధిని జెప్పెఁ గదా. "విభాషా సఙ్కీర్ణా" త్తని చెప్పినసా.త్రి.శ.లోఁ బ్రస్తుతలక్షణమువంటిది లేకుండుట గమనింపఁదగును.

ఇంక నీలక్షణమున "ద్రుతప్రకృతిసఙ్కీర్ణా" త్తనునది (సమాహార?) ద్వంద్వమై, ద్రు.ప్ర.లకును, సంకీర్ణములకును సంధి బహుళ మని చెప్పె ననియు, సంకీర్ణములను గళాసంకీర్ణములు, ద్రుతప్రకృతి సంకీర్ణము లని పేర్కొనుట తన్మతము గా దనియుఁ జెప్పుటకు వలను పడదు. "సఙ్కీర్ణశబ్దత" యనుపూర్వలక్షణముచే సంకీర్ణములకు సంధి వికల్ప మని యిట బహుళ మనుట యెట్లు? అట్లే "ద్రుతినాం చ" యని పైని ద్రు.ప్ర.లకు సంధి లే దని చెప్పుచున్నాఁడు. ఇట బహుళ మనుట యెట్లు ?

ప్రస్తుతలక్షణముచే ద్రుతమునకుఁ బరరూపము ద్రుతలోపము వంటి దుద్దేశించెనా? ఇట్లు సూత్రించుటలో లక్షణకర్తయభిప్రాయ మే మై యుండునో యింకను బాగుగా బరిశీలింపఁదగును.

సంబోధనైకాఙ్భృదత్తదీర్ఘైచాం ద్రుతినాం చ న

ఉకారలోపో నామాన్తే ప్రాయ స్స్యాత్ ద్రలయో ర్హలి —౩

9. [1]సంబోధ[2]నైకా[3]చ్యృదన్త[4]దీ[5]ర్ఘైచాం [6]ద్రుతినాం చ న.

సంబోధన - ఏచామ్; సంబోధన=సంబోధనార్థకము లగుశబ్దములకును, ఏకాచ్ = ఒకే యచ్చు గల (ఏకాక్షర) శబ్దములకును, ఋదన్త = ఋకారాంతము లగుశబ్దములకును, దీర్ఘ=దీర్ఘ(స్వర)ములకును, ఏచామ్ = ఏ,ఓ,ఐ ఔ యనువర్ణములకును, ద్రుతినామ్ = ద్రుతము (చివరఁ) గలిగినశబ్దములకును, అచి = అచ్చు పర మగుచుండఁగా, సన్ధిలక్షణమ్=పరరూపము, న=లేదు.

2. సూ.నుండి క్రమముగా 'అచి' యనుపదమును, బూర్వసూత్రమునుండి "సన్ధిలక్షణ"మ్మనునదియు నీసూత్రములోని కను వర్తించు.వాఽత యను మొదలైనసూ.లచేఁ బ్రాప్తించుసంధి నీలక్షణమాయైయెడల నిషేధించుచున్నది.

ఇందుఁ జేర్కొనఁబడినయంశములను గ్రమముగా నిట్లు గుర్తింపవచ్చును.

(1) సంబోధనార్థకము లగుశబ్దములతుదియచ్చున కచ్చు పర మగునపుడు పరరూపము రాదు.

"చెలువుఁడ+ఏమి" యని యుండఁగా "వాఽత" యనుసూ.చే సంధి ప్రాప్తించుచుండఁగా నిట "చెలువుఁడ" యనున్నది సంబోధనార్థమున నున్నది గావునఁ బ్రస్తుతలక్షణముచే సంధి నిషేధింపఁబడి "ప్రాణానాం యశ్చ" (2.33) యనుసూ.చే యకారము చేరి "చెలువుఁడ యిందము, తంత్రిడి=యాలింపవే" మొ॥. "విష్ణూ యిచట నుండుము" ఇట సంధి ప్రాప్తింపకున్నను "పర్జన్యవల్లక్షణప్రవృత్తి" యని నిషేధము వర్తిల్లును.

---

[1]. సంబుద్ధిప్లుతాభ్యాం చ -9; [2]. నైకాచః-7; [3]. న ఋతః- 15, [4]. దేశ్య-10; [5]. ఫిచో ఽచి-8. [6]. ఋత్సంశ్లేషో నాచి ద్రుతస్య ? 13, పా.త్రి.శ.వృత్తి.

(2) ఒకే యచ్చు కలిగిన వనంగా నేకాచ్కరశబ్దముల కచ్చు పర మగునపుడు పరరూపము గలుగదు.

"తమ్ముండ+అధికుండు" ఇచట "వాఽత" యనుసూ.చేం బరరూపము ప్రాప్తించుచున్నది. కాని (తమ్ముండు+)'అ' అనునది యేవార్థక మగునవ్యయ మేకాచ్కశబ్దము. కావునం బ్రస్తుతసూత్రముచే సంధి నిషేధింపంబడి యకారముతో "తమ్ముండ యధికుం" డని యగు.

తెలుంగున నేకాచ్చు లగుశబ్దము లల్పములె. సా.త్రి.శ. యిట్టి లక్షణమున కుదాహరించిన "స్త్రీ యిది. శ్రీయెక్కడ" ననురీతి నిదే సూత్రమునం దనువాతి "దీర్ఘ"శబ్దమునకు లక్ష్యములు గాంగలవు. మఱి యర్థర్వణుం డేని యుద్దేశించెనో.

(3) ఋకారాంతము లగుశబ్దముల కచ్చు పర మగుచో సంధి లేదు. అచ్చ తెలుంగున ఋకారమె లేదు (1.6). కాన ఋదంతములు సంస్కృతమునుండి రావలె. అవి యకారాంతము లై తెలుంగున నిలుచును. కాన ఋకారమున కనంగాం దత్స్థానమున నయినఅకారమునకు సంధి లే దని గ్రహింపవలె. సా.త్రి.శ. ఇట్లే "ఋదన్త స్యాకార స్యాచి పరే సన్ధిర్న స్యాత్; ధాత యెక్కడ, విధాత యెక్కడ" (సన్ధి. 15) నని పేర్కొనె.

"ధాత+ఎక్కడ" ననుచో "వాఽత" యనుసూ.చే సంధి ప్రాప్తించుండంగా నిది ఋదంతశబ్దము గావున దీనియత్వమునకుం బ్రస్తుతసూత్రముచే సంధి నిషేధింపంబడి (2.33) యకారము చేరంగా "ధాత యెక్కడ, విధాతృ+ఆనతి" యనురీతిస్థలములలో సంధి రాక నకారము చేరు. విధాతృ నానతి మొ॥

ఋదంతతత్సమములయత్వమునకుం బ్రత్యేకముగాం జేసినయీ

సంధినిషేధముచే "వాఽఽదః" యనుసూత్రమునఁ జెప్పిన ఋదంతేతర స్థలములందలి తత్సమాకారమునకు సంధి యగు నని చెప్పనగు. అట్టి యెడల 'చేష్ట+ఉడిగె, చే ష్టుడిగె' ననురీతిసంధి యథర్వణసమ్మత మగు. "రంగభ ర్తంచు" ననునదియు (భర్తృశబ్దము ఋకారాంతము) "శేషా ద్వికల్పం స్వేఽచి" యను(త్రిసూ.) దానిచే సమ్మతము యగు. తత్సమాకారమునకు సాధారణముగ సంధి లేదన్న నిట "ఋదంత" ములకు నిషేధము వ్యర్థము గాదా? అథర్వణాశయమును గూర్చి పరిశీలింపఁదగు. ఇట్టివే తరువాతి రెండంశములును.

(4) దీర్ఘములకచ్చు పర మగుచున్న సంధి లేదు. "సంబుద్ధి ప్లుతాభ్యాం చ" యను వ్యా. సా. త్రి.శ.లోఁ బ్లుతమునకు (సంబుద్ధి యందు?) సంధినిషేధము గలదు. "ఏచం వినా స్వరాః పశ్చ హ్రస్వ దీర్ఘప్లుతైః త్రిధా" (1.10) యని యథర్వణుండు తెలుఁగునఁ బ్లుత స్వరమును గూడ నంగీకరించెను. కావునఁ బ్రస్తుతస్థలమునందలి 'దీర్ఘ' శబ్దము ప్లుతమునకు నుపలక్షణ మని గ్రహించి దీర్ఘప్లుతస్వరములు రెంటికి నిట సంధినిషేధమును సంపాదింపవలెను. లేనిచోఁ బ్లుతమునకు సంధి నంగీకరించి దీర్ఘమునకు నిషేధించుటలో యుక్తి యేమి?

నేజా+ఎన్వరిది- నేజా యెన్వరిది?
లకోరీ+ఒక్కటి- లకోరీ యొక్కటి. మొ॥

"నిత్య ముతః పరమ్,- తద్ధితే ష్వితాన్, వాఽఽతః" ఇత్యాదిగా సంధివిధానములలో హ్రస్వములకుఁ దకారము పరముగాఁ జేర్పఁబడె. దానివలన నట సంధులు హ్రస్వస్వరములకే. తత్పరకరణముచే దీర్ఘములకు సంధి ప్రాప్తింపకుండఁగా నీనిషేధ మేల? దీర్ఘ(ప్లుత)ములకు సంధి నిట్లు నిషేధింపకున్నఁ గల్గునదర్థము తెలియకున్నది. అట్టియెడల నిట సంధినిషేధ మనవసరము. నిర్ణయమున కింకను బరిశీలింపఁ దగును.

(**5**) ఏచ్చుల కచ్పరమైన సంధి లేదు. "ఏఓఙ్, ఐఔచ్" అనుమాహేశ్వరసూత్రములఁబట్టి "ఏచ్" ప్రత్యాహారము ఏఓఐఔలను బోధించును. "ఐచం వినా పఞ్చ" (1-10) యనుసూత్రముచే "ఏఓ"లు హ్రస్వదీర్ఘప్లుతభేదముచే మూఁడువిధములు. 'ఐదౌతౌ హ్రస్వరహితౌ' (1-11) యనుటచే ఐఔలు దీర్ఘప్లుతభేదముచే రెండువిధములు. "ఏచ్" అనుదానిచే వీని కెల్ల నిట సంధి నిషిద్ధము. "కన్నె+అరిగె = కన్నె యరిగె; గ్లౌ+ఉదయించె- గ్లౌ యుదయించె." మొ॥

ఈయంశమును జెప్పవలెనా యని సందేహము. "ఐఔ"లు దీర్ఘప్లుతములు మాత్రమె యైయుండును. పూర్వమునందలి 'దీర్ఘ' యనుదానిచేతనె వీనికిని సంధినిషేధము వర్తించును. కావున ఐఔల నిటఁ గలుపక ఏఙ్ప్రత్యాహారమునె చెప్పఁదగును. ఏఓలకును దీర్ఘప్లుతములకు సంధి పూర్వమె నిషిద్ధము. కావున హ్రస్వము లగు ఎ,ఒలకు నిషేధించినఁ జాలును. ఇంక (ఏఓ,ఐఔ యనుదీర్ఘ(ప్లుత)ములతో పాటు) ఎ,ఒ, యనుహ్రస్వములకు సైతము సంధి ప్రాప్తి లేదు, ఉ,ఇ,అలకే కదా సంధిని జెప్పినది. ప్రాప్తియే లేకుండ నిషేధ మేల?

ప్రాప్తితో సంబంధము లేకుండ అ,ఇ,ఉల కెచ్చట సంధి గల్గునో చెప్పెను గావున నచ్చులలో మిగిలినవానివిషయమును జెప్పుటకై యీసూత్ర మారంభించియుండనవు. పదాంతమున లేకపోవుటనుబట్టి ఋౠ అనుస్వారములను విడచి మిగిలినయెల్లయచ్చులను గూర్చి వాసిసంధివిషయము ప్రస్తావించి యుండు.

దీనిప్రయోజనము స్పష్టతయె. సంబోధనమునఁ జేసిననిషేధమె విశేషము.

(**6**) ద్రుతులకు నచ్చు పర మయిన సంధి లేదు. ద్రుతమస్యాస్తీతి ద్రుతీ. ద్రుతము గలది ద్రుతి. ద్రుతము చివరఁ గలది

యనఁగా ద్రు.ప్ర.నే యచటఁ బ్రకృతిగా సధర్మ్యాంబుఁడు పేర్కొనె నని తోఁచెడి.

కళాసంకీర్ణములసంధివిషయ మింతకుఁ బూర్వము ప్రస్తావించెను గావున నిఁక మిగిలినద్రు.ప్ర.లసంధినిగూర్చి యిటఁ జెప్పుచున్నాఁడు. ద్రుతప్రకృతికములకుఁ బరరూప మనఁగా సంధి లేదు.

ఈనిషేధమునుబట్టి "నిత్య మతః పర" మ్మను మున్నగు పూర్వవిధులు ద్రు.ప్ర.లకును సంధిని జెప్పిన నాసంధి ద్రుతపూర్వ స్వరములకే యనవలె. కాని ఋదంతాదులకునవలె నిదియు స్పష్టతకయి సంధి ప్రాప్తింపకయు చెప్పిన దైనఁ గావచ్చును. అట్టియెడలఁ బర రూపము పూర్వశబ్దాంతద్రుతము (హల్లు) పరపదాదిస్వరము నను రెంటి కగు నని యెంచెనా ?

నన్నున్+అడిగె, నన్ను+అడిగె, నన్నడిగె, (రెండుసార్లు పర రూపము.) సంధి రానిచో నన్నునడిగె- ననురీతిని ద్రుతప్రకృతి సఙ్కీర్ణా" త్తను-చోఁ బ్రక్రియ యగునా ? ద్రుతపరస్వరములకుఁ బరరూప మగుట యనునీసంధియె ద్రుతలోపముగా నితరు లూహించిరా ? పరిశీలింపఁదగును.

'వచ్చున్+అతఁడు' అనుచోఁ "(నిత్య మతః పర" మ్మని సంధి ప్రాప్తించుచుండఁగా) బ్రస్తుతసూత్రముచే నిషేధింపఁబడి పర రూపము రాదు, (కావునఁ బూర్వపరవర్ణము లట్ల యుండు.) పొల్లయినద్రుతము మీఁద నున్నయచ్చుతోఁ గూడి "వచ్చు నతఁ" డని యగు. వచ్చెన్+(వా)ఒక్కఁడు-వచ్చె నొక్కఁడు మొ॥.

"లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య" యనుసూత్రమునొద్ద సా.త్రి.శ. "రాము నాశ్రయింతు కృష్ణు నర్చింతు" నని ద్వితీయాంతముల ముదాహరించె (ఇట్లె ఆం.కౌ.సన్ధి.35) నన్ను అనుటీరుగా (సన్ధి.14) నివియు

ద్వితీయాంతములు లుక్సంకీర్ణములు గావున సంధి వికల్పముగా నయి 'రా మాశ్రయింతు' ననియుఁ గానలదా? ద్వితీయాంతము లెల్ల సంకీర్ణములు గావా? ఇట్టివాని నుద్దేశించియే యిట రిసూ. బహుళ మన్నదా? ఈలక్షణము "లుక్సంశ్లేషే నాచి" యనునభిప్రాయము కొంత కలిగినదా? విచారింపవలె.

"ద్రుతి" యనునది ద్రు.ప్ర. యనునర్థమునఁ గాక ద్రుతము గలది యనుసామాన్యార్థమునఁ జెప్పిన ద్రు.ప్ర.లతోపాటు ద్రుతము గలిగిన వగుసంకీర్ణములను గూడ నుద్దేశించి వానికి, ద్రుతాంతపక్షమున సంకీర్ణములకును సంధి లేదని చెప్పెనా?[1]

"ద్రుతప్రకృతికసంకీర్ణా న్నపహాలం సంధిలక్షణ" మ్మను(8.సూ.) బహుళవిధితో నిది విరోధించునే. ఇంకను నిశితముగాఁ బరిశీలించిన నీలాక్షణికులయాంతర్య మందవచ్చును.

పరరూప(సంధి)లక్షణమింతటితో ముగిసె.

10. *ఉకారలోపో నామాన్తే ప్రాయ స్స్యా ద్రలయో ర్హలి

నామాన్తే=నామ(పద)ములకుఁ జివర, హలి=హల్లు పరముగాఁ

---

1. సా.త్రి.శ. ననుసరించి యిట్టియభిప్రాయమున కవకాశము లేదు. "లుక్సంశ్లేషే నాచి" యనుసూ.(14)వెంటనే "విభాషా సదృక్సంకీర్ణా" (15) త్తని చెప్పి యాక్రమములో "రాము నాశ్రయింతు, న స్నేలును, న స్నేలు" మని యుదాహరించుటలో "రాముస్" ఇత్యాదులు సంకీర్ణములు గా ననునభిప్రాయమే తోఁచు. అది యెట్లో పరిశోధింపవలె.

* ల్లో రుతః ప్రాయో లు గ్ద్రలి- నామాన్తరేఫలకారయో రుకారస్య ప్రాయో లుక్ స్యాద్ద్రలి పరే. సా.త్రి.శ.సన్ధి-16, ఉల్లోపో భల్లటస్య.కార.28.
కవిభల్లటైః క్రియాణాం నామ్నాం చోల్లోప ఇష్యతే- చిం.3.23.
(నిసులు)ప్రభృత్యస్త క్రియానామ్నా మిగుల్లు క్కవిభల్లటాదీనామ్.అం.కౌ.హ.29.)

నుండఁగాఁ, పూర్వమునం దున్న, రలయోః = రేఫమునకును, లకారమునకును, ఉకారలోపః=ఉకారము లోపించుట, ప్రాయః = తఱుచుగా, స్యాత్ =అగును.

హల్లు పర మగుచుండఁగా రేఫలకారములకుఁ దఱుచుగా 'ఉ'కారలోపము వచ్చును. ఈ కార్యము నామములకుఁ జివర జరుగును. అనఁగా వే ఱొక పదము మొదటిహల్లు పర మగుచుండఁగా దానికిఁ బూర్వమునం దున్న పదము చివరి రేఫమునకు,లకారమునకును బై నున్న ఉకారము తఱుచుగా లోపించు.

నామం బనఁగాఁ బ్రాతిపదికము. రామాది ప్రాతిపదికం నామ. (1.1) కేవలప్రకృతి ప్రయోగింపరాదు. రులులు నామాంతమున నుండవలె, వానికి హల్లు పరము గావలె ననగా నిచటఁ బ్రథమైక వచనాంతములు గావలె. (ప్రథమైకవచనమాత్రే యని, చిం. 3.23) ఇతరస్థలములలో నాయావిభక్తులతో వ్యవధాన ముండును గదా. ప్రథమైకవచనము లోపించును గాన నద్దానితో వ్యవధాన ముండదు. కానఁ బ్రథమైకవచనాంతములకు హల్లు పర మగునపుడు ప్రకృత్యంత గతము లైన రులులయు త్త్వమునకు బహుళముగా లోపము వచ్చు నని తాత్పర్యము.

గోరు+విఱిగె. 'గోరు' అను ప్రథమైకవచనాంతమునందలి 'రు'వర్ణము ప్రాతిపదికకు సంబంధించినదే. (ప్రత్యయాది కాదు.) విఱిగె ననుచో హల్లు పర మైనది. ఉత్త్వము లోపింపఁగా 'గోర్విఱిగె'. ఇట్లే 'ఱోలు+వట్టిది = ఱోల్వట్టిది.' మొ॥ ప్రాయశ్శబ్ద ముచే నుకారలోప మరుదుగా రాకపోవచ్చును.అపుడు 'గోరు విఱిగె, ఱోలు వట్టిది'. మొ॥.

2-3-10

'నామాన్తే' యనుటచే నీకార్య మచ్చతెలుఁగుశబ్దములయందే యనవచ్చును. నామావయవములు గానిరులుల కీలక్షణముచే నుల్లోపము రా వీలు లేదు. కాన 'తత్త్వాలు ర్భయం బందఁగన్, కురు వృద్ధుల్ గురువృద్ధ-' మొ॥ దీనికి లక్ష్యములు గావు. ఒకు 374

నామావయవము లగురులుల నుల్లోపము ప్రాయికముగా హల్పరకతయందెే. సూరి నుసువర్ణముల కిట్లు వివరించె. (బాల. ప్రకీ. 16) నామగతము గాని యనఁ బ్రత్యయము లయినరులువర్ణములయం దుకారలోపము హల్పరకతయందు మాత్రమే కాక యవసానమునను గలుగు. (ప్రౌఢ.శబ్ద.16) ఈసూత్రమున 'హలి' యనుట గమనింపఁ దగు. రులులు నామాంతమునం దుండి యుల్లోపము నందుట యాచ్ఛికశబ్దములయందే యనవచ్చును.

'చిలుక ల్గూయును, కూయును జిలుకల్' అనురీతివి గూడ నిట లక్ష్యములు గా వనవలె. ప్రాయశ్శబ్దముచే నిట్టివి సంగ్రహింప వచ్చునా? లక్షణకర్త కట్టియుద్దేశ ముండునా ?

ద్రుతస్య చా థైకపదే టో రిణో హలి లోప స్స్యాత్
పూర్వోక్తస్యాప్యసౌ హల స్స్వవర్ణే బహులం [1]శ్చత్వమ్—4

11. *ద్రుతస్య చ.

హలి=హల్లు పర మగుచుండఁగా నామాన్తే=నామముచివర,

---

[1]. ష్చత్వమ్. వ్రా.

* వక్ష్య-సా.త్రి.శ.సన్ధి.17; ఉల్లోపో ఖల్లటస్య. సా.త్రి.శ.కార.28.
నాన్తాదయో ఒపి కథ్యన్తే చిం.3.23.
విమలుప్రభృత్యన్తక్రియానామ్నాం మిగుగ్లు క్వచిఖల్లటాదీనామ్. అం.కౌ.హ.29.

ద్రుతస్య చ = ద్రుతమునకు సైతము, ఉకారలోపః = ఉకారమునకు లోపము, ప్రాయః = తఱుచుగ్గా, స్యాత్ = అగును.

'ఉకారలోపో నామాన్తే ప్రాయ స్స్యా ద్రలయో ర్హలి' యనుపూర్వసూత్రమునుబట్టి యిచ్చటి 'చ' శబ్దముచే 'ఉకారలోపో నామాన్తే ప్రాయ స్స్యాత్, హలి' యనుభాగ మిం దన్వయించును.

ప్రథమైకవచనాంత మగుశబ్దముతుదిని ప్రకృత్యవయవమైయున్న చివరి 'ను' వర్ణమునందలి 'ఉ' కారమునకు హల్లు పర మగుచుండఁగాఁ దఱుచుగా లోపము వచ్చును.

కను + గీటు నని యుండఁగా నీసూత్రముచే నువర్ణోత్వము లోపింపఁగా క న్గీటు. లోపము రాకుండవచ్చును. అపుడు 'కనుగీటు' నని యుండు.

'రలన'ల నుల్లోప మె ప్రాయిక మనుట విశేషము. లోపము వికల్ప మనఁదగు నేమొ.

పూర్వసూత్రస్థలమునవలె నిటఁ గూడ 'ను' వర్ణము శబ్దావయవ మగుటయు, నచ్చ తెనుఁగునదె యగుటయు గుర్తింపఁదగును. కానఁ ప్రత్యయాదిక మగునునర్ణమున నుల్లోప మీసూత్రముచేఁ గల్గదు.

'ద్రుతస్య' యనుచో ద్రుత మన నకారము. 'నో ద్రుతాభిధః' (1-35) నకారమున కెల్ల యెడల ద్రుత మని సంజ్ఞ. కను, మును, మొ॥అ జ్లై నూనె, తినక యిత్యాదులలోను నకారము ద్రుతమె. 'అల ద్రుతంబునకు మధ్యమానునాసికమునకుఁ జెల్లు ననునాసిక యతు లనంగ', 'మధ్యమవర్గయుతానునాసికము నిశ్చయముగ ద్రుతమునకుఁ జెల్లు' (అప్ప.3-63,105) నని యప్పకవి. కాఁగా నీలాక్షుణికులమతమున హల్లు, ప్రాణి యనుటీర్షుగా **ద్రుత మనునది** నకార(సామాన్య)ము నెల్లయెడల బోధించు.

2.4.11

12. •అథైకపదే

అథ=ఇంక, (చెప్పఁబోవువిధులు)ఏకపదే=ఏక(ఒకే)పదమునం దగును.

ఇది యధికారసూత్రము(వంటిది)గా గుర్తింపఁదగును. "స్వదేశే ఫలశూన్యత్వే సతి విధిశాస్త్రేణ సాక మేకవాక్యతయా ఽర్థబోధకత్వ మధికారత్వమ్." తా నున్నచోట ననఁగాఁ దనకుఁ దానుగా, నెట్టిలక్ష్యమును సాధింపక, తరువాతివిధిశాస్త్ర(సూత్ర)ములతోఁ గలిసి యొకేవాక్యమై, లక్ష్యసాధక మగునది యధికారము-అధికార మనఁ బారార్థ్య మని సారాంశము కాన నీసూత్ర మిటఁ బ్రత్యేకముగా లక్ష్యముల సాధింపదు. తరువాతిసూత్రముల లోనికిఁ బోయితల్లక్షణమును బూరించును.

"ఏకపద" మనఁగా నఖండ మగుపదము. ఒకే(సమాన)పదము. ఇంతకుఁ బూర్వము పదమునకుఁ బదాంతరము పర మగుచుండఁగాఁ గల్గువర్ణలోపము(పరరూపమును) చెప్పఁబడె. ఇఁకఁ బైని నొకేపదమున ననఁగా సమానపదమధ్యమునం దగు(వర్ణలోపాది) కార్యములు చెప్పఁబడు నని(అథశబ్ద)తాత్పర్యము.

"జశ శ్ఛయ శ్ఛ" (16సూ.)యనుసూత్రమునకుఁ బిదప "ఏకపద ఇతినివృత్తి" మ్మని చెప్పుటనుబట్టి యాసూత్రమువఱకును నీ"యేకపదే"యనునది ప్రతిసూత్రమునఁ జేరి యన్వయించును.

13. •టోరిణో హలి లోప స్స్యాత్.

ఏకపదే=అఖండపదమున ననఁగాఁ బదమధ్యమున, హలి=

---

* ఏకపదే- జశశ్ఛయ్ సూత్రపర్యన్త మధికారో ఽయమ్. సా.త్రి.శ.సన్ధి.18.

* ఇణ ష్టో ర్హలి- సా.త్రి.శ.సన్ధి.19. ఈసూత్ర ముండియు సా.త్రి.శ. క్రియ.68సూ. వద్ద నీయతర్వణసూత్రముతోఁ బ్రక్రియను వివరించుట విశేషము.

4.12,13

హాల్లు పర మగుచుండఁగా, టోః=టవర్గముయొక్క, ఇణః=ఇకార, ఉకారములకు, లోపః=లోపము, స్యాత్ =అగును.

"టు" అనుచో టకారము మీఁదియుకార మిత్తు. ఉదిత్తగు "టు"శబ్దము (అణుదిత్సవర్ణస్య చాప్రత్యయః. సి.కౌ.14)టవర్గమును బోధించును. పూర్వ(10,11)లక్షణములవలె నిదియు నచ్చతెనుఁగు శబ్దములకు మాత్రమె సంబంధించినది. అచ్చతెలుఁగున టవర్గమందు "టడణ" యనునవి మూఁడు మాత్రమె యున్నవి. "ఇణ్" అనునది ప్రత్యాహారము. "(అ)ఇఉణ్" అనుమాహేశ్వరసూత్రము ననుసరించి "ఇణ్" అనునిది ఇ,ఉ,లను బోధించును. (లక్ష్యానుగుణముగా నివి హ్రస్వములు మాత్రమే గ్రహింపఁబడు.) "ఏకపదే" యనునధికారసూత్ర మిం దన్వయించును. ఏకపదమునందు హాల్లు పర మగుచుండఁగా (ఆహాల్లునకుఁ బూర్వమునందలి) ట,డ,ణకార ములపై నున్న(హ్రస్వ)ఇకారమునకును, (హ్రస్వ)ఉకారమునకును, లోప మగును.

మెటికె-టకారముపై "ఇ" లోపించి - మెట్కె.

గాడుపు- డకారముపై "ఉ"లోపించి- గాడ్పు.

ఇట్లే గోణుగు- గోణ్గు మొ॥

ఇచట లోపము లేని "మెటికె, గాడు" పనురీతిరూపములు నుండనగు. టడణలపై నిత్త్వోత్త్వములకు లోపము సార్వత్రికమును గాదు. కటిక, బడుగు కణఁతి మొ॥ లోపము గలుగుతావులను గవి ప్రయోగములం దుండి గ్రహింపవలయును. కాఁగా నీలోపము సామాన్యముగను నిత్యముగను విధించుట లక్ష్యానుగుణము గాదు. సా.త్రి.శ. ననుసరించి పైరీతి నర్థము చేసినను- లక్ష్యములనుబట్టి చూడఁగాఁ దరువాతఁ జెప్పఁబోవు "హాల స్సనర్ణే బహుళం శ్చుత్వో"

9.4.13

మ్మను(15.)సూత్రమునుండి బహుళపదము నిట కపకర్షించుకొని యీ లోపము బహుళముగా నగు నని చెప్పుట యుచిత మని తోఁచెడిని.

"ఏకపదే" యనుటచే నీలోపము పదాంతమునఁ గలుగదు. ఉదుటుగుబ్బలి. మొ॥

ఈకార్య మచ్చతెనుఁగుశబ్దములందె. కాన సంస్కృతసమము లందుఁ గలుగదు. వాటిక, పటువు, తాడిత, గుణితము మొ॥

పదమధ్యమున న చ్చుండుట (తితఉ వంటి వొకటిరెండు దప్ప సంస్కృతమునను) సంభవము గాదు. అట్టియెడ సూత్రమున "హాలి" యని చెప్పుటలోఁ బ్రయోజనమున్మృగ్యము. "హాలి" యనుటచే "వాఁడుది, అంటుది" యనుచో లోపము రే దనుసా.త్రి.శ.వివరణము చింత్యము.

14. *పూర్వోక్త స్యాప్యసౌ.

ఏకపదే=పదమధ్యమున, అసౌ=ఈహాల్పరకఇణ్లోపము, పూర్వోక్తస్య, అపి=పూర్వము చెప్పఁబడిన దానికిని, నగును.

అధికార మగు "ఏకపదే" (12)యను సూత్ర మిం దన్వయించును. (తర్వాతిసూత్రము మొదటి"హాలః" అనునదియు నిం దన్వయింపవచ్చు.) "ఉక్తస్య" యని యేకవచనముతో నిర్దేశించినను ("ఉక్తానా" మ్మని సా.త్రిశ.లో బహువచనాంతము.) పూర్వోక్తము లనేకము గ్రహింపవలెను. "ఉకారలోపో నామాన్తే ప్రాయ స్స్యా ద్రలయో ర్హాలి" (10) యనుచోఁ జెప్పఁబడిన'ర,ల'లు, 'ద్రుతస్య

---

* ఉక్తానాం చ- పూర్వోక్తానా మ్మధ్యానాం అకారరేఫనకారాణా మిణో లుక్ స్యా ద్ధ్యేకపదే. సా.త్రి.శ.సన్ధి.20, నలశాదే రకః-ఆం.కౌ.సన్ధి.51

నలశాదే ర స్తు రుతశ్చ, అన్యేషాఞ్చ ప్రయోగమహితానామ్. చిం.2.42.43.

చ' (11) యని చెప్పఁబడినచకారము నను నవి మూఁడు నిట గ్రహింపఁబడు.

అచ్చతెనుఁగుపదములనడుమ నున్నర,ల,నకారములపై నున్న (ఇః)ఇకారోకారములకు హ్రస్వములకు లోపము గలుగును. రేఫ మలఘువును గ్రహింపఁబడు.

రేఫముపై- కోరికి-కోర్కి; చేరువ-చేర్వ మొ॥

(శకటరేఫముపై- కక్కూఱితి-కక్కూర్తి; గుఱుతు-గుర్తు మొ॥)

లకారముపై- కలికి-కల్కి; చిలుక-చిల్క మొ॥

నకారముపై- ఉనికి-ఉన్కి; చినుకు-చిన్కు మొ॥

పూర్వసూత్రమునవలె నిచటఁ గూడ "హాల స్సవర్ణే బహులం శ్చత్వ" మ్మనుననంతరసూత్రమునుండి "బహుల" మ్మనుపదము నప కర్షించుకొనఁదగు నని తోఁచెడి. దీనివలనఁ బై నికారోకారములు లోపింపక "కోరిక చిలుక, చిను" కనురీతిరూపములకు నవకాశము గల్గు. ఇట్టిచో వికల్ప మనవచ్చు. ఇంక రలనలపై నీలోపమునకుఁ గొన్నియెడల నప్రవృత్తి. గరిత, అరుదు, ఉలివు, మొ॥

ఈకార్య మచ్చతెలుఁగుశబ్దములందే. కావునఁ దత్సమ (సంస్కృతసమ)ములందుఁ గలుగదు. కరిణి, గురువు, ఫలితము, తాలువు, వనిత, వినుతి మొ॥.

15. *హల స్సవర్ణే బహులం శ్చత్వమ్.

సవర్ణే='స' యనువర్ణము పర మగుచుండఁగాఁ బూర్వమునం దున్న, హాలః=హల్లునకు, బహులమ్=బహుళముగా, చత్వమ్= చకార మగును.

---

* చ స్సే పరుషహాలః- పరుషహల 'స్సవర్ణే' పరే తయోః పూర్వపరహలో శ్చకార ఏకాదేశ స్స్యాత్. అప్సర-అచ్చర. ఉత్సాహః-ఉచ్చాహము. సా.త్రి.శ.సన్ధి.21

సా.త్రి.శ. ననుసరించి సూత్రమునర్థమీరీతి నూహింపవలసి యున్నది. సూత్రములో 'సే' యని యున్నను సా.త్రి.శ.వృత్తిలో నీసూత్రమునవలె "సవర్ణే" యనుట గమనింపఁదగు. దాని ననుసరించియా ప్రాఁతప్రతుల నున్న "చఃత్వ" మ్మనునది "చత్వ"మైయుండునని తలఁపవచ్చును.

సకారము పర మగుచుండఁగాఁ బూర్వమునం దున్నహల్లునకు, మీఁదిసకారమునకును, రెండింటిస్థానమునను చకార మాదేశమగును. పూర్వమునందలిహల్లు పరుషము గావలె ననునంశ మీ సూత్రమునఁ జెప్పఁబడలేదు. పరుషసకారములు రెంటికే కాదేశమగుననునంశమును నృసింహకవియె సా.త్రి.శ.లో విశేషముగఁ జెప్పె. ఆయంశమునకు సా.త్రి.శ.లక్షణములోను నాధారము మృగ్యము. ఇంక నిది తద్భవములందు మాఱ్పుగా లక్ష్యములనుబట్టి తెలియవలె.

'అప్సర' యనుచో సకారమునకు, ముందఱిపరుషము పకారమునకు, రెండింటికి 'చ'కార మాదేశము కాఁగా 'అచం'. 'శేషాదేశస్యాత్రహో౽చోఖోః' (వాల్మీ.1-4-54) అనుసూ.చే చకారమునకు ద్విత్వమై అచ్చర' (సా.త్రి.శ.వృత్తి.)ఇ'ప్సై' ఉత్సాహః- ఉచ్ఛాహము మొ॥.

అట చత్వము నిత్యము. కాఁగా నిట 'బహుళ' మనఁబడె- 'షే శో వా'- భిక్షుమ్-బిచ్చము- బిక్కు-' మనురీతిని వికల్పముగా నగుస్థల మటఁ గలదు. (సన్ధి.33) దానిని గూడఁ గలిపి చెప్పఁదలఁచిన బహుళ మనుట యొప్పు. కాని యది షకారము పర మగునపుడు (షే). ఇట 'సవర్ణే' యని సకారమె చెప్పఁబడె. సకారముచే షకారము గ్రహించు టెట్లు ?

అచ్చతెనుఁగుపదమధ్యమున స్వరలోపప్రసంగములో నీతద్భవ

వికారము ప్రసక్తి యెట్లు వచ్చినదో తెలియరాకున్నది. కనుకాతి సూత్రముకూడఁ బూర్వోక్త స్థలములకె సంబంధించినది యయ్యుండఁగా నడుమ నున్నయిది తద్భిన్న మగుట చింత్యము. ఈలక్షణముచే నథర్వణుఁడు మఱి యే దే సంశయమును జెప్పఁబూనెనా? పరిశోధింపవలె.

జశ శ్చయి శ్చైకపద ఇతి నివృత్తం భేదతః
పూర్వరూపం చాది పరే పరరూపం చ వా ఽ ప్యదా[1] —5

16. *జశ శ్చయి శ్చ.

జశః=జశ్శులకు, చయిః చ=చయ్యులు నగును.

"జబగడదశ్" అనుమాహేశ్వరసూత్రము ననుసరించి 'జశ్' అనుప్రత్యాహారముచే "జబగడద" యనునైదువర్ణములు బోధింపఁబడును. ఇట్లే "చయ్" అనుప్రత్యాహారము, "ఖఫ - - చటతవ్ కపయ్" అనుసూత్రముల ననుసరించి "చటతకప" యనునైదువర్ణములను బోధించును. "జబగడద"లకు నసఁగా నీవర్ణములస్థానమున చటతకప లగును. సావర్ణ్యము ననుసరించి, గజడదబలకు కచటతపలు క్రమముగా నగు నని తెలియవలెను.

గజడదబలకు సరళము లనియు, కచటతపలకుఁ బరుషము లనియుఁ బిదప సంజ్ఞ యేర్పడినది. అథర్వణుఁ డవి చెప్పినట్లు గానరాదు. ఈసంజ్ఞ లేర్పడకపోవుటచే సంస్కృతానుసారముగా నిందు, జశ్, చయ్ అని పేర్కొనఁబడియుండు. సా.త్రి.శ.లోనియీలక్షణము నప్పటిది కావచ్చు.

---

1. వా ఽ ప్యసౌ.వ్రా. వా ... సౌ -

* జశశ్చయ్ - సరళవర్ణస్య పరుషాక్షర స్యాః వే ... పదే పరుషే పరే-
వేదుక-వేట్క - సా.త్రి.శ.సన్ధి.24

స్వమస్థశ్చ ... ఽ ... స్వత్వ ... దః. 2.5.1

"ఏకః పదే" యనునధికారలక్షణ (12) మిం దన్వయించును. కావున నీకార్య మేకపదమున నే. ఇట సా.ప్రతి.శ.లోఁ "బహుపములు పర మగునపు" డని విశేషముగాఁ జెప్పఁబడె నంతు కాధారం మచ్చుటను సూత్రమునఁ గానరాదు. ఇదియు నచ్చతెనుఁగునని. కాఁగా నచ్చతెనుఁగునఁ బదమునడుమ నున్న గజడదబలను, (కచటతపలు పర మగునపుడు) క్రమముగా కచటతప లాదేశము లగు నని సూత్రాభిప్రాయము.

"వేషక" యనుచో "టో రిణో హాలి లోప స్స్యాత్" తను (13) సూత్రముచే షకారముపై నుత్వము లోపింపఁగా "వేడ్క". ఇచట జశ్ప్రత్యాహారమందలి దగుడకారమునకుఁ (చయ్యులలోని టకారము పరముగ నున్నది కావునఁ) ప్రస్తుతసూత్రముచే (సవర్ణ మగు) చయ్యులలోని "ట"కారము వచ్చి "వేట్క" యని యగును. ఇట్లే గాడుపు-(గాడ్పు) గాట్పు. మొ॥

"చయ శ్చ" యనుచోటి "చ" శబ్దముచే జశ్శులకు చయ్యులు రాకుండుటయుఁ గల దని చెప్పవచ్చు. అపుడు "వేడ్క, గాడ్పు" అనురీతిరూపములకు నవకాశము గల్గును. కాని సా.ప్రతి.శ. వివరణము నిత్య మనునభిప్రాయమును గల్గించు. కానిచో నీ "చ" శబ్దము "హల స్సవర్ణే బహుళం శ్చత్వ" మ్మను చత్వవిధానమును సముచ్చయము చేయునది కావలె. కాని యది తద్భవశబ్దవిషయకము గాఁగా నిది యట్లు గాకుండుటయు నంతకుఁ బూర్వము విధులతో సంబంధము గల్గియుండుటయు గమనింపఁగాఁ బూర్వసూత్రము నిట్టియంశమునె, యచ్చతెనుఁగునఁ దత్పూర్వలక్షణములచే స్వరలోపానంతర మగు విశేషమును జెప్పిన దగునా? పరిశోధింపఁదగు.

ఇంక నిటఁ బదమధ్యమున 'గజడబ'లకు (మీఁదిస్వరము

లోపించుటయు వానికి కచటతపలు పర మగుటయు) వానికి 'కచతప' లగుటయు నెక్కడనో విచారించి కనుగొనవలసియున్నది.

"వేట్క, గాట్పు" అనురీతిగా నీసూత్రోక్త మగుమార్పు నేఁటికిని నిత్యవ్యవహారమున లే దనలేము. కాని గ్రంథస్థ మై కాన రాదు. నాఁటిలోకవ్యవహారమునుబట్టి (వ్రాఁతలోను నుండె నేమొ) యీలక్షణము చెప్పఁబడియుండవచ్చు. ఇట్టిచో గజదబలకు కచతప లును వ్యవహారమునుండియె తెలియవలెను.

17. ఏకపద ఇతి నివృత్తమ్.

ఏకపదే, ఇతి='ఏకపదే' యనునది, నివృత్తమ్ = ఇంతటితో నివర్తించును.

'అ థైకపదే' యను(12)లక్షణ మప్పటికిఁ దరువాతివిధులలోఁ బ్రవేశించి యాయాకార్యము లేకపదమునం దగు నని తెల్పుచున్నది. ఇట్లాసూత్ర మధికార మై తరువాతివిధులలోనికి వచ్చుట యింత టితో ముగిసినది. ఇఁకఁ బైవిధులలోనికి "ఏకపదే" యనుసూత్రము రా దని యర్థము. అనఁగా 'జశ శ్చయ శ్చ' యనుపూర్వసూత్రము వఱకె "ఏకపదే" యనున దన్వయించును. పైవిధులలోనికి రాదు గావున నిఁకఁ బైని జెప్పుకార్యము లేకపదమునం దగునవి కా దని తాత్పర్యము.

18. *భేదతః.

ఇఁకఁ బైని జెప్పఁబడువిధులు, భేదతః=పూర్వోక్త మగువానికి భిన్నస్థలములం దగును.

---

*'ఏకపద ఇతి నివృత్తమ్, భేదతః' అనునివి విశేషాంశములను జెప్పునవి గా కున్నను బూర్వోత్తరలక్షణవాక్యములకు భిన్నము లగుటనుబట్టి ప్రత్యేకసంఖ్యలతో వేఱుగాఁ జూపఁబడె.

'ఏకపద ఇతి నివృత్త' మ్మనుపూర్వవాక్యము ననుసరించి 'యేకపదే' యనుసూత్రము ("జశ్ శ్చయ శ్చ" యనుసూత్రము వలెనె యన్వయించును. ఇఁకఁ బై నది రాదు. అది) యేకపదమున నగుటను జెప్పును గావున 'భేదతః' అనఁగాఁ బదభేదమునం దనఁగా భిన్నపదములసంహితయం దని యీవాక్యము చెప్పును. కాఁగా భిన్నము లగు(రెండు)పదములసంహితయం దగుకార్యము లిఁకఁ బైని జెప్పఁబడుచున్న వని దీనితాత్పర్యము. ఈయర్థము పూర్వవాక్యము చేతనె తెలియఁబడును. అయ్యును వివరణప్రాయముగా నిట్లు పేర్కొనఁబడియుండవచ్చును.

నిజమునకు 'నేకపదే' యనుదానికిఁ బూర్వము చెప్పఁబడిన పరరూపవిధులును భిన్నపదసంహితయం దగునవే. (ప్రత్యయాద్యపద పరకపరరూపము నట నాశ్రయింపఁదగు నేమొ.) అయినను నడుమ 'నేకపదే' యని యేకపదవిధులు చెప్పుటవలన నిట్లు చెప్పవలసివచ్చె.

19. *పూర్వరూపం చాది పరే.

అది పరే = అది యనుశబ్దము పర మగుచుండఁగా, పూర్వరూపం చ = పూర్వరూపము సైత మగును.

'అది' యనుశబ్దము పర మగుచుండఁగాఁ బూర్వరూపము నగును. పూర్వ(శబ్దముతుది)వర్ణముయొక్కయుఁ, బర(శబ్దము మొదటి)వర్ణముయొక్కయు రెండింటిస్థానమునను బూర్వ(శబ్దముతుది)వర్ణము వంటి వర్ణ మేకాదేశ మగుట పూర్వరూపము. "అదిశబ్దే" యనుటచేఁ బరముగా "అది" శబ్ద మున్నపుడె యికార్యము. కావునఁ బరవర్ణ మన నదిశబ్దమున కారమె. పరరూపస్థలమునవలె నిటఁ బూర్వ

---

* పూర్వరూప మదొ. సా.త్రి.శ.సన్ధి 25.

శబ్దా త్తచ్ఛబ్దాతః. చిం.2.14, పదా త్తదతః- అం.కౌ.సన్ధి.12.

వర్ణమును స్వరమె యగు. ప్రత్యేకముగా ఉత్తు, అత్తు ఇత్యాదిగా నిర్దేశింపకుంటఁ బూర్వస్వర మెది యేని గావచ్చు.

అంటు+అది- ఇటఁ బూర్వస్వర ముత్తు. పూర్వ(ఉ) పర (అ) స్వరములస్థానమునఁ బూర్వస్వరమువంటి దగు 'ఉ'కార మేకాదేశము కాఁగా అంటుది. ఇట్లే ముసలి+అది=ముసలిది, బాపన + అది = బాపనది, కన్నె+అది=కన్నెది మొ॥.

సూత్రమునందలి 'చ' శబ్దముచేఁ బూర్వరూపము రాకుంటకు నవకాశము గలదు. కాని తర్వాతిసూత్రమున 'వా' యనుట నీయుద్దేశ మథర్వాణునకు లే దేమొ. అట్టియెడ నగుకార్యమును పైసూత్రమునఁ జెప్పుచున్నాఁడు.

ఇటఁ జేరొక్కన్న 'యది' శబ్దము తచ్ఛబ్దసంబంధి. (చిం., అం.కౌ. లక్షణముల నట్ల చెప్పఁబడె.)

ఇది యమహద్రూపము. ప్రథమైకవచనాంతము. అమహత్త్వమున (ప్రథమ)బహుత్వమునందలి 'అవి' యనుదానికి నీ 'అది' యుపలక్షణ మనుకొనవచ్చు. స్త్రీత్వమున నవి యని యుండదు, కాని తిర్యగ్జడస్థలమునఁ గల "అవి" శబ్దము పర మగునపుడు నీపూర్వరూపము గలదు. ఆయెద్దులు, ముసలి+అవి=ముసలివి. ఈగోడలు, తెల్లని+అవి=తెల్లనివి. మొ॥ ఏతల్లక్షణకర్త యవిశబ్దము నుద్దేశించెనో లేదో, తర్వాతిసూత్రమునను "అదా" యనియ చెప్పె. కాని సా.త్రి.శ.లోఁ గాని, ("యది" యని లక్షణమున నిర్దేశింపని) అం.కౌ.లోఁ గాని "యవి" శబ్దోదాహృతులు గానరావు.

ఇకార్యము వృత్తియందె యగుట గుర్తింపఁదగును. (బాల. సంధి.45) దాన "వానిని జూచి యది నవ్వె" నిత్యాదిగా వ్యస్తతలోఁ బూర్వరూపము గలుగదు.

చిం. అం.కౌ. ప్రభృతు లిట్టేఁ బూర్వరూపమును గాక పరస్వర (అదిశబ్దాకార)లోపముగాఁ జెప్పె.

20. *పరరూపం చ వా ఽ ద్యదౌ.

అదౌ='అది' యనుశబ్దము పర మగుచుండఁగా, పరరూపమ్, చ=పరరూపము సైతము, వా=వికల్పముగా నగును.

అదిశబ్దము పర మగునపుడు పరరూపము గూడ వికల్పముగా వచ్చును. "చ"శబ్దము పూర్వసూత్రోక్త మగుపూర్వరూపమును బోధించుచు, నీపరరూపము విశేష మసాధారణము నని చెప్పఁ నన వచ్చును.

"ముసలి+అది" యనుచోఁ "పూర్వరూపం చాదిపరే" యను పూర్వసూ.చేఁ బూర్వరూప మైన ముసలిది. అచ్చటి'చ'శబ్దముచేఁ బూర్వరూపము రాకున్నఁ (లేదా పూర్వలక్షణమును బాధించి) ప్రస్తుతసూత్రముచేఁ బరరూప మైన ముసలది. 'వా'యనుట నీపర రూపము వికల్పము గావున రానిపక్షమునఁ "ప్రాణానాం యశ్చ" (3-31) యని యకారము చేరి ముసలియది. ఇట్టితరము లూహ్యములు.

ఈలక్షణము చింత్యము. "పూర్వరూపం చ" యనుపూర్వ సూత్రమునందలి"చ"శబ్దముచేఁ బూర్వరూపము వికల్ప మని చెప్ప వీలు గలదు. కానఁ బూర్వరూపము రానిపక్షమున యథాసంభవ ముగాఁ బరరూపమున కవకాశము గల్గు, కాని యిట నెచ్చటను బర రూపము లేదు. అనుదంతములపైఁ బూర్వరూపము రానపుడు, "ముసలి యది, కన్నె యది" యనుతీరుగా యకారము చేరుటయె

---

* వా పరరూపమ్- అదౌ పరే పరరూపం చ వా స్యాత్. ముసలది, కన్నది ఇత్యాది. పా.త్రి శ.సన్ధి.26.

కలదు. తెల్ల+అది=తెల్లది యనురీతి సత్తుపైని బరరూపము యన నక్కఱ లేదు. పూర్వరూప మనియె చెప్పనగు. వృత్తియందు యగును గావున నుదంతములపైని గూడ నకారమె యగును. కులము నది (భీమ.2.112) కాఁగాఁ బరరూప మెచ్చటను లేదు. మఱి యీ విధాన మేల? "మున లది, క న్నది" యనురీతిని బరరూప మయిన రూపము లానాఁట జనవ్యవహారమున నుండె నేమొ యనుకొనవలె.

మో ర్లు క్పడౌ నామధాతో రాౖమ్రేడితపరస్య చ
పశ్ స్యాదే శ్చ ద్విత్వం చ త థానుకరణస్య చ —6

21. *మో ర్లు క్పడౌ నామధాతోః.

పడౌ="పడి" ధాతువు పర మగుచుండఁగా దానికిఁ బూర్వమున నున్న, నామధాతోః=నామధాతువుయొక్క, మోః=మువర్ణమునకు, వా=వికల్పముగా, లుక్=లోప మగును.

"పరరూపం చవాఽ స్యదౌ" యనుపూర్వలక్షణమునుండి 'వా'యనుపద మిం దనువర్తించును.

"పడి" ధాతువు పర మగుచుండఁగాఁ బూర్వమునం దున్న నామధాతువునకు సంబంధించిన దగు'ము'వర్ణమునకు వికల్పముగా లోపము గలుగును. (అదర్శనం. లోపః.సి.కౌ.5౩) ఈవ్యాకరణమున ధాతువు లిదంతములుగాఁ "గనివిన్యాదయు" యనురీతిని జెప్పఁబడు. అట్లె యిట పడి యనఁగా పడ్.అనుధాతువు. స్పష్టతకై "పడు" అని గ్రహింతము.

---

* మో ర్లు గ్వా పత్యర్థే- (పతిక్రియార్థకే పరే నామధాతో ర్మువర్ణకస్య వా లోప స్స్యాత్. భయపడి.) సా.త్రి.శ.సన్ధి.27, ఆం.కౌ.సన్ధి.19.
ప్రథమోపై భ క్తికమో ర్పిస్తు శ్చ మహ స్వతిక్రియార్థేషు. చిం.2.16.
మోః పత్యర్థే.పై.చం.సన్ధి.39.

రూ పడౌ

'భయము+పడు' అను దానిని సూత్రముచే మువర్ణము లోపించి "భయపడు". వికల్పము (వా) కావున మువర్ణము లోపింపనిపక్షమున "భయముపడు" అని యుండును.

ఈమువర్ణమునకుఁ బూర్ణబిందువు వచ్చి "భయంపడు" అనియు రూపము గలదు. ఆపూర్ణబిందు వీవ్యాకరణమునఁ జెప్పఁబడినట్లు గానరాదు. సిద్ధస్సోమచన్ద్రిస్య, (సా.త్రి.శ.సన్ధి.38) వానుస్వారశ్చ (ఆం.కౌ.సన్ధి.20) యని మొదలుగా (చిం.మొ॥) నితరవ్యాకరణములం దిది విధింపఁబడినది.

భంగము+పడ్(డు) భంగపడ్(డు) అని యేర్పడ దానినుండి "భంగపాటు" అనుకృదంతరూప మేర్పడు. భయపడ్ అనుదానినుండి భయపడెను, భయపడి- యిత్యాదిగా రూపము లేర్పడు. అనఁగా భయము+పడెను భయపడె ననురీతిని జెప్పరాదు. సూత్రపట్టు,భయపెట్టు- అనురీతి విచటఁ బ్రస్తావింపఁబడలే దనఁదగు. పడ్వాదు లని (బాల.సంధి.46) సూరి యిట్టివానిని సంగ్రహించెను.

"భయపడు" అనురీతివానిని వీరు నామధాతువులుగా వ్యవహరించుట విశేషము. నామములను ధాతువులుగా వినియోగించునపుడా యా వికారములతో నవి ధాతువు లగు. అవియు నామధాతువులు. (శయన(ము)+ఇంచు శయనించు అను మొ॥ రీతిని గొన్నింటికి ఇంచు (ఇంచ్) చేరి యేర్పడినట్లు) పడు(పడ్) చేరి భయ(ము) మొద లగు నామములు ధాతువులై నామధాతువు లగు నని వీరియభిప్రాయము గావలె. భయ(ము)నామధాతువు. "పడ్" అనుప్రయోగము. ఇట్టివి చిన్నయసూరిమతమున శబ్దపల్లవములుగాఁ జెప్పవలసినట్లు తోఁచెడిని. (బాల.క్రియ.118).

22. * [1]ఆమ్రేడితపరస్య చ [2]పర స్యాదే శ్చ.

ఆమ్రేడితపరస్య చ=ఆమ్రేడితము పరముగాఁ గలిగిన, ఆదేః= ముందటి(మొదటి)శబ్దముయొక్క, పరస్య చ = చివరిదానికిఁ గూడ; లుక్=లోపము, వా=వికల్పముగా నగును.

---

* సామంజస్యము ననుసరించి 'యాద్య స్యామ్రేడితే ఉ న్త్యలోప శ్చ' యనుచిం. (2-18)లక్షణ మాధారముగాఁ బ్రస్తుతలక్షణ మిట్లు విభాగింపఁబడె. ఆమ్రేడిత పరస్య=ఆమ్రేడితే; పరస్య=అ న్త్య(లోపః); ఆదేః=ఆద్యస్య, యని యీరెంట సామ్యము గమనింపవచ్చు.

అదే రామ్రేడితే ఉచి లు గ న్త్యస్య. ఆం.కౌ.సన్ధి.21. ఇంక-

ఆమ్రేడితపరస్య చ- ఆమ్రేడితపరస్య మువర్ణకస్య వికల్పేన లోపవిస్తూ న్తః. కటకటముపడి, కటకటపడి.

పర స్యాదే శ్చ- ఆమ్రేడితే పర స్యాదివర్ణస్య, ఆదేః పరవర్ణస్య చ వా లోప స్స్యాత్. కట.

అనుసా.త్రి.శ.లక్షణము (సన్ధి.29,30)లఁబట్టి ప్రస్తుతవాక్యము గూడ 1.ఆమ్రేడితపరస్య చ, 2.పర స్యాదే శ్చ- యని రెండు సూత్రములుగా విభాగింప వలె. అపుడు వీనియర్థ మి ట్లూహింపవచ్చును.

ఆమ్రేడితపరస్య=ఆమ్రేడితము పరముగాఁ గల, మోః చ=మువర్ణమునకు సైతము, వా=వికల్పముగాఁ లుక్=లోప మగును.

20.21,సూ.లనుండి క్రమముగా 'వా, మో ర్లు' క్కనునవి యిం దను వ ర్తించు. ('మోః' అనునదియు వచ్చుట యీపక్షమున విశేషము. 'చ'శబ్ద మందుకు సాధకమును.)

ఆమ్రేడితము పరముగాఁ గలమువర్ణమున కనఁగా, మువర్ణాంతశబ్దము ద్విరు క్త మగునపు డందలిరెండవశబ్దము పర మగుచుండఁగా మొదటిశబ్దము చివర నున్నమువర్ణమునకు వికల్పముగా లోపము వచ్చును.

'కొట్టుము' అనునది ద్విరు క్తము గాఁగా, కొట్టుము+కొట్టుము. ఇం దామ్రేడి తము (రెండవ 'కొట్టుము') పరముగాఁ గలమువర్ణ మన మొదటి'కొట్టుము' చివ

పరరూపం చ వా (20), మోర్ల్లక్ప్రడా (21) యనుసూ.ల నుండి క్రమముగా 'వా, లు' క్కనునవి యిం దనువర్తించును.

రిది. అది యీసూత్రముచే లోపించినఁ "గొట్టుకొట్టుము". వికల్పము (వా) గావున లోపింపనిచోఁ "గొట్టుముకొట్టుము".

ఈమువర్ణ మాౌమ్రేడితపరమ గాక, హలవసానపరమును నిట్లు వికల్పముగ లోపించుచున్నది. "చూడు నన్ను, ఇటు చూడు." (బాల.సంధి.47) వ్యతిరేకార్థమున నచ్చు పర మగునపుడు గూడ లోపించు. "సమ్మకిట". (బాల.సంధి.48) ఆమ్రేడితము పర మగునపుడు మువర్ణముతోపాటు డుజ్ఞును లోపించు. "కొట్టుకొట్టుఁడు". (బాల.సంధి.49). ఈయంశము లివ్యాకరణమున సంగ్రహింపఁబడలేదు.

ఇట్టిసూత్రమునకు సా.త్రి.శ.లో "కటకటపడి" యని యుదాహరణ మీఁబడె. (ఆమ్రేడితపరస్య యనఁగా నామ్రేడితమునఁ బర మైనదాని కని చెప్పి, "మో ర్ల్ల క్ప్రడా" యనుదానినుండి "పడా" యనున దనువర్తింపఁజేసి, పడి పర మగుచుండ నామ్రేడితము చివరిమువర్ణము (వా)లోపించునని యర్థ మగు.) అది సరి గా దని గుర్తించియె కావలె అం.కౌ.లో "కటకటపడి" యనుదానిం గూడ "మో ర్ల్ల" క్కను(పూర్వ)లక్షణమునకె లక్ష్యము చేయఁబడె. ఈలక్షణముచే నథర్వణుఁ డట్టివి సాధింప నెంచియుండకపోవచ్చును. అందలియనౌచిత్యములు సా.త్రి.శ.లో గమనింపఁ దగును.

తరువాతి సూత్ర మిది.

"పర స్యాదేశ్చ" (సా.త్రి.శ.సన్ధి.30)

ఆమ్రేడితపరస్య=ఆమ్రేడితము పరముగాఁ గలిగిన, అదేః=మొదటిశబ్దము యొక్క, పరస్య చ=చివరివర్ణమునకుఁ గూడ (వా=వికల్పముగా) లోపః=లోప మగును.

(20),21,22సూ.లనుండి క్రమముగా "(వా) లుక్, ఆమ్రేడితపరస్య" యనునవి యిం దనువర్తించు. ("మోః" అనువర్తింప దని లక్ష్యములఁబట్టి తెలియవలె.)

దీనియర్థము నుదాహరణములకు -చూ.22సూ.

సా.త్రి శ. "పరస్య, ఆదే" యనునీపదములు రెండుసార్లుగా మార్చి యన్వయించి (పరస్య, ఆదేః=పరపదము మొదటివర్ణమునకును, ఆదేః పరస్య= మొదటి

ఆమ్రేడిత మనునది సంస్కృతమునుండి స్వీకరింపఁబడినసంజ్ఞ. దీనియర్థము (1-41) "తస్య పర మామ్రేడితమ్" (ద్విరుక్తస్య పరం రూప మామ్రేడితసంజ్ఞం స్యాత్. సి.కౌ.73) అనుపాణినీయలక్షణముచే సంస్కృతానుసారముగఁ దెలియవలె. "ఒకే శబ్దము రెండు (అనేకము)సార్లుచ్చరించునపు డందు రెండవసారి యుచ్చరింపఁబడిన (యదే)శబ్దమున కామ్రేడిత మని సంజ్ఞ.

ఆమ్రేడిత, మనఁగా రెండవ(అదే)శబ్దము పరముగాఁ గలిగిన మొదటిశబ్దము చివరిదానికి వికల్పముగ లోప మగును. పరస్య = చివరిదానికి నని సామాన్యముగాఁ జెప్పుట, నంతిమ మగు- స్వరము, అక్షరము, కొండొకచో నక్షరసముదాయమునకును నీకార్యము వర్తింపఁజేయుట కవకాశము గలదు.

ఔర+ఔర. ఇట రెండవ దగు'ఔర' యామ్రేడితము. అది పరముగాఁ గలిగిన మొదటి'ఔర'శబ్దమునఁ జివరివర్ణము అకారము. అది యీసూ.చే లోపింప 'ఔరౌర'.

'ఇంచుక+ఇంచుక, ఇం చించుక, మినుకు+మినుకు = మిను

శబ్దముచివరివర్ణ మునకును- లోప మని) "కట + కట = కట" -యని సాధించె. ఇందలియనౌచిత్యము లాగ్రంథమునన కనఁదగుఁ బునరుక్తి యేల?

22.సూ. "ఆమ్రేడితపరస్య చ పర స్యాదేశ్చ" యని కలిపి చెప్పినదాని వలనఁ గలుగునర్థ మెల్ల "పర స్యాదేశ్చ" యనునీభాగముచేతనె సిద్ధించు. కావున నా.22సూ.ను విడఁదీసి విశేషార్థమును (కొట్టుకొట్టుము-మొ॥) సాధింపనగును. అయ్యుఁ గ్రియాపదముల ములోపము దీనికి సన్నిహితము లగు.సా.త్రి.శ.,చిం.ప్రభృతులలోను మృగ్యము. చిం. ననుసరించి పయిరీతి నిది యెల్ల నొక్కసూత్రము(22)గాఁ బైయర్థమె యీలాక్షణికులమత మయియుండు నని తోఁచెడిని. ఇంకను బరిశోధింపఁదగు. అం.కౌ.లో "అధి" యనునదియు నీసూత్రమునఁ జెప్పఁబడుట విశేషము.

మిను' కిత్యాదులలో నంతిమ మగునకారము లోపించుచున్నది. అప్పటికిన్+అప్పటికిన్=అప్పటప్పటికిన్, వెుు॥-చో నంత్యభాగలోపము. ఇవి యెల్ల సూత్రమున సామాన్యముగాఁ జెప్పిన 'పరస్య' యను దానికి ముడిపెట్టవచ్చును. కాని యట్టియుద్దేశ మథర్వణునకుఁ గలదో లేదో.

23: *ద్విత్వం చ [1]తథానుకరణస్య చ.

---

* అహమాదీనాం వా ద్విత్వమ్. చిం.2-19.
అహమాదీనాం వా చ్యనుకరణే ద్విత్వమ్. అం.కౌ.సన్ధి.21.
[1]. అనుకృతే శ్చ-అహమాద్యనుకరణస్య వా ద్విత్వం స్యాత్. సా.త్రి.శ.సన్ధి.32. ద్విత్వ మ్కు.వై.చం.సన్ధి.23.

ద్వి రాదేః పరస్య- ఆమ్రేడితాలు ప్తసన్తా పార్థకపద స్యాద్యక్షరపరవర్ణ స్య ద్విత్వం వా స్యా(సన్ధి.31) త్తనులక్షణమును జూడ నిచట (23.సూ.) 'ద్విత్వం చ' యనునది ప్రత్యేకసూత్రముగాఁ జూపవలసియుండె. అపుడు దీనియర్థ మిట్లు గావలె.

ద్విత్వం చ -

ఆమ్రేడితపరస్య=ఆమ్రేడితము పరముగాఁ గలిగిన, ఆదేః= మొదటిశబ్దము యొక్క, పరస్య=చివరివర్ణమునకు, (వా=వికల్పముగా) ద్విత్వమ్, చ=ద్విత్వము నయిత మగును.

'ఆమ్రేడితపరస్య, పర స్యాదేః' (22) వా(20) యనునవి పూర్వమునుండి యనువర్తించును.

ఆమ్రేడితము పర మైనమొదటిశబ్దము చివరివర్ణమునకు ద్విత్వము గూడ వచ్చును. ఈసూత్రమునందలి'చ'శబ్దముచేఁ బూర్వోక్త మగులోపముతోపాటు, ద్విత్వము వగు నని యర్థ మగు. కాఁగా లోపమువలె నీద్విత్వమును బూర్వశబ్దాంత్య వర్ణమునకె కావలె. కాని యట్టిస్థితి లక్ష్యములందు మృగ్యము. సా.త్రి.శ. పరశబ్దాది వర్ణమునకు ద్విత్వమును జెప్పి 'కట్ట' యన్న దుదాహరించె. అది యెల్లఁ బూర్వ సూత్రము నాశ్రయించియుండె. అందలియనౌచిత్యస్థితి నాగ్రంథమునఁ జూతము. కట, కట్ట యనువానిప్రక్రియ కిచట సందర్భమును మృగ్యము.

తథా = అట్లు, అనుకరణస్య చ = అనుకరణమునకును, ద్విత్వమ్ చ = ద్విత్వము సైత మగును.

సాధారణముగా సంస్కృతవాక్యమె తెలుఁగున ననుకరింపఁ బడుట ప్రసిద్ధము. "సదాదయో యోగ్యా స్స్యుః" (1-40) అని సదా- మొ॥ కొన్ని (యవ్యయములు) దప్ప సంస్కృతము తెలుఁగునఁ గూర్చి ప్రయోగింపరాదు. 'సంస్కృతాఙ్గం వి నాన్య త్తు ప్రయో క్తవ్యమ్' (1-39) అనుకరణమునందలియీద్విత్వవిధానముచే సంస్కృతపద(వాక్య) మనుకరణమునఁ బ్రయోగింపవచ్చు నని తెలియనవు.

అనుకరణమునకు ద్విత్వ మని సామాన్యముగా లక్షణమునఁ జెప్పఁబడినను 'తథా' యనుదానిచేఁ బూర్వ్యలక్షణమునవలె (ఆదేః పరస్య) ననుకృత మగుసంస్కృతపద(వాక్య)ముతుది (వర్ణమునకు, నదియు) హల్లునకు మాత్రమె యగు నని లక్ష్యానుగుణముగా గ్రహింపవలెను.+

చిం.లో నీసందర్భమున 'నాద్యస్యామ్రేడితే ఒ న్త్యలోప శ్చ' యనువిధికి వెంటనే 'అహమాదీనాం ద్విత్వమ్' (లోపో నమఆదికే విసర్గస్య) అనులక్షణ ముంటయునుబట్టి (ఇటు నటుగా అం.కౌ.లోను నీక్రమము గానఁబడు) 'ద్విత్వం చ తథానుకరణస్య చ' యనునది మొ త్త మొకేసూత్రముగా గ్రహించు టుచిత మని పించెడి. పరిశీలింపఁదగును.

+ 'అనుకరణస్య' యనుచోటిషష్ఠిని స ప్తమిగాఁ బరిణమింపఁజేసి యనుకరణము (అను అనుశబ్దము) పర మగుచుండఁగా- నని యర్థ మగు. లేదా పూర్వసూత్రము నుండి 'ఆదేః పరస్య' యనున దనువ ర్తింపఁజేసికొనిన నను(శబ్ద)కరణమునకు ముందటిశబ్దముయొక్క- చివరివర్ణమునకు- అని యర్థ మగు నేమొ పరిశీలింపవలె. హల్లున కని యపుడును విశేషముగాఁ జెప్పకొనవలెను. సా.త్రి.శ. ఇట్లు చేయలేదు. అథర్వణుఁ డే మిద్దేశించెనొ.

దాసోऽహమ్ + అని. అనుచో సంస్కృతవాక్యాంతమునందలి మకారమున కీసూత్రముచే ద్విత్వము (అదేహల్లు మ త్తోకటి)రాఁగా దాసోऽహ మ్మని.

సా.త్రి.శ.లో నృసింహకవి యీద్విత్వము వికల్పముగాఁ జెప్పెను. వికల్ప మగుట సాధారణము గాదు గావునఁ బూర్వము (20సూ.)నుండి 'వా'శబ్దము ననువ ర్తింపఁజేయుఁదగ దని తోఁచెడి.

మకారేతర మగుహల్లున కీద్విత్వము నిత్యమె. కిం తత్ + అనె- కిం త త్తనె. క స్త్వమ్ + అనె- క స్త్వ మ్మనె ననుచో ద్విత్వము నిత్యము. (బాల.సంధి.54) కాఁగాఁ గొన్నియెడల (అహమాదుల) మకారమునకు మాత్రమె ద్విత్వము వికల్పము. (సా.త్రి.శ. ఎల్లెడ వికల్పముగాఁ జూపె.) దాని నీలక్షణమునందలి'చ'శబ్దముచే సాధింప వచ్చు. 'చ'శబ్దము ననుసరించి ద్విత్వము రానిపక్షమున 'దాఁసోऽహ మనె.'

విసర్గస్య చ నస్య స్యా ద్వా హలో బిన్దు రిష్యతే
హలి సర్వేషాం ద్విత్వం చ వర్గాద్యానాం తతః పరమ్ —7

24. *విసర్గస్య చ

అనుకరణస్య = అనుకరణముయొక్క, విసర్గస్య చ = విసర్గమునకు సైతము, లుక్ = లోప మగును.

'మో ర్లు క్ప్లుతౌ' యనుసూత్రమునుండి 'లు' క్కనునది పూర్వపు 'ద్విత్వం చ తథానుకరణస్య చ' యనుసూత్రమును విడచి మండూకప్లుతితో నీసూత్రమున నన్వయించును.(ఇటనె 'లుగ్విసర్గస్య'

---

* లు గ్విసర్గస్య- (నమః ప్రభృతీనాం విసర్గస్య లోప స్స్యాత్
సా.త్రి శ.సన్ధి-40; వై.చం.సన్ధి.2.
నమః ప్రభృతే ర్లు గ్విసర్గస్య. అం కౌ.సన్ధి.22; లోపో నమఆదికే విసర్గస్య.చిం.2.20.

యని చెప్పిన భాగుండెడి దనసించు.) పూర్వసూత్రమునుండి 'యనుకరణస్య' యనునది యనువర్తించును.

అనుకరణమునందు సంస్కృతవాక్య(పద)ము తుదివిసర్గకు లోపము వచ్చు నని సూత్రాభిప్రాయము.

'నమః+అనుచు' ననుచోఁ బ్రస్తుతలక్షణముచే విసర్గము లోపింపఁగా నమ+అనుచు. (సంస్కృతీయాకారమునకు సంధి జరుగదు) 'ప్రాణానాం యశ్చ'(3-31) యని యకారము చేరి 'నమ యనుచు' నని యగు. విసర్గలోపము నిత్యము.

24. *నస్య స్యా ద్వా హాలః.

నస్య హాలః = నకారవ్యంజనమునకు, లుక్ = లోపము, వా = వికల్పముగా, స్యాత్ = అగును.

'మో ర్లు క్వణా' యను(21)సూ.నుండి 'లు' క్కనుదళ మిం దనువర్తించు. (ఏకపద ఇతి నివృత్తమ్, భేదతః- అనులక్షణములను బట్టి పదాంతమున ననునర్థము సిద్ధించు.) 'నో ద్రుతాభిధ' (1-35) యని నకారముపొల్లునకు ద్రుత మని పేరు. కావున నిటఁ జెప్పఁబడినది ద్రుతలోప మగు.

పదముతుది నున్న నకారముపొల్లునకు (ద్రుతమునకు) వికల్పముగా లోపము వచ్చును.

వచ్చెన్+గణపతి- యనుచో నీసూత్రముచేఁ బదాంతము నందలినకారము లోపింపఁగా 'వచ్చె గణపతి'. వా- యనుటచే

---

* నో హలి వా, న పరుషే పుష్పదన్తస్య సా.త్రి.శ.సన్ధి.39,41.
లు గ్వా ద్రుతప్రకృతికా త్పరత స్సరళే స్థిరే చ నస్య స్యాత్.చిం.2.35.
ద్రుతిన స్థిరసరళేషు నస్య వా లుక్. అం.కౌ.సన్ధి.33.
స్థిరసరళయో ర్ద్రుతస్య. వై.చం.సన్ధి.27.

లోపము రానిపక్షమున 'వచ్చెన్ గణపతి' యని నకార మట్ల యుండును.

'నస్య' యన్నను లోపించునది హల్లే. మఱల 'హలః' అను టేల? ఇట సా.త్రి.శ.లో "నో హాలి వా" యని "హాలి" శబ్దము ప్రయుక్తము. ఇటఁ గూడ నట్లె చెప్పఁబడియుండునా? వ్రాఁతప్రతుల "హలః" అని యుండె. దీనిచొప్పున నిమిత్తము నిర్దేశింపఁబడకుండుట నజ్ఝలవసానముల నేది పర మైన నీకార్య మగును. "లు గ్వాకాన్త ద్రుతస్య" యని సా.త్రి.శ.లోఁ జెప్పఁబడినయవసానద్రుతలోప మిటఁ జెప్పఁబడినట్లు గా నరాదు.

సా.త్రి.శ.లో "హాలి" యనుసామాన్యనిర్దేశమువలన సరళ స్థిరములతోపాటు పరుషము పర మయినను ద్రుతలోపము రావలసి యుండ "న పరుషే పుష్పద న్తస్య" యని చెప్పఁబడె. ఇంకను "కిఞ్చ సూత్రే హాలీత్యు క్త్వా ద్రుతస్య పరుషాక్షరే పరే లోపే ప్రాప్తే సతిపరనిత్యాన్తరఙ్గాపవాదానా ముత్తరోత్తరం బలీయ -ఇతి న్యాయేన పుష్పద న్తసూత్రస్య ప్రబలత్వా త్తస్మి న్పరే నకారస్య న లుక్స్యా దితి బోద్ధవ్య" (సా.త్రి.శ.సన్ధి.41) మ్మని చెప్పఁబడె. అనఁగా "హాలి" (నో హాలి వా) యని చెప్పఁబడినలక్షణము పుష్పదంతునకుఁ బూర్వులు చెప్పినది. ఇట నథర్వణునిసూత్రమున నట్లు చెప్పఁబడిన, నాపూర్వమతమునె యథర్వణుఁడు చెప్పె ననవచ్చు. కాని "పుష్పద న్త స్తు య దాహ ప్రయోగో నామ లోకావిరోధి సలక్షణ"మ్మని (లి.కాం.) యథర్వణుఁడు పేర్కొనుటఁబట్టి పుష్పదంతునిగ్రంథము నథర్వణుఁడు పరిశీలించియే యుండె నని స్పష్టము. అయ్యుఁ బరుష పరకతలో ద్రుతలోపము నథర్వణుఁడు నిషేధింపలేదన నిది యాతనికి సమ్మతమ యనవలె.

సా.త్రి.శ.లో నథర్వణునిభారతమున "నొచ్చిపోవె కరుణ

సూచి' యని 'పోయెన్ + కయంబు' యనువో బహువచనకతయందుఁ ప్రాసస్థానమున నకారము లోపించుట చూపఁబడె. భారతకర్త యగు నథర్వణుఁ డీ. త్రి.శ.కర్తయే యైనఁ బహువచనకర్మతలోప మీతనికి సమ్మత మగుట నిర్ధారింపవచ్చును.

ఇఁక మిగిలినది యచ్చు. అచ్చు పర మగునపుడు నకారమునకు లోపము నితరులు సమ్మతింపలేదు. బహువచనకతయందువలె నథర్వణుఁడు స్వరపరకతయందును లోపించు నని యెంచెనో. నిశ్చయింప నాధారము మృగ్యము.

'నస్య స్యా ద్వా హలి' యని చెప్పియుండు ననుటయును బరిశీలింపఁదగినదే. 'బిన్దు రిష్యతే హలి సర్వేషా' మ్మని తరువాతి సూత్రమున 'హలి' యని చెప్పఁబడుట నిట నట్లు చెప్పఁ డనియు వ్రాఁతప్రతుల నున్నట్లు 'హలః' అనియు చెప్పె ననియు నిశ్చయింప రాదు. పూర్వోహాపం చాదిపరే, యనుచో "అది పరే" యనియుఁ బిదప వెంటనే "పరరూపం చ వా స్యదా" యని "అదా" యనె. అట్లే యిట వెంట, వెంట "హలి" యని చెప్పుట విరుద్ధ మన నవకాశము లేదు. పరిశీలింపఁదగు.

26. *బిన్దు రిష్యతే హలి[1]

---

* బిన్దు స్సోమచన్ద్రస్య. పదాన్తస్య మ్రుతస్య పూర్ణబిన్దు స్స్యా ద్ధలి పరే సోమచన్ద్రస్య మతే- సా.త్రి.శ.సన్ధి.44.
నస్య వా బిన్దుశ్చ; బిన్దు శ్చాపాద్యాణామ్. అం.కౌ.సన్ధి.26,35.
త ద్ధ్రితశ్చ బిన్దు స్స్యాత్; బిన్దుం ప్రవద న్తి తం క్వచి త్కేచిత్.చిం.2.21,27.

[1]. సా.త్రి.శ.లో 'సోమచన్ద్రస్య' యని యుండుటను బట్టి (ఇట్లే అం.కౌ.35,చిం.27) బిన్దు రిష్యతే హలి సర్వేషా' మిత్యాదిప్రస్తుతశ్లోకమున 'సర్వేషా' మ్మనునది బిందు స్థలమున నన్వయింపకుండఁ బట్టుమునకు నకారమునకు జెప్పుతరువాతివాక్యము లోని కన్వయించుట యుచిత మని యట్లు చేయఁబడినది.

హాలి = హల్లు పరమగుచుండఁగా, నస్య (హాలః) = నకార (వ్యంజన)మునకు, వా = వికల్పముగా, బిన్దుః = బిందువు, ఇష్యతే = సమ్మతింపఁబడుచున్నది.

“నస్య స్యాద్ వా హాల” యనుపూర్వసూ.నుండి “నస్య వా (హాలః)” యనుపదములు ఇం దనువర్తించు.

బిందు వనఁగా ననుస్వారము. అనుస్వారమునకు బిందు వను సంజ్ఞ సీవ్యాకరణము చెప్పఁబడ లేదు. ప్రాకృతమునను నీసంజ్ఞ యున్నను నాంధ్రశబ్దాదికములు గొందఱు ప్రత్యేకముగఁ జెప్పిరి. అధర్వణునకుఁ బూర్వపుటాంధ్ర వ్యాకరణములను జెప్పఁబడియుండ నవు. ముత్తముపై బిందు వన ననుస్వారము. “అనుస్వారా చ” (1-13) యనులక్షణముచేఁ దెలుఁగున బిందువు ఖండము, పూర్ణము నని రెండువిధములు. ఖండ మని కాని, పూర్ణ మని కాని ప్రత్యేకించి చెప్పక, “బిన్దు” వని సామాన్యముగాఁ జెప్పుటచే నిట ఖండపూర్ణ బిందువులు రెండును గావలె. కాని యీలాక్షణికు లెల్లెడఁ బూర్ణ బిందువునె సంస్కృతానుసారముగా నుద్దేశించి రనిపించెడి. సా.త్రి.శ. వివరణమునఁ బూర్ణబిందు వనుట గమనింపనవు. హ్రస్వవక్రములు సంస్కృతమున లేమి “ఎ, ఒ” ఇత్యాదిగ దీర్ఘములు నిర్దేశించినపుడు లక్ష్యానుగుణముగ, హ్రస్వమును (చిం.హల్.81) నుభయమును (చిం.క్రియ 45) గ్రహింపఁబడినట్లు యిటఁ గూడ బిందు వన లక్ష్యానుగుణముగనె ఖండమో, పూర్ణమో, యుభయమో గ్రహింపవలె నని సించెడి. సంస్కృతమునఁ బూర్ణము మాత్రమె యుంటఁ దదనుగుణముగా దానినె సూత్రార్థవివరణమున వ్యాఖ్యాతలు పేర్కొందు రనఁదగు.

హల్లు పర మగునపుడు నకారమున కనఁగా (నో ద్రుతాభిధః) ద్రుతముస్థానమునఁ బూర్ణబిందువును వికల్పముగా నగును.

"రాముఙ్+జానకీపతిన్" అనుచో సూ.చే నకారముస్థానమున నిండుసున్న యయి "రామూం జానకీపతిన్". వా- యనుటచే బిందువు రానిచో నకార మట్లె యుండు. రాముఙ్ జానకీపతిన్. బిన్దురిష్యతే యనుచో "ఇష్యతే" యనుదానింబట్టి పూర్వసూ.చే నగు లోపము సాధారణ మని తెలియనగు. 'రాము జానకీపతిన్'.

పరుష(ఆదేశసరళ)పరకతలో నీబిందువు రెండువిధములుగ, ఖండపూర్ణములుగ నుండుటయు నితరస్థలములఁ బూర్ణ మొక్కటె యైయుండుటయు లక్ష్యానుగుణముగఁ దెలియవలెను.

హ ల్లేది పర మైన బిందు విట సామాన్యముగఁ జెప్పఁబడె. స్థిరములలో వర్గయుగ్మపరకతయందె పూర్ణబిందువు సూరి పేర్కొనె. (బాల.సంధి.19)చిం. మొ॥ నీవ్యాకరణములు సామాన్యముగన విధించె. 'వంద్యం నారాయణు' నని యుండునా? లక్ష్యానుగుణముగ 'వా'శబ్దమునకు వ్యవస్థ చేయనగు, వ్యాకర్తలయభిప్రాయమును విచారించి.

హలి- యనుటచే స్వరానసానపరకతలో బిందువు లేదు. రాముం ఆశ్రయింతుం- అనురీతి నుండదు.

'సర్వేషా' మ్మనుపదము (తరువాతివాక్యమునుండి) నీసూత్రముతో నన్వయించిన- హల్లు పర మగునపుడు బిందువు సర్వలాక్షుణికసమ్మత మనునర్థముచేఁ బూర్వసూత్రోక్త మగులోపము సర్వసమ్మతము గా దనియు, ననఁ బరుషపరకత్వమున ద్రుతలోపము కొందఱు లాక్షణికుల కసమ్మత మనియు నర్థము చెప్ప వీలు గలదు. అది లక్షణకర్త యుద్దేశించె ననుట కాధారము నెదుకవలె.

27. *సర్వేషాం జశ్త్వం చ వర్గాద్యానాం తతః పరమ్.

తతః, పరమ్=అపిదప (లోపబిందువిధులయనంతరము) సర్వేషామ్ = లాక్షణికు లెల్లరమతమునను, వర్గ, ఆద్యానామ్ = వర్గల యందలి మొదటివర్ణములకు, జశ్త్వమ్ చ=జశ్త్వముగూడ వచ్చును.

ఇంతకుఁ బూర్వము నకార(ద్రుత)మున కగు (లోపబిందుశద భావ)కార్యములు చెప్పఁబడినవి. పిదప నిట నాద్రుతముకంటెఁ బర మైన(వర్గాద్య)వర్ణముల కగుకార్యము చెప్పఁబడుచున్నది.

నకార(ద్రుత)ముకంటెను, దాని కాదేశ మైనబిందువుకంటెను బర మయియున్నవర్గాద్యవర్ణములకు జశ్త్వ మగుట సర్వలాక్షణిక సమ్మతము. వర్గాద్యవర్ణము లనఁగా- కచటతప- యనునైదువర్గముల కును మొదట నున్న వగు 'కచటతప' యనుహల్లులు. జశ్- అను ప్రత్యాహారము (జబగడదశ్) 'జబగడద' యనువర్ణములను దెలుపును. (పరుషసరళస్థిరసంజ్ఞ లీవ్యాకరణమునఁ గానరావు) సావర్ణ్యము ననుసరించి 'కచటతపలస్థానమునఁ గ్రమముగా -గజడదబ' యనునవి యాదేశముగా వచ్చును.

కృష్ణున్+కంజాక్షు ననుచో నకారము (లోపింపనిపక్షమున, 24సూ.)నకుఁ బర మైయున్నకవర్గాద్య మగుకకారమున కీసూత్రముచే జశ్త్వ మనఁగా సావర్ణ్యమునుబట్టి గత్వము (కకారస్థానమున గకారము) రాఁగా 'కృష్ణున్ గంజాక్షున్'. ఇట్లే 26.సూ.చే నకారమునకు బిందువు వచ్చి 'కృష్ణుం+కంజాక్షు' నని యుండఁగా బిందువునకుఁ

---

* జశ్త్వం పరుషస్య- పదాన్తా ద్ద్రుతా త్పరస్య పరుషస్య జశ్త్వం స్యాత్. సా.త్రి.శ.సన్ధి.45. ద్రుతిన ఆదే స్తృతీయః. ఆం.కౌ.సన్ధి.25.

పరుషా ద్రుతప్రకృతికా త్సరళా స్స్యుః- -. చిం.2.21.

ద్రుతా త్సరళాః పరుషాణామ్. వై.చం.సన్ధి.26.

బర మైనకకారమున కిసూత్రముచే గకార మై[1] 'కృష్ణం గంజాఘున్'.

(బిందులోపములనలెఁ గాక) ఈకార్యము (సర్వసమ్మతమును) నిత్య మగుటచే. 'కృష్ణున్ కంజాఘున్, కృష్ణుం కంజాఘు', నని జశ్త్వము రానిరూపము లుండవు.

ఇచ్చటినకారమునకు లోప(25సూ.) మగుపక్షమున నది యే రూపమునను గనఁబడకుండుటంజేసి మీఁదికచటతపలకు జశ్త్వము గలుగ దని గ్రహింపవలసియున్నట్లు తోఁచెడి. (తతః పరమ్?) ఇందు వలననె 'పోయె కరుణ లేక' యనునథర్వణాచార్యునిప్రాసప్రయోగ మున నకారము లోపింపఁగా మీఁదికకార (గకారముకాక) మట్లె యుండె. లేనిచో "పోయె గరుణ" యని యై ప్రాస తప్పు. 'వికల్పేన ద్రుతే లోపే పరుషాః స్సరళే పరే' (వ్యా.సం.స.301) యని యొక మతము. లోకవ్యవహారము మఱియు నాఁటిలిఖితస్థలములఁబట్టి యిట్లు పేర్కొనఁబడియుండు నేమొ. పరుషములకు సరళము లగుట నిత్యము, కాఁగా ముందఱిద్రుతము లోపింప దని యనంతరవ్యాకర్తలమతము.

వత్వం చ పబయో స్సత్వం చజయో స్స్యా ద్వికల్పితః
ప్రథమాయాః పరే తత్సే చయో న స్యు ర్జశ స్సదా —8

---

[1]. సిద్ధా చ్చ— ద్రుతప్రకృతినకారసంబన్ధిన స్సిద్ధబిన్దోః పరస్య పరుషస్య జశ్త్వం స్యాత్. రాముం గరుణానిధిన్ - - - సా.త్రి.శ.సన్ధి.46.
అనుస్వారా చ్చ- బిన్దోః పరుషా స్సరళా ఏవ స్యుః.
రాముం గరుణా- - ఆం.కౌ.సన్ధి.36: (చిం.2.22)

 2.5.27

25. [1]వత్వం చ పబయో [2]స్సత్వం చజయో స్స్యా
ద్విభక్తితః ప్రథమాయాః.

ప్రథమాయాః విభక్తితః=ప్రథమావిభక్తికంటెఁ బరముగా నున్న, పబయోః=పకారమునకును, బకారమునకును, వత్వమ్ = వత్వము, చజయోః = చకారమునకును, జకారమునకును, సత్వమ్ చ=సత్వమును, స్యాత్ =అగును.

ఇందు రెండంశములు చెప్పఁబడుచున్నవి. 1. ప్రథమావిభక్తికంటెఁ బరముగా నున్నపకారముయొక్కయు, బకారముయొక్కయు స్థానమున వకారము వచ్చును.

రాముఁడు+పల్కె- ననుచోఁ ప్రథమమీఁదిపకారమునకు వకారము రాఁగా- రాముఁడు వల్కె.

'కృష్ణుఁడు + బల్లిదుఁ' డనుచోఁ ప్రథమమీఁదిబకారము యొక్క స్థానమున వకారము రాఁగాఁ గృష్ణుఁడు వల్లిదుఁడు. (సా.త్రి.శ.సంధి.51).

(సా.త్రి.శ., ఆం.కౌ.ల ననుసరించియు) ఈకార్యము నిత్యమనియె యీవ్యాకర్తలు తలఁచిరని తోఁచు. రాముఁడు పల్కె, నిత్యాదులును సాధువులుగా నీకార్యము వికల్పముగాఁ జెప్పఁదగు.

2. ప్రథమావిభక్తికంటెఁ బరముగా నున్నచకారముయొక్కయు, జకారముయొక్కయు స్థానమున సకారము వచ్చును.

---

1. వః పబయో రాదేః- (ప్రథమావిభక్తేః పరయో ర్ద్వేశ్యనామాదిపబయో ర్వ స్స్యాత్.) సా.త్రి.శ.సన్ధి.28, ఆం.కౌ.సన్ధి.28.

2. స శ్చజయోః- సా.త్రి.శ.సన్ధి.52, ఆం.కౌ.సన్ధి.29.

[గసడదవా స్స్యుః ప్రథమామాత్రాత్- - చిం.2.23

- - ప్రథమామాత్రా ద్గసడదవాః. షై.చం.సన్ధి.32]

రాముఁడు+చెప్పెను- రాముఁడు సెప్పెను.

శివుఁడు+జింక ధరించె- శివుఁడు సింక ధరించె. మొ॥

ప్రథమమీఁదిచకారము సకార మగుటయు, పకారము వకార మగుటయుఁ బ్రసిద్ధము. గసడదవాదేశసందర్భమున వ్యాకర్త లెల్ల రిది పేర్కొనిరి. కాని 'బజ'లకు 'వస' లిట్టి విశేషము కృష్ణుఁడు వల్లిదుఁడు, శివుఁడు సింక ధరించె ననునీతి వానాఁట జనవ్యవహార మున నుండె నేమొ తెలియకున్నది.

'తత్సే చయో న స్యు ర్జశ' (39) యనువక్ష్యమాణలక్షణ మునుబట్టి ప్రథమమీఁదిసంస్కృతసమేతరశబ్దముల 'ప,బ,చ,జ'లకే యీకార్యము. ఆసూత్రమునఁ దత్సమబజలకు వసాదేశనిషేధము లేకుండుట గమనింపఁదగు.

చయ్యలకు జస్సు లగుచో, కచటతపలకు గజడదబ లగు, న ట్లయిన జబలకే యీసవలా? (భేద మటసే) అట్లు గావలసియున్న జబలకు సవ లగు నని తలఁచిన 'శివుఁడు సింక ధరించె, కృష్ణుఁడు వల్లిదుఁ' డని యుదాహరింపరాదు. కాని య ట్లని నిర్ణయింప లక్షణ మున నాధారమును వ్యాగ్యము. (చూ.సా.త్రి.శ.,అం.కౌ.)

కాఁగా జబలకు సవలను విధించుటలో నీలాక్షుఁణికులమత మే మైయుండునో యింకను నిశితముగాఁ బరిశోధింపవలసియున్నది. చిం. దీనిని సవరించి గసడదవలుగాఁ జెప్ప టెంతయు నుచితము.

29. *పరే.

---

* పరే చ- అన్యేషాం దేశ్యనామాదిపరుషాణామ్, ప్రథమావిభక్తేః పరతః పరే సరళా స్స్యుః- సా.త్రి.శ.సన్ధి.53. గడదాశ్చ (ప్రథమామాత్రాత్). అం.కౌ.సన్ధి.30. [గసడదవా స్స్యుః ప్రథమామాత్రాత్ (అత్మాస్మదో ర్వే నై వై తే)చిం.2.23. (అస్వాస్మదః) ప్రథమామాత్రా ద్గసడదవాః. వై.చం.సన్ధి.32]

ప్రథమాయాః విభక్తేః=ప్రథమావిభక్తికంటెఁ బరముగా (నున్న) పరే=(ఇతరములకు) ఇతరము లగును.

పూర్వసూ.నుండి "ప్రథమాయాః విభక్తేః" యనున దిట నన్వయించును. పూర్వోత్తరవాక్యములనుబట్టి దీనియర్థము నిట్లు దెలియఁదగు. "తత్సే చయో న స్యు ర్జశ" యనుతర్వాతిసూత్రమును బట్టి కచటతప(చయ్యు)లకు గజడదబ(జశ్శు)లగు. పరే- ఇతరము లనఁగాఁ బూర్వోక్తమునకు భిన్నములు. "వత్వం చ పబయోః,సత్వం చజయోః" యనుపూర్వలక్షణమున కచటతప(చయ్యు)లలో చప లుక్తములు. కాఁగా నితరము లన 'కటత'లు. వత్వసత్వము లనుచో జబగడద(జశ్శు)లలో నేదియు నుక్తము గాకున్నను ('పబయోః, చజయోః' యనుచో జబలు నుక్తములు లన్న వానికంటె నితరములు) కటతలకు సావర్ణ్యమునుబట్టి 'గడద'లె గ్రహింపఁబడు.

కానఁ బ్రథమమీఁదికటతలకుఁ గ్రమముగా గడద లగు(నిత్యముగా)నని ప్రస్తుతలక్షణము తాత్పర్య మగు.

క-గ: కృష్ణుఁడు+కనుగొనె- కృష్ణుఁడు గనుగొనె.

ట-డ: తమ్ముఁడు + టెక్కెము దాల్చె-
తమ్ముఁడు డెక్కెము దాల్చె.

త-ద: శ్రీరాముఁడు+తలఁచినచోటు -
శ్రీరాముఁడు దలఁచినచోటు.

30. *తత్సే చయో న స్యు ర్జశ స్సదా.

---

* వికృతే స్తత్సచయ శ్చ- వికృతిప్రథమావిభక్తేః పరత స్తత్సపరుషాణాం పస వరణా వ స్యుః. సా.త్రి.శ.సన్ధి.55.

న వికృతిపదా దాద్యానామ్. - - పరుషాణాం సరళా న స్యుః. ఆం.కౌ.సన్ధి.32.

న వికృతిశబ్దా త్పరత స్సాంస్కృతికానాం భవ న్తి గసడదవాః. చిం.2.24.

నాసంస్కృతా త్సంస్కృతస్య. వై.చం.సన్ధి.34.

ప్రథమాయాః విభక్తేః = ప్రథమావిభక్తికంటెఁ బరముగ నున్న, తత్సే = సంస్కృతసమశబ్దములయందలి, చయః = చయ్యుల స్థానమున, జశః=జశ్శులు, సదా=ఎప్పుడును, న స్యుః=రావు.

చయ్ప్రత్యాహారముచే (చటతకప) 'కచటతప'లు, జశ్ ప్రత్యాహారముచే (జబగడద) 'గజడదబ'లు బోధింపఁబడు. ప్రథమాంతముకంటెఁ బరముగా నున్న, సంస్కృతసమశబ్దము మొదటి కచటతపలస్థానమున గజడదబలు రావు. 27,28,సూ.లచేఁ బ్రాప్తించు నాదేశము నీసూత్రము నిషేధించుచున్నది.

'మా వేల్పు+కమలాపతి' యనుచో 'పరే' (28)యనుసూ.చే కకారమునకు గకారము రావలసియుండఁగా నిది సంస్కృతసమ శబ్దమునందలిది కావునఁ బ్రస్తుతసూత్రముచే నిషేధింపఁబడి 'మా వేల్పు కమలాపతి' యని యట్లె యుండు. ఇట్లె 'దొర టంకాయు ధుఁడు, తల్లి తరుణాంగి,' మొ॥.

"మీతండ్రి చంద్రశేఖరుఁడు, పూవిల్తుఁడు పుణ్యాత్ముఁ" డనుచో 27.సూ. చపజబలకు సవాదేశమును జెప్పినది. ఈసూత్రము చయ్యులకు జశ్నిషేధమును చెప్పినదె కాని చపజబలకు సవనిషేధ మును జెప్పుట లేదు. జశ్శులలో జబాదేశము పూర్వోక్తము గామి వానికిఁ బ్రాప్తియు లేదు. అట్లని "నీవు స(జ)నకుఁడవు, తండ్రి వ(బ)లశాలి" యని యగుట సమ్మతమా? సా.త్రి.శ.లో "సూత్రే చకారగ్రహణం బజయో రపి వత్వసత్వనిషేధార్థ మితి జ్ఞాతవ్య" మ్మని వివరింపఁబడె. ఇట సూత్రమున (చశబ్దము లేమి)"సదా" యను దానిచే నాయర్థము సంగ్రహింపవలె. లేదా జశ్నిషేధము (జబలకుఁ బ్రాప్తి లేమి)జబలకు విధించిన సవలకు వర్తిల్లు ననుకొనవలె. ఇట్లె చపలకును.

ఇందుఁ బరశబ్దము "తత్స" యని నిశ్చయింపఁబడె. కాని

ప్రథమాంత మగుపూర్వశబ్దము నియమింపఁబడలేదు. కానఁ బూర్వశబ్దము సంస్కృతసమ మైనఁ దద్భిన్నమ మైనను బై నున్నకచ(జ)టతప(బ)లకు గసడదవలు రావు. సా.త్రి.శ.లో నృసింహకవి రాముఁడు కరుణానిధి, కృష్ణుఁడు చంద్రధరుఁడు. హాలి టంకధారి"యిత్యాదిగాఁ జూపినయుదాహరణము లీయంశమునే నిరూపించు. కాని పిదప (ఆం. కౌ. లోను) నచ్చ తెనుఁగు ప్రథమాంతముపైనె యీనిషేధమనియు, దత్సమప్రథమాంతముపైని దత్సమపరుషములకు గసడదవ నిషేధము లేదనియు గుర్తింపఁబడె. "రాజ్యశ్రీ వాలింపఁగ."

ఇంకఁ బర మైన "తత్సమములయందుఁ" జేసినయీనిషేధము వలన, సంస్కృతసమసమేతరములకుఁ బర మైనసమేతరశబ్దము మొదటి కచ(జ)టతప(బ)లకుఁ బూర్వలక్షణము(27,28)లచే గసడదవ లగును. కృష్ణుఁడు గనుగొనె, తండ్రి గాచె. మొ॥

చిం.ప్రభృతులలోను నీయాదేశము నిత్య మనునభిప్రాయముతోన చెప్పఁబడినట్లు తోఁచెడి. (వి.వి. కొన్ని యెడల వికల్ప మన్నది.)

✓ **అజ్వ త్పదాదియస్య స్యా త్ప్రాణానాం యశ్చ వస్య తు**
ఓష్ఠ్యాచి తద్వ త్కార్యం స్యా త్పద్యాద్యే స్తు క్వచి న్న లుక్ -9

31. *అజ్వ త్పదాదియస్య స్యాత్.

పదాదియస్య=పదము మొదట నున్న యకారమునకు, అజ్వత్, స్యాత్ =అచ్చునకువలెఁ గార్య మగును.

"అజ్వత్" అనఁగా నజ్వత్ "కార్య" మని గ్రహింపవలె.

---

* యః ప్రాణవత్-అతత్సనామాద్యయకారస్య ప్రాణవ త్కార్యం స్యాత్. సా.త్రి.శ.పరి.30

ద్రుతిన స్సర్వత్ర యోఽచ్– ఆం.కౌ.సన్ధి.37.

సర్వ త్రాజ్వ త్కార్యం జ్ఞేయం యస్య (ద్రుతప్రకృతికేభ్యః) చిం.2.28.

ఓష్ఠ్యస్వరవకారస్య యకారస్య పదా త్పరే లోప స్స్యాత్. త్రి.శ.1-33.

"వస్య తు ఓష్ఠ్యాచిత్వే తాత్కార్యం స్యాత్" త్తనువక్ష్యమాణలక్షణము నిందు కాధారము గాఁగలదు.

పదము మొదటియకారమున కచ్చునకువలెఁ గార్య మగు. యితఁడు, యెవఁ డనురీతిగాఁ బదము మొదటి ఇ, ఈ, ఎ, ఏలకుఁ బూర్వమున యకారోచ్చారణము గలదు. దాని కచ్చువలెఁ గార్య మగు ననఁగా ఇఈఎఏలకు ముం దున్నయకారము లోపించి యచ్చు (ఇఈఎఏ)లు నిలిచియుండు నని గ్రహింపఁదగు. "పద్యాదే స్తు క్వచి న్న లు" కను(33)వక్ష్యమాణలక్షణమునుబట్టి యిట నజ్వత్కార్య మనఁగాఁ బదాదియకారము లోపించుట (మీఁదియచ్చు నిలుచుట) యని తెలియనగుచున్నది.

"యెప్పుడు"- అనుచో నీలక్షణముచే (పదాది) యకారము లోపించి ఎప్పుడు, ఇట్లే (యి)ఇతఁడు, (యీ)ఈమె, (యే)ఏమి మొ॥

[1]"ఓష్ఠ్యస్వరవకారస్య యకారస్య పదా త్పరే లోప స్స్యాత్" (1-33) త్తనునది వేఱొకపదముకంటెఁ బర మైనపుడు పదాదియకారమునకు లోపమును జెప్పుచున్నది. కావున నిట దేనికిఁ బరముగ లేకున్నస్థలము లక్ష్యము గావచ్చు నని సా.త్రి.శ.నుబట్టి యూహింపవలసియున్నది. [2]కాని యీ రెండుచోట్లఁ గార్య మొక్కటి యైనపుడు వేఱుచేసి చెప్ప నేల? సా.త్రి.శ.లోను సిట్టిపునరుక్తి గమనింపనవు.

"పదా త్పరే" యనునియమము లేకుంట వేఱొకపదమునకుఁ

---

1. ఈమొద లగు వివరణము 32సూ.వద్ద వువూవొవోలవిషయమునను యథోచితముగా ననుసంధింపఁదగు.

2. పదమునకుఁ బర మైనపుడు చెప్పిన 1-33సూత్రస్థలమున నజ్వత్కార్యమును, నిచట యలోపమును జెప్పినఁ గొంత మే లేమో. దేనికిఁ బరము గాక మొదట నున్నపుడు సంధి మొ॥ అచ్చునకువలె నగు. ఆం.కౌ.లో- ద్రు.ప్ర.లపై నజ్వత్కార్యము చెప్పఁబడె. చిం.లో వ్యాఖ్యాత అట్లు చెప్పిరి.

బర మైనఁ గాకున్నఁ బదాదియకార మీసూత్రముచే లోపించును. మెప్పుఁ డనుచోవలె "నతఁడు+మెప్పు" (అతఁడు+వుండె) డనుచోఁ గూడఁ బ్రస్తుతసూ.చే నజ్వర్ణాకార్య మగును గదా. కావునఁ బ్రస్తుత లక్షణముచేతనె 1-33 సూత్రార్థమును సిద్ధించుటవలన నింక నాలక్షణము చెప్ప నవసరము లేదు. 2-17సూ. ననుసరించి పదద్వయసంహిత యం దన్న నీలక్షణము 1-33.కుఁ గేవలము పునరుక్తియ.

పదముకంటెఁ బర మైనపు డని నియమింపకున్న (2-34) నాలక్షణముచేతనె ప్రస్తుతసూత్రాభిప్రాయము సిద్ధించెడిది. అట యలోపము స్పష్టము గాఁగా నిం దస్పష్టము. ఉద్దిష్ట మదియె. కానఁ బూర్వలక్షణమునఁ "బదా త్పరే" యన్నది తొలఁగించిన నీసూత్ర మక్కఱ లేదు.

ఇది యచ్చ తెనుఁగుపదాదిసే యని గ్రహించి యముఁడు, యాత్ర యిత్యాదిగా సంస్కృతసమములయెడ నీకార్యము వారించు కొనఁదగు. యిష్టము(అయిష్టము). యీశ్వరుఁడు, యేకాంత మను రీతిని సంస్కృతసమశబ్దములమొదటి ఇ,ఈ,ఏలును యకారాదు లై యుచ్చారణమున నున్నను, నయ్యది దుష్ట మని సంస్కృతానుసార ముగాఁ దెలియవచ్చును. అట యకారమె లేదు గావున (య)లోప (అజ్వర్ణాకార్య)ప్రసక్తి లేదు. అందుచే నీకార్యము సంస్కృతసమేతర శబ్దసంబంధి యని గుర్తింపవలసియున్నది.

32. *ప్రాణానాం యశ్చ.

ప్రాణానామ్=ప్రాణములకు, యః, చ=యకారము వచ్చుట యును గలదు.

---

* యః ప్రాణస్య-ప్రాణా త్పరస్య ప్రాణస్య యకార స్స్యాత్. సా.చి.శ.పరి.20. యాఽఽచోఽచ్. ఆం.కౌ.సన్ధి.24. లఘు ర్యోఽచోఽచ్ - వై.చం.సన్ధి.2 యశ్రుతి మార్యా లఘుయం ప్రవద న్తి ప్రాణతః పరం ప్రాణమ్ చిం.1.21.

“అకారాదిస్వరాః ప్రాణాః (1.4) ప్రాణములనఁగా నచ్చులు. “యః” అనుచో ‘అ’కార ముచ్చారణార్థము. కావునఁ బొల్లగు యకార మగును. “అచ్చులకు యకార” మగు ననునీయర్థ మసమగ్రముగ నున్నది. అచ్చునకంటెఁ బర మైనయచ్చున కని సా.త్రి.శ.లో విశేషముగాఁ జెప్పఁబడె. చిం.,అం.కౌ.ప్రభృతులలో నచ్చుకంటెఁ బర మగుట యనునంశమును సూత్రమునవె పేర్కొనఁబడు టెంతయు నుచితము. “ప్రాణానా” మ్మనుట స్వరమున కాదేశ మగు నని షష్ఠిచేఁ దోఁచుఁ గాని యీయకార మాగమముగా వచ్చు నని తెలియవలెను. పర మైనయచ్చున కగు నని చెప్పునపుడు పరస్వరమునకుఁ బూర్వమునం దగు.

దీనికిఁ బూర్వసూత్రము పదాదియకారమునకు (అజ్వత్కార్యము) లోపము చెప్పుచున్నది. (దీనికిఁ దరువాతిది వువూవోవోల వకారమునకు. కావున నీసూత్రమునందలి“చ”శబ్దముచే నిది పరస్వరమునకుఁ బూర్వాగమ మని యూహింప నవకాశము గల దని తోఁచెడి. పదాదియకారము (లోపించి యది) అచ్చగుటతోపాటు పదాది-అచ్చు యకార మగుటయు, ననఁగాఁ బూర్వమున యకారము గలిగిన దగుటయుఁ గల దని యిచ్చటి“చ”శబ్దముచే నర్థర్వణుఁ డును (పర)స్వరమునకె, పూర్వమునవె యకారము క్రొత్తగా వచ్చి చేరు ననఁగా నాగమ మనియె చెప్పి ననవలె.

అయ్యును నది స్వరముకంటెఁ బర మయియుండవలె నను నంశము విశేషముగఁ (లక్ష్యానుగుణముగఁ) జెప్పుకొనవలసిన దే. సంధిలోఁ బరరూప మగునపుడు పూర్వస్వరము నిలిచియుండదు, కాన స్వరముకంటెఁ బర మగునపు డని గ్రహించుటచే సంధి(పరరూపము) రానపుడె మీఁదిస్వరమునకుఁ బూర్వమున యకారము చేరును.

మొత్తముపై సంధి(పరరూపము) గలుగనిస్థితియం దచ్చుకంటెఁ

బరముగా నున్నయచ్చునకుఁ బూర్వమునందు యకార(య్)మాగమ
ముగా వచ్చు నని సూత్రతాత్పర్యముగా గ్రహింపఁదగును.

కోక+ఇక్కడ- ననుచో "వాఽత" యనుసూ.చే సంధి జరు
గనిపక్షమున, నచ్చున కచ్చు పరముగ నున్నది కావునఁ బర మగు
"ఇ" యనునచ్చునకుఁ బూర్వమునఁ బ్రస్తుతసూ.చే యకారము చేరి
కోక+య్ఇక్కడ- "కోక యిక్కడ". ఇట్లే "లకోరీ యొక్కటి, కన్నె
యరిగె" మొ॥

నిన్నున్+(యె)ఎఱిఁగె= నిత్యాదిగా స్వరమునకుఁ బరము
గానిస్వరమునకు యకారము రాదు. ఇట్లె "రాముఁ డనఘుఁ" డను
రీతిని సంధి యగుస్థలములయందును.

"చ"శబ్దము వికల్పార్థకము కా దనియుఁ బూర్వోక్త మగు
యకారలోపమును దృష్టియం దిడుకొని తద్భిన్న మని సూచించున
దనియు స్పష్టము. ఈకార్యము నిత్యమె. కాన "కోక ఇక్కడ" నను
రీతిని యకారము లేకుండఁ (గావ్యములఁ) బ్రయోగింపరాదు.

33. *వస్య తు[1], ఓష్ఠ్యేచి తద్వ త్కార్యం స్యాత్.

వస్య తు=వకారమున కన్నచో, ఓష్ఠ్యేఅచి = ఓష్ఠ్యము లగు
నచ్చులు పరముగా నున్నయపుడు, తద్వత్ = యకారమునకువలె,
కార్యమ్=అజ్వత్కార్యము, స్యాత్=అగును.

"అజ్వత్పదాదియస్య స్యా" త్తను ప్రపూర్వ(31)సూత్రము

---

* వ శ్చోష్ఠ్యప్రాణే- నామాద్యవకారస్య చౌష్ఠ్యప్రాణే పరే- ప్రాణవ త్కార్యం స్యాత్. ఉవిద- - సా.త్రి.శ.పఠి.31.(సర్వత్ర వో వా లుక్. - విభుఁడు-ఇభుఁడు- - అం.కౌ.సన్ధి.27.) (అప్ప-2-221, 3-42,43)

ఓష్ఠ్యస్వరపకారస్య యకారస్య పదా త్పరే లోప స్స్యాత్. త్రి.శ.1.33.

1. ద్వితీయపాదాంతమున (1-27) (పూర్వార్థము చివర) సంధ్యభావము.

ననుసరించి యిచటి తచ్ఛబ్దముచే యకారము బోధింపఁబడును. తద్వత్కార్య మ్మనఁగా నాసూత్రముచే యకారమున కేకార్యము విధింపఁబడినదో యది యనఁగా నజ్వత్కార్య మని తాత్పర్యము. అట్లే దానివలె నిచట "వస్య" యనఁ "బదాది"వకారమున కని గ్రహింపవలె. ఈకార్యము నట్టి యచ్చతెనుఁగున. ఉఊఒఓ లోష్ఠ్యాచ్చులు. (57పుట). ఉఊఒఓలుపర మైనవకారమన(వ్+ఉ)వు- వూవొవోలు.

అచ్చతెలుఁగుపదము మొదట నున్న వువూవొవోలవకారము నకు (యకారమునకువలె) నజ్వత్కార్య మగును. అనఁగా వకారము లోపించి మీఁదియచ్చు(ఉ,ఊ,ఒ,ఓ)నిలిచియుండును.(చూ.31.సూ.)

వు- వుంగరము- వకారములోపించి- ఉంగరము.
ఇట్లే-వూరు-ఊరు, వొక్కఁడు-ఒక్కఁడు, వోడ-ఓడ. మొ॥.

వస్య తు- అనునప్పటి"తు"శబ్దముచే నీవకారమున కగు కార్యము పూర్వ(యకార)ముకంటెఁ గొంత భేదము గలిగియుండుట సూచింపఁబడుచున్నది. పదాదియస్య యని యచటఁ బదాదియకార మునకు సామాన్యముగా(ఏయచ్చు పరమైన)నజ్వత్కార్య మగును.[1] వకారమునకు మాత్ర మట్లు గాదు. "ఓష్ఠ్యాచి- యన- ఉఊఒఓలు పరముగా నున్నస్థితిలోనె యజ్వత్కార్య మనఁగా వకారలోపము. కావున నోష్ఠ్యేతర మగుస్వరము పరముగాఁ గలిగినపు డావకారము లోపింపదు. వంకర, వాఁగు, విను, వీను, వెత, వేట మొ॥ (అం.కౌ. సర్వత్ర యనుట విశేషము. సన్ధి.27)

---

1. సామాన్యముగనె చెప్పినను వకారము ఉఊఒఓలకు ముందువలె యకారము ఇ, ఈ,ఎ.ఏలకు ముందే యుండునది. అయిన ఓష్ఠ్యభిన్నస్వరపరక మై వకార మున్నట్లు (వంకర వాఁగు మొ॥) ఇఈఎఏభిన్నస్వరము పర మైనయకార మచ్చతెలుఁగుపదము మొదట లేదు గావఁ "బదాదియస్య" యని (31) సామాన్యముగాఁ జెప్పఁబడె. (చూ.59పుట)

ఈలోపము పదాదినే. కాన ననాదిగతములకు వీని కీకార్యము గలుగదు. నివురు. కావో మొ॥

ఈకార్య మచ్చ తెనుఁగుననె. వుదకము, వూర్మిక, వోదన మనునుచ్చారణము దుష్ట మనియు, నిట "ఉదకము, ఊర్మిక, ఓదన" మనురీతిని "ఉ,ఊ,ఓ"లే సంస్కృతానుసారముగఁ దత్సమములం దుండు ననియుఁ దెలియఁదగును. కావున నట వకారమె లేమి(వ) లోప(అజ్వత్కార్య)ప్రసక్తి లేదు. ఇది వోథన్యము. (సూ.1.33).

"ఓష్ఠ్యస్వరవకారస్య" యని యింతకు ముందు (1-33) చెప్పఁబడె.+

34. *పద్యాదే స్తు క్వచి న్న లుక్.

పద్యఆదేః తు = పద్యము మొదట నున్న యకారమునకు, నోష్ఠ్య స్వరపరక మగువకారమునకు నన్న చో, లుక్ = లోపము, క్వచిత్ = కొన్ని యెడల, న = లేదు.

"అజ్వత్పదాదియస్య స్యాత్, వస్య తు ఓష్ఠ్యాచి త ద్వత్కార్యం స్యా" త్తనుపూర్వలక్షణముల ననుసరించి యకారమునకు (యస్య), వువూవొవోలవకారమునకు (వస్య తు ఓష్ఠ్యాచి) నని గ్రహింపవలె.

పద్యమునకు మొదట నున్నయచ్చ తెనుఁగుపదము మొదటి యకారమునకు, నట్టివువూవొవోలవకారమునకును లోపము గొన్ని యెడలఁ గలుగ దని సూత్రార్థము. "అజ్వ త్పదాదియస్య, వస్య తు ఓష్ఠ్యాచి" యనునాపూర్వలక్షణము లజ్వత్కార్యమును జెప్పు

+ ఇదట 31.సూ. 131, 132 పుటలయందలిపదాదియకారవిషయములను యథోచిత ముగా వువూవోలవిషయమున ననుసంధింపఁదగును.

* పద్యాదిగతస్య వా స్యా త్తత్.త్రి.శ.1-34,

వ పద్యాదేః క్వచిత్, పద్యాతే ర్విభాషా. పా.త్రి.శ.పరి.26,28.

చున్నవి. ఇట లోపము లే దని చెప్పఁబడుచున్నది. కావునఁ బూర్వ లక్షణములచేఁ జెప్పఁబడినయజ్వాత్కార్య(ఫల)మనఁగా (యవ)లోప మని యీలక్షణమునుబట్టి తెలియవలె.

31,32సూ.లచే యవలలోపము ప్రాప్తించుచుండఁగాఁ బద్యా దిని గొన్నియెడలఁ గలుగ దని యీసూ. చెప్పుచున్నది.

"వువిద యొకర్తు మేనఁ దొడవుల్" ఇచట "వువిద"యనుచో "వస్య తు ఓష్ఠ్యాచి" యనుసూ.చే వకారమునకు లోపము రావలసి యుండఁగా నిది పద్యాది నున్నది గానఁ బ్రస్తుతసూ.చే లోపింపక నిల్చి, తొడవు- లనుచో "వు"తో యతి చెల్లినది.

యకారలోపాభావము- "యిఁక నొకసారి పల్కిన ఘులీ లని.?

"క్వచి త్తనుటచే బద్యాదిని గూడ నీ"యవ"లకు లోపము (గల్గకుంట క్వాచిత్కము.) గల్గుటయె సాధారణము.

"ఉవిద సోమరసం బన్న నోకిలించు"

ఎవ్వనివాకిట నిభమదపంకంబు. (చూ.60పుట.)

1-33.సూ. "పదా త్పరే" యనుటచే వాక్యాద్యారంభమున లోపము లేదు. కావున నటఁ "బద్యాదిగతస్య వా స్యా" త్తను (1-34)సూ. పద్యాదిని వికల్పముగా లోపమును విశేషముగాఁ జెప్పి నది. ఇచటఁ బూర్వ(30,32)సూ.లు వాక్యాద్యారంభమున(ను) నీలోపమును జెప్పుటచేఁ, బద్యాదిని గూడ లోపము నిత్యముగా రావలసియుండ నీసూత్రము క్వాచిత్కముగా లోపనిషేధమును జెప్పుచున్నది.

పద్యాదిని యకారము, వువూవోవో లుండుట ప్రథమకాండను బట్టి వికల్పము. ఈలక్షణమునుబట్టి యరుదు. అట్లే యటఁ "బదా త్పరే" యనుట వాక్యాద్యారంభమున "యొవఁ డుండె- వుండె నెవఁ"

దనురీతి నుంచుట (59పుట, వివరణపేరా) గుర్తింపఁదగు. ఇట న ట్లుంచుట కవకాశమె లేదు. పద్యాదిని గదా యిది వర్తించునది. (పద్య మితరమునకు నుపలక్షణ మనుకొనుటకుఁ బ్రయోజన మెచట?)

ఈవిరోధములకుఁ గారణము ప్రథమకాండమునందలిలక్షణము లొక(పూర్వ)వ్యాకరణమునుండియు, నిచ్చటి వింకొక(పూర్వ)వ్యాకరణమునుండియు గ్రహించుట కావచ్చునా? కారణము పరిశీలింపఁదగును. సా.త్రి.శ.లో "పద్యాది"లక్షణ మొక్కటి యైనఁ బునరుక్తము గాకుండుట కొంతవఱ కుచితమె యనిపించు.

ప్రథమకాండమునందలిలక్షణములను విడచి యివి మాత్రము చెప్పియున్న బాగుండెడి దని తోఁచెడిని.

"వికృతిపదాదౌ ప్రథమాన్తస్థ తృతీయానునాసికౌ న స్తః, క్వచి దపి న స్త ఉదాత్తా దన్త్యోష్ఠభవస్య వికృతిశబ్దాదౌ (అప్ప.చిం. 2_8,12శ్లో) యకారంబును వువూవోవోలును దెలుఁగుమాటలకు మొదట లే"(బాల.సంజ్ఞ.17)వనురీతిని జెప్పుట మేల్తరమ యయ్యెను, వ్యవహారము నాశ్రయించి దేశ్య(సమేతర)పదాదిని యకారమును(యియూయెయే)వువూవోవోలు నంగీకరించి వానికి సార్వత్రికముగా (అవసర మైన?చోట నుంచుకొని) లోపము చెప్పుట యుక్తము.

ఇతి

శ్రీచతుష్షష్టికలాధుర్యాథర్వణాచార్యవిరచితే

త్రిలిఙ్గశబ్దానుశాసనే ద్వితీయః కాణ్డః

ఇట్లిది

యఱువదినాలుగుకళల నేర్పరి యగు

శ్రీయథర్వణాచార్యునిచే రచింపఁబడిన

త్రిలింగశబ్దానుశాసనమునందు ద్వితీయకాండము.

(3-14)

[1] తృతీయః కాణ్డః 3-1-

తత్సమం సంస్కృతసమప్రాతిపదికం[2] సమ్మతమ్
ఏత ద్వాల్మీకినా ప్రోక్తం ప్రాకృతాదౌ చ వస్తుతః —1

1. తత్సమం సంస్కృతసమప్రాతిపదికం సమ్మతమ్.

ఈకాండమునందు సంస్కృతమునుండి తెలుఁగులోనికిఁ బ్రవేశించినసంస్కృతసమశబ్దముల ప్రథమాదివిభక్త్యంతరూపములను గూర్చి చెప్పఁబడుచున్నది. కావుననె కాఁబోలు ఆం.సా.ప.ప్రతిలో దీనికిఁ దత్సమకాండ మనుపే రుంచఁబడినట్లు గానవచ్చెడి. తత్సమములను గూర్చి చెప్పఁబోవుటనుబట్టి ముందుగాఁ దత్సమ మన నేమొ తెల్పుచున్నాఁడు.

తత్సమమ్ = తత్సమము (అనఁగా), సంస్కృతసమప్రాతిపదికమ్=సంస్కృత మగుప్రాతిపదికముతోఁ దుల్య మగుప్రాతిపదికము, (అని) సమ్మతమ్=అంగీకరింపఁబడుచున్నది.

సంస్కృతమునందలిప్రాతిపదికముతోఁ దుల్యముగా నున్న తెలుఁగునందలిప్రాతిపదికము దత్సమ మని శబ్దశాస్త్రవేత్త లంగీకరింతురు.

రాముఁడు- దీన రామ యనునది ప్రాతిపదికము. సంస్కృతమునందు రామ యనుప్రాతిపదికముతో సమముగా నున్నది గావునఁ దెలుఁగులోని రామ యనుప్రాతిపదికమును "దత్సమ" మందురు. ఇట్లె హరి, శంభు, రై, గో మొ॥ ఇదే తత్స. సంస్కృతసమము.

---

1. తత్సమః కాణ్డః అని ఆం.సా.ప.ప్రతి.
2. ప్రాతిపదికం హి సమ్మతమ్. ప్రా., (త్రి.శ. 1.19.)

ప్రాతిపదికలనే తత్సమములుగాఁ జెప్పుట యిట విశేషము. “కృతోత్కం బగుసంస్కృతనామం” బనుతీరుగా (బాల.తత్స.34) “రామ” మొ॥ వీనిని సంస్కృతప్రాతిపదికములుగాఁ జెప్పుట కలదు.

తెలుఁగునకు సంబంధించినవర్ణవికారమును బొందినవో మాత్రము సంస్కృతప్రాతిపదికను దత్సమ మనుట గలదు. (బాల. సంధి.31) స్త్రీలింగములు, ఋకారాంతములు, హలంతములు మొ॥ వానివిషయమునఁ దఱచుగాఁ దెలుఁగుప్రాతిపదికము సంస్కృతము నుండియే వచ్చినను గొంతభేదము గల్గియుండుటనుబట్టి యవి తత్సమ ప్రాతిపదిక లనవలసినవె. ఈవ్యాకరణములందుఁ ద(స్త్రీలింగాదుల)న్నిరూపణము కొంత భిన్నమె యయ్యును ప్రాచుర్యమునుబట్టియుఁ, దెలుఁగునందలిరామాదులును సంస్కృతముతో సమము లనుటయు నొప్పు ననియె తోఁచెడి. తెలుఁగునందలి“వాక్” అనుప్రాతిపదికము సంస్కృతప్రథమైకవచనాంతతుల్యము. అట్లె “రామ” యను తెనుఁగు ప్రాతిపదికము సంస్కృత“రామ”శబ్దముతో సమ మని చెప్పుటలోఁ దప్పు లేదనఁదగు.

అయ్యు నథర్వణుఁ డింతకుఁ బూర్వము చెప్పిన- “ప్రత్యయేన వికారం య త్తత్సమం త” త్తను(1-19)లక్షణమె దీనికంటె విస్తృత ప్రయోజనము గల్గియున్నట్లు తోఁచెడిని. ప్రత్యయవికారము గల “ఘటించుచున్నాఁ” డనురీతిక్రియాపదములకు నాసూత్రముచేఁ దత్సమసంజ్ఞ సిద్ధించును. ఇచటఁ “బ్రాతిపదిక” మ్మనుదళమువలన సంస్కృత(సమ)ధాతువులకుఁ (క్రియాపదములకును) దత్సమసంజ్ఞ సిద్ధించుట కవకాశము మృగ్యము. తత్సమసుబంతములను నిరూపించు నట్టి దగుటచే నీప్రకరణ(కాండ)ము ననుసరించి ప్రాతిపదిక మనుట యొప్పినను దత్సమసంజ్ఞను మాత్ర మిది సమగ్రముగా నిరూపింప దనుట సాహసము గా దేమొ. లేక “ప్రాతిపదిక”మ్మనునది ప్రకృతి సామాన్యమున కుపలక్షణ మనుకొనవలెనా?

ప్రాకృతమునందలితత్సమలక్షణ మిట్లనుసరింపఁబడెనా*
(ఆం.వ్యా.వి.I.161) పరిశీలింపవలె.

ఏత ద్వాల్మీకినా ప్రోక్తం ప్రాకృతాదౌ చ వస్తుతః. (1.శ్లో)

ఏతత్ = ఇది, వాల్మీకినా = వాల్మీకిచే, ప్రాకృతాదౌ = ప్రాకృతాదిగ్రంథమునందు, ఉక్తమ్ చ = చెప్పఁబడియే యున్నది, వస్తుతః=యథార్థముగా ఏమి చెప్పఁబడిన దనఁగా నది పైని జెప్పఁబడును.

---

* "పూర్వ మే వాస్త్రిభాషోత్పత్తి" రృగవద్భిః కణ్వపుష్పద న్తసోమచన్ద్రిరావణాదిర్గ రాచార్యైరిభి ర్మహర్షిభి "ర్భగవతా వాల్మీకినా చ ప్రోక్తా" ప్రాకృతాదిషు (కిఙ్చ రావణీయే) సా.త్రి.శ. అవ.

పూర్వ మే 'వాస్త్రిభాషోత్పత్తి రృగవతా వాల్మీకినా ప్రోక్తా ప్రాకృతాదిషు'- (కిఙ్చ రావణీయే) ఆం.కౌ. అవ.

ఈవచనములఁబట్టి "ఏత ద్వాల్మీకినా" యనునీవాక్యము "తత్సమం సంస్కృత సమప్రాతిపదిక" మ్మనుపూర్వవాక్యమునకుఁ గాక యాస్త్రినాథః— అనుమొః తరు వాతివాక్యములకు సంబంధించినదిగాఁ జెప్పవలసియున్నది. "తత్సమం సంస్కృత సమప్రాతిపదిక" మ్మనురీతివి దత్సమలక్షణమును నిర్వచించుసూత్రము మాత్రము వాల్మీకి ప్రాకృతవ్యాకరణమున లే దని ఆం వ్యా.వి. (I.161) చెప్పుట గమనింపఁ దగును.

ఏత ద్వాల్మీకినా "ప్రోక్త" మ్మనునపుంసకలింగశబ్దము తత్సమం- ప్రాతిపదిక మ్మనుపూర్వవాక్యమునె యుద్దేశించి చెప్పె నని తోఁచును. "వాల్మీకినా ప్రోక్త" మ్మని స్పష్టముగా వాల్మీకి చెప్పె నను చుండఁగా వాల్మీకి చెప్పనిది, వివరణకర్తలు పేర్కొన్నను నటనుండి నమన్వయించుట యెట్లు? ఆంధ్రవ్యాకర్త యగువాల్మీకి (ప్రాకృతానుసారముగ?) చెప్పియుండునా? అయినఁ దరువాతి అస్త్రినాథః ఇత్యాది వాక్యము లథర్వణుఁడు స్వయముగాఁ జెప్పెనా? లేనిచో (1—2శ్లో) పీనికి సంబంధము గుదురు టెట్లు? సా.త్రి.శ.ఆం.కౌలనుబట్టి పైశ్లోకములు రావణవ్యాకరణము నుండియె యథర్వణుఁడు నుద్ధరింపఁగా నాయంశమును దెలుపువివరణవాక్య మీరెండు

తరువాత నాంధ్రభాషోత్పత్తిప్రకారమును జెప్పుచున్నాఁడు. ఈవాక్యమునందలి యేతచ్ఛబ్దము పిదపఁ జెప్పఁబోవునాంధ్రభాషోత్పత్తి కథనము నుద్దేశించినది.

సా.త్రి.శ., అం.కౌ.లలోఁ బ్రాకృతాదిషు అని చెప్పఁబడుటఁ బట్టి యిట ప్రాకృతాదా యనుచోఁ గూడ నట్టియర్థమె యెన్నవలె. తెలుఁగుగూడ నొకప్రాకృతభేదముగా (ఆంధ్రభాషయుఁ బ్రాకృతాన్వయము అప్ప.1-79.మొ॥) లాక్షణికమత మైు కానవచ్చెడి. మహారాష్ట్రిప్రభృతు లగుప్రాకృతములతోపా "టాంధ్ర"ప్రాకృతములక్షణమును గూడఁ జెప్పుచో వాల్మీకి యాంధ్రభాషోత్పత్తి ప్రకారమును జెప్పె ననియు, నట్లు వాల్మీకి చెప్పినయంశములు యథాతథముగాఁ బైని (దరువాతఁ) జెప్పఁబడుచున్న వనియు నీవాక్యము తాత్పర్యము.

సా.త్రి.శ., అం.కౌ. ప్రభృతులందలియిట్టివాక్యము ననుసరించి "వాల్మీకి" యనఁబరఁగువాఁ డాంధ్రలక్షణము చేసె నని తెలియవచ్చు. కణ్వ, బృహస్పతి (ఇతఁడే సురగురు వనియుఁ జెప్పఁబడు. సా.త్రి.శ.అవ.) ప్రభృతులవలె నాంధ్రమునకు "వాల్మీకి"యను వ్యాకర్త యుండె నని తలఁచుటలో దోసఁగు లేదు. ప్రాకృతవ్యాకర్త యగువాల్మీకినే పీ రిట నుద్దేశించిన నందుకుఁ గారణ మెది యగునో పరిశోధింపఁదగు. ఆంధ్రమున కొక"వాల్మీకి" లక్షణము చెప్పియుండ నతఁడు ప్రాకృతవ్యాకర్తయ యని యెంచిన వా రెవ రేని బ్రాకృతలక్షణముతో నీయాంధ్రలక్షణమును గూడఁ గలిపి వ్రాసికొన్న నట్టిప్రతి నథర్వణాదులు చూచియుండవచ్చును. రామా

శ్లోకములనరుమ నష్ట మైయుండు ననుకొన్నను, నాంధ్రభాషోత్పత్తిప్రకారము వాల్మీకియుఁ జెప్పె ననుసా.త్రి.శ., అం.కౌ.లవివరణమున కీయర్థ మనుగుణమ యగుట విరోధము లేదు గదా. ఇంకను బరిశీలింతము.

యణకర్త యగువాల్మీకియు ప్రాకృతవ్యాకర్తయు, నని పూర్వులు తలఁచినను వారిరువురు భిన్ను లని గుర్తించినట్లుగానె.(రామాయణ) ప్రాకృతవ్యాకర్తయె యాంధ్ర(ప్రాకృత)వ్యాకరణమును గూడఁ జెప్పె నని యథర్వణాదు లెంచినను, వీ రిరువురు (ప్రాకృతాంధ్ర వ్యాకర్తలు) భిన్నవ్యక్తు లని చెప్పవచ్చును గదా. నిజమునకుఁ బ్రాకృతవ్యాకర్తనే యనఁగా వాల్మీకికృతప్రాకృతవ్యాకరణమునే యథర్వణాదు లుద్దేశించినయెడల, నాతఁ డాంధ్రభాషోత్పత్తివిషయమును బ్రాకృతవ్యాకరణమునఁ జెప్పు టెట్లు? సా.త్రి.శ.,ఆం.కౌ.లలో నాంధ్రభాషోత్పత్తివిధమును వాల్మీకి చెప్పె నని స్పష్టముగాఁ జెప్పఁబడియున్నది కదా. అది తిరస్కరింప మూల మేది?

కాఁగా "వాల్మీకి" యనువాఁ డొకఁడు (కణ్వాబృహస్పత్యాదులకువలె) తెలుఁగునకు లక్షణము చెప్పె. +అందుఁ జెప్పఁబడినయాంధ్రభాషోత్పత్తికథనము నథర్వణుఁ డిట నుద్ధరించుచున్నాఁడు.

+ సా.త్రి.శ., ఆం.కౌ.లలో "ఆన్ధ్రభాషోత్పత్తిః భగవతా వాల్మీకినా చ ప్రోక్తా"యని చెప్పఁబడినను నారెండుగ్రంథములయందును పిదపఁ జెప్పిన-"ఆన్ధ్రినాథో మహా విష్ణుః" అనుమొద లగుభాగము రావణీయమునుండి చెప్పఁబడిన ట్లున్నది. ఇట నదే భాగము వాల్మీకివ్యాకరణమునుండి గ్రహింపఁబడినట్లు చెప్పవలె. అథర్వణుఁడు వాల్మీకియాంధ్రవ్యాకరణమునుండి గ్రహించినయీభాగమును నృసింహకవి తనకు లభించిన రావణీయమునుండి గ్రహించెనా? లేక యీత్రి.శ.లో నీశ్లోకమునకుఁ బిదప "కిఞ్చ రావణీయే" యనురీతివచనము నష్ట మయ్యెనా?

ఇంతకు నీకథ బ్రహ్మాండపురాణమందలి దని కొందఱు (ఆంధ్రులచరిత్ర I చిలుకూరి వీరభద్రరావు 28పుట) స్కాందపురాణ మందలి దని కొందఱు (ఆంధ్రుల చరిత్ర B.S.L. హనుమంతరావు) చెప్పిరి. అథర్వణాదులు (వీ రుద్ధరించినపూర్వులు) మాత్ర మిది పురాణగత మగుటను జెప్పలేదు. ఏపురాణమున నేవి దీనిని గమనింప వలసియున్నది. మొదట నుద్ధరించినపరిశోధకు లే దేని ప్రతిలోఁ జూచియె యుందురు. ప్రస్తుత మీకథ లభ్య మగుగ్రంథములలో నీత్రిలింగశబ్దానుశాసనమే ప్రథమము.

(3-2,3-)

*ఆన్ధ్రనాథో మహావిష్ణుర్నిశుంభదనుజాపహః[1]
పురా స్వాయంభువమనోః కాలే కలియుగే హరిః —2
+కాకుళే రాజవర్యస్య సుచన్ద్రస్య తనూభవః
[2]అభవత్సర్వదేవైశ్చ[3] వేష్టితో లోకపూజితః —3

హరిః = శ్రీహరి (విష్ణుదేవుఁడు) పురా = పూర్వము, స్వాయంభువమనోః కాలే = స్వాయంభువమన్వంతరమునందలి, కలియుగే = కలియుగమున, కాకుళే = శ్రీకాకుళక్షేత్రమునందు, రాజవర్యస్య = రాజశ్రేష్ఠుఁడగు, సుచన్ద్రస్య = సుచంద్రునకు, తనూభవః = కొడుకును, సర్వదేవైః = సకలసురలచేతను, వేష్టితః = పరివేష్టింపఁ(సేవింపఁ)బడినవాఁడును, లోకపూజితః చ = లోకములచే నర్చింపఁబడినవాఁడును, ఆన్ధ్రనాథః = ఆంధ్ర(దేశపురాజు) నాయకుఁడును, నిశుంభదనుజాపహః = నిశుంభుఁడను రాక్షసుని జంపినవాఁడును (అగు), మహావిష్ణుః = మహావిష్ణువు (అనురాజు), అభవత్ = అయ్యెను.

పూర్వము స్వాయంభువమన్వంతరమునందలి[1] కలియుగమున,

---

* పా.శ్రీ.క.అవ.11; ఆం.కౌ.అవ.5. + పా.శ్రీ.క.అవ.12, ఆం.కౌ.అవ.6.

1. దనుజాపహః.పా. 2. ప్రభవత్.ప్రా.

3. దేవైశ్చ (దేవేరులతో) పా. ఇందాఱవశ్లోకమున "సురయుతః" అనుటం బట్టి యిట "దేవైః" అనుపాఠము యుచిత మనిపించెడి. పా.శ్రీ.క., ఆం.కౌ.లలోను "దేవైః" అదియు యగుపించు.

1. ప్రస్తుతము నడచుచున్నది వైవస్వత(ఏడవ)మన్వంతరమున 28కలియుగము. 'పదునలుగురు'మనువులలో వైవస్వతుఁ డేడవవాఁడు గాఁగా స్వాయంభువమనువు మొదటివాఁడు, ఒక్కొక్కమన్వంతరమున 71మహాయుగము లుండు. ఇటఁ జెప్పిన్న కలియుగ మేమహాయుగమునందలిదో. (ఇంక నేపరార్ధమో యెన్నవకల్పమో.) ప్రస్తుత మగు ద్వితీయపరార్థమునం దెనిమిదవ దైన శ్వేతవరాహకల్పములో (మొదటి దగు) స్వాయంభువమన్వంతరమునఁ జిట్టచివరి (డెబ్బది యొక్కటవ మహాయుగము.

శ్రీకాకుళక్షేత్రమునందు,[2] రాజశ్రేష్ఠుఁ డగుసుచంద్రునకుఁ గొడుకును, (సుచంద్రునికొడుకుగాఁ బుట్టి) ఆంధ్రనాయకుఁడును, నిశుంభుఁ డనురాక్షసుని గూల్చినవాఁడును, దేవతలచేఁ బరివేష్టింపఁబడినవాఁడును, లోకములచేఁ బూజింపఁబడినవాఁడు నగు 'మహావిష్ణు' వయ్యెను. ఆదిదైవ మగు[3] శ్రీహరి యిట్లు 'శ్రీకాకుళాంధ్రమహావిష్ణువు' గా నవతరించె నని తాత్పర్యము.

*శ్రీశైల[1]భీమకాలేశమహేన్ద్రగిరిసంయుతమ్
ప్రాకారం సుమహత్కృత్వా త్రీణి ద్వారాణి చాకరోత్ -4

శ్రీ- -సంయుతమ్- శ్రీశైల- శ్రీపర్వతము, భీమ=భీమేశ్వరము, కాలేశ=కాళేశ్వరము, మహేన్ద్రగిరి=మహేన్ద్రశైలమును, సంయుతమ్=కలిసినట్టి, సుమహత్=మిక్కిలిగొప్పదయిన, ప్రాకారమ్=

లోని) కలియుగమె యిటఁ జెప్పఁబడిన దనుకొన్నను, నప్పటివాఁడుగాఁ బేర్కొనఁబడినయీయాంధ్రవిష్ణువు నేఁటికిఁ గొన్నిపందలకోట్లసంవత్సరములకుఁ బూర్వుఁడు. ఇతఁడు చారిత్రకపురుషుఁడు గాఁ డని చారిత్రకపరిశోధకులు. 'ఆంధ్రవిష్ణువు' అను (మానవుఁడు)వాఁ డొకఁ డేకాలమునను లేఁ డని తాత్పర్యము.

2. శ్రీకాకుళక్షేత్రమున నాంధ్రవిష్ణువునాలయము గలదు. ఇతఁడే కృష్ణదేవరాయలకుఁ గలలోఁ గన్పించి విష్ణుచిత్తీయము రచింపు మన్నది. 'విష్ణు' వనునాంధ్రనాయకుఁ డొకఁ డున్నచో నతఁడు శ్రీహరి యవతారముగా భావింపఁబడియుండవచ్చు. నేఁడు గాంధీ(దేవ)ఆలయమువలె నాంధ్రవిష్ణువున కట్లాలయ మేర్పడియుండవచ్చు.
3. శ్రీకాకుళమున, నన శ్రీకాకుళము రాజధానిగాఁ గలిగినయాంధ్రనాయకుఁ డగుట నీమహావిష్ణువు "శ్రీకాకుళాంధ్రమహావిష్ణువు" (ఆంధ్రనాయకుఁడు) అయ్యె నని యీశ్లోకమును బట్టి యూహింపవచ్చు.

* సా.త్రి.శ.అవ.13, ఆం.కౌ.అవ.7.

1. "కాళభీమేశ" యని మద్రాసుప్రతి. ఆం.సా.ప.ప్రతిలోను, సా.త్రి.శ.ఆం.కౌ.ల లోను, "భీమకాలేశ" యనియు.

ప్రాకారమును, కృత్వా=నిర్మించి, ద్వారాణి చ = ఆ ప్రాకారమునకు ద్వారములను గూడ, త్రీణి=మూఁడు, అకరోత్ = ఏర్పఱచెను.

ఆంధ్రనాయకుఁడైన శ్రీకాకుళాంధ్రమహావిష్ణు వీయాంధ్ర దేశమునకు,[1] శ్రీశైలము, భీమేశ్వరము, కాళేశ్వరము, మహేంద్రగిరి యనువానిని గలుపుచు గొప్పప్రాకారమును నిర్మించెను. దానికి మూఁడుద్వారములను గూడ నేర్పఱచెను. ఆంధ్రదేశమునకుఁ బ్రవేశ నిర్గమనములకీమూఁడుద్వారములే మార్గము. మిగిలినసరిహద్దులను

1. వీనిలోఁ గాళేశ్వరము కరీంనగరముజిల్లాలోనిమంథెనవద్దనున్న కాళేశ్వరక్షేత్రము గా వనియు, శ్రీకాళహస్తి యనియు ఆం.భా.వి.(22, 23పుటలు) కాఁగా శ్రీశైలము, శ్రీకాళహస్తి (తిరుపతికొండలు శ్రీశైలమువఱకు వ్యాపించియుండు.) మహేంద్రగిరి యనునవి మూఁడుకొండలు. (కరీంనగరమందలికాళేశ్వరమునఁ గొండ లేదు.) ఇంక మిగిలినభీమేశ్వరము దక్షారామముగా నితరగ్రంథములఁబట్టి తెలియవలె. దక్షారామమునను గొండ లేదు. సర్పవర(సామర్లకోట)భీమేశ్వరమునఁ గలదు. అది యుద్దేశించినఁ బట్టును గొండలే ప్రాకారముగఁ జేసెనని చెప్పనగును. కాని శ్రీశైల, మహేంద్రగిరులవలె 'భీమకాళేశ'ములు గిరులుగాఁ జెప్పఁబడకుంటయు సల్లె యుల్ల యను గాళేశ్వర మనియె కాని "కాళహస్తి" యని పేర్కొనకుంటయు గమనింపవలె.

కాళహస్తి మొదలైన నాంధ్రరాజ్య(రాజధాని శ్రీకాకుళ)మునకు, దక్షిణము హద్దగును. శ్రీశైలము- పడమర, మహేంద్రగిరి యుత్తర మగును. ఉద్యన సముద్రమె లైనను గొలఁదిగా నద్దూరాని భీమేశ్వరమును "తూర్పు" హద్దు చేసిన నాంధ్రరాజ్య(ప్రాకార)ము హద్దులు నాలుగుదిక్కులయందు నిర్దేశించిన ట్లగును. లేనిచో శ్రీశైలము దక్షిణముగ, (కరీంనగర)కాళేశ్వరము- పడమరగ, (మిగిలిన మహేంద్రగిరి- ఉత్తరము, భీమేశ్వరము- తూర్పు) సమన్వయించుట యొకమార్గము. కాని దిక్కులననుసారణ మిప్పు డింతను సహజ మగు ననిపించెడి.

దిక్కుల నుద్దేశించకయె హద్దుల నిట్లు పేర్కొనె ననుటకంటెఁ బేర్కొనిన నాలుగుస్థలములను నాలుగుదిక్కులకుఁ జెందినహద్దులుగాఁ జెప్పుటలో నౌచిత్యము గల దనిపించు. నిదానముగాఁ బరిశీలించి యథార్థ మెఱుఁగవలె.

ద్రాక్షారామునందే నిట్లు నాంధ్రదేశమున స్థితిచూపుటకు ఏలుంటే దప్పి యున్నవి. ఇవి యెల్ల శివక్షేత్రములు. ఆంధ్రవిష్ణుపురాజ్యమునకు శివక్షేత్రములు హద్దు లగుట విశేషము.

*త్రిలోచన స్స మహేశ స్త్రిశూలం చ కరే ధృతః[1]
త్రిలిఙ్గరూపే ణావస త్త్రిద్వారేషు గణై ర్వృతః[2] —5

త్రిలోచనః = ముక్కంటి (యగు), మహేశః = మహేశ్వరుండు, కరే = హస్తమున, త్రిశూలమ్ = త్రిశూలమును, ధృతః, సన్ = ధరించినవాఁ డగుచు, గణైః = ప్రమథగణములచే, వృతః = పరివేష్టింపఁబడినవాఁడై, త్రిద్వారేషు = ఆంధ్రదేశముయొక్క మూఁడు ద్వారములయందు, త్రిలిఙ్గరూపేణ = మూఁడులింగములరూపమున, అవసత్ = నివసించెను.

ముక్కంటి యగు నీశ్వరుఁడు కరమునఁ ద్రిశూలమును ధరించి యీ మూఁడుద్వారములకెదురుగను (మూఁడు) లింగరూపమునఁ దన గణములతోఁ గూడి నివసించెను.

మూఁడుద్వారము లెచ్చటనో యిందుఁ జెప్పఁబడలేదు. "త్రిలిఙ్గరూపేణ" యను చెప్పుటనుబట్టియుఁ బిదప శ్రీశైల, భీమేశ్వర కాళేశ్వరములు త్రిలింగములుగాఁ బలువురు పేర్కొనియుండుట చేతను నటుపై యాంధ్రదేశమునకు ద్వారములు గూర్పఁబడిన వని యూహింపఁదగును. శ్రీశైల, భీమేశ్వర, కాళేశ్వర, మహేంద్ర గిరులను గలుపుచుఁ దనరాజ్యమున కనఁగా నాంధ్రులు నివసించు

---

* సా.త్రి.శ.అప.14; అం.కౌ.అప.8.

1. త్రిలోచన శ్శర్వో- యను వ్రాఁతప్రతులపాఠమున గణభంగము. త్రిలోచనో మహేశ స్తు, త్రిలోచనో మహేశ స్స(ః) -అనియుఁ గొందొకచోఁ గానవచ్చినను "శర్వః" అనుదానినిబట్టి పైరీతి నూహింపఁబడె.

2. వధత్. అని సా.త్రి.శ.

ప్రాంతమునకుఁ బ్రాకారమును నిర్మించినయాంధ్రవిష్ణు వా ప్రాకారమునకు, శ్రీశైల, భీమేశ్వర, కాళేశ్వరములతో మూఁడుద్వారము లేర్పఱచెను. ఆమూఁడుద్వారములయందును మహేశ్వరుఁడు లింగరూపమున నివసించెను. శ్రీశైలమున మల్లికార్జునలింగముగను, భీమేశ్వరమున భీమలింగముగను, గాళేశ్వరమునఁ గాళేశ్వర(కాళహస్తీశ్వర)లింగముగను శివుఁ డాంధ్రదేశద్వారములందుఁ దన (ప్రమథ)గణములను గూడి వసించె. త్రిశూలమును ధరించి యున నాయుధపాణి యై యాంధ్రవిష్ణురాజ్యమును రక్షించె. త్రిలోచనుఁ డగుటను జెప్పుటలో నాంధ్రరక్షణమున శివుఁ డెల్లకాలము మెలఁకువతో నుండె నని గ్రహింపఁదగు.

ఆంధ్రదేశముద్వారమునందలియీత్రిలింగములచేతనె యీ ప్రాంతమునకును ద్రిలింగ(దేశ)మనుపేరు గలుగుట (తరువాతిగ్రంథములనుబట్టి) తెలియనవును. (దాన భాషయుఁ ద్రిలింగ మగుటయు, నట్టిశబ్దముల ననుశాసించు నీగ్రంథము త్రిలింగశబ్దానుశాసన మగుటయుఁ గ్రమముగా నూహింపనగు.)

ఇట్లింకను నీపద్యమందలి 'త్రిలోచన, త్రిశూల, త్రిలింగ' శబ్దము లర్థగంభీరములు.

అంధ్రమహావిష్ణురాజ్య మిట్లు శివసంరక్షిత మగుచు హరిహర భేదభావమును నిర్మూలింపఁజాలుచున్నది.

*ఆన్ధ్రవిష్ణు స్సురయుతో దనుజేన నిశుంభునా
యుద్ధ్వా త్రయోదశయుగాన్ హత్వా తం రాక్షసోత్తమమ్ -6
*అవస త్తత్ర ఋషిభి ర్యుతో గోదావరీతటే
తత్కాలప్రభృతి క్షేత్రం త్రిలిఙ్గ మితి విశ్రుతమ్ -7

---

* సా.త్రి.శ.అవ.15: అం.కౌ.అవ.9.

* సా.త్రి.శ.అవ.16: అం.కౌ.అవ.10.

(శ్లో.6) సురయుతః = దేవతలతోఁ గూడిన, ఆన్ధ్రవిష్ణుః = ఆంధ్ర మహావిష్ణువు, దనుజేన = దానవుఁ డగు, నిశుంభునా = నిశుంభుఁ డను వానితో, త్రయోదశయుగాన్ = పదుమూఁడుయుగముల కాలము, యుద్ధ్వా = యుద్ధము చేసి, తమ్ = ఆ, రాక్షసోత్తమమ్ = రాక్షసనాయకుని, హత్వా = చంపి-

(శ్లో.7) ఋషిభిః యుతః = అచ్చోటిఋషులతోఁ గూడినవాఁడయి, (ఆంధ్రవిష్ణువు) తత్ర = ఆ, గోదావరీతటే = గోదావరీతీరమున, అవసత్ = నివసించెను.

తత్ కాలప్రభృతి = ఆసమయము (నాఁడు) మొదలుకొని, క్షేత్రమ్ = ఆపుణ్యప్రదేశము, త్రిలిఙ్గమ్ = త్రిలింగ(దేశ)ము, ఇతి = అని, విశ్రుతమ్ = ప్రసిద్ధమైనది.

ఆంధ్రవిష్ణువు దేవతాసైన్యముతో (నుత్తరముగా) దాడివెడలి నిశుంభుఁ డనురాక్షసునితోఁ బదుమూఁడుయుగములకాలము[1] యుద్ధము చేసి యారాక్షసుని జంపెను. పిదప నటనే గోదావరీతీరమునం దున్న ఋషులతోఁ గలిసి నివసించెను. నాఁటి మొదలుకొని యాపుణ్యప్రాంతమునకుఁ ద్రిలింగమను పేరు గల్గినది.

---

1. ఇం దతిశయోక్తి యధికమైయుండనవు, పదుమూఁడుయుగములు యుద్ధము చేసె ననగాఁ యుద్ధము దీర్ఘకాలము జరిగియుండనగు. నిశుంభుఁ డనురాక్షసనాయకుఁ డాంధ్రేతరనాయకుఁడు గావచ్చును. నిశుంభుఁ డనునది యాతనినామ మగుట విచార్యము. (శుంభ)నిశుంభ(అదంతశబ్దము) దైత్యుని దేవి సంహరించినది. శ్రీహరి 'నిశుంభు' (ఉదంతశబ్దము)దైత్యుని జంపినకథయును గలదేమొ.

నిశుంభుని జంపినయాంధ్రవిష్ణు వచ్చటనే నిలిచిపోయె నేమొ. (ఇది యెల్ల 'నాంధ్రవిష్ణు'వనునొకమనుష్యుఁ డున్నసందర్భమున.)

కొంచెము దూరముగాఁ జెప్పినను దేశమునకుఁ ద్రిలింగఖ్యాతి గల్గుటకుఁ గారణము పూర్వము ౫పద్యమునఁ జెప్పిన త్రిలింగరూప మహేశస్థితి యనఁదగును. కాని యాంధ్రవిష్ణువు గోదావరీతీరమున నివసించుట యీదేశమునకుఁ ద్రిలింగఖ్యాతి గల్గుటకుఁ గారణ మగుట యెట్లగునా? గోదావరీతీరమున నాంధ్రవిష్ణు వెచ్చట నెంతకాల మెట్లుండెనో యిట నస్పష్టము.

*తత్ర తత్యాశ్చ [illegible] స్తత్కాలీనా[1] హారిర్భటాః
కాలేన మహతా సర్వం తత్సమం స్వల్పబుద్ధిభిః -8

[illegible] (తృ[illegible]), తత్ర తత్యాః = ఆ చోట నున్న (పాను [illegible]) [illegible] భటాః = ఆంధ్రమహావిష్ణువునొక్క [illegible] (సేవకులు) [illegible] = [illegible] ఋషులతో సమ [illegible] కాలేన = చాల [illegible] (లు) తత్సమమ్ = [illegible] అయినవి. ([illegible] బుద్ధిః [illegible] ఈ మహాత్మ్యశ్లోకములోని [illegible] నన్వయించుము.)

గోదావరీతీరమున [illegible] నాడి నివసించిన సమయము [illegible] ఆంధ్రవిష్ణువు [illegible] దేశ [illegible] నున్న ఋషుల [illegible]తో [illegible] ప్రవర్తించిరి. అవియే చాల [illegible]

[illegible] చేసవాడ [illegible] గోదావరీతీరమునం దుండిన [illegible] పట్టికో దెలుఁగ [illegible] (ఆం.వా.చ.I) అది విరుద్ధము. [illegible] (తద్భవ) మయిన [illegible] ఆంధ్రవిష్ణువు బంటు లగు దేవత లన్న [illegible] ఆంధ్రవిష్ణువునకై బ్రహ్మ యిచ్చి [illegible] (10శ్లో) కాన నాంధ్రవిష్ణువును [illegible] దద్భటులును [illegible] గోదావరీతీరమున ఋషులు వ్యవహరించు [illegible] సంస్కృతము. అచట నున్న హారిభటులు

* సా.త్రి.శ.అప.17: అం.కౌ.అప.11

1, తత్కాలేన. పా.

నారితో సమముగా బుధులనుండి గ్రహించి(తమ తెలుఁగులోఁ గూర్చి) వ్యవహరించినభాష తత్సమము. వానికిఁ దత్సమ మనుపేరు చాలకాలమునుండి వ్యవహరింపఁబడుచుండెను, అనఁగా నాసంస్కృతము తెలుఁగులోఁ గలిసి స్థిరపడినవిధముఁ గల్గినది.

ఇది యాంధ్రమునందలి తత్సమములయుత్పత్తిప్రకారము. దీనిచే గోదావరీతీరమున వేములవాడ మొదలు, శ్రీశైలాదియుక్త ప్రాకారము మధ్యమున నంతటఁ బూర్వ మున్న తెలుఁగుమాత్రమె వ్యవహరింపఁబడె. సంస్కృతము గలియుననేకులకు తెలుఁగె కొన్నాళ్ళు తెలుఁగునాఁట వ్యవహారమున నుండెనన్నమాట.

***అస్ఫుటే నోచ్చారితాని తద్భవానీతి సమ్మతిః[1]**
వికర్షవ్యత్యయాభ్యాం చ పాదార్ధోక్తి విశేషతః -9

స్వల్పబుద్ధిభిః=తక్కువజ్ఞానము గలిగినవారిచేత, వికర్ష వ్యత్యయాభ్యామ్=వికర్షమువలనను, వ్యత్యయమువలనను, పాదార్ధ ఉక్తివిశేషతః=నాలుగవవంతుగను, సగమునను నుచ్చరించుట యను విశేషమువలనను, అస్ఫుటేన = అస్పష్టముగా, ఉచ్చారితాని = ఉచ్చరింపఁబడినట్టిపదములు, తద్భవాని, ఇతి = తద్భవములు-అని, సమ్మతిః=అంగీకరింపఁబడు.

'స్వల్పబుద్ధిభిః అన్నది పూర్వ(8)శ్లోకమున నున్నది. గోదావరీతీరమున నివసించునప్పు డచ్చటిబుధులవ్యవహారమునుండి సంస్కృతమును దమ(తెలుఁగు)భాషలోనికి స్వీకరించుచో వివేకు లగువారిచేత లాసంస్కృతపదములు యథాతథముగ నుచ్చరింపఁ గల్గెను. అట్టివి తత్సమము లయినవి. కాఁగా స్వల్పబుద్ధు లగువారి

* సా.త్రి.శ.అప.18; ఆం.కౌ.అప.12

1. విశ్రుతమె, తద్భవాని సంహతిః- ఆం.కౌ.పా. 2. పాదోక్తస్య. సా.త్రి.శ.పా.

భటులు సంస్కృతమును స్పష్టముగా (యథాతథముగా) నుచ్చరింప లేకపోయిరి. కొన్నిపదములలో వికర్ష గలిగినది. (సంయుక్తము లగు హల్లుల నడుమ నచ్చు చేరుట మొదలగురీతిని విడిపోవుట. ఈర్ష్య-ఈరసము మొ॥)సంస్కృతపదములు కొన్నిటిలో వ్యత్యయము గలిగినది. వ్యత్యయ మనఁగా వర్ణములస్థానము తారుమారగుట. పాద మనఁగా నాలుగవవంతు. అర్ధ మనఁగా సగము. కొన్ని సంస్కృత పదములు వర్ణలోపాదేశాదులచే నాలుగవవంతో లేక సగమో యుచ్చారణమున నిల్చినవి. వర్ణవికర్ష, వ్యత్యయ, లోపాదేశాది వికారములతో నస్పష్టముగా నుచ్చరింపఁబడినసంస్కృతపదములు 'తద్భవము' లనఁబడుచున్నవి.

ఆంధ్రమునందలితద్భవములయుత్పత్తి యిటఁ జెప్పఁబడినది.

*తద్భవా శ్చేతి కథ్యన్తే కాలేన మహతా వృతాః[1]
బ్రహ్మణా నిర్మితా వాచః పూర్వ మాన్ధ్రైశితు ర్గిరః -10

---

* సా.త్రి.శ.అప.19, ఆం.కౌ.అప.13

1. ఈవాక్యము పూర్వము తద్భవములనుగూర్చి పేర్కొన్నపద్యభాగముతో నన్వయింపవచ్చును. (తత్సమములవిషయమున 'కాలేన మహతా' యన్నట్లు తద్భవముల విషయమునను జెప్పె నేమొ.) కాని 'తద్భవా నీతి సమ్మతి' యని చెప్పి మఱల 'తద్భవా శ్చేతి కథ్యన్తే' యనుటలో విశేష మేమి? లింగభేదము దప్ప.తత్సమాలాపాః- తత్సమమ్- (8-శ్లో) అనిన ట్లిటఁ దద్భవశబ్దము ప్రయుక్తమా? అగుచో వి ట్లన్వయింపనగు.

1. స్వల్పబుద్ధిభిః అస్ఫుటే నోచ్చారితాని తద్భవాని ఇతి సమ్మతిః

2. వికర్షవ్యత్యయాభ్యాం చ, పాదార్థోక్తివిశేషతః చ, మహతా కాలేన వృతా తద్భవాః ఇతి కథ్యన్తే.

పైనిమొదటివాక్యమునఁ జెప్పఁబడిన 'యస్ఫుటోచ్చారణము' వికర్షవ్యత్యయాదిగా రెండవవాక్యము వివరించు. మొదటివాక్యమునందలితద్భవశబ్దము సంస్కృ

పూర్వమ్ = ప్రాచీనకాలమున, ఆన్ధ్రీశితుః = ఆంధ్రదేశమునకుఁ బ్రభు వయిన, హరేః = శ్రీమహావిష్ణువునకయి, బ్రహ్మణా = బ్రహ్మదేవునిచే, నిర్మితాః = నిర్మింపఁబడినవియును, మహతా = మిక్కిలి (చాల), కాలేన = కాలముగా, వృతాః = నెలకొనియున్నవియు నగు, వాచః చ = మాటలుసైతము, తద్భవాః = తద్భవములు, ఇతి = అని, కథ్యన్తే = చెప్పఁబడుచున్నవి.

సుచంద్రునికొడుకుగాఁ బుట్టినమహావిష్ణు వాంధ్రనాథుఁడు.

తమునుండి పుట్టిన వని వానిస్వరూపమునుగూర్చి వివరించుచుండ రెండవవాక్యమందలి 'తద్భవ'శబ్దము సంజ్ఞ యగు.

అయినను 'అచ్ఛం స్యా త్ప్రచ్ఛన్నం చేతి పరే' (1-17) యని 'యచ్ఛ' యనుపంచమవిధము కొందఱమతముగాఁ జెప్పి యథర్వణుఁడు స్వమతముగాఁ 'దజ్ఞం హి వస్తుత' (1-18) యనె.

ఇది పైని 11.శ్లో.కుఁ జేసినయన్వయమున కాధారము. అచ్ఛాః ఇతి చ-యని పైని 'చ'శబ్దముతో దీని కచ్ఛసంజ్ఞను జెప్పుట గమనింపనగు. (కాని పైని తత్సతజ్జాచ్ఛదేశ్యానా (7-1) మ్మనె నింకొకచో.

'నిర్మితాః వాచః (చ) తద్భవాః'- అనుటలో (తద్భవాని- తద్భవాః అను నన్వయమునకంటె) సామ్యము దోఁచెడి.

ఈ యన్వయమునఁ బద్యము లోకక్రమములో నర్థబోధకము అగు. పూర్వాన్వయమున నీపద్యములు నడుమ నడుమ విఱుగుట స్పష్టము. (ఈకారణముచేఁ బూర్వాన్వయమును దిరస్కరింప నక్కఱ లేకున్నను బ్రస్తుతాన్వయమున నిదీ యొక గుణమె యనవచ్చు.)

ఈపద్యము లన్ని (సా.త్రి.శ., ఆం.కౌ.లలోను) గ్రంథములయందును విట్ల యుండుట, నీ'తద్భవాశ్చ'యనువాక్యము (అధికముగాఁ జేరె ననుటెట్లు నొప్పదు) నకుముందొక (ఏకదేశ-(1-21) సచ్ఛాయా(1-26) తద్భవములను జెప్పు) భాగము నష్ట మయ్యె నని యూహించు టొప్పునా?

'ఆంధ్ర'మహావిష్ణువునకయి[1] బ్రహ్మదేవుఁ డీభాషను నిర్మించి యిచ్చె[2].జనవ్యవహారమునఁ జాలకాలమునుండి యున్నయీభాషకుఁ గూడఁ దద్భవ మనియె పేరు.

సంస్కృత(ప్రాకృత)మునుండి వచ్చినశబ్దములకె తత్సమ తద్భవ వ్యవహారము పరిమిత మగుట యితరవ్యాకరణములఁబట్టి స్పష్టము. ఇటఁ గూడ నట్లు చెప్పఁబడినది. ఆంధ్రమునకు సహజముగా నున్న శబ్దములు (త్రిలింగ-దేశోద్భవములు గాన) దేశ్యము లనఁబడె. దేశ్యము లనఁదగినయీశబ్దములను గూడ నిటఁ దద్భవము లనుట విశేషము. వీనికి 'యచ్ఛ' యనుపేరును బిదపఁ జెప్పుచున్నాఁడు. అథర్వణుఁ డింతకు ముందు 'తజ్జం హి వస్తుత' (1-17) యని యచ్ఛ యనునది తజ్జయె (తద్భవమె) యని పేర్కొనుట స్మరింపఁదగును. 'దేశ్యం త్వశేషత' (1-22) యనుదానింబట్టి దేశ్యము తత్సమతద్భవేతర మైన(37పుట) 'నచ్ఛ' యేది? తరువాతివ్యాకరణములఁబట్టి 'తద్భవదేశ్య'భాష 'యచ్ఛ' యని యిటఁ జెప్పవలె. దీనినిబట్టి తద్భవ మచ్ఛయు నగుఁ గాని యచ్ఛ యనఁ దద్భవము మాత్రమె కాదు. (తత్సతజ్జాచ్ఛదేశ్యానా మ్మని (7-2) యొకచో నివి యెల్ల వేఱుగాఁ జూపఁబడె.)

---

1. 'ఆంధ్ర'విష్ణువునకై నిర్మింపఁబడినది (ఆంధ్రులచే వ్యవహరింపఁబడినది) కావున నీభాషకు 'ఆంధ్ర' మనుపేరు గల్గె నని దీనినిబట్టి చెప్పవలె. జాతిచే 'నాంధ్రు'లనఁబడువారి(భాష మొదట నాంధ్రము గాదు) నాయకుఁడై 'యాంధ్ర'నాథుఁ డయినవిష్ణువుకై 'యాంధ్ర'భాష పిదప నేర్పడిన దని దీనివలనఁ దేలుచున్నది. అనఁగా నీభాష కాంధ్ర మనుపేరు దానిని వ్యవహరించుజనులవలనఁ గలిగె.

2. ఆంధ్రవిష్ణువు నిశుంభువును జంపి గోదావరీతీరమున నివాస మేర్పఱుచుకొనుటకుఁ 'బూర్వ' మనఁగా నాదికాలముననె బ్రహ్మ యిది సృష్టించియిచ్చె. కావున నిది పూర్వోక్తతత్సమతద్భవములకంటెఁ బ్రాచీనము. హరిభటులు దీనియందె భాషించెడివారు. గోదావరీతీరవాసమున ఋషులవలన సంస్కృతమును స్వీకరించి వ్యవహరించిరి. కాఁగా నచ్చతెలుఁగున సంస్కృతము తత్సమతద్భవములుగాఁ బిదప వచ్చి చేరినది.

ప్రస్తుతము చెప్పిన బ్రహ్మనిర్మితవాక్కు, తెలుఁగునకు సహజముగాఁ గలిగినది కావున నితరవ్యాకరణములందుఁ జెప్పఁబడిన దేశ్యము గావలె. ఇది దేశోద్భవముగాఁ జెప్పఁబడమి నిట 'దేశ్య' మన లేదేమొ. 'బ్రహ్మనుండి యేర్పడినది' యని యీ 'తద్భవ'ము నెన్నవలె. కాని 'తద్భవ'మని యింతకుముం దొకసంజ్ఞ చెప్పఁబడెఁ గాన సంస్కృతోద్భవమా, బ్రహ్మోద్భవమా యని సందేహము గల్గు. బ్రహ్మనిర్మితమైనవాక్కులను మఱియొక (పూర్వోక్తతత్సమతద్భవేతర మగు) తీరునఁ బేర్కొనిన బా గుండెడిది.

దీని నచ్ఛ యని చెప్పి, తద్భవము నచ్ఛ యగు నని చెప్పిన బా గుండెడి దనిపించెడిని[1].

***అచ్ఛా ఇతి చ కథ్యన్తే[1] సుకృద్ధాతుసమన్వితాః (-11)**

సుకృద్ధాతుసమన్వితాః = అధికముగాఁ, గృత్తులతోను, ధాతువులతోను గూడిన వగు బ్రహ్మనిర్మితవాక్కులు, అచ్ఛాః = 'అచ్ఛ'లు, ఇతి చ = అనియు, కథ్యన్తే = చెప్పఁబడుచున్నవి.

ఆంధ్రవిష్ణువునకయి బ్రహ్మదేవుఁడు నిర్మించినమాట లధికముగాఁ గృత్తు లనఁగాఁ గృత్ప్రత్యయాంతములతోను, (సంస్కృతముతో సంబంధము లేని) ధాతువులతోను గూడినవి, 'అచ్ఛ' లనియు జెప్పఁబడుచున్నవి. 'కృతో ఽవ్యయాః, తద్ధితా ధాతవో ఽప్యచ్ఛాః'

---

1. ఈపద్యముల నన్వయించుటలో నిటఁ బ్రమాదము గల్గినదో. ఇటఁ బద్యకర్త చెప్పఁదలచినయభిప్రాయము భిన్నమేమొ. దీని నింకను బాగుగాఁ బరిశీలించి తత్కర్త్రుద్దేశమును నిశ్చయింపఁదగు. (దీనివిబట్టి 'వాల్మీకి' యాంధ్రవిష్ణువు తర్వాతివాఁడు. ఆంధ్రవిష్ణువు దైవము గదా).

* పా.త్రి.శ.అవ.20; అం.కౌ.అవ.14

1. సువృత్, (అం.కౌ.) సుప్తిఙాతు? (పా.త్రి.శ. ముద్రితప్రతి.) సుబ్ధాతు (ఆం.వ్యా.వి.I.220). ఈపాఠము లేవియు నీవ్యాకర్తలు పేర్కొన్న 'అచ్ఛ'(1-27) లక్షణమునకు సన్నిహితములు గామి 'సుకృత్' పాఠ మూహింపఁబడినది.

(1-27) అనుసూత్రమునఁ గృత్తులు, ధాతువులు (వీనితోఁ పాటు తద్ధితావ్యయములును) 'అచ్ఛ'లుగాఁ జెప్పుట యీవాక్యము ననుసరించుచున్నట్లుగు ర్తింపవచ్చును. 'ధాతు' శబ్దముచేఁ దిజంతములనఁగాఁ గ్రియా(విభక్త్యంత) పదములు గ్రహింపఁ దగు. ఇవిగాక యితరములు నచ్ఛశబ్దము లున్నను నవి యెల్ల నిట నిర్దేశింపఁబడకపోవుట వింతగా దనఁదగు. సంగ్రహముగా నిట్లు కొన్ని చెప్పఁబడియుండవచ్చు.

***అత్ర త్రిలిఙ్గభాషాయాం లిఙ్గ[1]మర్యాదయా స్థితాః -11**
శబ్దాః కేచి త్తు నే త్యాహు రల్పజ్ఞా మన్దబుద్ధయః (-12)

కేచిత్ = కొందఱు, అల్పజ్ఞాః = కొలఁదిగాఁ దెలిసినట్టి మన్దబుద్ధయః తు = మందబుద్ధులుమాత్రము, అత్ర = ఈ, త్రిలిఙ్గ భాషాయామ్ = తెలుఁగుభాషయందు, లిఙ్గమర్యాదయా = లింగసంప్రదాయములో, స్థితాః = ఉన్న, శబ్దాః = శబ్దములు, న = లేవు, ఇతి = అని, ఆహుః = చెప్పిరి.

ఏదో కొంచెము తెలిసిన తెలివితక్కువవారు కొంద ఱీ తెలుఁగు భాషయందు లింగసంప్రదాయముతో నున్నశబ్దములు లే వని పేర్కొనిరి.

కేచిచ్ఛబ్దముతోఁ పాటు, 'అల్పజ్ఞాః మన్దబుద్ధయ' యనుదళము లీయభిప్రాయము త ప్పని నిరూపించు. అనగాఁ దెలుఁగుశబ్దములకు లింగమర్యాద కల దనియె విజ్ఞుల నిశ్చయము. అనఁగాఁ దెలుఁగుశబ్దములను, పుంలింగ,స్త్రీలింగ,నపుంసకలింగములలో నేదో యొక లింగమునం దుండు ననియె పండితుల నిర్ణయము.

---

*ఈశ్లోకము విష్ణూక్తముగా (విష్ణు ర్య దాహ, య దాహ విష్ణుః) సా.త్రి.శ.అవ.26 అం.కౌ. అవ.15 ఇట పట్టివాక్య మీశ్లోకమునకు ముందు నష్టము గాకున్న నీశ్లోకమును వాల్మీకి చెప్పినద యగు.

1. మర్యాదావాసితాః పా|మర్యాదాజ్ఞానవిహీనకాః అని అం.కౌ.పా.

ఇంతకు ముందు క్షేత్రమనఁగా దేశమునకుఁ 'త్రిలింగ'సంజ్ఞ గలుగుట (7.శ్లో.)చెప్పఁబడినది. ఇట భాషకును 'త్రిలింగ'వ్యవహారము గమనింపనగును. త్రిలింగభాష-యనఁ త్రిలింగదేశముయొక్క-, యనఁగాఁ త్రిలింగదేశమునందలిజనులు భాషించునట్టి-భాష యని యెన్నఁదగును. సంస్కృతమునుండి ప్రవేశించిన శబ్దములు సంస్కృతానుసారముగా లింగమర్యాదతో నుండుట స్పష్టమె. కావున నిటఁ బ్రస్తావింపఁబడిన త్రిలింగభాష తత్సమేతర(అచ్చ?) మని యూహింపవచ్చును. సంస్కృతమువలెఁ దెలుఁగున నీశబ్ద మీలింగ మనురీతి ననుశాసింపఁబడకుండుటచే నచ్చతెలుఁగుశబ్దములకు(పుంస్త్రీనపుంసక) లింగము లే దని కొందఱు భావించియుండనవు. అట్టియభిప్రాయమును బండితులు తిరస్కరించిరి. తెలుఁగుశబ్దములకు లింగము గలదని యిట్లు నిరూపింపఁబడుచున్నది.

***లోకాశ్రయత్వా ల్లిఙ్గస్య బోధ్యం[1] డుజగ్ముపర్ణకైః -12**

లిఙ్గస్య=లింగముయొక్క-; లోకాశ్రయత్వాత్ =లోకాశ్రయధర్మమువలన, (తత్ =ఆలింగము) డుజ్, అక్, మువర్ణకైః=డుజ్-అక్-ము-అను ప్రత్యయములచే, బోధ్యమ్= తెలియవలసినది.

సంస్కృతమువలె నచ్చ తెనుఁగుశబ్దములకు లింగమునుగూర్చిన

---

* ఇట్టివాక్యము పా.త్రి.శ., ఆం.కౌ.లలోఁ గానరాలేదు.

పైని అచ్చా:, ఇతి, (11),ఇచట లోకాశ్రయత్వా త్తనునిది(12) శ్లోకార్థములే యయి యున్నవి. ఇవి గూడఁ గలిపినవిషయము శ్లోకమధ్యమునఁ దెగిపోవుఁ గాని 12శ్లోకములు పూర్తిగా నుండి సరిపడును. యథార్థము పరిశోధింపఁదగు.

1. బోధ్యో, (బోధ్య మడ్డుజ్మువర్ణకైః- ఆం.వ్యా వి.) లింగమునకు విశేషణ మీ బోధ్యశబ్దము, లింగశబ్దము నపుంసకలింగము. వాచస్పత్యమున మాత్ర మీయది ('అచ్'ప్రత్యయాంత ముగులిగిధాతువు) పుంలింగముగాఁ జెప్పఁబడె. పూర్వార్థము భాష్యవాక్యానుగుణ మట నది నపుంసకలింగమె. కాన 'బోధ్యమ్'అని గ్రహింపఁబడె.

యనుశాసనము లేదు. అయినను నచ్చతెలుఁగుశబ్దములకు లింగమె లే దనరాదు. (అనుశాసనము గలసంస్కృతమునను) 'లిఙ్గ మశిష్యం లోకాశ్రయత్వా ల్లిఙ్గస్య' యని మహాభాష్యమునఁ జెప్పఁబడె. ఇచట జెప్పఁబడిన 'లోకాశ్రయత్వాల్లిఙ్గస్య' యనునది పైభాష్యవచనమునె స్మరింపఁజేయు. లింగ మనునది లోక మనఁగా జనవ్యవహారము నాశ్రయించియున్నది. కావున లింగ మశిష్యము. శాసింప నవకాశము లేదు. ఈశబ్ద మీలింగ మని శాసించుట సార్వత్రికముగాఁ గుదురదు. జనవ్యవహారములో నేశబ్ద మేలింగమునం దున్నదో యది యట్లు వ్యవహారమునుబట్టి గ్రహింపవలెను. కావున నచ్చతెనుఁగుశబ్దము యొక్క లింగము గూడ లోకవ్యవహారము ననుసరించి తెలియఁ దగును. (అందుకే 'యశిష్య' మని యసలు శాసింపఁబడలే దన[illegible] దగునేమొ.)

లోకమునుబట్టి యచ్చతెనుఁగుశబ్దముయొక్క లింగ మెట్లు తెలియవలెనో యుత్తరార్ధమున నిరూపింపఁబడుచున్నది.

డుజ్, అక్, ము అను ప్రత్యయములచే లింగము బోధ్యము. పుం, స్త్రీ, నపుంసకము లని లింగము మూఁడువిధములు. క్రమముగఁ బైని జెప్పఁబడినమూఁడుప్రత్యయములనుబట్టి మూఁడులింగములను గుర్తింపవలెను.

'డు ఙ్నసః పుంసి' (3-7) యనుసూత్రము పుంలింగములకు డుప్రత్యయమును విధించినది. కావున 'డుజ్' ప్రత్యయ మున్నచో నా(యచ్చతెలుఁగు)శబ్దము పుంలింగ మని తెలియవలె. చందురుఁడు, తమ్ముఁడు మొ॥

కయిరఁడు, వన మొక్కఁడు, అనురీతిగా నమహత్తులైనను డుజ్జు గలిగినయివి పుంలింగశబ్దములే యని దీనినిబట్టి చెప్పవలె.

అ ట్లనుటవలన నసర్థము గానరాదు. పుంలింగము పురుషవాచక మె కావలె ననరాదు గదా.

స్త్రియాం, మ కైస్ఛ్కవచనే. 3-21. అక్ స్యాత్ స్త్రియామ్ (4.21) యని స్త్రీలింగమున 'అక్' ప్రత్యయము విధింపఁబడినది. కావున 'అక్' ప్రత్యయము గలిగిన నా(యచ్చ తెనుఁగు)శబ్దము స్త్రీలింగ మని తెలియవలెను. అమ్మ, అక్క మొ॥

దీనినిబట్టి, అన్న, అయ్య, (గోడ) మొద లగునవియును స్త్రీలింగములె. లింగమునకు నర్థముతో సంబంధము లేదు గావున స్త్రీవాచకములు మాత్రమే స్త్రీలింగములు గావలె నని చెప్పరాదు. కనుక మహాత్ములును, దిగ్గజములు స్త్రీలింగములు గారా దనరాదు.

తరువాతిది (డుజ్, అక్, ము) ముప్రత్యయము. 'నపుంసకే సుపో ము స్స్యా' త్తని (3-23) ముపర్ణకము నపుంసకలింగములకుఁ జెప్పఁబడినది. కావున ముపర్ణకము గలిగిన (యచ్చ తెనుఁగు)శబ్దము నపుంసకలింగ మని తెలియవలెను. సన్నము, దయ్యము మొ॥

కాఁగాఁ ప్రథమైకవచనమున డుజ్, అక్, ము- ప్రత్యయములు గలయచ్చ తెనుఁగుశబ్దములు క్రమముగాఁ, బుం-స్త్రీ-నపుంసక లింగము లని తెలియవలెను. లింగ మిట్లు తెలియవచ్చును గావున నచ్చ తెలుఁగుశబ్దములు గూడ సంస్కృత(సమ)శబ్దములవలె లింగ మర్యాదతో నున్నవే. కొందఱు లింగమర్యాద తెలుఁగుశబ్దములకు లే దనుట యథార్థము గా దని దీనివలన స్పష్టము.

*శాస్త్రస్య య ద్విరుద్ధం స్యా త్త త్త్యాజ్యం నాత్ర సంశయః

---

* ఈవాక్యమునకు ముందు 'ఇంద్రః' అని సా.త్రి.శ. కాఁగా నిదీ యింద్రోక్తము. 'యదాహ మహేన్ద్రః' అని ఆం.కౌ. 'యదాహేన్ద్రః' అని యిటఁ బాఠాంతరము గలదు. కావ సా.త్రి.శ.లోని యింద్రుఁడ గావచ్చు.

+అల్పజ్ఞానాం ప్రయోగేషు నా[1] విశ్వాసో౽త్ర శాస్త్రతః -13

యత్ = ఏమాట (పదము) శాస్త్రస్య = శబ్దశాస్త్రమునకు, విరుద్ధమ్ స్యాత్ = విరుద్ధ మగునో, తత్ = ఆపదము, త్యాజ్యమ్ = విడిచిపెట్టవలసినది. అత్ర = ఈవిషయమున, సంశయః = సందేహము, న = లేదు.

అత్ర = ఈ తెలుఁగుభాషలో, శాస్త్రతః = శబ్దశాస్త్రమునుబట్టి. అల్పజ్ఞానామ్ = ఎఱుక తక్కువవారి, ప్రయోగేషు = ప్రయోగములందు, విశ్వాసః = నమ్మిక, నా = ఒప్పదు.

ఇచ్చటనుండి వ్యాకరణశాస్త్ర మందును దెలుఁగువ్యాకరణము యొక్క ప్రాముఖ్యమును, ప్రామాణ్యమునుగూర్చి వివిధమతములను విస్తరించి తుదికిఁ దనయభిప్రాయముతో సిద్ధాంతము చేయుచున్నాఁ డథర్వణుఁడు.

వ్యాకరణశాస్త్రము చేసిననియమమునకు విరుద్ధముగా, భిన్నముగా నున్నపదము విడిచిపెట్టవలసినదే. అట్టివ్యాకరణవిరుద్ధ మైన పదమును (గావ్యములలోఁ) బ్రయోగింపరాదు. ఈవిషయమున సందేహమె లేదు. అనఁగా శాస్త్రవిరుద్ధపదము తప్పక విడనాడ వలసినదే.

అయిన నట్టి దంతయు మునుపే ప్రయోగింపఁబడిన నేమి చేయవలె ననుటకు నుత్తరార్థమున సమాధానమును జెప్పుచున్నాఁడు.

+ ఈవాక్యమునకుఁ బూర్వము 'యదాహ శేషః' అని సా.త్రి.శ.అవ. అనఁగా విధిశేషునివాక్యము. 'యదాహ బృహస్పతిః' -అని ఆం.కౌ.అవ. కాఁగా ఆం.కౌ. ననుసరించి యిది బృహస్పతి వాక్కు. ప్రస్తుతగ్రంథమున నట్లేమియుఁ జెప్పఁబడకుండుటచే నీరెండువాక్యము లొక్కఁడే వాల్మీకియె చెప్పె ననవలె.

1. నవిశ్వాసః-అని ఆం.వ్యా.వి. (I.221) 'నా' యనియ వ్రాఁతప్రతుల సా.త్రి.శ.. ఆం.కౌ.లలోను గానవచ్చు. 'న'శబ్దమునకుఁ బర్యాయముగా 'నా'యనునవ్యయమును గలదు. వాచ. ప్రసిద్ధముగాఁ గానరాకున్నను వ్రాతప్రతులనుబట్టి యీపాఠమె స్వీకరింపఁబడె. ('నో'విశ్వాసః—అయియుండునా?)

సమగ్రముగాఁ దెలియనివారు చేసినప్రయోగములపై విశ్వాసము తగదు. అనఁగా శాస్త్రమునకు విరుద్ధముగాఁ బ్రయోగ మున్నపుడు ప్రయోగముపై విశ్వాసము నుంచి శాస్త్రమును దిరస్కరింపరాదు. శాస్త్రప్రయోగములు పరస్పరము విరుద్ధము లైయున్నపుడు శాస్త్రముపై విశ్వాస ముంచి యనఁగా శాస్త్రమును బ్రమాణము చేసికొని తద్విరుద్ధ మగుప్రయోగమును త్యజింపవలెనని. అట్టిప్రయోగమల్పజ్ఞత, యనఁగా శాస్త్రానభిజ్ఞతవలనఁ గలిగినది గాన శాస్త్రవిరుద్ధ మగుప్రయోగము గ్రహింపఁదగ దని యభిప్రాయము.

'శాస్త్రప్రయోగవచసో శ్శాస్త్రం బలవ దుచ్యతే
అనిష్పన్నే పదే తేన ప్రయోగాశ్రయణం హితమ్'

అని (కవిశి.261) వి.వి.లో సమన్వయమార్గములో నిట్టియభిప్రాయమె గోచరించుచున్నది.

*య దాహ హేమచన్ద్రః
ప్రయోగ మేవ పశ్యన్తి మూఢాః మేధావిన స్తు న-ఇతి. 14

హేమచన్ద్రః = హేమచంద్రుఁడు, యత్ = ఏమి, ఆహ = చెప్పెననఁగా—

ఈశాస్త్రప్రయోగములవిషయమున హేమచంద్రుఁ డేమి చెప్పె ననఁగా—

మూఢాః = మూఢులు, ప్రయోగమ్, ఏవ = ప్రయోగమును మాత్రమే, పశ్యన్తి = చూతురు, మేధావినః తు = బుద్ధిమంతు లన్నచో, న = అట్లు ప్రయోగమును జూడరు.

---

* యదాహ "సోమచన్ద్రః"-అనిసా.త్రి.శ., మఱియు ఆం.కౌ. ఈవాక్యము సోమచంద్రుఁడు చెప్పినట్లున్నది.

తెలియనివారు కవిప్రయోగమును మాత్రమే ప్రధానముగాఁ జూతురు, గాని బుద్ధిమంతు లట్లు గాదు. అనఁగా మేధావులు ప్రయోగమును గాక శబ్దశాస్త్రమును బ్రమాణీకరింతు రని తాత్పర్యము. ప్రయోగముకంటె శాస్త్రమె ప్రమాణముగా గ్రహింపవలె నని హే(సో)మచంద్రుఁడును దలఁచెను.

'ఏవ'శబ్దముచే (నితరులు శాస్త్రము నసలు పట్టించుకొన రనియు) మేధావులు శాస్త్రము ప్రధానముగాఁ బ్రయోగములను గూడఁ బరిగ్రహింతు రని చెప్పినచో శాస్త్రానుగుణ మగు ప్రయోగము స్వీకరించి తద్విరుద్ధమును ద్యజింతు రని యర్థ మగు. ఏ మైన నది పూర్వశ్లోకాభిప్రాయమున కనుగుణము. ప్రస్తుతగ్రంథమునుబట్టి వ్యాకర్త యగువాల్మీకి(13.శ్లో)యభిప్రాయమునె హేమచంద్రుఁడును జెప్పె. "హేమచన్ద్రాదిమునిభిః కథితం చాన్ధ్రలక్షణ" (1-6శ్లో.) మ్మని ప్రస్తావింపఁబడినయాంధ్రలాక్షణికుఁ డగు హేమచంద్రుఁడు చెప్పినయీవాక్య మాంధ్రభాషనుగూర్చి చెప్పినదే యని గ్రహింపఁ దగును.

*కణ్వో య దాహ–

త్రిలిఙ్గశాస్త్రవిహితస్య[1] లక్షణ స్యాల్పప్రయోగేణ[2] హైన్యం[3] నకారయేత్

---

* య దాహ కణ్వః- అని అం.కౌ.

త్రిలిఙ్గ - - ఇతి నాగరాజః- అని సా.త్రి.శ.లో నిది నాగరాజమతముగాఁ జెప్పఁబడె. తరువాతివాక్యమును(వ.2)బట్టి యిది కణ్వమత మనుటయ యొప్పు.

1. శాస్త్రస్య. అం.కౌ. 2. లక్షణస్యాపి ప్రయోగేణ సా.త్రి.శ.ముద్రితప్రతి: అల్పయోగేన- అం.వ్యా.వి.(పుటI.163)[3]హృద్యా.అం.సా.ప. వ-

ఆన్ధ్రవిష్ణో రనుజ్ఞాతస్య[1] మద్వ్యాకరణస్య ద్రోహీ గురుద్రోహీతి-15

కణ్వః=కణ్వుఁడు, యత్ =ఏమి, ఆహ=చెప్పె ననఁగా-

అల్పప్రయోగేణ = అల్ప మగు ప్రయోగము కారణముగా, త్రిలిఙ్గశాస్త్రవిహితస్య= తెలుఁగువ్యాకరణమునందు విధింపఁబడిన, లక్షణస్య=నియమమునకు, హైన్యమ్ = తక్కువతనమును, న కారయేత్ = చేయరాదు.

ఆన్ధ్రవిష్ణోః = శ్రీకాకుళాంధ్రమహావిష్ణువుయొక్క, అనుజ్ఞాతస్య=అనుమతింపఁబడిన,మద్ వ్యాకరణస్య=నా(తెలుఁగు)వ్యాకరణమునకు, ద్రోహీ= ద్రోహము చేసినవాఁడు, గురుద్రోహీ = తన గురువునకె ద్రోహము చేసినవాఁ డగును.
ఇతి=అని కణ్వుఁడు పేర్కొనెను.

శాస్త్రము, ప్రయోగము ననువానిప్రాముఖ్యమువిషయముఁ గణ్వుఁడిట్లు పేర్కొనుచున్నాఁడు.

'అల్పప్రయోగములనుబట్టి తెలుఁగువ్యాకరణమును దక్కువ చేయరాదు'.

అల్పప్రయోగ మనఁగా నల్పజ్ఞులప్రయోగము. సమగ్రముగాఁ దెలియనివారు చేసినప్రయోగమును బ్రమాణీకరించి శాస్త్రమును దిరస్కరింపరా దనఁగా నల్పప్రయోగముకంటె శాస్త్రమె ప్రమాణ మని తాత్పర్యము. ఇది పూర్వము వాల్మీకి, (13.శ్లో) హేమచంద్రుఁడు (14.శ్లో) చెప్పినయభిప్రాయమె యగుట స్పష్టము. మొత్తముపై వీ రెల్లఁ బ్రయోగముకంటె శాస్త్రమె విశ్వసనీయ మనఁగాఁ బ్రమాణ మని చెప్పిరి.

---

* ఈవాక్యమునకుఁ బూర్వము, అం.కౌ.లో- పున స్తు, (పునః) (పునః కణ్వ స్తు యదాహ) అని యున్నది. పై మైన నీయది కణ్వవచనమె.

సా.త్రి.శ.లోఁ బూర్వవచనమునుబట్టి యిదియు "నాగరాజ"కృత మనవలె. ఇది త్రి.శ.,అం.కౌ.లకు భిన్నము. చింత్యము.

1. అతనుజ్ఞాకృతస్య అనునొక (అం.కౌ.అం.సా.ప.) సమాసము పరిశీలింపవలె.

'త్రిలిఙ్గశాస్త్రస్య' యని కణ్వుఁడు తెలుఁగువ్యాకరణమును ప్రత్యేకముగాఁ బ్రస్తావించుట గమనింపఁదగు. దీనినిబట్టి నాఁడు క్రొత్తగాఁ బుట్టుచున్న- లేదా యవుఁ గా దని నియమించుచున్న తెలుఁగువ్యాకరణముపై (సమకాలీనతాదులఁబట్టి) సంస్కృతవ్యాకరణముపైవలెఁ బండితులకు గౌరవము గల్గలే దనియు నట్టియెడల దెలుఁగుశబ్దశాస్త్రమునకుఁ బ్రామాణ్యమును బ్రతిష్ఠించుటకై తత్కర్త లీరీతిని జెప్పియుందు రనియు నీవాక్యములు సూచించు ననవచ్చు.

శాస్త్రముపై విశ్వాసము లేక ప్రయోగమునె ప్రమాణీకరించుటవలనఁ దనవ్యాకరణమునకు నగౌరవము గల్గకుండుటకుఁ గాఁబోలుఁ గణ్వుఁ డింకను నిట్లు స్పష్టము చేయుచున్నాఁడు.

"ఆంధ్రవిష్ణువుచే ననుమతింపఁబడిన దనఁగా నాతని యాజ్ఞచే రచింపఁబడి, యాతనిచే నామోదింపఁబడినది యగునా(కణ్వుని)వ్యాకరణమునకు ద్రోహము చేసినవాఁడు గురుద్రోహి యగును."

వ్యాకరణమునకు ద్రోహము చేయుట యనఁగాఁ బ్రయోగముపైఁ బ్రమాణబుద్ధివలనఁ గాని మఱి యేకారణమునఁ గాని వ్యాకరణమున (కణ్వుఁడు) చెప్పినలక్షణము ననాదరించుట, తద్విరుద్ధముగాఁ బ్రయోగించుట యని గ్రహింపవచ్చును. అట్లు స్వ(కణ్వ) వ్యాకరణమునకు ద్రోహము చేసినవాఁడు గురువునకు ద్రోహము చేసినవాఁ డగును. గురుద్రోహము మహాపాపము గావునఁ బాపాత్ముఁ డగు నని యర్థము.

కణ్వవ్యాకరణ మాంధ్రవిష్ణువు సమ్మతించిన దగుటచే నట్టి లక్షణమును గా దనుట (ఆంధ్రమహావిష్ణువునకుఁ గోపకారణ మయి) దైవతిరస్కారము నగునని సూచించుటకుఁ గాఁబోలుఁ గణ్వుఁ డాంధ్రవిష్ణ్వనుజ్ఞ నిటఁ బ్రస్తావించెను.

ప్రయోగముకంటె (త్రిలింగశబ్ద)శాస్త్రము ప్రమాణ మనియు
నాంధ్రవిష్ణ్వనుజ్ఞాత మగుతనయాంధ్రవ్యాకరణము[1] సేవ్య మనియుఁ గణ్యని తాత్పర్యము.

*పుష్పదన్తస్తు యదాహ-

ప్రయోగో నామ లోకావిధి సలక్షణమ్
దోషరహితం వృద్ధానుజ్ఞాతం నాన్యత్తదేవ గ్రాహ్య మితి. —16

పుష్పదన్తః తు = పుష్పదంతుఁ డన్నచో, యత్ = ఏది, ఆహ = చెప్పె ననఁగా-

ప్రయోగః = ప్రయోగము, నామ = అనఁగా, లోకఅవిరోధి = లోకముతో విరోధింపనిదియు, సలక్షణమ్ = లక్షణవంత మయిన దియు, దోషరహితమ్ = దోషము లేనిదియు, వృద్ధానుజ్ఞాతమ్ = పూర్వాచార్యులచే ననుమతింపఁబడినదియు, (నగుపదము).

అన్యత్ = పయిదానికంటె, నితర మయినది (పదము), న = ప్రయోగము కాదు.

తత్ - ఏవ = అదే యనఁగాఁ బూర్వముచెప్పిన(యాయాలక్షణములు గల)ప్రయోగమె (పదమె), గ్రాహ్యమ్ = గ్రహింపఁ దగినది.

ఇతి = అని- పుష్పదంతుఁడు పేర్కొనెను.

---

1. ఈగ్రంథ మలభ్యము. ఆంధ్రవిష్ణ్వనుజ్ఞచేఁ జెప్పఁబడిన దనుపేవాక్యములచే- నాంధ్రవిష్ణువు ప్రథమాంధ్రరాజ్యస్థాపకుఁడు గావచ్చు ననువారిత్రకులయూహ సమర్థించి తెలుఁగునకు మొట్టమొదటివ్యాకరణ మిదె యని ఆం.వ్యా.వి. (I.164) పరిశోధింపవలసినయంశము.

* ప్రయోగో నామ లోకావిరోధి సలక్షణం దోషరహితం, వృద్ధానుమతం, నాన్యత్తదేవ గ్రాహ్య మితి. పా.త్రి.శ.అవ., అం.కౌ.అవ.

ప్రయోగమునుగూర్చి పుష్పదంతుఁ డనునాంధ్రలాక్షణికుఁ డిట్లు పేర్కొనుచున్నాఁడు.

1. లోకమునకు విరద్ధము గానిది, యనఁగాఁ జెప్పఁదలఁచిన యర్థమును దెలుపుటకు సమర్థ మై యాయర్థమున లోక(కావ్య,జన) వ్యవహారమున నున్నపదము లోకావిరోధి. (సంకేతితసుప్రసిద్ధ మగు. చిం.1-43) పూర్వము కవ్యాదిప్రయుక్త మై యనంతరకాలమున వ్యవహారమునుండి తొలఁగినదియు, (ప్రాఁతపడ్డమాటలు?), నట్లే పూర్వ మున్నయర్థముకంటె భిన్న మయినయర్థమున వ్యవహరింపఁ బడునది. పూర్వార్థమునను, (కంపు, కుడుచు, నూఁకు మొ॥) లోక విరోధు లన్యము లవి గ్రహింపరాదు.

2. "సలక్షణ" మనఁగా లక్షణవంతము. శబ్దశాస్త్రిముచే సాధింపఁబడినపదము.

లోకావిరోధి యగుపదము, లక్షణవంతమును గావలెను. వ్యవహారమునఁ బ్రసిద్ధములె యైనను వ్యాకరణ మంగీకరింపనిపదము లన్యము లవి గ్రహింపరాదు. (రాముణ్ణి, వచ్చాఁడు, మొదలైని విట్టి వనఁదగు.)

3. లోకావిరోధియు, సలక్షణము నగుపదము దోషరహిత మును గావలె. అనఁగా దోషము లేనిది గావలె. ఈదోష మాలంకారి కులు చెప్పినదిగా గుర్తింపదగును. వ్యాకరణమునకు సంబంధించిన దైన (లక్షణము ప్రస్తావింపనిశబ్ద మలక్షణము గాఁగా దోషముగాఁ జెప్పినలక్షణము గలది దుష్ట మనవచ్చును. సలక్షణము దోషరహితమె కాన వేఱు చేయ నేల?) పూర్వవ్యాకరణము దుష్ట మన్నపదమునకుఁ దరువాతివ్యాకరణము లక్షణము చెప్పిన నది దోషసహిత మయ్యు సలక్షణమె యగును గాన నిట దోషరహిత మని వేఱ చెప్ప నక్కఱ లేదు. కావున దోషరహిత మన నాలం కారికదోషరహిత మని యభిప్రాయ మనఁదగు.

లోకావిరోధియు, సలక్షణమును, దోషరహితము నయిన శబ్దము వృద్ధానుమతము నయిననే గ్రాహ్యము.[1] పూర్వలాక్షణికులచే నంగీకృతమును బూర్వప్రయుక్తము నయినది వృద్ధానుమతము. ఇది ప్రాచీనులపై గౌరవమును సూచించును.

ఈవాక్యము "ప్రయోగ"స్వరూపమునె నియమించుచు శాస్త్రి ప్రాముఖ్యమును సూచించు.

సలక్షణ మ్మనునది యలక్షణ (అలక్షణం చ.1-25) మనఁగా శాస్త్రవిరుద్ధ మైన(శాస్త్ర)ముచే సాధింపఁబడనిది, మఱియుఁ దిరస్కరింపఁబడినదియు.) పద మసలు ప్రయోగమె యనఁబడ దని చెప్పుచుఁ దద్భిన్న మగ్రాహ్య మనుచుఁ బుష్పదంతుఁడును బూర్వు(వాల్మీకిహేమచంద్రు)లయభిప్రాయమునె ప్రకటించె ననవచ్చు.

---

1. 1.లోకావిరోధి, 2. సలక్షణము, 3. దోషరహితము, 4. వృద్ధానుమతము, నను నాలుగులక్షణములను గలిగినపదమె గ్రాహ్యమా? గ్రాహ్య మగుట కాపదమున నీ లక్షణము లెల్ల నుండవలె ననుట పొసఁగునా?

1. లోకప్రసిద్ధ మై, దోషరహిత మై వృద్ధానుమతము నయినపదము సలక్షణము గానిచో గ్రహింపరా దను టొప్పునా? వ్యాకరణములు సాధింపకవిడిచిన పదము లెన్నో కలవు గదా.

2. లోకావిరోధియు, సలక్షణమును, వృద్ధానుమతము నైనపదము దోషరహితము గాకుంట, దుష్ట మగుట కల దేమొ పరిశీలింపవలె.

3. లోకావిరోధి సలక్షణము, దోషరహితము నైనది వృద్ధానుమతము (పూర్వప్రయుక్తము) గానిమాత్రమున గ్రాహ్యమె కా దనుటయుఁ జింత్యమె.

4.సలక్షణము, దోషరహితము, వృద్ధానుమతము నయినపదము లోకవిరోధి యైన గ్రాహ్యము గా దన్న ననవచ్చు నేమొ. ఈవ్యాకరణము చెప్పిన "పాఠుడి" ప్రత్యయము మొ॥. అనాఁడు లోకావిరోధి కావచ్చు. నేఁటివ్యవహారమున లేమి లోకవిరోధిగా నేఁ డిట్టిప్రయోగమును దిరస్కరింపఁదగు నన్న నష్టము లేదు. ఇట్టివి పుష్పదంతునికాలమున నేవా.

'లోకావిరోధి' యనుదానిచే లోకవిరోధి-యనఁగా లోకము వకు- నిటఁ ద్రిలింగదేశమునకు భిన్న మైనది- అన్యదేశ్య మని గ్రహించి యది గ్రాహ్యము గా దని చెప్పఁదగు ననిపించెడి. 'అన్య దేశాగతం గ్రామ్య' (1-23) మ్మని యథర్వణాదు లన్యదేశ్యములను గ్రామ్యములుగాఁ (నలక్షణములవలె) జెప్పుట గమనింపఁదగును.

ఈనాల్గులక్షణములనుగూడి యుంట వరిగాఁ గుదురమి, వీన నేయొక్క-లక్ష ణము వరిపడినను నాపదము గ్రాహ్య మగు నని చెప్పవవునా?

1."లోకావిరోధి" యైనపద మలక్షణ మైన, దుష్టమైన, వృద్ధానుమతము గాకున్న గ్రాహ్య మగు(నేఁ డన్యదేశ్యము లిట్టి వనవచ్చును గాని) ఇవి యాలంకారిక దోష మైనఁ గల్గినట్లు చెప్ప వీలు లేదు.

2.నలక్షణ మైనపదము- లోకవిరోధి యైన, దుష్ట మైన, వృద్ధానుమతము గాకున్న గ్రాహ్యము. లోకవిరోధి యై వృద్ధానుమతమును గాక నలక్షణ మగు టెట్లు? ఏ మయిన దుష్ట మగుపదము గ్రాహ్య మగు టెట్లు?

3.దోషరహిత మైనపదము లోకవిరోధి యైన, నలక్షణ మైన, వృద్ధాను మతము గాకున్నను గ్రాహ్యము. ('అనిష్పన్నే పదే తేన ప్రయోగాశ్రయణం హిత' మ్మని వి.వి. చెప్పుట స్మరింపఁదగు) కాని యట్టివి లోకవిరోధు లనుట గుదురదు.

4.వృద్ధానుమత మైనపదము లోకవిరోధి యైన, నలక్షణ మైన, దుష్ట మైన గ్రాహ్యము. "ఆర్యవ్యవహారంబుల దుష్టంబు గ్రాహ్యంబు" (బాల.సంజ్ఞ.23) కటు కంతాదులు హితము లని వి.వి. కాని యిట్టివి నలక్షణము లను టెట్లు?

కాఁగా నీనాలుగులక్షణములు గూడఁ గలిగినపదమె గ్రాహ్య మని కాని, యీ నాల్గింటిలో నేదో యొక్క-లక్షణ మున్నను నాపదము గ్రాహ్య మని కాని వచుస్థ యించుటకు నవకాశము చాలకున్నది. కావ యథావకాశముగా నీలక్షణములను సమన్వ యించుకొనవలె. అనఁగాఁ గుదిరెడుచోట్ల నాల్గులక్షణములను, నితరస్థలముల నెన్ని కుదిరిన నన్నిలక్షణములను గు ర్తించి యట్టిపదము ప్రయోగముగా, నదియె గ్రాహ్య ముగాఁ దెలియఁదగు. పుష్పదంతుఁ . డిం కే దే మద్దేశముతో నిట్లు చెప్పె నేమో. పరిశీలింపవలె.

'దోషరహిత' మనుదానిచే నలంకారశాస్త్రవిరుద్ధము, తిరస్కరింపఁబడఁగా, 'వృద్ధానుమత' మన్నది పూర్వలక్షణప్రయోగ ప్రామాణ్యమును దెలుపుచుఁ దుదికి శాస్త్రవిరుద్ధము త్యాజ్య మని తెలుపు.

ఇది చాలవఱకు విస్తరించి చెప్పఁబడినపూర్వాభిప్రాయమ యనవచ్చును.

*అస్మన్మతే తు

'అశాస్త్రి[2]ప్రయోగో గ్రామ్య'-ఇతి. —17

అస్మద్ మతే తు = మామతమున నన్నచో—

అశాస్త్రప్రయోగః = శాస్త్రము లేని- (శాస్త్ర మంగీకరింపని) ప్రయోగము, గ్రామ్యః = గ్రామ్యము, ఇతి = అని (మాయభిప్రాయము).

వాల్మీకిప్రభృతు లగుపూర్వాంధ్రలాక్షణికులయభిప్రాయములను బ్రస్తావించినపిదప నథర్వణుఁడు తనయభిప్రాయమును జెప్పుచున్నాఁడు.

'అశాస్త్రప్రయోగ' మనఁగా శాస్త్రము పేర్కొననిప్రయోగము- గ్రామ్యము.

'అశాస్త్ర' మనుచో వ్యాకరణశాస్త్రము, ప్రస్తావింపనిది, మఱియుఁ దిరస్కరించినది యని చెప్పఁదగు. నిజమునకు శాస్త్రము

---

*చతుష్షష్టికలాధుర్యాథర్వణాచార్య స్తు యదాహ-

అశాస్త్రప్రయోగో గ్రామ్య- ఇతి. సా.త్రి.శ.అవ.

(అథర్వణ?) ఆచార్య స్తు యదాహ- అశాస్త్రప్రయోగో గ్రామ్య- ఇతి. ఆం.కౌ.అవ

1. అశాస్త్రీయ- అవి సా.త్రి.శ. వ్రాతప్రతి. 2 ఖిం షి త్రా.

సాధింపనిశబ్దములు గ్రామ్యములనుట విశేషము. 'అనిష్పన్నే పదే తేన ప్రయోగాశ్రయణం హిత' మ్మను వి.వి.అభిప్రాయము గమనింపఁదగు. అట్లని శాస్త్రము తిరస్కరించినపదమె గ్రామ్య మన్న నట్టిశబ్దము లెల్లఁ దిరస్కరింపఁబడినవా? త్రి.శ., చిం.ప్రభృతు లగు నీవ్యాకరణములు (సూరి చేతురు, కూఁతుళ్లు, మొ॥ గ్రామ్యము లన్నట్లు) దిరస్కరించుట, ప్రత్యేకముగాఁ గానరాదు. కాఁగా నీశాస్త్రములందుఁ జెప్పఁబడినలక్షమున కనుగుణము గానిది, శాస్త్రముచే సాధింపఁబడనిది, గ్రామ్య మని చెప్పవలసినదె. పూర్వవ్యాకరణములలో సాధింపఁబడక గ్రామ్యము లయిన ననంతర వ్యాకరణములచే సాధింపఁబడి -(అనఁగా లక్షణము చేయఁబడి సలక్షణములు) సశాస్త్రీయములు గాఁగా నవు డవి ప్రయోగింపఁదగినవే యవును.

(అన్యదేశాగతం గ్రామ్యమ్)[1] కావ్యానర్హమ్ (అలక్షణమ్)[2]

---

1. అన్యదేశ్యములును సీవ్యాకరణములందు లక్షణము లేమి 'అశాస్త్రప్రయోగో గ్రామ్య' యనుసీవాక్యముచే గ్రామ్యము లై కావ్యప్రయోగానర్హముల యగు. అట్టి యెడలఁ బ్రథమకాండమున నన్యదేశ్యములు "అలక్షణ" మ్మనుదానిచేతనె గ్రామ్యము లగుచుండ 'నన్యదేశాగతం గ్రామ్య' మ్మనుట స్పష్టత కనవలె. ఇది సామాన్యస్థలము గాఁగా నాచోటు విశేషస్థలము.

2. శాస్త్ర(ప్రమాణ)ము లేనిచో గ్రామ్య మై కావ్యప్రయోగానర్హ మగును గావునఁ గావ్యప్రయోగార్హతాసిద్ధికయి సలక్షణ మగునట్లుగాఁ ద్రిలింగశబ్దముల కనుశాసనము చేయుట యవసరము. కావున నందుకయి యీ'త్రిలింగశబ్దానుశాసనము' కూర్పఁబడుచున్న దవి యూహింపనగును.

నాపభ్రంశత్వ మేతస్య నియమాభావత స్తు తత్
నివారణాయ తస్యైవ ప్రవృత్తి ర్విదుషా మభూత్
తదర్థ మేవ హి వయం భూయసాఽత్ర యతామహే
(కవిశి.166) అని వి.వి.

1-(23)24,(25)- అనులక్షణమునుబట్టి గ్రామ్యము కావ్యప్రయోగార్హము గాదు.

మొత్తముపై లక్షణబద్ధము గాని ప్రయోగము గ్రామ్య మని (యది ప్రయోగార్హము గా దని) యథర్వణుని సిద్ధాంతము.[1]

'అస్మన్మతే తు' అనుచోటి తు శబ్ద మథర్వణమతము పూర్వాచార్యులయభిప్రాయమునకు భిన్నముగా నుండుటను సూచించు.

ఇచట విశేషము 'గ్రామ్య' మనుటయె. గ్రామ్యతవలనఁ గావ్యప్రయోగానర్హత నథర్వణుఁడు చెప్పె. 'శాస్త్రస్య య ద్విరుద్ధం స్యాత్తత్ త్యాజ్య'మ్మనుపూర్వవాల్మీకి? వచన తాత్పర్య మిదె. హేమచంద్రకణ్వులవచనములు నిట్లు చెప్పె. పుష్పదంతవచనమునఁ గొంచెము భేదము గల దేమొ యనిపించు, నే మైన నిట నథర్వణుఁడు తా నుద్ధరించిన పూర్వలాక్షణికులయాంతర్యసారమునె సంక్షేపించి సులువుగాఁ జెప్పె ననిపించెడి.

ప్రయోగముకంటె నాంధ్రవ్యాకరణశాస్త్రమునకుఁ గలప్రాముఖ్యమును నిరూపించి[1] పిదప సుబంత తత్సమప్రక్రియను జెప్పుచున్నాఁడు.

✓ ప్రకృతే— -18

ఇఁకఁ ప్రస్తుతవిషయమున-

విషయానుగుణ మగునామముతో విభాగము చేయకున్నను నింతకుముందు(ప్రథమకాండమున)సంజ్ఞావిషయమును,(ద్వితీయకాండమున) సంధివిషయమును నొకక్రమమునఁ జెప్పఁబడినవి. పిదప నిటఁ

---

1. ఆంధ్రభాషోత్పత్తి ప్రకారమును నిరూపించుగాథయును శాస్త్రప్రాముఖ్యమును, నవసరమును నిరూపించు నీవివరణము, సా.త్రి.శ.,ఆం.కౌ.లలో గ్రంథారంభమునన యుంట మే లయియుండెడిది. అందలి మఱికొంతవిషయ మిట నాల్గవకాండలోఁ గానవచ్చు.

తత్సమవిషయ మారంభించుచుఁ (తృతీయకాండమునఁ) బ్రథమశ్లోక మునఁ దత్సమమునుగూర్చి (మఱల) పేర్కొనెను. అది సందర్భము చేసికొని తత్సమము లేర్పడినవిధానము నట్లె తద్భవాచ్ఛలవిషయ మును మహావిష్ణువృత్తాంతములోఁ జెప్పెను. ఆవరుసలో గ్రామ్య మును నిరూపించుచు దానికిఁ బూర్వరంగముగా శాస్త్రప్రయోగము లనుగూర్చి పూర్వలాక్షణికులయభిప్రాయములు కొన్ని సంగ్ర హించెను.

ఆకథనము ముగిసినపిదపఁ బూర్వ మారంభించినతత్సమలక్షణ విషయము వైపుగాఁ బాఠకులను మఱలించుట కీవచనము ప్రసక్త మైనది.

తత్సమ స్యాధికారో ఽథ తద్భవానాం పురో విధిః
కార్యాస్యత్యాని సూత్రాణి లిఖ్యన్తే ఛన్దవర్జితమ్ —19

తత్సమ స్యాధికారో ఽథ (19)

అథ=(ఇపుడు)ఆరంభమున, తత్సమస్య=తత్సమముయొక్క, అధికారః=విషయము.

'తత్సమం సంస్కృతసమప్రాతిపదికం సమ్మత' (3-1) మ్మను పూర్వలక్షణమునుబట్టి తత్సమ మనఁగా సంస్కృతసమము.

ప్రస్తుతము సంస్కృతశబ్దముల నాశ్రయించియున్నలక్షణ మారంభింపఁబడుచున్నది. అథశబ్ద మిట నారంభార్థకము.

సంస్కృత(సమ)ము లగుప్రాతిపదికములు ప్రథమాది విభక్త్యంతము లగుట యిపుడు నిరూపింపఁబడును. 'ప్రత్యయేన వికారం య త్తత్సమ' మ్మను(1-19) లక్షణమునుబట్టి సంస్కృత (సమ)ప్రాతిపదికములు తత్సమము లగుట (ప్రథమాదివిభక్తివికార

ములను బొందుట ప్రస్తుతము నిరూపింపఁబడుచున్నది. ముందుగాఁ దత్సమలక్షణ మారంభింపఁబడుచున్నది.

తద్భవానాం పురో విధిః (19)

తద్భవానామ్=తద్భవములయొక్క, విధిః=విధి, పురః = పైని గలదు) జెప్పఁబడును.

ఇంతకుముం దాంధ్రభాషోత్పత్తిని వర్ణించునపుడు తత్సమ, తద్భవ, అచ్చలు నిరూపింపఁబడినవి. ఇందుఁ దత్సమతద్భవములు సంస్కృతమునుండి (1-19,20) యేర్పడుచున్నవి. అందుఁ దత్సమము లనుగూర్చి ప్రస్తుతము చెప్పుచున్నాఁడు. ఇఁక మిగిలినతద్భవముల విషయ మేమి యని శంకించుకొని యిట్లు సమాధానము చెప్పు చున్నాఁడు.

తద్భవములనుగూర్చినలక్షణము మీఁదఁ జెప్పఁబడును. తత్సమ లక్షణ మయినపిదపఁ దద్భవములలక్షణము చెప్పఁబడు నని యర్థము.

బార్హస్పత్యాని సూత్రాణి లిఖ్యన్తే చన్దవర్జితమ్ (19)

బార్హస్పత్యాని=బృహస్పతికృతము లగు, సూత్రాణి=సూత్రములు, ఛన్దవర్జితమ్=(స్వీయ)అభిప్రాయమును విడచి, యనఁగా యథాతథముగా, లిఖ్యన్తే=వ్రాయఁబడుచున్నది.

తత్సమములకు సంబంధించినప్రక్రియ నిరూపించునిచట

ముందుగా బృహస్పతి చెప్పినసూత్రములు యథాతథము[1] గా వ్రాయఁబడుచున్నవి.

---

1. బృహస్పతిలక్షణము లియాథర్వణములవలె ఛందోబద్ధములు గావు. కావున నిట శ్లోకమున "ఛన్దోవర్జిత" మ్మని యుండునా? అ ట్లుండుచో బార్హస్పత్యాని 'సూత్రాణి'- యనుదానికి విశేషణమై(సూత్రములు ఛందోబద్ధములు గావు. ఆం.వ్యా.వి I 171) 'ఛన్దోవర్జితాని' యని బహువచనాంతము గావలె నగుగో ఛందోభంగము.

అదంత మగుఛందశ్శబ్దమునకు ఛంద స్సనునర్థము లేదు. కావున ఛందవర్జిత మన ఛందోబద్ధము (గాదు) అని యర్థము (ఆం.వ్యా.వి.I 181) చేయ వీలు లేదు. ఆయర్థము గలశబ్దము సాంతము గావున నాయర్థ ముద్దేశించిన 'ఛన్దోవర్జిత' మ్మని యుండవలె.

'ఛన్దోవర్జితమ్' అన్నను సీపాదమున మాత్రమె పంచమాక్షరము గురు వగును. కాని యిట్టిస్థితి యట నట (నీగ్రంథమునను) గానవచ్చు. (చూ.4.పుట) ఛన్దోవర్జిత- మ్మనిన క్రియా(లిఖ్యన్తే) విశేషణ మగు. కాని ఛందోవర్జితములే యై యున్నసూత్రముల నథర్వణుఁడు విశేషముగా ఛందోవర్జితముగా వ్రాయుదు నని చెప్ప నేల? కాన వ్రాతప్రతుల నున్న 'ఛన్దవర్జిత' మ్మనునదె యుక్తము. అభిప్రాయ శ్ఛన్ద ఆశయః, అభిప్రాయవశౌ ఛన్దః అను(నమర)వచనముఁబట్టి అదంత మగు ఛంద శబ్దమున కభిప్రాయ మర్థము. ఇట స్వీయాభిప్రాయ మని యర్థము. బృహస్పతిసూత్ర మును, దనయభిప్రాయమును విడచి వ్రాయుదు నన యథాతథముగా వ్రాయుదు నని యర్థ మగు. కాఁగా దీనినిబట్టి ఛందోబద్ధ మైనవి, మఱియుఁ గానివియు నగు పూర్వలక్షణములను గొన్నింటి నథర్వణుఁడు తనయభిప్రాయమును గలిపి, చెప్పె నని యూహింపవచ్చును. ఆగ్రంథములు నేఁడు లభ్యములు గాని నీత్రి.క.లోని యథర్వణలక్షణము లేవి పూర్వవ్యాకరణములనుండి (కొంతమార్పుతో?) చెప్పఁ బడెనో యూహించుట కవకాశము చాల కున్నది.

—: కారకప్రకరణసూత్రాణి :—

2. *సున్లునులచేతకొఱకువల్లక్వందుప్

సున్...అందుప్=సున్-లు, ను-ల, చేత, కొఱకు, వల్ల, కు, అందు-అనునవి (సుప్పులు=విభక్తులు)

---

*సా.త్రి.శ.అ.1, అం.కౌ.అ.1.

ఈసూత్రముస్వరూపము పలువిధములై కానవచ్చెడిని. 'సన్లున్వన్‌చేతకొఱకు వల్లక్వందుప్' అని త్రి.శ., అం.సా.త్రి.శ.అం.కౌ.వ్రాఁతప్రతులపాఠము. సున్లున్వమ్ ఇత్యాదిగాఁ గొంతభేదము గలదు.

వీనిలో 'చేతకొఱకువల్లక్వందుప్' అనునంతవఱకెల్లప్రతుల ననువదించి సమానముగా నూహింపవచ్చును. ఇవి తృతీయ మొదలుకొని మిగిలినవిభక్తులు. కాన ముందటివి ప్రథమాద్వితీయావిభక్తులు. ఇటనె భేదము.

'సన్లున్వన్-సున్లున్వమ్'- ఇత్యాదిగా బహువిధములుగా నున్నయీచోట సమానమైన 'లు' ప్రథమాబహువచనము. ఇట మొదటిరెండు విభక్తులలో నేకబహువచనములు రెండు నిర్దేశింపఁబడె. అట్టి (లు)నకుఁ దరువాత ను-ల అనునవి చెప్పఁబడియుండు. నిర్వ్నేః, డుజ్ నోశ్చ లోపః మున్నగుతరువాతివిధులనుబట్టి ద్వి.ఏ.గా నిట 'ను' అనునదే నిర్దేశింపఁబడియుండవలె. (సున్) లు-న్-(లన్) అని పొల్లవకారముగాదు. తరువాతి చేతాదితృతీయాదివిభక్తులవలె ద్వి.బ. అగు 'ల' అనునదియు నిట ద్రుతవిరహితముగనె నిర్దేశింపఁబడె ననవచ్చును. కాఁగా నిప్పటికి 'లునుల'-అనునది సరి యగుపాఠము. సున్లునుల- అని(ముద్రిత) అం.కౌ.లో నుండుటను అం.వ్యా.వి. ప్రస్తావించె. (I-171).

ఇంక మిగిలినది మొదటిప్ర.ఏ. ఇది సన్, ఇత్యాదిగాఁ బలువిధములుగా వ్రాఁతప్రతుల నున్నను దరువాతిలక్షణములఁబట్టి 'సున్' అని గ్రహింపవలెను. ఉదన్తానాం పు స్సునః, (21), నపుంసకే సునో ము స్స్యాత్. (29) దేశ్యదీర్ఘా త్పున స్తు లుక్ (4-32) ప్రియాం రో స్యా త్పున స్తు వా (4-43) యను మొ॥ సూ.లలోఁ బ్రథమైకవచనము 'సున్' అని నిర్దేశింపఁబడె. కావున నిట నదే చెప్పఁబడి

1-41.సూ. ననుసరించి 'అందుప్' అను చోటి పకార మిత్త్వగాన నది లోపించు. 'సు' అని చివర పకారము నిత్త్వగాఁ జెప్పుటను బట్టి యాద్యసంప్రదాయానుగుణముగ (మొదటిసువర్ణము ని త్త్వగు

యుండవలె. బృహస్పతి(మొ॥)లక్షణము ననుసరించియె యథర్వణుఁడు పైరీతిని 'సుని' అని చెప్పె నేమొ.

కావున 'సుప్లుమల—క్వందుప్' అనునదే సరియైనపాఠముగా నిశ్చయింపఁ దగును.

ఇట్టిచో ముద్రిత(సా)త్రి.శ.లో- 'డుబ్లున్వన్వేత- సుపః-ఇత్యాదిగాఁ ప్ర.వి.డు జగుట విశేషము. ఇందలియౌచిత్యమును బరామర్శింపవలసినదె.

'ఉమల- యని మొదలుగాఁ బిదపఁ జెప్పఁబడిన వెల్లఁ దెలుఁగువిభక్తులే. కావున మొదటఁ ప్ర.వి.గా జెప్పఁబడినది కూడ డుజను తెలుఁగువిభక్తి యైయుండుట సక్రమము.

ఇంకను సీవిభక్తులు సుప్పుల కగు నని వివరింపఁబడె. కాన ప్ర.వి. సువిభక్తి కగుదానిని డుజ్గాఁ జెప్పుటయె యుక్త మని 'డుట్లు' అని పరిష్కరింపఁ బడిన దేమొ. దీని కాధార మేవ్రాఁతప్రతి యందైనఁ గల దేమొ తెలియదు.

'డుజ్లు' అనియె బృహస్పతి చెప్పిన 'డుజ్సుసః పుంసి' యనునథర్వణలక్షణము నకుఁ బ్రసక్తి యేమి? అట్లే 'డుజో నో త్స వా లు'(3-15)కన్నట్లుగా డుజో ముః, ఇత్యాదిగా ము-వు-రో-మొ॥ డుజునకుఁ జెప్పవలె.

(బహు?) వ్రాఁతప్రతుల ననుసరించి 'సుస్లు' అని ప్ర.వి. సు న్వని యుండుటె సమ్మతముగా నంగీకరింపక తీఱదు. ఇంకను 'డు జ్సునః పుంసి' అని డుజును మన్నువనె విధించుట ('పు,ము' విధానము మొ॥) ననుసరించి 'సుస్లు' అనునదే పాఠ మని నిశ్చయింపఁదగును. ప్రథమాదివిభక్తి వివక్షలో సుపాదు లీసూత్రముచేఁ గాఁగా వానికి డుజాదు లగు ననియు నందుచే నీయవి సుప్పుల(సంస్కృతవిభక్తుల) స్థానము నగుట బృహస్పతిమతము గా దనియుఁ దోఁచెడి.

ముద్రిత(పా)త్రి.శ.లో 'డుజు- -సుపః'- అని సూత్రమునను 'సుపః' అని కలదు. దీనికి నాధార మేవ్రాఁతప్రతియందుఁ గలదో. అయ్యుయు నాగ్రంథమున

పకారముతోఁ (సూర్చి) సుప్ అను ప్రత్యాహారమును సాధించుట సూత్రకర్తమత మయియుండునా? ఇది, 'స్వౌజసమౌట్- సుప్'- అనుపాణినీయలక్షణమునుబట్టి యేర్పడుసుప్ప్రత్యాహారము ననుసరించి ప్రథమ మొద లగువిభక్తులను దెలుపు. కాఁగా సుసిత్యాదిగా నీసూత్రమునఁ జెప్పఁబడినవి తెలుఁగునందలి ప్రథమ మొ॥ విభక్తులు. లక్ష్యానుగుణముగ నిందలివిభక్తుల నిట్లు గ్రహింపఁదగును.

సుస్,లు- ప్రథమావిభక్తులు. ను,ల-ద్వితీయ. చేత-తృతీయ, కొఱకు-చతుర్థి, వల్ల-పంచమి, కు-షష్ఠి, అందు-సప్తమి.

ఇటఁ దృతీయాదులం దొక్కొక్క-ప్రత్యయము నిర్దేశింపఁబడె. ప్రథమద్వితీయలందు మాత్రము రెండేసి చెప్పఁబడె. హేతు వేమి?

సంస్కృతమున నున్నద్వివచనము తెలుఁగున లేదు. ద్వేర్బహు (సా.త్రి.శ.అ.2,ఆం.కౌ.అ.2) అని యాయర్థమునను (రెండిం

మహత స్సోః, అమ స్త్రిజసుజసోః— అని సంస్కృతవిభక్తుల(సుప్పుల)స్థానమునఁ జెప్పుట గమనింపనగు. ఇట్లె ఆం.కౌ.చిం.ప్రభృతులలోను. కాని యథర్వణుఁడు మాత్ర మీత్రి.శ.లో నిట్లు విధింపలేదు. సుసః, నిర్ష్నః, కోశ్చ కిః అనుతీరుగా నీసూత్రమునఁ జెప్పఁబడినసుసాదులకె విశేషకార్యములను జెప్పుటవలన నథర్వణ (బృహస్పతి)మతమున నీయవి సంస్కృతసుప్పులస్థానమునఁ గావనుట నిశ్చయము.

డుజ్లు -- అందుప్ సుపః' అని యున్నముద్రిత(సా)త్రి.శ.లో 'అందుప్' అని యుండుటనుబట్టి 'సుపః' అనునది సూత్రమునందు లే దనియె చెప్పనగు. సుపః అని యుండుచో అందుప్ అని పకార మి త్తేల? 'అందుప్' అని పకారేత్తు మాత్రము వ్రాఁతప్రతుల నెల్ల సమానముగఁ గానవచ్చు.

సుప్పులె కగు నని నృసింహకవి స్వతంత్రముగాఁ జెప్పఁతలఁచిన డుజ్లు 'స్వన్చే'త-అనుచో ద్వితీయావిభక్తియు సరిగా లేదు. ఈసూత్రము 'డుజ్లునలచేత కొఱకువల్లక్వందు సుపః' అని చెప్పియుండవలె. ఈత్రి.శ.నుబట్టి బృహస్పతిలక్షణము మాత్ర మట్లు గా దని నిశ్చయముగఁ జెప్పనగును.

టినిగూర్చి బోధించునపుడును) దెలుఁగున బహువచనమె యగు. కావునఁ దెలుఁగున నేకబహువచనములు రెండె.ఇట నిర్దేశించిన తృతీయాదు లగు చేత మొ॥ ఏకత్వబహుత్వార్థములు రెంట సమానముగ నగును. రాముని చేత-రాముల చేత మొ॥. కాని ప్రథమద్వితీయలలో నిట్లు గావు. డుబ్- ఇది ప్రథమయం దేకత్వమునసె యగు. లు బహుత్వమునసె యగు. ఇట్లె ద్వితీయలో ను-ల. ఏకత్వబహుత్వములు రెంట (చేతాదులవలె)సమముగా నగుప్రత్యయములు ప్రథమద్వితీయలందు లేవు. అందుకై యీవిభక్తి లేకబహువచనములు రెండు రెండుగాఁ జూపవలసివచ్చె నని తోఁచెడి.

ప్రథమైకవచనము 'సుస్' అని చెప్పుట యిందలివిశేషము. లు మొద లగునవి తెలుఁగున విభక్తులై ప్రయుక్తము లగుచున్నవి. కాని 'సుస్' అనునది గానరాదు. ఇట్లేల చెప్పె?

సంస్కృతము ననుసరించిన 'సు' అనునదె ప్ర.ఏ. మహాతస్సోః ఇత్యాదిగా సా.త్రి.శ.ప్రభృతులఁ బ్రయుక్తము. కాని యిందు డుబ్సుసః అనురీతిని సుస్ అనియె ప్రయుక్తము. ప్రాకృతము ననుసరించిన సుస్ అనునది ప్రత్యాహారమై ప్రథమైకబహువచనములు (సు,జస్) రెంటిని బోధించు. బహువచన మగు'లు' పిదపఁ ('సుస్లు') జెప్పెఁ గదా.

ఈవ్యాకరణమునందుఁ (త్రి.శ.) బ్రాకృతవ్యాకరణప్రభావము గోచరింపదు. సుస్, టాస్ మొ॥గూడ నిం దుపయుక్తములు గావు. కావున నీ'సుస్' ప్రాకృతీయము గాదు. అందుచేఁ బ్రథమాబహువచనము నిది బోధింపదు.అట్లే యీవ్యాకరణమునఁ దెలుఁగువిభక్తులు సంస్కృతవిభక్తులస్థానమున విధింపఁబడలేదు. కాని సంస్కృతవ్యాకరణప్రభావము గలదు (1-41). కావున సంస్కృత మగుప్రథమైకవచనము(సు)కంటెఁ దెలుఁగు ప్రథమైకవచనమున భేదము చూపుటకు 'సుస్' అని నిర్దేశించెనా?

లునుల- మొ॥ ఇతరములవలె దుఙ్ఙసి చెప్పుటకు దుఙ్ఙ పుంలింగములకుఁ గొన్నింటికిమాత్రమె యగు నది గావునఁ దగ దని యెంచి యుండవలె నల్లె ము,వు మొ॥

'సుప్' అను ప్రత్యాహారమును దన్మూలమున నివి తెనుఁగు నామవిభక్తు లనియుఁ జెప్పుట నుద్దేశించి 'సుస్' అని యుండవలె. ఏమైన నిది కొంత వింతగా నుండుటమాత్రము యథార్థము.

ఇట విభక్తులు సామాన్యముగా నొక్కొక్కటి నిర్దేశింపఁ బడుట స్పష్టము. ప్రథమయందు ము-వు-మొ॥ మఱి కొన్ని ప్రత్యయములు గలవు. ఇట్లే ద్వితీయలో 'ని', తరువాత 'కై' మొ॥ వీనిని విశేషముగాఁ బిదపఁ జెప్పు నని యూహింపనవు నవియు నీసుప్పులవలెనె యగును.

3. *నిర్ధారణే లోలోపలా.

నిర్ధారణే=నిర్ధారణమునందు, లోలోపలా = లో- మఱియు లోపల- అనునవి యగును.

'లోలోపలా' అనుచోటిద్వివచనముచే నిటఁ జెప్పఁబడు ప్రత్యయములు రెండు. అవి 'లో' అనున దొకటియు, వేఱొకటి 'లోపల' అనునదియు నని లక్ష్యానుగుణముగఁ దెలియవలె.

నిర్ధారణమున- లో మఱియు, లోపల- అను ప్రత్యయము లగును.

నిర్ధారణ మన నేమొ యిటఁ జెప్పఁబడలేదు. (బృహస్పతి తనవ్యాకరణమునఁ జెప్పియుండునా?) కావున. 1-41 ననుసరించి సంస్కృతానుసారముగఁ దెలియవలెను.

---

* లోలోపలా నిర్ధారణే- పా.త్రి.శ.అ.15, అం.కౌ.అ.41, వై.చం.వి.13.
లోపల నిర్ధారణోద్భవా షష్ఠీ. ఓం.అ.31,

యత శ్చ నిర్ధారణమ్. జాతిగుణక్రియాసంజ్ఞాభిః సముదాయా దేక దేశస్య పృథక్కరణం నిర్ధారణం యత స్తతః షష్ఠీసప్తమ్యౌ స్తః (సి.కౌ.638) జాతిగుణక్రియాసంజ్ఞలచేత సముదాయంబునుండి యేక దేశంబునకుం బృథక్కరణంబు నిర్ధారణం బనంబడు.(బాల.కార.16)

సముదాయము(గుంపు)నుండి యందలియొకభాగమును జాతి-గుణము-క్రియ-సంజ్ఞ-యనువానినిబట్టి వేఱు చేయుట నిర్ధారణ మనఁబడును. దేనినుండి వేఱుచేయఁబడునో యా(సముదాయ)శబ్దమునకు 'లో'-లోపల'- అగును. ఇట సంస్కృతమున షష్ఠీసప్తము లగును. లో-లోపల యనునవి షష్ఠీవిభక్తులుగా నితరలక్షణగ్రంథము లనుబట్టి యిట గ్రహింపఁదగును. సప్తమి యగుచో అందు(న) అగును.

'మనుష్యులలో ద్విజుఁడు శ్రేష్ఠుఁడు'-

ద్విజత్వ మను'జాతి' ననుసరించి 'మనుష్య' లనుసముదాయము నుండి యందలి యేక దేశ మగు 'ద్విజుఁడు' పృథక్కరింపఁబడుటచే నిది నిర్ధారణము. మనుష్యసముదాయమునుండి నిర్ధారింపఁబడుట (సముదాయవాచియగు) మనుష్యశబ్దమునకు 'లో' ప్రత్యయ మీ సూత్రముచే నయినది.'లోపల'- అయిన 'మనుష్యులలోపల ద్విజుఁడు శ్రేష్ఠుఁ' డని యగు.

గుణము ననుసరించి- గోవులలోపలఁ గపిల బహుక్షీర.

క్రియచేత- అధ్వగులలోఁ బాఱువాఁడు శీఘ్రగామి.

సంజ్ఞచే- ఛాత్రులలోపల మైత్రుండు సమర్థుండు.

సంస్కృతానుసారముగా షష్ఠి కాఁగా అషష్ఠి కీసూత్రముచే లో-లోపల లగు నని తెలియనగు. సంస్కృతము ననుసరించి సప్తమి యైనచో దానికిఁ దెలుఁగున నందు(న) ప్రత్యయ మగును.

మనుష్యులయందు ద్విజుఁడు శ్రేష్ఠుఁడు.

గోసముదాయమునఁ గపిల బహుక్షీర.

4. *షష్ఠీసమాసవిగ్రహవాక్యే యొక్క.

షష్ఠీసమాసవిగ్రహవాక్యే = షష్ఠీసమాసముయొక్క విగ్రహవాక్యమునందు, యొక్క=యొక్క- యను(పద)ప్రత్యయ మగును.

షష్ఠీవిభక్తి చివరఁ గలిగినశబ్దములకు మీఁదిపదముతో నయిన సమాసము షష్ఠీ(తత్పురుష)సమాసము. ఈషష్ఠీతత్పురుషసమాసముయొక్క విగ్రహవాక్యమునందు- యొక్క- యగును. అనఁగా షష్ఠ్యంతము గావలసినపూర్వపదమున 'యొక్క'ప్రత్యయములో నుండు నని తెలియఁదగు.

రాముని బాణము- ఇది షష్ఠీతత్పురుషసమాసము. దీనివిగ్రహవాక్యమునఁ బూర్వ(రామ)శబ్దము యొక్కప్రత్యయముతో రాముని యొక్క(బాణము)- అనుతీరుగ నుండును.(యొక్కచేఁ బూర్వశబ్దము షష్ఠ్యంత మగును. కావున నీసందర్భమునుబట్టి యొక్క- షష్ఠీవిభక్తి యని చెప్పనగును.)

సమాసము చేయుటకుఁ బూర్వమె యది యొక్కాంత మై యుండును. యొక్కషష్ఠ్యంత మయినఁ గదా దీనికి మీఁది పదముతో సమాసము గల్గుట. సమాస మైనపిదప నయ్యది షష్ఠీసమాస మనఁబడుట. అట్టియెడ షష్ఠీసమాస మగుటకుఁ బూర్వమె పూర్వశబ్దము యొక్కాంత మైయుండఁగా షష్ఠీసమాసముయొక్క విగ్రహవాక్యమున యొక్కను విశేషముగాఁ జెప్ప నేల? అన నిది యొక్క యిట నుంటను జెప్పునదె కాని విధించునది గాదనఁదగు.

---

* శేషే యొక్కః = షష్ఠీసమాసవిగ్రహవాక్యే శేషషష్ఠ్యాః యొక్క స్యాత్. సా.త్రి.శ.అ.16. 'యొక్క' శబ్ద మిటఁ బుంలింగము.(ప్రత్యయము)పైని 'యొక్క' లుప్తవిభక్తికనిర్దేశము.

షష్ఠీసమాసవిగ్రహవాక్యే చేతి వాచ్యమ్ (ఆం.కౌ.అ.39.వివరణము.)

(యొక్క చ శేషే షష్ఠీ- చిం.అ.32)

ఇట్లు చెప్పుటలో- షష్ఠీసమాసము యొక్క-విభక్త్యంతమునకే యగు ననియు నందుచేకు, లో-లోపల- అను నవియు షష్ఠీవిభక్తుల యైనను వానికి సమాస మేర్పడ దని చెప్పుట తాత్పర్యము గావచ్చును.

యొక్క- యనునది (కావ్య)ప్రయోగమునం దెచ్చటను లేకుం డుటయు, షష్ఠీసమాసవిగ్రహవాక్యములందు మాత్రము నియత ముగా నుండుటయు ననుసరించి యిట్లు చెప్పఁబడియుండును.

5. *ప్రయోగానర్హం చ.

యొక్క=యొక్క- యనునది, ప్రయోగ-అనర్హం చ=ప్రయో గించుటకుఁ దగినది కాదు.

'షష్ఠీసమాసవిగ్రహవాక్యే యొక్క-' యనుపూర్వసూత్రము నుండి 'యొక్క-' యనునది యిట నన్వయించు. యొక్క-ప్రత్యయము ప్రయోగములకుఁ దగదు. కావ్యములందు యొక్క- ప్రయోగింప రా దని ప్రయోగింపఁబడ దని యర్థము. కావ్యములం దని సూత్ర మున స్పష్టముగాఁ జెప్పఁబడకున్నను నృసింహకవిసా.త్రి.శ., అం.కౌ. లలో 'కావ్యేషు' అని యర్థము చేయుట గమనింపవచ్చును. కావ్య ములం దెచ్చటను యొక్క-విభక్తి ప్రయుక్తమైయుఁ గానరాదు.

రామునియొక్క- బాణ మిత్యాదిగా యొక్క-ప్రత్యయము కావ్యములందుఁ బ్రయుక్తము గాలేదు. ఇట్టిచోట్లఁ దప్పక సమాస

---

* ప్రయోగానర్హశ్చ-కావ్యేషు యొక్క-శబ్దః ప్రయోగానర్హస్స్యాత్. సా.త్రి.శ.అ.17; అం.కౌ.శ.40.

సా.త్రి.శ.అం.కౌ.లనుబట్టి 'యొక్క-శబ్దము(ప్రత్యయ)ముగాఁ బుంలింగము.

త్రి.శ.వ్రాతప్రతులలో నపుంసకలింగముగాఁ బ్రయోగానర్హమ్ అని యున్నది. యొక్క- శబ్దము లేదా ప్రత్యయము గాక పద మను నుద్దేశముతోఁ గాని సామాన్య దృష్టితోఁ గాని నపుంసకముగా జెప్పఁబడి యుండు నని త్రి.శ.వ్రాతప్రతులపాఠమె స్వీకరింపఁబడినది. పిదప 'సహార్థే తేన శ్చ' యని తేన పుంలింగముగాఁ జెప్పఁబడె.

పై రాముని బాణ మిత్యాదిగాను కానవచ్చును. సమాసము చేయుట కవకాశము లేనిస్థలములయందును నీవిధానమువలన యొక్క లోపించు నని తెలియఁదగును. ఎవ్వని యేని- ము॥

కావ్యములందె యీనియమము గావునఁ గావ్యేతరస్థలముల యందు యొక్క ప్రయోగింపఁబడనవు. ఏమిశబ్దము యొక్క మికారము, సమీపకర్తయొక్క లింగవచనములు (ప్రౌఢ.సంధి 16, వాక్య.15) మొ॥ కాని యిట్టియెడలఁ గూడ యొక్కప్రయోగ మరుదె.

యొక్క(షష్ఠీ)విభక్తియె గానఁ బ్రయోగమున కనర్హ మనక ప్రయోగములందు లేకుండుటను జెప్పిన మేలా? ప్రౌఢవ్యాకర్త లోపమును జెప్పుట (కార.16)యుచితమ యనిపించు. అనర్హ మను టచే లోపించు ననునర్థమును సంపాదింపనవు. సూత్రకర్త యుద్దేశ మే మొ.

6. సహార్థే తోడశ్చ-

సహార్థే చ=సహ యనుదానియర్థమునందు, తోడః= 'తోడ' అనునది యగును.

సహ యనుసంస్కృతశబ్దముయొక్క యర్థము(కూడ)సహార్థము- సహాయుక్తే ఽప్రధానే- (సి.కౌ.564) యని సహార్థమున సంస్కృతము నందుఁ దృతీయావిభక్తి విధింపఁబడె. ఆయర్థమునఁ దెలుఁగునఁ'దోడ' యనునది యగు నని యీలక్షణమునర్థము.'తోడ' అనుప్రత్యయము సంస్కృతానుసారముగాఁ గలిగినతృతీయావిభక్తి స్థానమున నగు నని గ్రహింపఁదగును. సుప్లునులచేత యను మొదటిసూత్రమునఁ దృతీయగా చేత- పేర్కొనఁబడె. ఇట సహార్థమునందుఁ దోడ

*** అఱు(రు)తోడపాంచేనహార్థే టానః సా.త్రి.శ.అ.6**
తోడ సహార్థే- అం.కౌ.శ.33. తోడ సహార్థే టానః. చిం.అ.28.
సహార్థే తోతోడి వై.చం.వి.9.

3.19.7

యనునది తృతీయ(కు)గా విశేషముగాఁ జెప్పఁబడుచున్నది. ఇందలి 'చ'శబ్దము తోడ తృతీయగాఁ జెప్పుట కాధార మగు నేమొ పరిశీలింపఁదగు. 'తడయో ర్లు'క్-నుతరువాతిసూత్ర మాధారముగావచ్చు.

తండ్రి పుత్రునితోడఁ గూడి వచ్చెను. 'కూడి' యను-చోటి సహార్థమునందు పుత్రశబ్దమునకుఁ (సంస్కృతము ననుసరించియు,దానికీసూత్రముచేఁ) దోడప్రత్యయము నయి పుత్రునితోడ నని యగును. (ఇది ప్ర.ప్ర. ఈవ్యాకరణముచే -(1-37)సంకీర్ణము. చివర ప్రమత ముండు.)సహార్థక మగుశబ్దము ప్రయోగింపఁబడకున్నను నాయర్థమున్నపుడు తోడ వచ్చును. తండ్రి పుత్రునితోడ వచ్చెను.

7. *తడయో[1] ర్లుక్.

తడయోః—త- మఱియు డ- యనునక్షరములకు, లుక్ = లోప మగును.

త,డ— యనునక్షరములకు లోప మగును. 'సహార్థే తోడ శ్చ' యనుపూర్వలక్షణమునుబట్టి 'డ'లోపము తోడప్రత్యయమునం దని తెలియనగు. కాఁగా దానిసాన్నిహిత్యమున 'త'లోపము తృతీయ యగుచేతప్రత్యయమునం దని తెలియనగు. చేత తృతీయగా స్పష్టముగా మొదటిసూత్రమున నుక్తము. కాఁగాఁ ప్రస్తుతలక్షణమును బూర్వసూత్రోక్త మగుతోడ తృతీయ యని సూచింపఁగల దనఁదగు.

ఇంతకు ముందు వీనిని 'చేత-తోడ' యనురీతి నుచ్చరించి (విధించి)యున్నకారణమున నీలోపము నిత్యము గా దని తెలియనగు. నిత్యముగనే లోపించుచో మొదటనే చే-తో యని యేకాక్షర

---

* తడయో ర్లుక్- పా.త్రి.శ.అ.8 సహార్థే తోతోడ- వై.చం.వి.9.
(టాప త్రీచేచేతతోడుతాః ఆం.కౌ.శ.8; తోచేతతోడచే చ తృతీయాయాః. చిం.అ.3)
1. తోదోర్లుగితి ఆం.పా.ప. ఆం.వ్యా.వి.I.171పుటలో తడోర్లు క్కని, 221పుటలో తడయో ర్లు. క్చ యనియుఁ జూపె.

ములుగా విధింపనవును గదా. తడవర్ణములనుగూర్చి, వానికి నిత్యముగా లోపము చెప్పుట వ్యర్థము. అందుకే నృసింహకవి యిట్టి సూత్రమునకు 'చేతతోడయో స్తడయో ర్వా లుక్ స్యా' త్తని (అ.8) లోపము వికల్ప మనె.

మొత్తముపై- చేతలోనితవర్ణమునకును, తోడలోనిడవర్ణమునకును లోపము వచ్చుటయును గల దనఁగా వికల్పముగా వచ్చు నని యీలక్షణము తాత్పర్య మగుచున్నది.

కీర్తిచేత వెలసె. ఇచట చేతలో తవర్ణము లోపించిన కీర్తిచే వెలసె. సీతతోడఁ జనె- ఇట తోడలో డవర్ణము లోపించిన సీతతోఁ జనె. (వికల్పము గావున) లోపము రానిపక్షమున, కీర్తిచేత, సీతతోడ నని తడ లట్లు యుండు.

ఇతి[1] **20**

ఇతి=ఇట్లని బార్హస్పత్యసూత్రములు లిఖింపఁబడుట యైనది.

సుప్సునులు- అనుసూత్రము మొదలుకొని 'తడయో ర్లు' క్కనునంతవఱకుఁ గలయీయనుసూత్రములును బృహస్పతి చెప్పిన సూత్రములు.

ఈయీయనుసూ.లును దెలుఁగునందలిప్రథమ మొ॥విభక్తులు నిరూపింపఁబడినవి. మొదటిసుప్సును- అనుసూత్రము సప్తవిభక్తులను సామాన్యముగాఁ జెప్ప మిగిలిన వాయాయర్థవిశేషాదులం దగు విశేషవిభక్తులను జెప్పు.

ఇంకను గొన్నిప్రత్యయములు పైనట నటఁ జెప్పఁబడు. బృహస్పతి చెప్పిన వాలక్షణములతో నిటఁ జూపఁబడె.

---

1. ఇది 'తడయో ర్లు' క్కనుపూర్వసూ.తోఁ గలిపి (తడయోర్లుగితి.ప్రా.) చూపఁ దగినను సూత్రభాగము గాకుంటఁ బృథక్కరింపఁబడి యిట్లు చూపఁబడినది.

— అజన్తపుంలిఙ్గాః —

అచ్చు (అ,ఇ,ఉ,ఓ,ఐ,) చివరఁ గలిగిన దజంతము. అ చ్చంత మందుఁ గలిగినవి, (సంస్కృతము ననుసరించి) పుంలింగము లైనవియు నగు సంస్కృతప్రాతిపదికల ప్రథమాదివిభక్త్యంతరూపము లిట నిరూపింపఁబడుచున్నవి.

+డు. ఙ్సుసః పుంసి డుజ్లో రు ట్చ ని రోష్ణ ర్లు కృణ్వాదీనామ్[2]
చేతాదీనాం ప్రకృతి స్సాస్త్రి న్ని ర్ల శ్చ ప్రత్యయా స్త్రైతే —21

8. *డు ఙ్సుసః పుంసి.

పుంసి=పుంలింగమునందు, సుసః = 'సుస్' అను చా నిస్థానమున, డుజ్ ='డుజ్' అనున దగును.

'సుస్లునుల' యనుసూత్రముచే 'సుస్' అనునది తెలుఁగునఁ

---

1. తత్సమనిరూపణములో- సంస్కృత(సమ)ప్రాతిపదికలను ముందుగా నజంతములు, పిదప హలంతములు ననియు నవి తిరిగి పుంలింగములు, స్త్రీలింగములు, నపుంసకలింగములు, ననియు నజ్ఝల్లు-లదంతములు, నిదంతము లిత్యాదిగను క్రమముగా నిరూపించుట గమనింపనవు. ఇది సి.కౌ.లోని శబ్దాధికారమార్గము ననుసరించి నట్లు గుర్తింపవచ్చును. [illegible]

+ దీనిని అం.వ్యా.వి. శ్లోకముగా గుర్తింపలేదు. (అందువలనన కావచ్చు) వీనిని బార్హస్పత్యసూత్రములుగాఁ జూపె. కాని యింతకుముందుఁ గల 'ఇతి' శబ్దముచే నంతకు ముందె బార్హస్పత్యసూత్రములు చూపుట యైపోయినట్లు తెలియవచ్చు. ఇంకను నీశ్లోక మథర్వణకృత మగుట నివి యథర్వణసూత్రము లగుచున్నవి.

2. డుఙ్సుచః, పుంసి- జ్లోరు ట్చ, నిరోష్ణ రు కృన్వాదీనామ్ .వ్రా.

* [మహత స్సో ర్డు జనితః. సా.త్రి.శ.అ.20.
మహతో ఽతో డు జ్సోః పుంసి. అం.కౌ.అ.18
మహత స్సో ర్డు జనితో భవే త్పుంసి. చిం.అ.12
సో ర్మహతో డు జనితః. వై.చం.వి.3]

ప్రథమైకవచనము. సుః అనునోటి సుస్ శబ్దముపైని షష్ఠీవిభక్తిచే షష్ఠీ స్థానే యోగా యను పాణినీయపరిభాషచే సుస్-స్థానమున నని యర్థ మగును. పుంసి యనఁ బుంలింగమునం దున్న శబ్దమున కనఁ బుంలింగశబ్దమున కని యర్థము. క్రియా ద్వేధా, మహా దమహా దితి (1.కాం) యని తరువాత మహాదమహాద్భేదము క్రియలకుఁ జెప్పఁబడె. ప్రాతిపదికలకును నిట్టివిభాగము చిం. ప్రభృతులఁ గాననవుఁ గాని యథర్వణుఁ డిట సుబంతప్రకరణమున మహాదమహాత్త్వములు ప్రస్తావించినట్లు గానరాదు. అయినను నీకార్యము పురుషవాచకములకె యని తెలియువలె. డుజ్ అనుదానియందు జకార మిత్తు. (అవినశిత మిత్ 9-23) కావున (తస్యలుక్- 9-24)లోపించును. డు అనునది మిగులును. జకార మిత్తగుటచే జి దనుస్వారశ్చ, (3-45) అనునాసిక శ్చ (3-46) యను హేమచంద్రలక్షణములనుబట్టి జకార మిత్తుగాఁ గలిగిన దగు డువర్ణమునకుఁ బూర్వమునందు నిండుసున్న లేదా దాని కానునాసిక్య మనఁగాఁ బూర్వమునం దరసున్న యగు నని గ్రహింపవలెను.

మొత్తముపైఁ బుంలింగ(పురుషవాచకమును) మగు ప్రాతిపదికమునకుఁ బైనున్న ప్రథమైకవచన మగు సుస్ అనుదాని స్థానమున డుజ్ అను ప్రత్యయ మగు. సుస్ స్థానమున నగుటచే డుజ్ ప్రథమైకవచనము. ఇది పుంలింగముల కగునది గావునఁ బుంలింగ ప్రథమైకవచనము.

'రామ'- ఇది పుంలింగ మగు(సంస్కృత) ప్రాతిపదికము. దీనిపైఁ బ్రథమైకవచన విభక్తియందు 'సుప్లునుల' అనుసూ.చే 'సుస్' రాఁగా దాని స్థానమున నీసూ.చే డుజ్జయి (ఇత్తగు జకారము లోపించి) రాము+డు. మజ్ఞోరుట్చ (రామ+ఉ) రాము+డు. జిదనుస్వారశ్చ- రాముండు- అనునాసిక శ్చ. రాముఁడు. ఇట్లే కృష్ణుఁడు, హారుఁడు. మొ.

9. * [1]డుజ్లో రు ట్చ.

డుజ్ లోః=డుజ్, మఱియు లకారము పర మగుచుండగా, ఉట్ చ=ఉట్ కూడ వచ్చును.

డుజ్లోః అను-చో డుజ్లో- (డుజ్చ, ల్ చ-డుజ్ లౌ) శబ్దముపైని సప్తమీవిభక్తిచే- డుజ్లు పర మగుచుండఁగాఁ బూర్వమునం దని యర్థము. ఇది ప్రత్యయము (14సూ.) గావునఁ బరమున నగును. ప్రథమాబహువచన మగులువర్ణమును, ద్వి.బ. అగు లవర్ణమును రెంటిని సంగ్రహించుటకై సూత్రమున లకారము గ్రహింపఁబడె. తృతీయాదులందు ద్వితీయాంత(తుల్య)ము ప్రకృతి యగు నని పిదపఁ జెప్పుఁ గాన నిటఁ దృతీయాదులప్రసక్తి లేదు. డుజ్- (ప్ర.ఏ), ల్(లుః ప్ర.బ,.ల- ద్వి.బ.) గ్రహింపఁబడఁగా నింక ద్వితీయైకవచన మొక్కటిఁ జెప్పవలె. కాని యందు నువర్ణమునకు నివర్ణ మగుట యనునిం కొకవిశేషమును గలదు గాన దానిఁ గూర్చి పైసూత్రమునఁ జెప్పును.[2]

'ఏత తాస్య త్వం స్యదన్తానా' మ్మనువక్ష్యమాణలక్షణమునుబట్టి యీకార్య మదంత(పుంలింగ)ములకే. కావున, డుజ్ లకా

---

* విభక్తా వు దత స్తస్య- ఆం.కౌ.అ.19,(సా.త్రి.శ.అ·)
మహతో ఒత ఉ ద్విభక్తా -చిం.అ.11, సుపి మహతోఽనస్యాత ఉత్ వై.వం.వి.2*

1. జ్లో రుట్చ- ఆం.సా.ప. పుంసి జ్లో రుచ్చా- ఆం.వ్యా.వి. I.172 ఇట టిత్తుగాఁ జెప్పుటవలనఁ బ్రయోజన మేమొ. ఇదంతములకు బహువచనమునంద యగు నుత్త్వముకంటె (ఏకబహుత్వముల రెంట నగుట) భిన్న మగుట సూచింప నెంచెనా? ఉత్(ఇత్యాది)గాఁ జెప్ప వ్రాయసగాండ్రప్రమాదమా? ప్రత్యయ మగుట (14సూ) పరముగఁ గావలసినదే. కాన వ్రాఁతప్రతులనుబట్టి యది యట్ల గ్రహింపఁబడె.

2.'జ్లోరుట్చ' యన ఛందస్సున కొకయక్షరము దగ్గుఁ గాని నులులు పరమైనపుడు చశబ్దముచే డుజ్లు పర మైనపుడు నుట్టగు. కాని వ్రాఁతప్రతులఁబట్టి (డు)జ్లో రుట్చ యనియ స్వీకరింపఁబడె.

రములకుఁ బూర్వ మందు హ్రస్వ మగుఅకారమునకె యా(ఉ) కార్య మగును. "చ"శబ్దముచే నీకార్యము పూర్వస్థలముననె.అనఁగా డు ఙ్నసః పుంసి -యనుపూర్వసూ.చే'డుఙ్' విధింపఁబడినపుంలింగ (పురుషవాచకము నయిన)శబ్దమునకె.[1]

"ఉట్" అను-చోటి టకారము (అవివక్షితమిత్ -9-1) ఇత్తు. కావున (తస్యలుక్ -9-2) లోపింపఁగా "ఉ" అనునదె యగును. ఇది ప్రత్యయము (14సూ.) గాన నదంతమునకుఁ బరముగ నగును.

'డుజ్'మఱియు (ప్రథమాద్వితీయాబహువచన)లకారము పర మగుచుండఁగా దానికిఁ బూర్వమునం దున్న యదంతపుంలింగశబ్దము నకు ఉ(ట్) అగును.

రామశబ్దముపై ప్ర.బ.వివక్షలో సుస్లునుల- యని లువర్ణ మై రామ+లు. లకారము పర మైనది గానఁ బ్రస్తుతసూ.చే (నదంత పుంలింగ మగురామశబ్దమునకు) ఉప్రత్యయ మయి రామ+ఉ+లు రాములు. ఇట్లె ద్వి.బ.లో రామ+ల- రామ + ఉ + ల- రాముల. ప్ర.ఏ.లో రాముఁడు (చూ.8.సూ) (ఉట్టును బ్రత్యయముగాఁ (14సూ.)గాక యాదేశముగాఁ జెప్పినఁ బ్రక్రియాలాఘవము గల్గెడిది.

10. *ని ర్నో:[1]

---

1. ఏతత్ స్యాత్పుం స్యదన్తా నామ్నుదానిచేతనె యీయర్థమును గల్గు నయినను బూర్వసూత్రమునఁ "బుంసి" యనుటయు నిట "చ"శబ్దము ప్రయోగించుటయు నను సరించి యిట్లు చెప్పవలె ననిపించు.

* మహతో నిరమః. సా.త్రి.శ.అ.22, ఆం.కౌ.అ.25.
నిరమో మహతామ్.చిం.అ.16.

1. నిర్నోః, అను(మద్రాసు)పాఠముచొప్పున 'నిర్నో ర్లుక్యుణ్యాదీనా' మ్మన్నది మొత్త మొకసూత్ర మై నినులకు లోపమును జెప్పు. కాని కణ్వుఁడు నిలోపమునె

నోః=నువర్ణమునకు, నిః, చ=నివర్ణము స్తాత మగును.

'డుజ్ఞో రు ట్చ' యనుపూర్వస్థలమున నున్నచశబ్దమిం దన్వయించును+. ఏతత్ స్యా త్పుం స్యదన్తానా మ్మను సూ. ననుసరించి యీ కార్య మదంతపుంలింగములకే. నోః అను షష్ఠిచే నువర్ణము యొక్క స్థానమున నని యర్థము. నివర్ణ మనేకాల్లు గావున (అనేకాల్శి త్సర్వస్య) 'ను'వర్ణము మొత్తముస్థానమున నగు. (నకారము సమానము కాన నుత్వమున కిత్వము చెప్పఁ జాలు.)

సుప్లునుల యనుసూ. ననుసరించి ను అనునది తెలుఁగున ద్వి.ఏ. అదంతపుంలింగ(పురుషవాచకములు నగు) శబ్దములకుఁ బైనున్నదానికి (ను) నివర్ణ మగును. ఇంకను ముందఱి ప్రాతిపదికకు 'ఉట్' ప్రత్యయము గూడ చశబ్దముచే వచ్చును.

"రామ". అను ప్రాతిపదికపై ద్వి.ఏ. వివక్షలో సుప్లునుల యనుసూ.చే నువర్ణ మై రామ+ను. ప్రస్తుతసూ.చే నుస్థానమున నివర్ణ మై రామ+ని. చశబ్దముచే నీసూ.చేతనె ఉట్ ప్రత్యయ మై రామ+ఉ+ని= రాముని.

ఇది (ద్వితీయాంతముగాఁ బ్రయోగింపఁబడునపుడు) ద్వితీయా ద్యుత్తమా శ్చాపి (1-37) యనుసూ.చే సంకీర్ణము గానఁ జివర ద్రుత మున్న రామునిన్, ద్రుత ముండనిపక్షమున రాముని.

చెప్పుటనుబట్టి (చూ.11.సూ.అథస్సూచిక) యదంతపుంలింగములపై నువర్ణము లేకుండుటనుబట్టి, యిట నివర్ణ మింతకు ముందు విధింపకుండుటంబట్టి నిర్నోః అను (అం.సా.వ.)పాఠమె సరి యైన దని తెలియనగు.

+.'డుజ్ఞో రు ట్చ' యనుచో 'చ'శబ్దమునకు సముచ్చయమువంటిది దప్పఁ బ్రయోజనము లేదు. 'డుజ్ఞోరుట్' అన్నఁ జాలు. ఇట, చశబ్దమువలన ను ట్టగుట యనుప్రయోజన మవసరమైనది గాదు. 'చ నిర్నోః' అని చశబ్దముతో సూత్ర మారంభించు టెట్లు? శ్లోకపాద ను ట్లారంభింపఁబడుటయు విశేషమె.అందుకే చశబ్దము నిటకుఁ దెచ్చి యన్వయింపవలసె.

ఇట్లనుటచే రామును, కృష్ణును అనురీతిగా నువర్ణముతోడి రూప ముండదు.

√11. *లు క్కణ్వాదీనామ్.

కణ్వ ఆదీనామ్ = కణ్వుఁడు మొద లగులాక్షణికులమతము నందు, లుక్ =(నివర్ణమునకు) లోప మగును.

"ని ర్నోః- అనుపూర్వసూ.చే నదంతపుంలింగశబ్దములకుఁ బైనున్న ద్వితీయైకవచన మగునువర్ణమునకు నివర్ణ మాదేశింపఁబడినది. ప్రకరణమునుబట్టి యిట విధించినకార్యము పూర్వోక్త మగు నివర్ణమున కని గ్రహింపఁదగును.(ఉట్టు గ్రహింపరాదు.)

కణ్వుఁడు మున్నగులాక్షణికులమతమున నదంతపుంలింగశబ్దములకుఁ బైని ద్వితీయైకవచన మగునివర్ణమునకు లోప మగును. 'ని' విధించుటయుఁ గణ్వాదీనా మ్మనుటయు ననుసరించి యీలోపము వికల్ప మని గ్రహింపనగును.

రామ+ను, రామ+ని, రాముని (చూ.10.సూ) అని యేర్పడఁగా నీసూత్రముచే నివర్ణము లోపించి రాము- అని యగు. ఇదియును ద్వితీయాంతమె కావున 1-37.సూ.చే (ద్వితీయాంతముగాఁ బ్రయోగించునపుడు) సంకీర్ణము. ప్రమతమున్న రామున్ లేనిచో రాము[1].

ని ర్నోః అనుసూ.నుండి"నోః" అనున దనువర్తింపఁజేసిన నీసూ.చే నువర్ణమె లోపించును. అట్టియెడ నువర్ణమునకు "ని" చేయుప్రక్రియ

* లు క్కణ్వస్య- (ద్వితీయైకవచనస్య నిప్రత్యయస్య లు క్స్యా త్కణ్వమతే. రాము భజించెద. సా.త్రి.శ.అ.25.
తయో ర్లుక్చ. (తయో ర్నినువర్ణ కయో ర్వికల్పేన లు క్చ స్యాత్.)అం.కౌ.అ. 27.
(ని రమో మహతాం) లు క్చ స్యాత్. చిం.అ.16.
1. ని ర్నోః అనుసూ.చే నివర్ణముయినరాముని అనురీతిపె ద్రుతాంతము అనిము

తగ్గును. లోపించునది "ను" అన్న నేమి "ని" అన్న నేమి? కాని యిది కణ్వామతముగాఁ జెప్పుటచేతను, గణ్వగ్రంథము మనకు లభ్యము గాకుండఁగా, (నది చూచిన?) నృసింహకవి నిప్రత్యయస్య లుక్ స్యాత్కణ్వామతే యనుట(అ-25)నుబట్టి లోపించునది నివర్ణ మని చెప్పక తప్పదు. (చిం.ప్రభృతులలో నీతీ రగువ్యాఖ్య గమనింపనవు.) ప్రక్రియయందించుక గౌరవమున్నను గణ్వామతము ననుసరించి 'నోః' అనున దిట ననువర్తింపఁజేయ రాకున్నది.

12. చేతాదీనాం ప్రకృతి స్స్యాత్.

చేత ఆదీనామ్ = చేత మొదలగువానికి, ప్రకృతిః = (అది) ప్రకృతి, స్యాత్ = అగును.

చేత మొదలగునవి చేతాదులు. "సుస్లునులచేతకొఱకువల్లక్వందుప్" అనుసూ. ననుసరించి చేత, కొఱకు, వల్ల, కు, అందు, అనునవి చేతాదులు. తృతీయ మొదలుకొని సప్తమివఱకుఁ గలవిభక్తు లెల్ల నని యర్థము.

"తృతీయాదివిభక్తులకుఁ బ్రకృతి యగు" ననఁగాఁ బూర్వోక్త మగునది యిటఁ గర్తగా గ్రహింపవలెను. అనఁగా "నిరోర్నః" అను సూ.చే ద్వితీయానువర్ణమున కయిననివర్ణము లుక్కణ్వాదీనా మ్మను సూ.చే లోపింపఁగా నేర్పడినరాము అనువిధ మయినశబ్దస్వరూపము తృతీయాదివిభక్తులకుఁ బ్రకృతిగా నిల్చు నని యీలక్షణము తాత్పర్యము. ప్రకృతిగాఁ జెప్పుటచే నిది ద్వితీయాంతమునంటిరూపమె

లుక్కణ్వాదీనా మ్మని ని లోపించిన రాము తదభావపక్ష మనియు నిదియ సంకీర్ణత యనియుఁ, గావున రాముని, రాము అనువానిపై వికల్పముగా నకారము చేర దనియు (రామునిన్, రామున్ అని యుండవు?) నీలాక్షటీకులు తలఁచిరా?

కాని ద్వితీయాంతము గాదు. అందుకే ద్వితీయాంతముగాఁ బ్రయోగింపఁబడునపుడే సంకీర్ణత (1-37)ననుసరించి ద్రుతము వికల్పముగా నగును. తృతీయాదులకుఁ బ్రకృతి యగు(రాము వెం॥)నది ప్రాతిపదికమె (ద్వితీయాంతము గాదు) కాన దానిపై ద్రుత ముండదు. రాము అనురీతిదె ప్రాతిపదికగా నిలుచును.

రామశబ్దముపైఁ దృతీయైకవచనవివక్షలో నీసూ. చే 'రాము' అనునది ప్రకృతిగా నేర్పడఁగా సుప్లనులచేత అని చేతప్రత్యయమై రాముచేత- 1-37-సంకీర్ణము? గాన ద్రుతము చేరిన రాముచేతన్, చేరకున్న రాముచేత.

ఇట్లితరము లూహింపనవు.

'రామ' యనుశబ్దము రాము అనురూపము నందుటయె యీ సూత్రమునకుఁ బ్రయోజనము. ఆమార్పు ఉత్వమాత్రమె. అట్టియెడ నాయుత్వమునె విధింపనవు. "ఙుజ్ లో రు ట్చ" యని యుత్వము చెప్పె. అచటనే 'సుపి' యను(ఘొ॥)రీతిని జెప్పిన నీవిధానమె యనవసరము.

కాఁగా నిచట మా ర్పెట్టిదో తెలుపునభిప్రాయమున, గాక త్రిలింగశబ్దములలో, ద్వితీయాంతమువంటిరూపము తృతీయాదివిభక్తులలోఁ బ్రకృతిగా నిల్చుట యనుసామాన్యసిద్ధాంతముతో నిట్లు

అట్టియెడల, రాముని (వనమును) అనుచో ని(ను) ద్రుత మనవలె? అది య ట్లుండ ద్వితీయలోవలెఁ, తృతీయాదులందు ద్రుతము (ను లేదా నకారము) వేఱుగా విధింపకుండుటచే వానికి ద్రుత మనలు చేరదా? సంకీర్ణతలో ద్రుతాంతత యెట్లు? చేతాదులపై నొకపక్షమున ద్రుతము చేరినట్లె యీ ని(ను)ద్వితీయపైఁ గూడఁ జేరు ననుటయె వక్రమము. కావున రాముని రాము అనువానిపై (ద్వితీయాంతములుగాఁ బ్రయోగించునపుడు) సంకీర్ణతనుబట్టి వికల్పముగా ద్రుతముండు నని చెప్ప వలసియున్న దీలాక్షణికులమతమునను.

చెప్పియుండును. రాము, రాముని, అని యేకవచనమున, రాముల- అని బహువచనమున ద్వితీయలో రూపము. చేతాదుల కివి ప్రకృతు లగు. రాము-చేత, రాముని-చేత, రాములచేత మొ॥(నపుంసకే సుసో ము స్స్యాత్ ప్రకృతిశ్చ మొ॥)రామునిచేత, రాములచేత ననువానిని గూర్చి పయిసూత్రమునఁ జెప్పును.

ద్వితీయాంతమువంటిరూపము చేతాదులకుఁ బ్రకృతి యగుట యన్నది యదంతపుంలింగశబ్దములకు మాత్రమె గాక యెల్లప్రాతి పదికలకు నని చెప్పనగు. హరి(చేత)హరుల(చేత)- ధాత(చేత), ధాతల(చేత),- వనము(చేత) వనముల(చేత) మొ॥

13. *నిర్ల శ్చ.

చేతాదీనామ్=చేత- మొద లగువిభక్తులకు, నిః = నివర్ణము, లః చ=లవర్ణమును గూడ, ప్రకృతిః=ప్రకృతి, స్యాత్ =అగును.

చేత మొ॥వానికి ననఁగాఁ దృతీయాదివిభక్తులకు, ని, మఱియు, ల-యనునవి గూడఁ బ్రకృతు లగును.

లుక్క్వాద్యాదీనా మ్మనుసూ. ననుసరించి నివర్ణము లోపించిన రాము అనురీతిరూపము తృతీయాదివిభక్తులకుఁ బ్రకృతి యగు నని పూర్వ(13)సూ. చెప్పు. ని లోపించునది మాత్రమె కాక ని,లప్రత్య యములును, (14.సూ.) ననఁగా నిలప్రత్యయాంతములు సైత మట్లె ప్రకృతు లగును.

(రాము-) రాముని- అనునిప్రత్యయాంతరూపము ద్వితీయయం దేకవచనము. కావునఁ దృతీయాదులం దేకవచనములయెడనె నిప్రత్య

---

* ని ష్టాదా వప్రకృతేః, ల స్సర్వత్ర- సా.త్రి.శ.అ.30,31.
టాదౌ మహతో నిః, బహువచనే లః. ఆం.కౌ. అ.29,30.
మహతోనిలౌ విభక్తౌ టాదౌ వచనద్వయే క్రమేణ స్తః. చిం.అ.18.
ని ష్టాదౌ మహతో ఒనితో వా, భిసాదౌ లః వై.చం.వి.13,15.

యాంత మగుద్వితీయవంటిరూపము ప్రకృతి యగును. రామునిచేత. ఇట్లిచటఁ బూర్వసూ.చే రాముచేత, నీసూ.చే రామునిచేత నను రీతిగా ని ప్రత్యయరహితమును, సహితము నగురూపము తృతీయా ద్యేకవచనములందు సాధింపఁబడినవి.

ఇట్లె 'ల' ప్రత్యయ(14సూ) మన లప్రత్యయాంతము ప్రకృతి యగును. 'ల' ప్రత్యయము ద్వితీయలో బహువచనము- కావున(బహు వచనలప్రత్యయాంత మగు ద్వితీయవంటిరూపము- తృతీయాదులలో బహువచనసందర్భముననే ప్రకృతి యగును. రాములచేత, మొ॥

ని-లప్రత్యయములు క్రమముగా ద్వితీయలో నేకబహువచన ములు గావునఁ దృతీయాలందు నట్ల యేకబహువచనములఁ బ్రకృతి యగుట సిద్ధించుఁ గావున నావిషయము ప్రత్యేకముగాఁ జెప్పఁ బడలేదు.

(ఉత్వము)నివర్ణకము లవర్ణము తృతీయాదివిభక్తిపరకత్వమున నేకబహుత్వముల విధించునితరవ్యాకరణములకంటె భిన్న మగు మార్గములో ద్వితీయాంతమువంటిరూపమె తృతీయాదులకుఁ బ్రకృ తిగాఁ జెప్పుట యీవ్యాకరణమున విశేషము. రాము, రాముని- ద్వితీయైకవచనాంతమువంటిరూపము- తృతీయాద్యేకవచనములకుఁ బ్రకృతి. రాముల- ద్వితీయాబహువచనాంతమువంటిరూపము- తృతీ యాదిబహువచనములకుఁ బ్రకృతి.

ఇట వీనిప్రక్రియ నిట్లు చెప్పవలె.

తృతీయైకవచనవివక్షయందు రామశబ్దమునకుఁ జేతాదీనాం ప్రకృతి స్స్యాత్ అనుసూ.చే రాము అనునది ప్రకృతియై స్సులనుల యని చేత రాగా రాముచేత. 'ని ర్లశ్చ' యనుప్రస్తుతసూ.చే నిప్రత్య యాంతము రాముని యనునది ప్రకృతి యై రామునిచేత(న్).

తృతీయాబహువచనమును వివక్షించినపుడు రామశబ్దమునకీ సూ.చే లప్రత్యయాంత(ద్వితీయా)రూపము 'రాముల' యన్నది ప్రకృతి యగు. (రామ అనునది రాముల అనురూపమును బొందు.) దానిపై సుప్లునుల- యని చేత యై రాములచేత(న్) ఇట్లితరవిభక్తుల నూహింపఁదగు.

14. ప్రత్యయా స్త్వేతే.

ఏతే- తు = ఈయవి యన్నచోఁ, ప్రత్యయాః = ప్రత్యయములు.

పూర్వోక్తము లగునీయవి ప్రత్యయము లని యర్థము. దీనికిఁ బూర్వము డుజాదులు చెప్పఁబడె. డుజాద్యాశ్చ ప్రత్యయా స్స్యుః (1-3) అని యథర్వణుఁ డింతకుమునుప చెప్పె. దీనికి సన్నిహిత పూర్వముగఁ జెప్పినవి (నిర్లశ్చ) నిల-లు రెండె- 'డుజ్లో రుట్చ' అనుచో- ఉట్టును, నిలలును బ్రత్యయము లను టుద్దేశ మేమొ. నిలలు ప్రత్యయములుగా నృసింహాశవ్యాదులు వివరించిరి. సా.త్రి.శ. లో ఉన్నిలాదిః ప్రకృతిః ఉత్-ని-ల- ఇత్యాదిప్రత్యయాః ప్రకృతి సంజ్ఞా స్స్యుః అని చెప్పఁబడె. ఇట (ఉట్టు నిల) నదే యభిప్రాయ మేమొ.

నిలలు ప్రత్యయము లనుటచే 'నిర్లశ్చ' యనుచోఁ గేవలము నిలలు గాక నిలప్రత్యయాంతములు ప్రకృతు లగుట నథర్వణుఁ డీ లక్షణముచే సూచింపఁదలచె నేమొ. రాముచేత అనుచో నివర్ణము లోపించిన ద్వితీయాంత(తుల్య)ము ప్రకృతి. ఇది యుత్ప్రత్యయాంతము. నిలలతోపాటు ఉట్టు ప్రత్యయముగాఁ జెప్పఁబడె. ద్వితీయా నిల లెట్లును (డుజాద్యాః) బ్రత్యయములె. ప్రకృతిగాఁ జెప్పఁబడు నవి డవి ద్వితీయావిభక్తులు గావు. (అందుకే ద్వితీయాంతము 'వంటి' రూప మనుట) కావున వీనిని బ్రత్యయములుగా విశేషముగాఁ జెప్పి

యుండును. దీనివలన (ఉట్)నిల్ప్రత్యయాంతములు ప్రకృతి యగు నని తెలియుట ప్రయోజనముగాఁ దోఁచెడి. పరిశీలింపఁదగు.

+ ఏత త్పుంసి స్యదన్తానాం కైకూర్చే తు [1]సవర్ణకౌ
ఇదన్తానాం ఢుజో నో శ్చ లోపో [2]లా వుశ్చ కో శ్చకః —22

15. ఏత త్పుంసి స్యదన్తానామ్.

ఏతత్ = ఇది, పుంసి = పుంలింగమునందు, అదన్తానామ్ = అదంతము లగుశబ్దములకు, స్యాత్ = అగును.

ఈ జ్లో రుట్చ యనునది మొదలుగా నింతకుముందు చెప్పఁబడిన లక్షణము (9నుండి13సూ.లు)పుంలింగము లగునదంతశబ్దముల కగును. (ఢుజ్జుర్)ఉట్టు(9), సువర్ణమునకు నివర్ణము(10), నివర్ణలోపము(11), నట్టివి తృతీయాదులకుఁ బ్రకృతి యగుట, (12,13) యనుపూర్వోక్త కార్యములు పుంలింగముల కదంతములకె యగు నని యీసూత్రము నియమించుచున్నది.

ఈ జ్నసః పుంసి -యనుచోఁ 'బుంసి' యని ప్రత్యేకముగాఁ జెప్పుటచే నాకార్యము మాత్రము పుంలింగముల కెల్ల వానికి సామాన్యము. ఇదన్తానాం ఢుజో నోశ్చ లోపః, ఢుజ స్తథా యనులక్షణము లీయంశము నిరూపించు.

అజంతము లగుసంస్కృత(సమ)ములలో మొదట నదంతముల ప్రక్రియ నిరూపింపఁబడె. పిదప (15.సూ. సామాన్యవిషయము. 16సూ.నుండి) నిదంతముల ప్రక్రియ చెప్పఁబడును.

16. కైకూర్చే తు సవర్ణకౌ.

+అం.వ్యా.వి. దీనిని ఛందోవర్జితముగా నెంచి బార్హస్పత్యసూత్రములుగానె చూపినది. కాని యిది ఛందోబద్ధ మాథర్వణము.

1. నకవర్ణకౌ; 2లోపుశ్చ (అం.సా.ప.), లాలుశ్చ.(అం.వ్యా.వి.)

కైకూర్చి, తు=కై మఱియు కూర్చి యనునవి, సవర్ణకౌ = సమానములైనవర్ణకములు.

కై- మఱియు- కూర్చి యనునవి సమానములైనవర్ణకములు. అనఁగా సమానార్థకము లని చెప్పనవును. వర్ణక మనఁగాఁ బ్రత్యయ మని లాక్షణికులు పేర్కొనిరి. వర్ణకసంజ్ఞ నథర్వణుఁడు చెప్పినట్లు గానరాదు. పూర్వప్రసిద్ధ మైయుండును.

కూర్చి-ద్వితీయావిభక్తిగా చిం.ప్రభృతులందుఁ జెప్పఁబడె. కూర్చిలనునయో ద్వితీయాయాః- అని సా.త్రి.శ.(అ.4) కూడఁ జెప్పె. అట్లె కై యనునది చతుర్థివిభక్తిగఁ బ్రసిద్ధము. ఇవి రెండు సమానము లగు టెట్లు? కై ద్వితీయ యని కాని, కూర్చి చతుర్థి యని కాని చెప్ప వలనుపడదు గదా.

'కూర్చియోగే ద్వితీయా చ' (7-8) యను సూత్రమునుబట్టి కూర్చి ద్వితీయావిభక్తి గా దని యీవ్యాకరణముచొప్పునఁ జెప్ప వచ్చు ననిపించెడి. కాని కూర్చిని ద్వితీయగాఁ జెప్పినసా.త్రి.శ.లోను ద్వితీయా కూర్చియోగే యనులక్షణము గలదు. బహుశః అవి రెండు వేర్వేఱువ్యాకరణములనుండి స్వీకరింపఁబడిన వేమొ. ఈ త్రి.శ.లో కూర్చి ద్వితీయగాఁ జెప్పఁబడలేదు గాన నేతన్మతమున నిది ద్వితీయ గా దననవునా? అట్లె కైచతుర్థి యనియు నిటఁ జెప్పఁ బడలేదు.

ఇవి ప్రత్యయములో, విభక్తులో వర్ణకములుగాఁ జెప్పుటలో నుద్దేశ మేమొ. కాని యివి సమానార్థకము లనుట కొంతవఱ కొప్పు చున్నది.

వర్షముంగూర్చి లేదా వర్షముకయి జపించెను.

కై-ఉద్దేశార్థమునందుఁ బ్రసిద్ధమె. కూర్చిని ద్వితీయ కను

ప్రయుక్తము చేసిన ప్రౌఢవ్యాకర్త 'ఉద్దేశార్థంబునందు ద్వితీయకు గుఱిచియు నను ప్రయుక్తం బగు (కార.2) నని యుద్దేశార్థమును ప్రస్తావించుట స్మరింపఁదగును.

అయ్యు నీయవి కేవలము పర్యాయము లనరాదు. రామునికై యిచ్చె ననుచో రామునిగూర్చి యిచ్చె ననువ్యవహారము కావ్యము లందుఁ గానరాదు.

రామునిగూర్చి తపించెను, రామునికయి తపించె ననుచో నర్థమున నీషద్భేదము గలదు. అయ్యు వీని కర్థమునఁ గొంతసామ్యము గుర్తింపవచ్చును. ఈలక్షణ మేర్పడునాఁటిజనవ్యవహారమున నిది యింకను నధికముగ నుండియుండవచ్చును.

కై, కూర్చి యన్నవి కొఱకర్థకములుగాఁ జెప్పిన దీనియర్థము స్పష్టము చేసిన ట్లయ్యెడిది. కూర్చి,కై యనునీరెండును నింతకుముందు ప్రస్తావింపఁబడలేదు గదా.

17. *ఇదన్తానాం డుజో నో శ్చ[1] లోపః.

ఇదన్తానాం=హ్రస్వ మగుఇకారము చివరఁ గలిగినశబ్దముల యొక్క, డుజః=డుజ్ఞునకును, నోః, చ=నువర్ణమునకును, లోపః = లోప మగును.

పుంలింగము లగుశబ్దములలో నదంతముల ప్రక్రియ చెప్పె- ఇంక నిదంతముల ప్రక్రియ యిట నారంభింపఁబడుచున్నది. హ్రస్వే

* సో ర్లు గితః, సా.త్రి.శ.అ.50, ఆం.కౌ.అ.54, చిం.అ.36.
ఇతః- వై.చం.వి.50.

1. నోశ్చ-(ఇదన్తస్య నుప్రత్యయస్య నిత్యం లోప స్స్యాత్.) సా.త్రి.శ.అ.51.కాని నుప్రత్యయాభావే నిప్రత్యయ స్స్యా దితి బోద్ధవ్యమ్- హరిని గొలిచె. కణ్వమతే నేర్లోపః హరి గొలిచెద- అనువివరణము చింత్యము. అథర్వణుఁడు కణ్వమతమునఁ హరిని అని సాధించె (చూ.21.సూ)

కారాంతము లగుపుంలింగశబ్దములకుఁ బైనున్న డుఙు(ప్ర.ఏ.)నకును,
ను-వర్ణ(ద్వి.ఏ.)మునకును లోపము గలుగును.

'ఏత త్స్యా త్స్వం స్యదన్తానా' మ్మనుటచే డుఙును నదంతము లకె యగు నన్న నిదంతములపై నది ప్రాప్తింపదు. మఱి యిట లోప విధాన మెట్లు?డుఙ స్తథా యని యుదంతములపైనిగూడడుఙ్ లోపము చెప్పఁబడె. దీనినిబట్టి డు ఙ్సుసః పుంసి- యని చెప్పఁబడినడుఙు మాత్రము పుంలింగశబ్దముల కెల్లవానికి నగు ననియు, నట్టు మొద లగుతరువాతికార్యములే యదంతముల కనియు నథర్వణుఁ డభిప్రాయ పడిన ట్లీవిధానములచేఁ జెప్పవలె. బహుశః అందుకె డుఙ్విధానసూత్ర మునఁ బ్రత్యేకముగా (డు ఙ్సుసః పుంసి) పుంసి యనుదళ ముంచి యుండనోపు. డుఙు చేసి, దానికి లోపమును జెప్పుటకంటె సున్సు నకె లోపము చెప్పిన లాఘవము.

హరి యనుశబ్దముపైఁ ప్ర.ఏ.లో 'సుస్లున్శలు'- అనుసూ.చే సున్ విభక్తి యై హరి+సున్. డు ఙ్సుసః పుంసి- యనుసూ.చే సున్ స్థానమున డు ఙయి, దానికిఁ బ్రస్తుతసూ.చే లోపము రాఁగా హరి- యని ప్రథమైకవచనాంతరూప మేర్పడు.

ద్వి.ఏ.లో 'సుస్లునల- అనుసూ.చే నువర్ణ మయి హరి+ను అని యుండ ఈసూ.చే 'ను'వర్ణము లోపించి హరి. (1-37చే సంకీ ర్ణము గాన ద్రుతము చేరిన హరిన్. లేనిపక్షమున హరి.)

18. *లా వుత్పు.

---

* ఉ ద్వహాత్వే పా.త్రి.శ.అ.46, అం.కౌ.అ.55, చిం.అ.37.
ఇతో జపాదా వుత్. వై.చం.వి.51.

1. లో పు క్పు. అం.పా.ప. లా లు క్చ (మద్రాసుప్రతి) అనువ్రా.లనుబట్టి?
దీని నథర్వణుఁడు లో లుక్చ యని చెప్పియుండునా? లోః రెండుపకారము లవఁగాఁ బ్రథమా(లు) ద్వితీయాబహువచనము(ల)లందలిలకారములకుఁ బూర్వము

లౌ = లువర్ణము పర మగుచుండఁగా, ఇదన్తానామ్ = ఇదంతము లకు, ఉక్ చ = ఉక్కు నగును.

ఇదన్తానాం తుజో నో శ్చ లోపః అనుపూర్వసూ.నందలి 'ఇదన్తానా' మ్మనునది యిం దన్వయించును. ప్రకరణమునుబట్టి యిది పుంలింగముల కని తెలియవలెను. లౌ యనుచో లుశబ్దముపైని సప్తమీ విభక్తిచే (తస్మిన్నితి నిర్దిష్టే పూర్వస్య) లువర్ణము పర మగు చుండఁగాఁ బూర్వమున కని యర్థ మగు. శబ్ద మిదంతము గావున 'లు' విభక్తికిఁ బూర్వమునఁ బ్రాతిపదికముతుది-ఇత్వ ముండును. దానికి యాకార్య(ఉక్) మగును. ఉక్ అనుచో కకార మిత్తు. అది లోపించు. కాఁగా 'ఉ' అనునదె యగును. ఇది యిత్వముస్థానమున నగును. 'లు' అనునది (ప్ర.బ.) బహువచనమున కుపలక్షణము. కాన ప్రథమాదివిభక్తుల నెల్ల బహువచనము పర మగుచుండఁగాఁ బూర్వమునందలి(ఇదంత) పుంలింగప్రాతిపదికములతుదియిత్వముస్థాన మున 'ఉ'వర్ణ మగు నని సూత్రతాత్పర్యము.

వందు ఉక్, చ = ఉ క్కగు ననుచొప్పున హరి+లు, హరి+ల- యనుచో నిట ను క్కయి హరులు హరుల నని యవు.

ద్వితీయాంతమువంటిరూపము తృతీయాదులకుఁ బ్రకృతి యవుచో 'తుజో నో శ్చ లోపః' అని ద్వితీయయందు నువర్ణము లోపించిన హరి యనురీతిది తృతీ యాద్యేకవచనములకుఁ బ్రకృతి. హరిచేత. ద్వితీయాబహుత్వమునందలి 'హరుల' యనునవంటిది తృతీయాదిబహువచనములకుఁ బ్రకృతి యై- హరులచేత- మొ॥

తృతీయాదిబహుత్వమున "ల" ప్రత్యేకముగా విధింపఁబడకుంట కిదియె హేతు వగునా? వనమును, ధనువును అతిరీతిచోట్ల నులోప మిటఁ జెప్పఁబడలేదు. అట్టియెడ వనమునుచేత వనురీతిని గావలె. ఇందుచే ద్వితీయాంతమువంటిది తృతీయా దులకుఁ బ్రకృతి యగుట యెల్లయెడలఁ గా దన్నఁ దృతీయాదిబహువచనపరకత్వమున నెల్లశబ్దములకు లవర్ణము విధింపవలె నథర్వణునియభిప్రాయ మేమొ పరిశోధింపవలె.

'హరి' యనుశబ్దముపై ప్ర.బ.ను వివక్షించఁగా 'సుస్లునుల- యనుసూ.చే లువర్ణ మయి హరి+లు. ప్రస్తుతసూ.చేఁ ప్రాతిపదికము తుదియిత్వమున కుత్వ మయి హరులు. ఇట్లే ద్వితీయాదివిభక్తులలో హరుల, హరులయందు- మొ॥.

19. *కో శ్చ కిః

ఇదన్తానామ్ = (హ్రస్వ మగు) ఇకారాంతములయొక్క, కోః చ=కుఅనువిభక్తికి, కిః చ='కి'అనునది యగుటయుఁ గలదు.

ప్రపూర్వ(16)సూ.నుండి యిదన్తానా మ్మనునది యిం దన్వయించును. ప్రకరణమునుబట్టి పుంలింగముల కని తెలియవలె. 'కోః' అనుచో- కుశబ్దముపైని షష్ఠీవిభక్తిచే కుస్థానమున నని యర్థ మగు. 'కి' యనేకాల్లు గావున 'కు'అనుదానికి మొత్తమున కాదేశ మగును.

ఇదంతము లగుపుంలింగశబ్దములకుఁ బై నున్న 'కు'అను(షష్ఠీ) విభక్తిస్థానమున 'కి' యనునది యగును.

హరిశబ్దముపై షష్ఠ్యేకవచనవివక్షయందు 'సుస్లునుల'- యను సూ.చే 'కు' అనువిభక్తి యయి హరి+కు. ప్రస్తుతసూ.చే కుస్థానమున 'కి' యై హరికి- అని యగు. 1-37.చే నిది సంకీర్ణము గావున ద్రుతము చేరి హరికిన్. లేనిపక్షమున హరికి.

తృతీయాదిబహుత్వమున 'ల'వర్ణ మగును. హరి + లకు- (లావుక్చ) హరులకు- ననుచో హరి యిదంతమైనను,'ల'వర్ణమువలన కువిభక్తి యిదంత(ఇకార)ముపై లేదు గావున నీసూ.చే- కి- రా దని చెప్పఁదగును. హరులకు.

---

* పుమమహదితో ర్డనః కిః. పా.త్రి.శ.అ.34.

ఇనః కిః. అం.కౌ.అ.57, ఇతాం ఇనః కి స్యాత్. చిం.అ.39.

ఇనః శ్చయుష్మదః. వై.చం.వి.18.

'కౌ ర్నో రిత్వ మిత' యనుపత్కృమాణకణ్వలక్షణ మికార ముపై కువర్ణమునుత్వమున కిత్వము చెప్పుచు -హారికి- అనురీతి రూపములను సాధించును.

కువర్ణము మొత్తమునకు 'కి' నాదేశించుటకంటె భేదము గల కువర్ణమునందలియుత్తున కిత్వము చెప్పుటలో లాఘవము గలదు.

దీనితో నథర్వ్యాణుఁడు చెప్పుఇకారాంతపుంలింగశబ్దముల ప్రక్రియ ముగిసినది. తృతీయాదిబహువచనపరకతలో లవర్ణము చెప్పవలసియున్నది. ద్వితీయాంత(తుల్య)ము తృతీయాదులకుఁ బ్రకృతియగు నన్నఁ గణ్వుఁడు పేర్కొన్న 'హారిని' పరిహరింపవలె.హారి-చేత, హారుల-చేత మొ॥

¹ కణ్వః-"నేర్నః కౌ వద స్తస్య కో ర్నో రిత్వ మిత అందౌ చ" ఇతి-2క్ష

కణ్వః = ఇదంత(పుంలింగ) శబ్దముల ప్రక్రియాసందర్భమునఁ గణ్వుఁ డిట్లు చెప్పుచున్నాఁడు.

20. *నే ర్నః కౌ వద స్తస్య.

కౌ=కువర్ణకము పర మగుచుండఁగా అద స్తస్య=అకారాంతములయొక్క, నేః=నివర్ణమునకు, నః-నవర్ణ మగును.

ప్రకరణమునుబట్టి యిది పుంలింగముల కగును కౌ అను-చోటి సప్తమిచే 'కు' పర మగుచుండఁ బూర్వమునం దనియు, నేః అను

---

1. కావ్యలక్షణము ఛందోబద్ధము గా దని అం.వ్యా.వి. (I.166) ఛందోబద్ధ మై యిది యొకశ్లోకార్థ మై యుండు నని యిట్లు చూపఁబడినది. పరిశీలింపఁదగు.

* నే ర ది తః కౌ=(కుప్రత్యయే పరే ప్రకృతినివర్ణ క స్యేకార స్యాత్ స్యా న్మహద మహతో ష్షష్ఠ్యేకవచనే.), నః కాపుతః. పా.త్రి.శ.అ.36.,39.

నః కౌ. ఆం.కౌ,అ.49, చిం,అ.34. *కో వకౌ విత్యమ్- వై.చం.వి.20,

చోటిషష్ఠిచే నివర్ణముస్థానమున ననియు నర్థ మగును. 'న' యనేకాల్లు (నకార-అకారములు) గావున 'ని'వర్ణమునకు మొత్తమున కగును. అదంతము లగుపుంలింగశబ్దములకు కువిభక్తి పర మగుచుండఁగా- (చేతాదీనాం-నిర్లశ్చ) నైననివర్ణముస్థానమున నవర్ణ మగు నని సూత్రార్థము.

రామ- ప్రాతిపదిక. షష్ఠ్యేకవచనమున (చేతాదీనాం ప్రకృతి స్స్యాత్,నిర్లశ్చ యనుసూ.చే రాముని యన్నది ప్రకృతి యై సుప్లునుల- అని కువర్ణకము రాముని+కు అనియుండఁగాఁ బ్రస్తుత సూ.చే 'ని'స్థానమున నవర్ణ మై రామునకు- (రామునకున్)

వనమునకు (ముతో ద్రుతః క్వాందోః) మొ॥ పిదప వేఱుగా సాధింపఁబడుచున్నవి. కావున నిది యదంతపుంలింగశబ్దములకు మాత్రమె సంబంధించినది గావలె. కాణ్వము లభ్యము గామిఁ దదభిప్రాయము నిశ్చయింపఁ బరిశ్రమింపవలె.

నివర్ణమున కత్వము నిత్యముగా విధింపఁబడుటచే రామునికి ననుతీరుగ నివర్ణము నిల్చినరూపమున కవకాశము లేదు.[1]

21. కో ర్నో రిత్వ మితః.

ఇతః=హ్రస్వ మగుఇకారముకంటెఁ బర మయియున్న, కోః=కువర్ణమునకును, నోః=నువర్ణమునకును, ఇత్వమ్=ఇత్వము వచ్చును.

---

1. - - - కువర్ణకే పరే నివర్ణకో నిత్యత్వా 'న్నే రదితః కా' విత్యనేన సూత్రేణ కుప్రత్యయే పరే ప్రకృతినివర్ణైకారస్యాకారో నిత్యత్వాత్- ద్రోణపర్వణి - - కుంభజానికి - - - - ఏవ మద స్తస్య కిప్రత్యయయోగస్య కృతత్వా 'దశాస్త్రీయప్రయోగో గ్రామ్య' ఇత్యనేనాథర్వణవచనేన సోమయాజిప్రయోగ స్త్వసాధు రేవ-- (సా.త్రి. క.అ.36) అని నృసింహకవి చెప్పె. కాని "కుంభజానికి" అనుదానింగూర్చి యేమి నిశ్చయించెనో పరిశీలింపవలె. "నే రదితః కా" యనులక్షణ మేవారు చెప్పినదో.

'ఇతః' అనుచో ఇత్-శబ్దము పైని బంచమీవిభక్తిచే తస్మాదిత్యుత్తరస్య యనునాద్యపరిభాషచే ఇత్తునకుఁ బర మైనదాని కీకార్య మగును. ఇత్వ మనఁగా 'ఇ'వర్ణము. ఇది యేకాల్లు. కావున అలోఽన్త్యస్య యనునాద్యపరిభాష ననుసరించి కు-నులలోనిచివరివర్ణము (ఉకారము)స్థానమున నగును.

హ్రస్వ మగుఇకారముకంటెఁ బరముగా నున్న కు(షష్ఠీ) ను (ద్వితీయ) అనుప్రత్యయములలోఁ దుదియుత్వముస్థానమున 'ఇ'కార మగును.

హారిశబ్దముపై షష్ఠ్యేకవచనవివక్షలో సుస్లునుల- అనుసూ.చే కువర్ణ మై హారి+కు. ప్రస్తుతసూ.చే కువర్ణమునందలియుత్వమున కిత్వ మై హారికి.

కువర్ణమునందలియుత్వమున కిత్వముతోఁ గణ్వుఁ డీరూపము లను సాధింపఁగా 'కోశ్చ కిః' అని యథర్వణుఁడు కుస్థానమున 'కి' చెప్పి వీనినె సాధించె. ఈకణ్వవచనము మతాంతరసూచకము గాఁగా ('హారికి' నని నిత్యముగా నుండుట) నథర్వణుఁడు 'కోశ్చకిః' అని ప్రత్యేకముగా కివిధానము చేసియుండనోపు.

హారిశబ్దముపై ద్వి.ఏ.వివక్షలో 'సుస్లునుల- యనుసూ.చే నువర్ణమయి హారి+ను అని యుండఁగాఁ బ్రస్తుతసూ.చే నువర్ణము నందలియుత్వమున కిత్వము వచ్చి హారిని.

'ఇదన్తానాం ద్వజో నోశ్చ లోపః' అనుసూ.చే నథర్వణుఁ డిచట నువర్ణమునకు లోపమును జెప్పి 'హారి' అనురూపము సాధించె. కాఁగాఁ గణ్వమతము ననుసరించి హారిని అనియు, నథర్వణలక్షణముచే హారి అనియు నిట్లు రెండురూపము లగును.[1] 'కోశ్చ కిః'

---

1. కాని నృసింహకవి సా.త్రి.శ.లో హారిగొలిచెద నన్నది కణ్వమతముగాఁ జూపుట విపరీతముగఁ దోఁచు. చూ.19.సూ. అథసూచిక.

అనుటచే షష్ఠియందు దీనిపురమతమునను 'హారికి' ననియు నగు. ద్వితీయలో (హారిని-హారి) యని భేదము గల్గకుంటకై యథర్వాణుఁ డీకార్యము నుద్ధరించుచునే, 'కోశ్చకిః' అని చెప్ప ననఁదగు.

22. *అందౌ చ.

అందౌ-చ=అందు అనువిభక్తి పరముగా నున్నపుడు గూడ, అదన్తస్య = అదంతపుంలింగశబ్దముయొక్క, నేః = నివర్ణమునకు, నః=నవర్ణ మగును.

నే ర్నః కా వదన్తస్య- యనుప్రపూర్వసూ.నుండి నేః, నః, అదన్తస్య- యనుదళము లిం దనువర్తించు.

అదంతపుంలింగశబ్దములకు అందు (సప్తమ్యేకవచనము) పర మగుచుండఁగా ముందటినివర్ణముయొక్క స్థానమున నవర్ణ మగు నని యభిప్రాయము.

'రామ'శబ్దముపై సప్తమ్యేకవచనవివక్షలో చేతాదీనాం ప్రకృతి స్స్యాన్ని ర్లిఙ్త్ప యనుసూ.చే నేకత్వమున రాముని = అనునది ప్రకృతియై 'సుప్లు - అందుప్' అనుసూ.చే అందుప్రత్యయ మై, రాముని+అందు. ప్రస్తుతసూ.చే నిస్థానముననవర్ణ మయి 'రాము నందు' అని యగును.

'రామునకు' అనురీతిని ప్రపూర్వసూత్రస్థలమున నకార మత్సహితముగా వచ్చె. ఇటఁగూడ నట్లయగు.రామున+అందు. ఇట్టిచో నిత్యముగా సంధి యగు ననుకోవలె. రామునందు. లేనిచో రామున యందు దని కావలె. అట్టిరూపము లుండవు. కేవలనకారము చేయుట కవకాశము గానరాదు. నివర్ణమునందలియిత్తునకు (లోపము)సంధి చెప్పిన, లాఘవముతో నిష్టసిద్ధి.

---

* (అందౌ చ?) ఉదన్తత్వాత్- రామునందు- పా.త్రి.శ.అ.40.

ఇయ్యది కణ్వమతముగా నథర్వణుఁ డుద్ధరించె. ఉద్ధరించుటను బట్టి యిది యథర్వణునకును సమ్మతము. కావున రామునం దనురీతి నొకపక్షమున నుండు,పక్షాంతరమున 'ని'వర్ణముతో రామునియందు. నివర్ణమున సంధి యసలు లేకుండ దాని కైన నవర్ణమునకు సంధి నిత్యముగా నగుట విశేషము.

19,21సూ.అదంతములకార్యమును జెప్పుచుండ నడుమ(22)నిదంత ప్రక్రియ ప్రస్తావించుటయు విశేషమె. కణ్వగ్రంథము లభించిన మఱి కొన్ని విశేషము లెఱుఁగనగు.

ఇతి. —(23)

ఇతి=ఇట్లని కణ్వుఁడు పేర్కొనె.

అదంతేదంతములకు సంబంధించి (విశేషముగ) కణ్వుఁడు చెప్పినలక్షణము లుద్ధరించుట యింతట (19,20,21సూ.లు) ముగిసె. కాఁగా నిఁకఁ జెప్పఁబడులక్షణ మాథర్వణము. ఇఁక నుదంతముల ప్రక్రియఁ జెప్పుచున్నాఁడు.

+ఉదన్తానాం వు న్నున[1] స్స్యాద్వా లోప శ్చ డుజ స్తథా
త్రిషు హ్రస్వ స్తు దీర్ఘాణాం ఋద న్త[2]స్యా క్తతో ఽఖిలమ్ —24

+, అయిసూత్రము లగునీభాగమును అం.వ్యా.వి. కణ్వసూ.లుగాఁ జూపె. (కాణ్వ సూత్రములు చింతామణిసూత్రములవలె ఛందోబద్ధములు గావు. I.166. అన్నట్లు నిది ఛందోబద్ధముగా గుర్తించిన, అం.వ్యా.వి. కూడ నివి కాణ్వములుగాఁ జెప్పి యుండ దనవచ్చు.) ఇతి యని యింతకు ముందు చెప్పుటనుబట్టి కాణ్వములు పూర్వమె ముగిసినట్లు స్పష్టము. ఇంకను నీశ్లోకమునకుఁ బిదప మఱల 'కణ్వః- ప్రియా' మిత్యాదిగాఁ గణ్వనామోచ్చారణ మీశ్లోకము కాణ్వము గా దని నిశ్చయపఱుచుచున్నది.

1. నుపః. వ్రా. 2. ---స్య తతో ఽకిలమ్. వ్రా. --స్య తదఖిలమ్. అం.వ్యా.వి.

23. *ఉదన్తానాం వు స్సుస[1] స్స్యాద్వా

ఉదన్తానామ్=హ్రస్వ మగుఉకారము చివరఁ గలిగినశబ్దముల **యొక్క**, సుసః=సుస్ స్థానమున, వా=వికల్పముగా వుః[2] స్యాత్=వు **అనువర్ణము వచ్చును.**

ప్రకరణమునుబట్టి యిది పుంలింగముల కగును. పుంలింగము లలో నదంతేదంతములనుగూర్చి చెప్పెను. కావున నుదంతము లగు పుంలింగశబ్దములప్రక్రియ యిటనుండి (8సూ.లలో) చెప్పఁబడు చున్నది. హ్రస్వ మగు ఉకార మంతమందుఁ గలిగినపుంలింగశబ్దము లకుఁ బరమైన ప్ర.ఏ. అగు'సుస్'స్థానమున 'వు' అనుప్రత్యయము వికల్పముగా నగును. ('డు జ్సుసః పుంసి' యనుసూ.చేఁ బుంలింగ శబ్దముల కెల్ల సామాన్యముగా డు జ్ఞగును. కావున నీవువర్ణము డుజ్ఞును బాధించి వచ్చు.)

విష్ణు అనుశబ్దముపై 'సుస్లునుల' అనుసూ.చే సుస్ వచ్చి విష్ణు+సుస్ అని యుండఁగాఁ (డు జ్సుస యనుసూ.చే నిత్యముగాఁ బ్రాప్తించుచున్నడుజ్ఞును బాధించి) ఈసూ.చే సుస్స్థానమున వువర్ణ కము వచ్చి విష్ణువు అని యగును. ఇట్లె శంభువు రాహువు మొ॥

• ఉత వు స్సర్వత్ర- పా.త్రి.శ.అ.60.
ఉదోతో ర్వ్య స్సర్వత్ర (మువత్) అం.కౌ.అ.61.
వర్వ త్రోదోతో ర్వ్య ర్వవతి మువత్ చిం.అ.43. ఉతో వు ర్వా. పై.చం.వి,91.

1. సువః అని వ్రాఁతప్రతుల నుండె. పంచమిగాఁ గాని షష్ఠిగాఁ గాని యిది సరిగా నన్వయింపకున్నది. ప్ర.ఏ.లో మాత్రమె యిది సుస్సున కాదేశము. ఇతరవిభక్తుల యెడ నవి పర మగుచుండఁ బూర్వమునఁ గావలె. మువర్ణకము 'నపుంసకే సునః' అని సుస్సునకె విధింపఁబడె. ప్ర.బ. ఆదివిభక్తులసందర్భమున వువర్ణము ప్రత్యేక ముగా విధింపఁబడలే దిచట. అట్లని సువః అని యుంచిన నిస్తారము సిద్ధించునా? పరిశోధింపఁదగు.

2. పా.త్రి.శ.వివరణములో నిది 'వుస్' ప్రత్యయముగాఁ జెప్పఁబడె. అటఁ గూడ వు. అని చెప్పనవు. దాని ననుసరించి యిటఁ గూడ వుస్ అని చెప్పవలెనా? పరిశీలింపఁదగు.

'వా' యనుటచే వువర్ణము వచ్చుట వికల్పము గాన రానిపక్షమునందు 'షు ఙ్సుస' యనుసామాన్యవిధిచే సుస్‌స్థానమున షుఙ్వర్ణకమయి విష్ణుఁడు, శంభుఁడు మొ॥ ఇతరవిభక్తుల నివి ప్రకృతిగా నిల్చును. విష్ణువులు- వు రానిది ప్రకృతి యైన- విష్ణులు.

24. *లోప శ్చ.

ఉదన్తానామ్=ఉదంతములకు, లోపః, చ=(వువర్ణమునకు) లోపము వచ్చును.

'ఉదన్తానాం వు స్సుస స్స్యా ద్వా' యనుపూర్వసూ. ననుసరించి యీలోపము పూర్వోక్త మగువువర్ణమున కని తెలియఁదగు. లుక్శ్నాద్యాదీనా మ్మను-చో ని ర్లోపః అనుతత్పూర్వలక్షణమునుబట్టి నివర్ణమున కగుట స్మరింపఁదగు. (లేని-చో 'సుసః' అనున దనువర్తింపఁ జేసి సుస్సునకే లోపము చెప్పఁదగును.)

ఉదంతపుంలింగశబ్దములకుఁ బైనున్న వుప్రత్యయమునకు లోపమగును. చశబ్దముచే లోప మనిత్య(వికల్ప) ము.

రాహు+సుస్, రాహు+వు అని యుండఁగాఁ బ్రస్తుతసూ.చే వువర్ణము లోపింపఁగా రాహు అనునది ప్రథమైకవచనాంతరూపముగా నేర్పడు.

'శాముమామను రాహు కబళించుమాడ్కి'. నని (కవిమేధాతిథిభట్టార్యకృతభల్లాణరాయచరిత్ర యనుద్విపదప్రబంధమునందు)

---

* వా లుక్చ. (వుస్‌ప్రత్యయస్య వికల్పేన లుక్ స్యాత్) పా.త్రి.శ.అ.61.

ఈసా.త్రి,శ.లక్షణమునుబట్టి వాశబ్ద మీసూత్రమునన యుండవలె. అట్లయినఁ బూర్వసూ. ఉదన్తానాం వు స్సుస స్స్యాత్ అని యుండు. పా.త్రి.శ.ప్రత్యంతరమందియు నట్లు యుండె. 'వా'శబ్ద మీసూత్రమున లేకున్న విచ్ఛిత్తి లేదు. పూర్వసూత్రమున నున్నఁ బక్షాంతరమున డు జ్జగుట ప్రయోజనము. ఉదన్తానాం డుజో నో శ్చ లోపః అని డుజ్జునకు లోపము చెప్పుట గమనింపఁదగు.

సా.త్రి.శ. కవిప్రయోగమును జూపె. (రాహుశబలించుమూడిక్క-యన్నది బాహుకు(రథంబు)గడపునేర్పు- వంటి దనవచ్చు. (ప్రౌఢ. కార.15).

సా.త్రి.శ. విష్ణు, గురు అనుతీరుగ నుదాహరించె. అనగాఁ నుదంతపుంలింగశబ్దముల కెల్ల వులోప మగు నని వీరు తలఁచి రనవలె. కాని యిట్టిరూపములు కవిప్రయోగములందుఁ గానరావు. 'రాహు' శబ్ద మొక్కటె నీరీతిని ప్ర.ఏ. లోపము గానవవు.

ప్ర.ఏ.ఇతరవిభక్తులు పర మగునపు డట్టివువర్ణము లేనిరూపములును ప్రకృతు లవు. విష్ణులు- విష్ణుచేత మొ॥.

25. *ఙుజ స్తథా.

ఉదన్తానామ్=ఉదంతపుంలింగశబ్దములయొక్క-, ఙుజః=ఙుజ్జ నకు సైతము, తథా=అట్లె- లోపః, చ=లోపము నగును.

లోప శ్చ యనుపూర్వసూత్ర మిం దన్వయించును[1]. ఉదంత పుంలింగ (పురుషవాచక) ము లగుశబ్దములమీఁదిఙుజ్ప్రత్యయమునకును బూర్వము -వువర్ణమునకువలె) లోపము సైత మగును

ఈఙుజ్లోపవిధానముచే 'ఙు జ్నసః పుంసి' యనుసూ.చే నుదంతములపైఁ గూడ ఙు జగు ననఁగా నది (యదంతములకు మాత్రమె కాక) పుంలింగశబ్దముల కెల్ల సామాన్యముగ ఙుజ్జును విధించున దని తెలియవచ్చును.

('ఉదన్తానాం వు స్సుస స్స్య ద్వా' యనుసూ.చే వువర్ణము రానిపక్షమున ఙు జ్నసః పుంసి యనుసూ.చే ఙుజ్జు వచ్చి) విష్ణు +

---

* ఙుజ శ్చ-(ఉత స్తస్య ఙుజ్ప్రత్యయస్య వా లోప స్స్యాత్) సా.త్రి.శ.62.

1. (వా) లోప శ్చ ఙుజ స్తథా యని (24,25) యిది యెల్ల నొక్క-సూత్రముగా నన్వయింపవచ్చు. కాని సా.త్రి.శ. ననుసరించి యిట్లు విభాగింపఁబడె.

సుస్- విష్ణు+టుజ్ అని యుండఁగా ఈసూ.చే టుజ్జు లోపింపఁగా విష్ణు అని యగు. లోపము రానిపక్షమున విష్ణుఁడు.

'లోప శ్చ' యనుపూర్వసూ.చే వుపర్ణమును లోపింపఁజేయుట చేత నిట్టిరూపము లేర్పడియున్నవి. మఱల టుజ్జునకును లోపము చెప్పుటలో నుద్దేశ మేమొ. దీనికి సా.త్రి.శ. (జైమినిభారతే ఆది పర్వణి ద్రౌపదీహరణానన్తర మర్జునం ప్రతి ధౌమ్యాచార్యస్తుతి వాక్యమ్) రాపడఁతిన్ దెచ్చితి పాండునందన మహాబాహూ పృథా పుత్ర - యనుప్రయోగమును జూపె. కాని యిది సంబోధనాంతము. 'టుజో లు గామన్త్రిణే'- యను(సా.త్రి.శ.అ.63) సూ.చే సంబోధన మున టుజ్లోపము వేఱుగాఁ జెప్పఁబడె. అట నృసింహకవి యీ'మహా బాహూ' యన్నదియు నుదాహరించె. మఱి సంబోధనేతరార్థము లందలియీటుజ్లోపవిధికి మహాబాహూ యనుసంబోధనార్థకటుజ్లోపస్థల ముదాహరణ మగు టెట్లు? పోనీ యిట మాత్ర మిది యసంబుద్ధిటుజ్లో పమునె యుద్దేశించె ననుటకును నాధారము లేదు.

లోప శ్చ యనుపూర్వసూ.చేతను, టుజ స్తథా యనునీసూ. చేతను లోపించునవి వేర్వేఱువర్ణము లైనను సిద్ధించున దొకే రూపము.[1]

---

1. ఉదన్తానాం వు స్సుస స్స్యాత్ అనుసూ. వువర్ణకమును నిత్యముగాఁ జెప్పి 'వా లోప శ్చ' యని వా శబ్దము తరువాతిసూత్రమునఁ జేరి (పా.త్రి.శ. కమగుణము) వువర్ణమునకు వికల్పముగ లోపమును జెప్పు. అట్లు వువర్ణము లోపించినపక్షమున డు జ్జగును. ఈసూ.చే ఆడుజ్జునకు వికల్పముగా లోప మగు నమరీతిని త్రిక్రియ జరి పిన గురువు- గురుఁడు- గురు- అనురీతిగా గురు అనురూపము టుజ్లోపముచే నొకే సారి సాధింపఁబడు. కాని 'వు స్సునః' అని సుస్సునకు వచ్చిన 'వు'లోపింపఁగా సుస్సు లేదు. 'డు జ్సునః' అని సుస్సునకు రావలసినటుజ్జు దేనికి వచ్చును? సా.త్రి. శ.లో పులోపనిదర్శనముననె గురు విష్ణు అనురీతిని ప్ర.ఏ.గా నుదాహరించుట గమనింపనగు. అయ్యు నృసింహకవి మహత్, శ్వో ర్థు జనిత- ఇత్యనేన సూత్రేణ

ఇట్లో శరూపమును రెండువిధములుగా సాధించుటలో నభిప్రాయము చింత్యము. ఇంతకును గురు, విష్ణు అనురీతివి నాఁడు లోకవ్యవహారమునఁ గల వేమొ కాని కావ్యవ్యవహారమునఁ గానరావు.

26. *త్రిషు హ్రస్వ స్తు దీర్ఘాణామ్.

త్రిషు=(లింగములు)మూఁడిటియందును, దీర్ఘాణామ్, తు = దీర్ఘములకు, హ్రస్వః=హ్రస్వ మగును.

త్రిషు=త్రిషు లింగేషు [1]- పుంస్త్రీనపుంసకలింగములు మూఁడింట వని యర్థము. పుంలింగశబ్దములలో అదంతములు, ఇదంతములు ఉదంతములప్రక్రియ నింతకు మునుపు నిరూపించె.(అవి యెల్ల హ్రస్వములు) అమూఁడనఁగా అ-ఇ-ఉ-లు దీర్ఘము లైనచో వానికి హ్రస్వ మగును. అనఁగా మూఁడులింగములఁ బ్రాతిపదికములకుఁ జివర నున్నదీర్ఘము లగు ఆ-ఈ-ఊ- యనుమూఁడింటిస్థానమునను అ-ఇ-ఉ- అనుహ్రస్వము లాదేశము లగు నని తాత్పర్యము.

ఇట్లు దీర్ఘమునకు హ్రస్వము గలుగఁగ నివి హ్రస్వాంతములగును. ఇంతకుముందు హ్రస్వాంతములకుఁ జెప్పినయాయాకార్యములు వీని కగును.

మహత్పద శ్శోద స్తస్య వికల్పేన తు ప్రత్యయే ప్రాప్తే- గురుఁడు- -అనురీతివి వివరించుటమగుర్చి పరిశీలింపవలె.

ఏ మైన పా.త్రి.శ. వమసరించియు గురు అనురీతిరూపములు పులోపముచే, దుక్లోపముచే, రెండుమార్లు పాధింపఁబడె వవియె చెప్పవలె.

* హ్రస్వో దే ప్రిషు. (మహదమహతా మాదీదూద స్తేషు
దీర్ఘాణాం హ్రస్వ స్స్యాత్) పా.త్రి.శ.అ.49.
అదీదూ దదిదుత్, అం.కౌ.అ.58. దీర్ఘాణాం హ్రస్వ స్స్యాత్. చిం.3.49.
దే స్త్రీ ఉదేశ్యేతవర్తే. వై.చం.వి.49.

1. చూ.విత్యాఅస్త్రి త్రిషు ధ్రువమ్- (4-2)

పుంలింగము లగుటానికి ప్ర.ఏ.లో డు ఙ్నస, పుంసి యని డుజ్ఞు వచ్చును.

విశ్వపా- యనుచో ఆదీర్ఘమున కీసూ.చే హ్రస్వము గలిగి విశ్వప. ఇది యదంతము కావున డుజ్లో రు ట్చ ము న్నగులక్షణ ముల ననుసరించి ఉత్వము, మొద లగున వగు. విశ్వపుఁడు. విశ్వ పుని, విశ్వపునిచేత, విశ్వపునకు, విశ్వపునందు- మొ॥. ఇట్లె రమా- రమ. మొ॥.

గ్రామణీ- యనుచో ఈకారమున కీసూ.చే హ్రస్వ మై గ్రామణి. దీని కిదంతములకువలెఁ గార్యము లగును. గ్రామణి, గ్రామ ణులు, గ్రామణికి, గ్రామణిని మొ॥ ఇట్లె గౌరీ-గౌరి- గౌరులు-మొ॥.

'ఖలపూ' యనుచో ఊకారమున కీసూ.చే హ్రస్వము రాఁగా ఖలపు. దీని కుదంతములకువలెఁ గార్యము. ఖలపువు ఖలపు ఖల పుఁడు మొ॥ ఇట్లే వధూ-వధువు మొ॥ ఇతతవిభక్తులలో వధువులు ఖలపులు, మొ॥

'27. *ఋదన్త స్యోక్తతో ఽఖిలమ్. [1]

---

* ధాత్రాదే ర గుః? సా.త్రి.శ.అ.60 (అక్- ధాత, ధాతలు సా.త్రి.శ.అ.52)
దా బవిధాత్రాదే రః -అం.కౌ.అ.65, చిం,అ.48,
దా దృతః, విధాతృగే తు. వై.చం.వి.72,73.

1. ఈసూత్రము వ్రాఁతప్రతుల నస్పష్టముగ నున్నది. 'ఋదన్తస్య త దఖిల' మ్మని అం.వ్యా.వి. తతోఽఖిల మ్మని అం.సా.వ. అఖిల మగునాకార్య మేదో యస్ప ష్టము. 'తదన్తస్య తతో ఽఖిల' మ్మన్నవ్రాఁతప్రతులకు సన్నిహితము గావచ్చు. తతః=త్రిషు హ్రస్వ స్తు అని హ్రస్వ మైనపిదప, తదన్తస్య=హ్రస్వాంతములకు, అఖిలమ్=పూర్వోక్త మగుతత్తత్కార్యము లెల్ల నగు నని యర్థము చేయనవు. కాని దానిచొప్పున ఋదంతప్రక్రియ యిం దనుక్త మగు. 'పక్షే ఋదన్త వ' త్తనువక్ష్య మాణలక్షణము ఋదంతప్రక్రియ యిం దుక్త మని తెలుపు. అది 'ఋదన్తస్య' యను

తతః=అనంతరము, ఋద న్తస్య = ఋకారము చివరఁగలిగిన పుంలింగశబ్దములకు, అక్=అక్ అనునది, అఖిలన్= సార్వత్రికముగ ననఁగా నిత్యముగ నగును.

అకారాద్యంతములనిరూపణ మైనపిదపఁ గ్రమముగ నిట ఋకారాంతము లగు(సంస్కృత) పుంలింగశబ్దములప్రక్రియ చెప్పఁబడుచున్నది.

ఋకారాంతము లగుశబ్దములకు అక్ప్రత్యయ మగును. స్త్రియా మ శ్చైకవచనే, యనుకణ్వలక్షణమునుబట్టియు, అక్ స్యాత్ స్త్రీణామ్, కేచి దగస్తాః అను (బోధ్యం మజగన్మవర్ణకైః 3-12శ్లో॰) నథర్వణునిలక్షణములనుబట్టియు అక్ప్రత్యయాంతములు, రమ-అక్క యనురీతి స్త్రీలింగశబ్దములవలె నుండును. కాఁగా అగ్న్యాధానముచే ఋకారాంతశబ్దము లిట్లే భ్రాతృ- భ్రాత- యనురీతి నదంతములుగా నిలుచును. 'అక్'- అనుదానియం ది త్తగుకకారము లోపింపఁగా 'అ' అనునదే నిలుచును. ఇది సుస్థ్సానమునఁ గాఁగా, భ్రాతృ + సుస్- భ్రాతృ+అ- భ్రాత- యగు. ప్రాతిపదికముతుదిఋకారము లోపించు నని అక్ అనుస్త్రీలింగకార్యముచే గ్రహింపవలె. స్త్రీత్వా దక్, స్త్రీత్వాత్- తాత (సా.త్రి.శ.76,77 మొ॥) అగంత మగునిట్టి రూప మితరవిభక్తులలోఁ బ్రకృతిగా నిలుచును. భ్రాతలు- జామాతకు మొ॥ (సా.త్రి.శ.అ.51).

అక్ప్రత్యయపరకత్వమునఁ బ్రాతిపదికముతుదివర్ణము (టి?)

నీయది కావలె. కాఁగా నీలక్షణము ఋకారాంతపుంలింగశబ్దములప్రక్రియను జెప్పునది. ఇంతకుమునుపు అఆఇఈఉఊకారాంతములప్రక్రియ జెప్పెఁ గావ నిట ఋదంత ప్రక్రియ చెప్పుట నక్రమమును. "ఋద న్తస్య" యనువ్రాఁతప్రతి సరియ. కాఁగాఁ బిదప సా.త్రి.శ. వనుసరించిన అక్ విధింపఁబడియుండవలె నని పాఠ మిట్లూహింపఁబడె.

లోపింపవలె. దానికి సూత్రమున నవకాశము గల్పింపందగు ననిపించెడి. సూత్రకర్తతాత్పర్య మేమొ.

పుంలింగము లగు(సంస్కృతసమ)శబ్దముల ప్రక్రియానిరూపణ మింతట ముగించె.

—: అజన్తస్త్రీలిఙ్గాః :—

ఇఁక నచ్చు చివరఁ గలిగిన స్త్రీలింగము లగు(సంస్కృతసమ) శబ్దములసుబంతరూపములు నిరూపింపఁబడుచున్నవి.

కణ్వః-

"స్త్రియా [1]మ త్త్రైకవచనే ఇదన్తాదీనాం తు[2] పుంవత్" ఇతి.-25

కణ్వః=స్త్రీలింగశబ్దములవిషయమునఁ గణ్వుఁ డిట్లు పేర్కొను చున్నాఁడు.

28 *స్త్రియా మ త్త్రైకవచనే.

స్త్రియామ్=స్త్రీ(త్వ)లింగమున, ఏకవచనే = ప్రథమావిభక్తి యేకవచనమునందు, అక్=అక్ అను ప్రత్యయ మగును.

1· అ త్త్రైక- వ్రా. 2. వ్రాఁతప్రతులలో 'తు'శబ్దము లేదు. (పంచమము గురు పైనను) ఛందోబద్ధము గావచ్చు నను తలఁపునఁ గూర్పఁబడినది.

* స్త్రీత్వమునం దగ్విధానసూత్రము సా.త్రి.శ.లోఁ గనుగొనవలె. కాని యట స్త్రీ బహుత్వే సురాదే రసౌ యనుచో "స్త్రీత్వే దక్" అని వివరింపఁబడె. ములగన్త్రా కార.27 మొ॥చోట్ల నిట్టి భావము గోచరించు.

"స్త్రియా" మ్మనునది యొక(అధికార)సూత్రముగ అ త్త్రై(త్త్రై)కవచనే యనున దింకొకసూత్రముగ అం.వ్యా.వి. విభాగించె. అథర్వణుఁడు "దు బ్బునః పుంసి" యన్నట్లుగా నిట "స్త్రియా మ త్త్రైకవచనే" యన్నది మొత్త మొకేసూత్ర ముగాఁ జెప్పఁదగు ననిపించెడి. తద్భవప్రక్రియలో నథర్వణుఁడు "అక్స్యాత్ స్త్రీణామ్" అని చెప్పుట గమనింపఁదగు.

స్త్రీలింగప్రక్రియ యిటనే ప్రారంభింపఁబడుట (అంతకుముందటి పుంలింగశబ్దముల నిరూపణాక్రమమునుబట్టి) యుఁ బిదప 'ఇదన్తా దీనాం తు' అనుట ననుసరించియు నీలక్షణ మాకారాంతస్త్రీలింగము లకుఁ జెందినది. అట్లే "ఏకవచనే" యనఁగాఁ ప్రథమ మగుప్రథమా విభక్తి యేకవచన మగు. (ఏకవచనే యని సప్తమితో నిర్దేశించినను) ఏకవచనముగా, నసఁగా నేకవచన మగు సుస్ స్థానమున నగు నని గ్రహింపవలె.

అకారాంతము లగుసంస్కృతస్త్రీలింగశబ్దములకు ప్ర.ఏ.గా నసఁగా ప్ర.ఏ. అగుసుస్ స్థానమున 'అక్' ప్రత్యయ మగును. 'అక్' లో కకార మిత్తు గాన లోపింప అ అనునదె నిలుచు.

రమా- ఇది ఆకారాంతస్త్రీలింగ(సంస్కృత)శబ్దము. దీని తుదిదీర్ఘమునకుఁ ద్రిషు హ్రస్వ స్తు దీర్ఘానా మ్మని హ్రస్వము వచ్చి రమ. దీనిపై ప్ర.ఏ. వివక్షలో సుస్లునుల- యని సుస్. రమ + సుస్. ఈసూ.చే సుస్స్థానమున అక్. రమ+అ=రమ.

ఇతరవిభక్తులలో నిట్టియగంత మగురూపము ప్రకృతిగా నిలుచు నని గ్రహింపవలెను. (సా.త్రి.శ.అ.51,52) ఇటఁ ప్రకృతిశ్చ యని మువర్ణకాంతము ప్రకృతిగా నిలుచుట చెప్పఁబడె.(ఇట్లె చేతా దీనాం ప్రకృతి స్స్యాత్) దానివలెనె వుప్రత్యయాంతములు నట్లె యగంతములును బ్ర.ప.ఇతరవిభక్తులకుఁ ప్రకృతులుగా నిలుచు నని గ్రహింపవలెను. (చూ.16.సూ.) రమలు, భామచేత, (విద్యకొఱకు) మొ||.

29. ఇదన్తాదీనాం తు పుంవత్.

స్త్రియామ్=స్త్రీలింగమున, ఇదన్తాదీనామ్తు=ఇకారాంతములు మొద లగువానికి మాత్రము, పుంవత్ = పుంలింగశబ్దములకువలె నాయాకార్యము లగును.

అకారాంతములు పూర్వోక్తములు. 'ఇదన్తాదీనా' మ్మను చోటి యాదిశబ్దముచే, ఇ(ఈ)ఉ,(ఊ) గ్రహింపఁబడును. ఇ,(ఈ),ఉ,(ఊ)- వర్ణములు చివరఁ గలిగిన స్త్రీలింగశబ్దములకు నింతకుముం దికారాద్యంతము లగు పుంలింగశబ్దములకుఁ జెప్పినయాయి కార్యము లగును.

ఇకారాంత స్త్రీలింగశబ్దముల కికారాంతపుంలింగములకువలెఁ గార్యము లగును. అనఁగా ఇదన్తానాం డుజో నో శ్చ లోపః, మొ॥న వగును.

'మతి'- సుస్లునుల- మతి+సుస్- డు ఙ్సునః పుంసి- మతి+డుజ్. ఇదన్తానాం డుజో నో శ్చ లోపః-మతి. ప్ర.బ.లో మతి+లు-లావుక్చ మతులు. ద్వి.బ.లో కో ర్నో రిత్వ మితః- మతిని- మతి షష్ఠ్యేక వచనమున- కో శ్చ కిః- మతి+కు- మతికి.

గౌరీ- త్రిషు హ్రస్వ శ్చ దీర్ఘాణామ్- గౌరి, పిదపఁ బైవిధముగ గౌరి, గౌరులు, గౌరిని, గౌరికి మొ॥.

ఇట్లే ఉకారాంతము లగు స్త్రీలింగములకు నుకారాంతము లగు పుంలింగశబ్దములకువలెఁ గార్యము లగును.

ధేను- ప్ర.ఏ.లో- ధేను+సుస్. ఉదన్తానాం వు స్సుస స్యా ద్వా ధేనువు, పురుషేతరవాచకముల కీసూ.చే వువర్ణమె యగు నని తెలియవలె. లోప శ్చ- ధేను. శంభుఁడు అనురీతిని ధేనుఁ డనురీతి రూపము లుండవు. శంభువులు, శంభు లనుతీరుగా, ధేనువులు ధేనులు మొ॥.

వధూ- 'త్రిషు హ్రస్వ శ్చ దీర్ఘాణా' మ్మని హ్రస్వము వధు. పిదపఁ బైవిధముగఁ గార్యము లగు. వధువు- వధువులు మొ॥ ఇట (వధు)వధులు అనురీతిరూపములు తరువాతివ్యాకర్త లంగీకరింపలేదు.

ఋదంతములు స్త్రీప్రత్యయముచే ఇకారాంతముల యగు. ధాత్రీ- ధాత్రి మొ॥.

ఇతి. —(25)

ఇట్లని కణ్వుఁడు పేర్కొనె.

స్త్రీలింగశబ్దములప్రక్రియనుగూర్చి కణ్వుఁడు పేర్కొన్నలక్షణము లింతటితో (రెండుసూ.లు) ముగిసె. అథర్వణుఁడును విశేషముగాఁ జెప్పుట లేదు. కాఁగా సంస్కృతస్త్రీలింగశబ్దములతత్సమనిరూపణ మీరెండుసూ.లతో ముగిసినది.

—: [1] అజన్తక్లీబాః :—

ఇఁక నచ్చు చివరఁ గలిగిననపుంసకలింగ (సంస్కృత) శబ్దముల ప్రక్రియ చెప్పఁబడుచున్నది.

నపుంసకే సునో ము స్స్యాత్ ప్రకృతి శ్చ[2] ముతో ద్రుతః
క్వంద్వో [3]రేవం విధి ర్నిత్య మైదన్తానా మిద న్తవత్ —26

30. *నపుంసకే సునో ము స్స్యాత్.

నపుంసకే- నపుంసకలింగమునందు, సునః = సుస్థానమున, ముః = మువర్ణము, స్యాత్ = అగును.

పూర్వలక్షణక్రమము ననుసరించి నపుంసకలింగములప్రక్రియను జెప్పనారంభించునీమొదటిసూత్ర మదంతశబ్దములనుగూర్చి చెప్పు.

---

1. అథ క్లీబాః -ముద్రాసుప్రతి. అజన్త యనుట పూర్వానుగుణము.
* ము లత స్సోః క్లీబే- సా.త్రి.శ.శబ్ద.74.
అమహత స్సో రుకిః. ఆం.కౌ.అ.34.
స్యా దమహతాం విభక్తౌ సో శ్చ ము. చిం.3.34.
ముమ్ముంబూ నపస్యమహత శ్చ. వై.చం.వి.23.
2. శ్చాతో. ప్రా. 3. రేవ విధిః. ప్రా.

అదంతము లగునపుంసకలింగసంస్కృతశబ్దములవిూఁది ప్ర.ప. 'సుస్' స్థానమున 'ము' అను ప్రత్యయ మగును.

'వన' అనుశబ్దముపై ప్ర.ప.వివక్షలో 'సుస్లునుల-అనుసూ.చే సుస్ రాఁగా, వన+సుస్. 'సుస్'స్థానమున నీసూ.చే మువర్ణ మయి 'వనము' అని యగు.

అదంతేతరముల(వారి-మధు మొ॥) కీకార్యము లేదు.

31. *ప్రకృతి శ్చ.

ప్రకృతిః, చ=పూర్వోక్త మయినది ప్రకృతియు నగును.

నపుంసకే సుసో ము స్స్యాత్తని పూర్వము చెప్పినమువర్ణక ముతో నేర్పడినట్టిరూప మనఁగా మువర్ణకాంత (చేతాదీనాం ప్రకృతి స్స్యాత్తనులక్షణమునవలె) మితరవిభక్తులకుఁ బ్రకృతిగా నిలుచును.

అనఁగాఁ బ్రాతిపదికకుఁ జివర మువర్ణకము చేరు నని చెప్ప వచ్చును.

'వన' యనుశబ్దముపై ప్ర.బ. వివక్షింపఁగా నీసూ.చే మువర్ణ కాంత మయి యనఁగాఁ బ్రాతిపదికమునకుఁ జివర మువర్ణము చేరి వనము. (60.సూ.)సుస్లునుల యనుసూ.చే లువర్ణకమై వనములు. అట్లె వనమును వనముల మొ॥.

3 **32. ముతో ద్రుతః క్వందోః.**

---

* ముల్వానగాపగిషు--- ములాదిప్రత్యయా

నిత్యప్రకృతిసంజ్ఞా స్స్యుః.పా.త్రి.శ.అ.56.

ముప్రత్యయః ప్రకృతివత్. త్రి.శ.3 63.

1. ఇట్లె వు, (26) అక్(29) ప్రత్యయాంతములును బ్రకృతు లగుటఁ జెప్పఁదగు. అట్లు గ్రహింపవలె.

క్వందోః=కు-అందు అనునవి పర మగుచుండఁగాఁ బూర్వమందు, ముతః=మువర్ణముకంటెఁ బరముగ, ద్రుతః=ద్రుత మగును.

'నో ద్రుతాభిధః' (1-35). ద్రుత మనఁగా నకారము. క్వందోః అనుచోటిక్వందు (కు శ్చ అందు శ్చ) శబ్దముపైని సప్తమిచే కు- అందు అనునవి పర మగుచుండఁ బూర్వమునం దని యర్థ మగు. కు- అందు- అనునవి షష్ఠీసప్తమీవిభక్తు లేకవచనములుగా గ్రహింపవలె.

కు- అందు- అను నేకవచనములు పర మగుచుండఁ బూర్వమునం దున్న ప్రకృతి యగుమువర్ణముకంటెఁ బరముగ నకారము వచ్చును.

వనశబ్దముపై షష్ఠ్యేకవచనమున 'సుప్లునుల- అనుసూ.చే కుప్రత్యయ మై వన+కు 'ప్రకృతి శ్చ' యనుసూ.చే మువర్ణము చేరి వనము+కు అనుచో నీసూ.చే ద్రుతము చేరును. ఇట 'వనమునకు' నని కావలె ననఁగా ద్రుతము 'న' యనువర్ణముగా నకార మత్సహిత మగుట విశేషము, వనమునకు.

అట్టియెడ నందుపరకతలోను 'న'వర్ణ మె యై వనమున+అందు- అనుచో సంధి యై వనమునందు. (సంధి రాకున్న వనమునయందు? అని యగు నని చెప్పవలె. పొల్లనకార మైన వనమున్+అందు- వనమునం దని యగు. నీప్రక్రియలో లాఘవ మున్నది.) (చూ.24సూ.)

మువర్ణముపై నిట్టిద్రుతస్థితి వువర్ణముపైఁ గూడఁ గలదు. శంభువునకు, ధేనువునందు.

౩౩. +ఏవం విధి ర్నిత్యమ్.

---

1. వనమునకు, ధేనువునందు అనుచో 'ని'వర్ణమునుండి సాధించినన్నృసింహకవి సా.త్రి.శ.వివరణము సరి కా దని తద్గ్రంథమున గమనింతుము.సా.త్రి.శ.అ.36.

+. ఏవ విధిః అనియె ప్రా.అఁ గాననవు- దాని ననుసరించిన, ముతో ద్రుతః. అనున దొకసూత్ర మై మువర్ణముపై ద్రుతమును జెప్పఁగా, క్వందోః రేవ విధి ర్నిత్య మ్మను దొకసూత్ర మై యాపూర్వసూత్రోక్తద్రుతము కు, అందు పర మగునపుడు మాత్రమే నిత్య మని నియమించు. క్వందుభిన్నపరకతలో "న"కారప్రసక్తి యేది?

ఏవమ్ = ఈ ప్రకారముగా, విధిః = (నపుంసకలింగ) కార్యము, నిత్యమ్ = నిత్యము.

ఈ ప్రకార మనఁగాఁ బూర్వోక్త ప్రకారముగా నాయావిధులు నిత్యముగా నగును. ఇట్లనుటచే (శంభువు- శంభు, ధేనువు- ధేను- అనురీతిగా?) (వనము)వన, వనములు, వనములకు, వనమం దనురీతి నాయాయికార్యములు గలుగకుంట కవకాశము లేదు.

ఈయర్థముచెప్పిన నిది విశేషప్రయోజన మేమియు సాధించు నదిగాఁ దోఁపదు. నపుంసకలింగములలో నదంతములనుగూర్చి మాత్రమె చెప్పె. స్త్రీలింగములవిషయమున 'ఇదన్తాదీనాం తు పుంవ' త్తన్నట్లుగా నికారాద్యంతనపుంసకలింగములవిషయమునఁ జెప్ప లేదు. ఈవాక్యముచే నాయభిప్రాయము సిద్ధించునా? శుచి, శుచులు, శుచికి, అల్లె మధువు, మధువులు- మధులు- మొ॥. (౩౬సూ.)

నపుంసకలింగములవిధి యనఁగా నాయయికార్యము లీప్రకార ముగా,మిగిలినవి పూర్వము పుంలింగములకుఁ జెప్పినప్రకార మగును. (ధేనుఁడు ఇత్యాదులవలెనె, మధుఁడు (తేనె) అనురీతిని రూపము లుండ వని లక్ష్యముల నాశ్రయించి గ్రహింపవలసినదే.)

34. ఇదన్తానా మిదన్తవత్.[1]

క్వందుపరకతలో నిత్య మన్నఁ దద్భిన్నస్థలముల ననిత్య మనవలె నవి యేవి? క్వందుపరకతలోనె విధించినఁ జాలుఁ గదా. ముందు సామాన్యముగఁ జెప్ప నేల? అందుకై పైరీతిని గ్రహింపఁబడె. ('ముతో ద్రుత' యని యంతకుముం తెవ రైన సామాన్యముగఁ జెప్పిన నథర్వుఁ డి ట్లను టొప్పు.)

1. అపి చాథర్వణవ్యాకరణే ఇదన్తానా మిదన్తవ దితి రావణీయసూత్రే ఒథర్వణా చార్యే ణోక్తత్వాత్- (సా.త్రి.శ.అ.69. సూత్రవివరణము) ఇది రావణకృతముగా నథర్వణుఁడు చెప్పలేదు. పైనృసింహకవివచనములనుబట్టి యథర్వణునిలక్షణములు కొన్ని పూర్వవ్యాకరణములనుండి స్వీకరింపఁబడిన వగు.

3.26.34

ఐదన్తానామ్ = ఐకారము చివరఁ గలిగినశబ్దములకు, ఇదన్త వత్ = ఇకారాంతములకువలె నాయాయికార్యము లగును.

ఐకారాంతము లగుసంస్కృతశబ్దముల కికారాంతములకువలెనె యాయాకార్యము లగు. (ఐత్ + అన్త) అనుచో తకార ముచ్చారణ సౌకర్యమునకుఁ గూర్పఁబడినది. ప్రకరణమునుబట్టి (సంస్కృత) నపుంసకలింగశబ్దముల కీవిధాన మని చెప్పవలె. కాని సంస్కృతము నుండి తెలుఁగులోనికిఁ బ్రవేశించునట్టిఐకారాంతశబ్దము రై యనున దొక్కటియె గానవచ్చెడిని. రైశబ్దము పుంలింగము.

ఇదంతములకువలె నగు నన్న నపుంసకముల కిదంతములకు మాత్రమె మువర్ణకాదికార్యములు చెప్పె. ఇదంతములకుఁ (నట్లె యుదంతములకును) బుంలింగశబ్దములకు మాత్రమె ప్రక్రియ చెప్పె నదియ యగు నన్నమాట. అనఁగా నిటఁ బ్రక్రియ యుపదేశింపఁ బడనిఇకారాద్యంతము లగునపుంసకలింగశబ్దముల కట్టిపుంలింగశబ్దము లకుఁ జెప్పినకార్యము లగుట యథర్వణమతముగా దీనిచే నూహింప నగును.

'రై'శబ్దముపై ప్ర.ఏ.న సుస్లునుల- రై+సుస్. డు బ్బసః పుంసి, రై+డుజ్. ప్రస్తుతసూ.చే నిదంతములకువలె'ఇదన్తానాం డుజో నో శ్చ లోపః' అని డుజ్లోపము. రై. ఇట్లె యితరవిభక్తులలో రైని, రైకి మొ॥ లావుక్స్ యని బహువచనము పర మగునపు డిత్తున కగునుత్వ మై కారమునకుఁ గలుగదు. రైలు. రైలయందు మొ॥.

—: ఇత్యజన్త ప్రక్రియా :—

ఇది సంస్కృతము లగునజంతశబ్దములప్రక్రియ. ఓకారాంతాదుల ప్రసక్తి యిట లేదు.

మఱి కొన్ని యంశములు తరువాతఁ గానవచ్చు.

—: అథ హలన్తాః :—

అజంతము లగు సంస్కృతసమశబ్దముల ప్రక్రియ పేర్కొన్న పిదప నిఁక హల్లు చివరఁ గలిగినసంస్కృత(పుంలింగ)శబ్దములతత్సమ రూపములనుగూర్చి చెప్పఁబడుచున్నది.

పుంస్యేవ [1]

పుంసి-ఏవ=హలంతములలోఁ బుంలింగశబ్దముల ప్రక్రియయు చెప్పఁబడుచున్నది.

'ద్విత్వం స్యా దేకవచనే హలన్తానాం తతో ఉప్యృతా [2]
అన్నన్తానా మదన్తానా మివ పక్షే ఋుద న్తవత్ —28

35. ***ద్విత్వం స్యా దేకవచనే హలన్తానామ్.**

హలన్తానామ్ = హ ల్లంతమందుఁ గలసంస్కృతశబ్దములకు, ఏకవచనే= ప్రథమైకవచనమున, ద్విత్వమ్ = ద్విత్వము, స్యాత్ = అగును.

క్రమము ననుసరించి యిట నేకవచన మనఁగా ప్ర.ఏ. ఏకవచనే యని (సప్తమ్యంతముగాఁ జెప్పినను) ప్ర.ఏ.(రూపమున)కని చెప్పవలె, స్త్రియా మ న్త్యైకవచనే- మొ॥ (కాని యిట మాత్ర మేకవచనము (సుస్) పర మగుచుండఁగాఁ బ్రాతిపదికముతుదిహల్లునకు ద్విత్వ మై తరువాతిసూత్రముచే నగుఉత్వమే (సుస్)స్థానమున నగు నని చెప్పవచ్చు.)

ద్వ్యత్వే సుపి- (సుపి పరే హలః - -) పా.త్రి.శ.హ.2.
ద్విత్వోత్వే సర్వహలామ్. ఆం.కౌ.హ.3.
ద్విత్వోత్వే సర్వహలాం ప్రహస్యాత్.చిం.హ.3.

1. ఆం.సా.ప. 2. త దై వతా. యనుప్రా.పాఠ మస్పష్టము.

ఇది- (అజంతప్ర.క్రియాక్రమము ననుసరించియు) పుంలింగములకె. ద్విత్వ మనఁగా ద్విరుక్తి. హలంతశబ్దములతుదిహల్లు ద్విరుక్త మగు నన నట్టిదె యింకొకహల్లు వచ్చును. ఈవచ్చురెండవహల్లు ప్ర.ఏ.న నగును.

జగత్- ఇది తకారాంత మగు(పుంలింగ)శబ్దము. దీనిపై ప్ర.ఏ.లో సుప్లునుల- అనుసూ.చే సుస్ చేరి జగత్+సుస్. ప్రస్తుత సూ.చే ప్రాతిపదికముతుదిహల్లునకు ద్విత్వము. సుస్సున కయి జగత్ త్ అని యవు. తరువాతిసూత్రముచే నుత్వ మై- జగత్తు.

జగదాదే స్సువ న్నిత్య మిత్యాదిగా సా.త్రి.శ.ప్రభృతులలో హలంతములకు ప్ర.ఏ.అంతతుల్యరూపము తెలుఁగున ప్రాతిపదిక మగు నని చెప్పబడె. ఇం దట్టిలక్షణము లేదు. కావున వాక్కు మొద లగువానిని గూర్చి యిందుఁ జెప్పఁబడలేదు. అనఁగాఁ ప్రాతిపది కము, ప్ర.ఏ. అంతరూపము సమ మైయుండుననె యీలక్షణముచే సాధింపఁబడు. వాచ్(వాక్కు), భిషజ్(భిషక్కు) దివిషద్(దివిషత్తు) ద్విష్(ద్విట్టు) మొ॥ ఈవ్యాకరణమునఁ బ్రస్తావింపబడలే దనవలె.

అనఁగా నజంతములవలె హలంతములును సంస్కృతమున నేది ప్రాతిపదిక మో యదియె తెలుఁగునను ప్రాతిపదికముగా నిల్చుటయె యీలక్షణగ్రంథమున నభర్వాణుని తాత్పర్య మని నిశ్చయింపవచ్చును. (విశేషములేవి యే నితరవ్యాకరణములనుండి గ్రహింపవలసినదే.)

36. *తతో ఽప్యుతా.

తతః=దానిపై, ఉతా, అపి=ఉత్వము సైత మగును.

'ద్విత్వం స్యా దేకవచనే హలన్తానా' మ్మనుపూర్వసూ.చేఁ బుంలింగహలంతశబ్దములతుదిహల్లునకు ద్విత్వము వచ్చును. కావున

* చూ. 35.సూ. అతమ్నాటిక.

'తతః' అనఁగా నాద్విత్వముకంటెఁ బరముగ నని యర్థము. పూర్వ సూ.చే నైనద్విత్వముకంటెఁ బరముగా ఉత్వ మనఁగా హ్రస్వ మగు ఉకారము గూడ నగును.

జగత్ + సుస్. 'ద్విత్వం స్యాత్'- జగతత్ త్ - పిదప నీసూ.చే నుత్వము వచ్చి జగత్తు. ఇట్లె మరుత్తు, మొ॥.

ప్ర.ఏ.కుఁ జెప్పిన యీకార్యములు (ద్విత్వము, నుత్వమును) మిగిలినవిభక్తులు పరముగా నుండఁగాఁ బూర్వమున (ప్రాతిపదికము చివర) నగును. 'ఉదన్తానా వు స్సునః' అను-చో పువర్ణ మిట్టిదె. ము-మొ॥వానివలె నీద్విత్వోత్వకార్యము ప్రకృతి యై, ప్ర.ఏ.ఇతరవిభక్తి పరకత్వమున నగు. (ప్రథమాంతప్రక్రియఁ జెప్పఁ దదనుగుణముగ నితరవిభక్త్యంతరూపములు తెలియవచ్చు నని యథర్వణునియాశ యము గావచ్చు.)

మరుత్ + లు- మరుత్తులు- మరుత్తును మొ॥మరుత్తుచేత మొ॥ (మరుత్తునకు, జగత్తునం దనురీతివి విశేషము లగు).

37. అన్నన్తానా మదన్తానా మివ.

అన్నన్తానామ్='అన్' అనునది చివరఁ గలిగినశబ్దములకు, అదన్తానామ్, ఇవ=అకారాంతములకువలెఁ గార్యము లగును.

*హలంతము లగుపుంలింగసంస్కృతశబ్దములలో అన్ ('అ'కార పూర్వకనకారాంతము లగునవి) అనునది చివరఁ గలశబ్దములు హ్రస్వ మగుఅకారము చివరఁ గలిగినశబ్దములకువలెఁ బూర్వోక్తము లగుకార్యములను బొందును. ఈవిధానసామర్థ్యము ననుసరించియె

---

* అద్వ దన్నన్తస్య. సా.త్రి.శ.హ.15.

చిం: ఆం.కౌ.ప్రభృతులలోఁ బ్రక్రియ భిన్నము.

యన్నంతము లగుసంస్కృతశబ్దములతుదినకారము లోపించి యవి యదంతము లగు.

'దేవశర్మన్' ప్రాతిపదిక, ఈసూ.చే నకారము లోపించి దేవశర్మ. ప్ర.ఏ.లో సుస్లునుల- దేవశర్మ+సుస్- దు ప్సునః పుంసి, యని సుస్సునకు డుజ్జు. డుజ్లో రుట్చు యని యుత్వము. దేవశర్ముడు. ఇట్లె యితరవిభక్తులలో నదంత(రామ)శబ్దమునకువలె, దేవశర్ములు, దేవశర్ముని మొ॥.

అన్నంతము లగుపుంలింగశబ్దము లదంతము లగుపుంలింగశబ్దములవలెఁ క్లీబాదీనాం తు పూర్వవత్ అనుసూ.చే నన్నంతము లగు నపుంసకలింగశబ్దము లదంతనపుంసకలింగములకువలెఁ గార్యముల నందును. (స్త్రీప్రత్యయముచే నిట్టివి స్త్రీలింగము లుండవు.)

కర్మన్- ఈసూ.చే నలోప మై కర్మ. కర్మ+సుస్- నపుంసకే సుసో ము స్స్యాత్' -కర్మము. ఇట్లె వర్మములు మొ॥.

38. *పక్షే ఋద న్తవత్.

అన్నన్తానామ్='అన్' చివరఁ గలశబ్దములకు, పక్షే = వేఱొకపక్షమునందు, ఋద న్తవత్ = ఋకారాంతశబ్దములవలె నగును.

అన్నన్తానా మ్మనుపద మిటఁ బూర్వ.సూ.(37) నుండి యన్వయించు. ఆసూత్ర మన్నంతముల కదంతములవలెఁ

---

* వా ఒక్క. అన్న న్తస్య వికల్పే నా క్వ స్యాత్.

1. అ క్వక్షే ఋద న్తవత్ అత్ర లగఖాపపక్షే ఆద న్తవ త్వప్రత్యయః (ఁక్ చేసిన సు రాదా? అక్ సు(స్)స్థానమున రాదా? చింత్యము.) అత్మపము- సా.ప్ర.శ.హ 16.

దీనినిబట్టి 'ఋద న్త స్యాక్ అని ఋదంతములకు 'ఉక్' విధింపబడినట్లు చెప్పవచ్చును. (చూ.26.సూ.)

ఇమనాత్మనో ర్దా వా.ఆం.కౌ.హ.12. ఆత్మనఇమనన్తానాం డా వా. చిం.హ.7

త్మవేదవో రా ర్దేః, ఇమనిచో వా. వై.ఛం.హ.17,19.

కార్యములు చెప్పినది. ఇచట 'బుత్ర్' యనుటచే నాకార్యము నిత్యము గా దని తెలియవచ్చు. కాఁగా అన్నంతము లగుశబ్దముల కొకప్పు డదంతములకు వలెఁ గాక ఋదంతములకువలెఁ గార్యము లగును.

ఋదస్తస్మాత్ క్తౌ ఉఖిల మ్మని ఋదన్తములకు అక్ చెప్పఁ బడె. పా.త్రి.శ లో సిటసే వాక్చ యని అక్ విధింపఁబడినది. (అక్ప రమగునపుడు ఋదంతములకువలె నగు నని నృసింహకవి వివరించె.[1]) అట్లె నన్నంతములకు నొకపక్షమున అక్ ప్రత్యయ మగు.

'దేవశర్మన్' అనునన్నంతమున కదంతవత్కార్యము గలుగక యొకపక్షమున ఈసూ.చే ఋదంతవత్కార్యము గలుగుచో ఋదన్త స్యాక్ అని ఋదంతములకువలె అక్ ప్రత్యయ మయి దేవశర్మన్ + (అక్) (శిక్ష్య-ఋ- శిత అని ఋకారము పోయినట్లు)అనుచోఁ బ్రాతి పదికమునకు 'అన్' లోపించి దేవశర్మ- ఇతరవిభక్తులలో దేవశర్మను, దేవశర్మలు మొ॥

ఇప్పుడు [illegible] పూర్వవత్తనుసూ.చే నపుంసకము లగు నన్నంతములకు ఈసూ. ననుసరించి నదంతఋదంతములకువలె రూప ద్వైవిధ్యము గలుగును. ఆత్మము (అదంతపక్షము) ఆత్మ(ఋదంత పక్షము) ఆత్మోపసర్జనములు, నాంతము లగుమనుజసంజ్ఞలకుఁ గొన్నింటికి నిట్టిద్వైవిధ్యము గుర్తింపవచ్చు. అశ్వత్థామ మొ॥ కొన్ని శబ్దములు ఋదంతకార్యములతో మాత్రమె ప్రయోగింపబడు చున్నవి.

రాజ్ఞో ఋ[2] ర్నిత్య మేవ స్యా డ్డుజో లోప శ్చ సమ్మతః
ఇతా మి వేన్నన్తానాం స్యుః [3]జస్వ ద్గుణవదాదికమ్ — 28

---

1. చూ.(1)అవతారిక. 226.పుట.

2. డుః అని ఆం.వ్యా.వి.

3. [illegible] ప్రా. ఇది మిక్కిలి యస్పష్టము. పైయూహాపోహ మెంత నిజమో.

39. *రాజ్ఞో ఋ ర్నిత్య మేవ స్యాత్.

రాజ్ఞః=రాజన్ శబ్దమునకు, ఋః ఏవ=ఋప్రత్యయమె, నిత్యమ్ = నిత్యముగా, స్యాత్ =అగును.

పుంలింగ మగురాజన్ శబ్దమునకు నిత్యముగా ఋప్రత్యయమె యగును.

రాజన్ అనుప్రాతిపదికము అన్నంతము. కావున 'అన్నన్తానా మదన్తా మిప, పక్షే ఋద న్తవ' త్తనుపూర్వసూ.లచే రాజుఁడు (రాజుని) రాజ-(రాజలు) ఇత్యాదిగా నేర్పడవలసివచ్చుచుండఁగా వానిని బాధించి యిట ఋప్రత్యయము చెప్పఁబడుచున్నది. ఏవ శబ్దముచే రాజశబ్ద మదంతవత్కార్యము గాని, ఋదంతవత్కార్యము గాని, పొంద దని చెప్పుట తాత్పర్యముగావలె. ఇంకను 'మహారాజ' ఇత్యాదిగా నిది యదంత మైనను ఋప్రత్యయమె యగు.

'ఋ' అనుప్రత్యయమునం దాద్యవయవ మగుణకార మిత్తు. (చుటూ. సి.కౌ.189) గాన లోపించును. కాఁగా (ణ్ + ఉ) మిగిలిన 'ఉ'అనునదె నిలుచు. ఇది పర మగుచుండ ముందటి 'రాజన్'-అనుశబ్దములో అన్ (టి- అచోఽన్త్యాది టి) అనుభాగము లోపించును.

రాజన్ శబ్దముపై ప్ర.ఏ.లో సుప్లునుల అని సుప్రత్యయ మై రాజన్ +సున్. ఈసూ.చే సున్స్థానమున ఋప్రత్యయ మై రాజన్ + ఉ. ('అన్' లోపించి[1]) రాజు. అని యగును.

---

* రాజ్ఞో ఋ ర్నిత్యమ్. సా.త్రి.శ.అహ.17. రాజ్ఞో డు ర్నిత్యమ్. అం.కౌ.హ.13. డు స్స్యాత్ సదా రాజ్ఞః. చిం.హ.8. రాజ్ఞ ష్టే శ్చేతసే. వై.చం.హ.16.

1. రాజన్‌శబ్దస్య నో లోపే రాజ+సు ఇతి స్థితే-- పరరూపం సన్ధిః రాజు. సా.త్రి.శ. అవి నృసింహకవి. (డుప్రత్యయ మనిన బాగు. అక్ ఇట్టిదె.)

'ఉ' ప్రత్యయాంత(తుల్య) మితరవిభక్తులలోఁ (ముపర్ణకాదుల
వలె) ప్రకృతిగా నిలుచును. రాజులు, రాజును, రాజుచేత మొ॥.

సమాసాంతమున మునిరాజ, మహారాజ యనురీతి (టచ్ ప్రత్య యముచే) నదంత మైనను ఉప్రత్యయమె యయి మునిరాజు, మహా రాజుచేత మొ॥

40. *డుజో లోప శ్చ సమ్మతః.

రాజ్ఞః=రాజన్ శబ్దమునకంటెఁ బరముగ నున్న, డుజః = డుజ్ అను ప్రత్యయమునకు, లోపః చ=లోపము సైతము, సమ్మతః=(కొంద అకు) సమ్మతము.

రాజ్ఞో ఉ ర్నిత్య మేవ- యనుపూర్వసూ.నుండి రాజ్ఞః అను పద మిం దనువర్తించును.

రాజన్ శబ్దమునకుఁ బైనున్న డుజ్ప్రత్యయమునకు లోపమును వచ్చు నని యర్థము.

ఈలక్షణమునకుఁ బ్రసక్తి చింత్యము. చశబ్దముచేఁ బూర్వోక్త మగు ఉప్రత్యయముతోపాటు, డుజ్లోపము గూడ నగు నని యభి ప్రాయము.

ఉప్రత్యయము సుస్స్థానమున నయిన డుజ్లు దేని కగును? లోపవిధాన మేల?

ఇట నృసింహకవి సా.త్రి.శ. 'రాజు ఇత్యత్రోదన్తత్వా డ్డుజి ప్రాప్తే స త్యనేన సూత్రేణ డుజ్లోప స్స్యా దిత్యర్థః' అని వివ రించె. 'రాజు' అని ఉదంతత యెట్లు? 'రాజ్ఞో ఉ ర్నిత్య' మ్మను సూత్రమునకు 'రాజన్ శబ్దస్య సో ర్డుప్రత్యయో నిత్యం స్యా ద్విభక్తౌ

---

* డుజో లోప శ్చ- (రాజన్ శబ్దస్య డుజ్ప్రత్యయస్య లోప స్స్యాత్.) సా.త్రి.శ.హ.19.

సమాసే [illegible] అని [illegible] మఅల [illegible] ప్రాప్తించుట [illegible] ము [illegible] పాటు (ఉదన్తానాం వ్రస్వసః) [illegible] అని [illegible] కము నను. దానికి లోపము చెప్పబి [illegible].

[illegible] ప్రమ. [illegible] మగు [illegible] మొదలగు [illegible] మాతాంతర [illegible] గాంగా [illegible].

'రాజన్' [illegible] యని యదంత [illegible] రాజ+మ [illegible] - రాజు+మ [illegible] - అని [illegible] రాజు అని యగు.

ఇట్లు [illegible] దవచ్చు. ([illegible] ముగా [illegible].)

[illegible] లోప మగు [illegible] వారిమ [illegible] ప్రసక్తియె లేదు. ([illegible] త్రి.శ. [illegible] రాజును ముందు, (అ.35. ముద్రిత ప్రతి) [illegible].)

41. *ఇతా మి దన్నన్తానాం స్యః.

ఇన్నన్తానాం=‘ఇన్’ అనునది చివరఁ గలశబ్దములకు, ఇతాం, ఇన=ఇదంతములనగా, స్యః=[illegible]కార్యము లగును.

---

* ఇద్వ దిన్నన్తస్య- సా.త్రి.శ.పా.14. (ఇద్వన్నిత్యమ్ అని ముద్రిత(సా.)త్రి.శ.)

హలంతము లగు పుంలింగ సంస్కృతశబ్దములలో ఇన్ (ఇకారము పూర్వమునఁ గలిగిన నకారము) చివరఁ గలవానికి ఇకారము చివరఁ గలిగిన(హరి మొ॥)శబ్దములకువలె నానావిధ కార్యము లగును. ఈవిధాన సామర్థ్యమువలనని ఇన్నంతములచివరి నకారము లోపించి యవి యిదంతము లగు నని తెలియఁదగు.

'అన్' అంతమందుఁ గలవానింగూర్చి చెప్పినపిదప 'ఇన్' అంతమందుఁ గలవానిని ప్రస్తావించుట సక్రమముగ నున్నది.

'శూలిన్' శబ్ద మిన్నంతము. పుంలింగము. ప్ర.ఏ.లో 'సుస్లు నుల- అని సుస్ప్రత్యయ మై శూలిన్+సుస్. ప్రస్తుతవిధానముచేఁ దుదినకారము లోపించి శూలి+సుస్. ... పుంసి- శూలి+డుమ్, ఇదస్తానాం ... లోపః. శూలి. ఇట్లె యితర విభక్తులలో శూలులు, శూలిని, శూలికి మొ॥ లా ... రిత్వ మితః- అను మొద లగునదంతకార్యములు సిద్ధింపఁగలుగును.

42. *జస్వ ద్గుణవదాదికమ్.

---

* వ్రాఁతప్రతులలో 'జావన్మగ్స్త్రీష్వపి తే'- యను పాఠమున్నది. గానవచ్చు. కాని యది యర్థము గాకుంటె. పైసూత్ర మూహింపఁబడినది. అథర్వణుఁ డిట్లె చెప్పె నని నిశ్చయముగాఁ జెప్పఁజాలము. పెక్కుచోట్ల సామ్యము గల సా.త్రి.శ.లో నిది నాధారము గానరాలేదు. సా.త్రి.శ. అం.కౌ., సం.ప్రవృతి అనుసరించిన ప్రక్రియా మార్గమునకు నిచటిప్రక్రియ భిన్నము. ఇచట యథార్థమును గుర్తించుటకుఁ బ్రయత్నము చేయవచ్చును. ఫలితము?

ఇతో మి పేన్నన్నా మ్యమపూర్వవాక్య మిన్నంతములఁగూర్చి చెప్పుటయు, దీనికిఁ దరువాతిసూ. 'త థా మిప' యని చెప్పుటను సమన్వయించి 'పథిమథ్యాదే ర్వా దితః (సా.త్రి.శ.25, అని యిన్నంతము అగు పథిన్, మథిన్ శబ్దముల కత్వము చెప్పియుండునా?

3. 28. 42

గుణవత్, ఆదికము = గుణవత్ అనునది మొదలగు హలంత శబ్దములు, జస్వత్ = జస్ ప్రత్యయాంతమువంటిరూపముల నందును.

గుణవత్ అనునది మొద లగునది గుణవదాదికము. 'జస్' అనునది సంస్కృతమున ప్ర.బ. 'జస్వత్' అనఁగా జసంతవత్-సంస్కృతమందలి ప్రథమాబహువచనాంతమువంటిది. గుణవత్ మొ॥ సంస్కృతహలంతపుంలింగశబ్దములు. సంస్కృతమున వానికి ప్ర.బ.లో

క్లీబాదీనాం తు అనునాతర్వాతిలక్షణమునుద్దేశము భగ్న మగు.

ఇట్లే సశ్చ యను(సా.త్రి.శ.హ.21) నభిప్రాయ మిట వి స్తరింపఁబడియుండు ననుటకును గ్లీబాదీనా మ్మనునది సహకరింపదు. పుంలింగము లగుసకారాంతములకు నలోపము చెప్పెనా? సా.త్రి.శ.సశ్చ-మనఃప్రభృతుల కనె. ఆవిషయ మిటఁ బిదప గలదు. అదియు 'నసన్తా మతా మిప' అనుదానిచేతనె సిద్ధించు. 'లు ఙ్నా న్తస్య హలః' అని సా.త్రి.శ.లోఁ జెప్పఁబడినసలోప మీవ్యాకరణమున లేదు. కావున నీలక్షణమును సా.త్రి.శ.నుబట్టి నిర్ణ యింపరాకున్నది.

గుణవంతుఁ డనురీతిరూపములను సాధించుచుఁ బ్రయోజనవంత మగు నని సూత్రము పైరీతి నూహింపఁబడె. గణాదిశబ్ద మిం కొకటి గావచ్చు ననలు లక్షణమె వేఱొకటి యైనఁ గావచ్చును. యథార్థ మేమొ.

వ్యాకరణములు దాదాపుగ నెల్లవియు ద్వితీయైకవచనాంతతుల్యరూపమునే ప్రాతిపదికముగఁ జేకొన్నవి. వ్రాఁతప్రతియందలియక్షరములతో సామ్యమునుబట్టి యిట జస్వ త్తని ప్రథమాబహువచనాంతమువంటిదిగా గ్రహింపఁబడె. ద్యోభూనా వాం జీవ ద్రూప(3—69) మ్మనుచో జీవ త్తనినట్లుగా నిట జస్వ త్తని యుండును. (నపుంసకలింగములయెడఁ గొంతభేదము గానవచ్చెడిని)

"సుహి హల్లు ద్విత్వ మొందును.
రహి నిల్చినచోట దిక్కు ప్రక్కు లనంగా
బహువచనాంతప్రథమన్
మహితముగా నిలుచు సమిధ మధులిహ మనఁగన్. (కం.చిం.1-49)

అవి యిట్లు ప్రథమాబహువచనాంత(తుల్య)రూపము చెప్పుపద్ధతి గలదు.

నెట్టిరూపమును బొందునో యట్టిరూపమును బొంది తెలుఁగునఁ ప్రవేశించును.

గుణవత్ అనుపుంలింగశబ్దము ప్ర.బ.లో గుణవన్తః అని యుండును. తెలుఁగున గుణవంత(ః) అనునది ప్రాతిపదికముగా నీసూ. ననుసరించి నిలుచును. ఇట్లె విద్వత్ - విద్వాంసః, అనురీతిని ప్రాతిపదిక లగును.

[1] త థాతా మివ కార్యం స్యాత్ క్లీబాదీనాం తు పూర్వవత్ -29

43. •త థాతా మివ కార్యం స్యాత్.

తథా = అదేవిధముగా, అతామ్ ఇవ = అదంతములకువలె, కార్యమ్=విభక్త్యాదికార్యము, స్యాత్ =అగును.

పూర్వసూ.చేఁ ప్రథమాబహువచనాంతమునంటిరూపము నందినహలంతపుంలింగప్రాతిపదికములకును, నంతకుముందు హలంత శబ్దములకుఁ గల్గిన విధముగనె యదంతములకువలె నాయావిభక్తి కార్యములు గలును.

గుణవత్ -శబ్దమునకు, 'జస్వ' త్తనుపూర్వసూ.చే గుణవంతః ప్రాతిపదికము గాఁగా నీసూత్రము ననుసరించి యదంత(రామ మొ॥) ములకు వలెఁ గార్యము లగును. ఈవిధానముచేతనె యవి యదంతము లుగా (విసర్గ లోపించి) నిలిచి గుణవంత- అని యవు. సు జ్సుసః పుంసి, టుజ్లో రు ట్చ గుణవంతుఁడు. ఇట్లె గుణవంతుని- మొ॥

'క్లీబాదీనాం తు పూర్వవ' త్తనుతరువాతిసూ. ననుసరించి నపుంసకములకును నీకార్యము (మువర్ణకాదు)లగును. గుణవంతము.

---

1. ఇది శ్లోకము వ్రాఁతప్రతుల నగమె యున్నది.

• (డుమూ ప్రాగ్వత్---) అద న్తవత్ సో ర్డుజ్ ప్రత్యయ మువర్ణకౌ—పా.త్రి.శ.హ.6.

గుణవతాం డుమూ. అం.కౌ.హ.9.   గుణవతాం డుమూ ప్రాగ్వత్ చిం.హ.6.

44. క్లీబాదీనాం తు పూర్వవత్.

క్లీబాదీనామ్ తు = నపుంసకలింగములు మొ॥ వానికిఁ గూడ, పూర్వవత్ = పూర్వము చెప్పినవిధముగనె యాయాకార్యము లగును.

క్లీబము లనఁగా నపుంసకలింగములు. నపుంసకములు మొద లగుహలంతశబ్దములకును నాయాకార్యములు పూర్వము చెప్పిన విధముగనె యగును.

అజంతప్రక్రియను నిరూపించుచోఁ బుంలింగములు, స్త్రీలింగ ములు, నపుంసకలింగములక్రమములో నిరూపించెను. అదేవిధముగ నిచటహలంతప్రక్రియలో నింతకుముందువఱకుఁ జెప్పినలక్షణమును బుంలింగశబ్దములకే వర్తిల్లును. కావున నిఁక స్త్రీక్లీబశబ్దములనుగూర్చి చెప్పవలసియుండ నీలక్షణము చెప్పఁబడె.

హలంతము లగునపుంసకలింగశబ్దములకును నాయాస్త్రీలింగము లకును, బూర్వము పుంలింగములకుఁ జెప్పినకార్యములె యగును.

వీని నాయాసూ.లసందర్భమున గమనించియుంటిమి. ఉదాహ రణమునకుఁ గొన్ని-

ద్విత్వం స్యాత్,- తతో ఉప్యతా- అప్పులు, మనస్సు మొ॥
అన్నన్తానా మదన్తానా మివ- కర్మము, నామము మొ॥
పక్షే బుధ న్నవత్ - - గరిమ మొ॥
ఇతా మివేన్నన్తానామ్-- కరి, గుణిని మొ॥

'జస్వద్గుణవదాదిక' మ్మనుచో మాత్రము నపుంసకలింగము ప్రథమాబహువచనము గుణవన్తి యనురీతిని సంస్కృతమున నుండఁ దెలుఁగునఁ బుంలింగములకువలె నుండును. పూర్వవత్తనుదానిచే నిది సాధ్యమా? (ద్వితీయాంతతుల్య మని పెక్కు రందుకె చెప్పి యుందురు.)

హలంతప్రక్రియ యిట ముగింపఁబడె. దిక్కు, వాక్కు, మొద లగుహలంతములరూపములు నిట సాధింపఁబడలేదు. మొత్తముపై హలంతప్రక్రియ కొంతవఱకుఁ జక్కగా నీవ్యాకరణమున సంగ్రహింపఁబడె ననియె చెప్పనగు.[1]

(తత్సమవిశేషాః?)

[2] **హేమచన్ద్రః** **—30**

హేమచన్ద్రః=తత్సమాదిపదనిరూపణముసందర్భమున హేమ

---

1. ఇంతటితో మూఁడవకాండ ముగిసినట్లు వ్రాఁతప్రతుల(రెంట) నిచటఁ గాండాంత గద్య యున్నది. అజంతప్రక్రియ, హలంతప్రక్రియ లొకక్రమమున నింతవఱకుఁ జెప్పఁబడె. దీనికిఁ బిదప మఱల విభక్త్యాదినిరూపణము గలదు. ఇట్టిభేదమునుబట్టి యిచటనే మూఁడవకాండ ముగిసినట్లు చెప్పఁబడిన దేమొ.

ఈకాండము మొదటఁ 'తత్సమస్యాధికారోఽథ' అని తత్సమప్రక్రియ చెప్పుచున్న ట్లథర్వణుఁడు పేర్కొనె. ఇట్లారబ్ధ మైనతత్సమప్రక్రియ తరువాత (వ్రాఁత ప్రతులలో నాల్గవకాండమున) నున్న ఇత్యాదౌ తత్సమా మతా యనుచోట ముగియుచున్నది. తత్సమప్రక్రియ చెప్ప నారంభించినవాఁడు నడుమనే యిట్లు విభాగము చేయునా? ఇది యథర్వణకృతవిభాగము గా దనవలె. చిం.వలె (కాండాది)విభాగము లేకుండఁగ నథర్వణుఁ డాంధ్రలక్షణ మొకవరుసలోఁ జెప్పియుండె నేమొ. విషయక్రమము ననుసరించి 'ఇత్యాదౌ తత్సమా మతా' యనుచోఁ గాండము ముగించుచు నటఁ దృతీయకాండాంతగద్య కూర్పఁబడినది. చూ.(67.సూ. అథస్సూచిక.)

2. ఇట చతుర్థః కాణ్డః అని మద్రాసుప్రతిలోను అచ్చికకాణ్డః అని ఆం.సా.ప. ప్రతిలోను గలదు. (చూ.67.సూ.అథస్సూచిక.) తత్సమప్రక్రియ (67.సూ.తో ముగియు) ముగియకుండఁగానే అచ్చిక కాండ యనుట చింత్యము. తద్భవానాం పురో విధిః (3-19శ్లో) తద్భవాదిపదానాం తు (4-1) అనుటంబట్టి యట (67.సూ.పిదప) నైనను తద్భవకాండ (తద్భవాదికాండ) యనఁదగునా? అచ్చికసంజ్ఞ విశేషము. దీనింబట్టి యీకాండవిభాగ మథర్వణకృతము గా దనియు, సంజ్ఞలతోడివిభాగ మింకను ననంతర మేర్పడియుండు ననియు దోఁచెడి.

చంద్రుఁ డనునాంధ్రలాక్షణికుఁడు పేర్కొనినలక్షణము లివి(44-54) కొన్ని.

45. *జి దనుస్వార శ్చ[1]

జిత్=జకార మిత్తుగాఁ గల్గినది, అనుస్వారః చ=అనుస్వార ముతోఁ గూడిన దగును.

జకార మిత్తుగాఁ గలిగినది జిత్తు. జి త్తగునది యనుస్వార ముతోఁ గూడిన దగును. (అనుస్వారముకొఱకు జకార మిత్తుగాఁ జేర్పఁబడు.) అనుస్వార మనఁగా సున్న. నిండుసున్న యే. (చూ.122 పుట) జిత్తు నిండుసున్న పూర్వమందుఁ గలిగిన దగు ననఁగా జిత్తు నకుఁ బూర్వమునందు నిండుసున్న యగును.

డు ఙ్సుసః పుంసి యని చెప్పఁబడినడుజ్ అనుదానిలో జకార మిత్తు. కావున నది లోపించు. జకార మిత్తుగాఁ గలిగినది గావున డు' వర్ణము జిత్తు. ప్రస్తుతసూ.చే దానికిఁ బూర్వమునందు నిండుసున్న యగును.

ఘన+సుఁ(3-2) ఘన+డు(3-3) ఘను + డు(3-4) = ఈ సూ.చేడువర్ణమునకు ముందు నిండుసున్న వచ్చి ఘనుండు. సా.త్రి. శ.లో నృసింహకవి ఘనుఁ డని ఖండానుస్వారమును గూడ నిటఁ జూపె నది చింత్యము.

46. +అనునాసిక శ్చ[2]

---

* జి దనుస్వార శ్చ. (జిత్ప్రత్యయో ఽనుస్వారసహిత స్స్యాత్ ఘనుఁడు) సా.త్రి.శ.అ.46.కృత్.45. (జితో ఽనుస్వార శ్చ. అని అం.వ్యా.వి.), మ డుజో వానుస్వారః అం.కౌ.అ.20.

1. జి దనుస్వారస్య. ప్రా.

+ అనునాసికం చ. సా.త్రి.శ.కృత్.46.

2. అనునాసికం చ.ప్రా.

జిత్ =జకార మిత్తుగాఁ గలిగినది, అనునాసికః చ=అనునాసికము గలదియు నగును.

జి దనుస్వార శ్చ- యనుపూర్వసూ.నుండి జి త్తనునది యిట నన్వయించు.జకార మిత్తుగాఁ గల్గినవర్ణ మనునాసికసహితము నగును. (అనునాసికోచ్చారణముతోఁ గూడిన దగును) దీనియానునాసిక్యము నకుఁ జిహ్నముగాఁ బూర్వమునం దరసున్న చేరును.

ఆఁగె లోఁగెను వీఁగెను డాఁగె నీఁగె
వాఁగె ననునివి మొద లగువాక్యములను
బొదలునక్షరములు చిన్నబొట్లపై గ
కారములు గాని యనునాసికములు గావు.

అని (అప్ప.2-134) యప్పకవి చెప్పె. ఆఁగె ననుచో 'ఆజె' నని యనునాసిక మనుకొనరాదు. అది యరసున్నపై గకార మనునీవచనముచే ముందటిఖండబిందువువలన మీఁదివర్ణ మనునాసికముగా నుచ్చరింపఁబడు నని నాఁటియుచ్చారణమునందలి భ్రాంతి నీయప్పకవిపద్యము నిరూపించు. అనఁగా నుచ్చారణమునందలి సానునాసికత్వము లిపిలో ఖండబిందుపూర్వకత్వ మగు. (6కాం.10)

(సానునాసికోచ్చారణం జి దితి సూత్రేణ) సానునాసికత్వే రాముఁడు, (హ్రస్వాత్పరత్వాత్ రాముండు- కవిశి.367) అనునవి బలపతివచనములు నీయంశమె నిరూపించు.

కావున నిట ననునాసిక మగు ననఁగాఁ (జిత్తునకు) బూర్వమునం దరసున్న చేరు నని తాత్పర్యము.

మ ఙ్సుసః పుంసి యనుచో మ(జ్) జి త్తయినది గావున నీసూ.చేఁదానికిఁ బూర్వమునం దరసున్న చేరి రాముఁడు.

ఈసూ.నందలి'చ'శబ్దము పూర్వోక్త మగుననుస్వారము (నిండుసున్న)ను సూచించు. రాముండు.

47. రలయోగే ళ్ళః[1]

రలయోగే = రేఫము, లకారము, ననునవి కూడునపుడు, ళ్ళః='ళ్ళ' అనునది యగు.

రేఫమును లకారమును గూడుచో ళ్ళ అగు. ఇందలి రేఫము ప్రాతిపదికముచివర నుండునదియు లకార మా ప్రాతిపదికకుఁ బరముగా నున్న ప్ర.బ. అగులువర్ణమునకు సంబంధించిన దనియు లక్ష్యములనుబట్టి గ్రహింపవలె. (హేమచంద్రవ్యాకరణము లభ్య మైనఁ బూర్వోత్తరలక్షణము లీయంశమును దెలుపు నేమొ గ్రహింప వీలయ్యెడిది.) అట్లే యీ కార్య మచ్చ తెనుఁగుశబ్దములందె. 'ళ్ళ'విధానమునుబట్టి పర మైనది లు(ప్ర.బ.)అని గుర్తింపవలె. ళ్ళ అనుచోటి యుత్వ (లువర్ణమునందలిది గావలె) ముచ్చారణార్థము చేర్పఁబడె ననియుఁ గావున 'ళ్ళ్' అనున దాదేశ మగు ననియుఁ దెలియనగు.

సంస్కృతసమేతర ప్రాతిపదికముచివరి రేఫము, మీఁద నున్న 'లు'విభక్తిలోనిలకారము, రెంటను గలియునపు డా రెండింటిస్థానమున ద్విరుక్త మగు'ళ'కార(ళ్ళ్)మాదేశ మగును. రలయోగే యని యోగమును జెప్పినయీలక్షణమునుబట్టియె ప్రాతిపదికముతుది రేఫముపై నున్నయు(త్వో)త్వము లోపించు నని తెలియఁదగు.

గోరు+లు అనుచో నీసూ.చేతనె రేఫముపై నుత్వము లోపించి' గోర్+లు అనికాఁగా రేఫలకారములస్థానమున ళ్ళ్ ఆదేశమై గోళ్ళ్+ఉ=గోళ్ళు అని యగును. పందిరి+లు–పందిళ్ళు.

రలయోగము లేనిచో నీకార్యము లేదు. గోరులు-పందిరులు మొ॥

---

* రలయోగే ళ్ళః-సా.త్రి.శ.కార.18.

వా రలో ర్లయోగే ళ్ళః. అం.కౌ.అ.94.

రో లః. చిం.హ.72; రలదాముతాం ళః- వై.చం.వి.57.

1. ళ్లః. వ్రా.

ప్ర.బ.స్థలమునఁ జెప్పినయీకార్యము ద్వితీయాదిబహువచన స్థలములందు నగును. గోరు+ల, గోళ్ళు, పందిరి+లందు, పందిళ్ళందు మొ॥.

48. *ద్వితీయాయాః రలోపధా ట్టిఙ్ఞా[1]

రలోపధాత్ = రేఫమును, లకారమును, నుపధగాఁ గలిగినశబ్దములయొక్క, ద్వితీయాయాః = ద్వితీయావిభక్తికి, టిఙ్, టిఙ్ఞా = టిఙ్, టిఙ్ అనునవి యగును.

అలోఽన్త్యాత్పూర్వ ఉపధా యనునాద్యలక్షణమునుబట్టి శబ్దమునందుఁ జివరివర్ణమునకుఁ బూర్వమునందలి(చివరినుండి రెండవ)వర్ణమునకు నుపధ యని సంజ్ఞ. రేఫము లకారము నుపధ యైనశబ్దములు రలోపధములు. టిఙ్ టిఙ్ అనువానిఁ జివరి ఙకార ఞకారములు ఇత్తులు గావున లోపించు.టి, యనువర్ణమె నిలుచు. టి ఙనువాని 'టి' వర్ణము ఙిత్తు గావున ఙి దనుస్వార శ్చ, యనుసూ.చేఁ బూర్వమునందు నిండుసున్న యగు. (అనునాసిక శ్చ యని యరసున్నయుఁ గావలె. తర్వాతివ్యాకర్త లిట నరసున్నను జెప్పలేదు. మఱి వీరిమతమే మొ) ఞిత్త్వమువలనఁ బ్రయోజనము మృగ్యము. కాఁగా నటఁ

---

* దుల్వాదే ర్నామ్నామ్- (ఔపవిభక్తికా స్తే) టిన్ టిఙావయో వర్ణా- -
ఏకవచనేఽమాదిషు విభక్తిషు పరేషు స్తః. సా.త్రి.శ.సన్ధి.70.
దులుప్రభృతే ర్నామ్నామ్, విభక్తిషు చ-
(ద్వితీయాదివిభక్తిషు చ-) ఆం.కౌ.సన్ధి.49,50.
--టింట్యాదయో వర్ణా భవ స్తీహ దుల్వాదే ర్నామ్నాం
స్యు స్తే హి విభక్తౌ-- చిం.సన్ధి.39.

1.ఈసూత్రము ప్రాఁతప్రతుల నస్పష్టము. ద్వితీయాయాః- రలోపధాః టిఙ్ టిఙా -ఆం.సాం.వ. "--యాయాః-రిలోపధారిపిఙిపికా. ఆం.వ్యా.వి.
సా.త్రి.శ. ననుసరించి ప్రాఁతప్రతి కనుగుణముగఁ బై రీతి సూహింపఁబడె.

గేవలటివర్ణమె యగును. ఏశబ్దములకు టి జ్జగునో యేశబ్దములకు టి ఞ్జగునో లక్ష్యములనుబట్టి తెలియవలె. ఇట్లే విభక్తి యేకవచనమె కావలయుటయు. ఈకార్యమును సంస్కృతసమేతరశబ్దములకే.

ద్వి.ఏ. పర మగునపు డచ్చ తెనుఁగు లై రేఫ, లేదా లకార ముపధగాఁ గల్గినశబ్దములమీఁదిద్వితీయావిభక్తి యేకవచనముస్థానమున, టిజ్, టిఞ్ అను ప్రత్యయము లగును. అగుచోఁ బ్రకృతి తుదియక్షరమునకు (ఉపధ లగురేఫలకారములతోపాటు మీఁదియచ్చులకును) లోప మగుట యుటఁ దలఁచుకఁ గానవచ్చెడి.

గోరుశబ్దముపై ద్వి.ఏ. వివక్షలో సుస్లునుల- అని నువర్ణమై (గోరు + ను)- దాని కీసూ.చే టి(ఞ్)రాఁగా గోరు + టి. ఇట రువర్ణము లోపించి గోటి. 1.37.చే (ద్వితీయాంతముగాఁ బ్రయోగించుచో)సంకీర్ణము గావున ద్రుతము చేరి గోటిన్. పక్షమున గోటి.ఇట్లె కుందేలు- కుందేటిన్. విలు-శబ్దముపై ద్వితీయకు టిజ్జు వచ్చి (లు లోపించి) వి+టి. టిజ్జు జిత్తు గావున టికి ముందు (45సూ.) నిండు సున్న యై వింటి- వింటిన్.

పగలు -(పగటిన్, పగంటిన్) మొ॥ కొన్నిశబ్దములకు టిజ్టిఞ్లు రెండు నగుట గలదు.

రలోపధ లని సామాన్యముగఁ జెప్పుటఁ బందిరి- పందిటిన్, పిడికిలి- పిడికిటిన్- మొ॥.

అథర్వణుఁడు ద్వి.ఏ.లో హారి(న్) అని సాధించినట్లు (17సూ.) హేమచంద్రుఁ డిట గోటి(న్) కంటి(న్) అనియె సాధించె. హారిని (21సూ.) అని గోటిని,కంటిని అనియుఁ గలవు. ద్వితీయాయామ్మని సప్తమితోఁ జెప్పిన నివి సాధింపఁబడు.

కన్ను-కంటిన్, మూఁడు- మూటిన్- ఇత్యాదిగా రలోపధేత

3.30. 445

రముల కగుటు. మొ॥ విశేషములు గలవు. వీని కౌపవిభక్తికము లను సంజ్ఞ నితరవ్యాకర్తలు చెప్పిరి. ఇటం గానరాదు.

49. ప్రకృతి శ్చ.

ప్రకృతిః = అది ప్రకృతియు నగును.

ద్వితీయాయాః-అని పూర్వసూ.నం జెప్పంబడిన టిజ్ఞిప్రత్యయాంతము ప్రకృతియు నగును. ద్వితీయయందుం (ఏకవచనమున) జెప్పంబడెం గాన నిది తృతీయాదివిభక్తుల నేకవచనమునకే టిజ్ఞిఞంతము ప్రకృతిగా నిలుచు నని గ్రహింపందగును.

గోరు తృ.ఏ. వివక్షలో సుప్లునుల- యని చేత- గోరు+చేత ప్రస్తుతసూ.చే ప్రకృతి గోటి యని టిఞంత మై గోటిచేత(న్). ఇట్లే పిడికిటితో- మొ॥.

50. *యోపధా త్తిః.

యోపధాత్ = యకార ముపధగాం గలిగినశబ్దములకంటెం బరమైయున్న, ద్వితీయాయాః = ద్వితీయకు, తిః = తి అనుప్రత్యయ మగును.

ద్వితీయాయాః రలోపధా త్తను ప్రపూర్వసూ.నుండి ద్వితీయాయాః అనునది యిట నన్వయించును. ఉపధ యనంగాం దుదివర్ణమునకు ముందువర్ణము. యకార ముపధగాం గలిగినశబ్దము యోపధము- 'వా తత్పరం యిః క్వచిత్ - (6-16)వాయి, గోయి- యనుతీరుగా యివర్ణాంతము లగుశబ్దములె యిట గ్రహింపవలె. ఇట్టిశబ్దములకంటెం బరముగా నున్న ద్వితీయావిభక్తిస్థానమున 'తి' అనుప్రత్యయ మగును. (సా.త్రి.శ.లో యీ కాదేశముగాం జెప్పంబడె.) యోపధా

---

* యోపధా త్తిః-దేశ్యైకాక్షరనామ్నః పరస్య యిప్రత్యయస్య ద్వితీయాదిషు ఔపవిభక్తిక స్తి రాదేశ స్స్యాత్. సా.త్రి.శ.సన్ధి.83.

త్తనుపంచమిచే(ఇల్లో రలోపధా త్తని పూర్వసూ.నను) సట తి ఆదేశ మనుట కవకాశము లేదు. ఇంక 'తి' పర మగుచుండఁగాఁ బూర్వమునందలి ప్రకృత్యంతాక్షర మగు'యి'వర్ణము లోపించు నని తెలియవలె.

గోయిశబ్దముపై ద్వి.వ.లో సుప్తునుల- అనుసూ.చే 'ను' వచ్చి గోయి+ను. ప్రస్తుతసూ.చే దానికి తివర్ణ మయి గోయి + తి - యి వర్ణము లోపించి గోతి- 1-37చే సంకీర్ణము గాన ద్రుతము చేరన గోతిన్. పక్షమున గోతి.

ప్రకృతిః చ యనుపూర్వసూ.చే నీతివర్ణాంతము గూడఁ బ్రకృతి యగు నని గ్రహింపవలె. టిజ్, టిఙంతములవలె, తివర్ణాంతమును, దృతీయాదివిభక్తులందు నేకవచనము పర మగునపుడును, బ్రకృతి యగును. నేతికి, చేతియందు మొ॥.

గోతులు, నేతులకు నిత్యాదిగా నిది ప్రథమాదిబహువచనము లందును గన్పించు- -ఇది 'తు'వర్ణముగా 'తి'వర్ణమునకు భిన్నముగాఁ జెప్పవలె నేమొ.

51. * [1]మై చ తృతీయాయాః.

తృతీయాయాః=తృతీయావిభక్తికి, మై, చ=మై- యనునదియు నగును.

తృతీయావిభక్తికి మై యనునది గూడ నగును. 'సుప్తునుల- యనుసూత్రమున చేత యనునదియు, 'సహార్థే తోడకౌ' యని

---

* చేత మై తృతీయాయాః. సా.త్రి.శ.అ.5.

1. మయి మై చ- అని 181పుటలోను, మెయి మై చ- అని 222పుటలోను ఆం.వ్యా.వి. సా.త్రి.శ.ప్రభృతులలో మయి, లేదా మెయి చెప్పుట గానరాలేదు. వ్రాతప్రతులందును నిట మయి లేదా మెయి కానరాకున్నది.

తోడయు, తదయోః స్త్రీకని చేతోడులను చెప్పఁబడె. వానితో పాటు విశేషముగా 'స్మై'- యనుదాని నీసూ. చెప్పుచున్నది.

నృసింహకవి సముద్యత్ క్రోధస్మై యనుతిక్కన ప్రయోగ ముద్ధరించె. జడపదంబులనాదితోడను మెయిస్మైలు విభాష నగు' నని ప్రౌఢవ్యాకర్త. భక్తిమెయి ననురీతిని మెయి గూడఁ గలదు.

52. * [1]'అటో స్తః.

తృతీయాయాః = తృతీయావిభక్తికి, అటోః = అటు అనుదానికి తః = 'త' వర్ణము వచ్చును.

స్మై చ తృతీయాయాః- అనుపూర్వసూ.నుండి తృతీయాయాః అనునది యిట నన్వయించును. అటు-అనుశబ్దమునకు త- యను వర్ణము వచ్చును. తవర్ణము ప్రత్యయముగా గ్రహింపఁదగును. కాన నిది అటునకుఁ బరముగా వచ్చును.

అటు తృతీయావిభక్తిగా నిందుఁ జెప్పఁబడలేదు. కాని సా.త్రి.శ.లో 'అటుతోడపాంటే సహార్థే టాసః' (అ.6) అని చెప్పఁబడె. ఇట 51వసూ. ఈయర్థమును జెప్పవచ్చు.

(తృతీయ యగు) అటు అనుదానికిఁ బరముగా నీసూ.చే త ప్రత్యయము చేరి అటుత నని యగును. (నేఁడు గానరాని) ఇది తోడ(పాంటె)వలె సహార్థమున వచ్చు నని సా.త్రి.శ.నుబట్టి తెలియ వచ్చు.

దీని కథర్వణభారతమునుండి నృసింహకవి లక్ష్యమును ప్రదర్శించెను.

---

* ఉత శ్చాటుతోడయోః. సా.త్రి.శ.అ.7; 1. అటో స్తః. ప్రా.

వరధౌమ్యాచార్యపుర
స్సరులై స్వాధ్యాయహోమజపతత్పరులై
యఱువదివేలసురలు ధ
ర్మరాజుమఖమఱుతఁ జనిరి...

మఖమఱుతఁ జని రనునిట సహార్థము గలదా? మఖమునకై యని (చతుర్థికిం బొంటెవర్ణకంబు నగు (ప్రౌఢ.కార.4) పొంటెవలె) యుద్దేశార్థమున నైనట్లు చెప్పవలె.

53. *తద్గ్రహణే తదాదిగ్రహణమ్. [1]

తద్గ్రహణే = దానిని (తప్రత్యయమును) గ్రహించు-చో, తద్-ఆదిగ్రహణమ్=దానికి ముందటిది గ్రహింపఁబడును.

'అతో స్తః' అనుపూర్వసూ.న విధింపఁబడిన 'త' ప్రత్యయ మిచ్చటి తచ్ఛబ్దముచేఁ బరామర్శింపఁబడు. తప్రత్యయమును గ్రహించునపుడు, (తస్య ఆదిః, తస్య గ్రహణమ్) దానికి నాదియం దుండున దగు 'అఱు' అనునది గ్రహింపఁబడు.

'అతో స్తః' అనునది అఱునకు తప్రత్యయమును జెప్పుచున్నది. ప్రకరణమునుబట్టి యిది తృతీయావిభక్తి. కాని 'అఱు' అనునది యెట్టిదో (తృతీయగా) యీవ్యాకరణము చెప్పలేదు. ఈసూత్ర మాయంశమును జెప్పున దనిపించెడి.

అఱుశబ్దముపై తప్రత్యయమును జేసి యఱుత యని గ్రహించు

---

* ఆం.కౌ.అ.35. ఇచ్చటి 'వృష్ట' మ్మనువృత్తిచే నిది యొకసూత్ర మగుట నిశ్చయము. ఇట్టిది సా.త్రి.శ.లోఁ గానరాదు.

తచ్ఛబ్దములతో నున్నయీలక్షణమునర్థము లక్ష్యానుగుణముగఁ బైరీతి నూహింపఁబడె. ఆం.కౌ.లో నిది 'పొంటెచ' యనుసూ.వద్దఁ గలదు. అతో స్తః అనుసూత్ర మట నష్ట మయ్యెనా? అన్ని ప్రతుల నట్లగు టెట్లు? సంస్కృతపరిభాషల రీతిని స్ఫురింపఁజేయు నీవాక్యము చరిత్ర మెట్టిదో?

సందర్భమున నన:గాఁ దృతీయయందు దిత ప్రత్యయమునకు (మూల మై) మొదట నుండునట్టి 'అఱు' అనునది గూడఁ బ్రత్యేకముగా (త ప్రత్యయవిరహితముగా) గ్రహింపఁబడును.

బడబాగ్ని భట్టారకకృతే రామచన్ద్రోదయే——

దవసీమన్ విహరింపు 'రామునఱు' సీతాదేవి సౌమిత్రు లు
ద్దవిడిన్ బోవఁగ మింటనుండి దివిషద్వారంబు వీక్షించి సం
స్తవముల్ సేసె-' అని నృసింహకవి(.సా.త్రి,శ.అ.8.) యుదాహరించె.

పూర్వసూ.చే తప్రత్యయసహితముగ, అఱుత అనునదియు నిటఁ దప్రత్యయరహితముగ 'అఱు' అనునదియుఁ దృతీయావిభక్తులుగఁ జెప్పఁబడె.

54. *తోడుత శ్చ.

తృతీయాయాః=తృతీయావిభక్తికి, తోడుతః చ = తోడుత అనునదియు నగును.

మై చ తృతీయాయాః- అనుపూర్వసూ.నుండి తృతీయాయాః అనునది యిం దనువర్తించు. చేత,తోడ,చే,తో, మై, యనువానితో పాటు, తోడుత అనునదియుఁ దృతీయావిభక్తి యై యున్నది.

ఉదా: ప్రాణముతోడుత, (ప్రాణముతోడ- లేక ప్రాణముతో) తోడుత ననునది తోడ ననుప్రత్యయముయొక్క యర్థమున నన:గా సహా(ద్య)ర్థమున నగు.

---

* తోడుత శ్చ- సా.త్రి.శ.అ.24.

ఉత శ్చాఱుతోడయోః -(అఱుకు తవర్ణమును, తోడుత అన్నది ప్రత్యేకముగను నీగ్రంథమునఁ జెప్పఁబడె సా.త్రి.శ.లో అఱుతోడలు రెంటికి ఉత విధింపఁబడినది.) సా.త్రి.శ.అ.7.

3.30-55

55. *పొంటె చ[1]

తృతీయాయాః-తృతీయావిభక్తికి, పొంటె చ=పొంటె యను నదియు నగును.

మై చ తృతీయాయాః- అనుసూ.నుండి క్రమముగాఁ దృతీయాయాః అనునది యనువర్తించు. తృతీయావిభక్తికిఁ దెలుఁగునఁ బొంటె అను నదియు నవును. సంస్కృతమున ఎ-ఒ-లు లేమి పొంటే- యని దీర్ఘముగాఁ జెప్పినను దెలుఁగున లక్ష్యానుగుణముగఁ బొంటె యని హ్రస్వమె గ్రహింపవలె. చేత, చే మొద లగువానితోపాటు, పొంటె అనునదియుఁ దృతీయావిభక్తియె. 'తోడుత శ్చ' యనుపూర్వసూ.చేఁ జెప్పఁబడిన తోడుత తోడ ప్రత్యయా(సహా)ర్థమున నవు చున్నది. కావునఁ దదనుగుణముగా నిటుఁ జెప్పిన పొంటె అనునదియు నిట్లె తోడప్రత్యయమువలె సహార్థమున నగు నని చెప్పనవు. ఈవరుసలో మొదటఁ జెప్పిన- అహో స్తః, మై చ తృతీయాయాః- అను (అఖు, అఖుత, మై)నవి గూడ తోడవలె సహార్థమునందె యగు నని చెప్పనవు. సా.త్రి.శ.లో అఖుతోడపొంటే సహార్థే టాసః, ఉత శ్చాఖుతోడయోః అని యిట్లు చెప్పఁబడె. మై తోడ కగుట ప్రౌఢ.

---

* పొంటే చ.ఆం.కౌ.అ.35 పొంటేశ్చ?

అఖుతోడపొంటే సహార్థే టాసః. సా.త్రి.శ.అ.6.

1. పుటేశ్చ.ప్రా. తోడుత శ్చ పుటే అని చూపిన ఆం.వ్యా.వి. 181పుటలో నిది హేమచంద్రవచనముగాఁ (అది తెలుఁగువ్యాకరణ మనుట కిది యొకయాధారముగాఁ) జెప్పియుఁ దిదప నిదేసూత్రము పుష్పదంతకృతముగా (182పుట) వర్ణించినది. కాని టే దనుస్వార శ్చ-యనుదానికిఁ బూర్వము హేమచన్ద్రః అని యుంచుటనుబట్టి యది మొదలుగా నివి హేమచంద్రసూ. అయినట్లె దీనికిఁ దిదప నున్నపుష్పద న్తః అను నది మొదలువానినుండి 'షతి'పర్యంతము పుష్పదంతలక్షణము అని తెలుపు. కాన పుష్పద న్తః అనుదానికిఁ బూర్వమున నున్నయది పుష్పదంతలక్షణము గాదు, హేమచంద్రునిద.

(కార.) చేరొ్కన్నది. మొత్తముపై నిటఁ జేరొ్కన్న (మై, అఱు, అఱుత, తోడుత పొంటె) తృతీయావిభక్తు లెల్ల నొకే(సహా)యర్థమున నగు. దీనికి నృసింహాకవి సా.త్రి.శ.లో-

బడబాగ్నిభట్టారకకృతే రామచన్ద్రోదయే-

ఇనవంశోరాజపుడు సొం
పున విశ్వామిత్రమానిపొంటెఁ జని య
జ్జనకునియింట హరశరా
సనము విఱిచి పెండ్లియాడె జగతీకన్యన్

అని చూపె. విశ్వామిత్రమానిపొంటె = (రాముఁడు) విశ్వామిత్రునితో (చని) నని పొంటె సహార్థమునఁ బ్రయుక్తము. కృష్ణునిపొంటెఁ గూడి- యని ఆం.కౌ.

ఇట్లు పొంటె (సహార్థక)తృతీయగా వీరు చేరొ్కనఁ బ్రౌఢ. 'చతుర్థికిం బొంటె- (కార.4)నని (కొఱకర్థక)చతుర్థిగాఁ జేరొ్కనె.

పుష్పదన్తః-

"ఉంచికుం[1]డావల్ల[2]వంకపట్టుం ఠితి తు[3] పఞ్చమీ.
నిర్ధారణే కన్నకంటే దేశ్యే పొరుడి రిష్యతే
ఉందో రలి కప లు క్లిబే సర్వం ప్రకృతితః పరమ్"
ఇతి- **—31**

---

1. వల్ల వలన--- పిదప నున్న ఇతిశబ్దమునుబట్టి యింతకుముందటి దెల్లఁ బుష్పదంతుఁడు చెప్పినదె. నిర్ధారణే యను మున్నగునది ఛందోబద్ధము. కాన దానికి ముందటి 'ఉంచి--' మొ॥ కూడ ఛందోబద్ధము. (కాఁగాఁ బుష్పదంతునివ్యాకరణమె ఛందోబద్ధము.) అపు డీవాక్యమున 'ఉంచికుండావల్లవలన' యనుపాదమున నక్షరమధికము. వలన- వల్ల కావచ్చును.

వల్ల యింతకు ముం దథర్వణుఁడు చెప్పె. ఇది యాథర్వణము గాకున్నను

పుష్పదన్తః=పుష్పదంతుఁ డనునాంధ్రలాక్షణికుఁ డీసందర్భ మున నిట్లు పేర్కొనెను.

56. *ఉంచికుండావల్నవంకపట్ట్యుం డీతి తు పఞ్చమీ.[1]

ఉంచి.. ఇతి తు = ఉంచి, కుండా, వల్న, వంక, పట్టి, ఉండి యనునవి, పఞ్చమీ=పంచమీవిభక్తులు.

ఉంచి కుండా, వల్న, వంక, పట్టి, ఉండి యనునవి పంచమీ విభక్తులు. సుస్లునుల.. యనుసూ.న వల్ల యన్నది పంచమిగాఁ జెప్పఁ బడె. ఇట ఉంచి మొ॥ విశేషముగా నుక్తము. వల్న అనుదానిచే వలన అనునదియు గ్రహింపఁదగు. ఇంతకు ముందు చెప్పిన 'వల్ల'కు మొదటిరూపము వలన. (వలన-వల్న-వల్ల.)

ఉండి యనునది ప్రత్యేక మగుపదము. ఇది వలన యను పంచమి కనుప్రయుక్త మగు ననియు ఉంచి (ఉండికిఁ బర్యాయ

వింతకుముందటి హేమచంద్రవచనముల నిట్టి(పునరుక్త)స్థితి గానరామి వల్ల యిటఁ జెప్పఁబడియుండకపోవచ్చును.

2. వంకయుం డీతి- ఆం.సా.ప., పట్టి యుండీతి. మద్రాసుపత్రి. రెంటిని సమన్వ యించిన వంకపట్ట్యుండీతి యని యగును.

3. తు.వ్రాఁతప్రతుల లేదు. గణానుగుణముగఁ గూర్పఁబడె. పుష్పదంతుని వ్యాకరణము లభ్యము గామి నిశ్చయింపరాదు.

* ఉంచ్యుండికుండావంకవల్లవలనాః పఞ్చమ్యః. సా.త్రి.శ.అ.10.
ఉంచికన్నపట్టికంచేసుండివల్లవలనవంకోఁడయో జసినః.ఆం.కౌ.అ.10.
పట్టివలనకంచే ఇతి పఞ్చమీ. చిం.అ.5. వలన జసినః -వై.చం.వి.17.

(1. పట్టి శ్చ గుణే హేతౌ. సా.త్రి.శ.అ.12.
పట్టి శ్చ (గుణే హేతౌ). ఆం.కౌ.అ.37.
పట్టీతి తు పఞ్చమీ గుణే హేతౌ. చిం.అ.29.
పట్టి గుణే హేతౌ· వై.చం.వి.11·)

ముగా) సాధువు గా దనియు మూరి. (బాల. కారక.) ఇట ఉంచి (లోకవ్యవహారానుసారముగ) నంగీకరించుటతో పాటు ఉండి, ఉంచి యనునవి పంచమీవిభక్తులుగాఁ జేర్చుకొనుట విశేషము. "జ స్యచి న స్సర్వేభ్య శ్చ" యని సా.త్రి.శ.లో (అ.4.36) ఉండి, ఉంచి మొ॥ పరకతిలో నకారము చెప్పఁబడె. (ఇది ద్వితీయ యనుసూరిమత ముచితము) వనమునుండి, విష్ణువునుంచి మొ॥

వంక యన్నది ప్రత్యేకపదము. ఆవంకకు చంబు గానక (అమ్మ వంక చుట్టము) అనురీతి నిందు వలనార్థము గోచరించు. కుండా యన్నది కావ్యములందుఁ గానరాదు. జనవ్యవహారమున గ్రహింపఁబడియుండు. వాటికిగుండా పోయె.

పట్టి యనునది పంచమీవిభక్తిగాఁ బ్రసిద్ధము. ఇదియుంచాద్యాదులకు భిన్న మగునర్థమున (హేతు వగుగుణమునకు) నగును.[1] భక్తిఁ బట్టి జ్ఞానము, జ్ఞానముఁబట్టి ముక్తి.

57. *నిర్ధారణే కన్నకంటే.

నిర్ధారణే=నిర్ధారణమునందు, కన్నకంటే=కన్న మఱియు, కంటె యనునవి (పంచమీవిభక్తు లగును).

ఉంచికుండా మున్నగుపూర్వసూ. ననుసరించి యివి పంచమీ

---

1. వలనాదులకు భిన్న మగునర్థమునం దగుకన్న, కంటె ననువానిని విడవ వేఱుగాఁ జెప్పెను. అట్లె పట్టి యనున దీసూత్రమునఁ జెప్పబడలే దేమొ. (ఆం.సా.ప.)

ఈవ్యాకరణమున మఱొకచోటఁ జెప్పఁబడమి మద్రాసుప్రతి ననుసరించి పట్టి యిట గ్రహింపఁబడె.

* నిర్ధారణే కన్నకంటే- (అన్యారాదాద్యర్థకపదే పరే నిర్ధారణార్థే చ పఞ్చమీవిభక్తేః కన్నకంటే ద్వే స్తః) సా.త్రి.శ.అ.11.

అన్యాదౌ కన్నకంటే. ఆం.కౌ.అ.36.

కంటే త్వన్యారాదాదేః. చిం.అ.30, పై చం.వి.10.

విభక్తు లని తెలియవలె. నిర్ధారణమునందు, కన్న, కంటె యను పంచమీవిభక్తు లగును. 'కర్తృకర్మాదికం సర్వం పాణినీయసమమ్మతమ్' (7-1) అనుటఁ దెలుఁగున విభక్తులు పాణినీయానుగుణముగ నగును. 'పఞ్చమీవిభక్తేః' (సి.కౌ.637) నిర్ధార్యమాణస్య యత్ర భేద ఏవ తత్ర పఞ్చమీ. జాతి, గుణము, క్రియ, సంజ్ఞ, యను వానినిబట్టి వేఱు చేయఁబడునది (నిర్ధార్యమాణము) దేనినుండి (నిర్ధారణావధి) వేరు చేయఁబడుచున్నదో దానితోఁ గేవలము భేదము గలిగియుండునో యచట నిర్ధారణావధికిఁ బంచమి యగును. ఆపంచమికిఁ దెలుఁగున కన్న లేదా కంటె యనువిభక్తు లగును.

పాటలీపుత్రులకన్న లేదా పాటలీపుత్రులకంటె మాథురులాఢ్యులు. నిర్ధార్యమాణ మగు మాథురులు నిర్ధారణావధి యగు పాటలీపుత్రులకు భిన్నమగుటచే నిట నిర్ధారణావధి యగుపాటలీపుత్రశబ్దమునకు (పఞ్చమీవిభక్తేః) సంస్కృతానుసారముగా పంచమి యగును. కావునఁ దెలుఁగున కన్న, లేదా కంటె అనుపంచమీవిభక్తు లీసూ.చే నగును.

ఇట్లే తెల్లావులకంటె నల్లావులు మంచివి.
పరుగెత్తుటకంటె నడచుట మేలు.
కృష్ణునికంటె రాముఁ డుత్తముఁడు.

సూత్రమున 'నిర్ధారణే' యనియె చెప్పఁబడినను నృసింహకవి సా.త్రి.శ.లో అన్యారాదాద్యర్థకపదే పరే- యనియు వివరించె. అన్యారాదితరర్తేదిక్శబ్దాఞ్చూత్తరపదాజాహి యుక్తే (సి.కౌ.595) అను పాణినీయలక్షణముఁబట్టి యన్యార్థాదియోగమునఁ బంచమి యగును. అట్టిచోట్లను దెలుఁగునఁ గన్న, కంటె యనుపంచమీవిభక్తు లగును. రామునికంటె నన్యుఁడు ధానుష్కుండు లేఁడు. సీతకంటె గొప్ప పతివ్రత లేదు మొ॥.

58. *దేశ్యే పారుడి రిష్యతే.

దేశ్యే=దేశ్యభాషయందు, పారుడిః = పారుడి యనునది, ఇష్యతే=సమ్మతింపఁబడుచున్నది.

ఉంచి-కన్న-కంటె, అనుపూర్వసూ.ల ననుసరించి యిది పంచమీ విభక్తి యని తెలియవలె. దేశ్యభాషయందుఁ బారుడి యనునది యును బంచమీవిభక్తి యైయున్నది. నిర్ధారణే కన్నకంటె యను పూర్వలక్షణము ననుసరించి యిదియు నిర్ధారణమున నగు ననిపించు. ఇది నేఁడు వ్యవహారమునందును లేమిని నృసింహాకవి వివరణమువలన నివి వలనప్రత్యయార్థకములుగాఁ దెలియనవు.

అథర్వణభారతే- అరణ్యపర్వణి-అజగరనహుషవాక్యమ్-

నే నిదిగో మత్కలోద్భవుఁ డైనజముని
పట్టిపారుడి శాపంబు వాసి తేఁక
స్వర్గమున కేఁగెదను మీరు సుఖముఁ జెంది
యుండుఁ డనుచు విమానంబు నొత్తి చనియె-

జమునిపట్టిపారుడి యనఁగా జమునిపట్టి(ధర్మరాజు)వలన నని వలనా (హేత్వ)ర్థము.

సూత్రమున దేశ్యే యనుటచేఁ బారుడి ప్రత్యయము దేశ్య శబ్దముల కనఁగా సంస్కృతసమేతరశబ్దములకే యగు ననవలె. పై యథర్వణప్రయోగమున 'జమునిపట్టిపారుడి' యనుచో జమునిపట్టి యను దేశ్యశబ్దముపైఁ బ్రయుక్తము. కాని నృసింహాకవి స్వీయలక్ష్య ములలో రాముపారుడి (సా.త్రి.శ.) కృష్ణుపారుడి శివునిపారుడి (ఆం.కౌ.) యని సంస్కృతసమములపైఁ గూడఁ బ్రదర్శించె. సంస్కృత సమములపైఁ గూడ నగుచో సూత్రమున దేశ్యే యన నేల?

---

* పారుడి శ్చ. సా.త్రి.శ.అ.13; దేశ్యే పారుడి శ్చ- ఆం.కౌ.ఆ.38,

సంస్కృతసమముపైఁ బొరుడి కవిప్రయోగమునందు లభించునంత వఱకు 'దేశ్యే' యనుటంబట్టి పొరుడి దేశ్య(సమేతర)ప్రాతిపదికలపై మాత్రమె యగు నని చెప్పఁదగు..

59. *అందో రలి క్చ.

అందోః = అందు అనుదానికి, అలిక్ చ = అలిక్ అనునదియు నగును.

సుప్లునుల- యనుసూ. ననుసరించి అందు అనునది సప్తమీ విభక్తి- అలిక్ అనుదానియందలికకారము ఇత్తు. కాన లోపించును. కకార మిత్తుగాఁ గలిగిన దగుట(కిత్తు)చే ఆద్యన్తౌ టకితౌ యనుపరి భాషచే నంత్యావయవముగా వచ్చు నని చెప్పఁదలచియుండునా? లా వు క్చ ఇత్యాదులందును గిత్త్వము గలదు. ఏ మయిన అలి యను నది అందు అనుదానికిఁ బరముగ నగును.

నీయందు భక్తి యను-చో నందున కలి చేరి నీయందు + అలి ఉత్వమునకు సంధి యై (లేదా ముందఱియుత్వము లోపించి)నీయందలి భక్తి. ఇట్లే నాయందలికరుణ మొ॥

'అలి క్చ' యను-చోటిచశబ్దముచే అలిక్ రాకుండుటకును వీలు గలదు. నీయందు భక్తి. కాని అఱు- అఱుత (అఱో స్తః) అను తీరుగా నిట అందు- అందలి యని సాధించెనా? అందుకే చశబ్దముచే అలి వికల్ప మని చెప్పెనా? కాని(అఱు)అఱుత అనుదానివలె(అందు) అందలి యనునది యందు విభక్తికిఁ బర్యాయముగాఁ జెప్ప వలను పడదు. నీయందలి నాకు భక్తి గల దనురీతిని ప్రయోగింపఁబడదు. కాఁగా నీ'అలి'సమాసమునం దగు నని చెప్పవలె. నృసింహాకవి యట్లు విశేషముగ వివరించె.

ఏతత్సూత్రకర్తకు నట్టియభిప్రాయ మున్న నిందలి'చ'శబ్దము-

---

* జే రలి చ-సా.త్రి.శ.సన్ధి.38, చిం.సన్ధి.38. జే రలి -అం.కౌ.సన్ధి.47.

వికల్పార్థకము గాదు. అందోశ్చ అలి యని చశబ్దముచే ఇందు ఎందులకు నలి సాధించుట యేతల్లక్షణకర్తమత మని చెప్పుట కవకాశము చింత్యము.

60. *లుక్ క్లీబే.

క్లీబే=నపుంసకలింగమునందు, (అందోః=అందు అనుదానికి) లుక్=లోప మగును.

క్లీబ మనఁగా నపుంసకము. అది యిచట పుం,స్త్రీవాచకేతరము. తిర్యగ్జడములను దెలుపుట కుద్దేశించినదిగాఁ దోఁచెడి. (సా.త్రి.శ. లో అమహాతి యని సూత్రింపఁబడె.)

వనము అందు చిలుక యనుచో "అందో రలి క్చ"యనుసూ.చే అలి రావలసియుండ దానిని బాధించి యీసూ.చే అందునకు లోపమై వనముచిలుక యని యగును. ఇదియును వ్యస్తము గాదు. చిలుక వనము బలిసినది యనరాదు గదా. సమాస మని గుర్తించినయెడల విభక్తిలోపముచే నీరూప మేర్పడదా?

ఇంకను నిచట అందులోపము నిత్య మని (సూ.చేఁ జెప్పవలసి యున్నను) చెప్పుటకు వలనుపడదు. వనముచిలుక యనుదానివలె, వనమునందలిచిలుక యనియు నుండనగును.

లోప మనఁగాఁ బూర్వోక్త మగు అలి యేర్పడిన 'అందలి' యనుదానికి లోప మని నృసింహకవి సా.త్రి.శ.లో వివరించె.లోపము నిత్య మగుచో అందోః అనునది యనువర్తింపఁజేసికొన్నఁ జాలు. అలి చేసి 'అందలి'కి లోపము చేయు టేల? గౌరవమునకుఁ దప్ప. ఈ లక్షణము చేయుటలోని ప్రయోజనవిశేషమునుగూర్చి పరిశీలింపవలె.

---

* లు గమహాతి-అమహాతః అందలోః? ర్లుక్ స్యాత్.

వనముచిలుక. సా.త్రి.శ.వద్ధి.67.

61. *సర్వం ప్రకృతితః పరమ్.

సర్వమ్= విభక్తులు(మొ॥)ఎల్ల, ప్రకృతితః = ప్రకృతికంటె, పరమ్=పరముగా నగును.

ప్రథమ మొద లగువిభక్తులు (మొ॥) ప్రకృతికంటెఁ బరముగా నగును.

నపుంసకే సుపో ము స్స్యాత్- ప్రకృతి శ్చ యని మువర్ణ కాంతము ప్రకృతి యగును. ఇట్లె "ద్వితీయాయాం- టిజ్ట్షా" ప్రకృతి శ్చ అనిటిజ్ మొ॥ ఇంకను ఉదన్తానాం వు స్సుసః అని చెప్పఁబడిన వు, ఋద న్త స్యాక్- మొ॥ అక్, అనుమున్నగునవి గూడఁ బ్రకృతు లగు (సా.త్రి.శ.అ.50-51) ననవలె.

ఇట్లుచేరొ్కొనఁబడిన 'ప్రకృతి' యనుసంజ్ఞ గలిగినవానికిఁ బరముగానె విభక్త్యాదు లగును. ఉట్టు, (ము) వు అక్, మొ॥ (ప్రకృతులు) ప్రథమైకవచనముననె విధింపఁబడినవి, తదితరవిభక్తి పరకత్వమునందును నగు నని యీసూ.చే గ్రహింపవలె.

రాముచే ఇచట ఉట్ అను ప్రకృతిపై? విభక్తి. (చేతాదీనాం ప్రకృతిస్స్యాత్).

ధాతలు- ధాతకు- ఇచట అక్ప్రకృతిపై-ఇ ట్లితరములు గ్రహింప వచ్చును.

ప్రకృతితః- అనుటచేఁ బ్రకృతి కలుగకుండ విభక్తులు చేరవు. గోవిందకొఱకు వనచేత- మొ॥ రీతి నుండవు.

ఈలక్షణము లేకున్నఁ గల్గునసర్థమునుగూర్చి తెలియవలసి యున్నది.

---

* సర్వం ప్రకృతేః-ప్రత్యయవిభక్త్యాదికం సర్వం ప్రకృతేః పరం స్యాత్.- ప్రకృతేః పరమ్ కిమ్, గోవింద కొఱకు వనచేత ఇతి న. సా.త్రి.శ.సన్ధి.68.

ఇతి. —(31)

ఇట్లని పుష్పదంతుఁడు పేర్కొనెను. హేమచంద్ర, పుష్పదంతులు పేర్కొన్నలక్షణము లింతటితో ముగిసినవి. ఇంకఁ బైనధర్వణుఁడు తనలక్షణములను జెప్పుచున్నాఁడు.

దీర్ఘాదిలోపధా త్పుంసి రు స్స్యా ద్వానేకతాపదే
***సర్వనామ్నాం చ నమ్బన్తా దన్య ద్గ్రాహ్యం విశేషతః -32**

62. దీర్ఘాదిలోపధా త్పుంసి రు స్స్యా ద్వానేకతాపదే[1]

అనేకతాపదే=బహుత్వార్థ(కపద)మునందు, పుంసి=పుంలింగమున, దీర్ఘ ఆదిలఉపధాత్=దీర్ఘము మొదటఁ గలలకారము ఉపధగాఁ గలిగినశబ్దముకంటెఁ బరముగా, వా=వికల్పముగా, రుః= రువర్ణము, స్యాత్=అగును.

అనేకతాపద మనఁగా నేకత్వార్థముకంటె నితరమున బహుత్వార్థకపదము. ఈకార్యము ప్రథమయందే యని లక్ష్యానుగుణముగ రువిధానముచేఁ దెలియవలెను. ప్రథమాబహుత్వమున నని తాత్పర్యము. ఉపధ (తుదివర్ణమునకు ముందువర్ణము) స్థానమున లకారము గల్గుట, ఉపధ యగునాలకారమునకుఁ బూర్వమునందు దీర్ఘము గలుగుట, పుంలింగమునందుండుట,యనులక్షణములు ప్రాతిపదిక కుండవలె.

దీర్ఘము పూర్వమునఁ గలిగినలకార ముపధగాఁ గలిగిన పుంలింగ(పురుషవాచక)శబ్దముకంటెఁ బరముగా ప్ర.బ.నందు వికల్పముగా రువర్ణము వచ్చును.

---

* ద్యాదిలోపధా ద్వా లో రః పుంసి- సా.త్రి శ.అ.79.
లా న్తస్య రురా జశ్శసోః. ఆం.కౌ.అ.24.
లాన్తా త్తు రురౌ తయోః క్రమేణ స్తః. చిం.అ.15.
బాలాదే ర్లోపధా ద్రో లః. పై.చం.వి.అ.30. 1. పరే- ప్రా.

బాల- ఇది పుంలింగశబ్దము, లోపధము. (బాల్ అ) అది దీర్ఘ పూర్వము. (బ్ -ఆల్ అ) దీనిపై ప్ర.బ.లో. 'సుప్లునుల- యను సూ.చే లువర్ణము ప్రాప్తించుచుండ దానిని బాధించి ప్రస్తుతసూ.చే రువర్ణము వచ్చి బాల+రు, డుజ్ఞోరుట్చ-బాలురు.

ప్రథమాబహుత్వమునందుఁ జెప్పినయీవర్ణము ద్వితీయాదు లలో బహుత్వమున రవర్ణమున కుపలక్షణ మై యట రవర్ణమును సాధించు నని తెలియవలెను. అనఁగా ద్వితీయాబహుత్వమున సుప్లు నుల యనులవర్ణమును బాధించి యీసూ.చే రవర్ణ మగు. బాలుర- తృతీయాదులలో 'చేతాదీనాం ప్రకృతి స్స్యా న్ని ర్లశ్చ' యని రవర్ణాంతము ప్రకృతియై బాలురచేత- మొ॥

దీర్ఘాది యనుటచే హ్రస్వాది కీకార్యము లేదు. నలులు ప్రబలులు- లోపధా త్తనుట లకారేతరోపధములకు లేదు. రాములు. పుంసి యనుటఁ బుంలింగేతరములకు లేదు. బాలలు- మొ॥.

వా యనుట నీకార్యము వికల్పము గావున రు(ర)వర్ణము రాని పక్షమున బాలులు- బాలులన్- అనురీతిగా నుండును. ఇట్టి రేఫము లేనిరూపములను దరువాతివ్యాకర్త లంగీకరింపలేదు. ప్రయోగప్రసిద్ధి యును లేదు.

లోపధా త్తని సామాన్యముగఁ జెప్పుటచే ధీశాలి, దయాళు మొద లగునదంతేతరశబ్దములపైఁ గూడ నీకార్యము వర్తిల్లును. ధీశాలురు, బుద్ధిశాలుర ననురీతిరూపములు మృగ్యములు. దయాళు రని మాత్రము గానవచ్చుటను జిన్నయసూరి ప్రస్తావించెను. (బాల. తత్స.38).

63. *సర్వనామ్నాం చ సమ్బన్ధా దన్య ద్గ్రాహ్యం విశేషతః.

---

* సర్వనామ్నో ఽన్యచ్చ గురోః- సర్వనామ్న స్సమ్బన్ధాన్త్రిపద స్యాదిలోపధశబ్దా త్పరస్య -- సా.త్రి.శ.అ.80.

విశేషతః=విశేష(వచన)ముల ననుసరించి, సర్వనామ్నామ్= సర్వనామశబ్దములకు, సమ్బన్ధాత్ చ = సంబంధించినట్టిశబ్దములకంటెఁ బరముగఁ గూడ, గ్రాహ్యమ్=పూర్వోక్తకార్యము, గ్రహింపఁదగు.

దీర్ఘాదిలోపధా త్పుంసి రు స్స్యా ద్వానేకతాపదే- యను పూర్వసూ. దీర్ఘపూర్వకలోపధశబ్దములకుఁ బైని బహుత్వమున రు(ర) చెప్పినది.

సర్వనామములతో (విశేషణవిశేష్యరూప మైన) సంబంధము గలిగినపు డితరశబ్దమునకుఁ బరముగఁ గూడ నారు(ర)వర్ణ మగు నని యీసూ. చెప్పు. అనఁగా సర్వనామసంబంధి యగుచో దీర్ఘపూర్వ లోపధము గాని (పుంలింగ)శబ్దమునకుఁ గూడ ప్ర.బ.లో రువర్ణ మగును. పూర్వమువలెనె ద్వితీయాదులలో దీనిచేతనె రవర్ణ మగు.

వారు మహాబలురు. మహాబలశబ్దము లోపధ మైన నుపధా లకారము దీర్ఘపూర్వకము గాకుండుటచే దీర్ఘాదిలోపధా త్పుంసి రు స్స్యా త్తనుపూర్వసూ.చే రువర్ణము రాదు. కాని వారు అనుసర్వ నామముతో సంబంధము గలిగియున్నది గావునఁ బ్రస్తుతసూ.చే. ప్ర.బ.లో రువర్ణ మయి 'మహాబలురు'. ఖలురన్- మొ॥

అథర్వణభారతే సంజయధృతరాష్ట్రసంవాదే-

అరయఁగ వా రెల్లరు ప్రబ
లురు గావున వారితో విరోధము మనకే (రలయతి)
ల రవ యిడఁగ సంధిఁ బం
పు రాచబెబ్బులి మ జేను బోయి మఱలెదన్.

అనునథర్వణుని ప్రయోగమును సా.త్రి.శ. చూపె.

దీర్ఘాది యనుపూర్వసూ.చే నగు వర్ణము వికల్పమే. తదనుగుణ ముగ నిదియు నట్లు వికల్పము. చ-విశేషతః అనుటఁబట్టి యిది

యింకను గ్వాచిత్కా మని చెప్పనవు. వారు మహాబలుల్ అనుట ప్రచురము.

అన్య త్తని సామాన్యముగాఁ జెప్పినను లకారేతరోపధము మున్నగువాని కీకార్యము లేదు. హ్రస్వపూర్వకలోపధ మగుపుంలింగ మునకె యీకార్యము. (సర్వనామసంబంధము నట్లుంచి) దీర్ఘపూర్వకముతోపాటు హ్రస్వపూర్వకమునకును నీకార్యము గల్గుటచేత నేమొ చిం ప్రభృతుల హ్రస్వదీర్ఘవివక్ష లేక 'లాన్తా త్తు రురా'యని చెప్పఁబడె.[1] కాని హ్రస్వపూర్వలోపధముపై నీకార్య మితరప్రయోగముల లే దేమొ. సూరి యిట్టివాని నంగీకరింపలేదు.

ముప్రత్యయః ప్రకృతివ ల్లోపో మో దీర్ఘ ఏవ లోప్యః
ద్యోభూనావాం జీవ ద్రూప మసన్తానా మతా మివ. —33

64. ముప్రత్యయః ప్రకృతివత్.

ముప్రత్యయః='ము' అనుప్రత్యయము, ప్రకృతివత్=ప్రకృతి వంటిది.

ముప్రత్యయ మనఁగా ముప్రత్యయ మంతమునందుఁ గలిగిన శబ్దము. ప్రత్యయగ్రహణే తదాదే స్తద న్తస్య చ గ్రహణమ్మని యాద్య పరిభాష. విభక్తి(మొ॥)ప్రత్యయము చేరుటకుఁ దగినమూలశబ్దము ప్రకృతి. ముప్రత్యయాంత మగుశబ్ద మిట్లు ప్రథమాబహువచనాది విభక్తులు చేరుటకు మూల మై ప్రకృతివంటి దగు నని సూత్రార్థము.

'నపుంసకే సుసో ము స్స్యా' త్తని నపుంసకములకుఁ బైని ప్ర.ఏ.లో ముప్రత్యయ మగును. ము(ప్ర.ఏ.)ప్రత్యయాంతము పదము

1. అపి చ అన్నంభట్టారకవ్యాకరణే 'లాన్తా త్తు రురా తయో' రితి రావణీయసూత్రే సకలభాషావాగనుశాసనే నోక్తత్వా చ్ఛ హ్రస్వాదిలోపధప్రయోగో ఽయ మపి సాధురేవ- సా.త్రి.శ.అ.80. వివరణము.

1.(లుప్తేమో శ్శీర్ష-మద్రాసుప్రతి) లుప్తే మోటీర్ష-(ఆం.సా.ప.-ప్రతి.) త్రా.

గాన నీక దానిపై విభక్తులు చేరవు. కాని వనములు. వనముచేత నిత్యాదిగ మువర్ణాంతముపై విభక్తులు గానవచ్చు.

ప్ర.ఏ అగుముప్రత్యయ మంతమందుఁ గలది ప్రకృతి వంటి దగు ననుటలోఁ దాత్పర్యము, ప్ర.ఏ.ఇతరవిభక్తులసందర్భమున ప్రకృతి ముప్రత్యయాంతము వంటి దగును ననఁగా ప్ర.ఏ.ఇతరవిభక్తులలో నపుంసకలింగప్రాతిపదికలకుఁ బరముగాఁ బ్రకృత్యవయవముగా ముప్రత్యయము వచ్చి చేరుట యీసూ.కుఁ బ్రయోజనము గావలెను. ప్రకృతిశ్చ-(31) యనుచోఁ బ్రకృతిగాఁ జెప్పి యిటఁ బ్రకృతివత్తనుటలో (పునరుక్తియు) విరోధము గల్గె ననిపించెడి.[1]

65. *లోపో మో దీర్ఘ ఏవ ల్నోః.

ల్నోః ఏవ=లకారము, నకారమును బరమగునపుడు మాత్రమే, మోః=మువర్ణమునకు, లోపః=లోపము, దీర్ఘః=(తత్పూర్వస్వరము నకు) దీర్ఘ మగును.

---

1. అటఁ బ్రకృతే శ్చ యని చెప్పిన- ప్రకృతే శ్చ ముతో ద్రుతః క్వంద్వోః (31, 32) అనున దొక సూత్రమై -క్వంద్వోః ప్రకృతేః ముతః చ -ద్రుతః అని యన్వయము -(చశబ్దముచే విష్ణువునందు, రాజానకు, ఇంద్రజిత్తునందు -ఇత్యాదులలోను ద్రుతము సాధింపఁబడు- నది ప్రయోజనమె.) కాని యిప్పుడును ముప్రత్యయము ప్రకృతి యగుట (ప్రకృతి యగుమువర్ణముకంటె ననుటచే) చెప్పఁబడె. ఈవిరోధ మప్పక్షమునను దప్పదు. (క్వంద్వోః అనుటచేతనె ముందటి'ము' ప్రకృతియో ప్రకృతివంటిదో యగుట స్పష్టము. ప్రకృతేః అనువిశేషణ మేల?) ముందుగా మువర్ణకము ప్రకృతి యగుట చెప్పి యాపిదప దానిపై నగు(ద్రుత)కార్యముఁ జెప్పుట సక్రమము. కాన వ్రాఁతప్రతులం దున్న 'ప్రకృతి శ్చ' యనుపాఠమె తత్కర్త యుద్దేశించె ననఁదగు. అయిన నిటఁ బ్రకృతివత్ అను టేమి? అంతర్యమునకై పరిశోధింపవలె.

* ల్నో ర్వ్యతో ల్లుగ్గి ణోమచస్త్రిస్య. సా.త్రి.శ.అ.77.

క్వచి న్నో ల్లు గ్విభక్తౌ, దీర్ఘ శ్చాతః. అం.కౌ.అ.52,53.

వికృతౌ క్వచి చ్చ లోపో మో దీర్ఘ శ్చాత ఆదిమస్య భవేత్. చిం.అ.42.

లకారమును, నకారమును బర మగునపుడే ముందటిమువర్ణమునకు లోపము, దీర్ఘము వచ్చును. మువర్ణము లోపించును (అపుడే దీర్ఘ మగు నని గ్రహింపవలె.) గావున నిటఁ జెప్పినదీర్ఘము, మువర్ణకము లోపింపఁగా మిగిలిన ప్రాతిపదికముతుది 'అ'త్వమునకె (మూ.29 సూ.) యగు. ముప్రత్యయః ప్రకృతివ త్తనుపూర్వలక్షణము ననుసరించి యిట మోః అనఁగా,నాముర్ణకము గలచోటనె యీ కార్యము. (కావునవె దీర్ఘ మత్వమునకు) కాఁగా నీమువర్ణమునకుఁ బర మగు లకారము ప్రథమాదిబహువచన(లు-ల)మగు.నకారము షష్ఠ్యేకవచనమున 'న' సప్తమీనవర్ణకము. వనమునకు, వనమున. (వనమును అని ద్వితీయలోను నకారము గలదు. కాని యట నీకార్యము లేదు.) లకారనకారము లన 'లులన' యనునవె.

లకారనకారము(లులన)లు పర మగుచుండఁగా వానికిఁ బూర్వమున నున్న(ప్రకృతి యగు) ముప్రత్యయము లోపించును. (దానికి ముం దున్న)అత్త్వమునకు దీర్ఘము వచ్చును.

'వనములు'- ఇట లకారము పర మైనది గావున నీసూ.చే మువర్ణము లోపించి (వన+లు)ముందటియత్తునకు దీర్ఘ మై వనాలు అని యగు. ఇట్లె భిక్షమునకు ననుచో భిక్షానకు. వనమున- వనాన. మొ॥.

ఈకార్యములు గలుగని వనములు- అనురీతిరూపములును గలవు. ఇవెప్రచుర మని పెక్కురు లాక్షణికులు. సా.త్రి.శ.లోను వికల్ప మని యేని జెప్పకయె యీకార్యములు గలుగనిరూపము లుదాహరింపఁబడె.[1]

---

1. లుప్తే మోః, లుప్తే మౌ యనుప్రా.పాఠములు సమానముగ నున్న లుప్తే యను దానింబట్టి లుప్తే మౌ యన్న దసలు పాఠముగాఁ జెప్పిన- ల్పోః మౌ లుప్తే, ఏవ దీర్ఘః అనుచొప్పున దీర్ఘము-ము లోపించినపుడె(అందువేముందటిఅత్తునకె)యనుటచే లోపింపకుండియుఁ గల దనియు నపుడు దీర్ఘము రా దనియు నర్థము గగ్గి వనములు

ఏవశబ్దము నకు బదులుపూర్వస్వరమున(అతః)కని చెప్పిన బాగుండెడి దేమొ.)చే లులనలు పర మగునపుడే, కాన వనము, వనముచేత-ఇత్యాదుల నీకార్యము గల్గదు.

విక్రుతౌ క్వచి చ్ఛ లోపో మోః, అనుచిం.లక్షణమున క్వచిత్తని యుండె. 'క్వచి న్నో శ్లగ్విభక్తౌ' యని ఆం.కౌ. విభక్తౌ యని సామాన్యముగఁ జెప్పె. దీనివలన వనము, వనముచేత ఇత్యాదులందును నీకార్యమునకుఁ బ్రసక్తి గలదు. ఈలక్షణములకు మూలమగుప్రాచీనలక్షణము దేనినో చూచినయథర్వణుఁడు విభక్తిసామాన్యము గాక లకారనకారము(లులన)లు పర మగునపుడు మాత్రమె యగు నని నియమించుటకై ఏవశబ్దము ప్రయోగించె నేమొ.

66. *ద్యోభూనావాం జీవ ద్రూపమ్.

అనురీతివి లక్షణసిద్ధము లగు. ఈయర్థము ముత్వ మైన దీర్ఘ మైనఁ జెల్లు కవిశ. 408(ననుటకు మూల మగుపూర్వాభిప్రాయమును దిరస్కరించు. (వనాములు అని కాదు.)

'ము' లోప మిట వేఱుగాఁ జెప్పఁబడమి లుప్తే యన్నసామర్థ్యమున దీనిచేతనె యగు నని చెప్పవచ్చు. కాని (ఇది యథర్వణుఁ డుద్దేశించెనా?) ల్నోః మౌ లుప్తే ఏవ దీర్ఘ - అనుచో లులనేతరము పర మైన ములోపము లేకున్నను దీర్ఘమై వనాము అనురీతిని గావలసివచ్చునా యని యొకసందేహము.

కావ లుప్తే 'మో ర్దీర్ఘ' యనుమద్రాసుప్రతిపాఠమునుబట్టి లుప్తే యనుచో లోపో యని యుండఁదగు ననిపించె. సా.త్రి.శ.ప్రభృతు లగునితరవ్యాకరణములు నిట్లె సూచించెడిని. వికల్ప మని చెప్పఁదగినలక్షణము లట్లు చెప్పఁబడకుంట యిటఁ గొన్నియెడల (1-27మొ॥) లేకపోలేదు.

***జీవ న్నావః పుష్పద న్తస్య, భూద్యోదీనాం చ- సా.త్రి.శ.అ.71,72.**
జీవ ద్ద్యాదివోః. ఆం.కౌ.అ.79, భూదిహో స్తు జౌ య త్తత్-చిం.అ.64.
I. ద్యోభూనౌనాం. ఆం.సా.వ. ను.
ద్యావాభువావాం(వోపి)జీవద్రూప మనాంతానా మితా మివ- అని ఆం.వ్యా.వి. మొత్త మొకసూ. చేసి. యిద్వత్కార్యమును వివరించె.(I.222).

ద్యోభూనావామ్ = ద్యో, భూ, నౌ యనుశబ్దములయొక్క, రూపమ్ = (తెలుఁగున ప్రాతిపదిక మగు) రూపము, జీవత్ = ఙి ప్రత్యయాంతమువలె నుండును.

ఙి యనునది సంస్కృతమున సప్తమియం దేకవచనము. ఙి యన జ్యంతము. ద్యో భూ, నౌ యనుశబ్దములకు సంస్కృతమున వానికి సప్తమ్యేకవచనమునం దుండురూపమువంటిరూపము తెలుఁగున ప్రకృతి యగును.

ద్యోశబ్ద మోకారాంతము. దీనికి సంస్కృతమున సప్తమ్యేక వచనమునందు 'దివి' యనురూప ముండును. దీనితో సమమైన దనఁగా నక్షరక్రమమున నట్లె యుండునది (సప్తమ్యర్థము లేనిది) 'దివి' యనునది తెలుఁగున ప్రాతిపదిక మగును. ద్యో యనునోకా రాంతశబ్దమునకుఁ దెలుఁగున ప్రాతిపదికము దివి యనురూపముతో నుండును.

ఇట్లె- 'భూ'- ఊకారాంతము 'భువి' సంస్కృతసప్తమ్యేకవచ నాంతము. ఆరూపమువంటి 'భువి' యనురూపము తెలుఁగున ప్రాతి పదికము.

'నౌ' శబ్ద మౌకారాంతము. నావి, సంస్కృతసప్తమ్యేకవచ నాంతము. దానివంటి'నావి'యనురూపము తెనుఁగున ప్రాతిపదిక.

సంస్కృతసప్తమ్యేకవచనాంతములు పదములు. అక్షరక్రమ మున మాత్ర మట్లుండి సప్తమ్యర్థము లేక ప్రాతిపదికార్థమును మాత్రమునె గలిగిన పగుట దివి, భువి నావి యను(తెలుఁగు)ప్రాతి పదికరూపములు (సంస్కృత)సప్తమ్యేకవచనాంతమువంటివె (జీవత్) కాని (సంస్కృత) సప్తమ్యేకావచనాంతములు గా వని వత్ఛబ్దము నిరూపించు,

కాఁగా ద్యో, భూ, నౌ-అను సంస్కృత ప్రాతిపదికము లదే రూప మునఁ దెలుఁగునఁ బ్రయోగింపఁబడవు.

దివి- భువి-నావి- యనునవి యిదంతములు గావున హరి మొ॥ నికారాంతములకువలె నాయావిభక్తులయందు రూపము లందు.

ద్యోశబ్దమునకుఁ బ్రస్తుతసూ.చే దివి యని ప్రాతిపదిక.దీనిపై ప్ర.ఏ.లో సుస్‌లునుల- యని సుస్. దివి + సుస్. ము జ్ఞ్సః పుంసి యని ముఙ్. 'ఇదన్తానాం ముఙో నో శ్చ లోపః, అని లోపము- దివి. ప్రథమైకవచనాంతము. ఇట్లె యితరవిభక్తుల-దివులు, దివిచేత- మొ॥

భూశబ్దము పృథ్వీ యనునర్థమున మాత్రమె భువి యనురూప ముతోఁ దెనుఁగునఁ బ్రాతిపదిక మగు నని యితరవ్యాకరణములనుండి తెలియవచ్చును.

భూశబ్దమున కీ.సూ.చే. భువి ప్రాతిపదిక. ద్వి.ఏ.వివక్షలో సుప్లునుల-యని నువర్ణము. భువి+ను (ఇదన్తానాం ముఙో నో శ్చ లోపః- అని ను లోపించి భువి.) కో ర్నో రిత్వ మితః అని యిత్వ మైన- భువిని.

ఇట్లె నౌశబ్దమున కీసూ.చే నావి ప్రకృతి- షష్ఠ్యేకవచన వివక్షలో సుప్లునుల అని కుప్రత్యయము-నావి+కు -కో శ్చ కిః(కోర్నో రిత్వ మితః) అని నావికి- నని యవు.

బహుత్వమున వీని యిత్వమునకు ఉత్వ మై- దివుల భువుల- మొ॥

ద్వితీయాంతము లగు దివి- దివుల- ననురీతివె తృతీయాదు లందుఁ బ్రకృతులై దివిచేత, దివులయందు మొ॥

వీనిలో దివి, భువి యనురూపములు ప్రసిద్ధములె. నౌశబ్దము నకు 'నావ'-యని యదంతరూపము ప్రసిద్ధము. నావియుఁ గల దనుట కొండఅనుతముగా (బాల.తత్స.63) సూరి ప్రస్తావించెను. దాని

కాధార మీయాథర్వణమును గావచ్చు. ఇది పుష్పదంతమతముగా సా.త్రి.శ. అథర్వణునకుఁ బూర్వము పుష్పదంతుఁడే యిట్లు చెప్ప నథర్వణుఁ డది యామోదించె నంతియ గాదు.

నయమూర రాఘవుండు నా
వి యెక్కి- వడి జాహ్నవీశైవలినిన్
జయజయ యని వినువీథుల
వియచ్చరులు సన్నుతింప వేడుకతోడన్'-

అని తన భారతమున నరణ్యపర్వమున యతిస్థలమునఁ బ్రయోగించె. (సా.త్రి.శ.అ.71.)

ద్వ్యో (ఓదంత)శబ్దము తెలుఁగునఁ బ్రయోగింపఁబడ దని కొందఱమతము (వ్యా.సం.స.614,676.)

67. *అసన్తానా మతా మివ.

అసన్తానామ్=అస్ అనునది చివరఁ గలిగినశబ్దములకు, అతామ్ ఇవ=అదంతములకువలె, (కార్యములు) అగును.

ఇది హలంత(సంస్కృత)శబ్దములవిషయము. అసంత మనఁ జివర సకారమును దానికిఁ బూర్వమునందు అత్వమును,గలిగినశబ్దము. అంగిరస్, ఉరస్- మొ॥ అతామ్ అనఁగా నదంతముల కని యర్థము. (ఇతా మి వేస్వన్తానామ్)అసంతములకు నదంతములకువలెఁ గార్యము లగును. 'అదంత'కార్యవిధానసామర్థ్యముచే నసంతము లదంతము లగు నన్నఁగాఁ దుదిసకారము లోపించు. అపుడు వానికి సహజముగా నదంతము లైనవానికివలె నాయాకార్యము లగును. పలింగము లగు

---

* అద్వ దస న్తస్య. సా.త్రి.శ.హ.20.
సాన్తాదపయః ప్రభృతే స్లోపః. చిం.హ.9: అం.కౌ.హ.14.
వ స్యాపయః ప్రభృతే ర్లుక్- వై.చం.వి.34.

(అసంత)శబ్దముల కాలింగము లగు(అదంత)శబ్దములకువలెఁ గార్యము లగును.

అంగిరస్- ఇది యసంత(పుంలింగ)ము. కానఁ బ్రస్తుతసూ.చే సకారము లోపించి-అంగిర. ఇది పుంలింగము గాన నదంతపుంలింగము వలెఁ గార్యము-

అంగిర+సుస్- డు ర్నసః పుంసి-, డుఙ్లో రు ట్చ- అంగిరుఁడు.

అంగిర+ను- సిర్నో- అంగిరుసి-

ఇట్లె అంగిరుచేత,(13) అంగిరునిచేత, అంగిరులచేత(13) మొ॥

అప్సరస్- ఈసూ.చే అప్సర. ఇది స్త్రీలింగము గాన స్త్రియా మ స్త్యేకవచనే.అప్సర- ఇతరవిభక్తులలో అప్సరలు,అప్సరల-మొ॥

మనస్- ఈసూ.చే మన- ఇది నపుంసకలింగము గాన నదంత నపుంసకమునకువలెఁ గార్యము.

మన(స్) మన+సుస్ నపుంసకే సుసో ము స్స్యాత్- మనము మనములు. (ప్రకృతి శ్చ) మనమునకు, మనమునందు. (ముతో ద్రుతః క్వందోః) మొ॥

'పయస్' మొదలగువాని కీకార్యము లేదు. పయస్సు-మొ. ఈయంశ మిట స్పృశింపఁబడినట్లు గానరాదు. కాని చిం. ప్రభృతులఁ గలదు. అథర్వణునకుఁ బూర్వ మెవ్వ రేని జెప్పిరో లేదో.

ద్విత్వాభావః క్వచిద్ జ్ఞేయ ఇత్యాదౌ తత్సమా మతా. —34

68. ***ద్విత్వాభావః క్వచిద్ జ్ఞేయః.**

---

* ద్వే ర్లు గ్వా మనఃప్రభృతేః. ద్విబు గ్వయసః కణ్వస్య. సా.త్రి.శ.హ.21,24.

అసన్తానామ్ = అస్ అనునది చివరఁ గలశబ్దములకు, క్వచిత్ = కొన్ని యెడల, ద్విత్వాభావః = ద్విత్వము లేకుండుట, జ్ఞేయః = తెలియఁదగినది.

అసన్తానా మతా మివ. యనుపూర్వసూ.నుండి అసన్తానా మనునది యిం దనువర్తించు. అసంతము లగుశబ్దములకుఁ గొన్ని యెడల ద్విత్వము లే(రా)కుండుటయుఁ గలదు. కొందఱు ద్విత్వమునకు లోపమును జెప్పిరి. (సా.త్రి.శ.హా.21)

ద్విత్వం స్యా దేకవచనే హలన్తానా మ్మనుసూ. హలంతశబ్దములతుదిహల్లునకు (పై సుస్సునకు) ద్విత్వమును విధించుచున్నది. ఆద్విత్వ మిట నివారింపఁబడుటనుబట్టి యది యిచటఁ బ్రాప్తించుచున్నది. అసన్తానా మతా మివ. యనుపూర్వసూ.చే నదంతములకు (సకారలోపము) నిత్యము గాదు. అనఁగా నీద్విత్వాభావవిధాన సామర్థ్యముచే అసంతము లగుకొన్నిశబ్దము లదంతకార్యము (సకార లోపము) పొందకుండుట గల దనునర్థము జ్ఞాపిత మవు. దీనివలన మనస్ మొద లగువానిసకారము(లోపింపక) ద్విత్వం స్యా దేకవచనే యని ద్విత్వము నిత్యముగాఁ గల్గు చుండఁగాఁ బ్రస్తుతసూ.చే నొక పక్షమున ద్విత్వము గలుగక(తతోఽప్యతా యని యుత్వము మాత్ర మయి) 'మనసు' అనురీతి నగును. మనసు, వయసును మొ॥ ద్విత్వాభావ మొక్కటి విధింపఁబడెఁ గాన నుత్వము మాత్రము తప్పక వచ్చు.

సూ.లోనిక్వచిచ్ఛబ్దముచే ద్విత్వాభావము కొన్నియెడలనె. అవి మనః ప్రభృతులుగా నితరలాక్షణికులు పేర్కొనిరి. కావున ఉరస్, వక్షస్, మొ॥వానిసకారమునకు ద్విత్వమును నిత్యమె. ఉరస్సు- వక్షస్సు (అర్చిస్సు- ధనుస్సు- మొ॥).

క్వచిచ్ఛబ్దము చేతనె మనఃప్రభృతుల(సకారమున)కు ద్విత్వా

భావము నిత్యముగా దనియుఁ దెలియవలె. అపు డదంతకార్యముతో- మనము, ద్విత్వాభావముతో మనసు, ద్విత్వముతో మనస్సు అనురీతిగా మనఃప్రభృతులకు మూఁ డేసిరూపము లగును.

ఈసూ.చే జ్ఞాపిత మైనయర్థము (అదంతకార్యము కొన్నిటికిఁ గలుగ దనఁగా సకారము లోపింపదు.) వలనఁ బయస్ మొ॥ శబ్దముల కదంతకార్యము నిత్యముగా లే (సకార మసలు లోపింపదు) దని గ్రహించిన పయము, వయ మనురీతిరూపములు వారింపఁబడి పయస్సు, వయస్సు అనురీతిగా సకారముతోనె యుండును.

అంగిరస్- మొ॥ పుంలింగశబ్దములకు నిట్టిస్థితి గల్గఁగా అంగిరస్సు, ఊర్ధ్వరేతస్సు అనురీతిరూపములు గూడ నేర్పడు. (ఇట్టి వాధునికప్రయోగము లున్నవి.) జాతవేదస్సు, జాతవేదసు, జాతవేదసుఁడిత్యాదిగా నృసింహకవి సా.త్రి.శ.లో నిట నుదాహరించె. 'ద్విత్వాభావః క్వచి' త్తనుసీలతుణముచేఁ బుంలింగశబ్దములకును నీకార్యమగు నని చెప్పవలె.

69. ఇత్యాదౌ తత్సమా మతా.

ఇత్యాదౌ=ఈమొద లగువానియందు,తత్సమా=తత్సమముల ప్రక్రియ, మతా=సమ్మతము.

పైని బేర్కొనఁబడినది మొద లగులక్షణమునఁ దత్సమశబ్దముల ప్రక్రియసమ్మత మైయున్న దనఁగా నింతతోఁ దత్సమప్రక్రియ ముగింపఁబడినది.

'ఇత్యాదౌ' యనుటచే నిటఁ జెప్పక యితరవ్యాకరణములందుఁ జెప్పఁబడినదియు, నింకను జెప్పవలసినదియు నగుతత్సమప్రక్రియయును గల దని తాత్పర్యము.

ఈకాండమున 'రలయోగే ళ్ళః, ద్వితీయాయాః రలోపధా

ట్టిజీ ఖా, మొ॥ కొన్ని హేమచంద్రునిలక్షణము లచ్చతెనుఁగుశబ్దము లకు సంబంధించినవి. మిగిలినది తత్సమప్రక్రియయె. కాని అజంత, హలంతవిషయము లొకక్రమమునఁ జెప్పి (క్లీబాదీనాం తు పూర్వవత్)పిదప హేమచంద్రోక్తులతో నారంభ మై యింతవఱకుఁ దత్సమ విషయమె కలగాయపులగముగాఁ జెప్పఁబడుట యొకవిశేషము.తిరిగి చివర సకారాంతప్రక్రియ హలంతములకుఁ జెందినది.

ఇయ్యవి తత్సమవిశేషవిధు లనఁదగునా?మొత్తముపైఁ దత్సమ ప్రక్రియ యింతట ముగింపఁబడె.

***ఇతి శ్రీచతుష్షష్టికలాధురీణాథర్వణాచార్యవిరచితే**
త్రిలిఙ్గశబ్దానుశాసనే తృతీయః కాణ్డః

ఇది యఱువదినాలుగుకళలనేర్పరి యగునథర్వణాచార్యునిచే రచింపఁబడినత్రిలింగశబ్దానుశాసనమున మూఁడవకాండము.

(తత్సమప్రకరణము)

---

1. తత్సమస్యాధికారో ఒథ- (3-19శ్లో) యని ప్రారంభించినతత్సమలక్షణము **ఇత్యాదౌ తత్సమా మతా** యనునిచట ముగియుట యుక్త మని వ్రా.లకు భిన్నమ మైనఁ (శ్లోకమధ్యమున నైన) దృతీయకాండాంతగద్య యిటఁ గూర్పఁబడె. **ఇట 47,48** మొ॥ తత్సమేతరవిధు లైనఁ బిదపఁ దద్భవదేశ్యప్రకరణమున **13,14** మొ॥ **తత్సమవిధులు.** తద్భవానాం పరో విధిః (3-19శ్లో) అనుటనుబట్టి **తద్భవాదిపదానాం తు-** అని యారంభింపఁబడినమిగిలినలక్షణము 4కాండగాఁ గూర్పఁబడె. తత్సమ తద్భవాదివిధు లెల్ల నొక(3)కాండముగాఁ గూర్చుటయు ముందటియాంధ్రభాషోత్పత్తి ప్రకారకథనమునకు, 4కాండచివరియాంధ్రభాషాప్రాశస్త్యవర్ణనమునకు ననుగుణమె. (శబ్దపరిచ్ఛేదము.) అపుడు ఆం.సా.ప.ప్రతియందువలె నిందుఁ దొమ్మిదె కాండ లగు. (మద్రాసుప్రతిలోఁ గాండలు పది.)

వ్రాఁతపతులలోఁ గాండలవిభాగమున నొకచోఁ గననవునీషద్భేద మాధార ముగా నిట మార్పు చేయఁబడె. సాహస మగునా? విచారింపవలె.

చతుర్థః కాణ్డః

(తద్భవదేశ్యప్రకరణమ్)

[1] తద్భవాదిపదానాం తు నిత్యాఋన్తా త్రిషు ధ్రువమ్. —1

1. తద్భవాదిపదానాం తు.

తద్భవాదిపదానామ్, తు = తద్భవములు మొద లగువాని ప్రక్రియ యన్నంతకుఁ జెప్పఁబడుచున్నది.

'ఇత్యాదౌ తత్సమా మతా' యని యింతకుఁ బూర్వము తత్సమముల ప్రక్రియ ముగిసినట్లు చెప్పెను. కాఁగాఁ దద్భవములు మొ॥వాని ప్రక్రియ యిటఁ జెప్పఁబడుచున్నది. 'తద్భవాది'యనుచో నాదిశబ్దముచే సా.త్రి.శ. (చూ.2.సూ.అథసూచిక.) ననుసరించి దేశ్యము గ్రహింపవలెను.

తత్సమం తద్భవం దేశ్యం గ్రామ్యం చేతి చతుర్విధ- (1-16) మ్మనిఁ జెప్పఁబడిననాలుగు విధములఁ దత్సమములఁ గూర్చి చెప్పెఁ గాన మిగిలినవి తద్భవదేశ్యగ్రామ్యములు. అందు గ్రామ్య మలక్షణము(1-25) మిగిలినది తద్భవమును, దేశ్యము ననునవి రెండు. 'తద్భవాది' యనుచోఁ దద్భవ ముచ్చరింపఁబడె. కాన మిగిలిన యాది శబ్దముచే బోధింపఁబడునది (మిగిలిన)దేశ్యమె. అచ్ఛం స్యా త్పుశ్చ మం చేతి పరే యని చెప్పినయచ్ఛ- తజ్జం హి వస్తుతః (1-18) (చూ.7-1) ఏకదేశతద్భవాదులు (2-21)తద్భవభేదములే గాన వానికి విశేషపరిగణన మిట నిక్కఱ లేదు.

---

1. ఇది శ్లోకార్థము పూర్వార్థము పూర్వప్రకరణమున. క్రమమునకై యిట దీనికి సంఖ్య చూపఁబడె.

కాఁగాఁ దద్భవాదు లనఁ దద్భవములును, దేశ్యములు. (ఇదే యచ్చతెనుఁ గని పెక్కురమతము.) సమస్తవికృతం తజ్జం సావర్ణ్యాత్సంస్కృతోద్భవమ్, దేశ్యం త్వశేషతః (1-20,22) అని వీనిలక్షణ మింతకు ముందె చెప్పె.

2. *నిత్యాజన్తాస్త్రిషు ధ్రువమ్.

త్రిషు=మూఁడులింగములయందును, ధ్రువమ్=నిశ్చయముగా, నిత్యఅచ్ అన్తాః=నిత్యముగాఁ జివర నచ్చు గలిగినవే యగును.

తద్భవాదిపదానాం తు అనుపూర్వలక్షణము ననుసరించి యీవిధి తద్భవదేశ్యశబ్దములకు సంబంధించినది. ఇవి (తద్భవదేశ్యశబ్దములు) పుం,స్త్రీ,నపుంసకలింగములు మూఁటను నిత్యముగాఁ (అనఁగా నెల్లశబ్దములు నని యభిప్రాయము గావచ్చు.) జివర నచ్చు గలిగినవి మాత్రమె యగు.

తెలుఁగుశబ్దములకు లింగము లేదనుట సరిగా దనియు(3-11.శ్లో) డుజ్,అక్,ము ప్రత్యయములచేఁ దెలుఁగుశబ్దములలింగము లోకము ననుసరించి తెలియవలె (3-12) ననియు నథర్వణుఁ డింతకు మునుపు చెప్పె. ఇట్లు [1] తెలుఁగుశబ్దములు మూఁడులింగముల నుంట నిరూపితము.

పూర్వము తత్సమప్రకరణమున నజంతహలంతశబ్దములప్రక్రియ చెప్పఁబడె. సంస్కృత(సమ)మునవలెఁ దద్భవదేశ్యశబ్దములు హలంతములు లేవెల్లవియును నజంతముచే కావునఁ దద్భవదేశ్యప్రకరణమున నజంతప్రక్రియమాత్రమె యుండు నని చెప్పుట దీనికిఁ బ్రయోజనము. 'సింగఁడు, తండ్రి, 'అల్లు'ఁడు. అక్క,సున్నము, ఇల్లె అన్న, తల్లి, పేరు, వదినె, మొ॥.

---

* త్రిషు తజ్జాదయః- తద్భవదేశ్యశబ్దా స్త్రిషు లిఙ్గేషు నిత్యాజన్తా స్స్యుః. అక్కన అప్పని మేషు. సా.త్రి.శ.కార 30.

సింగాదయో ఽప్యదన్తా స్స్యు రల్లాద్యా గురుశబ్దవత్

ఇదన్తానాం చోక్త మేవ దేశ్యదీర్ఘా త్సుస స్తు లుక్. —2

3. *సింగాదయో ఽప్యదన్తా స్స్యుః.

అపి=ఇఁక, సింగఆదయః = సింగ-మొ॥ తద్భవ దేశ్యశబ్దములు, అదన్తాః(ఇవ) = హ్రస్వ మగుఅకారము చివరఁ గలిగినశబ్దములకు వలె, నాయారూపములను బొందునవి (అదంతములై) స్యుః=అగును.

అపిశబ్ద మిట సముచ్చయార్థకము. అల్లాద్యా గురుశబ్దవ త్తనుతరువాతిసూ.బట్టి యిట 'అదన్తాః' అనుచో 'ఇవ'శబ్దము నధ్యాహారము చేసికొనఁదగు నని తోఁచెడి. తత్సమప్రక్రియాక్రమము ననుసరించియుఁ, బిదప, స్త్రియాం, క్లీబే యని స్త్రీనపుంసకలింగశబ్దములనుగూర్చి వేఱుగాఁ బ్రస్తావించుటనుబట్టియు నీయది పుంలింగ శబ్దములకు సంబంధించిన దని గ్రహింపవచ్చును[1] కాఁగా-

'నిత్యాజన్తా త్రిషు'- అని పూర్వము చెప్పినదానిలో- మొదటఁ బుంలింగము లయిన- సింగ మొద లగుతద్భవదేశ్యశబ్దము లదంత సంస్కృత (సమ) శబ్దములకువలె (నాయాకార్యములను బొందిన) రూపము గల వై యుండును.

అల్లాద్యా గురుశబ్దవ త్తన్న ట్లిట నద్వత్- (సింగాదే రద్వత్ అని సా.త్రి.శ.లక్షణము) అనురీతిని జెప్పక 'అదన్తా స్స్యుః'అనుటచే వీనియదంతత విభక్త్యంతరూపమునను నిలిచియుండు ననియు, ననఁగా రాముఁడు రాముని అనురీతిని దత్సమశబ్దములఁ గలుగు ఉ(ట్టు)త్వము సింగాదులకుఁ గలుగ దనియుఁ జెప్పనగును.

---

* సింగాదే రద్వత్- సింగాదిగణ స్యాకారాంతనపుంసకలింగవ త్కార్యం స్యాత్. సింగము. సా.త్రి.శ.కార.31.

1. నృసింహకవి నపుంసకములకువలె నని చెప్పి సింగము అనురీతి నుదాహరించుట చింత్యము.

సింగ యనుపుంలింగ(పురుషవాచక)శబ్దముపై ప్ర.ఏ.లో సుప్సులు- యని సుస్ సింగ+సుస్. ఈసూ.చే నదంతపుంలింగసంస్కృత శబ్దములకువలె, 'డు ఙ్నసః పుంసి' యని డు జ్ఞగును. ఇచట అదన్తా స్స్యుః అన్న సామర్థ్యముచే 'డుఙ్లో రు ట్చ' యని యుట్టుమాత్రము రాక సింగండు. (జీదనుస్వారశ్చ)సింగఁడు (అనునాసికశ్చ).

సింగ+సు- నిర్నోః- సింగని. తృతీయాదులలో సింగనిచేత మొ॥ రాముచేత అనురీతిని సింగచేత నని యుండ దని లక్ష్యానుగుణముగ గుర్తింపవలె. బహువచనరూపములను పైని పేర్కొనుచున్నాఁడు.

4. *అల్లాద్యాః గురుశబ్దవత్.

అల్లుఆద్యాః=అల్లు మొ॥శబ్దములు గురుశబ్దవత్ = గురు అను శబ్దమునకువలె రూపము లందును.

పూర్వసూత్ర మదంత పుంలింగ(పురుషవాచకములును)లగు తద్భవదేశ్యశబ్దములనుగూర్చి పేర్కొన్నది. ఇట నుదంతపుంలింగ (పురుషవాచక)ములనుగూర్చి చెప్పఁబడుచున్నది.

అల్లు మొ॥ ఉదంత పుంలింగ(పురుషవాచక)తద్భవదేశ్యశబ్దములకు,గురు అనునుదంతపుంలింగసంస్కృత(సమ)శబ్దముతో సమానముగా నాయయికార్యములతో నాయారూపము లగును. ఉదన్తానాం వు స్సుస స్స్య ద్వా, లోప శ్చ, డుజ స్తథా అనులక్షణములఁబట్టి వు, డుప్రత్యయములు వానికి లోపము మొ॥ కార్యము లగును.

అల్లుశబ్దముపై ప్ర.ఏ. సుస్. అల్లు+సుస్. ఈసూ.ననుసరించి ఉదన్తానాం వు స్సుస స్స్య ద్వా యనుసూ.చే వువర్ణక మైన- అల్లువు. వికల్పము గాన 'వు' రానిచో డు ఙ్నసః పుంసి యని డు జ్ఞయి అల్లుఁడు. లోప శ్చ, యనుసూ.చే వువర్ణమును, డుజ స్తథా యను

---

* మహదుద్వ దల్లాదేః- అల్లాదిగణస్య మహదుదన్తవ త్కార్యం స్యాత్.
అల్లు- అల్లుఁడు- అల్లువు సా.త్రి.శ.అ.89.

సూ. చే ముఙ్ఞను లోపించుపక్షమున అల్లు అనియు నగు. ఇట్లే యితర విభక్తులలో అల్లులు, అల్లువులు. అల్లువును, అల్లుని, మొ॥.

అల్ల్వాది యను చోటియాదిశబ్దముచే తమ్ము ఇత్యాదులు గ్రహింపఁబడు. నృసింహకవి కొడుకు, మనుము - చూపె. కొడుకుఁడు అనురీతిని గలవా? (కొడకఁ డని గలదు.) మనుమ యనునది యదంత మగుటఁ బూర్వసూ. చే మనుమఁ డిత్యాదిగఁ గావలె.

ఇంక నీవిధానము విచార్యము. వీనికి, వువర్ణముతో అల్లు-అల్లువు, అల్లువును తమ్మువున కిత్యాదిరూపములు నాఁడు వ్యవహార మున నుండె నేమొ. నేఁ డివి వింతశబ్దములు. ఇతరలాక్షణికు లిట్టి రూపములను చేర్కొనలేదు. ఆచ్ఛికశబ్దముల కీవువర్ణకము లే దనుట ప్రసిద్ధము. అల్ల్వాదులకు నదంతములకువలెనె కార్యము లగుట కవి ప్రయోగానుగుణము.

5. ఇదన్తానాం చోక్త మేవ.

ఇద న్తానాం చ = హ్రస్వ మగు ఇకారము చివరఁ గలిగినతద్భవ దేశ్యశబ్దములకు నన్న చో, ఉక్తమ్-ఏవ = ఇదంతసంస్కృత(సమ)శబ్ద ములకుఁ జెప్పినవిధముగనె యగును.

అదంతోదంతశబ్దములనుగూర్చి చెప్పినపిదప నిదంతములను గూర్చి చెప్పుచున్నాఁడు. ఇదంతము లగుపుంలింగ(పురుషవాచక) తద్భవదేశ్యశబ్దములకుఁ, బూర్వ మిదంతసంస్కృతసమశబ్దములకుఁ జెప్పినవిధముగనె యాయాకార్యములతో రూపము లగును.

తండ్రి శబ్దముపై ప్ర.ఏ.లో సుప్సులు యని సుస్. తండ్రి+సుస్. 'ము ఙ్ఞుసః పుంసి' యని సుస్సునకు ముఙ్ఞు, తండ్రి+ముఙ్. ఇదన్తానాం ముఙో నో శ్చ లోపః- ముఙ్లోపము. తండ్రి. ఇట్లే ద్వి.ఏ.లో తండ్రి+ను నులోపము. తండ్రి. కణ్వమతము ననుసరించి కోరోన్ర్ద్రిత్వ మితః అని యిత్వ మైన తండ్రిని. షష్ఠ్యేకవచనమున- తండ్రి+సు- కో శ్చ కిః

తండ్రికి. బహుత్వమున -తండ్రి + లు, లావృత్వ- తండ్రులు. ఇట్లె తండ్రుల మొ॥(ఇకారాంతము లైన స్త్రీనపుంసకలింగము లగుతద్భవ దేశ్యశబ్దములకు నిట్లె. తల్లి, తల్లిని, తల్లికి. గుడి, గుడిని మొ॥)

6. *దేశ్యదీర్ఘా త్సున స్తు లుక్.

దేశ్యదీర్ఘాత్ = దేశ్య మగుదీర్ఘముకంటెఁ బర మైయున్న, సునః తు = సుస్ అనుప్రత్యయమున కన్నచో, లుక్ = లోప మగును.

దేశ్యము లగుశబ్దములతుదిదీర్ఘమునకంటెఁ బరముగా నున్న ప్ర.ఏ. అగుసుస్ అనుప్రత్యయమునకు లోపము వచ్చు. స్త్రీలింగ శబ్దములవిషయము పైని జెప్పఁబడుట నీవిధియుఁ బుంలింగసంబంధి యనవలె. దీర్ఘాంతము లగు దేశ్యశబ్దములు పురుషవాచకము లేవియో కనుగొనవలె. (నృసింహకవి యుదాహృతులలోను నట్టిది గాన రాలేదు.) నవలా, లకోరీ యనురీతిని స్త్రీనపుంసకము లిట్టివి గలవు.

నవలా- దీనిపై ప్ర.ఏ.లో సుస్లునుల యని సుస్విభక్తి యై నవలా+సుస్. ప్రస్తుతసూ.చే సుస్సు లోపింపఁగ, నవలా. ఇతరవిభక్తు లలో నవలాలు, నవలాను, నవలాల, మొ॥ ఇట్లె లకోరీ మొ॥.

దేశ్యదీర్ఘాత్ అనుటచేఁ ద్రిషు హ్రస్వ స్తు దీర్ఘాణా మ్మని సంస్కృత(సమ)ప్రాతిపదికలకుఁ గల్గుదీర్ఘము దేశ్యశబ్దములకుఁ గలుగ దని గ్రహింపవలెను. నృహింహకవి సా.త్రి.శ.లో అన్తరఙ్గత్వా ద్ధ్రిస్వో నా స్తి దీర్ఘా త్సులోపత్వా జ్జసాదౌ పరే దీర్ఘ ఏవ ప్రకృతి స్స్యా దితి జ్ఞాతవ్యా యని యిట్టిలక్షణము (అ.81.) నొద్ద వివరించె. ఈత్రి.శ.లో నేకాక్షరసంస్కృతశబ్దములదీర్ఘమునకు హ్రస్వాభావము (సుస్లోపము?) చెప్పువిధి గానరాలేదు.

---

* దేశ్య ద్దీర్ఘా త్సోః-దేశ్య.శబ్దానా మేకాక్షరశబ్దానాం దీర్ఘా త్పరస్య సో ర్లుక్ స్యాత్. నేఞా- నవలా- లకోరీ- త్రి. సా.త్రి.శ.అ.78.

స్త్రియామ్-

అక్ స్యాత్ స్త్రీణా[1] మనేకాచాం దేశ్యానా మాదిమస్సతి[2]

క్లీబే-

ము ప్రత్యయాన్తాః కేచి త్స్యు రగన్తా[3] కేఽపి సమ్మతాః —3

7. స్త్రియామ్-

స్త్రియామ్ = స్త్రీలింగశబ్దములవిషయమున లక్షణము చెప్పఁబడుచున్నది. ఈవచనముచేఁ బుంలింగ(పురుషవాచక)తద్భవదేశ్యశబ్దములప్రక్రియనుగూర్చి చెప్పుట యింతటితో నవఁ బూర్వపులక్షణములతో ముగిసిన దనియు నిఁకఁ బైని స్త్రీలింగ(స్త్రీవాచక)తద్భవదేశ్యశబ్దలక్షణము చెప్పఁబడు ననియుఁ దెలియవలెను.

ఇందు లక్షణము మిగుల సంక్షిప్తము. పురుషవాచక(మహాల్) శబ్దముల కగుకార్యవిశేషములు పెక్కు లాధునికులు నిరూపించిరి.

8. [1] అక్ స్యాత్ స్త్రీణా మనేకాచాం దేశ్యానా మాదిమ స్సతి॥

దేశ్యానామ్ = దేశ్యము లగు, అనేకాచామ్ = ఒకటికంటె నెక్కువయచ్చులు గలిగిన, స్త్రీణామ్ = స్త్రీలింగ(స్త్రీవాచక)ము లగు శబ్దముల, సుసః = సుస్‌స్థానమున, అక్ = అక్ అనుప్రత్యయము, స్యాత్ = అగును. (ఇతి=అని) ఆదిమస్స్మృతిః = ప్రాచీనశాస్త్రము.

అనేకము లగునచ్చులు గలదేశ్య(అచ్చతెనుఁగు), స్త్రీలింగ(స్త్రీవాచక)శబ్దములకుఁ బర మైనసుస్ ప్రత్యయముస్థానమున 'అక్' అనునది యగును. అక్‌లో కకార మిత్తు గావున లోపింపఁగా 'అ'

1. స్త్రీణి, 2. స్మృతః, 3. అనన్తాః- అం.సా.ప.

అజ్దేశ్యస్య (సా.త్రి.శ.కార.31.) అజాది స్త్రియాం ఉక్తః (అం.కౌ.హ.49) అజాది స్త్రీవిషయాః (చిం.హ.27.) అనునితరవ్యాకరణములంబట్టి యిట 'అక్ స్యా త్తని చెప్పఁబడె ననరాదు.

అనునదె నిలుచును. దేశ్యదీర్ఘా త్సునస్తు లుక్ అనుపూర్వసూ.నుండి సునః అనునది యిట ననువర్తించు.

పూర్వమందలిపుంలింగశబ్దనిరూపణక్రమము ననుసరించి యీవిధి యదంతములకె యగు.

అమ్మ- యనుశబ్దముపై ప్ర.ఏ.లో 'సుస్లునుల-' యనుసూ.చే సుస్ విభక్తి యై అమ్మ+సుస్. ఈసూ.చే సుస్స్థానమున అక్ ప్రత్యయ మై, అమ్మ+అ. (సంధి యై?) అమ్మ. వు, ము అనువానివలె నీఅక్ప్రత్యయాంత మితరవిభక్తులకుఁ బ్రకృతి యగును.

అక్ప్రత్యయవిధానము ప్ర.ఏ.లోపముతో సమ మగుప్రయోజనమును సాధించు నని తోఁచెడి. (చూ.2-27సూ.) దేశ్యదీర్ఘా త్సునస్తు లుక్ అన్నట్లుగా నిట సుల్లోపము చెప్పినఁ జాలు నేమో. సా.త్రి. శ.లో సులోపము చెప్పఁబడె. (స్త్రియా మనుతాం సో ర్లుక్.కార.25) అయ్యు నట స్త్రీత్వా దక్ -(అ.76సూ.వివరణము) అనురీతి వివరణముచే స్త్రీత్వమున నక్ప్రత్యయ మగుట స్మరింపఁబడె.

పిదపఁ గ్లీబములప్రక్రియ యారంభింపఁబడుచున్నది. అదంతేతరము లగుస్త్రీలింగ(స్త్రీవాచక)ములఁగూర్చి విశేషముగా నేమియుఁ జెప్పఁబడలేదు. కావునఁ బూర్వోక్త మగురీతిని, బుంలింగములకు వలెనె యగు నని గ్రహింపవలె. నవలా. ఆకారాంతము- దేశ్యదీర్ఘా త్సునస్తు లుక్ అనుసూ.చే సుల్లోప మగును. నవలాలు మొ॥, తల్లి- మొ॥ ఇకారాంతములకు ఇదన్తానాం చోక్త మేవ యని పూర్వోక్త రీతిని తల్లి, తల్లిని, తల్లులు ఇత్యాదిగా నగును. స్త్రీవాచకము లాచ్ఛికము లుదంతములు కనుగొనవలసినవి. ఉన్నచో వధువు ఇత్యాదుల వలెఁ గావలసి వచ్చును. సంస్కృత(సమ)ము లగునుదంతస్త్రీలింగములఁగూర్చియు నీవ్యాకరణమునఁ బ్రస్తావించినజాడ లేదు.

9. క్లీబే-

క్లీబే = క్లీబము లగుశబ్దములవిషయమున విశేషము చెప్పఁబడుచున్నది.

పుంస్త్రీలింగము లగుశబ్దములనుగూర్చి చెప్పినపిదప నిఁకఁ దద్భవదేశ్యము లగునపుంసకలింగ (స్త్రీపురుషేతరవాచక) శబ్దముల కగుకార్యములు చెప్పఁబడుచున్నవి.

10. ముప్రత్యయాన్తాః కేచిత్ స్యుః.

కేచిత్ = (క్లీబము లగు)కొన్నియదంతశబ్దములు, ముప్రత్యయాన్తాః=ము అనుప్రత్యయము చివరఁ గలిగినవి, స్యుః = అగును.

క్లీబే-(9) యనుపూర్వవచనమునుబట్టి యీకార్యము క్లీబములకు. (పూర్వక్రమమునుబట్టి) ముందుగాఁ జెప్పనీలక్షణమదంతములకే.

అదంతము లగుకొన్నితద్భవదేశ్యనపుంసకలింగశబ్దములు ప్ర.ఏ.లో ము అనుప్రత్యయ మంతమందుఁ గల్గిన వగును. అనఁగా ముప్రత్యయ మగు నని యర్థము.

(సింహాశబ్దభవ మగు) సింగ యనుతద్భవశబ్దము క్లీబ మదంతము. కావున దీనిపైని ప్ర.ఏ. సుస్సు స్థానమునఁ బ్రస్తుతసూ.చే ముపర్ణకమై సింగము. ఇట్లె పల్లము, సన్నము- మొ॥

ఈముప్రత్యయాంత మితరవిభక్తులలోఁ బ్రకృతి యగు (ప్రకృతి శ్చ-, ముప్రత్యయః ప్రకృతివత్.3.31,64)సింగములు.సింగముల - మొ॥.

11. *అగన్తాః కే ఽపి సమ్మతాః

కే-అపి = మఱికొన్ని (యదంతము లగుక్లీబ) శబ్దములు,

* అ గమహాతామ్? (అమహాతా మక్ స్యాత్. మేక.మాడ-.)సా.త్రి.శ.తద్భ.121.

అగన్తాః=అక్ ప్రత్యయ మంతమందుఁ గలిగిన వై,సమ్మతాః=శాస్త్ర సమ్మతము లై యున్నవి.

ప్రకరణమునుబట్టి యిది యదంతనపుంసకలింగముల కగును. అదంతనపుంసకము లగుతద్భవదేశ్యములు కొన్ని అక్ప్రత్యయాంతము లై కూడ సాధువు లగు. అక్ స్యాత్ స్త్రీణా మ్మనుపూర్వసూ. ననుసరించి అక్ ప్రత్యయము స్త్రీలింగముల కగును. కాన నదంత నపుంసకము లగంతములుగాఁ జెప్పుటచే నాపక్షమున స్త్రీలింగశబ్దము లకువలె నుండు నని తెలియవచ్చును.

గోడ— ఇది తద్(కుడ్యశబ్ద)భవము. అదంతము. స్త్రీపురు షేతరవాచకము గాన నపుంసకము. ప్రస్తుతసూ.చే సుస్న(ప్ర.ప.)నకు అక్ ప్రత్యయ మై -గోడ+అ- గోడ ఇతరవిభక్తులలో గోడలు, మేడల మొ॥.

కొన్ని యదంతనపుంసకలింగములు పూర్వసూ.చే నొకపక్ష మున ము ప్రత్యయాంతములు నొకపక్షమున నీసూ.చే నక్ప్రత్యయాం తములు నగుట కలదు. ఏవము- ఏవ మొ॥.

నపుంసకములకే యు క్తిటఁ జెప్పఁబడెఁ గాని, అన్న, అయ్య, మొ॥వానింబట్టి కొన్నిపుంలింగశబ్దములకుఁ గూడ నిట్టిస్థితి గలదు. ఈసూ.నందలియపిశబ్ద మందుకు సాధకము కాఁగల దే మొ,పరిశీలింపఁ దగును.

అదంతేతరము లగునచ్చ తెనుఁగునపుంసకలింకశబ్దములనుగూర్చి విశేషముగ నేమియుఁ జెప్పఁబడలేదు. కావున నట్టివానికిఁ బూర్వోక్త రీతిని బుంలింగములకువలెఁ గార్యము లగు నని తెలియఁదగును.

ఇదన్తానాం చోక్త మేవ- గుడి గుడిని, గుడులు మొ॥.

దేశ్యదీర్ఘా త్పునస్తు లుక్- లకోరీ- తేజీలు, మొ॥.

పసుపు, గోరు, మొ. ఉదంతములు, గిన్నె తిన్నె మొ॥ ఎదంత ములు గూడ అప్రత్యయాంతములుగ నృసింహకవి చూపె. (ముల గన్తాః- కార.27) ప.ప. లోప మగు(స్త్రీసమ)శబ్దము లెల్ల నగంత ములా? అగ్నివిధానమున నీలాక్షిణికుల తాత్పర్యమునుగూర్చి పరిశో ధింపఁదగును.

అదీర్ఘా న్మోర్మ్ముంబువర్ణా క్లీబం సామాన్యవాచకం
సురతాతాద్యా శ్చస్త్రియాం స్యు ర్దర్భాది స్తు నపుంసకే. -4

12. *అదీర్ఘా న్మోర్మ్ముంబువర్ణా.

అదీర్ఘాత్ =దీర్ఘము గానిదానికంటెఁ. ననఁగా హ్రస్వముకంటెఁ బరముగ నున్న, మోః = మువర్ణమునకు, మ్ముంబువర్ణా = మ్ము, మఱియు, 'ంబు' అనువర్ణము లగును.

1.10.చేఁ దెలుఁగునఁ బ్లుత మున్న నది ప్రకృత్యంతమున నుండదు గాన నదీర్ఘ మన హ్రస్వము. మోః అనుచోటిషష్ఠిచే[1] ము వర్ణముయొక్క స్థానమున నని యర్థము. 'మ్ము' అన మకారముతోఁ గూడినమువర్ణము.

హ్రస్వమునకుఁ బైనున్న మువర్ణముస్థానమునఁ బర్యాయమున మ్ము, ంబు -అనున వాదేశముగ నగును.

---

* అదే ర్మ్మబూ పుష్పద స్తస్య., ముబ్వో రనుస్వారః. సా.త్రి.శ.అ.75,76.
ముబూ మో రావార్యాణామ్, ముబ్వో రనుస్వారః ప్రాహామ్, న దీర్ఘా న్మోః.
ఆం.కౌ.అ.45,46,47. తదుపరి పున ర్మ్మబూ ప్రాహామ్.చిం.అ.35.
ముమ్ముంబూన్యప్యతోఽ మహాత శ్చ.వై.చం.వి.23.

1. చిం.ప్రభృతులలో మువర్ణమునకుఁ బరముగా ముబులు చెప్పఁబడె. సా.త్రి.శ.' ఆం.కౌ.లలో ముబుపరకతలో బిందువు చెప్పఁబడె. ఇట "ంబు"(మ్ము)అని విధింపఁ బడుట నీ మోః -పంచమ్యంతము గాదు, షష్ఠ్యంతముగా గ్రహించి, మ్ముంబులు తత్స్థానమున నగు నని చెప్పవలె.

సింగము అనుచో ముస్థానమున నీసూ.చే మ్ముమ్వర్ణ మైన సింగమ్ము. మ్ము రాక ('సింగము' అనుచో) 'ంబు' వచ్చిన- సింగంబు అని యగును. మ్ము,ంబులు రాక మువర్ణ మట్లె యున్న సింగము అను రూపమును గలదు. ఇట్లె యితరవిభక్తులలో సింగమ్ములు, సింగంబుల, సింగములచేత మొ॥.

ఈకార్యము సంస్కృతసమశబ్దములయందును గలదు.వనమ్ము- వనంబు- మొ॥- ఈలక్షణము తత్సమప్రకరణముననె చెప్పిన బాగుం డెడి దనిపించు.

అకిర్ఘాత్ అనుటచే పాము- గీము- మేము ఇత్యాదుల నీ కార్యము లే దని సా.త్రి.శ.లో నృసింహాకవి. ఇచ్చోట మువర్ణము ప్రత్యయముగా నీవ్యాకర్తలు తలఁచిరా? ఇనుము, మినుము ఇత్యా దుల ఇనుమ్ము మినుంబు అనురూపము లుండునా? విచారింపఁదగు.

13. క్లీబం సామాన్యవాచకమ్.

క్లీబమ్ = క్లీబము, సామాన్యవాచకమ్ = సామాన్యమును తెలుపునది.

క్లీబ మన నపుంసకము. తెలుఁగున సామాన్యవాచకము లెల్ల నపుంసకలింగములు. సామాన్య మనఁగా లింగవివక్షకుదురని వని గ్రహింపఁదగు. స్త్రీ లేక పురుషజాతికి సంబంధించిన దని నిశ్చయింప రానిధర్మముతో నున్నవస్తువును బోధించుశబ్దము సామాన్యవాచక మది నపుంసకము, సన్న(ము) సున్న(ము) మొ॥.

లోకాశ్రయత్వా ల్లిఙ్గస్య బోధ్యం మజన్మవర్ణకైః' అనుటను స్మరింపఁదగును. అగన్తాః కేఽపి సమ్మతా యనులక్షణముచే (పుం) నపుంసకములు నగంతము లగుట చెప్పఁబడె. అగంతములు స్త్రీలింగ ముల యను పైవాక్యము సామాన్యము. తిర్యగ్జడము లెల్ల (ఎద్దు, ఆవు- మొ॥) నపుంసకములె యగు నని చెప్పుట యిందుఁ దాత్ప ర్యమా? పరిశీలింపఁదగు.

14. *సురతాతాద్యాస్స్త్రియాం స్యుః

సురతాతాద్యాః=సుర, తాత, మొ॥, స్త్రియామ్=స్త్రీలింగము నందు, స్యుః=ఉండును.

సుర, తాత మొ॥శబ్దములు తెలుఁగున స్త్రీలింగమునం దుండును. సుర- మొ॥ ఈశబ్దములు సంస్కృతమునఁ బుంలింగములు. తదను గుణముగా దెలుఁగునఁ బుంలింగకార్యములు (డుజాదులు) గలుగ వలసియుండ నీసూత్రము స్త్రీలింగత్వము నతిదేశించుచున్నది. దీని వలన నీశబ్దములకుఁ బుంలింగకార్యములు గలుగక స్త్రీలింగకార్యము లగును.

తాత శబ్దముపై సుస్సునకు డు జ్నసః పుంసి యని డుజ్ప్రాప్తించుచుండ నీసూ.చే స్త్రీలింగమై స్త్రీత్వమువలన స్త్రియామకైకవచనే యని యకప్రత్యయ మగు. తాత+అ- తాత. ఇతర విభక్తులలో నగంతము ప్రకృతియై తాతలు, తాతను మొ॥.

సురశబ్దమునకు స్త్రీత్వముతోపాటు (అసమాసమున) బహుత్వార్థమునని ప్రయోగము. దీని నితరులు చెప్పిరి. సురలు. సిద్ధ సమాసమున భూసురుఁడు. స్త్రీత్వబహుత్వములు రెండును లేవు.

ఆద్యశబ్దముచే నితరములును గ్రహింపవలె. దూత యోధాదులను దాతాదులలో నృసింహకవి చూపె. వానికి స్త్రీత్వము వికల్పము. యోధ, యోధుఁడు. అనురీతి- స్త్రీలింగరూపముతోపాటు పుంలింగరూపమునుండును. తద్భవాదులనుగూర్చి చెప్పుచు నడుమ సురాదితత్సమవిషయము చెప్పుట విశేషము.

---

* స్త్రీబహుత్వే సురాదే రసౌ, స్త్రీత్వం తాతాదేః (స్త్రీత్వా దక్.) సా.చి.శ.అ.84,85.
స్త్రీత్వబహుత్వే సురాదే రనమాపే. అం.కౌ.అ.69, చిం.అ.52.
కృద్యదేజ న్తాన--సురాసురయోధాః స్త్రీసమాః. వై.చం.వి.32.

15. *దర్భాది స్తు నపుంసకే.

దర్భాదిః తు = దర్భ మొ॥శబ్దములు, నపుంసకే = నపుంసక లింగమునం దుండును.

దర్భ - మొ॥శబ్దములు తెలుఁగున నపుంసకలింగమున నుండును. ఇవి సంస్కృతమునఁ బుంలింగములు. పుంలింగతనుబట్టి డుజాదు లగు పుంలింగకార్యములు గావలె. నపుంసకలింగములుగాఁ జెప్పుటవిధిచే నపుంసకలింగకార్య మగును. నపుంసకే సుసో ము స్స్యాత్తని మువర్ణకమై దర్భము. మువర్ణకాంత మితరవిభక్తులఁ బ్రకృతి యై దర్భములు, దర్భముల నిత్యాదిగ నగును.

దర్భము అనురీతిమువర్ణకాంతరూపములు గానరావు. సా.త్రి.శ. ప్రభృతుల ములోపమె చెప్పఁబడె. ఇట, దర్భ- అనురీతి రూపములను సాధించుచునుద్దేశమె యున్న 'నపుంసకే' యనుటకు మాఱుగా సురతాతాదులలోఁ జేర్చి స్త్రీలింగము లగు నని చెప్పఁ దగును.

'వృక్ష'- పుంలింగము- వృక్షుఁ డనురీతి గాక, వృక్ష మను రీతి నపుంసకకార్య మగుట యిటఁ బ్రయోజనముగా నెన్నఁదగునా? దర్భాదులకు నపుంసకత్వవిధానము ప్రయోజనము పరిశీలింపఁదగు.

[1] ఉణ్డుణ్డా స్తద్ధితా జ్ఞేయా మీన్వాదీనాం నుల క్క్వచిత్
ప్రథమాన్తా న్యేవ కార్యం పుం స్య గ్వా స్యా న్నిమ న్త్రితే -5

16. *ఉణ్డుణ్డా స్తద్ధితా జ్ఞేయాః.

---

* మో ర్లుక్కాదేః. సా.త్రి.శ.అ.78, ఉ క్కాదే ర్నోః. అం.కౌ.అ.70. ఉ గృవే త్కాదే ర్నోః. చిం.అ.54, కుశగే వా. వై.చం.వి.34.

1. ద్రుండ్లుండ్లా.స్తద్ధి ప్రా.

* పుమమహతో స్స్వ ర్థ జ్జపాదౌ. రంగండ్ల--సా.త్రి.శ.అ.74. ఉడా పుజః – రంగండ్లు --తద్ధి 10,11- మొ॥ ఆధారములు. రుంద్రుండ్లు ఇత్యాదిగా నపునా? పా.త్రి.శ. ఉదా. లాధారముగాఁ బైన బ్లూహింపఁబడె.

లుంణ్లుండ్లాః = లు, ంణ్లు, ండ్లు- యనునవి, తద్ధితాః = తద్ధితములని, జ్ఞేయాః = తెలియఁదగినవి.

లు-ంణ్లు-ండ్ల యనునవి తద్ధితములు. లు-మొ॥ నివి యచ్చ తెనుఁగుశబ్దములకుఁ బ్రథమాదిబహుత్వస్థలములం దగు కార్యవిశేషములు. రంగంణ్లు, రంగండ్ల, రంగండ్లచేత ఇత్యాదిగా నీసందర్భమున సా.త్రి.శ.లో నుదాహరణములు గలవు,లక్షణముమాఱినను మీన్వా దీనా మ్మనుతర్వాతిలక్షణము బహువచనసందర్భమునందలివిశేషమును జెప్పు. కాఁగా ముందఱియీలక్షణమును, బూర్వము పేర్కొన్నపుంలింగ(పురుషవాచక)ము లగునచ్చ తెనుఁగుశబ్దములకుఁ బ్రథమాదిబహువచనముల నగువిశేషకార్యమును జెప్పునదగుట సక్రమము. (తద్ధిత మనఁగా బహుత్వప్రయోగహిత మని విశేషముగా నిటఁ జెప్పనలెనా?) సా.త్రి.శ.లో నివి తద్ధితప్రకరణమునన కలవు.

అచ్చతెనుఁగుపుంలింగశబ్దములకుఁ బ్రథమాబహుత్వమునఁ గొన్నింటికి లువర్ణము (యథాపూర్వము). కొండలు, మావటీలు, మిండలు, మిండగీలు (సా.త్రి.శ.తద్ధి.40). ఈలువర్ణమునుబట్టి ద్వితీయలో 'ల'వర్ణ మని యథాపూర్వముగాఁ దెలియవచ్చు. కొండల, మావటీలను మొ॥.

ప్రథమాబహుత్వమునఁ గొన్నింటికి (అచ్చతెనుఁగుపుంలింగములకు) ంణ్లు అనునది యగును. కొండంణ్లు,మావటీంణ్లు, మిండంణ్లు- మొ॥ (సా.త్రి.శ తద్ధి.40) గొల్లాంణ్లు, వాంణ్లు ఇత్యాదులలో ంణ్లు ఒక్కటె యగుట వీరిమతముగాఁ దోఁచెడి.

ద్వితీయాబహుత్వమున 'ండ్లు' అగును. కొండండ్లు, గొల్లాండ్లు-మొ॥. తృతీయాదిబహువచనముల కిది ప్రకృతి కాఁగా కొండండ్లచేత గొల్లాండ్లయందు మొ॥.

నేఁడీసందర్భమున ంద్రు,ంద్ర అని డకారముపై రేఫమును లాక్షణికులు చెప్పిరి. సా.త్రి.శ.లో లకారమే యుదాహృతము.

17. *మీన్వాదీనాం నులు క్వచిత్.

క్వచిత్ = కొన్ని యెడల, మీన్వాదీనామ్ = మీను మొ॥శబ్దములకు, నులుక్ = నులోప మగును.

మీను మొ॥శబ్దములకుఁ గొన్నియెడల నువర్ణలోప మగును. లోపవిధిచే మీన్వాదులు నువర్ణాంతశబ్దము లగుటఁ దెలియవచ్చు. 'బహువచనంబు పరం బగునపుడు చేను పేను మీను శబ్దంబులనువర్ణంబు లోపించు. (బాల.ఆచ్ఛి.20) ననుసూరివిధానముఁబట్టి యిట నాదిశబ్దముచేఁ జేను, పేను అను రెండుశబ్దములు గ్రహింపఁబడు.('లుండ్లుండ్లా' అనుపూర్వసూ.సందర్భము ననుసరించి) లక్ష్యానుగుణముగాఁ గ్వచిచ్ఛబ్దముచే బహుత్వమున నని గ్రహింపవలె.

మీనుశబ్దముపై ప్ర.బ.వివక్షలో సుప్లునుల యని లువర్ణమై మీను+లు ఈసూ.చే ను లోప మై మీలు. ఇట్లే చేను +ల- చేల, పేలకు మొ॥

మీనులు అనురీతిగా (క్వచిచ్ఛబ్దముచే) నులోపము లేకయు నుండినరూపములను సా.త్రి.శ.ప్రదర్శించె. లోపము లేకుంట మిక్కిలి యరుదు.

---

* మీన్వాదే ర్వా లుక్. సా.త్రి.శ.అ.83, లు ర్మీన్వాదేః. వై.చం.వి.63. క్వచి న్నులోప శ్చ. అం.కౌ.అ.88. కుత్రచి న్నులోప శ్చ. చిం.అ.69.

18. *ప్రథమాన్తా న్యేవ కార్యం పుంసి[1]

నిమన్త్రితే=సంబోధనమున, పుంసి=పుంలింగమునందు, (పురుష వాచకములు), ప్రథమాన్తాని ఏవ = ప్రథమావిభక్త్యంతములె, కార్యమ్=ప్రయోగింపఁదగును.

అగ్నావ్యా స్నిమన్త్రితే యనుతర్వాతిసూ.నుండి నిమన్త్రితే యనుదళ మిట కపకర్షించుకొనవలె. పుంలింగ(పురుషవాచక)ము లగు పదములు ప్రథమాంతములె సంబోధనమునఁ బ్రయుక్త మగును. సంస్కృతానుసారముగ (7-1) దెలుఁగునను సంబోధనమునఁ బ్రథమా విభక్తియే యగును. అట్టియెడఁ 'ప్రథమాన్తా న్యేవ' యనునీవిధి ప్రథమాంత మెట్టివికారమును బొందకయె సంబోధనార్థక మగు నని తెలుపు. ఇది రావణీయ మని సా.త్రి.శ. అథర్వణుఁ డామోదించె.

కలఁగకుఁడీ నభశ్చరులు. ఇచట సంబోధనమున(నభశ్చరులార యనునర్థమున) నభశ్చరులు అనుప్రథమాంత మెట్టివికృతి నందక ప్రయుక్తము.

ఈలక్షణము చింత్యము. మధ్యమపురుషయోగమున బహుత్వమునందు మాత్రమె యీస్థితి లాక్షణికాంగీకృతము. (బాల.తత్స. 34) వినుము రాముఁడు- అని యేకత్వమునఁ గూడ నీసూ.చే నగు నది యితరు లంగీకరింపరు. కాని జనవ్యవహారమున విన్పించు.

పుంసి యనుట స్త్రీతిర్యగ్జడముల కీకార్యము లేదు. (ఓవృక్షము ఇతి న. సా.త్రి.శ.) బహుత్వమున వృక్షజాతులు, పశులు గావుఁడీ- యనుట సూరిసమ్మతమె.

---

* ప్రథమాన్తం పుంసి రావణస్య-సా.త్రి.శ.అ.31.

1. ఆం.వ్యా.వి. "పుంసి" తర్వాతిలక్షణమునఁ గూర్చె. పైసా.త్రి.శ. ననుసరించియదియిట నుండఁదగు.

19. అగ్వా స్యాన్నిమన్త్రిణే.

నిమన్త్రిణే=సంబోధనమున, అక్=అక్ అనునది, వా=వికల్పముగా, స్యాత్=అగు.

అనేకవచసో వారః అనుతర్వాతిసూ. బహువచనాంతముపైఁ జెప్పుట నిలతుఁ మేకవచనాంతముపైఁ జెప్పు. కాఁగా సంబోధనమునం దేకవచనాంత(సంబోధ్యవాచక)మునకు అక్ అగును. అక్ అనుదానిలో కకార మిత్తు గాన లోపింపఁగా 'అ' అనునదే నిలుచు. ఇది ప్రత్యయ మై ప్రథమైకవచనాంతమునకుఁ బరముగ నిలుచును. (కిత్వముచే నంత్యావయవ మగు నని సా.త్రి.శ. ఇట అర కిత్తు గాదు.)

రామచంద్రశబ్దమునకు సంబోధనార్థమునఁ బ్రథమ రాఁగా నేకవచనమున రామచంద్రుఁడు అని యగు. ఈసూ.చే అక్ వచ్చిన రామచంద్రుఁడు+అ- రామచంద్రుఁడ. వా యనుటచే అక్ రాని పక్షమునఁ బ్రథమాన్త్యేవ కార్యం పుంసి యనుపూర్వసూ.చే రామచంద్రుఁడు- అను ప్రథమాంత మట్లే సంబోధనార్థమునఁ బ్రయుక్త మగును. ఇట్లె శంభువ- శంభువు మొ॥

ఈసూ న విధింపబడినఅక్కు ఎల్ల (పురుషపురుషేతరవాచక) శబ్దములకు సామాన్యము.ఓవృక్షము+అ- ఓవృక్షమ. ఓ ధేనువు+అ. ఓ ధేనువ మొ॥

పూర్వసూ.చే సంబోధనమునఁ బ్రథమాంతము లట్ల యుంట పుంలింగశబ్దములకె. కావునఁ బురుషేతరవాచకముల కీసూ.చే అక్ నిత్యముగా వచ్చు నని యిచ్చటివాశబ్దమునకు వ్యవస్థ చేసికొనవలె. సూత్రే వాపదగ్రహణా దమహత్పదస్య నిత్య మితి బోద్ధవ్య

---

* ఆమన్త్రిణసుబసో ర్వా గారగౌ. సా.త్రి.శ.అ.28.

సో ర దనితామ్. అం.కౌ అ.21, సుసో ఒరగారగా వామన్త్రిణే.వై.చం,వి.8.

ఆమన్త్రిణసుబసోః స్తః క్రమేణ ఛాదారదాగమౌ వన్తే. చిం.అ.13.

మ్మని సా.త్రి.శ.లో నృసింహకవి సమన్వయము. కాఁగా ఓవృక్షము ఇత్యాదిగా నుండదు.

ఉదంతేతరములకు లేకుండుటయు (లేదా యిదంతములకు లేదని) వా శబ్దముచే గ్రహింపవచ్చును గాని యది సూత్రకృన్మత మనుట కాధారము కనుగొనవలయు.

అనేకవచనే వారప్త్రియాం|స్యా త్తుస్సన స్తు వా
వివక్షాయాం తు బహులం వృద్ధానుమత మేవ హి —6

20. *అనేకవచనే వారః

నిమన్త్రిణే = సంబోధనమున, అనేకవచసః = బహువచనము కంటె, వా = వికల్పముగా, ఆరః = ఆర యనునది యగును.

అ గ్వా స్యాన్నిమన్త్రిణే యనుపూర్వసూ.నుండి నిమన్త్రిణే యనుదళ మిం దనువర్తించు. సంబోధనమునందు బహువచనమునకుఁ బరముగా వికల్పముగా ఆర అనునది వచ్చును.

రామశబ్దము. సంబోధనమునఁ ప్రథమ నైన బహుత్వమున రాములు అని కాఁగా, నీసూ.చే ఆర యనునది చేరి రాములు+ఆర-రాములార యని యగు. ఇట్లు సీతలార, వనములార మొ॥ వా యనుటచే ఆర రాని పక్షమున- వినుఁడు రాములు, కలఁగకుఁడీ వభశ్చరులు అనురీతిని ప్రథమాంత మట్ల యుండు.

పూర్వసూ.వద్దవలెనె యిటఁ గూడఁ బురుషేతరవాచకశబ్దము నకు ఆర నిత్యముగ నగు నని యిచ్చటివాశబ్దముచేఁ దెలియవలె. సా.త్రి.శ.లో నృసింహకవియు నిట్లు చెప్పె. కావున ఓసీతలు, ఓవనములు అనురీతి నుండవు. మధ్యమపురుషయోగమున- వినుఁడు బాలి

1. లారః ప్రా. అనేకవచనే లారః- ఆం.వ్యా.వి.

* చూ.19.సూ.అథస్సూచిక., సర్వత్రార ఇష్యతే. ఆం.కౌ.అ.22.

కలు, పెరుగుఁడీ వృక్షములు అనురీతి వ్యవహారము సాధువ.
(చూ.21సూ.)

21. *స్త్రియాం రో స్యా త్సున స్తు వా.

నిమన్త్రణే=సంబోధనమున, స్త్రియామ్ తు=స్త్రీలింగమునం దన్నచో(స్త్రీవాచకములకు) సుః=సుస్థానమున, రో=రో యను నది, స్యాత్=అగును.

అగ్వా స్యాన్నిమన్త్రణే యనుసూ.నుండి నిమన్త్రణే యను దళము క్రమముగ నిం దనువర్తించు. సంబోధనమునందు, స్త్రీలింగ (స్త్రీవాచక)శబ్దముపైని ప్ర.ఏ. సుస్థానమున రో యనుశబ్దము వికల్పముగా నగును.

(భామా)భామ యనుశబ్దమునకు సంబోధమున ప్ర.ఏ.లో సుస్.భామ+సుస్. ఈసూ.చే సుస్థానమున రో. భామరో.వా యనుటచే రో రానిపక్షమున స్త్రియామేకవచనే యని అప్రత్యయమై, భామ- యని యుండును.

సంస్కృతమున ఏ ఒలు లేమి చే రో యని ఓకారముతో నిర్దేశించినను కవిప్రయోగానుసారముగ ఒ,ఓలు రెంటితో రొ,రో యనునవి రెండు(నీసూ.చే) నగు నని గ్రహించిన రమణిరో యను రీతిప్రయోగములు నిట సమన్వయింపఁబడు.

సుః అనుటచే బహువచనముపై రో రాదు. భామలురో, లేదా భామలారరో యని కాదు. ఏకత్వముననె యగుట యను నీయంశమును రో ఇతి స్త్రీవాచకో భవే త్పర త్రైవ యన్నవి.వి.

---

* వా రో సమ్బుద్ధౌ స్త్రియామ్. సా.త్రి.శ.అ.80.

స్త్రియాం వా రో సోః. అం.కౌ.అ.80.

రో ఇతి స్త్రీవాచకో భవే త్పర త్రైవ. వి.వి. (కవిశ.343).

కాని రోశబ్దంబు బొందు సంబోధనంబున స్త్రీవాచకంబునకుఁ బరంబుగ నగు నయ్యది హ్రస్వాంతంబును నయ్యెడి నన్నప్రౌఢవ్యాకర్త గాని పేర్కొనలేదు.

స్త్రియా మ్మనుటచే స్త్రీతరవాచకములపై నీకార్యము లేదు. అన్నరో, ఏనుంగురో యనురీతివి విశేషస్థలములె.

22. వివక్షాయాం తు బహులం వృద్ధానుమత మేవ హి [1]

వివక్షాయామ్, తు = వక్తయొక్క వివక్ష ననుసరించి, బహులమ్ = పూర్వోక్తము లగునాయాయికార్యములు, బహుళము అగుట, వృద్ధానుమతమ్ ఏవ హి = ప్రాచీనాచార్యులకు సమ్మతమైనదే కదా.

అక్, ఆర, మొ॥ పూర్వము సంబోధనమునఁ జెప్పినయాయా కార్యములు వివక్ష (వక్తృ మిచ్ఛ)ననుసరించి బహుళముగా నగును. ఇట్లు బహుళముగా నగుట పూర్వలాక్షణికసమ్మతమె. పూర్వలాక్షణికసమ్మతి కనుగుణముగ బహుళముగ వర్తించును. బహుళ మనఁ బూర్వోక్తకార్యములు కొన్ని యెడల నగుట, కొన్నియెడలఁ గాకుంటఁ గొన్నియెడల నింకొకతీరుగ నగుట ననురీతిని బహువిధములుగా వర్తించుట.

దీనిచే - ప్రథమాన్తా న్న్యేన యని చెప్పినలక్షణము మధ్యమ పురుషయోగముననే, బహువచనముననె యని గ్రహించి యితరముల కాకార్యము లే దనవలెను. ఏకవచనాంతములకు అక్కు నిత్యముగా వచ్చును. (పుంలింగములకును?) అక్లీ ఆర. ఇకారాద్యంతములపై అక్కునకు అప్రవృత్తి. ఓహరి. ఈరీతిని కవిప్రయోగానుగుణముగ

---

1. వివక్షాయాం తు బహుల మన్నది యొకసూ.గను వృద్ధానుమత మేవ హి యన్న దింకొకసూ.గను విభాగించి మొదటఁ జెప్పినబాహుళ్యమును వృద్ధానుమతితో రెండవ లక్షణము నియమించు నని చెప్పనగు. పరిశీలింపఁదగు.

నీసంబోధనకార్యములు బహుళముగా వర్తించుట తెలియందగు. ఇంక నీవిధులు తత్సమతత్సమేతరముల కెల్ల వర్తిల్లును.

ఈలక్షణముచే సూత్రకర్త తద్భవాదిప్రక్రియాసామాన్యమును బహుళముగాఁ జెప్పఁదలఁచె నేమొ గూడఁ బరిశీలింపదగు.

(సర్వనామాని)

సర్వవాచ్యం సర్వనామ ను గ్వా స్యా దస్మదాత్మనోః
నిత్యం ప్రాసో ద్వితీయాదౌ ప్రకృతే ర్యుష్మదస్మదోః —7

23. *సర్వవాచ్యం సర్వనామ.

సర్వవాచ్యమ్= సర్వమునకును వాచక మగునట్టిశబ్దము, సర్వనామ=సర్వనామము.

అన్నింటిని బోధించుశబ్దము సర్వనామము. నామము లనఁగా వస్తువాచకశబ్దములు. ఎల్లవస్తువులను భేదము లేకుండ బోధింపఁగల్గు శబ్దము సర్వనామము. ఉదా. నేను. ఇది స్త్రీని, పురుషుని, తిర్యక్కును, జడమును నెల్లవానిని బోధించు. ఇట నా,నీ,తాశబ్దముల ప్రక్రియ మాత్రమె చెప్పఁబడుట నివియె సర్వనామము లనవలెనా? ఒక్క- ఎల్ల- వా- పీ- ఇత్యాదులు సర్వనామములుగా సా.త్రి.శ. తదాద్యర్థకములు అన్ని మొ॥ సర్వనామములుగాఁ దరువాతిలాక్షణికులు నిరూపించిరి.

24. *ను గ్వా స్యా దస్మదాత్మనోః.

---

* సర్వవాచ్యం సర్వనామ-

సర్వేషాం వాచ్యం యత్పదం త త్సర్వనామసంజ్ఞం స్యాత్. సా.త్రి.శ సర్వ.

1. ఒక్కెల్లవావ్యాదయ స్సర్వనామాని. సా.త్రి.శ.స.2.

* ను గమాదౌ స్సుజసో ర్నమూ. ఆం.కౌ.హ.20.

దేశ్యాదస్మద్యుష్మచ్ఛబ్దా త్సుజసో ర్నుమూ-- చిం.హ.14.

మమూ సుజసో రే దస్మదః, వై చం.వి.28.

అస్మద్ ఆత్మనోః = అస్మదర్థకము, ఆత్మార్థకము నగు శబ్దములకు, వా = వికల్పముగా, నుక్ = నుక్ అనునది, స్యాత్ = అగును.

అస్మదర్థక మగు దేశ్యసర్వనామశబ్దము- నా. ఆత్మార్థకము-, తా- 'నుక్' అనుదానిలో కకార మిత్తు గావున లోపింపఁగా ను అను నదె నిలుచు. ద్వితీయాదౌ యనుతరువాతిసూ.బట్టి యీవిధి ప్రథమ యం దని తెలియవలెను, అస్మదాత్మార్థకనా- తాశబ్దములకుఁ బైని ప్రథమయం దేకవచన మగు సుస్సునకు, 'ను'(క్) ప్రత్యయము వికల్ప ముగ నగు. బహువచనమునుగూర్చి 30,31సూ.లలోఁ జెప్పఁబడు. నా+సుస్- నాను, తా+సుస్- తాను. 'వా' యనుటచే నుక్కు- రానిచో- నా, తా- అని యుండు.

అస్మదర్థకము నేను అనురీతి నగు. ఏత్వవిధాన మిటఁ గాన రాదు. (నే) తా అనురీతిరూపములను (సంకీర్ణమువలె) నువిరహిత రూపములుగా సాధించియుండనవు.

ప్ర.ఏ. అగుప్రత్యయాంతములు ద్వితీయాదులం దేకవచన మునకుఁ బ్రకృతిగా నిలుచు(చూ.27.సూ.).

25. *నిత్యం హ్రస్వో ద్వితీయాదౌ[1] ప్రకృతే ర్యుష్మదస్మదోః.

ద్వితీయాదౌ = ద్వితీయ మొ॥విభక్తులందు, యుష్మదస్మదోః = యుష్మదస్మచ్ఛబ్దములయొక్క, ప్రకృతేః = ప్రాతిపదికమునకు, నిత్యమ్ = నిత్యముగా, హ్రస్వః = హ్రస్వము వచ్చును.

---

* హ్రస్వౌ చ- అమాదివిభక్తిచతుష్టయస్య నౌ పరే యుష్మదస్మదో ర్దీర్ఘస్య చ హ్రస్వ స్స్యాత్. నను, ననుచేత- సా.త్రి.శ.సర్వ.7.

హ్రో దే స్తయోః. అం.కౌ.హ.1?.

1. ద్వితీయాదౌ యనుచోటియాదిశబ్దముచేఁ దృతీయాదులందును నీకార్యము గల్గి నానుచేత, ననుచేతను అనురీతి నగు. సా.త్రి.శ.లో నృసింహకవి యట్లుదాహరించెను, కాని యిట్టి వితర లాక్షణికాంగీకృతములు గావు.

యుష్మదర్థక దేశ్యసర్వనామము నీ. అస్మదర్థకము నా. ద్వితీయ మొ॥ విభక్తులలో నేకవచనమున యుష్మదస్మదర్థకము లగునీ, నా యనుశబ్దములదీర్ఘమునకు హ్రస్వము వచ్చును.

నాను అను-చో ద్వితీయయందు ఈసూ.చే హ్రస్వము రాఁగా నను.

యుష్మచ్ఛబ్దమునకుఁ బూర్వము నువర్ణము విధింపలేదు. ద్రుతస్య ద్విః అనుతర్వాతిసూ. ననుసరించి యిటఁ జెప్పినహ్రస్వము నుపరకతలో. కావున నీవిధానసామర్థ్యముచేత ద్వి.ఏ.పరకతలో యుష్మదర్థకమునకును నువర్ణ మగును. నీను-నిను. ఇట్లె పూర్వోక్త మగునాత్మార్థకమునకును గ్రహింపవలె. తాను- తను. నిను, నను అను వీవానిపై ద్వి.ఏ.లో 'ఏషాం నే రే శ్చ లోపః' (28సూ.) అని నివర్ణక మయి లోపించును. నను, తను.

ద్రుతస్య ద్వి స్తృతీయాదా[1] వత్వం దీర్ఘ శ్చ సమ్మతః
ఏషాం నే రే శ్చ లోపో న సర్వేషాం తు క్వచి త్క్వచిత్ -8

26. ద్రుతస్య ద్విః.

యుష్మదస్మదో॥=యుష్మద్(నీ) అస్మద్(నా) శబ్దములయొక్క, ద్రుతస్య=నకారమునకు. ద్విః=ద్విత్వము వచ్చును.

'ద్వి ర్ద్విత్వస్య' యని సా.త్రి.శ.(సం.16)లోఁ గలదు. అథర్వ ణునకుఁ బూర్వ మాంధ్రలాక్షణికులు నిట్లు చెప్పియుండనవు. ద్వి యనునది ద్విత్వమునకు సంజ్ఞ. (చూ.32సూ.)[3]

[నీ-నా-తా- శబ్దములకుఁ బై నున్నద్రుతమున కనఁగా నకారము నకు ద్విత్వము వచ్చును.

1. దౌ దుత్వం. ఆం.సా.ప., షష్ఠీసమా నే కేషాంశ్చి ద్రుస్యో ద్వా యుష్మదస్మదోః అని పైని దు చెప్పఁబడుచుండె. కాన నిది 'దుత్వ'ము గాదు.

2. ఏషాం నేతి త్వలోపైనా వ్రా. ఈపరిష్కారమునకు సా.త్రి.శ.ఆధారము. చూ.సూ.28.29. 3. 29పుటలో నీద్విసంజ్ఞ గానకుంట ప్రమాదము.

నా-శబ్దముపై ను గ్యా స్యాత్తని నున-నాను- నిత్యం హ్రస్వః అనుపూర్వసూ.చే హ్రస్వము. నన. ఈసూ.చే మీఁదినకారమునకు ద్విత్వము. నన్న, పూర్వసూత్రమున నిత్య మ్మనుటచే ద్విత్వము వచ్చినను, రాకున్నను హ్రస్వము నిత్యము. ఇచటఁ జెప్పిన ద్విత్వము మాత్రము నిత్యము గాదు. నన్న-నను. ఇట్లె నిన్న-నిను, తన్న- తను.

తృతీయాదౌ యనుతర్వాతిసూ.బట్టి యీద్విత్వము ద్వితీయయంద యని గ్రహింపఁదగు.[1]

27. తృతీయాదా[2]వత్వం దీర్ఘశ్చ సమ్మతః.

తృతీయాదౌ=తృతీయ మొదలుకొని మిగిలినవిభక్తులు పర మగుచుండఁగా, అత్వమ్=పూర్వమునం దత్వమును, దీర్ఘః చ=దీర్ఘమును, సమ్మతః=ఇష్టమైయున్నది.

తానానీశబ్దములకుఁ దృతీయాదివిభక్తుల చేకవచనము పర మగునపు డత్వమును, దీర్ఘమును నగును. తానానీశబ్దములలో

---

1. సా.త్రి.శ.లో నసుచేత నాన్నచేత, నానుచేత నిత్యాదిగా నుదాహరింపఁబడుటచేఁ దృతీయాదౌ యనునదియు నిట నన్వయించి నన్నుచేత, నీనుచేత నిత్యాదిగా సాధింపవలెనా? ఇవి యానాఁటి వ్యవహారమునఁ గలవేమొ కాని నేఁడు వింతలు.

2. పైరూపములె యథర్వణుఁడుద్దేశించినఁ దృతీయాదావాత్వం (మద్రాసుప్రతి) దీర్ఘశ్చ యనుపాఠముతోఁ బూర్వోక్త మగుద్విత్వమునకు వికల్పతయును నట్లె ప్రపూర్వసూ.చే ద్వితీయాదులం దమునప్రకృతిహ్రస్వమునకు వికల్పముగా దీర్ఘమును నగు నని చెప్పి నన్నుచేత, ననుచేత, నానుచేత, నాన్నుచేత ననురీతిని నాల్గు విధము లైనరూపములను జూపవలె. కాని నృసింహకవి అమావా విభక్తిచతుష్టయస్య యని చేసిననియమ మిందు లేమి (అందును సూత్రమునఁ గలదో లేదో మూలలక్షణము నష్టము.) నథర్వణుఁడు సా.త్రి.శ.లోనిమతాభిప్రాయము గలవాఁడు కాదేమొ యనిపించు. కావున నీలక్షణము నేటిలక్ష్యములకనుగుణముగఁ బైరీతిని గ్రహింపఁబడినది.

నత్వము తాశబ్దమునకును దీర్ఘము నీనాశబ్దములకు నగు నని లక్ష్యానుగుణముగ గ్రహింపవలె.

తా. ను గ్వా స్యాత్ - తాను. తృ.ప.లో నిది ప్రకృతి. సుస్లునుల- యని చేత-తాను+చేత. నిత్యం హ్రస్వః- తను+చేత. ప్రస్తుత సూ.చే, చేతతృతీయ పర మగుచుండ ముందటియాత్మార్థక తనుశబ్ద నువర్ణమునుత్వమున కత్వము. తనచేత, ఇట్లె తనకొఱకు మొ॥ బహుత్వమున (తా+ను-తాము) తము-చేత=తమచేత- మొ॥

నానీశబ్దములకుఁ దృతీయాదులందు దీర్ఘ మగును. నా- నుగ్వా స్యా త్తనుసూ.చే నాను. నిత్యం హ్రస్వః-హ్రస్వము. నను +చేత. ఈసూ.చే దీర్ఘ మైన నానుచేత. ఇట్టివి గలవా?

నుగ్వాసూ.నందలి'వా'శబ్దముచే నువర్ణ మగుట వికల్పము. కావునఁ దృతీయాదులలో నువర్ణము రానిశబ్దమె ప్రకృతిగా నిల్చు నని గ్రహించిన నా+చేత-నిత్యం హ్రస్వః- అని హ్రస్వము కాఁగా, నీసూ.చే దీర్ఘ మై నాచేత నని యవు. ఇట్లె నీచేత, నీయందు మొ॥

ఎల్లవిభక్తుల హ్రస్వము నందు తాశబ్దముతో నీనాలనుగూర్చి చెప్పుటచే నిత్యం హ్రస్వో ద్వితీయాదౌ యని ద్వితీయాదులందు నీనాలకును హ్రస్వము(ద్వితీయలోవీనికిని గలదు.)(తృతీయాదులలో) గాఁగా మఱల నిట్లు దీర్ఘము విధింపవలసివచ్చె నని గ్రహింపఁదగు.

తాశబ్దము మాత్రము నువర్ణ మైనరూపమె ద్వితీయాదులందుఁ బ్రకృతి యగు నని వాశబ్దముచే గ్రహింపవలె. ద్వి.ప.లో నువర్ణ మున్నను బహుత్వమందు 'ల' యగుట లేదు గాన ద్వితీయలో నువర్ణాంతము ప్రకృతి యై ద్వితీయాను-లప్రత్యయములు వీనిపై నిలువ వని లక్ష్యానుగుణముగ నూహింపవలె. ('ల'కు'ము' చెప్పిన ద్వితీయలో నువర్ణాంతము ప్రకృతి యన నక్కఱ లేదు.)

28. *ఏషాం నే రే శ్చ లోపః.

ఏషామ్ = వీని, నేః = నివర్ణమునకు, రేః చ = రివర్ణమునకును, లోపః = లోప మగు.

ఏషా మ్మనఁగా- తా,నా,నీశబ్దము లని పూర్వ సూ.ఁబట్టి స్పష్టము. తానానీశబ్దములపైని నిరివర్ణకములకు లోప మగును.

సా.త్రి.శ.బట్టి యీసూత్ర మిట్లు గ్రహింపఁబడెఁ గాని యిందు ని,రివర్ణములు విధింపఁబడలేదు. (తద్ధితానాం మహాత్తో ర్ని రమః, టాదిషు చ-(తద్ధి.8,9) అని నివర్ణమును, జసో రుః, నిత్య ముత ఇత్- (సర్వ.3,4) అని రివర్ణమును సా.త్రి.శ.లోఁ జెప్పఁబడె) అట్లు ద్వితీయావిభక్తులుగను, తృతీయాదులలోఁ బ్రకృతులుగను నగు ని,రి యనువర్ణములకుఁ బ్రస్తుతసూ.చే లోప మగును. లోప విధానముచే నీసూ.చేతనె చేసి లోపింపఁజేయఁదగును.

నాచేత, నీకొఱకు తనయందు ననుచో నిట్లు నివర్ణము వచ్చి లోపించును. కాన నానిచేత, నీనికొఱకు, తననియం దని యుండదు. ఇట్లే బహుత్వమున మాచేత మీకొఱకు, తమయందు ననుచో రివర్ణ మయి లోపించును. కాన మారిచేత, మీరికొఱకు, తమరియం దని యుండదు.

ఈనిరివర్ణకములు పుంస్త్వమునందు మాత్రమె వచ్చి లోపించును. కావునఁ బురుషేతరవాచకము లగునీశబ్దములకు నిరి-ప్రాప్తించుటయు లోపించుటయు నుండదు. రూపము లిట్ల యగును.

29. *న సర్వేషాం తు క్వచి త్క్వచిత్.

---

* రినో ర్లుక్- అస్మదాదీనాం శబ్దానాం రిప్రత్యయనిప్రత్యయయో ర్లుక్ స్యాత్. నేనినిచేత- మేమిరిచేత ఇతి న. సా.త్రి.శ.సర్వ.20.

* క్వచి న్న సర్వేషామ్. సర్వనామశబ్దానాం క్వచి త్స్థలేషు నిప్రత్యయరిప్రత్యయయో ర్లోపో న స్యాత్. వాని, వానిచేత సా.త్రి.శ సర్వ.21.

సర్వేషామ్ = లాక్షణికు లెల్లరి మతమునను, క్వచిత్, క్వచిత్ తు = కొన్ని కొన్ని యెడల, నేః, రేః చ లోపః = నివర్ణముయొక్కయు, రివర్ణముయొక్కయు లోపము, న = లేదు.

ఏషాం నే రే శ్చ లోపః అనుపూర్వసూ.నుండి నే రే శ్చ లోపః అను భాగ మిం దనువర్తించు. ఆ.పూర్వసూ. తానానీశబ్దముల పైని నిరివర్ణములకు లోపము చెప్పుచున్నది. కావునఁ దదితరము లగుసర్వనామశబ్దములపైఁ గొన్నికొన్ని యెడల ని-రి-వర్ణములకు లోపము రా దని లాక్షణికు లెల్లరిమతమై యుంట నీ.సూ. చెప్పుచున్నది.

ఒక్కని, వారిచేత- మొ॥

క్వచిచ్ఛబ్దముచేఁ దానానీశబ్దేతరము లగుసర్వనామములపైఁ గూడఁ గొన్ని యెడల నీలోపము గల్గవచ్చును. మనచేత, మొ॥ తదాదు లగుసర్వనామముల ప్రక్రియ యిందుఁ బ్రస్తావింపఁబడలేదు. ఇతర(పూర్వ)వ్యాకరణములనుండి తెలియవలె నని యథర్వణుఁ డెంచి యుండవచ్చు.

అస్మదో లో ర్మో బహుల మాత్మనో ఒథ మువర్ణకః
త్రయాణాం ద్వి శ్చ హ్రస్వ శ్చ ప్రకృతి శ్చ సమా త్రిషు-9

30. *అస్మదో లో ర్మః

అస్మదః = అస్మదర్థక మగునాశబ్దమునకుఁ బరముగ నున్న; లోః = లువర్ణమునకు, మః = మకార మగును.

నా(నీ, తా)శబ్దముల ప్రథమాదిబహువచనాంతరూపములు సాధింపఁబడుచున్నవి. అస్మదర్థక మగునాశబ్దమునకుఁ బరముగ నున్న లువర్ణమునకు మకార మగును. లోః (లువర్ణకమునకు) అని చెప్పినను,

---

* అస్మదో నిత్యమ్- అస్మచ్ఛబ్దస్య వకారస్య ప్రథమాబహువచనే మకారో నిత్యం స్యాత్. నేము-మేము. సా.త్రి.శ.సర్వ.14.

లువర్ణమునందలిలకారపుఁబొల్లుస్థానమునను మకారమై మిాఁది

యుత్వము నిలిచి ము అని యగు నని తెలియవలె. తరువాతిసూ.న మువర్ణకః అనుటఁబట్టియు. (అస్మదో లో ర్మః?)

నాశబ్దముపై ప్ర.బ.వివక్షలో సుప్లునుల యని లువర్ణమై నా+లు. ఈసూ.చే లకారమునకు నిత్యముగా మకారమై నాము. ప్రకృతి కేత్వమును, నకారమునకు మకారము నగు నవి యిందుఁ జెప్పఁబడలేదు.[1] నేము-మేము. మకారము నిత్యముగాఁ జెప్పుటచే నేరు మేరు అని యుండ దని నృసింహాకవి (సా.త్రి.శ.సర్వ.14).

బహువచనాంత మగు నాము- అనునీరీతిరూపము ద్వితీయాది బహువచనములకుఁ బ్రకృతిగా నిలుచును.

31. *బహుల **మాత్మనో** ఽథ **మువర్ణకః.**

అథ=పిమ్మట, ఆత్మనః = ఆత్మార్థక మగు తాశబ్దముయొక్క,

---

1. అస్మదో నో ర్మో బహులమ్- అని చెప్పిన నోః రెండునకారములకు మకార మగు. 'నాను' (ప్ర.ఏ.)అనునదే ప్ర.బ.లోను బ్రకృతి యై నకారమునకు మకార మై మాము- మేము అని యవు. బహుళశబ్దముచే మొదటినకారమునకు మకారము లేకున్న నాము- నేము. అప్పుడు విభాషా మో జసి -(యుష్మదస్మచ్ఛబ్దయో ర్నకారస్య మకారో వా స్యా జ్జసి పరే) సా.త్రి.శ.సర్వ.11. అనునది యిట్టి దగు. కాని యుష్మచ్ఛబ్దప్రస్తావన లేకుంటయు, నానుపై ప్ర.బ. ఏ మగునో చెప్పఁబడకుంటయుఁ దరువాతిసూ. తాము అనుచో ప్ర.బ.లో మువర్ణకము ను జెప్పుటయు ననుసరించి ప్రాఁతప్రతి కనుగుణముగాఁ బైపాఠము స్వీకృతము. ఇది విశిదిసప్రక్రియాభాగము చాలఁ గలదు గదా. అట్లైన ప్రకృతినకారమునకు మకారము చెప్పఁబడలేదనఁదగు.

* ఆత్మన శ్చ ఆత్మన్‌శబ్దస్య ప్రథమాబహువచనే మకారో వికల్పేన స్యాత్-
తాను-తారు-,

1.కిఞ్చ అస్మదో నకారస్య మకారస్య నిత్యత్వా దాత్మనో బహుళత్వా చ్చ యుష్మదః సూత్రే ఽనుక్తత్వా త్తస్య నా స్త్యే వేతి జ్ఞాతవ్యః. నీవు- నీరు- మీరు ఇతి సా.త్రి.శ.సర్వ.13.

లోః = లువర్ణమునకు, ముఃవర్ణకః = ముప్రత్యయము, బహులమ్ = బహుళముగా నగును.

'ను గ్వా స్యా దస్మదాత్మనోః' అనుచో మొదట అస్మదాత్మార్థకశబ్దముల ప్రథమ(ఆది) ఏకవచనరూపము సాధింపఁబడె. అందు మొదటిఅస్మచ్ఛబ్దమునకు ప్ర.బ.లో నగుకార్యము నింతకు ముందు (20)సూ.నఁ జెప్పె. కాన నిఁక మిగిలినయాత్మార్థకమునుగూర్చి చెప్పుట నుద్దేశించి అథ శబ్దము ప్రయుక్తము (అస్మచ్ఛబ్దప్ర.బ.రూపనిరూపణానంతరము మిగిలియున్న - అని తాత్పర్యము.)

తాశబ్దమునకుఁ బర మైయున్నప్ర.బ. యగు లువర్ణముస్థానమున మువర్ణకము బహుళముగా వచ్చును.

తాశబ్దముపై ప్ర.బ.విభక్తిలో సుస్లునుల యని లువర్ణము- తా+లు. ఈసూ.చే లుస్థానమున మువర్ణకము.తాము. బహుళ మనుటచే మువర్ణకము రాకుండవచ్చును. అపు డే మగునో యింకఁ జెప్పఁబడలేదు. (పూర్వవ్యాకరణములనుండి గ్రహింపవలె నేమొ॥) సా.త్రి.శ. ననుసరించి సర్వనామములకువలె (ము రానిపక్షమున) తా + లు. అనుచో లుస్థానమున రువర్ణ మయి 'తారు' అని యేర్పడును.

యుష్మదర్థకమునకు 'ము' అసలు చెప్పఁబడలేదు గావున నీ+లు అనుచో (తారువలె) సర్వనామములకువలె లుస్థానమున రువర్ణ మై నీరు- మీరు అని మాత్రమె యగును.

మువర్ణకాంతమగుచట్టి తాము అనురీతిరూపమె ద్వితీయాదిబహువచనములకుఁ బ్రకృతిగా నిల్చును. తారు అనురీతిని నిలువదు.

32. [1] త్రయాణాం ద్వి[2] శ్చ హ్రస్వ శ్చ.

---

1. ఇట్టిలక్షణము సా.త్రి.శ.లో నష్ట మేమొ. పైవిభక్త్యంతరూపము లట నెల్లఁ గానరావు. 2. ఇట 29పుటలో నథర్వణుఁడు ద్విసంజ్ఞ నుపయోగించినయాస్థలము గానకుంట ప్రమాదము.

త్రయాణామ్ = ఈమూఁడుశబ్దములకును, ద్విః చ = మీఁది హల్లునకు ద్విత్వమును, హ్రస్వః చ = ప్రకృతిదీర్ఘమునకు హ్రస్వమును వచ్చును.

మూఁడుశబ్దము లనఁగాఁ బూర్వప్రసక్తము లైనఅస్మద్యుష్మదాత్మార్థకము లగునా-నీ-తాశబ్దములు. వీని కేకవచనరూపములు చెప్పెఁ గాన, ద్వితీయాదిబహువచనాంతరూపములనుగూర్చి చెప్పుచున్నాఁడు.

తా-నా-నీశబ్దములకు హ్రస్వమును మీఁదిహల్లునకు ద్విత్వము నగును. నిత్యం హ్రస్వో ద్వితీయాదౌ, ద్రుతస్య ద్విః ఇత్యాదిగాఁ బూర్వ మేకవచనస్థలమునఁ జెప్పినకార్యము లెల్ల బహుత్వమునను నగును.

దీనినిబట్టి యింతకుముందు నా,తాశబ్దములకు ప్ర.బలోఁ జెప్పిన-నాము, తాము, అనువానివలె నటఁ జెప్పఁబడనినీశబ్దమునకును ద్వితీయాదులందు మువర్ణ మయి(ప్రకృతి శ్చ సమా త్రిషు?)నీము-అనునది ప్రకృతిగా నెల్చు నని యూహింపవలె. లక్ష్యానుగుణముగ నానీల నకారమునకు, (బహుత్వమున) మకారమును.

మాము, మీము, తాము అని యుండఁగా ద్వితీయలో నీసూ.చే నిత్యముగా హ్రస్వమును, మము, మిము, తము, (వికల్పముగా) ద్విత్వము నయి మమ్ము,మిమ్ము, తమ్ము- అని యగును.

ఇ-చ్చోటిచశబ్దముచేఁ దృతీయాదిబహుత్వమున నేకవచనస్థలము లందువలె 'తృతీయా దా వత్వ' మ్మని (తాము- నిత్యం హ్రస్వో ద్వితీయాదౌ తము)యాత్మార్థకమున కత్వ మై- తమచేత,తమకొఱకు, తమకు మొ॥ నానీ(మామీ)శబ్దములకు దీర్ఘ శ్చ యని (మా-మీ నిత్యం హ్రస్వో ద్వితీయాదౌ- మచేత, మిచేత) దీర్ఘ మై మాచేత,

మీూచేత. తృతీయాదులలో నస్మద్యుష్మదర్థకప్రకృతి మువర్ణాంతము గా దని లక్ష్యానుగుణముగ గ్రహింపఁదగును.

తృతీయాదులందును నీహ్రస్వద్విత్వములె యయి (సా.త్రి.శ.లో నిట్లగావచ్చు నేమొ) మముచేత, మమ్ముకొఱకు, తమువలన, తమ్ము వలన, (మిముకు, మిమ్ముకు) నని యగు నని యథర్వణుండు తలఁచి యుండు ననుటకంటెఁ బైసమన్వయము మే లేమొ. పరిశీలింపఁదగు.

33. *ప్రకృతి శ్చ సమా[1] త్రిషు.

త్రిషు చ=మూఁడులింగములయందును, ప్రకృతిః = తానానీ శబ్దములప్రకృతి, సమా=సమ మైయుండు.

అస్మద్యుష్మదాత్మార్థకము లైన నా, నీ, తాశబ్దములప్రకృతి పుం,స్త్రీ,నపుంసకలింగములు మూఁట సమ మై -(ఒకే రూపమున) యుండు. అనఁగాఁ బురుషాదివాచకము లగునపు డని యర్థము.

నేను రాముఁడను, నేను సీతను, నేను గజమను.

పురుష,స్త్రీ,తదితరవాచకత్వమున నస్మదర్థ మొక్కటీరుగ నున్నది. ఇట్లు నీవు- తాము మొ॥

సర్వవాచ్యం సర్వనామ యని సర్వనామము సర్వవస్తువులకు వాచకము. అయ్యును తత్తద్వాచకములు విభక్త్యంతములకు రూప భేదము గలదు. వాఁడు, ఆమె, అది. ఒకఁడు, ఒకతె,ఒకటి. మొ॥ అస్మదాద్యర్థకములవిభక్త్యంతరూపములును నొకేతీరుగ నుండును.

ఇంతకు ముందు తత్సమాదులప్రక్రియలోఁ బుంలింగములు, స్త్రీలింగములు, నపుంసకలింగములు ననుక్రమమునఁ జూపె. కాఁగా

---

* సమా త్రిషు- యుష్మదస్మదాత్మన్ శబ్దాః లిఙ్గత్రయే ఽపి సమా స్స్యుః. నీవు రాముఁడవు, నేను సీతను, తాను గజము, ఇత్యాది. సా.త్రి.శ.సర్వ.22.

నిట నస్మదాదులకును లింగభేదమునుబట్టి రూపములు చెప్పవలసి యుండ మూఁడులింగముల సమ మగుట చెప్పియుండు.

సర్వనామములనుగూర్చి చెప్ప మొదలిడి నానీతాశబ్దముల ప్రక్రియ కొంత చెప్పెను. ఇఁక నీయంశము నింత ముగించె.

(అవ్యయాని)

*అథ [1]పౌలస్త్యరావణావ్యయపాఠః-

34. అయ్యాకాద్యా [2]స్తథాపుడు శ్చేప్డు శ్చ కద ఓ మఠి
అంగనన్తాః [3]క్త్వా మిగుల శ్చేత్యా ద్యవ్యయసంహతిః -10

అథ=ఇఁక, పౌలస్త్యరావణఅవ్యయపాఠః=పులస్త్యునిమనుమఁడగురావణుఁడు పేర్కొనిన తెలుఁగవ్యయములపాఠము.

ఇచట రావణుఁ డనునాంధ్రలాక్షణికుఁడు పఠించిన తెలుగులోనియవ్యయములు పేర్కొనఁబడుచున్నవి.

అయ్యాకాద్యాః=అయ్య, అకట, మొ॥, తథా = అల్లె, అపుడుః చ=అపుడు- అనునదియు, ఇప్డుః చ = ఇప్డు అనునదియు, కద=కద యనుశబ్దమును, ఓ=ఓ యనునదియు, మఠి=మఠి యన్నదియు, అంగనన్తాః[4] =అంగన్ అనునది యంతమందుఁ గలవి, క్త్వా=

---

* సా.త్రి.శ. అవ్య.

1. రావణుఁ డనువాఁ డాంధ్రలాక్షణికుఁ డని యీలక్షణములచే స్పష్టము. ఇతనిని పౌలస్త్యుఁ డగుదశకంఠుఁడుగాఁ బేర్కొనుట విచార్యము.

2. స్తథాప్డు శ్చేపుడు శ్చ. అం.సా.ప.

3. క్త్వామిత చాలు. వ్రా. బాలు ఆం.వ్యా.వి. ఆం.కౌ. కౌకదానికి, త్రి.శ.,(ఆం.సా.ప.) ప్రతి కనుబంధముగాఁ గానవచ్చువార్షస్వత్యసూ.లలో దీనికి వివరణమున మిగుల అను శబ్దము చూపఁబడె. వ్రాఁతప్రతులకు సన్నిహిత మగుట నది స్వీకరింపఁబడె.

4. అంత యనుప్రత్యేకపద మిట ఆం.వ్యా.వి. పేర్కొనె. (I.183)అన్తాః అను బహువచనముచే నది కుదుర దని తోఁచెడి.

క్త్వార్థక 'శి' ప్రత్యయాంతములు, మిగులః చ = మిగుల- అనునదియు, ఇత్యాది = అను మొద లగుశబ్దములు, అవ్యయసంహతిః = తెలుఁగు లోని యవ్యయములసముదాయము.

అయ్య, అక్క- మొ॥-అయ్యాక్కాద్యాః అనుచోటియాద్య శబ్దముచే నృసింహకవి సా.త్రి.శ.లో అమ్మ, అన్న, అత్త మున్నగు నవి గ్రహించెను. అమ్మచేత, అయ్యలార!- ఇత్యాదిగా నితరవిభక్తి వచనములతోఁడిరూపము లుండఁగా నివి యవ్యయము లగు టెట్లు? రానయ్య, పోవక్క- యిత్యాదిగా నప్రయుక్తమైనయయ్యాదులపై నిట్టిస్థితి యుండదు గాన నట్టి వవ్యయములుగా నిట నుద్దేశించెనా? అది యవసరమా? పరిశీలింపఁదగు.

అపుడు, ఇపుడు, ఇట్లె ఎపుడు- అనునవియు నవ్యయములు గావు. అప్పుడిప్పుడెప్పు డనుశబ్దములు నిత్యైకవచనాంతములు. అప్ప టికి, ఎప్పటన్, ఇప్పట ననురీతినివి(యూపవిభక్తికములై)యథార్థముగా నితరవిభక్తుల నందును. అప్పుడు- అపుడు- అప్డు అనునవి పర్యాయ ములె కదా. ద్విత్వ(అపటికి)ఉత్వ(అప్ట)లోప మితరవిభక్తివచనముల గల్గవు.

కడ-ఓ-మఱి యనుశబ్దము లవ్యయముల.

'అంగన్' (అంగన్) అనునది తుమర్థమున నగును. (అంగాంగౌ- 9-48) చేయఁగన్, చేయంగన్, అనురీతి నివి యవ్యయములె. (షష్ఠి విభక్తిమాత్రము విశేషము. కలుగంగఁబట్టి) ఇట్లె చేయన్ మొ॥.

క్త్వార్థక(శిప్రత్యయాంత) మవ్యయమె. చేసి, మొ॥

ఇట్లె వ్యతిరేకక్త్వార్థకమును. చేయక మొ॥

మిగుల అన్నది మిగులుధాతువుయొక్క తుమాద్యర్థకరూపము. (అంగనన్త్వా)మిగులంగా, మిగులన్ విశేషముగాఁ జెప్పుట విశేషము. మిగుల కాక మ ఱే దైనఁ జెప్పఁబడిన దేమొ కూడ విచారింపవలె.

ఇత్యాది యను-చోటియాదిశబ్దముచే అయ్యో, అక్కటా
(అయ్య- అక్క- ఆద్యాః అను-చో అయ్యో అక్కటలు చెప్ప వీలు లేదు.) మొ॥లత్యాద్యనుగుణముగ నవ్యయములుగాఁ జెప్పవలె.

అవ్యయములనుగూర్చినలక్షణ మిది యొక్కటె. తెలుఁగవ్యయములను గుర్తించుయత్నము ప్రశంసింపఁదగినది.

సదృశం త్రిషు లిఙ్గేషు సర్వాసు చ విభక్తిషు
వచనేషు చ సర్వేషు య న్నవ్యేతి త దవ్యయమ్।

ఇతి శ్రుతిః —**11**

త్రిషు = మూఁడు, లిఙ్గేషు = లింగములయందును, సర్వాసు = అన్ని, విభక్తిషు చ = విభక్తులయందును, సర్వేషు = అన్ని, వచనేషు చ = వచనములయందును, యత్ = ఏపదము, నవ్యేతి = వికారమును బొందదో, తత్ = అది, అవ్యయమ్ = అవ్యయము.

ఇతి = అని, శ్రుతిః = (భాష్యకర్త పేర్కొనిన) ప్రసిద్ధి. (సంప్రదాయము)

ఏక, ద్వి, బహువచనములు సంస్కృతమున మూఁడు. కాన వచనేషు సర్వేషు అని బహువచనముతో నిర్దేశింపఁబడె. తెలుఁగున నేకబహువచనములు రెండే. కాన నారెంటియం దని గ్రహింపవలె. పుం, స్త్రీ, నపుంసకలింగములు మూఁడింటియందును ప్రథమాది విభక్తు లేడింటియందును, ఏకబహువచనములు రెంటను నేపద మెట్టి వర్ణవికారమును బొందక యుండునో యది యవ్యయ మనఁబడు నని ప్రాచీనసంప్రదాయము. లింగము వలన- విభక్తి, లేదా, సంఖ్యవలన నెట్టిమార్పునుబొందక యెల్ల లింగవిభక్తివచనములలో సదృశమైనరూపముతో నున్నశబ్ద మవ్యయము.

ఇంతకు ముందు పేర్కొన్న కద, ఓ, మఱి- మొ॥ ఇట్టివి.

నా తా నీ మొ॥ మూఁడులింగముల సమానమై యైనను విభక్తి వచనములకు సంబంధించి- (నేను- మమ్ము మొ॥) వికృతుల నందుటచే నివి యవ్యయములు గావు. ఇట్లె అప్పుడు మొ॥

తెలుఁగున నవ్యయము లేవో పూర్వాచార్యలక్షణమునఁ జేర్కొనినపిదప నవ్యయ మన నేమి యవ్యయ మని తెలియుట యెట్లో సంప్రదాయానుగుణముగ నిటఁ జేర్కొనె. (సి.కౌ.లోను నవ్యయప్రకరణాంతమున నీశ్రుతివచన ముద్ధరింపఁబడుటగమనింపనవు.

ఇంతటితో నవ్యయప్రకరణమును ముగిసినది. మఱల నీప్రకరణాంతమున నాంధ్రభాషాప్రశంస.

కణ్వః-

ఆన్ధ్రిసంస్కృతభాషా తు[1] దేవతార్హా[2] ప్రమోదదా[3]
సుబన్తై శ్చ కృదన్తై శ్చ యుక్తా స్వర్గప్రదా నృణామ్. -12

కణ్వః=కణ్వుఁడు, ఇట్లు చెప్పుచున్నాఁడు.

ఆన్ధ్రిసంస్కృతభాషా-తు = ఆంధ్రమును, సంస్కృతమును గలిసినభాష యన్నచో, దేవతార్హా = దేవతల(భాషణమున)కును నర్హ మైనది, ప్రమోదదా = (దేవతలతోఁ పాటుగా నెల్లరకును) సంతోషమును గల్గించుచునది, సుబన్తైః చ = ప్రథమాదినామ విభక్త్యంతములతోను, కృదన్తైః చ = కృత్ప్రత్యయాంతములతోను, యుక్తా=కూడినయీ(యాంధ్రసంస్కృత)భాష, నృణామ్=మానవులకు, స్వర్గప్రదా=స్వర్గసౌఖ్యమును గల్గించునది.

ఆంధ్రభాషాప్రాశస్త్యమును గణ్వుఁ డిట్లు ప్రతిపాదించుచున్నాఁడు.

---

1. స్తు 2. నాం.? 3. ప్రమోపకాః. ఆం.సా.ప., అర్హాః, ప్రమోపదః.మద్రాసుప్రతి. భాషా స్తు, దేవార్హాః, ప్రమోపదాః,- యుక్తాః అనురీతిని వ్రాఁతప్రతులఁ గాననవు. ఇది బహువచనము చింత్యము. యథార్థము పరిశోధింపఁదగు.

ఇది యాంధ్రసంస్కృతభాష. మనభాషయందు- (ఆంధ్రవిష్ణువునకై బ్రహ్మ సృష్టించిన)యాంధ్రముతో (గోదావరీతీరఋష్యాదులవలన)సంస్కృతము గలిసినది. అందుకె యిది యాంధ్రసంస్కృతభాష. (భాషా సంస్కృతాన్ధ్రీమయీ యని ధర్మరాజవచనము 18.) ఇట్టిభాష సంస్కృతముకంటె నధిక మగునది. ఆంధ్రసంస్కృతము గదా. సంస్కృతమును గూడిన దగుటచే గీర్వాణులకు నర్హము, (ఎల్లరకు)ప్రమోదకరమును. దేవతానాం ప్రమోదదా యనుచొప్పున దేవతలకు సంతోషకరము.(ఆంధ్రవిష్ణుభటు లాంధ్రమును సంస్కృతసహితముగ భాషించిరి గదా.) ప్రథమ మొద లగునామవిభక్తులు చివరఁ గలవి సుబంతములు. ధాతువు పైని వచ్చుక్రియావిభక్తి(తిఙ్) భిన్న మగుప్రత్యయము కృత్తు. కృత్ప్రత్యయాంతములు కృదంతములు. వీనిచేఁ దద్ధితాంతములు మొ॥ గ్రహింపవచ్చును. ఇట్లు నామవిభక్త్యంతములు, క్రియావిభక్త్యంతములు, తద్ధితాంతములు కృదంతములు మొ॥ పదములతోఁ (సంస్కృతమువలె) గూడిన యీ భాష నరులకు స్వర్గము నిచ్చునది. స్వర్గానందమును గల్గించు. ఈ భాషచే మానవులకు దేవతాత్వము గలుగు నని మొదలుగా నీ వాక్యములు(సంస్కృతభాషకంటె?) త్రిలింగభాష శ్రేష్ఠ మని ప్రతిపాదించుచున్నవి.

([1] కిఞ్చ [2]భగవతా భాష్యకారే ణాక్షేపః కృతః-

(త్రిలిఙ్గభాషాయాః) కో ధాతుః, కః ప్రత్యయః

కిం ప్రాతిపదిక మితి[3] —13

---

1. కుండలీకృత మగుభాగము వ్రాఁతప్రతులలో లేదు. సా.త్రి.శ. అవ. ననుసరించి గ్రహింపఁబడినది. లేనిచో నీయాక్షేపము కణ్వుఁడు చేసె ననవలె. కాని కణ్వుఁడు దీనికి సమాధానము చెప్పును గావున సా.త్రి.శ.వ్రాఁత యుచిత మనిపించెడిని.

2. "భగవతా భాష్యకారేణ" యనుటలో మహాభాష్యకర్త యగుపతంజలిమహర్షి యుద్దేశింపఁబడినట్లు తోఁచెడి. పతంజలినాఁటికిఁ (క్రీ.పూ.2.శ.) దెలుఁగె లేదని కణ్వునకుఁ బూర్వుఁ డగు నే "భాష్య"కర్తయో. పతంజలిమహర్షిమాత్రము గాదు. భ్రమప్రమాదము లిందుకుఁ గారణము గావచ్చును. 3. మిత్యాది. ఆం.సా.ప.పా.

కిన్తు=కాని, భగవతా=భగవంతుఁ డగు, భాష్యకారేణ = (మహా)భాష్యకర్తచే, ఆక్షేపః, కృతః = (తెలుఁగుభాషనుగూర్చి యిట్లు) నింద చేయఁబడినది.

త్రిలిఙ్గభాషాయాః = తెలుఁగుభాషకు, ధాతుః = ధాతువు, కః=ఏది?, ప్రత్యయః=ప్రత్యయము, కః = ఏది?, ప్రాతిపదికమ్ = ప్రాతిపదికము, కిమ్=ఏది-?

ఇతి=అని (భాష్యకర్త తెలుఁగుభాష నాక్షేపించె).

'సుబన్తైశ్చ కృదన్తైశ్చ యుక్తా' యని యింతకుముందు కణ్వుఁడు తెలుఁగుభాష సుబంతకృదంతయుక్తముగాఁ జెప్పె. ప్రాతిపదికముపైఁ బ్రథమాదివిభక్తులు చేరి యేర్పడినది సుబంతము. ధాతువుపై (క్రియావిభక్తిభిన్నమగు) ప్రత్యయము చేరినది కృదంతము. ఇట్లు తెలుఁగుభాషకుఁ బ్రాతిపదికలు, ధాతువులు, ప్రత్యయములు నున్నట్లు కణ్వుఁడు చెప్పెను గాని-

భాష్యకారుఁడు తెలుఁగుభాషకుఁ బ్రాతిపదిక మేది? ధాతువేది? ప్రత్యయ మేది? లేవు- అని యాక్షేపించెను. సంస్కృతమువలెఁ దెలుఁగుభాష ప్రకృతిప్రత్యయవిభాగము గలిగినది గా దని (కాన వ్యాకరణ మెట్లు?) భాష్యకర్త యాక్షేపసారము.

దీనికిఁ గణ్వుఁ డిట్లు సమాధానము చెప్పుచున్నాఁడు.

[1](కణ్వ స్తు య దాహ-)

శ్రుత్యాదిసమ్మతినా [2]చ

[3](త్రిలిఙ్గభాషాయా స్తు ప్రత్యయప్రాతిపదికాని న స్త్యేవ.)14

1,3. కుండలీకరణమందలిభాగము వ్రాఁతప్రతుల లేదు. సా.త్రి.శ.నుండి స్వీకరింపఁబడె. 2. సమ్మత్యా- యని సా.త్రి.శ.పాఠము. ఆం.కౌ.లో సమ్మతినా చ.—

తెలుఁగునకుఁ బ్రాతిపదిక ప్రత్యయ మాది విభాగము లే దనునాక్షేపమునుగూర్చి కణ్వుఁ డి ట్లనెను.

కణ్వః=కణ్వుఁడు, యత్ = ఏమి, ఆహ = చెప్ప నగా, శ్రుత్యాదిసమ్మతినా చ=శ్రుతులు (పండితసంప్రదాయములు) మొ॥ వానియంగీకారము ననుసరించి, త్రిలిఙ్గభాషాయాః తు = తెలుఁగు భాష కన్నచో, ప్రత్యయప్రాతిపదికాని=ప్రత్యయములును, ప్రకృతులును, సన్తి- ఏవ=నిశ్చయముగా నున్నవి.

పూర్వపండితసంప్రదాయము సమ్మతించియుండుటనుబట్టి తెలుఁగుభాషకుఁ బ్రకృతిప్రత్యయములు గలవు. ధాతువు, ప్రాతిపదికము, ప్రత్యయ మనురీతిని విభాగింపఁదగియుండుటచే సుబంత, కృదంతాదిఘటిత మనుట యుక్తమె. కాఁగాఁ బ్రకృతిప్రత్యయ విభాగము తెలుఁగునకు లే దనుట పండితసమ్మతము గా దని యభిప్రాయము.

ఈసందర్భమునఁ గణ్వుఁ డింకను ని ట్లనెను.

[1] ఆన్ధ్రసంస్కృతభాషాభ్యాం కవిత్వ మృషితాప్రదమ్. -15

ఆన్ధ్రసంస్కృతభాషాభ్యామ్=ఆంధ్రము, సంస్కృతము నగు భాషలతో, కవిత్వమ్ = కావ్యము, ఋషితాప్రదమ్ = తత్కర్తకు ఋషిత్వమును గల్గించును.

తెలుఁగు మఱియు సంస్కృతభాషలలోఁ జెప్పఁబడినకవిత యాకవికి ఋషిత్వము నిచ్చును.

1. ఇది రావణుఁడు చెప్పినట్లుగా సా.శ్రీ.శ.అవ. ఆం.కౌ. అవ.లో నిది కాణ్వము.

*తథా చ శ్రుతిః- ఋషి ర్విప్రః కావ్యేన.
+స్మృతి శ్చ- నానృషిః కురుతే కావ్య-
మిత్యాది[1] నిర్దిష్టవాన్ కణ్వః —16

తథా చ=మఱియును, శ్రుతిః=శ్రుతి, యిట్లు చెప్పుచున్నది.

కావ్యేన=కావ్యముచే, విప్రః = విప్రుఁడు, ఋషిః = ఋషి యగును.

విప్రుఁడు కావ్యరచనచేఁ, గవిత్వమువలన ఋషి యగును. సంస్కృతాంధ్రములలోఁ గవిత చెప్పినవాఁడు విప్రుఁడు, ఋషి యగును.

స్మృతిః చ=స్మృతిసైత మిట్లు పేర్కొనుచున్నది.

అనృషిః = ఋషి కానివాఁడు, కావ్యమ్ = కావ్యమును, న కురుతే=నిర్మింపఁజాలఁడు.

ఋషి గానివాఁడు కావ్యమును నిర్మింపలేఁ డని స్మృతియును చెప్పుచున్నది. ఈశ్రుతిస్మృతుల ననుసరించియు ఋషి యైననే కావ్యము నిర్మింపఁగలుఁ గావున సంస్కృతాంధ్రములందుఁ గవిత చెప్పినవాఁడు ఋషి యగుటలో వింత లే దని తాత్పర్యము.

ఇత్యాది=ఈ మొ॥వాక్యములను, కణ్వః=కణ్వుఁడు, నిర్దిష్టవాన్= పేర్కొన్నవాఁ డాయె.

ఇం దుద్ధరింపఁబడినవే కాక యివి మొ॥ నింకను బేర్కొన్న

* అం.కౌ.అవ..

తథా చ శ్రుతిః- ఋషి ర్విప్రః కావ్యే నేతి బృహస్పతిః పా.త్రి.శ.అవ.

+స్మృతి స్తు- నానృషిః కురుతే కావ్య మితి. పా.త్రి.శ. పూర్వసందర్భముఁబట్టి యిది రావణగ్రంథమందలిది. 1. ఇత్యాదినా. అం.కౌ.పా.

వాక్యములచే నాంధ్రభాషాకవిత్వముల ప్రాశస్త్యమును గన్వాడు నిర్దేశించెను.[1]

***అథర్వణశాఖోపనిషది-**

[1] **త్రిమూర్తీనాం సంస్కృతాన్ధ్రప్రాకృతాః ప్రియంకరాః ఇతి. —17**

అథర్వణశాఖోపనిషది = అథర్వణవేదమునకు సంబంధించిన శాఖకుఁ జెందినయుపనిషత్తులో నిట్లు చెప్పఁబడె.

త్రిమూర్తీనామ్=బ్రహ్మవిష్ణుమహేశ్వరులకు, సంస్కృతాన్ధ్రప్రాకృతాః = సంస్కృతము, నాంధ్రమును, ప్రాకృతమును, ప్రియంకరాః=ప్రీతికరము లైనవి.

ఇతి = అని (యథర్వణవేదీయశాఖోపనిషత్తులోఁ జెప్పఁబడి యున్నది.)

అథర్వణవేదీయ మగుశాఖకు సంబంధించినయుపనిషత్తులో నిట్లు చెప్పఁబడినది.

త్రిమూర్తులకు సంస్కృతాంధ్రప్రాకృతభాషలు ప్రీతికరములు. త్రిమూర్తులు- మూఁడుభాషలు. యథాక్రమముగాఁ జతుర్ముఖునకు సంస్కృతమును, శ్రీమహావిష్ణువున కాంధ్రమును, నీశ్వరునకుఁ బ్రాకృతములు నని చెప్పనవు. ఆంధ్రభాష యాంధ్ర మహావిష్ణువునకై సృజింపఁ(బ్రహ్మచే)బడినది కావున నాంధ్రము మహావిష్ణువున కిష్టము.(వేదముఖుఁడు గావున)బ్రహ్మకు సంస్కృతము ప్రీతికరము. ఈశ్వరునకుఁ బ్రాకృతము?

---

1. ఇటఁ జతుర్థకాండాంతగద్యవ్రాఁతప్రతుల నున్నది. ఇది సందర్భోచితముగాఁ లైని 18.వచనానంతరము గూర్పఁబడె.

* పా.త్రి.శ.అవ.23., ఆం.కౌ అవ.

1. త్రిలిఙ్గానామ్. పా.త్రి.శ.పా. ఈయుపనిషత్స్వరూపము తెలియలేదు. ఎందుండి యీవాక్య ముద్ధరింపఁబడినదో.

లేక బ్రహ్మవిష్ణుమహేశ్వరులు మూవురకు నీమూఁడుభాషలు సమానముగాఁ బ్రీతికరము లనియుఁ జెప్పనగు.

ఈయుపనిషద్వాక్యము నథర్వణుఁడే యుద్ధరించినట్లు చెప్పవలె.

***ధర్మరాజః-**

బ్రాహ్మణ్యం జన్మసు దేశేషు త్రిలిఙ్గో దైవతం హరిః
రాజా కురూద్భవో భాషా సంస్కృతాన్ధ్రమయీ భువి.

ఇతి. —18

ధర్మరాజః- ఈసందర్భమున ధర్మరాజు(ఇతఁడు నొకయాంధ్ర లాక్షణికుఁ డగునో లేక యెవరో) ఇట్లు పేర్కొనుచున్నాఁడు.

భువి=ఈభూమిపై, జన్మసు = పుట్టుకలలో, బ్రాహ్మణ్యమ్ = బ్రాహ్మణత్వమును, దేశేషు=దేశములయందు, త్రిలిఙ్గః= త్రిలింగ మును. దైవతమ్=దైవము(లలో)హరిః=శ్రీమహావిష్ణువును, రాజా = రాజు(లలో), కురూద్భవః = కురువంశశ్రేష్ఠుఁడును, (ధర్మరాజు?) భాషా=భాష(లలో) సంస్కృతాన్ధ్రమయీ=సంస్కృతము నాంధ్ర మును గలిసియున్నదియును శ్రేష్ఠము.

ఇతి=అని ధర్మరాజు చెప్పెను.

ఈలోకములో శ్రేష్ఠమైన వివి-

పుట్టుకలలో బ్రహ్మకులమందలిపుట్టుక శ్రేష్ఠము. దేశములలోఁ ద్రిలింగదేశము, శ్రేష్ఠము. ఇట్లె దైవము శ్రీహరియె. (దైవములలో శ్రీమహావిష్ణువు శ్రేష్ఠుఁడు.) కురువంశశ్రేష్ఠుఁడే (యుధిష్ఠిరుఁడు?) రాజు. సంస్కృత(సమ)సహితమైనయాంధ్రమె భాషలలో నెల్ల శ్రేష్ఠము.

---

* పా. త్రి. శ. అవ. 24, ధర్మరాజ స్తు య బాహ- అం. కౌ. అవ. 1. త్రిలిఙ్గ(ఙ్గా). బ్రా

తెలుఁగు నుండుట యను విశేషముచే సంస్కృత(సమ)సహిత

మగునాంధ్రము సంస్కృతముకంటెఁ గూడ మేల్తర మని ధర్మరాజు నభిప్రాయ మేమొ.

ఇటఁ దెలుఁగుభాషాప్రాశస్త్యము స్పష్టముగా నిర్ణయించి చెప్పఁబడినది.

ఇతి శ్రీచతుష్షష్టికలాధురీణాథర్వణాచార్యవిరచితే
త్రిలిఙ్గశబ్దానుశాసనే చతుర్థః కాణ్డః[1]

ఇది యఱువదినాలుగు కళలనేర్పరి యగు శ్రీయథర్వణాచార్యునిచే
రచింపఁబడిన త్రిలింగశబ్దానుశాసనమందుఁ జతుర్థకాండము.

---

1. 17,18.లు నాంధ్రభాషాప్రాశస్త్యమును జెప్పునవె కాన వ్రా.లలో వీనికి ముందున్న చతుర్థకాండాంతగద్య యిటఁ గూర్పఁబడినది.

5.1.2,1/2

పఞ్చమః కాణ్డః

(తద్ధితప్రకరణమ్)

ప్రకృతే- —1

ఇఁకఁ బ్రకృతమున- ప్రసంగవశమున నాంధ్రభాషాశాస్త్ర మునుగూర్చి చెప్పి ప్రస్తుత మగుత్రిలింగశబ్దానుశాసన మారంభించుచున్నాఁడు.

తద్ధితా అథ వక్ష్యన్తే బహులం తన్నిదర్శనమ్
ఉక్తప్రత్యయదిష్టం యత్ప్రాతిపదికా[1] త్తద్ధితః -2

1. తద్ధితా అథ వక్ష్యన్తే

అథ=పిమ్మట, తద్ధితాః=తద్ధితములు, వక్ష్యన్తే= చెప్పఁబడుచున్నవి.

తత్సమతద్భవాదులను నిరూపించినయనంతర మిపుడు తెలుఁగునందలితద్ధిత (తద్ధితాంత)ములు చెప్పఁబడుచున్నవి. శబ్దాధికారమునకుఁ బిదప(కారకసమాసములకు ముందె)తద్ధితములు చెప్పుట సి.కౌ, మార్గమునకు భిన్నము. తద్ధితసంజ్ఞ సంస్కృతమునుండి స్వీకరింపఁబడినదె. తద్ధిత మన నేమొ పైని జెప్పును.

2. *బహులం తన్నిదర్శనమ్.

తన్నిదర్శనమ్=ఆతద్ధితములయునికి, బహులమ్= బహుప్రకారము లైయున్నది.

---

1. స తద్ధితః అని అం.సాప. స తు తద్ధితః అని మద్రాసుప్రతి. అక్షరాధిక్యము. విషమవృత్తమా? యథార్థము విచార్యము.

* అనవి త్తద్ధితః- పా.త్రి.శ.తద్ధి-1.

† తద్ధితాః · అని · ఆం.సా.ప

తద్ధితము లనేకప్రకారములై యనఁగా నానాయర్థములం దానైప్రత్యయము లధికము లై యున్నవి. ఇట్లనుటలోఁ దద్ధితములను సమగ్రముగా నిరూపించుట సాధ్యము గా దనియు, నీప్రకరణమునఁ గొన్నిమాత్రమె చెప్పఁబడు ననియుఁ దాత్పర్యము.

3. +ఉక్తప్రత్యయదిష్టం య త్ప్రాతిపదికా త్తద్ధితః

ప్రాతిపదికాత్ = ప్రాతిపదికములకంటె, యత్ = ఏది, ఉక్తప్రత్యయదిష్టమ్ = చెప్పఁబడినప్రత్యయనిర్దేశమొ, ఆ ప్రత్యయము, తద్ధితః = తద్ధితము.

ప్రాతిపదికములకంటె విధింపఁబడినప్రత్యయమునకుఁ దద్ధితమని సంజ్ఞ. ఇటఁ ప్రాతిపదికాత్ (ఇట్లె ధర్మాన్మత్వర్థ ఏవ స్యాన్నామ్నః అని పిదపను) అని చెప్పినను దద్ధితములు ప్రాతిపదికముపైని యగు నని యభిప్రాయము గా దేమొ. సంస్కృతము ననుసరించి తద్ధితములు (స్వార్థికములు దప్ప) ప్రథమాదివిభక్త్యంతములపై నగును. కృత్తులు ధాతువులపై నగునవి కాఁగాఁ దద్ధితములు నామ (విభక్త్యంత)ములపై నగు నని చెప్పుట దీనితాత్పర్య మేమొ యనిపించెడి. తద్ధితములు పర మగుచుండ నామముతుదివిభక్తులు లోపించును (అంద(ము)గాఁడు - మొ॥) గావున విభక్తిలోపప్రసంగము లేకుండ నామములపైని యగు నని తలఁచిరో? 'రామునితనము' ఇత్యాదుల నామములపై నగు ననుట గుదురదు. అట్టి విట సాధించినజాడ మృగ్యము. మొత్తముపై నామములపై నగు ననుటలో నీవ్యాకర్తల యాంతర్యము పరిశోధింపవలసియున్నది.

+ ప్రాతిపదికా దుక్తప్రత్యయో య స్స తద్ధిత స్స్యాత్. పా.త్రి.శ. (లోవి యావృత్తినిబట్టి) తద్ధి.2. (సూత్రము వ్రాఁతప్రతుల నష్ట మైయుండవచ్చు.)

[1] ధర్మాత్ మత్వర్థ ఏవ స్యాత్ నామ్నః ప్రాయ స్తు తద్ధితే
ధర్మిణ స్త్వానుగుణ్యేన గాండ్వరీత్యాదయో మతాః —3

4. *ధర్మాత్ మత్వర్థ ఏవ స్యాత్ నామ్నః ప్రాయ స్తు తద్ధితే.

తద్ధితే = తద్ధితప్రత్యయ మగుసందర్భమున విషయమున, ధర్మాత్ = ధర్మవాచక మగు, నామ్నః తు = నామమునకంటెఁ బరమునగ, ప్రాయః = తఱుచుగా, మత్వర్థే, ఏవ = మతు(ప్) ప్రత్యయముయొక్క యర్థమునందు మాత్రమే, స్యాత్ = అగును.

మతుప్ అనుసంస్కృతతద్ధితప్రత్యయముయొక్క యర్థము (కలిగిన) (మతు(ప్)+అర్థ) మత్వర్థము. ధర్మమును బోధించునట్టిశబ్దములకుఁ బైనైనచో, మతుప్రత్యయార్థమునందు మాత్రమె తద్ధిత ప్రత్యయము లగును. గాండ్వరీత్యాదయో మతాః అనువర్త్యమాన సూ.ననుసరించి, గాఁడు, అరి మొ॥ ఇట్టివి. 'అందము' సొగసు మొ॥ ధర్మవాచకములు.

వీనిపైఁ బ్రస్తుతసూ.చే మత్వర్థమున గాఁడు ప్రత్యయ మైన-సొగసు(కా)గాఁడు. అంద-(ము)గాఁడు- అందగాఁడు మొ॥ అరిప్రత్యయమైన సొగసరి- మొ॥ జూద+అరి- మొ॥.

5. +ధర్మిణ స్త్వానుగుణ్యేన.

ధర్మిణః తు = ధర్మివాచకము లగుశబ్దములకైనచో, ఆనుగుణ్యేన = వాని కనుగుణముగా, స్యాత్ = తద్ధితప్రత్యయము లవును.

---

1. ఈశ్లోకము ఆం.సా.ప.ప్రతిలోఁ గానరాలేదు.

* మతుపి ధర్మాత్-తద్ధితే ధర్మనామ్నః పరతః ప్రాయో మత్వర్థ ఏవ గాండ్వర్యాదయ స్స్యుః. సా.త్రి.శ.తద్ధి.4.

+ ధర్మిణ శ్చ- ధర్మినామ్నః పరత శ్చానుగుణ్యేన గాండర్యాదయ స్స్యుః. మొక్కలిగాఁడు, తంత్రిగాఁడు- --పా.త్రి.శ.తద్ధి.5.

ధర్మివాచకము లగుశబ్దములకుఁ దఱుచుగ మత్వర్థమునందె తద్ధితము లగును. కాని ధర్మివాచకములకుమాత్రము తత్తదనుగుణముగా ననఁగా స్వార్థమునందుఁ దద్ధితము లగును. గాంద్వరీత్యాదు లని తరువాతిసూత్రమునుబట్టి గ్రహింపవలె.

(మొక్కల(ము) శబ్దముపై మతుబర్థమున 'ఇ' ప్రత్యయ మై) మొక్కలి యనునది (మొక్కలము గలవాఁ డనురీతిని) ధర్మివాచకము. ప్రస్తుతసూ.చే దానిపై నదే యర్థమున గాఁడు ప్రత్యయ మై మొక్కలిగాఁడు. ఇట్లె కల్లరి, కల్లరీఁడు (ఈఁడుప్రత్యయము).

గాఁడు, అరివంటి(మత్వర్థములు) వైన అనుగుణ్యేన-యనఁగా నదే యర్థమున- స్వార్థమున నగు నని చెప్పవలె. ఇతరార్థకప్రత్యయములను గూడ గ్రహించుచో, ధర్మివాచకములపై మతుబ్భిన్నము లగుభావ,స్వార్థాదులం దగు నని చెప్పనవును. లక్షణకర్తయభిప్రాయము పరిశీలింపఁదగును.

6. *గాంద్వరీత్యాదయో మతాః.

గాంద్వరీత్యాదయః = గాఁడు, అరి- యనుమొదలగునవి, మతాః=తద్ధితప్రత్యయములుగా సమ్మతము లైయున్నవి.

గాఁడు, అరి మొ॥ తెలుఁగునఁ దద్ధితములు. సంస్కృతమున నరసున్న లేనికారణమున 'గాండు' అని పూర్ణబిందువుతో నిర్దేశింపఁబడె. 'గాఁడు'- అనునది ప్రత్యయము. ఇత్యాదయః అనుచో అఁడు, ఈఁడు మొ॥ తద్ధితములను యథాప్రయోగముగ గ్రహింపఁదగును.

గాఁడు, అరి, మతుబర్థకములు. ఇట్లె అఁడు, ఈఁడు మొ॥

---

* గాంద్వరిడుజేండ్వాండువాండువండ్వాదయ స్తద్ధితాః- సా.త్రి.శ.తద్ధి.3.

ఋహ్రాప్రీహిపదా ద్గాండుః- బార్హస్పత్యసూత్రము.3.

పూర్వము మత్వర్థమును ప్రస్తావించుటచే నిట నాదిశబ్దముచే నెల్ల మత్వర్థీయములె గ్రహింపవలెనా? లేక యాయాయర్థములం దగు తద్ధితములను సామాన్యముగా గ్రహింపవలెనా. పైని మఱి కొన్ని ప్రత్యయములు చెప్పఁబడుచున్నవి. అంద-గాఁడు, అంద-గత్తె.(గత్తె) ఓయారి- (ఇ), మొ॥.

అది స్సమ్బన్ధజాత్యాదౌ లిఙ్గకార్యం చ సమ్మతమ్.
కత్తె కేమే పేలిడాద్యాః స్త్రియాం వే త్తరి కేచన -4

7. *అది స్సమ్బన్ధజాత్యాదౌ.

సమ్బన్ధజాత్యాదౌ = సంబంధము, జాతి మొ॥అర్థములందు, అదిః=అది యనునది యగును.

సంబంధము, జాతి మొద లగునర్థములలో ధర్మ ధర్మివాచకము లగుశబ్దములపైని అది యనుతద్ధిత ప్రత్యయ మగును. పూర్వము లగు 4,5సూ.ల (సా.త్రి.శ.) ననుసరించి ధర్మధర్మివాచకములపై నగు నని తెలియవలె.

సొగసు (ధర్మవాచకము)యొక్క- సంబంధము గలది, సొగసు గలది- యనురీతిని సంబంధా(మత్వ)ర్థమున నీసూ.చే నది ప్రత్యయ మయి సొగసు+అది- పూర్వరూపం చాది పరే (2-10) యని పూర్వ రూప మై సొగసుది. ఇట్లె కోమటి జాతి గలది- కోమటిది. కన్నె- ఇది ధర్మివాచకము- కన్నె+అది- కన్నెది.

ఇచటఁ బూర్వరూపము గానపుడు సొగసునది, కోమటియది

---

* సమ్బన్ధజాత్యాది ష్వదిః-మహదమహతో ర్ధర్మధర్మినామభ్యః పరత స్సమ్బన్ధజాత్యాది ష్వదిప్రత్యయ స్స్యాత్- సొగసుది. పా.త్రి.శ.తద్ధి.14.
జాతినామ్నాం దిః, సమ్బన్ధార్థే వర్వస్యాత్. అం.కౌ.హ 36,37.
ది స్స్యాత్ సమ్బన్ధార్థే వర్వస్యాత్. చిం.హ.25.

యనుతీరుగా సంధ్యభావము కాని సొగసది, కోమటది యనుతీరుగాఁ బరరూప మైన(పరరూపం చ వా స్యదా) రూపములు లేవు. అందుక చిం.ప్రభృతులలో నిది ద్విప్రత్యయము. కోమటియది యిత్యాదుల (నమహాత్) తచ్ఛబ్దము. (అందుకె పైని లింగకార్యము.8.సూ.)'అది' తద్ధిత మనుట యిట విశేషము.

8. లిఙ్గకార్యం చ సమ్మతమ్.

లిఙ్గకార్యమ్, చ=దానికిఁ దల్లింగశబ్దముల కగుకార్యమును, సమ్మతమ్=అంగీకరింపఁబడినది.

అది స్వమ్బన్ధజాత్యాదౌ యని పూర్వసూ.చే విధింపఁబడిన అది యనుదానికి, లింగకార్యమును సమ్మతమె. ఇట విధింపఁబడిన అది- తద్ధిత మగుప్రత్యయము. స్త్రీనపుంసకలింగ(వాచకత్వ)మునను ప్ర.ఏ.లో అది యనురూపము గలదు. ఇచట లింగకార్య మనఁగాఁ దచ్ఛబ్దమునకు స్త్రీనపుంసకములలో నితరవిభక్తులందుఁ గలుగు వాయా(లింగ)కార్యము లీతద్ధిత మగుఅదిశబ్దసందర్భమునను నగు నని తాత్పర్యము.

తద్ధిత మగుట నదిప్రత్యయాంతము ప్రాతిపదిక మగు. దానిపైఁ ప్రథమాదివిభక్తు లగు. సొగసుది (అనుచో ప్ర.ఏ. లోపింపఁజేసి?) ప్ర.ఏ.గా గ్రహింపవలె. ఇతరవిభక్తుల నగుకార్యము లిందుఁ జెప్పఁబడలేదు. కావున (ఇతరవ్యాకరణములనుండి) లక్ష్యములనుబట్టి యట్టి రూపములు గ్రహింపవలె. సొగసుది. ఇతరవిభక్తులలో సొగసువారు సొగసుదానిని, సొగసువారియందు, సొగసువానియందు. కోమటిది, కోమటిదానికి మొ॥.

ఇతరవిభక్తులలోనియీరీతియమహా త్తచ్ఛబ్దరూపముల ననుసరించియే అది-ద్విప్రత్యయముగాఁ జెప్పక సూరి సంబంధార్థమునఁ దచ్ఛబ్దముతో సమాసముగా నిట్టివానిని సమన్వయించె. (సమా.9).

9. *కత్తేకేమేపేబిడాద్యాః స్త్రియాం వేత్తరి కేచన.

వేత్తరి=పండితులమతమున, సమ్బన్ధజాత్యాదౌ= సంబంధము, జాతి మొ॥ అర్థమునందు, స్త్రియామ్ = స్త్రీత్వమున, కత్తేకేమేపే బిడాద్యాః=కత్తె, కె, మె, పె, బిడ, యను, కేచన=కొన్ని తద్ధితము లగును.

సంస్కృతమున హ్రస్వక్రమములు లేమి, కత్తే- ఇత్యాదిగా దీర్ఘములై యుంచినను లక్ష్యానుగుణముగ హ్రస్వముగా గ్రహింపవలె.

కత్తె, కె, మె, పె, బిడ యను మొః కొన్ని తద్ధితములు స్త్రీ బోధింపఁబడునవు డగు నని పండితులు పేర్కొందురు.

అది స్సమ్బన్ధజాత్యాదౌ యనుప్రపూర్వసూ.నుండి 'సమ్బన్ధ జాత్యాదౌ' యనుదళ మిం దన్వయించు నని (సా.త్రి.శ.వివరణముఁ బట్టియు) తెలియవలె. ఇట సామాన్యముగాఁ కత్తెప్రభృతులు చెప్పఁ బడినను, నిందు కె-మె-పె-బిడ (మొ॥) ఆ-ఈ-ఏ-యనుసర్వనామ ములపైనె (స్త్రీ బోధింపఁబడుచో) యగు ననియు, కత్తె-స్త్రీవాచకత్వ మున మత్వర్థమున నగు ననియు లక్ష్యానుగుణముగను, సా.త్రి.శ. వివరణమునుబట్టియును దెలియఁదగును.

సొగసు గలిగినయాఁడుది యనునర్థమున సొగసు- అను(ధర్మ) శబ్దముపై నీసూ.చే కత్తె యనుప్రత్యయ మై సొగసుకత్తె. సొగసు కత్తెలు- మొ॥(సా.త్రి.శ లో ఆకత్తె ఈకత్తె చాకలకత్తె యనురీతిని గూడఁ జూపఁబడె. విచారింపఁదగును.)

తదర్థక మగుఆశబ్దముపై స్త్రీత్వమున నీసూ.చే కె ప్రత్యయ

---

* కెమెపెబిడాది త్తదాదిభ్యః కత్తె ధర్మధర్మినామభ్యః,
(హ్రస్వత్వే దీర్ఘతదాదిభ్యో ధర్మధర్మినామభ్యః పరతస్సమ్బన్ధజాత్యాది ష్వేతే తద్ధిత ప్రత్యయా స్స్యుః) సా.త్రి.శ.తద్ధి 30,29.

యైన- ఆకె. మె ప్రత్యయ మైన- ఆమె. పె-ఆపె. బిడ-ఆబిడ. ఇట్లే ఈకె, ఈపె, ఈమె, ఈబిడ. ఏకె, ఏమె, ఏపె, ఏబిడ. మొ॥

ఈ ప్రత్యయములు ఆ-ఈ-ఏ-ఇతరములపైఁ గానరావు. సొగసుకె ఇత్యాది నుండవు. (సా.త్రి.శ. చూపినసొగసాబిడె ఇట్లే సొగసాకె)- యిత్యాదుల ఆబిడ, ఆకెశబ్దములు గా గుర్తింపవచ్చు.)

కత్తె తద్ధిత మగుట యితరవ్యాకరణములందును స్పష్టము. కెమెపె(బిడ)లు తద్ధితములుగాఁ జెప్పఁబడుట విశేషము.

ఆద్యాః కేచన యనుటచే గత్తె? (ఆఁడి) ఇత్యాదులు గ్రహింపఁబడు. అందగత్తె (వగలాఁడి) మొ॥

దయాయా మణ్ణి రల్లాద్యాః [1]వాండుంద్వేన్యంతగోయనాః
వడు శ్చ వా ద్విత్వం పుంసి దీర్ఘ శ్చ చోట ఏవ చ -5

10. *దయాయా మణ్ణి రల్లాద్యాః

దయాయామ్= దయార్థమున, అణ్ణిః = అణ్ణి, అల్లఆద్యాః = అల్ల- మొ॥ ప్రత్యయము లగును.

దయ యనఁగా నిటఁ బ్రేమ, వాత్సల్యము మున్నగురీతి నర్థము గ్రహింపవలె. ఈయర్థమునందు అణ్ణి, అల్ల మొ॥తద్ధితప్రత్యయము లగును. అమ్మ,అక్క- మొ॥శబ్దములపై నగు నని బార్హస్పత్య లక్షణము. ఆద్యశబ్దముచే ఆళు (సా.త్రి.శ.)మొ॥గ్రహింపఁబడు.

అమ్మ యనుశబ్దముపైఁ బ్రేమమున- నీసూ.చే అణ్ణి ప్రత్యయమై- అమ్మ+అణ్ణి, సంధి యై అమ్మణ్ణి; ఇట్లే అక్క+అల్ల- అక్కల్ల. అమ్మ+ఆళు- అమ్మాళు.

---

1. వాందేశ్వారింతగాయనాః, ఆం.సా.ప., వాందేశ్వారింతగోయనాః- మద్రాసుప్రతి.

* దయాయా మణ్ణ్యల్లాళ్వాద్యాః. సా.త్రి.శ.తద్ధి.32.

దయాయా మమ్మాక్కాదిభ్యో ఽణ్ణ్యల్లాద్యాః. బార్హస్పత్యము.10.

ఇట్టివి కావ్యవ్యవహారమునఁ గానరావు. నాఁటిజనవ్యవహారమున నుండియుండు. అమ్మ+(అ)లు-అమ్మలు- మొ॥ (అళు-పిదప అలు అయినదా?)

11. *వాండుంద్వేస్యంతగోయనాః[1,2,3,4,5,6]

వాండుంద్వేస్యంతగోయనాః = వాండు, ండు, ఏసి, అంత, గో, యన- యనునవి- తద్ధితములుగా నగును.

వాండు, ండు, ఏసి, అంత, గో, యన- యనునవి తద్ధితములుగా నగును. ఇవి వేని కేయర్థమున నగునో లక్ష్యములు, నితర వ్యాకరణములనుండి గ్రహింపఁదగును.

1. వాండు-అనఁగా వాఁడు అనునది తద్ధితముగా సా.త్రి.శ.లోఁ జెప్పఁబడె. జోగివాఁడు, మాలవాఁడు. పెద్దవాఁడు (సా.త్రి.శ.తద్ధి. 6,7 మొ॥)ఇట్టిచోట్ల వాఁడు పురుషవాచకత్వమున స్వార్థమునని యగునని చెప్పనవు. (విశేషణములకు విభక్తివివక్షలో సాధారణముగాఁ దచ్ఛబ్దము చేరు నని యాధునికలాక్షణికులు చెప్పుస్థలము లిట్టివి.) కల్లవాఁడు. పట్టుపుట్టమువాఁడు, మొ॥చోట్ల మత్వర్థమునం దయినట్లు చెప్పవలె. అమహదర్థమున- జోగిది, మాలది (8-14?) మొ॥ అదిలో

---

* వ్రాఁతప్రతులకు సన్నిహితముగా సా.త్రి.శ.లోనిలక్షణము లాధారముగా విధి యి ట్లూహింపఁబడె.

1. గాండ్వరిదుజేండుగింద్వాండువాండువత్వాదయ స్తద్ధితాః, జాతిసమృద్ధపురుషార్థే చ (-వాఁడు స్యాత్) ఆం.కౌ.హ.53.

2. తుత్రత త్రార్థే చ. ఆం.కౌ.హ.45, తదాదే ఫ్రులోందుమ్ పై.చం.తద్ధి.34. తత్రాఽద్యర్థేందుః,(అందు అని వివరణము) 3.మానా దేసిః, ఏసి స్వంఖ్యాయాః, 5. గో దేః 6. య(అ)నః పుంసి- సా.త్రి.శ.తద్ధి.53.55,62,56,57,58, (గింజాదిభ్యో ంతః.బా.12.)

నిందు సాధింపఁబడె- పోఁగివానిని, (పోఁగిదానిని) మొ॥రీతి నితర విభక్తుల నుందు.

2. 'ందు' అను ప్రత్యయము, ఆ- ఈ- ఏ- యనుశబ్దములపై తత్ర, అత్ర, కుత్ర యనునర్థములం దగును. ఆ ఈ- ఏ-లు హ్రస్వము నందు టయుఁ జెప్పవలె -అ(ఆ)- శబ్దముపై తత్రార్థమున 'ందు' ప్రత్యయమై అందు ఇ(ఈ)శబ్దముపై అత్రార్థమున 'ందు' వచ్చి ఇందు. ఎ(ఏ)పై కుత్రార్థమున- ందు- ఎందు. 'అందు' ప్రత్యయ మని చెప్పిన సా.త్రి.శ.లోను (హ్రస్వదేశ్యాశదాదిశబ్దములపై) ందు అనునదె యగుట లక్ష్యములందు గమనింపవచ్చు.

3. ఏసి- యనుప్రత్యయము మానార్థకశబ్దములపై విభాగార్థమున నగును. నాలుగు అనుసంఖ్యపై ఏసిప్రత్యయ మైన నాలుగు + ఏసి- నాలుగేసి. ఇట్లె ముంతెఁడు+ఏసి, ముంతెఁడేసి, గురిగింజంత+ఏసి=గురి గింజం తేసి- మొ॥

4. అంత యనుప్రత్యయము మానార్థక(గింజ- మొ॥)శబ్దములపై మానార్థమునం దగు. గురిగింజ- పరిమాణము గలది- యనునర్థమున గురిగింజ యనుశబ్దముపై- అంత యనుప్రత్యయ మై- గురిగింజ + అంత- గురిగింజంత- దుడ్డు+అంత- దుడ్డంత- మొ॥ ఇంత- ఇత్యాదులవంటి దగుఅంత ప్రత్యయ మనుట విశేషము.

5. గోఁగో యనుప్రత్యయము- అది,ఇది, ఎది యనుశబ్దములపైఁ బ్రత్యక్షదృశ్యార్థమున నగు నని సా.త్రి.శ. (ప్రత్యక్షదృశ్యార్థే హ్రస్వదేశ్యయదాదిపరస్మా ద్ద్విపర్ణకా త్పరతో గో స్యాత్.) అది యనుశబ్దముపై గోప్రత్యయ మైన అదిగో- అకనఁబడునది- యని ప్రత్యక్షదృశ్యార్థవిశిష్ట మగుతదర్థము.ఇట్లె ఇదిగో, ఎదిగో.బహుత్వమున అవిగో, ఇవిగో, మహత్త్వమున వాఁడుగో, వీరుగో- ప్రత్యక్షదృశ్యార్థమున ఏశబ్దముపై నగు ననుట చింత్యము. కాఁగా మహ

దమహాదర్థకప్రథమా(ఏకబహువచనా)ంతము లగుతదేతచ్ఛబ్దములపై గాగోవచ్చు ననఁదగు నేమొ.

వీనిపై విభక్త్యాదులు లేవు. ఈగాగోవర్ణాంతము లవ్యయము లనవలె. తద్ధిత మగునా?

6. యన- యనుప్రత్యయము ఆ-ఈ-ఏ- యనుసర్వనామము లపైఁ బురుషుని బోధించునపు డగును.ఆశబ్దముపై నాపురుషుఁడనునర్థమున నీసూ.చే యనప్రత్యయ మై ఆయన. ఇట్లె- ఈయన, ఏయన. (స్త్రీత్వమునందు, బిడ- వంటిదె పురుషవాచకత్వమున యన యను నది కావచ్చు.)

ఇటఁ జెప్పఁబడినవానిలో వాఁడు, ఏసి, అంత యనున వాయాశబ్దము లెల్లవానిపై నవుచుండ- ండు, గో, యన యనునవి ఆ-ఈ,ఏ-శబ్దములు మూటిపై మాత్రమె యవుట గమనింపనవును.

12. *వడు శ్చ.

వడుః చ=వడు అనుప్రత్యయము నగు.

సా.త్రి.శ లో నిది ప్రాస్వ నుగుయత్కిమర్థక మనఁగా ఎ(ఏ) శబ్దము పై నగు నని చెప్పఁబడె. 'వడు'లో నరసున్న యుండవలసి యున్నది. పుంసి దీర్ఘ శ్చ యనువక్ష్యమాణలక్షణమునుండి పుంసి యన్న దిట నన్వయింపఁదగు. ఎ(ఏ) యనుసర్వనామముపైఁ బురుషుని బోధించునపుడు వఁడు అనుతద్ధిత మగును. వఁడులో 'ఁడు'- డుజ్-ప్ర.ఏ. గాఁడు, వాఁడు అనుచోవలెనె. (కావున నిట 'వ' యన్నది మాత్రమె విధించిన నిది పుంస్త్వస్త్రీత్వముల రెంట నగు. పుంసి దీర్ఘ శ్చ యని దీర్ఘము పుంస్త్వమున మాత్రమె యవు. కాఁగా స్త్రీత్వమున ఎవతె, ఎవరితె- యనుచో తె,రితెలు మాత్రము

---

* వడు ర్యత్కిమోః- యత్కింశబ్దయో ర్వడుప్రత్యయ స్స్యాత్. ఎవడు. సా.త్రి.శ. తద్ధి.7. వడు వా యతః అం.కౌ.హ.52.

చెప్పినఁ జాలును. కాని వతె, వరితె యని 'వ' కూడ విధింపఁబడె. కాన ('పుంసి' యనుపదము నిట నన్వయించి) నీకార్యము పుంస్త్వముననే యని గ్రహింపకతప్పదు.)

ఎశబ్దముపైఁ బుంస్త్వమున- (ప్ర.ఏ.లో) నీసూ.చే వఁడు ప్రత్యయమై ఎవఁడు. ఇతరవిభక్తివచనముల- ఎవని, ఎవరు, ఎవని చేత- మొ॥

13. *వా ద్విత్వమ్.

వా=వికల్పముగా, ద్విత్వమ్=దానికి ద్విత్వమును వచ్చును.

వడు శ్చ-యనుపూర్వసూ.చే విధింపఁబడిన 'వఁడు' (వతె-వరితె)ప్రత్యయ(వకార)మునకు వికల్పముగా ద్విత్వము వచ్చును.

ఎవఁడు అనుచో నీసూ.చే వకారమునకు ద్విత్వమైన- ఎవ్వఁడు. వా యనుటచే ద్విత్వము రానిపక్షమున ఎవఁడు. ఇట్లె ఎవ్వరు- ఎవరు- ఎవ్వనిచే, ఎవనిచే- మొ॥

14. +పుంసి దీర్ఘ శ్చ.

పుంసి=పురుషుని బోధించునపుడు, దీర్ఘః చ=దానికి దీర్ఘము గూడ, వా=వికల్పముగా నగును.

వా ద్విత్వమ్మనుపూర్వసూ.నుండి వా యనుపద మిం దను వర్తించు. పూర్వ.సూ.నఁడు(వతెవరితె) శబ్దవకారమునకు ద్విత్వము చెప్పు. చశబ్దముచేఁ బ్రస్తుతకార్యము నటనె. దీర్ఘము స్వరమునకె కావున 'వఁడు'లో వకారముమీఁదియత్తున కని గ్రహింపవలె. పురు

---

* ద్విర్వా-సా.త్రి.శ.త.ద్ధి.23. (ద్విస్తదాదిభ్యః- ఆం.కౌ.హ.54. --సూత్రేణ ద్విత్వ మపి ప్రాప్తే- ఎవ్వఁడు. 55సూ.వివరణము.)

+ దీః పుంసి- పురుషార్థే ప్రకృతిప్రత్యయయో ర్దీర్ఘ శ్చ వా స్యాత్. ఏవాఁడు-- సా.త్రి.శ.తద్ధి.24.

షుని బోధించునపుడు, ఁడుప్రత్యయవకారమునకు ద్విత్వముతో పాటు దానియత్త్వమునకు దీర్ఘమును వికల్పముగా వచ్చును.

ఎవఁడు అనుచో వా ద్విత్వ మ్మని ద్విత్వ మై ఎవ్వఁడు అని కాఁగా నీసూ.చే నకారముమీఁదియత్తునకు దీర్ఘ మై- ఎవ్వాఁడు. వికల్పము గాన దీర్ఘము రానిపక్షమున-ఎవ్వఁడు.('చ'శబ్దముచే ద్విత్వ మయినపుడే దీర్ఘము వచ్చు ననవచ్చు.లేని-చో) ద్విత్వమురానిపక్షము నందు ఎవఁడు అను-చో దీర్ఘము వచ్చిన ఎవాఁడు అని యగును.కాని యిట ఏవాఁడు అని ప్రకృతికిని దీర్ఘము గలదు. సా.త్రి.శ.లో నృసింహాకవి యట్లు వివరించె. ఆవాఁడు, ఈవాఁడు అనువానికంటె భిన్నముగా ఏవాఁడు ప్రచుర మగుట దీనిఁ జెప్పనవు నేమొ. ద్విత్వ మయినపుడు దీర్ఘము రాదు. ఏవ్వాఁడు అని యుండదు. ద్విత్వము లేని-చో, ఎవఁ డని దీర్ఘము రానపుడు ప్రకృతికిని దీర్ఘము లేదు. ఏవఁడు అని యుండదు. వాశబ్దముచే నిట్టియర్థము సంపాదించుకొన వచ్చు.

ఇతరవిభక్తివచనములలో ఎవ్వారు ఏవారు (ఎవ్వరు-ఎవరు) ఎవ్వానిని మొ॥.

15. *[1] చోట ఏవ చ.

-చోటే ఏవ చ=చోట అనుశబ్దమునందు నట్లె, వా దీర్ఘః = దీర్ఘము వికల్పముగ నగును.

ప్రపూర్వపూర్వ సూ.లనుండి వా, దీర్ఘః అనుదళము లిం దన్వయించు. ఏవశబ్ద మిట సాదృశ్యార్థకము. ఎవ్వఁడు- ఎవ్వాఁడు-

* చోటో శ్చ-చోటుశబ్దస్య చ వా దీర్ఘ స్స్యాత్. చొటు- చోటు. సా.త్రి.శ.తద్ధి.25.

1. సా.త్రి.శ. ననుసరించి చూచిన 'చోటో రేవం చ' యని చోటు, చటు అనుశబ్ద ములదీర్ఘము చెప్పఁబడె నేమొ యనిపించు. కాని యిటఁ బంచమాదు లన్ని గురువు లవుటచే గణబద్ధ మగు ప్రా.అపాఠము స్వీకరింపఁబడె.

అనుపూర్వ(వ)దీర్ఘముతో సాదృశ్యము- (దీనివలన ఎచ్చోటు అట్లె అచ్చోటు, ఇచ్చోటు అనుచోట్లనె దీర్ఘ మని చెప్ప వీలు గల దని పించెడి) దీర్ఘమును జెప్పుటంబట్టి చోటు అని హ్రస్వ ముద్దేశింపఁబడె. హ్రస్వవక్రము (ఎ,ఒ) సంస్కృతమున లేమి చోట- యని దీర్ఘమె లిఖింపఁబడె. (చూ.9,17సూ. మొ॥)'చోట' యని యదంతము(సప్తమి) నిర్దేశింపఁబడెఁ గాని చోటు అను నుదంతప్రకృతి నె ట్లైని గ్రహింపఁ దగును.

ఎచ్చోటు అనుచో నీసూ-చే 'చోటు' శబ్దము మొదటియొత్వము నకు దీర్ఘ మైన ఎచ్చోటు. వికల్పము గానఁ గలుగనిచో ఎచ్చోటు. ఎవ్వఁడు- ఎచ్చోటు; ఏవాఁడు- ఏచోటు- అనుతీరుగాఁ జోటుశబ్దము నకుఁ బూర్వసాదృశ్యము గమనింపఁదగును. కాని చోటుశబ్దమున కీకార్య మచ్చోటు, ఇచ్చోటు అనురీతిని ఆ ఈశబ్దములయెడను నుంటఁ బూర్వస్థలముకంటె విశేషము.

నృసింహకవి చోటు-చోటు,చటు-(చాటు)అని వ్యస్తస్థలములఁ జూపె నట్టిచో హ్రస్వఘటితరూపములు మృగ్యములు.

[2] చటు శ్చ వలటుట్లు స్యుః వతే వరితే యత్క్వమోః
అలు [3]రో ఽత ఉ దిశాద్యది రవ సంఖ్యాదికే మతమ్ -6

16. *చటు శ్చ[4] వలటుట్లు స్యుః.

1. ఈనృసింహకవివివరణమునుబట్టి యిచట చశబ్దముచే 'చటు'శబ్దము గ్రహింపవలె ననిపించెడి. ఎచ్చోటు ఎచ్చోటు అనుతీరుగా, ఎచ్చటు అనుచో ఎచ్చాటు (అచ్చాటు, ఇచ్చాటు) అని యత్వమునకు దీర్ఘము వచ్చినరూపములు మృగ్యములు- చటు- పైని విధింపఁబడుచున్నది. కావున నిట చటు గ్రహింపకుంటయె తగు నని పించెడి.

2. చట్చ శ్చ ధల టుట్టు, 3. రేడితిరి. ప్రా.

* చోట్వాది ర్హది- సా.త్రి.శ.తద్ది.26.

4. ఇది 'చటో శ్చ' యని చెప్పఁబడెనా? అగుచో పూర్వసూ.లో చొటుశబ్దమునవలె

చటుః చ=చటు, అనుశబ్దమును, వల-టు-ట్లు=వల,టు,ట్లుఅను నవియును, స్యుః=అగును.

ఇచ్చటిచశబ్దముచే చోట ఏవ చ అనుపూర్వసూ.నఁ బ్రస్తావింపఁబడినచోటుశబ్దము గ్రహింపఁబడును. ఇవి యెచ్చట నగునో చెప్పఁబడలేదు. లక్ష్యములను, సా.ప్రతి.శ. ననుసరించి ఆఈఏలపై నవు నని గ్రహింపవలె. ఆ(అ)ఈ(ఇ)ఏ(ఎ)శబ్దములపై చోటు, చోటు,చటు, వల, టు, ట్లు అనునవి యగును.

ఇవి కొన్ని దీర్ఘము లగుఆఈఏలపై నవుఁ గొన్ని హ్రస్వములపై నవు. ఆచోటు, (అచ్చోటు) అచోటు; (అచ్చటు)అచటు; ఆవల, (అవ్వల) అవల; అటు, (అట్టు) అట్లు. ఇట్లె ఈ-ఏలపై నూహింపఁదగు. ఏవల,ఎవల యని వల ఎఏలపైఁ (నృసింహకవి యుదాహరించెఁగాని) గానరాదు. నృసింహకవి అచ, అచ్చ, ఆచ యని [1]చవర్ణమును గూడఁ బ్రత్యేకముగఁ జూపె. ఇట్లె యిట నృసింహకవి చూపిన ఆటు (అటు అట్టు) అనురీతిగూపములును వ్యగ్యములె. చటు, టు, ట్లువర్ణములు హ్రస్వము(అ-ఇ-ఎ)లపైనె. వల హ్రస్వదీర్ఘములు రెంటిపై. చోటు దీర్ఘముపై. చకారము ద్విరుక్త మగుచో హ్రస్వముపైని (అచ్చోటు). మొ॥రీతి లక్ష్యానుగుణముగ నూహింపఁదగు.

పై కల్పితదీర్ఘ మగు చటు, చాటు అనురూపములు సాధించు. నృసింహకవి చోటోశ్చ యనుచో చటు చాటు అనియుఁ జూపె. కాని యట్టిరూపములు లేమి చోట్వాదిర్ఘాదీ యనుసా.ప్రతి.శ.లోనితరువాతసూత్రలక్ష్యము లాధారముగా నీసూత్ర మిట్లు వ్రాతప్రతులకు సన్నిహితముగ స్వీకరింపఁబడె.

1. టీవింటట్టి "చటు శ్చ" యనునిచ్చటను చ సముచ్చయార్థకము గాక చటు వలాదులవలెఁ బ్రత్యేకముగా నగునది యనవలె. కాని అచ యనురీతిరూపములు లేమి నట్లు నమన్వయింపననునా? అథర్వణునుద్దేశ మేమొ.

అటులు, అట్టులు అను ద్రోటులు అయిన దనవలె నేమొ నృసింహాకవి చూపె.

17. *వతే వరితే యత్కిమోః.

యత్కిమోః = యత్కిమర్థక మగు ఎ(ఏ)శబ్దమునకు, వతే, వరితే=వతె, మఱియు వరితె యనునవి యగును.

యదర్థకమును,కిమర్థకమును నగు దేశ్యశబ్దము ఎ(ఏ)యనునది.వతే, వరితే యని సంస్కృతమున హ్రస్వవక్రము లేమి దీర్ఘమె యున్నను హ్రస్వముతో వతె, వరితె[1] యనియ గ్రహింపవలె. ఇవి స్త్రీత్వము నందె యగు నని లక్ష్యములను (సా.త్రి.శ.)ననుసరించి తెలియఁదగు.

ఎ(ఏ) యనుయత్కిమర్థకశబ్దముపై స్త్రీత్వమున వతె, మఱియు వరితె యనుప్రత్యయము లగును.

ఎశబ్దముపై వతెప్రత్యయ మైన ఎవతె. వరితె యైన ఎవరితె. 'వా ద్విత్వమ్' అను (తరువాతిసూ.లోఁ బ్రత్యేకముగాఁ బుంసి యనుటయు) సూ.చే వీనివకారమునకు వికల్పముగా ద్విత్వము చేయఁ దగు నని తోఁచెడి.ఎవ్వతె,ఎవ్వరితె. సా.త్రి.శ.లో వరితు అన్న దియుఁ జెప్పఁబడె. (రివర్ణైత్వము లోపించిన- ఎవర్తె, ఎవ్వర్తె) వత, వరిత- యనునవియుఁ గలవు. ఎవత (ఎవ్వత) ఎవరిత (ఎవ్వరిత) (బాల. సర్వ.24)

ఇవి యెల్లఁ దద్ధిత(స్త్రీ)ప్రత్యయములుగాఁ జెప్పుట విశేషము.

---

* వతేవరితేవరిత్వాది స్త్రియామ్. సా.త్రి.శ.తద్ధి.27.

యతః కిమో వతే వరితే చ- ఆథర్వణకారికా.9.

1. శ్లోకమునను వతె, వరితె యని హ్రస్వ మున్నపుడే పంచమము లఘు వగు. కాని హ్రస్వము సంస్కృతమున లేదు. వ్రా.అలో దీర్ఘమె కానవచ్చు. ఇట్లే కర్తేకేమే పేలిహాద్యాః. (9.సూ.) అనుచోను.

18. *ఆలుః.

ఆలుః = ఆలు అనునది యగును.

మతుబర్థమున నని (సా.త్రి.శ.) గ్రహింపవలె. ఇదియును బూర్వపు నటె, వరితెలనలె స్త్రీత్వమునవె. (కాని యత్క్రమర్థకము నకుఁ గాదు) మతుబర్థమునందు స్త్రీ బోధింపఁబడునపుడు ఆలు-అనుతద్ధితప్రత్యయ మగును. కొన్నియెడల స్త్రీమాత్రము బోధింపఁబడునపుడు నగును. (19సూ.)

ఇల్లు గలిగినస్త్రీ యనునర్థమున ఇల్లు శబ్దముపై- నీసూ.చే ఆలుప్రత్యయ మై- ఇల్లు+ఆలు. సంధి యై ఇల్లాలు. చూలు గలిగిన స్త్రీ- చూలాలు.

ఆలు ప్రత్యేకపదము, నివి సమాసము లని యితరులమతము.

19. + రోఽతః.

అతః = అకారముకంటెఁ బరముగా, రః = రేఫ మగును.

ఆలుః అను పూర్వసూ.చే నయినఆలుప్రత్యయము పర మగుచుండఁగాఁ బూర్వమునం దున్న యదంతశబ్దమునత్తునకుఁ బరముగా రేఫము వచ్చును. పేద- మొ॥ అదంతము లగుశబ్దములకు స్త్రీ బోధింపఁబడునపుడు (ఇట మతుబర్థము లేదు.) పూర్వసూ.చే ఆలు ప్రత్యయ మగు. (పేద+ఆలు) అపు డదంతశబ్దము(నత్తు)నకుఁ బరముగా రేఫము (ర్) నచ్చి పేదర్ + ఆలు- పేదరాలు. ఇట్లే ముద్దరాలు.[1]

---

* ఆలు ర్మతుపః- (ఇల్లు గలిగినది ఇల్లాలు.) సా.త్రి.శ.తద్ధి.59.

+ అతో రో ధర్మిణః- సా.త్రి.శ.తద్ధి.60.

I. ఇట నృసింహకవి గొల్లరా లనియు నుదాహరించె. వియ్యపురాలు.

5-6-20,21

20. *ఉత్.

అతః=అత్తునకు, ఉత్ =ఉత్వము నగును.

రో ఽతః అనుసూ.నందలిఅతః (అటం బంచమి) అనున దిట ననువర్తించి షష్ఠిగా నన్వయించును. ఈకార్యము తత్సమములంద యని నృసింహకవి స్పష్టము చేసె. రో ఽతః అనుసూ.చే నయిన రేఫము పర మగుచుండఁగాఁ బూర్వమునం దున్నతత్సమశబ్దముతుది యత్త్వముస్థానమున 'ఉ'త్వ మగును. కాఁగా ఆలుః అనుసూ.చే ఆలు ప్రత్యయమును, రో ఽతః అని రేఫమును దత్సమశబ్దములకు నగు నని దీనిచే గ్రహింపవలెను.

ధీరశబ్దముపై స్త్రీత్వమున ఆలుః అనుసూ.చే ఆలుప్రత్యయమై ధీర+ఆలు- అని యుండఁగా, రో ఽత యనుసూ.చే నత్త్వమునకుఁ బైని రేఫ మయి ధీరర్+ఆలు అని కాఁగా రేఫము పర మగుచుండ ముందటియత్త్వమున కీసూ.చే నుత్త్వ మయి ధీరురాలు. ఇట్లు శూరురాలు మొ॥.

21. ఇత్యాదిః.

ఇతి ఆదిః=పూర్వోక్తము లయినవి మొదల లగుతద్ధితప్రత్యయము లగును.

అవ, ఎఁడు, నేపు అనువానిని బైని విధించుచున్నాఁడు.

---

* ఉచ్చ- తత్సధర్మిపద స్యోకారస్య రేఫే పరే ఉత్వం స్యాత్ క్వచిత్ స్థలేషు) సా.త్రి.శ.తద్ధి.61.
(ఉద్రా వాళా వతః- అం.కౌ.సన్ధి.43, దారార్థే ఽత ఉ దపి రః- చిం-సన్ధి.34, అవర్ణ స్యాలా వురుక్. వై.చం.సన్ధి.3)

1. నృసింహకవి అతో రో ధర్మిణ యనునట్టిలక్షణమునకు అద న్తతజ్జదేశ్య పదా త్పరతః రేఫ స్స్యా దాలౌ వరే యని (60సూ.వృత్తి) రేఫ మచ్చతెనుఁగు శబ్దములకే యని వివరించెను.

'ఇత్యాది దిఙ్మాత్రం జ్ఞేయ' మని పైని జెప్పుచున్నాఁడు. అయ్యు నదుమ నిత్యాదిః అనుటలో నిటఁ జెప్పఁబడిన ఆలు స్త్రీత్వమునం దగునది గావున స్త్రీత్వమునం దగునితరప్రత్యయముల నుద్దేశించి యుండు.

వర్తు, మొ॥ యత్కిమర్థకముపైని, (సా.త్రి.శ.తద్ధి.27) తె యనునది జాతివాచకములపైని (తే జాతిపుంయోగయోః- సా.త్రి.శ. తద్ధి.30) మొ॥ ఇట గ్రహింపనవు. ఎవర్తు, చాకితె (త) మొ॥

22. *అవ సంఖ్యాదికే మతమ్.

సంఖ్యాదికే= సంఖ్యావాచకములు మొ॥ వానికి, అవ=అవ యనుతద్ధితప్రత్యయము, మతమ్=సమ్మతము.

సంఖ్యావాచకములు మొ॥శబ్దములకు అవ యనుతద్ధితప్రత్యయ మగును. ఇది పూరణార్థమునం దగు నని యితరగ్రంథములఁబట్టి తెలియఁదగు.

రెండు- అనుసంఖ్యపై (రెండుసంఖ్యను బూరించునది, వాఁ డనునర్థమున) నీసూ.చే అవప్రత్యయ మై రెండు + అవ- రెండవ- ఈయవప్రత్యయాంతము లగువిశేషణములపై విభక్తివివక్షలోఁ దచ్ఛబ్దము చేరుట లత్వ్యానుగుణముగ గ్రహింపవలె. పురుషుఁడు వాచ్య మగునపుడు ప్ర.ఏ.లో రెండవవాఁడు. ఇట్లే స్త్రీత్వమున రెండవయామె, రెండవది. తిర్యగ్జడవాచకత్వమున- రెండవది. ఇతరవిభక్తులలో రెండవవానిని, రెండవదానికి. మొ॥

సూత్రమునందలియాదిశబ్దముచే ఎన్ని (ఎన్నవవాఁడు) మొ. గ్రహింపవచ్చును.

---

* ఒంద్వాదే రవట్- (సా.త్రి.శ.సంఖ్య.44.
సమాసే ఒవ స్తు సర్వదా. వివి. (కవిః.518)

ఎడుః ప్రస్థాదిమానే స్యాత్ సేపుః కాలస్య సమ్మతః —7
ఇత్యాది దిఙ్మాత్రం జ్ఞేయం ద్రష్టవ్యా ఏవ మున్నతాః

23. *ఎడుః ప్రస్థాదిమానే స్యాత్.

ప్రస్థాదిమానే=ప్రస్థము మొ॥ మానార్థకశబ్దములకు మానార్థమున, ఎడుః=ఎఁడు అను ప్రత్యయ మగును. మానార్థకములకుఁ బరిమాణార్థమున ఎఁడు ప్రత్యయ మగును.

ప్రస్థ మనఁగాఁ గుంచము. అనఁగా నాలుగుమానికలు. ఆది శబ్దముచే మాన, మూరయిత్యాదులు గ్రహింపఁబడు. ఎడు అనుచో నడుమ నరసున్న గలదు.

పట్టు పరిమాణము గలది యనునర్థమునఁ బట్టుశబ్దముపై ఎఁడు ప్రత్యయ మై పట్టు + ఎఁడు = పట్టెఁడు. అట్లు మాన + ఎఁడు-మానెఁడు- మొ॥

ఇచ్చట మాన మనఁగా (పరిమాణము) నంతర్మాన మని నృసింహకవివివరణము.మూరెఁడు-జేనెఁడు.మొ॥-చోను ఎఁడు గలదు.

24. +సేపుః కాలస్య సమ్మతః.

కాలస్య(మానే) = మానార్థమునందుఁ గాలవాచకమునకు, సేపుః- సేపు అను ప్రత్యయము, సమ్మతః-ఇష్టము.

ఎడుః ప్రస్థాదిమానే- యనుపూర్వలక్షణము ననుసరించి యిటను మానార్థమె. కాలముయొక్క పరిమాణమును దెల్పునపు డాకాలవాచకమునకు సేపు అను ప్రత్యయ మగును.

గంట పరిమాణము గలది యనునర్థమున గంట (కాల)శబ్దముపై నీసూ.చే సేపుప్రత్యయ మై గంటసేపు- గంటసేపటికి మొ॥

---

1. ఎడు ప్రస్థాదికస్య అం.వ్యా.వి.

* ఎడుః ప్రస్థాదిమానే. సా.త్రి.శ.తద్ధి.54. ఎడుః ప్రస్థాదిభ్యో మానే.వా.ర్థన్స్రత్య.11. మానార్థా న్నిత్య మేకత్మ ఎడు ప్స్యా త్పరిమాణకే. వి.వి. (కవిశ.282.)

+ సేపుః కాలే ంతాత్- దేశ్యహ్రస్వేకిమేతదాతిపరస్మా దంతా త్పరతః కాలార్థే సేపు స్స్యాత్. కొంత సేపు. సా.త్రి.శ.తద్ధి.64.

సా.ప్ర.శి.శ.లో అంత, ఇంత- యనురీతిని 'ంత' పైన విధింపఁబడె. ఇట నట్టినియమము లేమి కొంతసేపు- అంతసేపు అనురీతివానితోపాటు గంటసేపు, గడియసేపు మొ॥ కూడ సాధింపనగు.

25. ఇత్యాది దిఙ్మాత్రం జ్ఞేయమ్.

ఇత్యాది=ఈ మొద లగునది, (తద్ధితవిధానము), దిఙ్మాత్రమ్= దిక్ప్రదర్శనముమాత్రమె యని, జ్ఞేయమ్= తెలియఁదగును.

ఈ ప్రకరణమున గాఁడు అరి- మొ॥తద్ధితములు కొన్ని విధింపఁబడినవి. చెప్పఁబడినవిధానము తద్ధితములు దెలియుమార్గము- 'దిక్కు-మాత్రముగఁ' దెలియఁదగు. అనఁగా నిట నిరూపింపఁబడినవి మాత్రమె తద్ధితము లనుకొనరాదు. బహుళం తన్నిదర్శన మ్మని మొదటన చెప్పె. ఇంకను దెలియవలసినతద్ధితము లనేకము గల వని తాత్పర్యము.

ఇటఁ జేర్కొనఁబడిన వెల్లఁ దద్ధితములా? గాఁడు, అరి, కత్తె ఎఁడు మొ॥తద్ధితములే. సేపు క్రొత్తది. కె-మె-పె-బిడ-ఆలు మొ॥ పెక్కు తద్ధితము లనుట నితరలాక్షణికులు పెక్కు రంగీకరింపరు.

26. ద్రష్టవ్యా ఏవ మున్నతాః.

ఉన్నతాః=ఇఁక మీఁదటివి, ఏవమ్=ఈవిధముగా, ద్రష్టవ్యాః= తెలియఁదగినవి.

ఉన్నతాః అనఁగా నిఁకఁ బైవి. ఇంతకు ముందు చెప్పఁగా మిగిలియున్న తద్ధితప్రత్యయములు నీవిధముగ ననఁగా నాయాయర్థములం దాయాప్రత్యయము లగుటను లక్ష్యములనుబట్టియు నితర వ్యాకరణములనుబట్టియుఁ దెలియవలయు నని తాత్పర్యము.

ఇతి శ్రీచతుష్షష్టికలాధుర్యాథర్వణాచార్యవిరచితే

త్రిలిఙ్గశబ్దానుశాసనే పఞ్చమః కాణ్డః

ఇది యఱువదినాలుగు కళలనేర్పరి యగు శ్రీయథర్వణాచార్యునిచే రచింపఁబడిన త్రిలింగశబ్దానుశాసనమం దయిదవకాండము.

(ఇది తద్ధితప్రకరణము)

షష్ఠః కాణ్డః

([1] ఏకపదవిధిప్రకరణమ్)

[2] అథైకపదస్య శాస్త్ర మాసమాసవిధే రిదమ్

[1] ఐదౌతో రయ్యవౌ స్యాతా మయ్యై దవ్యౌ ద్యవౌ అతః -1

1. *అ థైకపదస్య

అథ=ఇంక, ఏకపదస్య=ఒకేపదమునకు (నగును).

ఏకపద మనఁగా నఖండ మగునట్టిపదము. ఈప్రకరణమునఁ జెప్పుకార్యములు రెండుపదములనడుమఁ గాక, (యొకే)పదమున నడుమ నగును. 1. కాండలో 12నుండి17. లక్షణము లిట్టివె. వానిని గూడ నిటనే కలిపిన బాగనిపించెడి.

2. +శాస్త్ర మాసమాసవిధే రిదమ్.

ఇదమ్ శాస్త్రమ్= ఈలక్షణము, ఆసమాసవిధేః= సమాసవిధి పర్యంతము.

ఈశాస్త్ర మనఁగా (అథ) ఏకపదస్య- యనులక్షణము-

---

1. అం.సా.వ.లో నిట "సమాసాః" అని యున్నది. అథ సమాసాధికారః -అని సమాసములు 8 (వ్రా.లో.7) కాండలోఁ గలవు. ఇచట సమాన(ఏక)పదమునందలి విధులు చెప్పఁబడె. ఈప్రమాదమునుబట్టి సంజ్ఞా- ఇత్యాదిప్రకరణనామములు అం.సా.వ.వ్రాఁతప్రతికర్త యుంచినది గావలె. ప్రథమః కాణ్డః అనురీతి (మద్రాసు ప్రతి) విభాగము అం.సా.వ.కాండాంతముల గద్యలలోను నుంట నారీతివిభాగమె ప్రాచీన మనిపించెడి.

2. పాదస్య.అం.సా.వ.,వాచ.మ.ప్రతి 3.ఐదైతౌ, వ్రా.అయై రవౌ(వో)ర్యవా అతః.

* అథై కపదస్య-(అసమాసవిధేరధికారో౽యమ్)సా.త్రి.శ.ఏక.1.

\+ (అథై కపదస్య) అసమాసవిధే రధికారో౽యమ్. సా.త్రి.శ.ఏక.1.సూ.వృత్తి.

సమాసవిధివలె కన్వయించును. కాని యేకపదవిధులకును, సమాస విధులకును నడుమఁ గారకప్రకరణము గలదు. కారకము లేకపద విధులా? సా.త్రి.శ.లోను నిదే స్థితి గనవచ్చు. ఆంతర్యము విచార్యము.

3. *ఐదౌతో రయ్యవౌ స్యాతామ్.

ఐదౌతోః=ఐ,ఔలకు, అయ్యవౌ = అయి, అవు-అనునవి, స్యాతామ్=అగును.

ఐత్,ఔత్ అనుచోట్ల నున్న తకారము లుచ్చారణసౌకర్యము నకు. మొదటి దగుఏకపదస్య యనులక్షణమిం దన్వయించు. యథా క్రమముగా నేకపదమునందలిఐకారముస్థానమున అయి-యనునదియు, ఔకారముస్థానమున అవు అనునదియు నవును.

ఐ-అనుస్థానమున అయి యను దైన- అయి. ఔ-కు- అవు వచ్చిన- అవు. (చూ.4.సూ.)

4. +అయ్యై దవ్వౌ ద్వివౌ అతః.

అతః=హ్రస్వ మగుఅకారముకంటెఁ బరముగా,యివౌ=యి- మఱియు వు అనువర్ణములు, అయ్యైత్,అవ్వౌత్-అయి- ఐ- అనియు అవు- ఔ- అనియు నగును.

ఏకపదస్య(1)అచ్చు తెనుఁగున నేకపదము నం దీకార్యము. యథాక్రమముగా నన్వయము.

అవర్ణముకంటెఁ బరముగా యివర్ణ మున్నవు డది (అయి)

---

* ఐదౌతో రయ్యవౌ- సా.త్రి.శ.ఏక.2.
(అయ్యవౌ వక్రతమౌ. ఆం.కౌ.అ.81. వాయి రవు ర్వక్రతమౌ. చిం.అ.65)
+ అతో యావ య్యైతౌ- (అకారస్య యివర్ణకే పరే అయి చ ఐ స్తః. అయి- ఐ.)
అతో వా వ్యౌతౌ (అకారస్య వువర్ణకే పరే అవు శ్చ ఔ శ్చ స్తః. అవు- ఔ.)
సా. త్రి.శ. ఏక.3,4. చూ.3.సూ. అథసూచిక.

అయి, ఐ, యని యగును. అవర్ణముకంటెఁ బరముగా 'వు'వర్ణ మున్నపు డది (అవు) అవు- ఔ- యని యగును. అయి, ఐ, లోని (అయి)దానికి, అవు, ఔ లోని(అవు)దానికి నవు నని వానిని వేఱు చేయుటకై ఐ,ఔలపై తకారమును జేర్చి యుందురు. లేనిచో అయి దైదవు దాత్తని యయియవులపైఁ గూడ తకారమును జేర్పవలె.

అయి. అ-కు యి పరమైనది గాన నిది యీసూ.చే అయి అని యైన- అయి. ఐ అని యైన- ఐ. ఇట్లె అ+వు= అవు- ఔ. రయికె-రైకె, సవురు- సౌరు మొ॥.

అకు యి పరమైనపు డది అయి యనియె యగు. అట్లె అకు వు పరమైనపు డది అవు అనియె యగు. కాన- ఐ,ఔ- యని యగుటయె విశేషము, నీలక్షణమునకుఁ బ్రయోజనము నగుఁదగు.ఐదౌతో రయ్యవూ అనుపూర్వసూ. ఐఔలకు అయిఅవులను జెప్పఁగా నీసూ. అయి,అవులకు ఐఔలను జెప్పనుద్దేశించి యుండనవు. (అయ్యు నిట అయ్యై, అవ్వౌ)అయి,అవులను జెప్ప నవసరము లేదేమొ. సా.త్రి.శ. గూడ రెండును జెప్పుట గమనింపవచ్చు.

శబ్దమున మొదట అయి, అవు లున్నపు డీసూ.చే వానికి ఐఔలు. అయిరి-ఐరి- అవును- ఔను. శబ్దమున మొదట ఐ,ఔ లున్నపుడు పూర్వసూ.చే వానికి అయి-అవులు. కై-కయి, (వ్యా. సం.స-1654) ఈరెండు కార్యములు ననిత్యములె. కావున రెండేసి రూపము లుండు.

సాచ్క-కారే తదో రిష్టః క్వాచిత్క మితి రావణః
క్వచి దాన్ధ్రేష్వ శబ్దేషు దత్వం తత్వేన సిద్ధ్యతి —2

5. *సాచ్క-కారే తదో రిష్టః క్వాచిత్క మితి రావణః.

*** సాచ్కే తదో రావణస్య. అచ్సహితకకారే పరే పూర్వతో విద్యమానతకారదకారయోః దకారతకారౌ వుభౌ స్తో రావణస్య మతే. (క్వచి త్తోదః. ఏ.ఏ.కవిశి.522).**

సాచ్కకారే=అచ్చుతోఁ గూడినకకారము పర మగుచుండఁగా ముందటి, తదోః=తకారదకారములకు, దకారతకారములు, క్వాచిత్కన్=కొన్నియెడల (నగుట)ఇష్టః=సమ్మతము,ఇతి=అని,రావణః=రావణుఁడు పేర్కొనెను.

రావణవ్యాకరణమును జూచిన? నృసింహకవి వివరణమునుబట్టి దకారతకారము లగు నని[1] తెలియువలె.

ఏకపదస్య(1) అచ్చతెనుఁగునఁ గొన్నియెడలఁ బదమధ్యమున నున్నతకారమునకు దకారమును, దకారమునకు తకారము నగుట సమ్మత మని రావణుఁడు పేర్కొనెను. ఆద్యవస్థలో దకార మున్న (శబ్దమున) దానికి తకారమును, తకారమున్న(శబ్దమున) దానికి దకారమును నగు. కాని మొదట నిది యున్న దని నిశ్చయించుట కష్టము.

బ్రతుకు (కు- అను చో ఉ అనునచ్చుతోఁ గూడినకకారము పర మైనది గాన ముందటి)తకారమునకు నీసూ.చే దకారమై బ్రదుకు. ఇట సా.త్రి.శ.లో నెల్ల తకారమునకు దకార మగుటయె చూపినట్లు తోఁచెడి.[2] (సరళ మగుదకారము పరుష(తకార)ముగా మాఱు దని చారిత్రకులు.

సాచ్కకారే యనువిశేషము గమనింపఁదగు. దీనివలన నిదుర

---

1. సాచ్కే దతౌ దదో రిష్టః అని చెప్పిన దత లగుట యిందుఁ జెప్పఁబడు. రావణ లక్షణమున పనువృత్త్యాదులవలనఁ దత లగు ననునర్థము గగ్గె నేమొ. ఆగ్రంథ మిపుడు గనరాలేదు. (కె-21).
2. (సాచ్కకారే)దోః దువర్ణ(దకార)మునకు త=తకార మని- దాకు తామాత్రమె చెప్పి రెండురూపముల(బ్రదుకు-బ్రతుకు)స్థితి సంపాదింపనవు. కాని రావణుఁ డిట్లు చెప్పెనా? 'అయి-అవులకు- ఐ,ఔలు,ఐ,ఔలకు అయిఅవుల-వలె తదలకు దతలు చెప్పఁబడె నేమొ.

ఎదుగు ఇత్యాదుల నీకార్యము లేదు. పదము మొదటను నీకార్యము లేదు. దూఁకు. కావున రావణుఁడు క్వాచిత్క మని చెప్పుట మిక్కిలి యుక్తముగ నున్నది.

6, *క్వచి దాన్ధ్రేషు శబ్దేషు దత్వం డత్వేన సిధ్యతి.

ఆన్ధ్రేషు శబ్దేషు=(అచ్చ) తెనుఁగుశబ్దములయందు, క్వచిత్ = కొన్నియెడల, దత్వమ్=దకారము, డత్వేన=డకారముతో, సిధ్యతి= ఏర్పడుచున్నది.

అచ్చతెనుఁగు(దేశ్య?10.సూ.)శబ్దము (ఏకపదస్య-1)నఁ గొన్ని యెడల దకారమునకు డకార మగు.

దాయు- అనుచోఁ బదాది నున్నదకారముస్థానమున నీసూ.చే డకారము రాఁగా డాయు. క్వచి త్తనుట డత్వము గల్గనిచో దాయు. ఇట్లె దిగు-డిగు, దెప్పరము-డెప్పరము మొ॥.

ఇట నాంధ్ర మన నచ్చతెనుఁగె (సంస్కృతపదేన పరిమిత మాన్ధ్రపదం కర్మధారయో భవతి. చిం.వ్యా.48)కానఁ దత్సమముల నీకార్యము లేదు. దయ-దైవము.అనాదిణ శ్చ యనుతర్వాతిసూ.లోని అనాదిశబ్దముచే నిచ్చటిడత్వ మాదియందు నగును. ఇంక ననాది యందును వచ్చును.కాని యట్టిస్థలములు గనుగొనవలె.సా.త్రి.శ.లోఁ బదాదియందె. ఇటఁ గ్వచిచ్ఛబ్దముచే నట్లు గ్రహింపనగు. పదాది యందును నికార్యము సార్వత్రికము గాదు. దాది, దేవర మొ॥ చోట్ల డత్వము లేదు. క్వచిచ్ఛబ్దముచే లక్ష్యానుగుణముగ నిట్టివి సమన్వయింపఁదగు.

---

*.క్వచి దాదే ర్డో డః-(క్వచిత్ స్థలే ఆన్ధ్రశబ్దేషు పదాదే ర్దకారస్య డకార స్స్యాత్) సా.త్రి.శ.ఏక.9. క్వచి ద్డో డః -ఆం.కౌ.అ 85.

అనాదిణశ్ఛ[1] వో గస్య వివక్షాధీన మేవ హి
సానునాసికవర్ణస్య మధ్య స్యాత్వం [2]హి నో పరః — 3

7. *అనాదిణ శ్ఛ.

ఆన్ధ్రేషు శబ్దేషు=అచ్చ తెనుఁగుశబ్దముల, క్వచిత్ =కొన్నింట, అనాదిణః చ=పదము మొదటిది గానిణకారమును, డత్వేన=డకారముతో, సిద్ధ్యతి=ఏర్పడును.

క్వచి దాన్ధ్రేషు శబ్దేషు, డత్వేన సిద్ధ్యతి- యనుభాగము పూర్వ. (6)సూ.నుండి యిం దన్వయించు. పదము మొదటిది గాని దనఁగా మధ్యాంతముల నున్నది- అచ్చ తెనుఁగుపదములు కొన్నింట ననాది యగుణకారమునకు డకార మగు.

అణఁగు అను-చోఁ బదమునడుమ నున్నణకారమునకు నీసూ.చే డత్వము వచ్చి అడఁగు. పూబోణి- యను-చోఁ బదాంతమున ణకారమునకు డకారము వచ్చి పూబోడి (బోఁడిలో నరసున్న యుండ వలె నది యిట ననాధ్యము.)

ణకారమునకు డకారము విధించుటచే పిఠమతమున శబ్దమున నాద్యవస్థయందు ణకార మున్న దనవలె. (తరువాతిలాక్షణికులు డకారమునకు ణకారమును జెప్పిరి. (బాల.ప్రకీ.14) పూబోఁడి, నాఁడెము మొ॥చో ట్లిదె యుచిత మని నిరూపించు.)

అనాది- యనుటచే నచ్చ తెలుఁగునఁ బదాదిని ణకార ముండ దనియు నది యెప్పుడును డకారముగా మాఱక యట్లు యుండు

---

1. అనాదిణస్య-వ్రా. 2. మ.ప్రతిలోనిటఁహినోపరః, అనునది మొదలు తరువాతి శ్లోకము నష్ట మై యట చివరి "చ కల్ప్యతే-" కలదు.

* అనాది ణ శ్ఛ. (మధ్యాన్తణకారడకారయో శ్ఛ డ స్స్యాత్) సా.త్రి.శ.ఏక.7., ఆం.కౌ.అ.86. (క్వచి ద్డో ణః. వి.వి. కవిశి.522)

ననియుఁ జెప్పనగు. వికృతిపదాదౌ ప్రథమాన్తస్థతృతీయానునాసికా న స్తః అని అప్ప.చిం., (అప్ప.2-65) వికృత్యాదౌ భవే న్న ణః అని వి.వి. (కవిశి.224) మొ॥ తెలుఁగుపదము మొదట ణకారమె లేమి స్పష్టము చేయు.[1]

క్వచిచ్ఛబ్దముచే ననాదియందును ణీకార్యము పెక్కెడల లేదు. విన్నాణము మొ॥ ఆన్ధ్రేషు శబ్దేషు- అనుటఁ దత్సమము లందు లేదు. ప్రాణము మొ॥

అనాది-పదాది గాని, యది- (పూర్వోక్తము)డత్వము- ణః చ-ణత్వము నగు నని చెప్పిన- డకారము నగు ణకార మై (నాఁడెము మొ॥ వానింటఁ బ్రయోజనముతోపాటు) పదము మొదటిడకారము ణకారము గాకుంట సిద్ధించు. లక్షణకర్తతాత్పర్య మదె యేమొ

౮. *వో గస్య.

ఆన్ధ్రేషు శబ్దేషు=అచ్చ తెలుఁగుశబ్దముల, క్వచిత్=కొన్నింట, గస్య=గకారమునకు, వః=వకార మగు.

క్వచి దాన్ధ్రేషు- అనునది ప్రపూర్వ-సూ.నుండి క్రమముగా నిం దన్వయించును. అచ్చ తెనుఁగుశబ్దములఁ గొన్నియెడల గకారము

---

1. "అనాదిణస్య" యనుప్రా.లపాఠములో ణకారమె ప్రామాదిక మన్న "అనాది గస్య వో గస్య" యన్న దొకసూత్ర మై పదాదిగతము గానిగకారమునకు వకార మును జెప్పు. "వా స్యాత్క్వచిద్వకారోఽనాదిగత స్యాద్యవర్గసరళస్య" (అప్ప. 2-12) మొ॥ కాని, సా.త్రి.శ., ఆం.కౌ.లక్షణము లీసమన్వయమునకు సహకరించుట లేదు. యథార్థమో ప్రమాదమె యనుగమింపఁబడెనొ.

అనాదిణస్య యనియు గ్రహించిన ననాదిణకారమునకుఁ బూర్వోక్తడత్వకార్య మగు నని సమన్వయింపనగు.

* క్వచి ద్వో గస్య- సా.త్రి.శ.ఏక.8: ఆం.కౌ.అ.83.
క్వచి ద్గకారో వః. చిం.అ.67.

స్థానమున వకారమగును. పగడము-గాకు వకారము రాఁగా-పవడము. ఇట్లె తొఁగ-తొఁవ మొ॥

అనాదిణ శ్చ యనుపూర్వ.సూ.ననుసరించియు? క్వచిచ్ఛబ్దముచేఁ బదాదినున్న సంయుక్తమైనను గకారమునకు వకారము లేదు. గాలి, గేదె, లగ్గు- అగ్గి మొ॥ అనాదియందున్నను సార్వత్రికము గాదు. పొగరు, కాఁగు- మొ॥.

9. *వివక్షాధీన మేవ హి.

వివక్షాధీనమ్=వక్త యిచ్ఛ ననుసరించి, ఏవ = మాత్రమే, హి=వర్తిల్లును గదా.

సాచక-కారే తదోః అను మొ॥పూర్వోక్తము లగుకార్యములు వక్త యిష్టము ననుసరించి వర్తించును. బ్రతుకు. ఇట తకారమునకు దకారము చేయఁగోరినచో వచ్చును. బ్రదుకు అట్లిచ్ఛగింపనిచో రాదు. బ్రతుకు. ఇట్లె పగలు- గకారమునకు వకారము చెప్పఁదలఁచిన పవలు, అట్లు తలఁపకున్న పగలు. డాయు- దాయు; అడఁగు- అణఁగు; మొ॥

సాచక-కారే- యిత్యాదిలక్షణములందుఁ గ్వచిదర్థము చెప్పఁబడియున్న దని కాఁబోలును నృసింహకవి గకారమునకు వకారము చెప్పినచోటనె యీవివక్షాధీనతను వివరించెను.

కొన్నియెడల నీకార్యము లసలు వర్తిల్లకుండుటయు వివక్షాను గుణ మని చెప్పఁదగు.

10. *సానునాసికవర్ణస్య మధ్య స్స్వాత్వం హి నో పరః.

---

* (క్వచి ద్వో గస్య- --తొగురు- తొవురు ఇత్యాది) ఏత ద్వివక్షాధీన మేవ- సా.త్రి.శ.ఏక.8.సూత్రవివరణము.

* అ త్వానునాసికస్య- దేశ్యపదమధ్యాక్షరస్య సానునాసిక స్వాత్వ మేవ స్యాత్. చెంగ--.సా.త్రి.శ.ఏక.9.

మధ్యస్య=(ఆంధ్ర)శబ్దమున నడుమనున్న, సానునాసికవర్ణస్య = అనునాసికముతోఁ గూడినవర్ణమునకు, అత్వమ్ హి = అత్వమే యుండును. పరః=ఇతర మగునచ్చు, నో=ఉండదు.

అనునాసికముతోఁ గూడిన దనఁగా ననునాసిక మగునుచ్చారణము గలది. అనఁగాఁ బై నరసున్న గలది.(చూ.3.45) ఆఁగె ఇత్యాదులలోఁ బూర్వమున. అచ్చతెలుఁగుశబ్దమునడుమ నరసున్నకుఁ బూర్వమున నున్న(సానునాసిక)వర్ణమునందు 'అ'త్వమె యుండును. కాని యితర మగున చ్చుండదు.

కడఁక, అడఁకువ (మీఁదియరసున్నవలనియనునాసికోచ్చారణముచే డకారము తద్వర్గీయ మగుననునాసికముగ- కణఁక- యగుచున్నదా?) కలఁక, అరఁటి మొ॥.

మధ్యస్య యనుటచే 3 లేదా యంతకంటె నెక్కువయక్షరము లున్నశబ్దము గావలె. కాన, ఆఁకలి, ప్రేఁగు ఇత్యాదిగాఁ బదాదిని విభిన్నస్వరము లుండనచ్చు. అటమటీఁడు, తమ్ముఁడు- ఇత్యాదిగా జిత్త్వాదులచే వ్యాకరణముచే సాధింపఁబడు నానునాసిక్యము (నరసున్న)గలచోట్ల నీనియమము వర్తింపదు.

'నో పరః' అనుటచే ఖండబిందువునకుఁ బూర్వమున నుడి నడుమ- అ-కంటె వే అయినయ చ్చుండదు. పరిశీలింపఁదగు.

శుద్ధాక్షరస్య మధ్యస్య [1] చోత్వ మేవ ప్రయుజ్యతే
ఇద న్తస్య [3] బహుత్వే తు మధ్య [3] స్యోత్వం చ కల్ప్యతే —4

11. శుద్ధాక్షరస్య మధ్యస్య చోత్వ మేవ ప్రయుజ్యతే.

---

1. చాత్వ, 2. ఇద న్తబహుతాత్వే, 3. సాత్వం. ఆం.సా.ప.

* ఉ చ్ఛుద్ధస్య- (శుద్ధసంజ్ఞస్య దేశ్యపదస్య మధ్యాక్షర స్యోత్వ మేవ స్యాత్- మకురు) సా.త్రి.శ.ఏక.10. 4.చూ.15.సూ.అథర్వణిక.

మధ్యస్య=నడుమ నున్న, శుద్ధాక్షరస్య చ= శుద్ధ మగునక్షరమునకును, ఉత్వమ్, ఏవ = ఉత్వము మాత్రమే, ప్రయుజ్యతే = ప్రయోగింపఁబడును.

పూర్వము సానునాసికవర్ణస్య యనుటనుబట్టి యిట శుద్ధాక్షర మనఁగా ననునాసికము(మీఁద నరసున్న)తోఁ గూడని(ఇదే శుద్ధత?) యక్షర మగునా? శుద్ధ మనునది యొకసంజ్ఞగా నృసింహాకవి చెప్పె. (మధ్యస్య యనుట) 3 లేదా యంత కెక్కువయక్షరములు గలదేశ్య శబ్దమున నిరనునాసిక మగు(మీఁద నరసున్న లేని)నడిమియక్షరమున నుత్వము మాత్రమె యుండును.

మకురు- అగుడు- మొ॥ నృసింహాకవి యుదాహరించె

ఇట శుద్ధ మన నేమొ తెలియదు. కాని శబ్దమధ్యమున నుత్వమే యుండు ననుట విచార్యము. పగలు, అగిసె, మొ॥ ఇతరస్వరములు గలవు. ఈలక్షణము చెప్పుటలోఁ దత్కర్తతాత్పర్య మేమొ.

12. *ఇదన్తస్య బహుత్వే తు మధ్యస్యోత్వం చ కల్ప్యతే.

బహుత్వే, తు = బహుత్వార్థమునం దయినచో,ఇదన్తస్య= ఇకార మంతమందుఁ గలశబ్దములకు, మధ్యస్య చ= నడిమియక్షరమునకును, ఉత్వమ్=ఉత్వము, కల్ప్యతే=కల్పింపఁబడుచున్నది.

బహుత్వార్థమునందు (బహువచనము పర మగునపుడు) హ్రస్వేకారాంత మగు దేశ్యశబ్దమున నడిమివర్ణమునకును, నుత్వము చెప్పఁబడుచున్నది. నడిమియక్షరమున నిత్వ ముండు ననియు, దానికె యుత్వ మగు ననియు నితరలక్షణగ్రంథములఁబట్టి తెలియఁదగు.

* ఉదహోత్తమేతః. సా.త్రి.శ.ఏక.13.
ఉదహోత్తమేతో బహువచనే- అం.కౌ.హ.83.
ఇ దహోత్తమోత్తమానాం బహువచన ఉహోత్తమేత ఉ ద్భవతి. చిం.హ.35.

కలికి- ప్ర.బ.లో కలికి+లు అనుచో నీసూ.చే నడిమలి పర్ణేత్తున

కుత్వ మై కలుకి+లు -లా వృక్ష్చ- కలుకులు.

పూర్వసూ. శుద్ధాక్షరస్య మధ్యస్య చోత్వ మేవ- యని యుత్వమె యుండు నని చెప్పఁబడె. మఱి యటనే ఉత్వం కల్ప్యతే యని చెప్ప నవసర మేమి? నడుమ నుద్భిన్నాచ్చులు నుండు. ఇట నిత్వము దాని కుత్వము. పైసూ.లో ఏవ యను టేల? అంతర్యము పరిశోధింపవలె.[1]

ఏజో వక్రతమత్వం చ యశ్రుతి[2] శ్చేతి రావణః
పతఞ్జలి [3]రే ఞ్వృతతర మితి (భాష్యే) నిగీర్ణవాన్ —5

13. *ఏజో వక్రతమత్వం చ [4]యశ్రుతి శ్చేతి రావణః.

ఏజః = ఏ(ఐ)ప్రత్యాహారసిద్ధము లగు ఏ(ఓ)యనువర్ణము(ల)కు, వక్రతమత్వమ్, చ = వక్రతమత్వమును,(ఏజః = ఎఐలకంటెఁ బరముగ) యశ్రుతిః = యశ్రుతియును- అగును, ఇతి = అని, రావణః = రావణుఁడు (చెప్పెను).[5]

---

1. సా.త్రి.శ. (ఏఓ త్తమో త్తమే) ఇ త్తయోః అని (ఏక.12) యుఓ త్తమో త్తమ ములకిత్వము చెప్పి పిదప నాయి త్త్వమున కుత్వము (ఏక.13) చెప్పె. ఇద న్తస్య-యనునిచ్చటియారంభము తద్భిన్నము.

2. యఃశ్రుతిరావణః. మ.ప్రతి. 3. ఞ్వృత.ప్రా.

* వక్రతమయశ్రుతీ రావణస్య- (ఏజ ఐకారయశ్రుతి స్తో రావణస్య మతే. చెయి-చైలు-) సా.త్రి.శ.ఏక.14.

4 చెయి యనురీతిరూపములనుబట్టి యిది యిశ్రుతి యై యుండునా? వక్రతమముతో చై యని సాధించుటఁబట్టి యశ్రుతితో చెయ్ అనురీతివె. సాధించె నేమొ.

5. ఇట సా.త్రి.శ. చె, చైౣ, చెయి యని చూపె. చైౣ యనుచో ఎత్వమునకు యకారమును, చ్(ఎ)య్- చ్య- దానిపై ఐత్వముచు గావలె. లక్షణముచే నది యసంభవము. ఇంకను చైౣ యనురీతిరూపము వింత. జనవ్యవహారమునం దైన చై, చెయ్

ఏజ్లు అనఁగా ఏచ్(జ్)లు. పైని దీర్ఘము విధింపఁబడుటనుబట్టి యిట ఎ,ఒ యని హ్రస్వములు గ్రహింపవలె. ఐ ఔలకు వక్రతమము లని సంజ్ఞ. అది యిం దథర్వణుఁడు చెప్పలేదు. దీని నుపయోగించిన రావణుఁడుగాని తత్పూర్వులుగాని చెప్పియుందురు. యకారముయొక్క శ్రుతివంటి శ్రుతి- యశ్రుతి. అది గలుగవలెనన యకారమె కావలె. ఐ ఔలు ఎ ఒల స్థానమున నవుచుండ, యశ్రుతి ఎ,ఒలకుఁ బరముగ నగు నని తెలియవలె. యథాక్రమముగా నచ్చ తెనుఁగగు నేకపదమందలి ఎకారముస్థానమున ఐకారమును ఒకారముస్థానమున ఔకారమును, నగును. వేఱొకపక్షమున వానికి (ఎ-ఒ)లకుఁ బరముగ యశ్రుతి యనఁగా యకారమును వచ్చును.

చె యనుశబ్దమునందలి ఎకారమున కీసూ.చే ఐకారము రాఁగా చై. దీనికిఁ బరముగా యశ్రుతి వచ్చిన చెయ్ (చేయి) అని యగును. (యిశ్రుతి చెప్పియున్న చెయి.) ఇట్లె నె- నై- నెయ్- నేయి. మొ॥ ఈకార్యము ప్ర.ప.లో మాత్రమె కానవచ్చును. చేతులు, చేతిని మొ॥

ఇట్టిలక్షణముచే ఒత్వమునకు ఔత్వము రావలె. గో- గౌ- (గోయి) యనురీతిని గానరాదు. సా.త్రి.శ.లోఁ గూడ ఒత్వమునకు వక్రతమ మగుట యుదాహరింపఁబడలేదు. 18.సూ.వలె నిట ఏజ్-చే ఎ-ఒక్కటె గ్రహింపవలెనా? పరముగా యశ్రుతి వచ్చిన గొయ్. గొయ్ తియ్ యనురీతిని లోకవ్యవహారమున నున్నను నిది కావ్య వ్యవహారమునఁ గానరాదు. (యిశ్రుతి యైన గొయి యని సాధింపఁ బడును.)

(చెయి) అనురీతి వుండవచ్చు. చెయి యని సా.త్రి.శ.లోఁ జూపినది కావ్యవ్యవహార మునను గలదు. కాని యట్టియెడల యిశ్రుతి చెప్పవలె. వ్రాఁతప్రతుల యశ్రుతి యనియె యుండె. సా.త్రి.శ లోను నట్లె యున్నను చెయి యని యివర్ణముతో నుదాహరణము తీయఁబడె నది చింత్యము.

14. *[1] పతఞ్జలి రే జ్వివృతతర మితి (భాష్యే) నిగీర్ణవాన్.

ఏజ్ =ఏ(జ్ప్రత్యాహారము (ఏఓ), వివృతతరమ్ ఇతి=వివృతతర మని, పతఞ్జలిః=పతంజలిమహర్షి, నిగీర్ణవాన్ = తలఁచి(చెప్పి)నవాఁడాయెను.

ఏఓలు వివృతతరము లని పతంజలిమహర్షి మహాభాష్యమునఁ జేర్కొనెను. ఉష్మములు నచ్చులును వివృతములు (వివృతమూష్మణాం స్వరాణాం చ. సి.కౌ.10.సూ.వృత్తి.) సంధ్యక్షరము లగు-ఏఓ యనువర్ణముల యుచ్చారణములో వివృతప్రయత్న (మిగిలినస్వరములకంటె)మధిక మగుటచే నీయవి వివృతతరములు.అట్టి వివృతప్రయత్న మత్యధిక మగుట- ఐఔలు వివృతతమములు. ఏజో వివృతతరత్వాత్. ఐచో వివృతతమత్వాత్. భాష్యవ్యాఖ్య. ఏఓల యీయుచ్చారణ ప్రయత్నవిశేషమును బ్రస్తావించుటలో నీసందర్భమునఁ (తెలుఁగువ్యాకరణమునఁ) బ్రయోజన మేమొ విచారింపవలసియున్నది.

> శుద్ధాచ్ఛస్య[1] తు దీర్ఘో వా తత్పరం యిః క్వచి త్క్వచిత్
> [2] ఏజో వివృతతరస్య లఘుయత్వ మియః క్వచిత్ —6

15. *శుద్ధాచ్ఛస్య తు దీర్ఘః.

---

* పతఞ్జలి రేజ్ వివృతతర మితి భాష్యే నిగీర్ణవాన్.
సా.త్రి.శ.ఏక.14.సూ.వివరణము.

1. పతఞ్జలి ర్వివృతర మితి భాష్యే నిగీర్ణ వాన్ అని వ్రా.
తంపాఠమున నొకయక్షర మధికము. "నిగదితవాన్ అను(సా.)త్రి.శ.ముద్రిత పాఠము. విషమ వృత్త మగునా?

1. శుద్ధాశస్య. ఆం.సా.ప,ముద్రిత.(సా).త్రి.శ.

2. ఈచుర్థము ఆం.సా.ప.ప్రతిలోఁ గానరాలేదు.

* శుద్ధాచ్ఛస్య దీ:- ఏకాక్షరస్య శుద్ధాచ్ఛశబ్దస్య దీర్ఘ స్స్యాత్. చే-రా-మా-
సా.త్రి.శ.ఏక.15.

శుద్ధాచ్ఛస్య- తు = శుద్ధ మగునచ్ఛశబ్దమున కయినచో, దీర్ఘః = దీర్ఘ మగును.

శుద్ధాచ్ఛశబ్దమునకు దీర్ఘము వచ్చును. శుద్ధాచ్ఛశబ్దము లేవో తెలియకున్నది.[1]

సా.త్రి.శ.లో (నచ్చటిలక్షణమున నాధారము గానరాకున్నను) నీకారవ్య మేకాక్షరశబ్దముల కని చెప్పఁబడె. వ-ను-నె-గొ- యనురీతి నేకాక్షరము లగుశబ్దములహ్రస్వమునకు దీర్ఘము వచ్చును. ఇవి యెల్ల దేశ్యములె.

ఇట్లు దీర్ఘము రాఁగా- వా-నూ-నే-గో- మొ॥ -ఇట వ-ను- అనురీతిశబ్దము ప్రాథమికరూపముగాఁ జెప్పఁబడుటయే విశేషము. పూర్వవిధానసామర్థ్యము ననుసరించి చై-చెయ్-(చేయి) మొ॥(ఏజ్) స్థలమున నొకపక్షమున హ్రస్వము గలుగకుంటయు మిగిలినయెడల నీసూ.చే దీర్ఘము నిత్యముగా నగుటయు గుర్తింపఁదగు. దీనివలన- వ- (వాయి) ను(నూయి) అనురీతి నుండవు.

---

1. శుద్ధాళ యని అం.సా.ప.లోఁ గానవచ్చు నట్లే సా.త్రి.శ. ముద్రితప్రతిలోను. ఇది వీ రేర్పఱచుకొన్నసంజ్ఞయో లేక వ్రాయసగాండ్రప్రమాదమో.

అచ్ఛ యనఁ బ్రసిద్ధమే. శుద్ధ మన నేమి? దేశ్యమా? ఉ చ్ఛుద్ధస్య— శుద్ధ సంజ్ఞస్య దేశ్యపదస్య యను (సా.త్రి.శ.ఏక.11.) నృసింహకవివివరణమున దేశ్యమునకే శుద్ధ మని సంజ్ఞయా? లేక దేశ్యమునందు శుద్ధసంజ్ఞగలవాని కని యుద్దేశమా? క్వచి ద్దేశ్యస్య- (క్వచిత్ స్థలే ష్వనేకాచో దేశ్యదీర్ఘాచ--) అను (సా.త్రి.శ.ఏక.16)సూత్రము దేశ్యములకు వేఱుగా నీకార్యము చెప్పఁబడె. అనే కాక్షరదేశ్యశబ్దముల కిది ప్రత్యేకముగాఁ జెప్పఁబడెనా? దేశ్యము శుద్ధేతర మనరాదు. (శుద్ధసంజ్ఞస్య దేశ్యశబ్దస్య) శుద్ధ మన్నది ప్రత్యేకసంజ్ఞయా? వ్రా.బట్టి 'శుద్ధాళ' మనునిం కొకసంజ్ఞ యున్నదా? పాణినీయ మగు భ(యచిభమ్. సి.కౌ.372) సంజ్ఞ యిట నుద్దేశించెనా- ఇది యెల్ల నింకను బరిశోధించి నిర్ణయింపవలె.

16. *వా తత్పరం యిః.

తత్ పరమ్ = దానికిఁ బరముగా, యిః = యి-అనువర్ణము, వా = వికల్పముగా నగును.

శుద్ధాచ్ఛస్య తు దీర్ఘః అనుపూర్వసూ.చే నగు దీర్ఘము నిచ్చటి తచ్ఛబ్దము బోధించును. పూర్వసూ.చే నగుదీర్ఘమునకంటెఁ బరముగా వికల్పముగా యి-యనువర్ణము వచ్చును.

వ-శబ్దము. 'శుద్ధాచ్ఛస్య తు దీర్ఘః- వా- ఈసూ.చే యివర్ణమైన వాయి. వా యనుటచే యివర్ణము రానిచో వా. వా విడచి, వాకట్టు- మొ॥ ఇఖ్లె (ను) నూ, నూయి- (వె) వే, వేయి మొ॥. నూయి మొ॥చోట్ల యివర్ణము లేనిరూప ముండదు. కావున నట వాశబ్దముచే నిత్య మని నియమించుకొనఁదగును. బహుళత్వమునఁ గొన్నిటికి యివర్ణము లేదు. రాలు, వేలు, మొ॥.

వాయి, నూయి యిత్యాదుల కితరవిభక్తివచనములలో యోషధా త్తిః అని యివర్ణమునకు తివర్ణ మగును. వాతిని, నూతి+లు- (లా వుక్చ?) నూతులు మొ॥

17. +క్వచి త్క్వచిత్.

క్వచిత్, క్వచిత్ = కొన్నికొన్ని యెడల, యిః = యివర్ణము, వా = వికల్పముగా నగును.

---

* వాదే ర్యిః- (వికల్పేన తేషాం శుద్ధాచ్ఛశబ్దానాం దీర్ఘా త్పరతో యి స్స్యాత్. వేయి--రి పా.త్రి.శ.ఏక.16.

+ క్వచి ద్దేశ్యన్య- క్వచిత్ స్థలే ష్వనేకాచో దేశ్యదీర్ఘా త్పరత శ్చ వికల్పేన యి స్స్యాత్- తురా- తురాయి. పా.త్రి.శ.ఏక.17.

దీనింబట్టి క్వచిత్ క్వచి త్తనునది పూర్వలక్షణమునఁ జేర్పక యొకసూత్రముగా విభాగింపఁబడె?

వా తత్పరం యిః అనుపూర్వసూ.నుండి వా, యిః అనుదళము లిట నన్వయించు. కొన్నికొన్ని యెడల ననఁగాఁ బూర్వోక్త మగు (దీర్ఘ మైనయేకాక్షరశబ్దములకంటె)నితరము లగు(స్థలముల)శబ్దముల కును యివర్ణము వికల్పముగా నగును. సా.త్రి.శ. ననుసరించి యనేకా క్షరదేశ్యశబ్దములదీర్ఘమునకుఁ బరముగా నని గ్రహింపఁదగును.

తురా- శబ్దముపై నిట్లు యివర్ణము రాఁగా, తురాయి, వికల్పము గావున రానిచో తురా- ఇట్లె నేజా- నేజాయి- మొ॥ నేజాయివంటిశబ్దములు నాఁట జనవ్యవహారమున నుండె నేమొ.

18- *ఏజో వివృతతరస్య లఘుయత్వమ్.

వివృతతరస్య=వివృతతర మగు, ఏజః=ఏప్రశ్లిష్టప్రత్యాహారమునకు, లఘుయత్వమ్=లఘు వగుయవర్ణము, వా=వికల్పముగా నగును.

వా తత్పరం యిః అనుప్రపూర్వసూ.నుండి వా యనున దిట నన్వయించు (నని సా.త్రి.శ.వివరణముఁబట్టి తెలియనవు.) పతఞ్జలి రే శ్వివృతతర మితి- (17) యనుసూ.చే ఏప్రశ్లిష్టప్రత్యాహారము వివృతతర మగుట స్పష్టము. ఏప్రశ్లిష్టప్రత్యాహారముచే ఏఓలు బోధింపఁబడు. కాని యిట లక్ష్యానుగుణముగా 'ఎ'(హ్రస్వము) మాత్రమె గ్రహింపఁ దగును. (13సూ.నను నిట్ల యగునా?) యరలవలు లఘువు నలఘువు లని ద్వివిధము లని యితరగ్రంథములనుండి తెలియఁదగు. ఇటఁ జెప్పఁబడమి. యత్వ మనఁగా అత్వముతోఁ గూడినయకారము, య- అగును.

అచ్చ తెనుఁగుపదముతుది నున్నవివృతతర మగు'ఎ'కారము స్థానమున లఘు వగుయవర్ణము వచ్చును.

---

* అయం చ- ఏజో వివృతతరస్య లఘుయకారో ఽపి స్యాత్. ముత్తె-ము త్త్యము- గిఱ్ఱ-గిన్య, సా.త్రి.శ.ఏక.18.

గిన్నె- ఇటఁ బదమునందలి ఏకారముస్థానమున లఘు వగు యవర్ణము రాఁగా గిన్నయ- రెండు వేర్వేఱు హల్లులసంయోగమున నడిమిసజాతీయహల్లు లోపించును. గిన్య. ముత్తె-ముత్యము మొ॥

ఎదంతరూప మాద్యముగాఁ జెప్పుట యిట విశేషము. (ఇయాంత మాద్య మనియు 'ఇ' లోప మనియు నొకమతము) ఈ యకారము లఘువు. ఇయాన్తత్వే కుత్రచిత్ స్యా దేత్వం య శ్చాపి తద్భవే లఘు స్సోఽపి- అని వి.వి. మొ॥ (కవిశి.493).

19. *ఇయః క్వచిత్.

వివృతతరస్య=వివృతతర మగు, ఏచః = ఏజు(ఎకారము)నకు, క్వచిత్ =కొన్నిచోట్ల, ఇయః=ఇయ- యనునదియును, వా=వికల్పముగా నగును.

పూర్వ(18)సూ.నుండి ఏచో వివృతతరస్య యనునదియు, 16.సూ.నుండి వా యనునదియు నిం దన్వయించును.

అచ్చ తెనుఁగుశబ్దముచివరివివృతతర మగుఎకారముస్థానమునఁ గొన్నిచోట్ల ఇయ యనునదియు వికల్పముగా నగును.

గిన్నె- ఇట ఎత్వమున కీసూ.చే ఇయ రాఁగా గిన్న్ఇయ- గిన్నియ- ఇట్లే కన్నె- కన్నియ- ముత్తె- ముత్తియము. మొ॥

ఇయసందర్భమునఁ గాక, లఘుయత్వసందర్భమునఁ గ్వచిత్తన్న బాగే మొ. య, (ఇయలు) విధించుచో ఎత్వమున వివృతతరత్వమును బ్రస్తావించుటలో లక్షణకర్త యుద్దేశించినప్రయోజనము గనుగొనవలె.

ఇయాంతరూప మాద్యముగా నితరు లెత్వమును జెప్పిరి.[1]

---

* ఇయః క్వ- సా.త్రి.శ.ఏక.19.

1. ఏ దియాన్తానామ్- అం.కౌ.అ.108. ఇయో హేత్-వై.చం.వి.38. ఏద న్తతా చ నామ్నా మన్యతరస్యా మియాన్తానామ్. చిం.అ.31.

అత్వ మేత్వ మ్మధ్యయస్య నైక ఏ వేతి నిశ్చితః

[1] సస్య ద స్త్యే ఒచి దస్త్యత్వం తాలవ్యత్వం చ తద్వతి -7

20. *అత్వ మేత్వ మ్మధ్యయస్య నైక ఏ వేతి నిశ్చితః.

మధ్యయస్య=అచ్చ తెనుఁగుశబ్దమునడుమ నున్న యకారము నకు, అత్వమ్=అత్వమును, ఏత్వమ్ = ఏకారమును నుండును, ఏకః ఏవ=అ-ఎ-లలో నొక్కటి మాత్రమె యుండుట, న=లేదు, ఇతి = అని, నిశ్చితః=నిశ్చయింపఁబడినది.

అచ్చ తెలుఁగుపదమున నడుమ నున్నయకారముపై అకార మును ఎకారమును బర్యాయమున నుండును. వీనిలో నేదొయొకటి మాత్రమె యుండుట లే దని నిశ్చయింపఁబడె.

నెయ్యము, నెయ్యెము.కయ్యము, కయ్యెము మొ॥(సా.త్రి.శ.) ఇచట నెయ్యె మనురీతి రూపములు జనవ్యవహారమున (నేఁడును?) నుండవచ్చుఁ గాని కావ్యవ్యవహారమున ఉయ్యల ఉయ్యెల,పయ్యద-పయ్యెద- అనుచోట్ల మాత్రమె అత్వ-ఎత్వము లుభయము గలవు. తాయెతు అనుచో నెత్వము మాత్రమె. వేతొకశబ్దమున నడిమి యకారముపై నెత్వము లేదు. పోయెను, ఆయెను ఇత్యాదిక నెత్వ మున్నచోట నత్వము లేదు. నెయ్యము, నయము,బయలు హొయలు ఇత్యాదిక నత్వ మున్నచోట నెత్వము లేదు. కాని యిట 'నైక ఏ వేతి నిశ్చితః' అని దృఢముగాఁ జెప్పుట విశేషము. (ఏక ఏవ- అని యొవ రే నని రేమొ.) ఇట్టిలక్షణములు 'దోలాభూషోత్తరీయాణి వి నైత్వం నాస్తి మధ్యయే' వి.వి. (కవిశ.229) (బాల.ప్రకీ.3) అనురీతి లక్షణ మేర్పడుటకుఁ గారణము గావచ్చు.

---

1. చస్య.ప్రా.

* మధ్యయో ఽదేతౌ- మధ్యయకారస్య అకారఏకారౌ ద్వౌ స్తః. నెయ్యము, నెయ్యెము. సా.త్రి శ.ఏక.20.

మధ్యయస్య యనుటచే యెవఁడు- అనురీతిని బదాదియకార

ముపై నెత్వమె కాని యత్వ ముండదు. కాయ-పోయి మొ॥ పదాంత మున నితరస్వరములును గలవు.

21. *సస్య దన్త్యే ఽచి దన్త్యత్వమ్.

దన్త్యే, అచి=దంత్యము లగు, నచ్చులు మీఁద నున్నపుడు, సస్య=సకారమునకు, దన్త్యత్వమ్=దంత్యత్వము గలుగును.

అ,ఆ,ఉ,ఊ,ఒ,ఓ,ఔ యనునవి దంత్యము లగునచ్చులు.(పుట. 48) ఇవి పరముగా నున్నపుడు వీనికిఁ బూర్వమునం దున్నసకారము దంత్య మగును.

ఌతులసానాం దన్తాః (సి.కౌ.10వృత్తి) అని సకారము సంస్కృతానుసారముగా నెప్పుడును దంత్యమె. తెలుఁగున మాత్రము దంత్యాచ్చులతోఁ గూడినపుడు మాత్రమె యది దంత్య మగు నని చెప్పుటకై యిట్లు సూత్రింపఁబడియుండవచ్చును.

ఉ. సవురు సాన,సుబ్బు సూది, సోకు, మొ॥

22. +తాలవ్యత్వం చ తద్వతి.

---

* (స శ్చ- సా.త్రి.శ.పరి.30.)
చస్య. ప్రా. ఈసందర్భమున సా.త్రి.శ.లోను— నిట్లు.
చో దన్త్యత్వమ్— (చస్య దన్త్యే ఽచి దన్త్యత్వమ్.
చప్పుడు— చాన-) సా.త్రి.శ.ఏక.21. దన్త్య శ్చ రతాలవ్యే- సా.త్రి.శ.పరి.18.
దన్త్యౌ తు-త్రి.శ.1.29.

+ (స శ్చ- (సకారో ఽపి తద్వత్ స్యాత్. సెలపు- సెలయేరు. సా.త్రి.శ.పరి.19.)
తద్వతి తాలవ్యత్వమ్ -తాలవ్యాచి పరే తాలవ్యత్వం స్యాత్. చిలిచి— చెత్త-
సా.త్రి.శ.ఏక.22.
(దన్త్య శ్చ రతాలవ్యే)— తాలవ్యచ్పరత్వా త్తాలవ్య శ్చవర్గః. సా.త్రి.శ.పరి.
18.సూ.వివరణము.తాలవ్యాచి చ జౌ స్యాతాం తాలవ్యౌ చ వ్యభావతః. త్రి.శ.1.28.

తద్వతి చ=అట్లే తాలవ్యము లగునచ్చులు గలిగియున్నపుడు, సస్య=సకారమునకు, తాలవ్యత్వమ్=తాలవ్యత్వము గలుగును.

పూర్వసూ.లో దన్త్యే ఉచి-దన్త్యత్వ మ్మనుటయు నిట్టఁ దాలవ్యత్వ మ్మనుటయు ననుసరించి యిట్టఁ దద్వతి- యనఁగాఁ (తాలవ్యాజ్వతి) దాలవ్యాచ్చు గలిగినపు డని యర్థ మగు. ఇఈఎఏ (తాలవ్యాచ్చులు) (47.పుట)లతోఁ గూడినపుడు సకారము తాలవ్య మగును.

సిగ, సీకాయ, సెలవు, సేద- మొ॥ సంస్కృతానుసారముగ దంత్యమె యైనను వ్యవహారమునుబట్టి యిటఁ దాలవ్యత చెప్పఁబడి యుండు- ఈతాలవ్యోచ్చారణమువలననె పైని శిగ, శీకాయ, శెలవు, శేద యనురీతిని దాలవ్య మగు'శ'కారమె వ్రాఁతయందుఁ గాన వచ్చు. (ఇట్లె రాశి- రాసులు అనుచో దంత్యమును?) శిగ యనురీతిని శకార(తాలవ్య)ముగా వ్రాయకయె తాలవ్యముగా (సకారము) నుచ్చరించుట యీవిధానమునకుఁ బ్రయోజనము గావచ్చు. (సిగ యని వ్రాఁత. శిగ యని యుచ్చారణము.)

ఇట్లీలక్షణము సకారముయొక్క దంత్యతాలవ్యతలను జెప్పు నదిగా గ్రహింపఁదగును.[1]

---

1. వ్రాఁతప్రతులయందు చస్య దన్త్యే ఉచి యని యీలక్షణము చకారముయొక్క దంత్యతాలవ్యతలను జెప్పున దై యుండె. ఈప్రకరణమున మిక్కిలిగాఁ ద్రి.శ. క్రమములో న(వే)ట్టి లక్షణము లున్నపా.త్రి.శ.లోను నిట చకారదంత్యతాలవ్యతలే చెప్పఁబడె. కావున చస్య యనియె యథర్వణుఁడు చెప్పెనా, యనిపించు. (అట్టిచో నీలక్షణమునర్థము 1-28,29సూ.లవద్దఁ దెలియఁదగు.)

చకారదంత్యతాలవ్యతలు త్రి.శ.లోఁ బూర్వమె చెప్పఁబడె. (1–28,29) మఱలఁ జెప్పనేల? కాని సా॰త్రి.శ.లోను నిట్టిపునరుక్తి గలదు. (పరి.18,19)– ఏక.21,22) పదాదియవలవిషయమువఁ బునరుక్తివంటిస్థితి త్రి.శ.లోనె కలదు. (1,2కాం.33–34)

బహులం దేశ్యసంజ్ఞాసు వీప్సాయాం ద్విత్వమేవ చ
ఆమ్రేడితాదే ర్గిత్వం తు నిన్దాయాం చ ప్రయుజ్యతే　—8

23. *బహులం దేశ్యసంజ్ఞాసు వీప్సాయాం ద్విత్వ మేవ చ.

వీప్సాయామ్=వీప్సార్థమున, దేశ్యసంజ్ఞాయామ్ = దేశ్యశబ్దములయందు, ద్విత్వమ్=ద్విరుక్తి, బహులమ్, ఏవ=బహుళముగానే, స్యాత్ =అగును.

వ్యాప్తు మిచ్ఛా- వీప్సా. వ్యాపించునట్టియిచ్ఛ యనఁగా నొక దానివెంట నొకటిగా విస్తరించుట వీప్స. ఈయర్థమునందు దేశ్య శబ్దములకు బహుళముగా ద్విత్వము గలుగు. అనఁగా నాశబ్దమె మఱల నుచ్చరింపఁబడును.

ఒక్కటి- వీప్సార్థమున ద్విరుక్తమై ఒక్కటొక్కటి- అప్పు డప్పుడు మొ॥ దినదిన మిత్యాదులు సంస్కృతసిద్ధములు.

కాని చకారముతోపాటు బకారమునకు నిట్టిస్థితి యుండఁగా (నున్నట్లు పూర్వము చెప్పియు) నిట చకారమున కొక్కదానిక చెప్ప టెట్లు?

సకారమున(సస్య)కుఁ జెప్పినఁ బునరుక్తితోపాటు పైదొసఁగును దొలఁగును. సకారదంత్యతాలవ్యతలు సా.త్రి.శ.లోఁ జెప్పఁబడె. (పరి.29,30.) ఇట నను క్తము.

ఇచటఁ బూర్వసూ.లలో యకారము విషయము ప్రస్తావింపఁబడినది. కాన పీయనంతరవిధిలో యాకుఁ దరువాతిదె యగు(య(రలవ)న)సకారమునుగూర్చి చెప్పుట సక్రమము నగు.

మొత్తముపై నృసింహకవి "చస్య" యనుపాఠమె చూచియుండు. ప్రమాద వశమున నేర్పడినయది క్రమముగా నట్లె స్వీకరింపఁబడెనా? 'సస్య' యన్నది యథర్వణోద్దిష్ట మనుట సాహసమా? విచారింపఁదగు.

* ద్వి ర్దేశ్యసంజ్ఞాయామ్- దేశ్యనామసు వీప్సార్థే ద్విర్వచనత్వం బహులం స్యాత్. -ఒక్కొక్కటి- మాటిమాటికి- -సా.త్రి.శ.ఏక.24.

24. *ఆమ్రేడితాదే ర్గిత్వం తు నిన్దాయాం చ ప్రయుజ్యతే.

నిన్దాయామ్, చ = నిందార్థమునందును (ద్విరుక్తి గలిగి) ఆమ్రేడితాదేః తు = ఆమ్రేడితముయొక్క మొదటియక్షరమునకు మాత్రము, గిత్వమ్=గి యనువర్ణము, ప్రయుజ్యతే = ప్రయోగింపఁబడును.

నిందార్థమునం దామ్రేడితము (115పుట) మొదటియక్షరమునకు 'గి'వర్ణ మగును. ఇట్లనుటచే నిందయందును నిశ్లై పీప్సేతరము లగుమఱికొన్నియర్థములందును ద్విరుక్తి గలుగు నని తెలియ వచ్చును.

అసురులు- ఈపదము నిందార్థమున ద్విరుక్తము గాఁగా,అసురులు-అసురులు. ఆమ్రేడిత మగు (రెండవశబ్దము మొదటిఅక్షరము(అ) స్థానమున నీసూ.చే గి ఆదేశ మై అసురులు గిసురులు. ఇల్లు-గిల్లు, కులము-గిలము, మొ॥

ఆమ్రేడితాద్యక్షరము దీర్ఘ మైన దీర్ఘ మగు 'గీ' యనువర్ణ మగు నని లక్ష్యానుగుణముగ నీలక్షణమున నూహింపఁదగును.

రావణుఁడు-గీవణుఁడు. తేలు-గీలు మొ॥

ఇంతటితో(నాచ్ఛిక)ఏకపదవిధులు ముగింపఁబడె.

ఇతి శ్రీచతుష్షష్టికలాధుర్యాథర్వణాచార్యవిరచితే

త్రిలిఙ్గశబ్దానుశాసనే షష్ఠః కాణ్డః

ఇది యఱువదినాలుగుకళలనేర్పరి యగుశ్రీయథర్వణాచార్యునిచే రచింపఁబడిన త్రిలింగశబ్దానుశాసనమున నాఱవకాండము.

(ఇది యేకపదవిధిప్రకరణము)

---

* నిన్దాయాం గిః- ఆమ్రేడితపద స్యాదివర్ణ స్య నిన్దార్థే గి రాదేశ స్స్యాత్- ఇల్లు—గిల్లు— సా.త్రి.శ.ఏక.23.

(క్వచి త్సర్వశబ్దానాం పునరుక్తి ర్న దోషకృత్ తత్ర స్యా ద్గిత్వ మాద్యస్య సమతా హ్రస్వదీర్ఘయోః— వి.వి.(కవిశి.500).

7-1-1.

సప్తమః కాణ్డః
([1] కారకప్రకరణమ్)

ఇఁకఁ గారకములనుగూర్చి చెప్పఁబడుచున్నది. (కారకము.ప్రౌఢ.-1)

కర్తృకర్మాదికం సర్వం పాణినీయసమ మ్మతమ్
తత్సతజ్జాత [2]దేశ్యానాం సమానం కారకాదికమ్ —1

1. ***కర్తృకర్మాదికం సర్వం పాణినీయసమ మ్మతమ్.**

కర్తృకర్మాదికమ్=కర్త, కర్మ, మొ॥, సర్వమ్ = ఎల్ల, పాణినీయసమమ్ = పాణినిమహర్షి చెప్పినలక్షణముతో సమమె యని, మతమ్=అంగీకరింపఁబడుచుండె.

కారకములనుగూర్చి చెప్పుచున్నాఁడు గాన ముందుగా వివిధ కారకములను ప్రస్తావించె. కర్త, కర్మ- మొదలగునవి యెల్లఁ బాణిని వ్యాకరణమునఁ జెప్పినదానితో సమముగానె తెలుఁగున నుండును. కర్తృ, కర్మ, కరణ, సంప్రదాన, అపాదాన, అధికరణము లని కారకము లాఱు. ఆదిశబ్దముచేఁ గరణాదులు గ్రహింపఁబడు. వీని స్వరూపమును బాణినివ్యాకరణమునుండి తెలియవలెను. పలుగ్రంథములఁ దెలుఁగున నివి వివరింపఁబడె.

---

1. కారకప్రక్రియా- అని అం.సా.ప.

2.తజ్జాచ.మ.ప్రతి. తజ్జాద్భ.అం.వ్యా.వి.(పుట—153,154—లలో నిటను నిపాదముతోఁ బ్రమాదము.)

* కర్తృకర్మాదికం సమమ్— అస్మిన్ త్రిలిజ్గశాస్త్రే కర్తృకర్మాదికం సర్వం పాణినీయసమం స్యాత్. పా.త్రి.శ.కార.1

సర్వవిభక్తిస్సంస్కృతతు ల్యేతి వాచ్యమ్.అం.కౌ.కార.1.

సర్వవిభక్తిస్సంస్కృతతుల్యా. చిం.హ.40.

ఆహాలం విభక్తి ర్యథా స్థానమ్. వై.చం.వి.1.

2. *తత్సతజ్జాత[1]దేశ్యానాం సమానం కారకాదికమ్.

తత్సతజ్జాతదేశ్యానామ్=తత్సమములు, తద్భవములు, దేశ్యములు నగుశబ్దములకు, కారకాదికమ్=కారకములు మొ॥, సమానమ్=సమముగా నుండు.

తత్స యనఁ దత్సమము, సంస్కృతసమము, తజ్జాత మన సంస్కృతజాతము- తద్భవము. కర్త్రాదికారకములు మొ॥సంశములు తత్సమతద్భవదేశ్యశబ్దము లన్నిటికి నొకేవిధముగ నుండును. కారకాదిక మ్మనుచోటియాదిశబ్దముచేఁ బ్రాతిపదికాదిసంజ్ఞలు గ్రహింపఁబడు. అర్థమువిషయము పైసూ.న బ్రస్తావింపఁబడుచున్నది.

కర్తకుఁ దృతీయ యగు ననఁగాఁ దత్సమశబ్దమున కైనఁ దద్భవశబ్దమున కైన దేశ్యమున కైన నంతే. రామునిచేఁ జంపఁబడె. కొమరునిచేఁ గూల్పఁబడె. అన్నచేఁ బిలువఁబడె. మొ॥

[1] కి ఞ్చార్థశాస్త్రం సర్వాసాం భాషాణాం సమ మేవ హి[2]
ఆకాఙ్క్షాయోగ్యతావన్తి పదాని స్వేచ్ఛ మన్వయే —2

3. +కి ఞ్చార్థశాస్త్రం సర్వాసాం భాషాణాం సమ మేవ హి.

---

* తత్సాదే శ్చ- తత్సమతద్భవదేశ్యానాం చ సమానం కారకాదికం స్యాత్. సా.త్రి.శ.కార.2.

1. తజ్జాచ్చ- అనుపాఠముచొప్పునఁ దద్భవము నచ్చ భిన్నము అగు.(153,154పుట) తత్సమం తద్భవం దేశ్యం గ్రామ్యం చేతి చతుర్విధ మ్మన్నయథర్వణుఁ డచ్చ యైదవ దగుట యన్యమతముగాఁ జెప్పి(1-17)తజ్జం హి వస్తుత(1—18) యని తన మతముఁ జేర్కొనె. తజ్జాత(తస్మాత్ జాత) యనుఅం.సా.ప.పాఠము తదనుగుణ మగుట నది స్వీకరింపఁదగు ననిపించె. పరిశీలింపవలె.

1. అర్థశాస్త్రం చ— యన్న బా గేమొ. వ్రాఁతప్రతుల రెంట "కిఞ్చ" యనియ యుండెఁ గాన నది స్వీకరింపఁబడె. 2. వా.వ్రా.

+ అర్థశాస్త్రం చ—సర్వాసాం భాషాణా మర్థశాస్త్రం చ సమం స్యాత్.సా.త్రి.శ.కార.2

కిఞ్చ=మఱియును, అర్థశాస్త్రమ్=అర్థమునకు సంబంధించిన నియమము, సర్వాసామ్=అన్ని, భాషాణామ్=భాషలకును, సమమ్, ఏవ=సమానమే, హి=కదా.

అర్థశాస్త్ర మన్నిభాషలకును సమానమె. కర్తృకర్మాది సంజ్ఞలు (ప్రథమాదిసప్తవిభక్తులు మొ॥) సంస్కృతమునవలెనె తెలుఁగున నుండుట పూర్వము చెప్పఁబడె. ఇట వానియర్థముఁ గూర్చి చెప్పఁబడె. అర్థము దీనిచే శాసింపఁబడును గాన నిది యర్థశాస్త్రము. సంజ్ఞాపదము వివిధభాషలలో వేఱు గావచ్చుఁ గాని యర్థము మాత్ర మొకటె. ధాత్వర్థవ్యాపారాశ్రయము కర్త-యగుట యేభాషయందైనను సమానమె. ఇట్లితరములు. ఇట్లు చెప్పుటలో గర్త్రాదులయర్థ(స్వరూప)ము పాణినీయానుగుణముగాఁ దెలుఁగునను గ్రహింపవలె ననుట తాత్పర్యము గావచ్చును.

4. *ఆకాఙ్క్షాయోగ్యతావన్తి పదాని స్వేచ్ఛ మన్వయే.

ఆకాఙ్క్షాయోగ్యతావన్తి=ఆకాంక్షయును, యోగ్యతయును గలిగిన, పదాని=పదములు, అన్వయే=అన్వయమునందు, స్వేచ్ఛమ్=యథేచ్ఛముగా నుండును.

(అర్థమున) ఆకాంక్షయును, యోగ్యతయును గలపదములన్వయమున యథేచ్ఛముగాఁ గూడియుండును. పదానాం పరస్పరాకాఙ్క్షా యోగ్యతా చ- (ఇతి దుర్గాదాసః) పదములయాకాంక్షా యోగ్యతలె యన్వయము. పరస్పరసమ్బన్ధః (ఇతి రామతర్కవాగీశః) శబ్దక. పదములకుఁ బరస్పరము గలసంబంధ మన్వయము. ఆకాంక్ష యనఁగా నిలుపుదల లేక పయిపయిం బోయెడిపదార్థములమీఁది

---

* పదాని స్వేచ్ఛమ్—ఆకాఙ్క్షాయోగ్యతావన్తి పదాని స్వేచ్ఛ మన్వయే స్యుః. సా.త్రి.శ.కార.4

యాదరము. అది వినువారికిఁ దెలిసికొనవలయు ననెడియపేక్షారూప మైనది. యోగ్యత యనఁగాఁ బదార్థములకుఁ బరస్పరసంబంధము నందు బాధ కలుగకుండుట. (ప్రౌఢ.వాక్య.1)(అర్థమున)యోగ్యతా కాంక్షలు గలిగినపదము లాసత్తి(చేరిక)చే వాక్య మగు. అన్వయ మున నిట్టిపదములు స్వేచ్ఛగా నుండు ననఁగా, ఏకవాక్యంబునం దొకానొక్కంచు దక్కఁ బదము లెల్లఁ గ్రమనిరపేక్షంబుగఁ బ్రయో గింపఁబడును(బాల.కార.37)నని యర్థము.వాక్యమునం దర్థావగతికి బాధ లేనిచోఁ బదము లిది ముం దిది వెనుక యనునియమము లేక య థేచ్ఛముగాఁ గూడి యుండును.(కూర్పవచ్చును.)గాలి చల్లగా వీచెను, వీచెను గాలి చల్లగా మొ॥ ఏనిప్రభృతులు(యోగ్యత నష్ట మగుఁ గాన) స్వేచ్ఛగాఁ గూడవు. 'పలు కసత్యంబ యేని బాపంబు గల్గు' ననుచో, 'పాపంబు గల్గు నేని బలు కసత్యంబ' యన్న వివక్షితార్థ భంగము.

*తదుక్తం భాష్యే-

[1] **సంస్కృత్య సంస్కృత్య శబ్దా ఉత్సృజ్యన్తే**

తేషాం యథేష్ట మభిసమ్బన్ధః. —3

తత్ =ఆవిషయము, భాష్యే= మహాభాష్యమున, ఉక్తమ్ = ఇట్లు చెప్పఁబడియున్నది.

శబ్దాః=శబ్దములు, సంస్కృత్య, సంస్కృత్య = మిక్కిలిగా (వ్యాకరణముచే) సంస్కరించి, ఉత్సృజన్తే = విడువఁబడుచున్నవి. తేషామ్=అట్లు సంస్కరింపఁబడినశబ్దములకు, అభిసమ్బన్ధః = పరస్ప రముకూడిక, యథేష్టమ్=యథేచ్ఛముగా నుండవచ్చు.

---

* సా.త్రి.శ.కార.4,సూ.వివరణమున నిది యథాతథము.

1. వ్రాఁతప్రతుల(ముద్రిత(సా.)త్రి.శ.) సంస్కృతశబ్దాః అని యున్నది. కాని భాష్యము ననుసరించి (మ.ప్రతి) పైరీతిని గ్రహింపఁబడె.

వృద్ధి రాదైచ్ అనుదానిని మొదటిసూ.వద్ద అదైజ్ వృద్ధిః అనుక్రమమున నుద్దేశ్యము ముందు, విధేయము పిదపఁ జెప్పవలె నని శంక గల్గఁ బైరీతిని బతంజలిమహర్షి సమాధానపఱచెను.

వ్యాకరణము శబ్దములను సంస్కరించి ప్రయోగయోగ్యము లను నిర్ణయించును. అట్లు సంస్కరింపఁబడినపదములను వక్త తన యిచ్ఛ ననుసరించి కూర్చుకొనవచ్చును. పాత్ర మాహర యనుచో నాహర పాత్ర మనవచ్చు. అట్లే పూర్వలక్షణముచేఁ దెలుఁగునను బదములను క్రమనిరపేక్షముగాఁ బ్రయోగించుకొనవచ్చు నని చెప్పఁబడె. అందు కీభాష్యవచనమును బ్రమాణము.

ప్రథమా చ ద్వితీయా చ వలేయోగే వికల్పతః
షష్ఠీ విశేషణానాం [1]స్యాత్ప్రథమా షష్ఠ్యా శ్చతుర్థీ[2] —4

5. *ప్రథమా చ ద్వితీయా చ వలేయోగే వికల్పతః.

వలేయోగే=వలె అనుదానితోడి, యోగే = సంబంధమున, వికల్పతః = వైకల్పికముగా, ప్రథమా చ = ప్రథమావిభక్తియును, ద్వితీయా చ=ద్వితీయావిభక్తియును, నగును.

వలె అనుశబ్దముయొక్క(ఇవ)యర్థముతోడిసంబంధమున (వలె శబ్దముతో నన్వయించునపుడు) నట్టిసంబంధము గలిగినశబ్దమునకుఁ బ్రథమావిభక్తియును, ద్వితీయావిభక్తియును నగును.

రాముఁడువలె. వలెతో సంబంధమున రామశబ్దమునకుఁ బ్రథమ; ద్వితీయ యైన రామునివలె. వికల్ప మనుట నివి రెండును గానివేఱొకస్థితి యుండవలె. కాని యట్టిది లేదు. సా.త్రి.శ.లోను నట్టి

1. స్యుః., 2. చతుర్థికా. ప్రా.

* సుససౌ వా వలేయోగే. వలేయోగే వికల్పేన ప్రథమాద్వితీయావిభక్తీ స్తః- నీవలె నినువలె. సా.త్రి.శ.కార.5. ప్రౌఢ.సూ.38.

దుదాహరింపబడలేదు. (వికల్ప మన్నను) ఇటఁ బ్రథమ గాని ద్వితీయ గాని యేదో యొకటి యగును. (ఉపమేయము ద్వితీయాది విభక్త్యంత మైనపు డీకార్యము లేదు. రామునకువలె నితనికి మొ॥

నినువలె, నన్నువలె, తమ్మువలె ననురీతిని యుష్మదస్మదాత్మార్థకములకు ద్వితీయ గలదు. రామునివలె, రామువలె ననుచో (ప్రౌఢ.షష్ఠిగాఁ జెప్పినచోట్ల) ద్వితీయగా నథర్వణుఁడు చెప్పుచుండె. రామున్వలె- (ఇంద్రున్వలె) ఇచట యుష్మదాదులకు నీవలె, నావలె, తమవలె- ననురీతివి ప్రథమాంతరూపము లగుట (సా.త్రి.శ.)వింత. రాముఁడువలె (నేనువలె) ననురీతిని బ్రథమ యైనరూపములు వెదుక వలె. ప్రౌఢ. పేర్కొనలేదు.

బలెపరకతలో (నామతచ్ఛబ్దములకుఁ) బ్రథమయు (నస్మద్యుష్మదాత్మార్థకములకు) ద్వితీయయు నగును. రాముఁడుబలె,నిన్నుబలె మొ॥ ఈసూ.లో బలె చెప్పఁబడియుండునా?

6. *షష్ఠీ విశేషణానాం స్యాత్ప్రథమా.

విశేషణానామ్ = విశేషణములయొక్క, షష్ఠీ = షష్ఠీవిభక్తి (వికల్పతః=వైకల్పికముగా) ప్రథమా = ప్రథమావిభక్తి, స్యాత్ = అగును.

విశేషణములషష్ఠికిఁ బ్రథమ(వికల్పముగా) అగును. కర్తృకర్మాదిక- మ్మను(1)సూ.చేఁ బాణినీయానుగుణముగ విశేష్యలింగ విభక్తివచనములు విశేషణముల కగు. విశేష్యము షష్ఠ్యంత మయినపుడు తదనుగుణముగా దానివిశేషణమునకుఁ గలిగినషష్ఠీస్థానమున నీసూ.చేఁ బ్రథమ యగును.

---

* ప్రథమా షష్ఠీ విశేషణస్య- సా.త్రి.శ.అ.87.

షష్ఠీ విశేషణానాం ప్రథమా స్యాత్. చిం.అ.55.

కళాధరకవికృతజాంబవతీకల్యాణమునుండి-

వసుదేవతనయుంటు వాసుదేవునకు
బిసరుసుమేక్షణ ప్రీతిమై మ్రొక్కె-

నని సా.త్రి.శ. వాసుదేవునకు- విశేష్యము షష్ఠ్యంతము. విశేషణమగువసుదేవతనయశబ్దమునకు షష్ఠి రాఁగా దాని కీసూ.చేఁ బ్రథమ మైనది- వసుదేవతనయుంటు.

పూర్వ(5)సూ.నుండి వికల్పతః అనుదాని నిం దనువర్తింపఁ జేసికొన్న (సా.త్రి.శ.చేయునట్లు.) నీకార్యము వికల్ప మగు. కాన నొకపక్షమునఁ బ్రథమ రాక విశేష్యానుగుణముగ నైనషష్ఠితో వసుదేవతనయునకు వాసుదేవునకు. అయ్యెఁ బ్రథమ యగుట తఱుచని చెప్పనవు. షష్ఠీతరవిభక్తులకును బ్రథమ యగుటయుఁ గలదు. తల్లి ద్రౌపదితోడన్, అన్యుఁడు హిరణ్యగర్భునందు- మొ॥ విశేషణానామ్నను చో బహువచనమునకు ముడివెట్టవచ్చుఁ గాని (కవిశి. 320 మొ॥) యది లక్షణకర్త యుద్దేశించె నని నిశ్చయింపఁజాలము. ఆన్యుఁడు హిరణ్యగర్భునం దనునది కవిశి. గూడ నసాధు వనుట విశేషము.(కవిశి.613).

7. *షష్ఠ్యాశ్చతుర్థీ.

షష్ఠ్యాః=షష్ఠీవిభక్తికి, (వికల్పతః=వైకల్పికముగా) చతుర్థీ=చతుర్థీవిభక్తి యగును.

(విశేషణవిశేష్యసంబంధము లేకుండ సామాన్యముగ) షష్ఠీవిభక్తిస్థానమునఁ జతుర్థీవిభక్తి యగును.

---

* షష్ఠ్యాశ్చతుర్థీ-ఆం.కౌ.కార.5.
జే న్దమః. షష్ఠీవిభక్తే శ్చతుర్థీ విభక్తి స్స్యాత్. సా.త్రి.శ.కార.6.
(అన్యసాన్తః క్వచి ద్భవే ద్వ్యాన్యాః. చిం.హ.41)

నీకు నిచ్చెద-నను-చో కు(షష్ఠీ)స్థానమున నీసూ.చే. చతుర్థీ కాఅను ప్రత్యయమై నీకాఅను నిచ్చెద. పూర్వసూ. నుండి క్రమముగా వికల్పతః అనునది యనువర్తింపఁజేసికొన్న నీకార్యము వికల్పము గానఁ జతుర్థి రానిపక్షమున షష్ఠి యట్లె యుండును. నీ కిచ్చెద; రాము నకు మ్రొక్కులు. ఇట్టియెడల షష్ఠి(కు)యె తెలుపుచుండఁ గలదని సూరి. (బాల.కార.8).

సుప్సునుల- యనుసూ.లోఁ బరిగణింపఁబడినషష్ఠి యను'కు' విభక్తికి మాత్రమే యీ చతుర్థి. రామునియొక్క బాణము, దేవతల లోపల శ్రీకాంత యధికురా లనురీతి నితరషష్ఠీప్రత్యయములకుఁ జతుర్థి లేదు. కువిభక్తికిఁ గూడ నీకుఁ దమ్ముఁ డిత్యాదిస్థలముల నీకార్యము లేదు.

ఇంకను షష్ఠికిఁ జతుర్థిని జెప్పుటనుబట్టి యిట షష్ఠియె పూర్వ (పాణినీయానుగుణము ౪-7-1) సిద్ధ మనవలె. ఇది విపరీతము. చతుర్థికి కుషష్ఠి యగు నను నితరలాక్షణికవచన ముచితము.

కూర్చియోగే ద్వితీయా చ తృతీయాయా స్తు పఞ్చమీ
సప్తమ్యా శ్చైవ షష్ఠ్యా శ్చ ద్వితీయా స్యా న్నపుంసకే —5

8. *కూర్చియోగే ద్వితీయా చ.

కూర్చియోగే చ = కూర్చి యనుదానితోడియోగమునను, ద్వితీయా = ద్వితీయావిభక్తి యగును.

కూర్చి యనుశబ్దముతో నన్వయించునట్టిశబ్దమునకు ద్వితీయా విభక్తి యగును. కర్తృకర్మాదిక మ్మను(1)సూ.చేఁ గర్మాదులకు ద్వితీయ యవు నిది విశేషము.

* ద్వితీయా కూర్చియోగే- సా.త్రి.శ.కార.7.

రామంగూర్చి, రామునిగూర్చి మమ్ముంగూర్చి మొ॥ గుఱిచి, గుఱించి యిత్యాదుల నర్థంబులు ప్రస్తావించిరి.

కూర్చియోగే యనుటచే (వత్రేయోగే- 5.సూ.వత్రె,వత్రె) నీ'కూర్చి' ప్రత్యేకపదము. (రామునింగూర్చి యనుచో రామునిన్ ద్వితీయాంతము. కూర్చి యేకపదము) కూరుధాతువు క్త్వార్థకరూప మగు కూర్చి యవ్యయ(పద)ము. 'కూర్చి' ద్వితీయావిభక్తి గా దని దీన ఫలించు. సా.త్రి.శ.ప్రభృతులం గూర్చి ద్వితీయగాం జెప్పంబడె నయ్యు నటం గూర్చియోగమున ద్వితీయ విధించులక్షణమును స్వీకరింపంబడుట విశేషము. కైకూర్చి తు సవర్ణకా (3-16) యని యథర్వణుండును జెప్పుట యీలక్షణముతో సమన్వయింపం బరిశీలింపవలసియున్నది.

9. తృతీయాయా స్తు పఞ్చమీ.

తృతీయాయా స్తు = తృతీయావిభక్తి కన్నచో, పఞ్చమీ = పంచమీవిభక్తి యగును.

(పాణినీయానుగుణముగ నయిన) తృతీయావిభక్తికిం దెలుంగున (విశేషముగ) పంచమీ(వల్ల,వన్న,వలన) విభక్తి యగును.

విద్యచేత యశంబు గలుగు- విద్యవలనం యశంబు గలుగు. (బాల.కార.3) నీచేత నే మయ్యెడిని, నీవలన నేమయ్యెడిని మొ॥ ఇటం బంచమి గాక తృతీయ యట్ల యుంటయు గలదు. (5సూ. నుండి క్రమముగా 8సూ.ను దప్పించి యిటకు వికల్పతః అనునది తెచ్చుకొనందగు నేమొ)

హేతుప్రయుక్తం జేతతృతీయ పూర్వసిద్ధము గాంగా దానికి వలన

---

* పఞ్చమీ తృతీయాయాః- సా.త్రి.శ.కార.8.
(ద్వితీయా తృతీయే పఞ్చమ్యాః. ఆం.కౌ.కార.3)

పంచమి. గ్రహ్యాది యోగమున నైనఁ బంచమికిఁ జేత సూరి విధించెను. సాందీపనితోడఁ జదివె, సాందీపనివలనఁ జదివె ననురీతి నుపయోగంబునం దాఖ్యాతకు వచ్చినతోడతృతీయకును బంచమి యగుట గలదు.

తోడతృతీయ కితరస్థలములఁ బంచమి లేదు. చేతకును గర్త్రాద్యర్థకమున కీ కార్యము లేదు. రామునిచేతఁ జంపఁబడె మొ॥ ఇట్లె పంచమి యని సామాన్యముగఁ జెప్పినను వల్ల(వలన-వల్న)మాత్రమె (సుప్లునుల- సూ.న నున్నది) యగు. పట్టి కంటె మొ॥ రావు.

10. *సప్తమ్యాశ్చైవ షష్ఠ్యాశ్చ ద్వితీయా స్యాన్నపుంసకే.

నపుంసకే ఏవ=నపుంసకలింగశబ్దమునందు, సప్తమ్యాః చ = సప్తమీవిభక్తికిని, షష్ఠ్యాః చ=షష్ఠీవిభక్తికిని, ద్వితీయా=ద్వితీయా ద్వితీయావిభక్తి, (వికల్పతః-వికల్పముగా) స్యాత్ = అగును.

స్త్రీపురుషేతరవాచకము (అమహత్తు) నపుంసకము. అవి తిర్యగ్జడములు. అందును జడములకే యీకార్యము. నపుంసక(జడ) శబ్దముల షష్ఠీసప్తమీవిభక్తులస్థానమున ద్వితీయ (వికల్పముగా) నగును.

కుండయం దేమి? ఇచట కుండ యనునపుంసక(జడ)శబ్దముపైని 'అందు'సప్తమి కీసూ.చే ద్వితీయ వచ్చి కుండను+ఏమి- కుండ నేమి. (బాల.కార.22).

నిన్నటి కనె ననుచో నిన్నశబ్దముపైని షష్ఠికి ద్వితీయ వచ్చిన నిన్న ననె. (సా.త్రి.శ.) (పోలమున కేఁగెను. పొలము నేఁగెను.?)

---

* జడ ద్వితీయా ర మ్నపుంసకే- నపుంసకే సప్తమీషష్ఠ్యోః ద్వితీయా స్యాత్. సా.త్రి.శ.కార.9. ద్వితీయా సప్తమీషష్ఠ్యోః- ఆం.కౌ.కార.2. ఇతరత్ర చ ద్వితీయా. చిం.హ.41.

షష్ఠికి ద్వితీయ యగునట్టి స్థలమును గనుగొనవలె. ఇట్టిలక్షణము వ్యాకర్తలు పెక్కురు పేర్కొనలేదు.

నపుంసకే యనుటచే మనుజులయందు విప్రుఁడు- మనుజుల విప్రుఁ డనురీతిని బుంస్త్రీ(లింగ)వాచకముల కీకార్యము లేదు. అట్టి ప్రయోగము లరుదు. ఇట ద్వితీయ గాక షష్ఠీసప్తము లట్లు యుండుట యే తలు చనఁదగు నేమొ.

తృతీయా చ చతుర్థీ చ వృద్ధానుమత మేవ హి
అస్త్రీవాచకశబ్దానాం బహులం స్యా ద్విశేషణమ్[1] —6

11. *తృతీయా చ చతుర్థీ చ వృద్ధానుమత మేవ హి.

నపుంసకే ఏవ = నపుంసకలింగశబ్దములయందే, సప్తమ్యాః చ=సప్తమీవిభక్తికిని, షష్ఠ్యాః, చ=షష్ఠీవిభక్తికిని, తృతీయా చ = తృతీయావిభక్తియు, చతుర్థీ చ = చతుర్థీవిభక్తియును, వృద్ధానుమతమ్ ఏవ హి=ప్రాచీనులచే నంగీకరింపఁబడినదే కద.

పూర్వసూ.నుండి సప్తమ్యాశ్చైవ షష్ఠ్యాశ్చ నపుంసకే యనుభాగ మిం దనువర్తించును. యథాక్రమముగా నన్వయించిన-నపుంసక(జడ)ములసప్తమిస్థానమునఁ దృతీయయు, షష్ఠిస్థానమునఁ జతుర్థియు నగును. ఈకార్యము వికల్ప మని వృద్ధప్రస్తావనచేఁ జెప్ప వచ్చును.

ఖడ్గమున నఱికె. ఇచట 'న' యనుసప్తమికిఁ దృతీయ రాఁగా, ఖడ్గముచేత (ఖడ్గముతోడ) నఱికె. సప్తమి కన్నను 'న'వర్ణక మగు చోటనె యీకార్యము. ఇచటఁ గరణార్థమున బాణినీయానుగుణ

---

1. విశేషణే-ప్రా.

* జిఙ్గమో ష్టాజ్గేసొ. సప్తమీషష్ఠ్యో స్తృతీయా చతుర్థీ స్తో నపుంసకే-సా.త్రి.శ.కార.12.

ముగఁ(7-1) ద్వితీయయె పూర్వసిద్ధము. కావున ఉదంతోజడఁ బుత్పత్తి యొకు ననర్థకంబు నగు (బాల.కార.23) నని చెప్పుట సక్రమ మని పించెడి.

నీకు నిచ్చె ననుచో షష్ఠికిఁ జతుర్థి యైన నీకై యిచ్చె. (ఇది జడమా? విచార్యము, షష్ఠ్యాశ్చతుర్థీ యని షష్ఠికి సామాన్యముగాఁ (జడజడేతరములపై) జతుర్థి పూర్వమె విధింపఁబడె. ఇట నేల?

యథాక్రమాన్వయము గా దన్న- జడము లగుఁ బైని షష్ఠికిని సప్తమికిని ద్వితీయాచతుర్థులు రెండు నగు ననవలె.

కాని సప్తమికిఁ జతుర్థి యెట? షష్ఠికిఁ ద్వితీయ యెట? (నీకు నారాధ్యను- నీచే నారాధ్యను?) ఇట సా.త్రి.శ.లో- కోలను గొట్టె. కోలచేతఁ గొట్టె నని చూపఁబడె. అయినఁ బూర్వసూ.చే (షష్ఠీ సప్తములకుఁ జెప్పిన ద్వితీయకుఁ దృతీయాచతుర్థు లగు ననవలె. (చూ.చిం.అ.6) కాని నృసింహకవి సూత్రార్థ మట్లు చెప్పలేదు.

తృతీయాంతత్వము విచార్యము.

12. *అస్త్రీవాచకశబ్దానాం[1] బహులం స్యా ద్విశేషణమ్.

అస్త్రీవాచకశబ్దానామ్ = స్త్రీవాచకములు గానిశబ్దముల యొక్క, విశేషణమ్=విశేషణము, బహులమ్ = బహు(ప్రకారము) లముగా, స్యాత్ = ఉండును.

---

* ఉభయ మస్త్రీవాచకస్య- సా.త్రి.శ.ఆ.92.

ఉభయమిద మనుకారిణామ్. ఆం.కౌ.ఆ.74; చిం.అ.58.

1. ఇది యస్త్రీవాచకము సా.త్రి.శ. ననుసరించిన ఉభయం స్యా ద్విశేషణ మ్మని చెప్పి యుండునా? ప్రాంతప్రతు లట్లు చెప్పవు.

పూర్వసూ.మునకు వచ్చిన-నపుంసకే(10.సూ.) యనుదళము నిటఁ దెచ్చి కొన్న స్త్రీవాచకము గాని స్త్రీలింగము, పక్షాంతరమున నపుంసకలింగకార్యము నను నర్థము సిద్ధింపఁగల దేమొ విచారింపవలె.

సా.త్రి.శ ననుసరించి దీనియర్థ మిట్లు- స్త్రీవాచకములు గాని స్త్రీలింగములవిశేషణము, స్త్రీలింగము.నను, నపుంసకలింగమునను నుభయవిధ మైయుండును.

సి.త్రి. వర్ణ ధేనువు. సంస్కృతానుసారముగ ధేనుశబ్దము స్త్రీలింగము. కాని స్త్రీని బోధించునది గాదు. దీనికి విశేషణమగు శుభ్రవర్ణశబ్దము 1.సూ.చే (పాణినీయానుసారముగా) విశేష్యము ననుసరించి స్త్రీలింగము గాఁగా- స్త్రీలింగకార్యముతో (స్త్రియా మ త్యేకవచనే) శుభ్రవర్ణ ధేనువు.

బహువల మ్మనుటచే నపుంసకలింగ మగుచు నపుంసకలింగ కార్యముతో (నపుంసకే సుసో ము స్స్యాత్) శుభ్రవర్ణము(ధేనువు) అని యుండును.

వి.వి. అప్రాణివాచినా మత్ర భవే దిముదాహరణం స్త్రీలింగ ద్విధా విశేషణ మ్మని యప్రాణివాచకములకే యీ కార్యముం జెప్పె. శుభ్రవర్ణము ధేనువని యుదాహరించినన్నయింతకవి ప్రాణివాచకము లకు నిక్కార్య మంగీకరించె. ఇది కవిప్రయోగానుగుణము.

ఇతి శ్రీచతుష్షష్టికలాధురీణాథర్వణాచార్యేణ విరచితే
త్రిలిఙ్గశబ్దానుశాసనే సప్తమః కాణ్డః[1]

ఇది యలుగుదినాలుగుకళల నేర్పరి యగు శ్రీ యాథర్వణాచార్యునిచే రచింపఁబడిన త్రిలింగశబ్దానుశాసనమున నేడవ కాండము

(ఇది కారకప్రకరణము)

---

1. సమాస(సమాససంధి)విషయము వ్యాసమున సప్తమసంప్రతిలోను, సమాసవిషయము నకుఁ బిదప ఆం సా.వ ప్రతిలోను సప్తమకాండాంతగద్య యున్నది. కారకమున సమాసవిషయమును గొంత గాని మొత్త మేని గూర్చుటచేఁ గారకవిషయము ముగియుటతోడనె కాండ ముగించు టుచిత మని సప్తమకాండాంతగద్య వ్రాఁత పతులకు భిన్నముగా నిటఁ గూర్పఁబడినది.

అష్టమః కాణ్డః

(సమాసప్రకరణమ్ [1])

సమాసములనుగూర్చి చెప్పుసందర్భమున ముందుగా సమాస స్వరూపమును బేర్కొనుచున్నాఁడు.

1. *నిత్యయోగపదా న్యేవ సమస్తా నీతి గౌతమః. —1

నిత్యయోగపదాని, ఏవ = నిత్య మయినసంబంధము గలిగిన పదములే, సమస్తాని = సమసించినవి (సమాసములు), ఇతి = అని, గౌతమః = గౌతముఁడు పేర్కొనె.

నిత్య మగుసంబంధముతోఁ గూడినపదములె సమాసము లని గౌతముఁడు పేర్కొనె.

+ద్వౌ శబ్దౌ నిత్యయోగేన [2]స్యాతా మన్యార్థబోధకౌ[3]
ధాతునా చైవ యుజ్యేతే[4] సంస్కృతే చ ద్విరేఫవత్
ఇ త్యాహ కైయటః [5] —(2)

---

1. అథ సమాసాధికారః. వ్రా.

* య దాహ- గౌతమః. సమస్తాని నిత్యయోగపదా న్యే వేతి. సా.త్రి.శ.8.సూ.వివరణము.

పైసా.త్రి.శ.లో నివచనము గౌతమోక్తి కావలె. దానిని ఛందోబద్ధము చేసి యథర్వణుఁడు గ్రహించినట్లు తెలియనగును.

+ య దాహ కైయటః- నిత్యయోగేన ద్వౌ శబ్దా వన్యార్థబోధకౌ ధాతునా యుజ్యేతే సంస్కృతే ద్విరేఫవత్. సా.త్రి.శ.8.సూత్రవివరణము.

పూర్వము గౌతమాభిప్రాయమునువలె నీకైయటవచనమును నథర్వణుఁడు ఛందోబద్ధము చేసి చెప్పె ననవలె.

1. న స్యాత్. వ్రా. 2. బాధకః. అం.సా.వ. బోధకః. ము, 3. యుజ్యన్తే. వ్రా. 4. యదా(థా?)హ కైయటః. అని వ్రా. దీనిచేఁ బిదపఁ జెప్పిన శబ్దధర్మేణ-3. కైయటవచన మగు. అవు డిది యథర్వణోక్తి యనవలె. సా.త్రి.శ. ననుసరించి యిట్లు గ్రహింపఁబడె. యథార్థము తద్జ్ఞులవలనఁ దెలియవలె.

సంస్కృతే చ=సంస్కృతభాషయందు, ద్విరేఫవత్ =ద్విరేఫ యనుశబ్దమువలె, ద్వౌ=రెండు, శబ్దౌ=శబ్దములు, నిత్యయోగేన = నిత్య మగుసంబంధము(కూడిక)చే, అన్యార్థబోధకౌ = వేఱొకయర్థము బోధించునవి, స్యాతామ్ = అగును, ధాతునా = క్రియతో, యుజ్యతే చ=సంబంధించియు నుండును.

ఇతి=ఇట్లని, కైయటః=కైయటుఁడు, ఆహ=చెప్పె.

సంస్కృతమందలిద్విరేఫశబ్దమువలె రెండుశబ్దములు నిత్యయోగమువలన నన్యార్థబోధకము లగును. క్రియతో నన్వయమును గల్గియుండును.

ద్వౌ రేఫౌ యస్య సః అనుచోప్పున- ద్వి-రేఫ యను రెండు శబ్దములు నిత్యయోగముచేఁ గూడి- (సమాస మై) భ్రమర మను నన్యార్థమును దెలుపుచున్నవి.

ద్వి మఱియు రేఫశబ్దములు భ్రమరార్థబోధకములు గావు. సమాసముగాఁ గూడి తెలుపుచున్నవి[1]. ద్విరేఫము చలించుచున్నది- యనురీతిని నీశబ్దములు క్రియతో నన్వయమును గూడఁ గల్గి యుండును.

---

1. ఇచట ద్విరేఫశబ్దము భ్రమర మనునర్థము బోధించుట సమాసవృత్తివలననా? లక్షణచే? రెండురేఫలు గలిగిన దగుభ్రమరశబ్దబోధక మగుచున్నది.

ద్వౌ శబ్దౌ యనఁగా బదమునకుఁ బదాంతరముతో నిత్యయోగము- నిత్య మగుకూడిక, సమాసముచే- నాశబ్దము అన్యార్థబోధకము అగు ననఁగా నేకార్థీభావ సామర్థ్యముచే నితరార్థమును దెల్పు. రామునియొక్క= రామునికి సంబంధించిన, బాణము- ఈరెండుశబ్దములు గూడి రామునికి సంబంధించిన దగుశర మను నింకొక పదార్థమును బోధించును. ఇవి ధాతువుతో యోగ మనఁ గ్రియతో నన్వయము గల్గిన దగును. రామునిబాణము వెడలినది= వెడలిన దనుక్రియతో నన్వయము. అని సామాన్యముగా సమాసమునందలియేకార్థీభావము నిది సంస్కృతమునవలెఁ దెలుఁగు

శబ్దధర్మే ణాద్యర్థస్య[1] వ్యపదేశః
యథా భ్రమరశబ్దస్య ద్విరేఫవత్త్వా ద్ద్విరేఫో భ్రమర
ఇతి (ప్రభాకరః)[2] —3

శబ్దధర్మేణ=శబ్దముయొక్క ధర్మముచే, ఆదిఅర్థస్య=మూలమగునర్థమునకు, వ్యపదేశః=బోధ యగు.

యథా = ఎట్లన, భ్రమరశబ్దస్య = భ్రమరయనుశబ్దము

నను గల్గుటను జెప్పన దగునా? అయిన సంస్కృత మగుద్విరేఫతో సామ్యము విచార్యము. సమాసము లెల్ల "ద్విరేఫ"వంటివా?

సంస్కృతే చ- యనుమాటనుబట్టి యిది యాంధ్రలాక్షణికవచనమా? సంస్కృత వైయాకరణుఁ డగుకైయటుఁడు, సంస్కృతమున- ద్విరేఫవలె నని చెప్పు టెట్లు? ఈకైయటుఁ డనువాఁ డాంధ్రలాక్షణికుఁడా? ఇంతకు ముందు చెప్పిన గౌతముఁ డెవఁడు? గౌతమ,కైయట, ప్రాభాకరప్రస్తుతిచే నిట నైయాయిక,వైయాకరణ,మీమాంసకుల పరస్పరయభిప్రాయము సంగ్రహింపఁబడెనా?

ఇంతకును సా.త్రి.శ. ననరించి ద్వ్యాశబ్దా యనునీయది కైయటవచనమా? లేక త్రి.శ.వ్రాఁతప్రతులననుసరించి (ద్వ్యాశబ్దా) యథర్వణవచనమును, శబ్దధర్మేణాద్యర్థస్య వ్యపదేశః అనుమొ॥తరువాతివాక్యములు కైయటోక్తులునగునా?అథర్వణవచనము లైన సా.త్రి.శ.లో నిట నథర్వణునిపేరే లేకుండుటయు నీశ్లోకమునకు మాఱుగా వచన ముండుటయు నెట్లు? పెద్దలవలన యథార్థము దెలియ యత్నింపవలె, నాయత్నము నేఁటికి ఫలింపలేదు.

* య దాహ ప్రభాకరః- శబ్దధర్మే ణాద్యర్థస్య వ్యపదేశో యథా భ్రమరశబ్దస్య ద్విరేఫవత్త్వాద్ద్విరేఫో భ్రమర ఇతి. సా.త్రి.శ.సమా.8.సూత్రవివరణ.

1. శబ్దధర్మేణార్థస్య. ఆం.సా.ప. మద్రాసుప్రతి, మఱియు సా.త్రి.శ.లలో ఆద్యర్థస్య యని యుంట నది గ్రహింపఁబడె. 2 వ్రాఁతప్రతుల నిది లేదు. (వాన దీనికి ముందు య దా(థా)హ కైయటః అని యుంట నిది కైయటవచనము.) సా.త్రి.శ. ననువరించి కూర్పఁబడె.

యథార్థము విచార్యము

(యొక్క), ద్విరేఫవత్త్వాత్ = రెండురేఫలు గలిగియుండుటవలన ద్విరేఫః=ద్విరేఫము (అనఁగా), భ్రమరః=భ్రమరము, ఇతి=అని.

శబ్దముయొక్క ధర్మముచే మొదటియర్థము బోధింపఁబడును.

'భ్రమర' అనుశబ్దములో రెండురేఫ లున్నవి. భకారముపై నొకటి, మవర్ణముపై నొకటి. రెండురేఫలు గలిగియుండుట యన్నది భ్రమర యనుశబ్దముయొక్క ధర్మము. ద్విరేఫ- యనుశబ్దము రెండు రేఫలు గలిగినయది (ద్వౌ రేఫౌ యస్య సః) యని తెలుపు. కాని లక్షణచే- రెండురేఫలు గలిగియుండుట యను(శబ్ద)ధర్మము గలిగిన భ్రమరశబ్దమును బోధించుచుఁ దుమ్మెద యనునర్థము నిచ్చును.[1]

2. *లావ్యయై ర్వినా సుబన్తం సుబన్తేన సమస్యతే -4[1]

సుబన్తమ్=ప్రథమాదివిభక్త్యంతము, ల అవ్యయైః = లకార ములతోను, అవ్యయములతోను, వినా=విడచి, సుబన్తేన = సుబంత ముతో, సమస్యతే=సమసించును.

ల- లట్ మొ॥లకారము లంతమందుఁ గలవి, యనఁగ వర్తమానాద్యర్థకము లగుక్రియాపదములు, తెలుఁగున సుబంతము (ప్రథమ మొ॥విభక్తు లంతమందుఁగలవి) సుబంతములతో మాత్రమె

---

1. ఈగౌతమ,(1),కైయట(2), ప్రాభాకర (3)?మతములు పెద్దలవలన విని యర్థ మయినమేర నట్లు వ్రాయఁబడె- వీ రెవ్వ రెచ్చట నేమి చెప్పిరో- యథార్థమును దద్జ్ఞులవలనఁ దెలియవలె.

* (సూత్రము నష్ట మేమొ.) లడాదిలకారై రవ్యయై ర్వినా సమస్యతే. సుబన్తేన సుబన్త మితి. సా.త్రి.శ.9.(ప్రభాకరోక్తియా?)

1. సా.త్రి.శ.నుబట్టి గౌతమకైయటులవచనములు యథాతథముగఁ గాక ఛందో బద్ధము చేసి యథర్వణుఁడు చెప్పె. నడుమఁ బ్రాభాకరాభిప్రాయము ఛవద నడుమ నది మూఁడవదిగాఁ జూపవలసె. అందువలన నిట, 1, మఱియు 4. ఒక్కొక్క యర్థము లైనవి.

సమాసమును బొందుచున్నవి. అవ్యయములు మఱియుఁ గ్రియాపదములతో సమాసములు[1] తెలుఁగున లేవు. పదము లవి నామంబులు క్రియ లవ్యయంబు లని త్రివిధంబులు. తెలుఁగున వీనిలో నామములు క్రియావ్యయములతోఁ గాక నామములతోనె (నిత్యయోగము?) సమాసము నందును. సంస్కృతమున సుబంతములకుఁ గ్రియలతోను, గ్రియలకు సుబంతములతోను నట్లె యవ్యయసమాసములును గలవు. తెలుఁగున నట్టివి లే వని దీనివలనఁ దెలియనవు. తెలుఁగున (అవ్యయేతర)సుబంతముమాత్రమె సుబంతముతో మాత్రమె సమసించు నని తాత్పర్యము.

యత్తదేతత్తద్భవానాం హ్రస్వం ద్విత్వం పరస్య చ
[1] ఉకారస్య తు లోప శ్చ సమాస స్తు చతుర్విధః —5

3. *యత్తదేతత్తద్భవానాం హ్రస్వం ద్విత్వం పరస్య చ.

యత్,తత్,ఏతత్-తద్భవానామ్=యత్-తత్-ఏతత్- అను సంస్కృతశబ్దములనుండి యేర్పడిన,ఏ-ఆ-ఈ- యను తెలుఁగుశబ్దములకు, హ్రస్వమ్=హ్రస్వము, పరస్య = మీఁదివర్ణమునకు, ద్విత్వమ్ చ=ద్విత్వమును నగును.

యత్ అనుసంస్కృతశబ్దతద్భవరూపము ఏ. ఇట్లే తత్-

---

1. సుపాం సుపా తిజా నామ్నా ధాతునా ఒథ
తిజాం తిజా సుబ న్తే నేతి విజ్ఞేయస్సమాసః షడ్విధో గుణైః,(సి.కౌ.సర్వసమాసశేష.)

1. దకారస్య.ప్రా.

* అన్యత్రాహోః పరస్య హ్రస్వో వా— యత్తదేతత్తద్భవానామ్-
--పరస్య—— సా.త్రి.శ.కార.28.

హ్రద్వే ద్వై తేషా మజ్ఝలోః— ఆం.కౌ.హ.33.

ఇదమదవేతద్యత్తచ్ఛబ్దానాం శబ్దాన్తరాన్వయే బహూలం హ్రస్వం ప్రపద్య దీర్ఘా ద్విత్వ ముపర్యక్షరస్య జనయన్తి. చిం.హ.24.

తద్భవము- ఆ. ఏతత్తద్భవము- ఈ. ఆ ఈ ఏ యనుసర్వనామశబ్దముల దీర్ఘము స్థానమున హ్రస్వమును, పైనున్నవర్ణమునకు ద్విత్వమును వచ్చును. సమాసప్రకరణమునఁ జెప్పినయీవిధి సమాసమంద యగును. అచ్చు పర మైనను యకారము చేరు (2-32) కాన (ఋ తప్ప) నిటఁ బర మగునది హల్లె. హల్లునకే ద్విత్వము. ర,ఋ శషసహలకు లేకుంట నితరులు చెప్పిరి.

ఆకలకంఠి- ఇట నీసూ.చే ఆశబ్దమునకు హ్రస్వము వచ్చి (అకలకంఠి) మీఁదివర్ణము కకారమునకు ద్విరుక్తి. అక్కలకంఠి.

ద్విత్వం చ యనుచోటిచశబ్దముచే నిందు విధింపఁబడిన హ్రస్వద్విత్వకార్యములు రెండును గలిసియే వచ్చును. కాన హ్రస్వ మొకసారి (అకలకంఠి), ద్విత్వ మొకసారి (అక్కలకంఠి) వచ్చి యుప రూపము లయ్యెడుప్రమాదము లేదు.

హ్రస్వద్విత్వములు రెండును నొకపక్షమున రాక ఆకలకంఠి యనియు నుండును.

వికల్ప (సా.త్రి.శ.లోవలె) మిత్యాదిగాఁ జెప్పఁదగును. ర, ఋశషసహలు పర మైనపుడు హ్రస్వద్విత్వములు లేవు. ఈశరము, మొ॥.

ఆ-ఈ-ఏ-లు దేశ్యశబ్దములుగాఁ బెక్కురు నిరూపించిరి. వీరు తదేతద్యచ్ఛబ్దభవములుగాఁ జెప్పుట విశేషము. సా.త్రి.శ.లో నట్టి ప్రక్రియయుఁ గలదు.

4. *ఉకారస్య తు లోప శ్చ.

ఉకారస్య తు = ఉకారమున కైనచో, లోపః చ = లోపము సైత మగును.

చశబ్దముచే నీకార్యము వికల్పము. సా.త్రి.శ. ననుసరించి ను-లు-(రు)వర్ణకములయందలియుకారమున కవసానమున లోపము వికల్పముగా నగును.

వనములు- లువర్ణమునం దీసూ.చే ఉకారము లోపించిన- వనముల్- లేనిపక్షమున వనములు. అట్లె తాను-తాన్- మొ॥

5. సమాస స్తు చతుర్విధః[1]

---

* ఉల్లోపో ఖల్లటస్య— నాన్తలాన్తానా ముదన్తానాం నామ్నాం త్రయాణా మన్త్యోకారస్య లోప స్స్యా ద్భల్లటస్య మతే—వనములు—వనముల్ — తాను — తాన్. సా.త్రి.శ.కార.28.

1. ఇది వ్రాతప్రతుల- దకారస్య— యని యున్నది. అది యస్పష్టము. ఈసందర్భమున సా.త్రి.శ.లో అన్యత్రహ్రస్వః అనుసూ.కుఁ బూర్వము ఉల్లోపో ఖల్లటస్య యను లక్షణ మాధారముగాఁ దైన గ్రహింపఁబడె. చిం.లోను నిదే క్రమము(హ.24,23). అం.కౌ.లోఁ గూడ నించుమించ చిదే వరుస. కాన సన్నిహితము లగుటవలనంబట్టి యిట నుల్లోపమె చెప్పఁబడియుండు.

కాని సమాసవిషయమునదుమ నీయుల్లోపవిధానము విశేషము. 2-10,11 సూ.లు హల్పరకత్వమునఁ జెప్ప నిది యవసానమున. సా.త్రి.శ.లోను సన్ధి-16-17, మఱియు కార.28.ల నిట్లు. లేక విభక్త్యాదే స్తు లోప శ్చ యని విభక్త్యాదిలోపమును జెప్పి యుండునా? సా.త్రి.శ.లోఁ గన్పించువిభక్త్యాదిలోపవిధి యిందుఁ గనరాదు. ఇది సందర్భోచితమ యైనను నీపాఠమునకు వ్రాతప్రతు లేమియు సహకరింపవు. కాఁగా సందర్భము సరిపడకున్నను సా.త్రి.శ. చిం.అం.కౌ.ల ననుసరించి యుకార లోపవిధియె కావలె.

1. సమాస శ్చతుర్విధ ఇతి తు ప్రాయోవాదః. అవ్యయీభావతత్పురుషబహువ్రీహిద్వన్ద్వాధికార-— పూర్వపదార్థప్రధానో ఽవ్యయీభావః. ఉత్తరపదార్థప్రధాన స్తత్పురుషః. అన్యపదార్థప్రధానో బహువ్రీహిః. ఉభయపదార్థప్రధానో ద్వన్ద్వః— (ఇత్యపి ప్రాయం ప్రవాదః ప్రాయోవాదః). సి.కౌ.సర్వసమాసశేష-వృత్తి.

సమాసః తు=సమాస మన్న, చతుర్విధః=నాలుగువిధములు.

అవ్యయీభావము, తత్పురుషము, ద్వంద్వము, బహుబ్రీహి యని సమాసము నాలుగువిధములు. మాటనేర్పు, తల్లిదండ్రులు, ముక్కంటి యనురీతిని దెలుఁగునఁ దత్పురుషాదులు ప్రసిద్ధములె. అవ్యయీభావసమాసము సిద్ధమె. (యథాశక్తి మొ॥) తెలుఁగునఁ జేయఁబడినది మృగ్యము. అవ్యయీభావమునను మాఱుగాఁ గర్మధారయ ముద్దేశించెనా? అది తత్పురుషభేదమె. సిద్ధము, సాంస్కృతికము, నాచ్ఛికము,మిశ్రము నన్నవి నాలుగువిధము లగు. కాని యీ వ్యాకరణముల నట్టిభేదములప్రస్తావన గానరాలేదు.

విశేషణం విశేష్యేణ చోపమానం స్వధర్మిభిః[1]
ఉపమేయా న్యుపమానైః[2] కర్త్రా ద్వితీయా యుజ్యతే —6

6. *విశేషణం విశేష్యేణ చ[3] .

విశేషణమ్ చ=విశేషణము, విశేష్యేణ = విశేష్యముతో, (యుజ్యతే) సమసించును.

శ్లోకముచివర నున్నయుజ్యతే యన్నక్రియ నిట నెల్లయెడల నన్వయింపనవు. విశేషణమునకు విశేష్యముతో సమాస మగును. ఇదె కర్మధారయము. సమానాధికరణము. ఇందువిశేషము(ప్రథమా

---

1. సధర్మిభిః. అం సా.స.(ఉపమానముతో సమాన మైన- సాదృశ్యముతోడిధర్మము గలది అనఁగా నుపమేయము. 2. ఉపమానః.ద్రా.

* కర్మధారయసమాసో యథా. చిరుగుటాకులు అలరుటమ్ములు ఇత్యాది. సా.త్రి.శ. సమా.3, అం.కా.1. వివరణము.

3. విశేషణం విశేష్యేణ బహులమ్. సి.కౌ.736.

నిర్దేశముచే) పూర్వపదమును, విశేష్య(తృతీయానిర్దేశముచే) ముత్తర పదము నగును.

తెల్లతామర. తెల్ల యనువిశేషణమునకు, తామర యను విశేష్యముతో సమాసము. ఇట్లె సరసపువచనము మొ॥

7. ఉపమానం స్వధర్మిభిః[1].

ఉపమానమ్ = ఉపమానశబ్దము, స్వధర్మిభిః = తనవిశేష్య (ఉపమేయ)ముతో, యుజ్యతే=సమాసముగఁ గూడును.

ఉపమానము దానియుపమేయముతో సమసించును. ఉపమానము పూర్వపదమును, నుపమేయ ముత్తరపదము నగు. ఈ సమాసములును గొంతవఱకు సంస్కృతలక్షణానుగుణములు.

చిరుగుమోవి, ఇటఁ జిగు రుపమానము. మోవి యుపమేయము. చిగురువంటి మోవి యనునర్థముతో, నీసూ.చే సమాసమయి చిగురుమోవి యని యగును. ఇట్లె జుంటిమోవి, మొ॥ పండుమోవి, తమ్మికేలు, తీఁగెకౌను తామరమగు (కవిశి.6౮8).

8. *ఉపమేయా న్యుపమానైః.[2]

ఉపమేయాని=ఉపమేయములు, ఉపమానైః = ఉపమానములతో, యుజ్యతే=సమసించును.

ఉపమానముల కుపమేయములతో సమాసమును బూర్వసూ. చెప్పినది, ఇట నుపమేయముల కుపమానములతో సమాసము. ఇట్లు చెప్పుటవలన(విశేష్య మగు)ఉపమేయము పూర్వపద మై, ఉపమాన

---

1. ఉపమానాని సామాన్యవచనైః. సిం.కౌ.734.
(సామాన్యః ఉపమానోపమేయసాధారణధర్మః- బాలమనోరమ.)
* ఉపమితసమాసో యథా- కనుఁగల్వ మోముదమ్మి సా.త్రి.శ.సమా.3.వివరణము, ఆం.కౌ.సమా.1.వివరణము.
2. (ఉపమితం వ్యాఘ్రాదిభి స్సామాన్యాప్రయోగే సి.కౌ.735)?

ముత్తరపదముగా నిల్చు (ఉపమేయవిశేష్య)మునకుఁ బూర్వ నిపాతము.)

చిగురునంటి మోవి యనునర్థమున సిసూ.చే మోవి యను నుపమేయమునకుఁ జిగు రనునుపమానముతో సమాసము గలిగి మోవిచిగురు అని యగును. ఇట్లె కైసిసురు కనుగల్వ చెక్కుటద్దము, మోముదమ్మి మొ॥

9. కర్త్రా ద్వితీయా యుజ్యతే.

ద్వితీయా=ద్వితీయావిభక్త్యంతము, కర్త్రా=కర్తృపదములతో, యుజ్యతే=సమాసముగఁ గూడును.

ప్రథమాంతము-మీఁది(విశేష్య)పదములతో సమసించుటను (సమానాధికరణము)నుగూర్చి చెప్పినపిదప ద్వితీయాంతమునకు సమాస మటఁ జెప్పఁబడె. (చివర) ద్వితీయావిభక్తి గలిగినపదములు వానికిఁ గర్త లగుశబ్దములతో సమాసమును బొందును. కృష్ణం శ్రితః (సి.కౌ.676) మొ॥ అనురీతి నుత్తరపదము కర్త యగు.

నెల-తాల్పు- ఇటఁ దాల్పు- (తాల్చినవాఁడు) అనునది కర్త. నెలను అనుద్వితీయాంతము, తాల్పు అనుకర్తతో సమాసమును బొంది నెలతాల్పు అని యగును.

తృతీయాద్యంతములు నట్లె మీఁదిపదములతో సమసించుట గలదు. నెల(చేత)తక్కినవాఁడు, దొంగ(వలన)భయము.(ఇట నుత్తర పదము కర్తయే కానక్కఱ లేదు.) ద్వితీయాతత్పురుష మిది యితర తత్పురుషముల కుపలక్షణముగా గ్రహింపనగును.

షష్ఠీసమాసో బలవా నాన్ధ్రే ఉపన్యస్య క్వచి త్క్వచిత్
అని రంతి ర్విగ్రహే తు గుణానాం కర్మధారయే —7

10. *షష్ఠీసమాసో బలవా నాన్ధ్రే.

ఆన్ధ్రే=తెలుఁగున, షష్ఠీసమాసః=షష్ఠీసమాసము, బలవాన్=బలవంతము.

షష్ఠ్యంతమునకు మీఁదిపదముతో నయినసమాసము షష్ఠీ(తత్పురుష)సమాసము. రామునిబాణము మొ॥ తెలుఁగుభాషయందు షష్ఠీసమాసమె బలీయ మనఁగా సన్నిహితము. సమాసములలో షష్ఠీతత్పురుషమె తెలుఁగునఁ బ్రచురముగా నున్న దని తాత్పర్యము. (అందుకే చిం.ప్రభృతులో షష్ఠీసమాసలక్షణము ప్రత్యేకముగఁ గానరావు.) నెలతాల్పు, మాటనేర్పు ఇత్యాదిగా నితరవ్యధికరణ సమాసములను షష్ఠీసమాసములుగానే సమన్వయించుటకుఁ గూడ నవకాశ మేర్పడుట షష్ఠీసమాసముయొక్క ప్రాబల్యముచేతనె యన వచ్చును.

బలవాన్ అనుటచే ద్వితీయాదు లగునితరతత్పురుషములు నరుదుగఁ గలవని తెలియునవు.(9.సూ.)ఆయంశమె పై(1)సూత్రము చెప్పుచున్నది.

11. * అప్యన్యే క్వచి త్క్వచిత్.

అన్యే అపి=(షష్ఠీతరంబు) ఇతరము లగుసమాసములు సైతము, క్వచిత్, క్వచిత్=కొన్నికొన్ని(గలవు).

షష్ఠీసమాసో బలవాన్ అనుపూర్వసూ. తెలుఁగున షష్ఠీతత్పురుష ప్రచుర మన్నది. కాఁగా నిచటియన్యశబ్దముచే షష్ఠీతర

---

1. కర్మధారయః.ప్రా.

* షష్ఠీసమాసో బలవాన్- ఆన్ధ్రే షష్ఠీసమాసో బలవాన్ స్యాత్. సా.త్రి.శ.సమా.10.

* అన్యే క్వచిత్ క్వచిత్- అన్యే సమాసాః క్వచి త్క్వచిత్ స్యుః. సా.త్రి.శ.సమా.11.

ముల బోధింపఁబడు. క్వచిత్, క్వచి త్తని రెండుసార్లు చెప్పుటలో మిక్కిలి అరుదనుట యుద్దేశము గావచ్చు.

(షష్ఠీతరము లగు) ద్వితీయాదితత్పురుషసమాసములు గూడఁ దెలుఁగున నరుదుగాఁ గలవు. నెలతాల్పు మొ॥ అరుదే. షష్ఠీ సమాసము ప్రచుర మనుపూర్వసూ.చేతనె యితరసమాసము లరుదనుట తెలియు నయ్యు స్పష్టతకై యిట్లు చెప్పఁబడియుండు. (ఇట్లె తెలుఁగున ద్వంద్వము లంతకంటె బహువ్రీహులు దక్కువె.)

12. *అని రంటి ర్విగ్రహే తు గుణానాం కర్మధారయే.

కర్మధారయే తు = కర్మధారయసమాసమున, విగ్రహే = విగ్రహమునందు, గుణానామ్ = గుణమును దెలుపుపూర్వపదములకు, అనిః = అని యనునదియు, అంటిః = అంటి యనునదియు. నగును.

కర్మధారయసమాసవిగ్రహమున గుణమును బోధించు నల్ల మొ॥ శబ్దములకు, అని, అంటి యనుశబ్దము లగును.

నల్ల + కలువ- యనుచో గుణవాచకమగునల్లశబ్దమునకు నీసూ.చే అని యనునది వచ్చిన(నల్ల+అని- సంధి నిత్యముగా నయి) నల్లనికలువ. అని రానిపక్షమున అంటి యై (నల్ల + అంటి) నల్లంటి కలువ. అని, అంటి అనునవి రానపుడు- నల్లకలువ.

సపురు- అని- సపురనివాఁ డనురీతి నదంతేతరస్థలములనె అని (అంటి) యని అకారపూర్వకముగాఁ జెప్పుట యవసరము. అహో బలుఁడు సపురనివాఁ డని (తత్రోకార న్యాత్వం చ- కవిశి.502) చూపెఁ గాని యట్టిప్రయోగము లే దని వఝలవారు పేర్కొనిరి. (వ్యా.సం.స.1231) అదంతములపైనె యగునపు డకారము గుణశబ్దము తుదినుండెఁ గావున వి,ంటి(టిజ్) అని అకారరహితముగఁ జెప్ప

* అన్యంతే గుణానామ్- కర్మధారయసమాసే-- సా.త్రి.శ.సమా.12.

నవు. సవర్ణక స్స్యా ద్బహుల మదన్తా ద్గుణవాచకా త్తని వి.వి. (కవిశి.502) ప్రభృతులు.

నల్లనికలువ యనుదానితోఁపాటు నల్లంటికలువ యనియు సాధించుట యిట విశేషము. ఇది కావ్యప్రయుక్తము గాదు. ఇట్టిచోట్ల నేఁడు వ్యవహారమున నల్లటిగోడ్డు, తెల్లటిగోడ యని టివర్ణము ప్రచురము. అథర్వణాదులనాఁటివ్యవహారమున నల్లంటి అనురీతిని అంటి యుండియుండును. దీనిని లక్షణబద్ధము చేయుట విశేషమె. ఇంక సూత్రమున 'విగ్రహే' యనుటయు సా.త్రి.శ.లో లక్షణవివరణములు రెంట నిట్లు చెప్పఁబడకుంట గమనింపనగు. నల్లనికలువ, (నల్లంటికలువ) యనునవి సమాసములే కద.

ద్విగౌ బహుత్వం పూర్వం స్యాత్కలస్య లు గదౌ పరే
సంజ్ఞాశబ్దా [1] బహువ్రీహౌ ద్వంద్వే బహుల మేవ చ[2] —8

12. *ద్విగౌ బహుత్వం పూర్వం స్యాత్.

పూర్వమ్ = ఆద్యవస్థలో, బహుత్వమ్ = బహువచనముతోఁ గూడినది, ద్విగౌ = ద్విగుసమాసమునందు, స్యాత్ = (బహువచనముతోనె) యగును.

సమాసపూర్వావస్థలో బహుత్వార్థమున నుండి బహువచనాంతమైనట్టిది, ద్విగుసమాసము చేసినపిదపఁ గూడ నట్ల బహుత్వ మనఁగా బహువచనముతో నుండును. నలుగడలు, మువ్విధములు మొ॥

ద్విగు రేకవచనమ్ (సి.కౌ.731) అని (సమాహార) ద్విగువు సంస్కృతానుసారముగ బహుత్వార్థమునను నేకవచనాంతమె (తఱుచుగా) అగును. సంస్కృతమున ద్విగువు బహువచనాంత మరుదు. తెలుఁగున సంఖ్యాపూర్వ మెల్ల సామాన్యముగా ద్విగువె. కావున

1. బహువ్రీహి ద్వంద్వే (బహువ్రీహౌ ద్వంద్వే. మ.) 2. వా. ఆం.సా.ప.

సంస్కృతానుసారముగ నేకవచనము గలుగుచుండఁ, దెలుఁగున బహువచన మిట విశేషముగాఁ జెప్పియుండవలె. నలుగడ్డముకాఁడు అనురీతి నేకవచనము సంస్కృతానుగుణముగ నైనదనవలె.[1]

14. కలస్య లుగదా పరే.

అదా పరే=అది యనునది పరముగా నున్నపుడు, కలస్య = కలఅనుదానికి, లుక్ = లోపము గల్గును.

అదిశబ్దము పరముగా నుండఁగాఁ బూర్వమునందలి 'కల'అను దానికి లోపము వచ్చును.

పట్టుపుట్టము గలఅది- యనుచో నీసూ.చే కల లోపించి పట్టుపుట్టమునది.. మూఁడుకన్నులయది కవిశి.269. ఇట్టి వాభాసబహుత్రీహు లనియటఁ జెప్పఁబడె.బహుశః ఇటఁగర్మధారయములుగ నుద్దేశింపఁబడె నేమొ. ఇది తద్ధర్మార్థకధాతుజవిశేషణము. దీనికర్తృపదము పూర్వమునం దున్నపుడ అది పర మగుచుండ'కల'లోపించు. (కల+అది=అది(కలది) యని సామాన్యముగాఁ జెప్పరాదు.) అట్టి యెడలను నీవిధిసార్వత్రికము గాదు.చీర గలయది చీరది యిత్యాదిగ నగునా? (చూ.9-54)

5-11లో వాఁడు తద్ధితముగాఁ జెప్పఁబడె. అది యమహత్తచ్ఛబ్దమునకు నుపలక్షణముగాఁగా; జోగిది,మాలది యనువానితో పాటు, ప్రస్తుతస్థలములును నద్దానికి లక్ష్యము లవు. లేనిచో నిట మహత్తచ్ఛబ్దమును గ్రహించి పట్టుపుట్టము(గల)వాఁడు అనురీతివి గూడ నిటనె సమన్వయింపఁదగు. అథర్వణాదులయాశయ మేమొ.

1.ద్విగౌ-పూర్వమ్- పూర్వం పదమ్, బహుత్వం స్యా త్తని పూర్వపదము బహుత్వమున నుండు ననుట నుత్తరపద మనఁగా ద్విగుసమాసమున కేకవచనము గల్గు నని (పూర్వపద మేకత్వమున మన్న నాసమాసమున నేకవచన మగుటలో విశేషములేదు గదా.) అథర్వణాంతర్య మేమొ పరిశీలింపఁదగును.

15. *సంజ్ఞాశబ్దా బహువ్రీహౌ.

బహువ్రీహౌ = బహువ్రీహిసమాసమునందు, బహులమ్ = బహుళముగా, సంజ్ఞాశబ్దాః (ఏవ)=సంజ్ఞ లగుశబ్దములె యుండును.

ద్వన్ద్వో బహుల మేవ చ- యనుతర్వాతిస్థలమునుండి బహులమ్(ఏవ) అన్నది యిట నన్వయించును. (కర్మధారయద్విగు) తత్పురుషములఁ జెప్పిన పిదప నిట బహువ్రీహిసమాసములను బ్రస్తావించుచున్నాఁడు. బహువ్రీహిసమాసములు తెలుచుగా మను ష్యాదిసంజ్ఞ లై యుండును.

ముక్కంటి (శివుఁడు) నలువ(బ్రహ్మ) పూవిల్తుఁడు (మన్మథుఁడు) మొ॥ చక్రపాణి, మొ॥ సంస్కృతానుగుణములు. బహుళమనుటచే సంజ్ఞలు గానివియుఁ గొన్ని బహువ్రీహియం దుండ నచ్చును. పూబోఁడి తమ్మికంటి మొ॥ అన్యపదార్థప్రధాన మగుటచే సంజ్ఞ యాగుట సాధారణ మనఁదగు నేమొ. పరిశీలింపవలె.

16. *[1] ద్వన్ద్వో బహుల మేవ చ[2].

---

* బహువ్రీహి ర్యథా- నలువ, ముక్కంటి: సా.త్రి.శ. సమా.3; పూవిల్తుఁడు-- ఆం.కౌ.సమా.1.వివరణ.

* ద్వన్ద్వో యథా- తల్లి దండ్రులు- --ఇత్యాది. సా.త్రి.శ.సమా.3, ఆం.కౌ.సమా.1. వివరణము.

1. దంద్వములు సంజ్ఞాశబ్దము లగుట గానరాదు. గావున దీనిని బూర్వసూ.తోఁ గలిపి బహువ్రీహౌ ద్వన్ద్వే (ఆం.సా.ప.పాఠము) సంజ్ఞాశబ్దాః అని యర్థము చేయఁదగ దనిపించె.

1. మద్రాసుప్రతియం దిట సప్తమకాండాంతగద్య గలదు. అది ఆం.సా.ప ప్రతిలో దీనికిఁ దరువాతిసమాససంధి?ప్రకరణమునకుఁ బిదప నున్నది. సమాసనం(వి)ధియును సమాసమునకు సంబంధించినదే కావున తిజంతప్రక్రియతోఁ గ్రొత్తకాండ యారంభ మగుటయు నుచిత మైె ఆం.సా.ప ప్రతిలోనికాండవిభాగమె మద్రాసుప్రతికంటె

ద్వన్ద్వః చ=ద్వంద్వసమాసమును, బహుళమ్-ఏవ= తెలుఁగున బహుళముగఁ గలదు.

తెలుఁగున ద్వంద్వసమాసములును బహుళముగానే యున్నవని యర్థము. ఉభయపదార్థప్రధాన మగునీసమాసము తెలుఁగున నేశబ్దములకుఁ గల్గునో యెట్లో యిట నిరూపింపఁబడలేదు గాని తెలుఁగున నుండుట మాత్ర మిందు చెప్పఁబడెను. వానిలక్షణము లక్ష్యాదులనుబట్టి గ్రహింపవలె.

(అథ సమాససన్ధిః)[1]

షష్ఠ్యా సన్నిహిత స్యైవ సమాసే ఽప్యన్వయో మతః
ఏతత్కార్యం సంస్కృతే చ వ్యత్యయే వ్యవహితే ఽపి — 9

16. షష్ఠ్యా సన్నిహిత స్యైవ సమాసే ఽప్యన్వయో మతః.

సమాసే అపి=సమాసమునందు(ఉన్నదె)అయినను, షష్ఠ్యా = షష్ఠ్యంత(మగుపూర్వపద)ముతో, సన్నిహితస్య=దానికి సమీపము నందుఁ (పూర్వ)ప్రయుక్త మైన (భిన్న)పదమునకు, అన్వయః = అన్వయము, మతః ఏవ=సమ్మత మయియే యున్నది.

(షష్ఠీతత్పురుష)సమాసగత మైనప్పటికి షష్ఠ్యంత మగు పూర్వపదముతో దానికి సన్నిహితముగాఁ బూర్వమునందుఁ (ఈ సమాసమునకంటె వేఱుగా) ప్రయుక్త మైనపద మన్వయించుట సమ్మ

మేల. కాని కారకసమాసవిషయములు రెండు నొక్కకాండఁగా జెప్పుట (తొమ్మిదే కాండలను ఆం.సా.ప.) కంటె నివి రెండుకాండలుగా (కాండలు పది యని మద్రాసు ప్రతి) జెప్పనగును. కావున నిటఁ గారకాంతమున సప్తమకాండాంతగద్యయు, సమాససం(వి)ధ్యంతమున సప్తమకాండాంతగద్యయుఁ గూర్పఁబడినవి.

1. ఆం.సా.పప్రతి. మద్రాసుప్రతిలోను నీప్రకరణముచివర ఇతి సమాససన్ధిః అని కలదు. (ఇవి రెల్ల సమాసవంఘలనుగాపు)(విజయమువ కింతకుముందజే 8-3విధి కూడ నిట్టిద.)

తమే. షష్ఠీసమాసము తత్పురుషము. తత్పురుష ముత్తరపదార్థ ప్రధానము. కావున నుత్తరపదముతోఁ నన్వయింపవలసియుండఁగాఁ (షష్ఠ్యంత మగు)పూర్వపదముతోఁ మాత్రమె యన్వయించుట విశేషము గాన నిట్లు పేర్కొనఁబడె.

పార్థివప్రాగ్రసరుండు ధర్మసుతుపన్పు. (ప్రౌఢ. కార.4)ధర్మసుతుపన్పుఅనునది(షష్ఠీ)సమాసము. ధర్మసుతు(యొక్క)అనుషష్ఠ్యంతమగుపూర్వపదముతోఁ నాసమాసమునం దుండక దానికి సన్నిహిత (పూర్వప్రయుక్త)మగుపార్థివప్రాగ్రసరుండు అను(భిన్న)పద మన్వయించు. పార్థివప్రాగ్రసరుండు ధర్మసుతుఁడ కాని (ధర్మసుతుని) పనుపు గాదు గదా. ఇట్లే దేవుఁడు త్రివిక్రముసామ్ములు మొ॥

సిద్ధసమాసములలోఁ మఱి కొన్నియన్వయవిశేషములను ప్రౌఢ. (సమా౩౩,౩౫) ప్రస్తావించె.

18. ఏతత్కార్యం సంస్కృతే చ.

ఏతత్ కార్యమ్= ఈకార్యము, సంస్కృతే చ=సంస్కృతమునందును గలదు.

షష్ఠ్యాసన్నిహిత స్యైవ సమాసే ఽప్యన్వయో మతః అను పూర్వసూత్రమునఁ జెప్పఁబడినకార్యము (సమాసగతషష్ఠ్యంత పూర్వపదముతోఁ, సన్నిహితపూర్వప్రయుక్త మగువ్యస్తపద మన్వయించుట సంస్కృతభాషయందును గలదు.

దేవదత్తస్య గురుకులమ్. ఇట వ్యస్తముగాఁ బూర్వమునఁ బ్రయుక్తమైన-దేవదత్తస్య యనుపదము, 'గురుకులమ్' అను(షష్ఠీ) సమాసమునందలిపూర్వపద మగుషష్ఠ్యంతగురుపదము(గురోః)తోఁ నన్వయించుచున్నది.

సంస్కృతమునందలియీయన్వయమును బ్రస్తావించుట స్పష్టతకుఁ

(తెలుఁగులో నీయిట్టియన్వయమునకుఁ బ్రామాణ్యమును గూర్చుటకు?) గావలె.

19. *వ్యత్యయే వ్యవహితే ఽపి[1]

సమాసే=సమాసమున, వ్యత్యయే = పూర్వోత్తరపదములు తారుమారు అయియున్నను, వ్యవహితే, అపి=ఇతరపదములతో వ్యవధానము గలిగియున్ననునట్టి, షష్ఠ్యా = షష్ఠ్యంతముతో, సన్నిహితస్య= ఆసమాసమునకు సన్నిహితపూర్వప్రయుక్త మగుపదమునకు, అన్వయః=అన్వయము గల్గును.

షష్ఠ్యా సన్నిహితస్యైవ సమాసే ఽప్యన్వయః అనునది ప్రపూర్వలక్షణమునుండి యిట నన్వయించు.

(షష్ఠీ)సమాసమునందలిపూర్వోత్తరపదములముందువెనుకలు తారుమారు అయినను (షష్ఠ్యంత ముత్తరపద మై, మీఁదిపదము పూర్వపద మైన), నా రెంటికి నడుమ నితరము లగుపదములతో వ్యవధానము (ఎడము) గల్గినను నాసమాసమునకుఁ బూర్వమునందు భిన్నముగాఁ బ్రయుక్త మగుసన్నిహితపదము షష్ఠ్యంతముతో నన్వయించును.

దేవుఁడు త్రివిక్రము సొమ్ములు (86.సూ.)ఇటఁ ద్రివిక్రము సొమ్ములు అనుసమాసమునఁ బదవ్యత్యయము గలిగి 'దేవుఁడు-సొమ్ములు త్రివిక్రము' అని యున్నను, సన్నిహిత మగు 'దేవుఁడు' అనుదానికి వ్యత్యాసముచే దూరముగ నున్నను త్రివిక్రము అను షష్ఠ్యంతముతో నన్వయము.

'దేవుఁడు సొమ్ములు విలసిల్లె త్రివిక్రము' అని 'విలసిల్లె' అను

---

* వ్యత్యయవ్యవహితయో శ్చ. షష్ఠీసమాసే సర్వే విశేష్యవిశేషణశబ్దాః పదాన్తరై ర్వ్యత్యయే వ్యవహితే చ ప్రయుజ్యన్తే -సా.త్రి.శ.కౌ.13.

పదాంతరముతో వ్యవహిత మైనను నట్లె దేవుఁడు అనునది త్రివిక్రము అనుషష్ఠ్యంతముతో నన్వయించును.

ఈపద్యమునఁ బూర్వోత్తరార్థములసంబంధమునుబట్టి యిట్లర్థము చేయవలసియుండఁగా సా.త్రి.శ. ననుసరించి పూర్వభాగమునందలి యన్వయముతో సంబంధము లేకుండ (వ్యత్యయే) (షష్ఠీసమాస మందలిపూర్వోత్తరపదములముందు వెనుకలు తారుమారు అగుటయు, (వ్యవహితే అపి)ఇతరపదములతో వ్యవధానము గలిగియుండుట యును గలదు. అని యర్థ మగు.

లక్ష్యములు సా.త్రి.శ.నుండియు గ్రహింపవలె.

"నరసింహారాయచంద్రుని

కర మరుదుగఁ గీర్తి వెలసె" (ఈప్రయోగము నృసింహ కవిద యేమొ) ఇట నరసింహరాయచంద్రుని- కీర్తి- యనునది సమాసము. నడుమ 'కర మరుదుగ' ననుపదములచే వ్యవధానము.

బడబాగిభట్టారకకృతరామచన్ద్రాభ్యుదయే-

'రాముని మహిలోన మిగులఁ బ్రబలెఁ గీర్తి'

ఇచట రాముని- కీర్తి సమాసము. నడుమ మహిలోన, మిగుల, ప్రబలె ననుపదములతో వ్యవధానము.

భల్లటకవికృతే విక్రమార్కచరిత్రే-

'కీర్తివిలసిల్లె విక్రమక్షితివరుని'

ఇచట 'విక్రమక్షితివరునికీర్తి' సమాసము. కీర్తి విక్రమక్షితివరుని యనుచో వ్యత్యయము. నడుమ విలసిల్లె ననుదానితో వ్యవధానము, దీనివలన, వ్యత్యయమును, వ్యవధానమును, నుభయమును గల్గ వచ్చును. ఇట్లె విక్రమక్షితివరుని విలసిల్లెఁ గీర్తి.

సమాసమున నిట్టివ్యత్యయవ్యవధానములు వింతగఁ దోఁచెడి. సా.త్రి.శ. చూపినయీయుని కవిప్రయుక్తములె యనవలె. ఆ

కాన్యము లిఖితలభ్యములు. నేఁ డట్టిప్రయోగములు గానరావు. నృసింహాకవి యుద్ధరించుట నిట్టి నొకనాఁటఁ దెలుఁగువాక్యమున నుండె నేమొ.

షష్ఠీసమాసే కేషాఞ్చి ద్దు స్స్యా ద్వా యుష్మదస్మదోః
అను క్తం సర్వశాస్త్రం తు రావణీయే విలోకయేత్ —10

20. షష్ఠీసమాసే కేషాఞ్చి ద్దు స్స్యా ద్వా యుష్మదస్మదోః.

కేషాఞ్చిత్ =కొందఱమతమున, షష్ఠీసమాసే = షష్ఠీతత్పురుషమునందు, యుష్మదస్మదోః=నీనాశబ్దములకు, వా = వికల్పముగా, దుః=దు అనువర్ణము, స్యాత్ =అగును.

యుష్మదర్థకశబ్దము- నీ, అస్మదర్థకము- నా. కొందఱు లాక్షణికులమతమున నీ,నాశబ్దములకు షష్ఠీసమాసమునందు వికల్పముగా దువర్ణము వచ్చును. ఇది ప్రత్యయ మని గ్రహింపఁదగును. నానీలకుఁ బరముగ నగు.

నీ(యొక్క)చరిత్ర అనుచో షష్ఠీసమాసమున నీసూ.చే దు వర్ణక మై నీదుచరిత్ర. వా యనుటచే దు రానిపక్షమున నీచరిత్ర. ఇట్లె యస్మదర్థమునకు- నాదుబలిమి- నాబలిమి. బహుత్వమునను. మీదుకరుణ, మాదు సేరిమి మొ॥

సా.త్రి.శ.ప్రభృతుల నాత్మార్థకమునకును నీకార్య ముక్తము. తనదుబుద్ధి- ఆం.కౌ.లో మనశబ్దమునకును జెప్పఁబడె. మనదుశాక. (శ్రృం.శా.2-9)

21. అను క్తం సర్వశాస్త్రం తు రావణీయే విలోకయేత్.

---

* దు ర్వా యుష్మదస్మదాత్మభ్యః. సా.త్రి.శ.కార.33.
నానీతసమనానాం వా దుః. ఆం.కౌ.హ.46.
యుష్మదస్మదాత్మభ్యో ద్వితి వర్ణకః. చిం.హ.26.

www.mohanpublications.com

మోహన్ పబ్లికేషన్స్‌లో లభించు

పుస్తకముల పట్టిక

(Book List)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్రాది
అనేక విషయాలు తెలుసుకోండి...

ఫేస్‌బుక్ **మోహన్ పబ్లికేషన్స్**
పేజ్ లైక్ చేయండి.

Like us to follow :

MOHAN PUBLICATIONS

Rajamahendravaram





31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00
63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00



స్తోత్రాలు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00
30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00

36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00
65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00



శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాథ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00
24.	శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25.	ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26.	షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27.	సాయిసత్యవ్రతం	30-00
28.	సాయి అనుగ్రహమ్	120-00
29.	నవగురువారాల వ్రతకల్పము	15-00
30.	శ్రీదత్తలీలామృతము	99-00
31.	హృదయంలో సాయి	15-00
32.	శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	120-00
33.	గజాననమహరాజ్ చరిత్ర	99-00



జ్యోతిషాలు

1.	'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72.00
2.	గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3.	ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4.	ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	45.00
5.	ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6.	కాలచక్రంజ్యోతిషక్యాలండర్	30.00
7.	గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	30.00
8.	శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	30.00
9.	సాదా క్యాలండర్	5.00
10.	పాకెట్ క్యాలండర్	15.00
11.	తాజకనీలకంఠీయమ్	100-00
12.	కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13.	జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14.	మానసాగరి జాతకపద్ధతి	180-00
15.	వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16.	వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17.	సింపుల్ రెమిడీస్	180-00
18.	శంభు హోరప్రకాశిక	250-00
19.	పూర్వ పరాశరి	100-00
20.	పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21.	ప్రశ్న సింధు	99-00
22.	నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23.	సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24.	దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00
25.	ఆయుర్దాయ నిర్ణయం	63-00
26.	జాతక గణిత ప్రవేశిక	63-00
27.	జ్యోతిషమర్మబోధిని	63-00
28.	జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29.	ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30.	జాతక మకరందం	63-00
31.	జ్యోతిష సరస్వతి	63-00
32.	మీజననకాల విశేషాలు	63-00
33.	ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34.	జ్యోతిష స్వయంబోధిని	63-00
35.	శుభముహూర్త శిరోమణి	63-00
36.	నక్షత్ర ఫలమంజరి	36-00
37.	పంచాంగం చూసే విధానం	36-00
38.	సర్వార్థ జ్యోతిషం	36-00
39.	ప్రాథమిక జ్యోతిషం	36-00
40.	నవరత్నములు శుభయోగములు	36-00

41.	శుభశకునాలు	30-00
42.	హస్తరేఖాఫలితాలు	36-00
43.	సంఖ్యల్లో భవిష్యత్	36-00
44.	ముహూర్త దీపిక	99-00
45.	పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46.	కలలు ఫలితాలు	30-00
47.	జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48.	మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49.	జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50.	గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51.	ప్రశ్నచండేశ్వరమ్	63-00
52.	ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53.	జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54.	అంగసాముద్రికం	36-00
55.	హస్త సాముద్రికం	63-00
56.	లాల్ కితాబ్	99-00
57.	శకునశాస్త్రం	63-00
58.	ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59.	పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00
60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00

81. లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82. గౌతమసంహిత	63-00
83. హోరరత్నమాల	63-00
84. జాతకఫల మణిమంజరి	200-00
85. పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86. దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87. వింత జోష్యములు	63-00
88. షోడశవర్గులు	200-00
89. రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90. చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91. కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92. బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93. గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94. శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
95. శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98. ముహూర్తమార్తాండం	63-00
99. లఘుజాతకం	63-00
100. జాతకాలంకారము	63-00
101. మేషలగ్న ఫలితములు	99-00
102. వృషభ లగ్న ఫలితములు	99-00
103. మిధున లగ్న ఫలితములు	99-00
104. కర్కాటక లగ్న ఫలితములు	99-00
105. సింహలగ్న ఫలితములు	99-00
106. కన్యలగ్న ఫలితములు	99-00
107. తుల లగ్న ఫలితములు	99-00
108. వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109. ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110. మకర లగ్న ఫలితములు	99-00
111. కుంభ లగ్న ఫలితములు	99-00
112. మీన లగ్న ఫలితములు	99-00
113. నారద సంహిత	200-00
114. పంచాంగపీఠికలేఖకాగణితం	250-00
115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117. రాహు కేతువుల యోగము	99-00
118. ఛాయాగ్రహములు	99-00
119. జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్ధరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00
129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130. ప్రశ్నతంత్ర	75-00
131. ముహూర్తం	75-00
132. విశిష్ట జాతకములు	125-00
133. భారతీయఫలితజ్యోతిషం	125-00
134. 300 ముఖ్యమైన యోగములు	125-00
135. జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136. బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137. బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138. బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139. బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140. భావార్థరత్నాకరము	100-00
141. ముహూర్త చింతామణి	100-00
142. ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143. స్వప్న శాస్త్రము	36-00
144. శతయోగమంజరి	50-00
145. వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146. దైవజ్ఞవల్లభం	75-00
147. వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148. వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149. వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150. వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151. వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152. అనుభవసులభవాస్తు - 1	50-00
153. అనుభవసులభవాస్తు - 2	100-00
154. పంచాంగ వివేకము	99-00
155. వశిష్ఠ సంహిత	360-00
156. పంచపక్షి శాస్త్రం (కేస్‌బైండ్)	200-00



వాస్తులు

1.	40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2.	వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3.	వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4.	మీరూ మీ వాస్తు	63-00
5.	గృహవాస్తు చిట్కాలు	63-00
6.	వాస్తు పూజ	63-00
7.	వాస్తు సూత్రములు	63-00
8.	వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9.	గృహవాస్తు వర్గులు	99-00
10.	విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11.	విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12.	విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13.	ఆధునిక గృహవాస్తు	99-00
14.	శుభవాస్తు	270-00
15.	వాస్తుయంత్ర రత్నావళి	120-00
16.	వాస్తుశాస్త్రం	120-00
17.	హౌస్ ప్లాన్స్	63-00
18.	గృహనిర్మాణ వాస్తు	63-00
19.	వాస్తు రెమెడీస్	63-00
20.	గృహవాస్తు దర్పణం	63-00
21.	జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22.	వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23.	వాస్తుశిరోమణి ,,	120-00
24.	వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25.	పంచవాస్తు పారిజాతం ,,	120-00
26.	వాస్తుడిండిమమ్ ,,	63-00
27.	వాస్తుదుందిభి ,,	120-00
28.	విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29.	కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30.	జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31.	మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32.	వాస్తు జ్యోతి	63-00
33.	మన ఇల్లు-మనవాస్తు	99-00
34.	వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35.	వాస్తు దర్పణం	120-00



మంత్రశాస్త్రాలు



1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00
4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00

36.	రుద్రయామళతంత్రం	250-00
37.	లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38.	హిరణ్యశూలినీ తంత్రమ్	250-00
39.	మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40.	శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41.	స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42.	కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43.	శాంతితంత్రమ్	250-00
44.	యంత్రసిద్ధి	360-00
45.	శ్రీ లక్ష్మీ తంత్రమ్	360-00
46.	మంత్రమహోదధి (స్త్రీదేవతాకల్పమ్)	360-00
47.	మంత్రమహోదధి (పురుషదేవతాకల్పమ్)	360-00
48.	మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49.	ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50.	కామధేనువు తంత్రం	360-00
51.	శూలినీదుర్గాతంత్రం	360-00
52.	శ్రీవిద్య రహస్యం	290-00
53.	కులార్ణవ తంత్రమ్	150-00
54.	ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55.	సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00



గ్రంథాలు - ఆరాధనలు

1.	భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2.	భగవద్గీత (వచనం)	99-00
3.	భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2.	గణేశ ఆరాధన 1	99-00
3.	గణేశోపాసన 2	99-00
4.	నవగ్రహవైభవం	99-00
5.	నవగ్రహ రెమెడీస్	99-00
6.	నవగ్రహ వేదం	99-00
7.	శనిగ్రహారాధన	99-00
8.	ఆదిత్యారాధన	99-00
9.	సుబ్రహ్మణ్యారాధన	99-00
10.	శ్రీ శివ ఆరాధన	99-00
11.	లక్ష్మీ ఆరాధన	99-00
12.	హనుమదారాధన	99-00
13.	లలితారాధన	99-00

14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00
16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00
51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00

54. దేవుళ్ళు డాట్ కామ్		99-00
55. గణపతిభాష్యం		99-00
56. యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి		99-00
57. నవయోగులు		99-00
58. ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు		99-00
59. సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)		99-00
60. సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)		216-00
61. సకలదేవతా సహస్రనామములు		99-00
62. ఆధ్యాత్మిక సూక్తి నిధి		99-00
63. బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు		99-00
64. సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు		99-00
65. శ్రీ లక్ష్మీసన్నిధి		99-00
66. శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం		99-00
67. మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)		99-00
68. మ్యాజిక్‌గైడ్		99-00
69. చదరంగం		99-00
70. పంచముఖ హనుమత్ వైభవం		63-00
71. గరుడపురాణం		40-00
72. మాఘపురాణం		36-00
73. శివపురాణం		36-00
74. వైశాఖపురాణం		36-00
75. కార్తీక పురాణం		36-00
76. కార్తీక పురాణం (చిన్నది)		25-00
77. సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ		63-00
78. పెద్దబాలశిక్ష		50-00
79. గాయత్రీ మహిమ		36-00
80. వృక్షదేవతలు		63-00
81. యాజుష స్మార్త సంస్కార చంద్రిక		200-00
82. సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్		150-00
83. చతుర్వేదములు		120-00
84. నవగ్రహారాధన		120-00
85. తాళపత్ర సమాహార గోపురం		120-00
86. మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)		250-00
87. మానవధర్మములు		120-00
88. వేదమంత్ర సంహిత		120-00
89. సహస్రలింగార్చన		120-00
90. శ్రీ శివగీత		120-00
91. ద్వాదశఉపనిషత్తులు		120-00
92. పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93. బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94. బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95. బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00

96. కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు	63-00
97. దక్షిణావృత శంఖములు	63-00
98. 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని	36-00
99. ధర్మసింధువు(కేస్‌బైండింగ్)	270-00
100. భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని	99-00
101. చిలుకూరి బాలాజీచరిత్ర	36-00
102. భగవత్‌స్తుతి	63-00
103. సూర్యోపాసన	36-00
104. కాశీఖండం	250-00
105. దేవీభాగవతం	360-00
106. శ్రీ ఆంజనేయం	216-00
107. ధర్మసందేహాలు	216-00
108. ఆధ్యాత్మిక దైవిక వస్తువులు	250-00
109. రామాయణం	600-00
110. పోతన భాగవతం	900-00
111. శివమంత్రములు	63-00



వైద్య గ్రంథాలు

1. ఆహారం ఆరోగ్యం	36-00
2. మూలికావైద్య చిట్కాలు	36-00
3. ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4. గృహవైద్య రహస్యాలు	36-00
5. గృహవైద్యసారం	36-00
6. హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7. ప్రకృతివైద్యం	36-00
8. ఆహారం-వైద్యం	99-00
9. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10. ఆయుర్వేదమ్	36-00
11. ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13. ఏకమూలికావైద్యం	99-00
14. అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15. రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16. ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17. ఒబెసిటీ	99-00
18. హెల్త్‌గైడ్	99-00
19. ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20. ఫుడ్‌థెరపి	63-00

21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00



అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00
9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00



భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00



హిట్ సాంగ్స్



1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00
5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00



స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకములు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00
కాశీరామేశ్వర మజిలీ కథలు	63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	600-00

మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్ఛయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00
వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00

శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యావత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్తంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00